జనవరి 1989

వివాహాది శుభకార్యములకు బొమ్మనవారి వస్త్రాలు !!



కంచి, ధర్మవరం
మొదలైన
అన్ని రకాల సిల్కు
చీరలు, సూటింగులు,
షర్టింగులు,
పర్నిషింగ్ మరియు
డ్రెస్ మెటీరియల్స్
కొరకు దర్శించండి

ఎ.సి.షోరూం

బొమ్మన సారీ మందిర్

సూర్య థియేటర్ ఎదురుగా, తిలక్ రోడ్, అబిడ్స్, హైదరాబాద్ Ph: 241504





మాయా
ప్రపంచం
సమగ్ర వార పత్రిక

పై ముఖపత్ర కథనం
ప్రత్యేక ఆకర్షణ

కిరణ్ పబ్లిషర్స్
310 అమృతా ఎస్టేట్స్
హిమాయత్‌నగర్
హైదరాబాద్ 500029

ఇంటింటి మాసపత్రిక

సంపుటి 26 : సంచిక: 12



జనవరి 1989

- వ్యవస్థాపకులు
- వి.వి రాఘవయ్య

నమస్కారం

'జ్యోతి' జననం ఎలా జరిగిందో,
'జ్యోతి' గమనం ఎలా గడిచిందో
'జ్యోతి' మననం ఎలా నడిచిందో
'జ్యోతి' నవనం ఎలా ప్రారంభమౌతోందో
అన్నదానికి మీ చేతుల్లో ఉన్న ఈ 'జ్యోతి' ఒక
'వదనం'

మీలాంటి సాహితీవేత్తలు, స్నేహితులు, జ్యోతికోసం గత రెండుదశాబ్దాలుగా కృషి చేస్తున్న ఏజెంటు సోదరుల సౌజన్యంవల్ల మీ 'జ్యోతి' ఈ 'జ్యోతి' ఇరవైఏడో ఏటిలోకి సగర్వంగా ప్రవేశిస్తోంది. రెండు పదుల 'ఆరు' వేరు. 'జ్యోతి' కి ఈ 'ఏడు' వేరు. జ్యోతి ఒక పాతకొత్త త్రి పాళీ. జ్యోతి ఒక సాహిత్య 'తృష్ణ' వేణి. జ్యోతి జీవితం 'సాహితం' అని మరొక్కసారి మనవి చేస్తున్నాం.

కొత్తసంవత్సరం సందర్భంగా 'జ్యోతి' రూపాన్ని స్వరూపాన్ని మార్చుకుంటోందని తెలియజేస్తూ, ప్రతి ఇంటి మాసపత్రికగా ఇకనుంచి 'జ్యోతి' అక్షర గేయంగా మీ చేతుల్లోకి వస్తుందని, విలక్షణత్వాన్ని ఉపిరిగా చేసుకుని వస్తున్న మీ 'జ్యోతి'కి మీ ఆదరణ లభిస్తుందని ఆశిస్తూ, ఈ 'జ్యోతి'పై మీ అభిప్రాయాలను ఆహ్వానిస్తూ మీ

వి. [illegible]

COVER PRINTING & PROCECED BY SAMATA TRADING CORPORATION
HYDERABAD


పాఠకులకు, ఏజెంట్లకు
ప్రకటనకర్తలకు
రచయిత(త్రి) మిత్రులకు
చిత్రకారులకు
మా
సంక్రాంతి
శుభాకాంక్షలు



- ఇందులో

నగ్నముని, శ్రీపతి, యామినీ సరస్వతి రాసిన కథలు, 'జింబో' రాసిన అనువాద కథ, నందిని సిద్ధారెడ్డి కవిత, పమ్మి వీరభద్రరావు, కె.ఉషారాణి, సరిత్ నారాయణ రాసిన సీరియల్స్, ఏవని నిర్మల ప్రభావతి రాసిన నవలిక 'హరి' సినిమాల 'హరి' ఇంకా మీకు తప్పనిసరిగా నవ్వొచ్చే జోకులు, బాపూ, చంద్రల కార్టూన్లు సినిమాల కబుర్లు, నెలంతా మీకు కాలక్షేపం ఇచ్చేందుకు ఏవేం కావాలో అవ్వన్నీ ఉన్నాయండి. మరోసారి లోపలకెళ్తే ఎంచక్కా చాలా బాగుంటుంది కదండి!

స్వాతి

- 'హీరోలకు హీరో' డాక్టర్ దాసరిపై ప్రముఖ జర్నలిస్టు భోగాది వెంకట్రాయుడు వ్యాసం లోపలి పేజీల్లో

ఇనుప రెప్పల కన్ను

ఎవరివో కనురెప్పలు గుచ్చుకున్నాయి!





'గుడ్ మార్నింగ్ 'సర్'

ఆటు వరండాలో కొచ్చేశాడతను. అతనెవరో రామ్మూర్తికి గుర్తురావడం లేదు. కాస్తంత వినయం కలిపిన కమాండింగ్ టోన్, ఎంతో పరిచయం ఉన్నట్లు నిర్లప్త్య, వాటితో ఎక్కడెక్కడా చెక్కేసినట్టున్న ముఖం. చెరలు పట్టిన ముఖం. ముఖ్యంగా ఆ కళ్ళు, మనుషులవి కావని, వేటాడే క్రూర జంతువులు గుర్తొస్తున్నాయి. రెప్పలేకపోతే ఆ దేవకళ్లో ఇట్టే తెలిసిపోయేవి. అతన్నెక్కడ చూశాడో గుర్తురావడం లేదు.

యాంత్రికంగా విష్ చేసి, చేతిలో పేపర్ సక్సెస్ వదెయ్యక తప్పింది కాదు. ఇంగ్లీషు లెక్చరర్ రామ్మూర్తికి, మరోపక్క మెదడు తనని తను వేస్తున్నది. ఈ ముఖం, ఈ కళ్లు ఎక్కడ చూసి ఉంటావా అని. గుర్తురావడం లేదు. అట్లా అని అంత అపరిచితమూ కాదు.

స్టూడెంటు కాదు. పేరెంటు కాదు. సభల్లోవో, సమావేశాల్లోవో, కవి సమ్మేళనాల్లోవో ఎదిరి పిస్సల్లో ముక్కలయ్యే సిడయి.

'సర్' అన్నాడు మళ్ళీ అపరిచిత వ్యక్తి, రెండోసారి తనే పర్మీ దగ్గరికి రావాలంటూ, మర్యాదగానే అంటున్నా, ఒంటిని గిచ్చుతున్నట్లుంది అతని సంబోధన, చాలా ప్రెయిస్ మర్యాద.

నవ్వుతున్నాడు, ఎప్పుడో చూసిన ముఖమే.

'రెడ్‌సన్'

రామకృష్ణారావ్ పేపర్ బహిష్కరించంగా ఉండని స్టాఫ్‌రూంలో అంతా మెచ్చుకుంటున్నారు పది రోజుల బట్టి. ఎలా తెగ్గాలా అని ఆలోచిస్తున్నాడు రామ్మూర్తి. ఫస్టుషో కుదరదు, మ్యాట్నీకయితే సెలవు పెట్టాలి. కష్టం. టైము అట్టేలేదు. పోర్షన్ పూర్తిచెయ్యాలి. అనుకోకుండా వచ్చింది ఆరోజు అవకాశం.

ఆర్టీసి వాళ్ళు యథాప్రకారం చాలా టైమూ లేకుండా ఛార్జీలు పెంచారు. స్టూడెంట్లు తిరగబడ్డారు. బస్సుపాసులు ఉన్నవాళ్ళు, లేనివాళ్ళు, అంతా ఎవర్నీ కాలేజిలోకి వెళ్ళనివ్వకుండా గేటు ముందు మీటింగుపెట్టారు. తనని పిలిచారు. రామ్మూర్తంటే స్టూడెంట్లకి కొద్దిగా ఇష్టం. వాళ్ళ యూనియన్లల్లో రామ్మూర్తి సంపాదించారు. ఉపన్యాసకుడు. హీరుడు.

ఆర్టీసి రేట్లు పెంచడం ఎలా అన్యాయమో, బీద స్టూడెంట్లకి అదెట్లా ఇబ్బందో వాయిస్ హాయిగ గట్టిగానే చెప్పాడు. జిందాబాద్ తర్వాత తక్షణ కాలేజీలు మూసెయ్యడానికి, తదుపరి కార్యక్రమం నిర్ణయించడానికి సరదా వెళ్లారు స్టూడెంట్లు.

స్టాఫ్ అంతా ఇళ్లకు వెళ్లిపోతున్నారు, టైము 2.15. 3 గంటలకి రెడ్‌సన్.

మ్యాట్నీకెళ్ళి చూసెయ్యాలి. ఇవాళ కూడా ఫస్టు షో కుదర్దు. సాయంత్రం 6.30కి సెంట్రల్ లైబ్రరీ హాల్లో యువకవితా సమితి వాళ్ళ కవి సమ్మేళనం. రామ్మూర్తికి ఆహ్వానం ఉంది. తప్పకుండా వస్తానని ప్రామిస్ ఉంది. జేబులో పోయెమ్స్ మైకులోకి వెళ్ళడానికి సిద్ధంగా ఉంది.

స్కూటర్ బయటకు తీశాడు రామ్మూర్తి. నగర రాక్షసుడి దంతాల మధ్య నలుగుతుండా నడుపుతున్నాడు. రోడ్డుమీద గేదెకి ప్రభుత్వం లేదు.

అబిడ్స్ చేరేటప్పటికి 2.30 దాటుతోంది.

గుంపు ముఖంతో హడావిడిగా మనుషులు, టీ కావాలంటున్నాయి నరాలు. ఇరానీ హోటల్లో పర్మీ దొరకడం కష్టమైంది. పర్మీ దొరికాక ఎప్పటి వరకూ వాటికింద నలిగిన ఒకరి బయటకొస్తుంది

రుక్మిణి అమెరికా వెళ్ళిపోయింది

ఇది 'నగ్నముని' కథ



నవ్వుగా.

'దో సమోసా' అన్నాడు.

ప్లాస్టిక్ ప్లేటు తుడిచి సమోసాలు పడేసి

ముందు నిపిరించాడు. 'ఎంత' అన్నాడు రామ్మూర్తి. అతని ముఖంవంక చూడకుండానే, బ్లాకులో కొనడం ఇష్టంలేదతనికి. ఆ ఫీలింగు అర్థంచేసుకున్న

పోయాడు ప్రసాదు. ఏళ్ళింకిపోయిన చెరువులో ఎటూ పోలేక ఎండిపోయిన చిరుకప్పల్లా ఉన్నాయి సమోసాలు. తినక తప్పదు.

టీ సెగ తగ్గించి, పెదాలకి సిగరెట్టుకూడా అందించి, స్కూటర్ స్టాండులో పెట్టొచ్చేసరికి సినుకున్నంతా అయింది..

'హౌస్‌ఫుల్' బోర్డు రామ్మూర్తి వంక ఎగతాళిగా నవ్వుతోంది. ఏం చెయ్యాలో తోచక దేహంలో నలుం పట్టి మరో సిగరెట్టు వెలిగించబోతున్నప్పుడు-

'టికెట్ కావాలా మాస్టారూ' అంటూ ఒకా

వాడిలా అవతలి మనిషి బ్లాకు కాదండి. మా ఫ్రెండొకడు వస్తానంటే మరోటి తీసుకున్నా. వాడు రాలేదు. అయిదు రూపాయల్లి అయిదురూపాయంకే. మీక్కావాలంటే తీసుకోండి.

సహాయం చేయబోయినోణ్ణి అనుమానించినందుకి మనసులోనే కరుచుకుంటూ అయిదు రూపాయం నోటు అతనికందిస్తూ అప్పుడు ముఖంలోకి చూశాడు, సారీ అన్నట్లు. టికెటు చేతిలో పెట్టి, అయిదు రూపాయలు అందుకుని హడావిడిగా హాల్లోకి వెళ్లిపోయాడతను. అతన్ని నినరంగా చూడాలనే ధ్యానలో లేడు రామ్మూర్తి. లోపల

బ్రాప్‌సన్ ఎదురుచూస్తున్నాడు.

సినిమా అయిపోయాక అదనంగా మరో రెండం గుళాలు పెరిగిన ఛాతీలతో అంతాబయటకు నడుస్తున్నారు. నుమ్మం దగ్గర గుంపులో తనకి టికెట్ ఇచ్చినతను. థాంక్ చేద్దామని కదిలాడు రామ్మూర్తి మంచి సినిమా చూపించినందుకి. అప్పటికే అతను తెలివిగా అందర్నీ ఓవర్‌టేక్ చేసుకుంటూ వెళ్ళిపోయాడు.

మరో కప్పు వేడి టీ, సిగరెట్టు తర్వాత రామ్మూర్తి కవి సమ్మేళనం హాల్లో ఉన్నాడు. నడివయస్సు దాటుతున్న బాలకవులు, వనబాలకవులు, సమాస, సమోసాకవులు నానాజాతి వాళ్ళంతా కవిత్వం చదివారు. ఊంగా ఊంగా భాషలో రాసి ఉగ్రంగా చదివారు బాల, వనబాలకవులు. పాడవాటి పిసాల్లాంటి సమాసాల్లో కొందరు. పైకి సమాజం లోపల భావకవిత్వం దట్టించి చదివారు సమోసా కవులు.

రాజమండ్రిలో పన్జేస్తున్నప్పుడు రామ్మూర్తి కూడా కొంతకాలం ప్రకృతి వర్ణనంతో, ఊహా ప్రేయసి, ఊహాకవిత్వం రాశాడు. ఏడేళ్ళయింది హైదరాబాద్ వొచ్చి. ఇక్కడ నగర వాతావరణం, స్టూడెంట్స్‌లో నమేకం అతన్నేగాక, అతని ఆలోచనను కవిత్వాన్ని క్రమంగా మార్చివేశాయి. కవి సమ్మేళనంలో రామ్మూర్తి, పదిరోజులకిందట సరిగ్గా జనవరి 30 నాడు 'వెట్టిచాకిరీ' మీద రాసిన కవిత చదివాడు. అంతా మెచ్చుకున్నారు. నిజానికి ఈ మెచ్చుకోలు అతనికి చెందదు. అక్షరాలు అతనివేగాని, అందులోని అనుభవం మాత్రం అతనిది కాదు. నహాబ్ ఇచ్చింది.

ఆ జనవరి 30 అతనికి బాగా గుర్తుంది. పొద్దున్నే బ్యాగుల్తో, సూటుకేసుల్తో నలుగురైదుగురు బంధువులు దిగారు. ఇద్దరికీ ఉస్మానియా హాస్పిటల్లో పని, తక్కినవాళ్ళు కోర్టు పక్షులు. స్నానాలు, టిఫిన్లు అయ్యాక పెద్దమ్మాయి 'స్వతంత్ర' పెళ్ళి విషయం కదిపారు. తమకు తెలిసిన పెళ్లి కొడుకుల అడ్రసులు.

యిచ్చారు. ఇప్పట్నుంచీ మేలుకోవాలని రా

మ్మూర్తి హితవు చెప్పారు. స్వతంత్రకి పద్దెనిమిదేళ్ళు. ముప్పయ్ దాటిపోయినట్లు కంగారు పడిపోతూంటుంది రామ్మూర్తి భార్య ఆదిలక్ష్మి. బంధువులు చక్కటి సపర్య పొందడానికి పెళ్ళి విషయం బాగా తోడ్పడింది.

వెళ్లటూరి వారి సంబంధం సురించి వెంటనే వదుల్తాననే వాగ్దానం మీద ఆ రాత్రి ప్రసన్నంగా భోజనం వడ్డించింది ఆదిలక్ష్మి.

దేహాలోకాయిలి బాధలు ముగించి సిగరెట్టుతో 'మిడ్‌నైట్ ఎ్రల్ప్' లోకి ప్రవేశించాడు రామ్మూర్తి. నాలుగు పేజీలు తిప్పాడో లేదో కాలింగ్ బెల్

పోగింది. టేబుల్‌మీద పెట్టి పిల్లలా మాస్తున్న టైమ్‌పీస్‌లో రాత్రి పదికావస్తోంది. ఇప్పుడెవరబ్బా తలుపు తీస్తే వహాబ్. 'సారీ మాస్టారూ, డిస్టర్బ్ చేసినట్టున్న.'

'రావయ్యా, లోపలికి రా!'

రామ్మూర్తికి ఆశ్చర్యమూ, ఆనందమూ కలగలిసిపోయిన ఫీలింగ్ కమ్ముకుంది. మిత్రుల ద్వారా వార్తలు తప్ప వహాబ్‌ని చూసి చాలా ఏళ్ళయింది. రామ్మూర్తి ఓల్డ్ స్టూడెంట్ వహాబ్. శరీరం అలిసిపోయినట్టుంది, కళ్ళు మాత్రం ఎక్కడో నిలిచి వెలుగుతున్నయ్.

'మాస్టారూ నాకో యాభై రూపాయలు కావాలి' అన్నాడు వహాబ్. ఇచ్చేస్తే వెంటనే వెళ్ళిపోతాననే పద్ధతిలో. ఇదే వహాబ్‌లో రామ్మూర్తికి నచ్చేది. నసలేదు. ఎంతవరకు అవసరమో అంతే మాట్లాడుతాడు. అదీ, అతనికి మాట్లాడాలనిపిస్తేమాట్లాడతాడు. లేకపోతే ఎక్స్‌ట్రా ఒక్క పదం అతని పెదాలు దాటిరాదు.

'అవన్నీ తర్వాత, ముందు భోంచెయ్యి' ఏ కళనున్నాడో భోజనానికొప్పుకున్నాడు. ఆ రాత్రికి అక్కడే పడుకుని మర్నాడు యిల్లు కదుల్తాననే షరతుమీద అతనికి యాభై రూపాయలు యిచ్చాడు రామ్మూర్తి. చాలా రాత్రివరకే యిద్దరూ నిద్రని దగ్గరికి రానివ్వలేదు. అయిదారేళ్ళ సమీక్ష మరి.

కాలేజీ చదువుల రంగుల దీపాల జీవితం వీధుల్లో వహాబ్, రుక్మిణి ప్రేమించుకున్నారు. ఎంఏ ఎవరైతేనేం ఆ తర్వాత చిన్న చిన్న ట్విస్టుల్తో మామూలు కథే. పెళ్లి కాలేదు. అలు ఒల్లాని నమ్ముకున్నోళ్ళు, యిటు శ్రీరామచంద్రుణ్ణి కొలిచే వాళ్ళు సుఖంగా ఉన్నారు. వహాబ్ తండ్రి ప్రెస్సులో అక్షరాలు కంపోజ్ చేస్తూనే చనిపోయాడు. రుక్మిణి యింకొకరిని చెయ్యి పట్టుకుని అమెరికా వెళ్ళిపోయింది.

విజయవాడలో ప్రైవేటుగా చిన్న ఉద్యోగమూ, విజయవాడ చుట్టుపక్కల కొండల్లో రాళ్ళు కొట్టించే కాంట్రాక్టర్ల కాళ్ళకిందపడి నలిగే బాండెడ్ లేబర్ విముక్తి ఉద్యమమూ వహాబ్ చేసే పనులు.

వహాబ్ మాటమీద రాళ్ళుకొట్టే కూలీలు కంట్రాక్టర్ల మీద రెండు మూడుసార్లు తిరగబడ్డారు. వాళ్ళ జీవితాలు బాగుచేసుకోడానికి మేలుకుంటున్నారు. వహాబ్ వెంట యింకా చాలా మంది స్టూడెంట్లు యితరులు వుండడం, వాళ్ళు ప్రతి ఆదివారం నాడు సైటుకొచ్చి ప్రత్యక్షంగా అజమాయిషీ చేస్తుండడంతో వహాబ్ మీద పగబట్టారు కాంట్రాక్టర్లు.

రాముంమ్మ యిద్దరు కొడుకులు హైదరాబాద్ వెళ్ళే లారీ ఎక్కారని పదిరోజులయినా తిరిగి రాలేదని తెలిసి వహాబ్ హైదరాబాద్ వొచ్చాడు. ఆరా ఫలించలేదు. కొండల్లో రాళ్ళుకొట్టే వాళ్ళ గోడు పెద్ద అధికార్ల చెవుల్లోపలికి దూరలేదు. కంప్లెయింట్ తీసుకుని వొచ్చున్నారు.

మర్నాడు పొద్దునే ముఖం కడుక్కుని కాఫీ తాగి విజయవాడ వెళ్ళిపోతానని చెప్పి వహాబ్ వెళ్ళిపోయాడు. అతవెళ్ళాక రామ్మూర్తి తీరిగ్గా పేపర్ తిరగేస్తుంటే ఓ ఘోరమైన వార్త. ధూల్‌పేటలో ఓ సారాకొట్టు దగ్గర రాత్రి రెండుగంటలకి రెండు వర్గాలమధ్య ఘర్షణ, కత్తిపోట్లు. పాతకక్షలే కారణం. నలుగుర్ని ఉస్మానియాకి తరలిస్తుంటే దారిలో ఒకతను చనిపోయారు. ఈ ధూళిపేట మనుషులు బతగ్గలిగ పేటగా ఎప్పుడు మారుతుందో ఎంచుకున్నాడు రామ్మూర్తి.

24 గంటలు గడిచినై. మర్నాడు పేపర్లో ఆ సంఘటన గురించే మరికొన్ని వివరాలు. కిందటి రాత్రి ఘర్షణలో కత్తిపోట్లకి బాధ్యులైన వారిలో ముగ్గుర్ని కస్టడీలోకి తీసుకున్నారు. అందులో ఒకతను విజయవాడ పోబోతూ గౌలిగూడ బస్టాండులో పట్టుబడ్డాడు. అతనిపేరు వహాబ్. రామ్మూర్తికి అంతవరకే కరెంటు షాక్ ఎలా వుంటుందో తెలీదు. రక్తం వుడికి శరీరమంతా ఆవిర్లు కమ్ముతున్నయ్, బొబ్బర్లు.

పేపర్లో థర్డ్ పేజీలో శాంతి సంఘం అధ్యక్షుని స్టేట్‌మెంట్ కూడా ఉంది. ఉద్రిక్త పరిస్థితి అదుపు చెయ్యమని ఆయన విజ్ఞప్తి. ఆయన పెద్ద లాయరు. ఆయన్ని కలుసుకొని విషయం చెప్పాలని నిశ్చయించుకున్నాడు రామ్మూర్తి.

వీధిలో టెలిఫోన్ ఉన్న షాపుకు పట్టుకొని డైరెక్టరీలో నెంబర్ సంపాదించి ఫోన్ చేశాడు రామ్మూర్తి. ఆయన ఇంట్లో లేరు. గంట గంటకి ప్రయత్నిస్తూనే ఉన్నాడు. ఆవాళ కాలేజీకి వెళ్లలేదు రామ్మూర్తి. ఎప్పటికో దొరికాడు లాయరుగారు.

'మీరు ఫోన్ చెయ్యడం సంతోషం. ఈ కేసు నేను టేకప్ చేస్తున్నాను. దీని వెనక పెద్ద వాళ్లెవరో ఉండి ఉంటారు. ఫర్వాలేదు. వహాబ్ ఆ రాత్రి మీ ఇంట్లో ఉన్నాడని రుజువైతే చాలు. ఇంక అతన్నెవరూ ఏం చెయ్యలేరు. మీరు ఒకసారి మా ఇంటికి రండి, కాగితాల మీద సంతకాలు చేద్దురుగాని!'.

స్కూటర్ మీద లాయర్ గారింటికి బయల్దేరాడు రామ్మూర్తి. పీక్ అవర్. రోడ్డు ట్రాఫిక్ చాలా బీభత్సంగా ఉంది. సైకిళ్లని రిక్షాలు, వీటన్నింటిని ఆటోలు, మధ్యమధ్యలో స్కూటర్లు, మోటార్ సైకిళ్ల వాళ్లు ఎవడిష్టం వచ్చినట్లు వాడు అరాచకంగా ఓవర్‌టేక్ చేసుకుంటూ పోతున్నారు.


రామ్మూర్తి రక్తంలో సుడిగుండాలు తిరుగుతున్నాయి వహాబ్‌కి జరిగిన అన్యాయానికి.

ఇంతలో రోడ్డుకి ఒక వేపు నుండి చేతిలో గాలిపటం దారంతో ఓ కుర్రాడు అడ్డంగా పరిగెత్తాడు అంతే. అంతాక్షణంలో జరిగిపోయింది. రామ్మూర్తి ప్రక్కన బళ్ళు ఒకదాన్నొకటి తప్పుకోడానికి, పక్కకి తిరగడానికి, ఆపడానికి ప్రయత్నించాడు. వెనకనుండి యమస్పీడుతో, భయంకరమైన శబ్దంతో ఓ మోటార్ సైకిల్ రామ్మూర్తి



వినోద్‌ఖన్నా డ్రాప్ బై అమృతా?

తనకేం కావాలో అమృతాసింగ్‌కు తెలుస్తున్నట్టు లేదు. ఆల్‌రౌండర్ రవి శాస్త్రిని ఆటపట్టించి వదిలిపెట్టిన ఈ పంజాబీ తారాజువ్వ, ఎట్టకేలకు తన కంటే కేవలం ఓ రెండు దశాబ్దాలు పెద్దవాడైన వినోద్‌ఖన్నాను వివాహం చేసుకోనున్నట్టు ప్రకటించింది. అగ్గిమీద గుగ్గిలంలాంటి అమృతను వయసులో పెద్దవాడైన వినోద్ మాత్రమేం భరించగలడని నమ్మిన సినిమా పరిశ్రమ వీరిని ఆశీర్వదించింది. ఇంతలో హఠాత్తుగా వీరి పెళ్ళి నిలిచిపోయినట్లు తెలిసింది. వినోద్ తండ్రి ఇటీవలే మరణించడంవల్ల ఈ నెలలో జరగాల్సిన పెళ్ళి వాయిదాపడవచ్చునని అందరూ అనుకొన్నారుగానీ, తమ పెళ్ళిపట్ల వినోద్‌గానీ, అమృతగానీ ఆసక్తికనబర్చకపోవడం విడ్డూరంగా ఉంది. "చాలా సమస్యలు విభేదాలూ ఉన్నాయి. అవన్నీ పరిష్కారమయ్యే వరకూ నన్ను పలకరించకండి" అని అమృత జర్నలిస్టులను కసిరికొట్టింది.



సంగీతా బిజ్లాని పెళ్ళి

నిన్న మొన్నటి వరకూ వ్యాపార ప్రకటనల్లో కనిపించి రెండు నిమిషాల సేపు అలరించిన సంగీతా బిజ్లానీ ఇప్పుడిప్పుడే సినిమారంగంలో నిలదొక్కుకొంటోంది. ఇలాంటి దశలో ఆమె అర్జెంటుగా పెళ్ళిచేసుకోవడం ఆశ్చర్యం కలిగించే వార్త. పెళ్ళి ఇంకా కాకపోయినా, మూడేళ్ళబట్టి ప్రేమికుడిగావున్న సల్మాన్‌ఖాన్‌ను త్వరలో చేసుకోడానికి సంగీత ఒప్పుకొందిట. చిత్ర పరిశ్రమలో ఇంకా కాలూనక ముందే పెళ్లి చేసుకోవడానికి ముఖ్య కారణం, తను గర్భవతి కావడమేనని వినికిడి.

స్కూటర్‌కి డాష్ ఇవ్వడం, రామ్మూర్తి స్కూటర్ అదుపుతప్పడమని, రామ్మూర్తి, హెల్మెట్ సైక్లిస్టు ఎగిరి దూరంగా కిందపడడం అంతా క్షణంలో జరిగిపోయింది. వెనక వస్తున్న బళ్ళు కీచుమన్నాయి. ఆ తర్వాతేం జరిగిందో రామ్మూర్తికి తెలీదు.

మందుల వాసన, నెమ్మదిగా కళ్ళుతెరిచాడు. హాస్పిటల్, తలకీ, కాలికీ, చేతికీ కట్లు. మంచానికి ఒక వేపు ఆదిలక్ష్మి, పిల్లలు. మరో వేపు యిద్దరు కొలీగ్స్. తలలో పెద్ద సుత్తి పెట్టి ఎవరో కొడుతున్నారు. ఒళ్ళంతా నొప్పులు.

'ఏమిటిదంతా' అన్నట్లు కళ్ళతోనే ప్రశ్నించాడు రామ్మూర్తి. ఆదిలక్ష్మి కళ్ళల్లో నీళ్ళు, పిల్లలు బిక్కమొగాలేసుకుని చూస్తున్నారు. ఒక గంట వ్యవధిలో ఒక కొలీగ్‌ని గుచ్చిగుచ్చి చూస్తే, అతను నెమ్మదిగా చెప్పాడు. రామ్మూర్తి వారం రోజులుగా కోమాలో వున్నాడు. చాలా రక్తం పోయింది. ఇంకానయం వెనక వస్తున్న లారీవాడు ఆపకపోతే మీద నుండి వెళ్ళిపోయేది.

పక్క బెడ్‌మీద యిదే యాక్సిడెంట్‌లో యిన్‌వాల్వ్ అయిన హెల్మెట్ సైక్లిస్టు. అతనిక్కాస్త తక్కువ దెబ్బలు తగిలినట్లున్నాయి. అక్కడక్కడా ప్లాస్టర్ పట్టీలున్నాయి. అతను రామ్మూర్తి వంకే చూస్తున్నాడు. చెదరుపట్టిన ముఖం.

మరో పదిరోజుల తర్వాత ఇంట్లో రెస్టు తీసుకోమని సలహాతో మందులురాసిచ్చి డిస్‌ఛార్జ్ చేశారు రామ్మూర్తిని. కొలీగ్స్ ద్వారా తెలిసింది. వహాబ్‌మీద కోర్టులో రకరకాల అభియోగాలు నడుస్తున్నాయని.

ఎన్నో దృశ్యాలు ఆ ముఖంచుట్టూ కదులుతున్నాయి. రామ్మూర్తి మనసు టెలివిజన్ తెరైంది. ఇంతలో స్వతంత్ర రెండు కప్పుల్లో కాఫీ తీసుకొచ్చింది. ఆగంతకుడు లేచి అందుకున్నాడు. సిప్‌చేస్తూ రామ్మూర్తిగారూ, మీరు నన్ను గుర్తుపట్టలేదు అన్నాడు.

'మనం ఇంతకుముందు ఎక్కడ కలుసుకున్నామో, గుర్తు రావడంలేదండీ' అన్నాడు రామ్మూర్తి.

ఆగంతకుడు అందుకున్నాడు.

'మనది పరిచయం లేనటువంటి పరిచయం' సార్. నాపేరు వెంకటయ్య. ఆంధ్ర యూనివర్సిటీలో ఇంగ్లీషు ఎం.ఏ. చేశాను. ప్రస్తుతం ఉద్యోగం పోలీసు డిపార్టుమెంట్‌లో. [illegible] విభాగంలో ఉన్నాను. ఇప్పుడు నాకు ప్రమోషనొచ్చింది. యూనివర్సిటీ స్టాఫ్‌లోకి వెళ్తున్నాను. మీదగ్గర సెలవు తీసుకుందామని వచ్చాను'. అని లేచాడు వెంకటయ్య. రామ్మూర్తికి కాసేపు ఏమీ అర్థంకాలేదు.

'[illegible]' మీరు చెప్పేది నాకేమీ అర్థం కావటం లేదు. నామీద నిఘా ఏమిటి? నేను రాజకీయాల్లో లేను. వి ఐ పి కాను. నా వల్ల మన ప్రభుత్వానికొచ్చిన ప్రమాదమేంలేదు' అన్నాడు రామ్మూర్తి ఒక గుక్కలో అతని మెదడుచుట్టూ ఎవరివో వేళ్ళు బిగుస్తున్న ఫీలింగ్.

'సార్, ఇది మా ఉద్యోగ ధర్మం. మీరు మరోలా అనుకోకండి. టీచర్స్ చాలా ముఖ్యమైన వాళ్ళని మా అభిప్రాయం. మీకు స్టూడెంట్స్‌తో చాలా పరిచయాలున్నాయి. అందుకని మీ చర్యలు గమనించమని మాకు ఆర్డర్సు. మీ కుర్రవాళ్ళకి చెప్పండి. బుద్ధిగా చదువుకోమని, తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలు నెరవేర్చమని, ఈ స్ట్రయిక్స్, బంద్‌లు, బస్సులు తగలబెట్టడంవల్ల మన సంపద మనమే చేజేతులారా ధ్వంసం చేసుకోడం. మీరు అన్నీ తెలిసినవారు' అన్నాడు కాసేపు ఆగి, వినయంగా నవ్వుతూ వెంకటయ్య.

రామ్మూర్తికి ఏం చెప్పాలో అర్థం కాలేదు. అతనింకా పూర్తిగా వాస్తవంలోకి చేరుకోలేదు. వెంకటయ్య మళ్ళీ అందుకున్నాడు. సిగరెట్టు వెలిగించి గత అయిదేళ్ళు మీ ఉపన్యాసాలు, మీ చర్యలు అన్నీ గమనించాను. సార్, మీరు చాలా మంచివారు. మీమీద రెండో మనిషిగా నేను మీకు స్నేహితుడిగా ఉన్నాను. వేరే అనుకోకండి. మీరు సినిమాకెడితే సినిమా కొచ్చాను. ఉపన్యాసాలు ఇవ్వడానికెడితే వెంటే ఉన్నాను. నాదో సలహా. మీరు తెల్లనివన్నీ పాలు అనుకుంటున్నారు.

రామ్మూర్తికి దృశ్యాలు అన్నీ వరుసగా క్షణంలో కనిపించసాగాయి.

'అయితే ఒక్కమాట చెప్పండి. నాకు నిజంగానే యాక్సిడెంట్ జరిగిందా?' అన్నాడు రామ్మూర్తి వెంకటయ్యని కట్‌చేస్తూ వెంటనే.

'అందుకున్నాడు వెంకటయ్య'. అదంతా ఇప్పుడెందుకులెండి. మీకు యాక్సిడెంటు అయింది. దీనివల్ల మరో పెద్ద యాక్సిడెంట్లోంచి బయటపడ్డారు. అంతా మీమంచికే. రామ్మూర్తి కనెక్ట్ చేసుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. అంటే వహాబ్ కేసులో సాక్ష్యం లేకుండా చెయ్యడానికి ఇదంతా జరిగిందా! అతనికి ఏమీ అర్థంకాలేదు.

వెంకటయ్య లేచాడు. 'సార్, నేను మీ శ్రేయోభిలాషిని. ఆ పల్లెటూరివారి సంబంధం ఎంక్వయిరీ చేశాను. కుర్రాడు బుద్ధిమంతుడే. పాతిక వేలు మీకు కాదనుకుంటే మీ అమ్మాయికి పెళ్ళయిపోతుంది. ఆ విషయం ఆలోచించండి' అని తనే రామ్మూర్తి చెయ్యి తన చేతిలోకి తీసుకుని షేక్ చేస్తూ 'నా స్థానంలో ఇంకో అతను వస్తాడు. గుడ్ బై. విష్ యు ఎవ్విరిథింగ్ ఫైన్' అని టకటకా వెళ్ళిపోయాడు వెంకటయ్య. అతని మాటలు 'మైండ్ యువర్ బిజినెస్' అన్నట్లు రామ్మూర్తి మనసులో రింగ్ అవుతున్నాయి.

రామ్మూర్తి నెత్తి తడుముకుంటే ఎవరివో కనురెప్పలు గుచ్చుకున్నట్లుంది.

● ● ●

బెర్నార్డ్ షా చలోక్తులు

* ఒకావిడ ఒక విందులో బెర్నార్డ్ షాతో మాట్లాడుతూ ఒక అందమైన యువతి గురించి తెగ పొగుడుతోంది.

"ఆహా! యౌవనం ఎంత అద్భుతమైంది!" అన్నదావిడ చివరికి.


"నిజమే కానీ, పిల్లల్ని కనడంలో దాన్ని వృధాచేయడం ఎంత ఘోరం!" అన్నాడు షా!



* "ఎట్ హోం!" అనే మాటను ఇంగ్లీషులో ఇంటివద్ద వుండటం అనే అర్థంలో కాక ఆతిథ్యమివ్వడం అనే అర్థంలో ఉపయోగిస్తారు. సాహిత్యం పై కంటే సాహిత్యకారులను పరిచయం చేసుకోవడంపై ఎక్కువ ఆసక్తిగల ఒక గొప్ప ఇంటి స్త్రీ షాను తన ఇంటికి విందుకు ఆహ్వానిస్తూ 'నేను గురువారం సాయంత్రం నాలుగు ఆరు మధ్య ఇంటివద్ద (ఎట్ హోం) వుంటాను' అని చీటీ వ్రాసింది. తన రచనలేమో తనేమో ఎప్పుడూ ఇల్లు వదలని షా ఆ చీటీ మీదనే 'నేనూ అంతే!' అని జవాబు రాసి పంపించాడు!



* అలాంటి ఆవిడే మరోసారి పెద్ద షా విందుకు [illegible] ఆవిడ మాటా [illegible]



ఎందుకు! దానికి షా సమాధానంగా టెలిగ్రాం పంపుతూ "నా అలవాట్లు అందరికీ తెలిసినవే! వాటి మీద మీరు దాడి చేయదగినంత అపరాధం నేనేం చేశాను?" అన్నాడట.

దానికి ఆవిడ తిరుగు టెలిగ్రాం పంపుతూ "మీ అలవాట్లను గురించి నాకేమీ తెలియదు. అవి మీ ప్రవర్తన అంత అసభ్యంగా వుండవని ఆశిస్తాను" అని జవాబిచ్చిందట.



* కొత్త రచయితలు ఎవరు తనవద్దకు వచ్చినా షా 'స్పష్టంగా రాయండి' అని సలహా ఇచ్చేవాడట! ఒకసారి ఒక స్నేహితుడితో కలిసి లండన్ వీధుల్లో నడుస్తూ "మనం రాసేది గానీ మాట్లాడేది గానీ ఎంత స్పష్టంగా వుంటే అంత బావుంటుంది!" అని ఆ విషయమే మాట్లాడుతున్నాడు. ఇంతలో ఒక యువ రచయిత ఎదురై పరిచయం చేయడానికి చేయి చాచి "మిస్టర్ షా! నన్ను రాస్బ్ వైన్ అంటారు!" అని తన్ను తాను పరిచయం చేసుకున్నాడు.

"గుడ్ బై మిస్టర్ రాస్బ్ వైన్!" అని చెయ్యి ఊపుతూ షా వెంటనే ముందుకు నడిచిపోయాడు.

"ఇదే స్పష్టంగా మాట్లాడటమంటే!" అని షా ఆ మిత్రుడితో చెప్పాడట.

మేకప్ ఎలా చేసుకోవాలి?

మేకప్ అందరూ వేసుకుంటారు. కానీ ఆ మేకప్ వేసుకోవడం కూడా ఓ కళే. దాన్నొను క్రమబద్ధంగా వేసుకోవడంలో నేర్పరితనం కూడా అవసరం, లేకపోతే అయ్యవార్లం గారిని చేయబోతే ఏమో అయినట్లు అవుతుంది.

ఫౌండేషన్: మేకప్‌లో మొదటిది ఫౌండేషన్ వేసుకోవడం. ఈ ఫౌండేషన్ శరీర ఛాయకన్నా కొంచెం ఎక్కువ రంగులో ఉండాలి. ముఖంలోని ప్రధానభాగాల్లో అంటే బుగ్గలు, గడ్డం, నుదురు పైన ఫౌండేషన్ని కొంచెంకొంచెం పెట్టి ఆ తరువాత ముఖమంతా కలిసేలాగా రాయండి. ఈ రాయడం కూడా బుగ్గల్నించి పైకి సున్నితంగా మునివేళ్ళతో తట్టుతూ రాయాలి. ముఖానికి షేడింగ్‌గా ఫౌండేషన్ కన్నా మరో షేడ్ ఎక్కువఉన్నది వాడాలి. దీన్ని ముక్కుపక్కన దవడ పొడుగునా రాయాలి. ఇది మిగతా మేకప్‌తో కలిసేలాగా వుండాలి. ఫేస్‌పౌడర్ అద్ది ఫౌండేషన్‌ని ముగించాలి.

ఆ తరువాత మేకప్ జాబితాలోకి క్రీమ్‌గానో, పౌడర్‌గానో వుండే 'బ్లషర్స్' వస్తాయి. ఇవి ముఖాన్ని బట్టి ఉపయోగించాల్సి ఉంటుంది. కనుక ముందు ముఖం ఆకారాన్ని పరిశీలించుకోవాలి. సాధారణంగా ముఖాలు గుండ్రంగానో కోలగానో చదరంగానో ముక్కోణంగానో వుంటాయి. వీటికి తగిన 'బ్లషర్'ని వాడాలి.


కళ్ళు: కళ్ళకి వేసుకునే మేకప్‌ని ఎవరూ కూడా విస్మరించకూడదు. 'ఐషాడో' మస్కారా 'ఐలైనర్', ఇవి సున్నితమైన అందాన్నిచ్చేవిగా వుండాలి. ఉదయం సాయంత్రం వేళలకి తగినట్లుండే 'ఐషాడో'లు లక్మే వారివి దొరుకుతాయి. దీనితో పాటే 'ఐలైనర్' ఐబ్రో పెన్సిల్! మస్కారా కూడా ఘన, ద్రవరూపాల్లో దొరుకుతాయి. సాయంత్రంపూట అయితే ఐషాడోలో 'డ్యుయల్ షేడ్' సరిగ్గా వుంటుంది. అదే ఉదయం అయినట్లయితే కాజల్ పెన్సిల్ చాలు.

పెదవులు: మీరు వేసుకునే లిప్‌స్టిక్ ఎక్కువసేపు వుండాలంటే ముందు లిప్ పెన్సిల్ పెదాల చుట్టూ రాయండి. ఆ తరువాత మధ్యలో దానికి సరిపోయే రంగు లిప్‌స్టిక్ వేసుకోండి. ఒకవేళ పెదవులుగాని కాస్త లావుగా వుంటే పెదవి అంచుల లోపలే లిప్‌పెన్సిల్ వాడాలి. అదే పలచని పెదవులైతే పెదవులకి వెలుపలగా వాడాలి. ఈ లిప్ పెన్సిల్ ముదురురంగుది వాడితే పెదవుల సైజుని తగ్గిస్తుంది. లేతరంగు అయితే పెదవుల సైజు పెంచి ప్రస్ఫుటంగా కనిపించేలా చేస్తుంది, లక్మేలో అయితే మీకు 35 రకాల లిప్‌స్టిక్స్ దొరుకుతాయి.



గోళ్ళు: అందమైనచేతుల్ని ఊహించాలంటే వాటికుండే అందమైన గోళ్ళు కూడా అందులోకే వస్తాయి. ఈ గోళ్ళకి వేసుకునే రంగుల్లో 'మోవేవ్ పింక్' 'మెరూన్' 'బ్రౌన్' 'నాచురల్' అంటూ 33 ఆకర్షణీయమైన రంగులు వస్తున్నాయి. గోళ్ళకి వేసుకునే రంగు పెదవులకు వేసే రంగులో కలిసి పోవాలి. గోళ్ళకి రంగువేసుకునే ముందు గోళ్ళని 'షేప్' చేసి గోళ్ళ మొదట్లో ఉండే చర్మాన్ని (క్యూటికల్) కొంచెం కిందికి వత్తి, లేత రంగులోఉండే 'హేండ్ లోషన్' వేసి ఆపైన గోళ్ళరంగు వేసుకోవాలి. మనం కోరుకున్న షేడ్ వచ్చేందుకు గోళ్ళరంగుని మూడు సార్లు వెయ్యాలి.

కేశరక్షణ: అన్నిరకాల జుట్టులకి సరిపడేలాగా ఇప్పుడు షాంపులు, ఆయిలీ, డ్రై, నార్మల్, ఎగ్ అని నాలుగు రకాలైనవి వస్తున్నాయి. లక్మే వాటిల్లో 'కండిషనర్' కూడా ఉంటోంది. కండిషనర్ వుండడంవల్ల జుట్టుకి రక్షణ, మృదుత్వం వుండి ఎలా అంటే అలా ముడుచుకునేందుకు వీలుగా వుంటుంది. తరచుగా మీరు అవసరం అనుకున్నప్పుడల్లా షాంపూతో తలస్నానం చేయండి. ఎందుకంటే శరీరం మురికి పోవడానికి రోజూ స్నానం చేస్తాం కదా! అలాగే జుట్టుకి కూడా మురికి పట్టుంది కాబట్టి తలస్నానం కూడా ఎంతో ముఖ్యం. సరిగ్గా తలస్నానం చేయాలంటే చేసినప్పుడల్లా రెండుసార్లు షాంపూ పెట్టాలి. తల షాంపూతో రుద్దిన తరువాత 5 నిముషాలపాటు ఆ నురుగును అలాగే వుంచినట్లయితే అది తలమీద బాగా పనిచేస్తుంది. ఆ తరువాత షాంపూ అంతా పోయేలాగా జుట్టును మెల్లగా విదిలిస్తూ నీళ్ళుపోయాలి. జుట్టును ఆరబెట్టుకోవాలి. తల మీద పొట్టుపొట్టుగా వుండడానికి కారణం షాంపూ పూర్తిగా పోకపోవడమే.




ఇలా ఓ పద్ధతిగా మేకప్ వేసుకుంటే ఎలాంటి వారైనా ఆకర్షణీయంగా వుండకపోరు. దీనివల్ల అందంగా ఉన్నవాళ్ళ అందం ఇనుమడిస్తే సామాన్యం అనుకునే వారిలో ఆకర్షణ కలుగుతుంది.

-వి.జయ

జ్యోతి (ఇంటింటి మాసపత్రిక)

ఎంతో కాలంగా ఉత్తమత్వంలో తమకు గల గుర్తింపును హెచ్ఎంటి వెలుగు లోనికి తెస్తోంది



హెచ్. ఎమ్. టి గడియారాలకు, ట్రాక్టర్లకు, యంత్ర పరికరాలకు, సి.ఎన్.సి. యంత్రాలకు నాణ్యతలో ఖచ్చితత్వంలో గల అంతర్జాతీయ ఖ్యాతికి హెచ్. ఎమ్.టి బల్బులు మరియు ట్యూబులు ప్రతిబింబాలు.

హెచ్. ఎమ్. టి ల్యాంపులోని ప్రతి భాగమూ హెచ్. ఎమ్. టి వారే తయారు చేస్తారు. ఇవి 75 అతి కఠినమైన నాణ్యత పరీక్షలకు గురై మీ డబ్బుకు మరింత విలువ నిస్తాయి.

అందుకే, హెచ్. ఎమ్. టి బల్బులు మరియు ట్యూబులను ఎన్నుకోండి. అవి తమ పేరుకు తగ్గట్లు గా చిరకాలం మన్నుతాయి.

hmt
బల్బులు మరియు ట్యూబులు

ప్రతిష్ఠమైనవి. విశ్వసనీయమైనవి.

NOW WITH ISI MARK

hmt Lamps

మీ జీవితంలో వెలుగు.

MAA COMMUNICATIONS/HMT/C1/TEL/88





ముత్యాలరావుని కబురంపబడం, అతను రావడం పొలం విషయం, రేటువిషయం మాట్లాడుకోడం వెంట వెంటనే జరిగిపోయాయి.

"సరే— రేటు విషయం మా బాబయ్యతో మాట్లాడి మీకు కబురుచేస్తాను. నేను కొనదల్చుకుంటే మీకు డబ్బంతా ఒకేసారి ఇచ్చేస్తాను. వెంటనే రిజిస్ట్రేషన్ జరిగిపోవాలి" అంది ఝాన్సీరాణి.

"మీ ఇష్టం మీరెప్పుడు సిద్ధంగా ఉంటే అప్పుడే రిజిస్ట్రేషన్ చేసిస్తాను" అన్నాడు ముత్యాలరావు.

అతనికి చాలా ఆనందంగా ఉంది.

ఆ ప్రాంతంలో అంత పొలం ఒకేసారి కొనడానికి ఎవరూ సిద్ధంగా లేరు. ఒకవేళ సిద్ధంగా ఉన్నా మొత్తం డబ్బంతా ఒకేసారి ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకునే వాళ్ళు లేరు.

తన ద్వారా ఈ వ్యవహారం సెటిలైనందుకు బ్యాంక్ మేనేజర్ కింకా ఆనందంగానే ఉంది. ఈరకంగా ఝాన్సీరాణికి మంచి అభిప్రాయం కలిగితే తన బ్యాంక్‌లో డిపాజిట్ వేస్తుందని అతని ఆశ..

ఝాన్సీరాణి అక్కణ్ణుంచి రాజమండ్రి వెళ్ళింది. బాగా చీకటి పడ్డాక ఇంటి ముందు బండి ఆగింది. మాలక్ష్మి హడావుడిగా బైటికి వచ్చింది.

"వీళ్ళింకా రాలేదేమిటి?" అని ఇప్పటికే సోమయ్య చాలా సార్లు అడిగాడు.

ఏవేవో సామాన్లు, ప్యాకెట్లు పట్టుకుని ఝాన్సీ, రాజేష్ బండి దిగారు.

సోమయ్యకి, మాలక్ష్మికి తను కొన్న బట్టలు, శాలువాలు అందించింది ఝాన్సీరాణి.

"ఎందుకమ్మా ఇవన్నీ కొన్నావ్?" అన్నాడు సోమయ్య.

"ఏదైనా మంచి పని తలపెట్టినప్పుడు పెద్దలకి బట్టలు పెట్టాలిట" అంది.

ఝాన్సీ మాటలకి అర్థం తెలియక వృద్ధ దంపతులిద్దరూ ఒకరి మొహంలోకి ఒకరు చూసుకున్నారు.

రాజేష్ తల్లికి తనకి కొన్న బట్టలు, ఆటవస్తువులు ఆనందంగా చూపిస్తున్నాడు.

"ఇదిగో ఈ శాలువా దయానంద్‌కి కొన్నాను" ఆ మాటతో సోమయ్యకి చాలా ఆనందం కలిగింది. దయానంద్ అక్కడే తమ జీవితంలో ఓ అంతర్భాగం అయిపోయాడు. అతన్ని గుర్తుపెట్టుకున్న ఝాన్సీ తెలివితేటలకి సోమయ్యకి ఆశ్చర్యం కలిగింది. మరికొన్ని గిన్నెలు, కాఫీ కప్పులు వగైరా చూపించినప్పుడు సోమయ్యకి కొద్దిగా అనుమానం కలిగింది.

"ఝాన్సీ— కొంపదీసి వేరే కాపరం పెట్టదల్చుకున్నావా?" అతని గొంతులో భయం, అనుమానం స్పష్టంగా తెలుస్తున్నాయి.

"లేదు బాబాయ్— అలాంటి ఆలోచన లేదు. నేను కష్టకాలంలో ఉన్నప్పుడు నన్ను మీరిద్దరూ ఆదుకున్నారు.

నా అవసరం తీరిపోయింది కదాని— మిమ్మల్ని వదిలి వెళ్ళిపోవడం నాకిష్టంలేదు. ఇహ జీవితాంతం మీదగ్గరే ఉండదల్చుకున్నాను.

సోమయ్య మొహంమీద ముడతలు ఎచ్చుకున్నాయి. ఆనందం అతని గుండెల్లోంచి తన్నుకొచ్చి మొహం మీద నాట్యం చేస్తోంది.

మాలక్ష్మి ఝాన్సీని దగ్గరకి తీసుకుని నుదుటి మీద ముద్దు పెట్టుకుంది.

"నీకు మరో ఆశ్చర్యకరమైన విషయం చెప్పదల్చుకున్నాను" సోమయ్య మంచం మీద కూర్చుని అంది ఝాన్సీ.

"ఏమిటమ్మా అది—"

"నేను ముత్యాలరావు పొలం కొనబోతున్నాను"

"నిజంగా?"

"ఆ— బ్యాంక్ మేనేజర్ పిలిపించాడు. బేరాలు కూడా అయ్యాయి. నీతో ఒక్కమాట చెప్పి ఎడ్వాన్స్ ఇస్తానని చెప్పాను.



వీరభద్ర రావు పమ్మి

నువ్వు సరేనంటే..."

"అసలు నేనే ఆ విషయం మీకు చెబ్దామనుకున్నాను. నీ ఇక్కడుంటావో లేక ఏ పట్నానికో వెళ్ళిపోతావో అనుమానం వచ్చి చెప్పలేదు. ముత్యాలరావు పొలం తప్పకుండా కొనొచ్చు. చాలా మంచిపొలం. పైగా మోట బావి కూడా ఉంది.

తర్వాత ఝాన్సీ రాణి పొలం రేటు విషయం వగైరా చర్చించింది. ఆమె మాట్లాడిన విషయాలన్నీ సోమయ్యకి చెప్పింది.

ఆమె మాట్లాడిన రేటుకి తప్పకుండా తీసుకోమని సలహా చెప్పాడు సోమయ్య.

చివర్లో "నీ దగ్గర డబ్బు చాలకపోతే బ్యాంక్‌లో అప-తీసుకో, నేను గ్యారంటీ నిలబడతాను" అన్నాడు సోమయ్య.

లేదు బాబాయ్— ఆ సమస్య లేదు నాదగ్గరే ఆ పొలం కొనడానికి కావల్సినంత డబ్బుంది. పైగా ఆ పొలంలో ప్రతి అంగుళం నాదే కావాలి. నా స్వంతం కావాలి" అంది ఆవేశంగా.

భోజనాలు చేస్తుంటే దయానంద్ వచ్చాడు.

"నాకు పొలం సరిహద్దులో మరో కొత్త 'శత్రువు' ప్రవేశం...." అన్నాడు సోమయ్య.

దయానంద్ అర్థంకానట్లు చూశాడు.

"ముత్యాలరావు పొలం అమ్మకం అయిపోయింది"

"ఎవరు కొన్నారుట"

"ఝాన్సీరాణి అనే ఆవిడ కొందిట"

దయానంద్‌కి సోమయ్య మాటలు అర్థం అయ్యాయి.

'నువ్వు సామాన్యురాలివి కాదు' అన్నట్లు ఝాన్సీకేసి చూశాడు.

"రండి.. మీరు కూడా భోజనం చేద్దురుగాని–" అని ఆహ్వానించింది ఝాన్సీ.

ఈత రికార్డు

15 సంవత్సరాల బాలిక ఆరతీ ప్రధాన్ ఇంగ్లీష్ ఛానల్‌ను ఈది ఆసియాలోనే రికార్డును సృష్టించింది. బొంబాయి సమీపంలోని శావే ఆనందీ బాయీజోషీ ఇంగ్లీషు మీడియం స్కూలులో 10వ తరగతి చదివే ఈ అమ్మాయి. ఆరవ యేటనుండే ఈత నేర్చుకుంది—

ఆరవ యేట నుండి పదకొండవ యేడు వరకూ స్విమ్మింగ్ పూల్‌లో ఈత నేర్చుకొని ఆ తర్వాత ఈతలో ప్రత్యేక శిక్షణ పొందింది.

పదకొండవ యేటనే పూనేలోని డార్విన్ స్విమ్మింగ్‌పూల్‌లో జరిగిన ఈత పోటీల్లో పాల్గొని వెండి పతకాలను సాధించింది. జిల్లా స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ ఎన్నో విజయాలను పొంది షోలాపూర్‌లో జరిగిన మినీ ఒలింపిక్స్‌లో మూడు బంగారు పతకాలను సాధించింది.

ఈ చిన్నారి చిన్న నాటి నుంచే ఈతలో అంతర్జాతీయ స్థాయిలో రికార్డును సాధించాలనుకుంటున్నది. 1987లో ధరంతర్ నుండి గేట్ వే ఆఫ్ ఇండియా అంత దూరాన్ని 10 గం.ల 41 ని.ల్లో ఈదగలిగింది. ఇక ఈవిడ ఇంగ్లీషు ఛానల్‌ను ఈదాలనుకుంది.

1987 జూన్ 20న ఇంగ్లండ్ చేరుకుంది. 'డోవర్ బీచ్'లో ప్రాక్టీస్ చేయసాగింది. శ్రీ కలీ డిక్సన్ ఈ అమ్మాయికి మంచి శిక్షణనిచ్చాడు.

ఆగస్టు 9న ఈ అమ్మాయి ఇంగ్లీషు ఛానల్‌ను ఈదడానికి సిద్ధమైంది. ఈ అమ్మాయి శరీరానికి గ్రీసును రుద్ది నీటిలోకి దింపారు. 6 గంటలకు బదులు 5 గంటల్లోనే ఆరతీ సగం దూరాన్ని దాటివేసింది. సాయంత్రం 4 గం.లకు కేప్ బ్యాంక్‌రాక్ కనిపించింది. క్రమంగా చీకటి అలుముకోసాగింది. రాత్రి 9 గం. 45 ని.లకు 'రాక్'కు తాకింది. అలా విజయం సాధించింది. ఇక ఈ అమ్మాయి ఎన్నో సన్మానాలను బహుమతులను అందుకుంది. డాక్టరై ప్రజలకు సేవ చేస్తానంటున్నది ఆరతీ—

—ఎ.పి.నాథ్

దయానంద్ పెరట్లోకి వెళ్ళి కాళ్ళు కడుక్కుని వచ్చి భోజనానికి కూర్చున్నాడు.

అతను భోజనం చేస్తుండగానే రాజేష్ అతని కోసం కొన్న శాలువా తెచ్చి— అతనికి కప్పి "సన్మానం— సన్మానం" అని అరిచాడు.

అంతా నవ్వుకున్నారు.

* * *

నెలతిరక్కుండానే ఝాన్సీ కొన్న పొలం రిజిస్ట్రేషన్ అయింది. కొంతడబ్బు బ్యాంక్ నుంచి లోన్ తీసుకుని ఒక ట్రాక్టర్ కూడా కొంది. పొలం వ్యవసాయం పనులకి ఉపయోగించేందుకు, అప్పుడప్పుడు పశువుల్ని కట్టేసేందుకు ఓ షెడ్ వేయించింది.

ఆమె ఉత్సాహం, తొందరే చూస్తే సోమయ్యకి, మాలక్ష్మికి, దయానంద్‌కి చాలా ఆశ్చర్యంగా ఉంది.

వ్యవసాయం పనులు మొదలయ్యాయి. సోమయ్య ఇంటి దగ్గరే ఉండి కూలీల్ని మాట్లాడ్డం. ఝాన్సీకి సలహా లివ్వడం మాత్రం చేస్తున్నాడు.

పొలం వెళ్ళడం, వ్యవసాయ పనులు చూడటం ఝాన్సీయే స్వయంగా చూస్తోంది.

ఝాన్సీని ఆ చుట్టుపక్కల ఊళ్ళ వారంతా ఓ వీరవనితను చూసినట్టు చూస్తారు. సోమయ్యకి, భీముడికి గొడవ జరిగినప్పటినుంచి ఆమె ఆ ప్రాంతంలో ఒక ఆశ్చర్యార్థకంలయిపోయింది.

ఆ గొడవ జరిగినప్పుడు—

"అమ్మో— ఆడది కాదు" అని కొందరంటే—

"భీముడికి బాగా బుద్ధి చెప్పింది. ఇన్నాళ్ళ మగాళ్ళు చెయ్యలేని పని చేసిందని" అని కొందరన్నారు.

ఇహ ఇప్పుడు—

పొలం గట్టున నిలబడి కూలీలకి పనులు పురమాయిస్తూ, అజమాయిషీ చేస్తూ, పొలం దుక్కి దున్నించడం, నాట్లు వేయించడం స్వంతంగా చేస్తుంటే—

అదీ ఆశ్చర్యంగానే ఉంది.

ఎండలో తిరగడంవల్ల, శరీర శ్రమవల్ల ఆమె వడలిపోయి బాగా రంగు తగ్గింది.

దయానంద్ వీలైన సహాయం చేస్తూనే ఉన్నాడు. చీకటి పడ్డాక భోజనాలు ముగించి అరుగుమీద కూర్చుని కబుర్లు చెప్పుకుంటుంటే— కొందరు కూలీలు, రైతులు అక్కడ చేరుతుంటారు.

దయానంద్ వివేకానందుని రచనల గురించి, ఆయన అనుభవాలగురించి వివరించి చెప్తుంటాడు. ఝాన్సీ పట్నం విశేషాలు చెప్తుంది.

ఝాన్సీ వచ్చాక సోమయ్యకి, మాలక్ష్మికి కొత్త జీవితం ప్రారంభం అయినట్టుగా ఉంది. అంతకుముందు తమ జీవితంలో లేని 'రుచి' ఏదో వాళ్ళకి తెలిసి వస్తోంది.

ఝాన్సీకి అంతర్గతం తను కోరుకున్న ప్రశాంతత, సంతృప్తి, శాంతి లభిస్తున్నాయి.

పొలం పనులు ఒకదాని వెంట ఒకటి ఆమెకు ఊపిరి సలపకుండా చేస్తున్నాయి.

కాలం బాగానే సాగిపోతోంది.

కాని—

కాలం గాలం లాంటిది.

కాలం సవాల్ వంటిది.

ఎప్పుడు తన రంగుల సంచీలోంచి ఏ అద్భుతాన్ని, ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని, విషాదాన్ని బైటికి తీస్తుందో చెప్పలేం. కాలం విసిరే సవాల్‌ని స్వీకరించి దాంతో పోరాడి ముందుకి వెళ్ళగలిగిన మనిషికే— జీవితం బావుంటుంది.

కాలం విసిరే గాలానికి దొరికిపోయిన మనిషికి జీవితం దుర్భేద్యమూ, కంటకమూ అవుతుంది.

సోమయ్య ఓ రోజు ఏదో పసరు ఆకు కోసం దగ్గర్లో ఉన్న కొండమీదకి వెళ్ళాడు. అలా వెళ్ళడం అతనికి మొదటిసారి కాదు— పూర్వం అనేకసార్లు వెళ్ళాడు.

పసరు కోసుకుని తిరిగి వస్తూ కాలుజారి పడ్డాడు. పడ్డ మనిషి బంతిలా దొర్లుకుంటూ కొంతదూరం వచ్చి ఆగాడు.

కూడా ఉన్న కూలి మనిషి అతికష్టం మీద అతన్ని భుజాన వేసుకుని ఇంటికి తీసుకువచ్చాడు. డాక్టర్ వచ్చి వైద్యం చేశాడు. ఒళ్ళంతా దెబ్బలు తగిలి పచ్చి పుండులా తయారైంది. తుంటి దగ్గర ఎముక విరిగింది.

వయసు అతనికి వ్యతిరేకంగా ఉంది. అంతే— సోమయ్య మళ్ళీ కోలుకోలేదు. ఇరవై రోజులపాటు మంచంమీద ఉన్నాడు. ఒదాని తర్వాత ఒకటి రకరకాల జబ్బులు అతన్ని చుట్టుముట్టాయి. ఓరోజు ఆఖరిశ్వాస పీల్చాడు.

మాలక్ష్మి గుండె చెరువై పోయేటట్టు ఏడ్చింది. భార్యాభర్తల్ని మొదట ఆకర్షణ కట్టి పడేస్తుంది. తర్వాత స్నేహం కలిపి ఉంచుతుంది. తర్వాత ఒకరి కష్టసుఖాలు ఒకరు చూసుకునే బంధం కట్టి పడేస్తుంది.

చివర్న తోడునీడగా— తమ అనుభవాలకు, అనుభూతులకు ఒకరికొకరు సాక్షీ భూతంగా కలిసి జీవిస్తారు—

ఆ వయసులో తన పినతల్లికి అలాంటి కష్టం కలిగినందుకు ఝాన్సీ చాలా బాధపడింది.

అందరికీ మించి కన్నీరు మున్నీరుగా ఏడ్చినవాడు దయానంద్.

అతను ఎక్కడ్నించి వచ్చాడు. ఎవరికీ తెలియదు. ఎందుకు ఆ ప్రాంతానికి వచ్చాడో తెలియదు. అతను అక్కడికి వచ్చిన రోజు నుంచి తన చివరిరోజు వరకు అతన్ని హితుడిగా, స్నేహితుడిగా ఆదరించిన వాడు సోమయ్య.

దయానంద్ గతం గురించి సోమయ్యకి తప్ప ఆ ప్రాంతంలో ఎవరికీ తెలియదు.

అంతటి వేదాంతి అల్లా చిన్నపిల్లాడిలా ఏడవడం చూసిన ఝాన్సీకి ఎంతో సంభ్రమం కలిగింది.

సోమయ్యకి అంత్యక్రియలు దయానంద్ స్వయంగా చేశాడు.

అతని కోరిక ప్రకారం పొలంలో అతని సమాధి కట్టారు.

దయానంద్ ప్రతిరోజు కాసేపు ఆ సమాధి దగ్గరే మౌనంగా

కూర్చుని వస్తుంటాడు. ఇలాంటి సమయంలో నాతో నువ్వున్నావు కాబట్టి సరిపోయింది. లేకపోతే ఒక్కదాన్ని ఇంత కష్టాన్ని ఎలా భరించేదాన్ని" అంటుంది మాలక్ష్మి ఝాన్సీతో—

ఓసారి ఆ మాటలు విన్న దయానంద్ "మనిషికి కష్టం కలిగించిన దేవుడే అది తట్టుకునే నిబ్బరాన్ని, ఓదార్చేందుకు మనుషుల్ని సమకూరుస్తాడు" అన్నాడు.

అతను చెప్పే విషయాలు ప్రాపంచిక జీవితానికి సంబంధించినవిగాను, సూక్ష్మం గ్రహింపజేసేవిగాను ఉంటాయి.

* * *

ఓ రోజు మధ్యాహ్నమే రాజేష్ స్కూలు నుంచి తిరిగి వచ్చేశాడు. అప్పుడే పొలం నుంచి వచ్చిన ఝాన్సీ కొడుకుని చూసి ఆందోళన పడింది.

రాజేష్ తల్లిని చూడగానే ఏడుపు మొదలెట్టాడు. పైగా మొహం రక్తపు చారలు కనిపించేట్టుగా గీరుకుపోయి ఉంది. కుడి కంటి కింద భాగాన ఏదో గట్టి వస్తువు తగిలినట్టుగా నల్లగా మచ్చ ఏర్పడింది.

కొడుకుని ఆ స్థితిలో చూసిన ఝాన్సీకి దుఃఖం ఆగలేదు. అయినా కష్టం మీద సంబాళించుకుని అతన్ని అక్కున చేర్చుకుని "ఏమైంది నాన్నా?" అనడిగింది.

"స్కూల్లో నేను మరో పిల్లాడు పోట్లాడుకున్నాం. వాడు నా మొహమంతా గోళ్ళతో గీరేసి— ఇదిగో ఇక్కడ గట్టిగా గుద్దాడు." రాజేష్ ఏడుస్తూ చెప్పాడు.

"పోట్లాడుకున్నారా? ఎందుకు?"

"మరేమో— మరేమో—"

"చెప్పు— ఏమైంది?"

"మరి నువ్వేమో మా నాన్నని చంపేసావని అన్నాడు. లేదు— మా నాన్న దెబ్బతగిలి చచ్చిపోయాడన్నాను.

వాడు అదేమాట మళ్ళీమళ్ళీ రెట్టించాడు. నాకు కోపం వచ్చి కొట్టాను. వాడూ కొట్టాడు"

ఝాన్సీ మ్రాన్పడిపోయింది.

ఆమెకు నోటమాట రాలేదు.

ఆమెకు మెదడుకి నిప్పంటుకున్నట్టుగా ఉంది. తన గుండె కాలిపోతున్నట్టుగా, తను భూమిలోపలకి దిగిపోతున్నట్టుగా అనిపించింది.

కాసేపు ఆమె కళ్ళ ముందు ప్రపంచమంతా తిరిగిపోతున్నట్టు— చీకటి తనని కమ్మేసినట్టు అనిపించింది.

జరిగిపోయింది.

ఏది జరగకూడదని తాను ఇన్నాళ్ళు మదనపడిందో అది జరిగిపోయింది.

తెలిసిపోయింది.

ఏ విషయం ఎట్టి పరిస్థితుల్లోను రాజేష్‌కి తెలియకూడదని తాను ఇన్నేళ్ళు జాగ్రత్తపడిందో ఆ విషయం తెలిసిపోయింది.

ఇన్నాళ్ళు జాగ్రత్తగా మూసి ఉంచిన గుప్పెట తెరుచుకుపోయింది.

ఇహ వాడి బుర్ర నిండా—

ఆలోచనలు— ఆలోచనల సర్పాలు.

సందేహాలు— సందేహాల మొసళ్ళు.

అనుమానాలు— అనుమానాల పెనుభూతాలు—

అపనమ్మకాలు— మనిషిని సుడిగుండంగా చుట్టుకుని హింసించే అపనమ్మకాల కొండచిలువలు...

ఆ షాక్ నుంచి తేరుకునేందుకు ఆమెకు పది నిముషాలు పట్టింది.

భగవాన్— జీవితంలో ఆనందానికి పక్కనే ఇనుప పళ్ళ చక్రంలాంటి ఆందోళన రాపిడిని సృష్టించి ఎంత బాధపెడుతున్నారయ్యా— అనుకుంది.

అంతలోనే తన ప్రవర్తనకి తానే సిగ్గుపడింది. తన మౌనం వాడి అనుమానాలను ధృవపరుస్తుందన్న ఆలోచన కలిగింది.

"ఎవరన్నారా మాట?"

"రంగా అని మా క్లాసబ్బాయి"

ఝాన్సీకి మెరుపులాంటి ఆలోచన వచ్చింది.

"చూడు నాన్నా! అదంతా అబద్ధం. అలా ఎవరైనా ఏదైనా చెప్పినా నమ్మకు— నేను నీ తల్లిని— నీకు అబద్ధం చెప్పను కదా— అందుచేత నేను చెప్పిందే నువ్వు వినాలి—

మీ నాన్నని—

మీ నాన్నని నిజంగా నేను చంపలేదు. ఆయన కింద పడి తలకి దెబ్బతగలడంవల్ల చచ్చిపోయారు.

రాజేష్ తల్లి చెప్పిన మాటలు జాగ్రత్తగా ఆలకించాడు.

"నువ్వు లోపలికెళ్ళి మొహం కడుక్కుని బట్టలు మార్చుకో" అంది.

రాజేష్ లోపలికి వెళ్ళిపోయాడు.

పాలేరుని పిల్చి బండి కట్టి సిద్ధం చెయ్యమంది. తను కూడా బట్టలు మార్చుకుని ఇంటి ముందరకి వచ్చే సరికి— అప్పుడే వచ్చిన దయానంద్ పక్కనే సైకిల్ స్టాండ్ వేస్తున్నాడు.

ఆమె అర్జంటుగా ఎక్కడికి వెడుతుందో తెలియక అడగడం ఇష్టంలేక అక్కడే నిలబడి పోయాడు.

"రాజేష్ స్కూలుకి వెడుతున్నాను"

"ఏం— ఫీజు కట్టాలా— నేను రేపువెళ్ళి కడతాను"

"కాదు....."

"మరి?"

ఝాన్సీ విషయమంతా చెప్పింది. అంతా విన్న దయానంద్" వెళ్ళి ఏంచేస్తావ్??" అనడిగాడు.

"ఆ కుర్రాణ్ణి మందలించి వస్తాను— అసలు వాడెవడో, వాడికీ విషయం ఎలా తెల్సిందో..."

"అదంత అవసరం కాదనుకుంటాను"

"ఎందుకని?"

"మరింత అల్లరిచేసుకోడం అవుతుంది. అలా అడిగినందువల్ల ఉపయోగమూ ఉండదు. లోకులు కాకులు రకరకాలుగా అనుకుంటూ ఉంటారు"

"అసలా పిల్లాడికి ఈ విషయం ఎలా తెలిసిందో...."

నేను నీకో విషయం చెప్పలేదు"

"ఏమిటది?"

"నువ్వు భీముణ్ణి కొట్టినప్పుడు రాజమండ్రి నుంచి వచ్చే పేపర్లో ఆ విషయం పడింది. అది రాస్తూ పూర్వం నీ కోర్టు కేసుగురించి కూడా రాశాడు. అది ఎవరో చదివి ఉంటారు— అలా అలా ఆ విషయం ఆ పిల్లాడికి తెలిసి ఉంటుంది. చిన్నపిల్లాడు కాబట్టి ఏం మాట్లాడాలో తెలియక...."

ఝాన్సీ మొహంలో రంగులు మారడం దయానంద్ గ్రహించాడు.

"నువ్వు దీన్నిగురించి బాధపడాల్సిందేమీ లేదు. రాజేష్ ఆ విషయం నమ్మకుండా ఉండేట్టు చూసుకోవాలి— అదే కొన్నాళ్ళపాటు వాడికీ వయసు వచ్చి విచక్షణాజ్ఞానం వచ్చాక తెలిసినా


తేనె మనిషి

ఈ బొమ్మను తలాయిన చూస్తే ఏమనిపిస్తుంది? ఏ అంతరిక్ష యాత్రికుడి బొమ్మో అనిపిస్తుంది. మరికాస్త నిదానం చూస్తే...? మానవాకారం పొందిన తేనెతుట్టె కాబోలనిపిస్తుంది.

నిజమే! కానీ ఆ తేనెతుట్టెకు ఆకారంగా వున్న ఆకారం ఒక సజీవ మానవుడిదే!

అమెరికాకు చెందిన ఈ వింత మానవుడి పేరు మాక్స్‌బెక్. వయస్సు 21. తేనెటీగలంటే అతనికి వల్లమాలిన ప్రేమ. ఆ ప్రేమ అతనికి ఎంతగా ఎంటబట్టిందంటే, తేనెటీగలను లక్షలాలా ఒంటి బట్టించుకోనిదే అతని తనివి తీరలేదు.

దాదాపు 70 వేల తేనెటీగలకు



మాక్స్‌బెక్ కాయం కల్పితమైంది. అవి అతని శరీరాన్ని ఎంచక్కా ఆశ్రయించి, అదే తమ యిల్లు వాకిలి వేసుకుని బతుకుతున్నాయి. వాటి మొత్తం పది కె.జీలుంటుంది. ఐనా బెక్‌కు అదేమంత బరువనిపించడం లేదు. అదేమయ్యా అంటే, "తరువుకు కాయ భారమా తల్లికి పిల్ల భారమా" అంటూ కవిత్వంలో పడతాడు.

ఇలా తేనెటీగలకు శరీరాన్ని అంకితం ఇచ్చి "మధువజీవి" కావడం ఇదే మొదటిసారి కాదు. ఇదివరలో మరో పుణ్యపురుషుడు ఇలాగే 35 వేల తేనెటీగలకు ఆశ్రయం కల్పించి చరిత్ర ప్రసిద్ధుడయ్యాడు. ఇప్పుడు బెక్ జీవితాన్ని అతని తండ్రి గిన్నిస్ బుక్ పుటల్లో వేయకోవాలనీ. "ఎందరో మహానుభావులు...."

—పి.గోపాలస్వామి

ఖరవాలేదు. ఏది మంచో, ఏది చెడో వాడే గ్రహించుకుంటాడు"

ఝాన్సీ మాట్లాడకుండా దయానంద్ మొహంలోకి చూస్తూ ఉండిపోయింది.

"ఈ ప్రాంతానికి వచ్చిన కొత్తలో నన్ను కూడా ఇలాగే బాధపెట్టారు"

"నిజంగా?"

"ఆ— అసలు ప్రపంచమే అలాంటిది. ఒకరి గురించి చెడ్డగా మాట్లాడుకుని ఆనందపడుతుంది. నేను పెళ్ళాన్ని హత్యచేసి ఇక్కడికి పారిపోయి వచ్చానని చెప్పుకునేవారు.

నన్ను మొదట్నుంచీ అర్థంచేసుకుని ఓ చిర్నవ్వుతో, ఓ మంచి మాటతో ఆదరించిన వారు మీ బాబయ్య, పిన్ని.... అందుకే వాళ్ళిద్దరి మీదా నాకంత అభిమానం."

"అయితే స్కూల్‌కి వెళ్ళొద్దా?"

"వద్దు— నేను రేపు వెళ్ళి తిరిగి తీసుకువస్తాను— నువ్వు కంగారుపడకు"

"ఏమిటో— ప్రశాంతంగా బతుకుతున్నానని ఆనందపడ్డాను. మధ్యలో ఇదొకటి— ఇంక నాకు మనశ్శాంతి ఉండదు" ఝాన్సీ చాలా బాధపడుతుందని ఆమె మాటలవల్ల తెలుస్తోంది.

దయానంద్ నవ్వారు.

"అందుకే వివేకానంద ఏమంటారో తెల్సా—" జీవితం సముద్రం లాంటిది. ఓ చోట పెద్ద అలలేవిందంటే ఆ నీళ్ళు మరో చోట తగ్గి ఉంటాయి"— జీవితంలో శాంతి కూడా అలాంటిదే— ఓ సారి ఎక్కువ— మరోసారి తక్కువ— సమన్వయ పర్చుకుని బతకడంలోనే చమత్కారం ఇమిడి ఉంది."

ఝాన్సీ మరో కొన్ని నిముషాలు ఏమీ మాట్లాడకుండా ఉండిపోయింది.

"సరే— ఈ సారికి నేను పట్టించుకోదల్చుకోలేదు— కాని ఇదే ఆఖరు—

ఈసారి ఎవరైనా ఏదైనా అంటే సహించేది లేదు" అంది.

ఆమె ఆవేశంతో, కోపంతో అలా అందనడానికి వీల్లేదు. దయానంద్‌కి ఆమె కళ్ళలో నిశ్చయం, గెడ్డం కింద బిగుసుకున్న కండరం, నుదుటిమీద ఒక క్షణం లేచిన రక్తనాళం స్పష్టంగా కనిపించాయి..

అతను ఏమీ మాట్లాడకుండా ఉండిపోయాడు.

* * *

ఝాన్సీకి భర్త తాలూకు ఆస్తి అమ్మగా వచ్చిన సొమ్మంతా అందింది. ట్రాక్టర్ కోసం తీసుకున్న బ్యాంక్ లోన్ కట్టేసి మిగిలిన డబ్బు బ్యాంకులో వేసుకుంది.

మాలక్ష్మికి ఆరోగ్యం క్షీణిస్తోంది. వయసు ఒక పక్క ఆమెను క్రుంగదీస్తుంటే, సోమయ్య మరణం ఆమె మీద విపరీతమైన ప్రభావం చూపించింది. సోమయ్య పోయాక ఆమె మళ్ళీ నవ్వలేదు... తుళ్ళలేదు....

మొదట్నుంచీ కష్టమూ, సుఖమూ ఇద్దరూ పంచుకున్నారు. అతను వెళ్ళిపోతే ఆ కష్టం ఆమె ఒక్కతె భరిస్తోంది.

ఆమె ఎప్పుడూ నిర్లిప్తంగా, నిరాశగా ఉంటుంది. ఆమె బాధ మరిపించి ఆమెను మామూలు మనిషిని చెయ్యడానికి ఝాన్సీ చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు.

ఏదైనా అంటే "నేనాయన పిలుపు కోసం ఎదురుచూస్తున్నాను" అంటుంది.

ఏదైనంత వరకు ఆమె ఒక్కతె కూర్చుని ఏదో ఆలోచిస్తూంటుంది.

ఝాన్సీ, దయానంద్ ఆమె గురించి ఆందోళన పడుతుంటారు. చివరికి వారిద్దరూ ఆలోచించి సోమయ్య పేరుమీద ఒక వయోజన విద్యాకేంద్రం పెట్టారు. పక్క ఊళ్ళో ఉన్న మాష్టారు ప్రతిరోజు రాత్రి అక్కడి కేంద్రంలో పెద్దవాళ్ళకి పాఠాలు చెప్తారు. దయానంద్ ఆ ఊళ్ళోను, చుట్టుపక్కల గూడాల్లోను తిరిగి దాదాపు ఏభైమందిని కేంద్రంలో చేర్చారు. ఆ కేంద్రం నడపడానికి ప్రభుత్వం మీద ఆధారపడకుండా దాని నిర్వహణకి అయ్యే ఖర్చంతా తానే భరిస్తానని ఝాన్సీ నిర్ణయించింది.

వయోజన విద్యాకేంద్రం నడపడానికి ఇంటికి దగ్గర్లో ఉన్న ఖాళీ స్థలంలో రేకుల షెడ్ వేశారు. దయానంద్ దాని నిర్వహణ వ్యవహారమంతా చూస్తాడు. మాలక్ష్మికి ఈ పథకం బాగా నచ్చింది. ముఖ్యంగా అది తన భర్త పేరుమీద నడపడం ఆమెకెంతో సంతోషంగా ఉంది.

రోజూ మాష్టారు పాఠాలు చెప్పినంతసేపు ఆమె ఆ షెడ్ లోనే కూర్చుంటుంది.

* * *

ఝాన్సీ ఆ ఊరికి వచ్చి నాలుగు సంవత్సరాలైంది. ఈ నాలుగేళ్ళలో ఆమె ఎన్నో ఆటుపోట్లు చూసింది. పొలాలు కొన్నిసార్లు విపరీతంగా పండి ఆమెకు బంగారపు వర్షం కురిపించాయి. కొన్నిసార్లు నష్టాలూ వచ్చాయి.

"ఇక్కడ పూర్తిగా భూమినే నమ్ముకుంటే ప్రమాదం" అని సోమయ్య పూర్వం చెప్పిన మాట ఆమెకు గుర్తుంది. అందుకే ఆమె ఓ ఇరవై గొర్రెల్ని పెంచుతోంది. ఇది కాకుండా నాలుగు సంచి గేదెలు, కోళ్ళు ఉన్నాయి. కూరలు పండుతాయి. కంది పండుతుంది.

ఓ సంవత్సరం మిరప బాగా పండటం, రేటు విపరీతంగా పెరగడంతో ఆమె చాలా లాభం పొందింది. ఆ సంవత్సరం తన దగ్గర పనిచేసే కూలీలందరికీ గుడిసెలు బాగుచేయించింది. కూలీల పిల్లల్ని స్కూలుకి వెళ్ళమని ప్రోత్సహిస్తుంది. వాళ్ళకి బట్టలు కుట్టించడం, పుస్తకాలు కొనిపెట్టడం లాంటి సహాయం చేస్తుంది.

కూలీలు, వారి కుటుంబాలు ఝాన్సీని ఎంతో గౌరవంతో, ఆదరణతో చూస్తారు.

ఒసారి స్కూల్లో రంగా అనే కుర్రాడు రాజేష్‌తో ఝాన్సీ భర్తని హత్య చేసిందని అనడం తప్ప— ఎప్పుడూ ఆ విషయం మళ్ళీ ఎవరూ ఎత్తలేదు.

ఆమె మనసులోంచి ఆ విషయం ఎప్పుడో చెరిగిపోయింది.

ఆ నేలని నమ్ముకుని బతుకుతున్నంతకు ఆ జేంలో, అక్కడి మనుష్యులతో మమేకం అయి బతకాలన్నది ఆమె ఆలోచన.

వ్యవసాయంలో మెళుకువలన్నీ తెలిసాయి. నష్టపోకుండా జాగ్రత్తగా ఫలితం ఎలా రాబట్టుకోవాలో తెలిసింది. చేతిలో బోలెడు డబ్బుంది. మంచి సలహాలిచ్చి, మంచిచెడు వివరించి చెప్పి, వెలుగువైపుకి నడిపించే మార్గదర్శి దయానంద ఉన్నాడు.

అన్నిటికీ మించి ఏదో చెయ్యాలన్న తపన ఉత్సాహం ఉన్నాయి—

ఝాన్సీ కళ్ళు ఆకాశంవైపు చూస్తున్నాయి. వెలుగుకోసం వెతుక్కుంటున్నాయి.

*

"ఇక్కడో ఆసుపత్రి పెడితే ఎలా వుంటుంది?"

ఊహించని ఝాన్సీ ప్రశ్నకి దయానంద ముందు ఆశ్చర్యపోయాడు.

రెండు నిముషాలు ఆలోచించి "నడపడం కష్టం అవుతుందేమో—బోలెడు డబ్బు కావాలి" అన్నాడు. "డబ్బు గురించి ఆలోచించనక్కర్లేదు. అది నేను చూసుకుంటాను. నడపడం విషయం మీరు చూసుకోవాలి."

దయానంద మొహంలోకి చూస్తూ అంది.

"ఇక్కడ ఎవరికీ సరైన వైద్య సహాయం లేదు. ఓ డాక్టర్ని తీసుకొచ్చి ఆసుపత్రి పెడదాం. అతనికి నెలకింత అని జీతం ఇద్దాం. ప్రతి రోగి దగ్గరే రెండ్రూపాయలు వసూలు చేద్దాం. ఆ డబ్బుతో మందులు కొందాం. ఇంకా ఎక్కువ ఖర్చైనా పరవాలేదు. నేను పెడతాను. రోగాలతో, అశుభతతో జీవిస్తున్న ఈ ప్రజల్ని చూస్తే నాకు చాలా చాలా జాలేస్తోంది."

ఇద్దరూ కలిసి ఈ విషయం మాలక్ష్మితో చెప్పారు.

ఆమె వెంటనే ఒప్పుకుంది.

అంతే కాదు—

ఆసుపత్రి కట్టడానికి, మొదట్లో కావల్సినవన్నీ కొనడానికి అయే ఖర్చంతా తను భరిస్తానంది.

డాక్టర్ కోసం దయానంద చాలాచోట్ల తిరిగాడు. అంత మారుమూల ప్రాంతంలో పని చెయ్యడానికి ఎవరూ ఒప్పుకోలేదు.

ఈ దేశంలో వైద్యవృత్తి చిత్రంగా వుంటుంది. పల్లెటూర్లో పుట్టి పెరిగి డాక్టర్ కోర్సు చదువుతున్న వారుకూడా పల్లెల్లో పని చెయ్యడానికి ఇష్టపడరు.

నిజానికి పల్లెల్లో ఉన్నంత గౌరవం డాక్టర్లకి పట్నాల్లో దొరకదు. పట్నాల్లో, నగరాల్లో డాక్టర్ని ఓ వ్యాపారస్తుణ్ణి చూసినట్లో, ఓ షాపువాణ్ణి చూసినట్లో చూస్తారు.

"నువ్ కాకపోతే మరొకడు." అన్న ధోరణిలో ప్రవర్తిస్తారు. అక్కడే చాలామంది డాక్టర్లు ఉండటం దేనికి కారణం కావొచ్చు.

పల్లెల్లో అయితే డాక్టర్ ప్రజలకి నిజంగా దేవుడే!

ఆ ఊరి ప్రెసిడెంట్‌కి, ఎం.ఎల్.ఏ.కి లేని గౌరవం డాక్టర్‌కి లభిస్తుంది. అయినా నగరాల్లో చదువుకుని ఆ జీవిత విధానానికి అలవాటు పడినందువల్ల— డాక్టర్లు పట్నాల్లో, నగరాల్లో బతకడానికే ఇష్టపడతారు.

"ఆ— ఆ మారుమూల ప్రదేశానికి ఎవరొస్తారు?" అని కొందరు.

"ఆ జీతం ఏం సరిపోతుంది?" అని కొందరు ఆ ఊరికి రాలేమన్నారు.

చివరికి అక్కడికి కొంతదూరంలో వున్న క్రిష్టియన్ మిషనరీ ఆసుపత్రి వారు రోజూ ఓ డాక్టర్ని ఆ ఊరుకి పంపడానికి ఒప్పుకున్నారు. మిషనరీ ఆసుపత్రుల వాళ్ళు ప్రజలకి చేసే సేవ కొనియాడదగింది. మత ప్రచారానికి ఈ ఆసుపత్రుల్ని ఉపయోగించుకుంటారని కొంత విమర్శలేకపోలేదు. పోనీ అందుకోసమైనా మిగిలిన మతాలవారు సేవ చెయ్యడం లేదు కదా!

ఓ శుభ ముహూర్తాన "సోమయ్య స్మారక ఆసుపత్రి" ప్రారంభోత్సవం జరిగింది.

మాలక్ష్మికి ఆనందంతో వణుకుపుట్టింది. ఝాన్సీకి ఆనందంతో కాళ్ళుచేతులు ఆడలేదు. దయానంద తృప్తితో మాట్లాడలేక పోయాడు.

అవును!

ఆ ఊరి ప్రెసిడెంటుకి వణుకుపుట్టింది.

అతనికి కాళ్ళుచేతులు ఆడలేదు.

అతనికి నోటమాట రాలేదు..

ఎక్కణ్ణుంచో అక్కడికి వచ్చి— వ్యవసాయంలో అందెవేసిన చెయ్యిగా మారి, వయోజన విద్యాకేంద్రం మొదలుపెట్టి, ఇప్పుడు ఆసుపత్రి ప్రారంభించి— కూలినాలీలకు మంచి కూలీ ఇచ్చి— వాళ్ళపిల్లల మంచి చెడ్డలు చూసి ఆ ఊళ్ళోను, చుట్టుపక్కల గూడాల్లోను పేరు ప్రతిష్ట సంపాదించుకుంటున్న ఝాన్సీ అంటే అతడికి భయంగా ఉంది.

వచ్చే ఎన్నికల్లో ఆమె కనుక పోటీ చేస్తే తన పదవి పోవడం ఖాయం.

ఆసుపత్రి ప్రారంభించిన రోజున అతనికి చాలాసేపు నిద్ర పట్టలేదు—

నిద్రపట్టిన కాసేపు పీడకలలు, పాడుకలలు వచ్చాయి.

ఆ రాత్రి ఝాన్సీమాత్రం హాయిగా ఆనందంగా, తృప్తిగా నిద్రపోయింది.

మాలక్ష్మికి కలలో సోమయ్య చిర్నవ్వులతో కనిపించాడు.

సమాజానికి ఏదైనా మంచి తలపెడితే— కొందరు ఎలా విపరీతార్థాలు తీస్తారో, దాని పరిణామాలు ఎలా ఉంటాయో ఝాన్సీ ఆలోచించలేదు— మంచి అనుకున్నది తను చేస్తుంది. భూమి తలకిందులైనా వెనక్కి తిరగదు.

మొండితనం ఆమె బలహీనత, మొండితనమే ఆమె బలం కూడా! అక్కణ్ణుంచి చూస్తే అతనికి చెట్లు, కొండలు, పచ్చదనం, సూర్యోదయం, సూర్యాస్తమయం స్పష్టంగా కనిపిస్తాయి.

ఓ గదిలో అతని మంచం, టేబులు, కుర్చీ ఉంటాయి. ఎదురుగా బెంచిమీద పాతకాలం నాటి వీణ శ్రుతి చెయ్యబడి ఉంటుంది. గోడకున్న గూళ్ళలో పుస్తకాలుంటాయి. రెండో గదిలో వంట సామాగ్రి ఉంటుంది.

అతనికి ఎక్కువభాగం పోస్టులో వచ్చే పుస్తకాలకి ఖర్చవుతుంది.

ఆచారిగారు వచ్చి సోమయ్యకి వైద్యం చేశారు. ఎందుకైనా మంచిది— పోలవరంలో ఉన్న పెద్ద డాక్టర్‌కి చూపించమని ఆయన సలహా ఇచ్చాడు.

దయానంద జీతగాణ్ణి పంపించి పోలవరం నుంచి పెద్ద డాక్టర్ని తెప్పించాడు. ఆయన రెండు ఇంజెక్షన్లు చేసి మందులిచ్చి ఎలా వాడాలో చెప్పాడు. రెండువారాలపాటు కదలకుండా విశ్రాంతి తీసుకొమ్మని సలహా ఇచ్చాడు.

*

గొడవ జరిగిన మర్నాడు పొద్దున్నే మహాలక్ష్మి ఝాన్సీ ఇంటి వెనకాల తోటలో కాయగూరలు కోసి గంపలో పోసుకుని వీధి వైపుకి వచ్చారు.

చప్పుడు చేసుకుంటూ వచ్చిన మోటార్ సైకిల్ ఇంటి ముందాగింది. అటువైపు చూసిన ఝాన్సీరాణికి గుండె గొంతుకలోకి వచ్చింది.

మోటార్‌సైకిల్ స్టాండువేసి, టోపీ తీసి చేత్తో పట్టుకుని, మరో చేతిలో చిన్న కర్ర పట్టుకుని లోపలికి వస్తున్నాడు పోలీస్ సబిన్‌స్పెక్టర్.

"ఏమ్మా— సోమయ్యగారెలా ఉన్నారు?"

"ఫరవా లేదు. ఈ వేళ కాస్త తేలికగానే ఉంది. రండి లోపలకి." అంది మాలక్ష్మి

"ఝాన్సీ రాణి మీరేనా?" ఝాన్సీకి నాలుక పిడచ కట్టుకుపోయింది. అవునన్నట్టు తలాడించింది.

(మిగతా వచ్చే సంచికలో)

దేవాలయంలో బాల్య వివాహాలు

తమిళనాడులోని చిదంబరం దేవాలయంలో బాల్య వివాహాల్ని నిలిపేయాలంటూ ఇటీవల మద్రాసు హైకోర్టు తమిళనాడు ప్రభుత్వానికీ, దక్షిణార్కాటు జిల్లా పాలనాయంత్రాంగానికి నోటీసులు జారీ చేసింది.

నాలుగు నెలల క్రితం దీక్షితార్ల తెగకు చెందిన 12 ఏళ్ళలోపు పిల్లలు 16 మందికి చిదంబరం దేవాలయంలో వివాహాలు జరిపినట్లు పిటిషన్ వెల్లడిస్తోంది. అసలు 1929 బాల్యవివాహ నిరోధ చట్టం, 1955 హిందూ వివాహ చట్టం ఈ వివాహాల్ని నిషేధిస్తుంటే ప్రభుత్వాధికారులు, రాజకీయవేత్తలు, పోలీసు అధికారులు న్యాయవ్యవస్థ సభ్యులు క్రమం, అన్యాయం అయిన ఈ పెళ్ళిళ్ళకి హాజరవ్వటం చేత ప్రజలు చట్టాలకి విలువ



ఎంతో ఆ ఆచారాన్ని అనుసరించవద్దని పట్టుదలగా ప్రోత్సహిస్తున్నట్టే కదా!

1929 బాల్యవివాహ నిరోధ చట్టంననుసరించి 'బాల' అంటే మగ పిల్లల పరంగా 21 ఏళ్ళు నిండని వారనీ, ఆడపిల్లల పరంగా 18 ఏళ్ళు దాటనివారని అర్థం. ఈ ఇరువురిలో ఏ ఒక్కరు 'బాల' అయినా అది బాల్య వివాహమౌతుంది. ఏ పిల్లలైనా 18 ఏళ్ళు దాటకపోతే వాళ్ళు మైనర్లు అవుతారు.


అన్నీ తెలిసీ, చట్టాలు చేసే మంత్రులు, పార్లమెంటు సభ్యులవంటి వారే ముఖ్యంగా రాజస్థాన్‌లో ఇటీవలి కాలంలోనూ ఎంతో ఘనంగా మైనారిటీ తీరని ఆడపిల్లలకి పెళ్ళిళ్ళు జరిపిస్తున్నారు. తత్ఫలితంగా వీరిలో ఎందరో అనాథలుగానో, వితంతువులుగానో తయారౌతారు.

ఎవరూ చూడని మహాద్వీపం

ఆస్ట్రేలియా ఖండం ప్రపంచంలో కెల్లా అతిచిన్న ఖండంగా పేర్కొబడుతుంది. ఈ ఖండం వైశాల్యం 7, 687,000 చ.కి వరకుంటుంది. ఈ ఖండంలోని అలాస్కాను మినహాయిస్తే ఇది అమెరికా సంయుక్త రాష్ట్ర మంత ఉంటుంది—

అయితే మధ్య యుగంలో దక్షిణార్ధ గోళంలో ఒక మహాద్వీపమున్నట్లు కొన్ని కథలు చెబుతాయి. కాని దీనిని ఎవరూ చూసినట్టు దాఖలాలు లేవు.

ఒకప్పుడు ఈ ప్రాంతాన్ని 'టెరా ఆస్ట్రేలియా ఇన్ కాగ్నిటా' (అంటే అజ్ఞాత దక్షిణభూమి) అని అనేవారు. డచ్‌వారు మొదట్లో ఐరోపా వారట. వీరు మొట్టమొదట ఆస్ట్రేలియా చేరుకున్నారట. వీరు నెదర్లాండు నుండి జావా వెళ్తూ దీనిని కనుగొన్నట్లు చెబుతారు.



ఆనాడు నావికులు తూర్పు వైపు సుదీర్ఘంగా ప్రయాణం చేస్తూ ఆస్ట్రేలియా పశ్చిమ తీరప్రాంతాన్ని చూశారు. ఈ పశ్చిమ తీరప్రాంతానికి వారు హాలెండ్ అని పేరు పెట్టారు.

ఇక 1770లో ఇంగ్లీషు నావికుడు కెప్టెన్ జేమ్స్ కుక్ ఆస్ట్రేలియా తూర్పు తీరప్రాంతాన్ని కనుగొన్నాడు. దీనికి 'న్యూ సౌత్ వేల్స్' అని పేరు పెట్టాడు. ఈయనే 'బాటనీబే' అనే అఖాతంలో పయనించాడు. ఈ ప్రాంతాన్ని ఇప్పుడు 'సిడ్నీ' అంటున్నారు. ఇప్పటి సిడ్నీ ప్రాంతాన్ని ఆంగ్లేయులు 1788 వరకు తమ వలస ప్రాంతంగా పెట్టుకున్నారు.

—ఎ.పి.నాథ్



అలనాటి యువతీయువకుల
హృదయాకాశ వాణి,
కలల రాణి
యద్దనపూడి సులోచనారాణి
'జ్యోతి' కోసం ప్రత్యేకంగా
అందిస్తున్న శీర్షిక
ఏమిటో తెలుసా?
వివరాలకు వచ్చేనెల సంచిక చూడండి

పడుచుల దేవుడు!

కర్ణాటక రాష్ట్రంలోనూ, దాని సరిహద్దునగల మన రాష్ట్రంలోని మహబూబ్ నగర్ జిల్లాలోని నారాయణపేట దిని జన్లోనూ బ్రాహ్మణ, వైశ్య మొదలగు కులాలను మినహాయిస్తే మిగతా అన్ని కులాలవారు 'నర్సప్ప' అనే దేవుని సేవిస్తూ వస్తున్నారు. ఈ నర్సప్ప దేవుడు ఆడపడచుల దైవంగా పరిగణింపబడడమే వింత. అందులోనూ శ్రావణ మాసం తప్ప, మరెప్పుడు కొలవకపోవడం—తలవకపోవడం మరీ వింత. ఈ ప్రాంతంలో ప్రతి ఇంట్లోను, ఈ దేవుడికోసం ప్రత్యేకంగా ఓ గూడును ఏర్పాటుచేసి వుంటారు. ఆ గూట్లో ఈ దైవం కొలువై వుంటాడు. అయితే నర్సప్ప అంటే దశావతారాంలోని అవతార పురుషుడు కాదు.



కేవలం వారి పూర్వీకులు పెట్టిన శిల్పంగా మలచని శిల మాత్రమే వుంటుంది. ఆ శిలయే పూజనీయుడైన వారి దైవం.

ఈ దైవాన్ని ఆరాధించకపోతే ఇల్లు వాకిలి వదలి మతిభ్రమించి, అడవులంట తిరుగుతారని ఇక్కడి వారి మనస్సులో ఓ మూఢ విశ్వాసం జీర్ణించుకపోయి వుంది. ఈ ప్రాంతంలో ఎవరైనా జులాయిగా తిరుగుతుంటే నర్సప్ప పట్టినాడా? అని ఎగతాళి చేస్తుంటారు. నర్సప్ప దేవుడిని దాదాపు తొంభైశాతం స్త్రీలే కొలుస్తుంటారు. పురుషులు పూజించడం చాలా అరుదే.

—సంగంబండ జగన్నాథరెడ్డి

ఇదోరకం

చెవుల్లోంచి



రింగులు బుడగలు

ఆరోగ్యాన్ని పాడుచేసే కొన్ని అలవాట్లలో పొగ త్రాగడం ఒకటని, దాన్ని ఎలా మానేయాలో చెప్పేందుకై ఉద్గ్రంథాలు వ్రాసిన హిప్నోటిస్టులు, గంటలకొద్దీ చెప్పిందేచెప్పి మెదడు తినగల సైకియాట్రిస్టుల మాటలు రాప్‌ఫిలిప్ అనే ఆయనలో వీసమెత్తుమార్పును తేలేకపోయారు. వీళ్ళ బాధ పడలేక రాప్ చాలాసర్లు సిగరెట్టు కాల్చడం మానేసాడట.

రానురాను రాప్‌కి ఆత్మస్థైర్యం తగ్గిపోతోందనిపించసాగింది. సిగరెట్ మానేసే ప్రయత్నం తీవ్రంగా అమలులో పెడదామని అనిపించింది. పాతికేళ్ళ అలవాటును ఒక్కసారిగా అరికట్టడం అతనికి కష్టమైపోతోంది. ఇంటి బయట రాప్‌ని చూసి మూతిని తిప్పుకునే వారి సంఖ్య అధికమై పోసాగింది. కన్నతల్లి నుంచి కట్టుకున్న భార్యవరకు అందరూ అతడ్ని వెడపురుగులా చూసేవారు. ఫామిలీ డాక్టరు అతని ఆరోగ్యాన్ని పరీక్షించి ఈ అలవాటు మానకపోతే పరిస్థితి విషమిస్తోందని హెచ్చరించేశాడు కూడా. పుట్టిన వారు గిట్టక తప్పదు. కాకపోతే సిగరెట్ అతిగా తాగేవాడు మర్కొస్త ముందుగా. అందుకని అలవాటు మానేద్దామన్నా మానలేకపోయాడు. లేకపోతే సిగరెట్ త్రాగడంలో భావాతీత ధ్యానాన్ని అందుకుంటున్నాడు. అప్పటి నుంచి సిగరెట్ కొత్తపద్ధతిలో త్రాగేవాడు. రాప్ ఫిలిప్ జేబులోంచి సిగరెట్ పాకెట్ నెమ్మదిగా తీసి ఆ పెట్టె మీదున్న పేరు బొమ్మను నెమ్మదిగా చూస్తూ చదువుతూ రెండు [illegible] నిముషాలతరువాత ఆ పెట్టెలో ఒక సిగరెట్‌ను తీసి ఫిల్టర్ వైపు మూడుసార్లు నెమ్మదిగా పెట్టెకేసి కొట్టిన పిదప పొగాకు కమ్మదనాన్ని ఆస్వాదిస్తూ ఎలాంటి హడావిడి లేకుండా 'రిలాక్సింగ్ మూడ్'లో వుంటూ సిగరెట్‌ను పెదవుల మధ్య వుంచి మరింత నిదానంగా వెలిగించి గుండెల నిండా దమ్ము లాగుతూ పొగను వివిధ రూపాలు వచ్చేట్లుగా బయటకు వదిలేవాడు. ఈ పద్ధవల్ల త్రాగే సిగరెట్‌ల సంఖ్య కొద్ది కొద్దిగా తగ్గిపోసాగింది. ఈ పద్ధతి ఎందరో స్నేహితులకి చెప్పేవాడు. కొందరిని మార్చగలిగాడు కూడా.

రాప్ ఫిలిప్ అలవాటును కొందరిని ఆకర్షించగలిగింది ఒక రోజు ఇంట్లో ఈ పద్ధతిలో సిగరెట్ కాలుస్తోంటే రాప్ చిన్న తమ్ముడు ముద్దుముద్దుగా కొత్త కోరికను కోరాడు. రాప్‌కి మతిపోయింది. తమ్ముడి కోరికను తీర్చద్దామనే ప్రయత్నంలో



సిగరెట్ పొగను బయటకు వదలకుండా నోటిలోనే బంధించడం మొదలెట్టాడు. తొలిరోజుల్లో ప్రయత్నం విఫలమైనా విజయసాధనకై పట్టుదలతో కృషి చేయనారంభించాడు. నోట్లో ఉన్న పొగ బయటపడే మార్గం లేక క్రమక్రమంగా ముక్కు చెవి ద్వారా కొద్దికొద్దిగా రావడం మొదలెట్టింది పొగను బయటకు రాకుండా ముక్కు నోరు బంధించడం వల్లె చెవి ద్వారా బయటకు రావడం చూసిన కుటుంబ సభ్యుల ద్వారా చుట్టుపక్కల వారికి వారికి ఆ వూరంతా తెలిసిపోయింది.

రాప్ ఫిలిప్‌ని చూడటానికి తండోపతండాలుగా జనం రావడం మొదలెట్టారు. యువకులు పట్టుబట్టి రాయ్ చేస్తున్న ప్రదర్శనపై లక్షలాది రూపాయలు పందాలు కూడా వేసుకున్నాయి. బ్రిటన్‌లో చెస్టర్ నగరంలో ఇంజనీర్‌గా పని చేస్తున్న రాయ్‌ఫిలిప్ పేరు దేశవ్యాప్తంగానే కాక ప్రపంచమంతగా మార్మోగింది. నగరంలో ఏ కార్యక్రమం జరిగినా రాయ్ ప్రదర్శనే ప్రత్యేకంగా ఉండేది. ఈ ప్రదర్శనమీద లభించే ఆదాయాన్ని రాప్ 'కాన్సర్ చారిటీ'కి ఇచ్చేసేవాడు.

ఈ మిస్టరీని ఛేదించేందుకై వచ్చిన డాక్టర్ల బృందం రాప్‌ని పరీక్షించి అతడు త్రాగే పొగ నోట్లో ఉన్న 'యుస్టాచియన్' నాళం ద్వారా చెవిలోకి వెళ్ళి కర్ణభేరిలో ఏర్పడిన చిన్నరంధ్రం ద్వారా బయటకు వస్తోందని చెప్పగలిగారు. పైగా ఈ ప్రదర్శనలు తగ్గిస్తే మంచిదని సలహా ఇచ్చారు కాని ప్రజలు, స్నేహితులు, బంధువులు మాత్రం రాప్ కనబడగానే చెవి ద్వారా పొగ తెప్పించమని, ఆ ఎంత చూపించమని పట్టుబట్టేవారు. సిగరెట్‌పై మోజుతగ్గినా ఈ బాధ తగ్గలేదు.

రాప్ ఆలోచించి మరో కొత్త [illegible] ప్రదర్శన ఇవ్వడం మొదలెట్టాడు. సబ్బు నురగ నీటిని తాగి చెవి ద్వారా బుడగలను బయటకు తెప్పించేవాడు. ఇక తనను పొగ లాగమని అడగరనుకున్న రాప్‌కి ఇప్పుడు మరో సమస్య ఎదురైంది. సిగరెట్ పొగను, సబ్బు బుడగలను చెవి ద్వారా తెప్పించమని అర్ధించి వేధించుకు తినేస్తున్నారు మిత్రులు.

సరదాగా తమ్ముడు అడిగిన మాట అన్న రాప్‌కి ప్రాణసంకటమై పోయింది. ఇంకెప్పుడు ఇలాంటి చాటి జోలికి పోకూడదని ఎన్నోసార్లు అనుకున్నాడు నిమిత్తమాత్రుడు రాప్ ఫిలిప్.

—అంబడిపూడి

జ్యోతి (ఇంటింటి మాసపత్రిక)







రాసిన కన్నీటి కావ్యమిది

ఉత్తరంలో చెప్పండి


డియర్ సిస్టర్...

(పతివ్రతా ఒక విషాద గాథ' మీ ముందుంచుతాం, తప్పు మీద. వర్తమాన సమాజంలో, ర. అధునిక వ్యవస్థలో 'స్త్రీ'కి నిజంగా తగినంత ఆ విధమైన అభిమానంతో? అభ్యుదయ విధంగా ఎలాంటిది? మీరూ ఆలోచించండి. ర. వెం విషాదగాధలో 'ఫిందా', నిజంగా తప్పే వుందా? అసలు తప్పెవరిది? అంతర్గత మీరు మంచా రాసి ఈ నెల 20 లోపు పంపండి. మంచి తీర్పుకు మంచి బహుమతి)



హైదరాబాద్-20

'యామిని' పదవ్యూహం-23



నిలువు
1) మంచుకొండలు
2) గుండ్రని ముఖం
4) తాపసుల నివాసం
5) కృష్ణుడు పెళ్ళాం కోసం చేసిన దొంగతనం
7) కాశీనుండి బహిష్కృతుడు
8) ఎగతాళి
10) కాని కులములోని లేని వారము
11) ఈ పందు చూడవలసినదే

అడ్డం
1) ఆడవి బాపిరాజుగారి నవల
3) ఇంతకాలమా
6) సొగసులు విలాసవతివే
8) రాముడు సీతనిలా పిలిస్తే చెట్టు తననేమో అనుకుంది.
9) దేవదారు అడవి
10) మేకలు సరిగా కాసుకోవడం డబ్బు కొరకే
12) సర్పయాగంలోకి ఇంద్రుణ్ణి లాక్కొచ్చినవాడు
13) ముడి వారలో మార్పు లేదు
14) క్షత్రియ మాధ్ర
15) .....చెప్పెదను

'యామిని' పదవ్యూహం—22

మో	హ	న	రా	గం		అ	మ్మ	క
తా		కు		దం		శ్వ		ల
దు	ర్బ	లు	లు		త్వ	మే	వా	హం
		దు		భి		ధం		స
ఆ	దా		చ	క్షు	వు		గో	ము
ట		కా		వు		వృ		
వె	అ	యా	లు		నం	గ	నా	చి
అ		పం		వి		నా		న్నె
ది	బ్బ	డా		శ	ష	భి	ష	లు

విజేత:
అల్లపర్తి వెంకటేశ్వరరావు
నంది వెలుగు (P.O)

1989లో సినిమాలు

వ్యక్తుల జీవితాల్లోలాగే హిందీ చలనచిత్ర పరిశ్రమలోనూ నూతన సంవత్సరం ఎన్నోమార్పులు తీసుకురాబోతోందని మిథున్‌చక్రవర్తి ఆంతరంగిక జ్యోతిష్కుడు జయేశ్‌గోస్వామి, మరో జ్యోతిష్కుడు భరత్‌పటేల్ జోస్యం చెప్పారు. ఇప్పుడున్న 'డిష్యుం డిష్యుం' హింసలు తగ్గి, సాంఘిక సినిమాలు, కామెడీలు ఎక్కువవుతాయట. పెళ్ళిళ్ళు ముమ్మరంగా జరుగుతాయట. తారలకు సంతానయోగం బాగా ఉందిట. ఓడలు బళ్ళు, బళ్ళు ఓడలు అవుతాయట. హిందీ హీరోలలో కొత్త నెంబర్ వన్ పుడతాడట.


వీరిద్దరూ చెప్పిన మరికొన్ని ఆసక్తికరమైన జోస్యాలు:




1. రేఖ: 1990 వరకు పెళ్ళి చేసుకోదు.
2. అమితాబ్: ఆరోగ్యం జనవరి, ఫిబ్రవరిలో, మే, జూన్ నెలల్లో బాగా దెబ్బ తింటుంది. 1993లోగా అమితాబ్ సినిమా పరిశ్రమ నుంచి పూర్తిగా నిష్క్రమిస్తాడు.
3. డింపుల్: సినిమాలు బాగా విజయవంతమౌతాయి. ఆమె మళ్ళీ రాజేష్ ఖన్నా వద్దకు వెళ్తుంది.
4. శ్రీదేవి: 1989 బాగా లేదు. ఇప్పట్లో పెళ్ళిచేసుకోదు. 32–36 ఏళ్ళ మధ్య శ్రీదేవి వివాహమౌతుంది. 1989లో చిత్రాలు పెద్దగా విజయవంతం కావు.
5. అనిల్ కపూర్: అవార్డులు కొట్టేస్తాడు. మంచి సినిమా ఛాన్సులు వస్తాయి. పెళ్ళి మాత్రం జరిగే అవకాశం లేదు. స్త్రీలకు వీలైనంత దూరంగా ఉండడం మంచిది.

1979
ఖాకీవనం
1981
పెంపుడు జంతువులు
1982
రాజుగోరు
1984
వీరబొబ్బిలి
1985
వేట కథలు
1988
అప్పన్న సర్దార్
1989 లో
జ్యోతి
కోసం రాస్తున్న సీరియల్ ఏమిటో ఊహించండి
వివరాలకు వచ్చే నెల సంచిక చూడండి!


కె.ఎన్.వై.పతంజలి




అనువాద క

సకీనా

● సాదత్ హసన్ మంటో కథ



అనువాదం:
● జింబో

అమృతసర్ నుంచి మధ్యాహ్నం రెండు గంటలకి బయల్దేరిన ప్రత్యేక రైలుబండి ఎనిమిది గంటల తరువాత ముగల్‌పుర లాహోర్ చేరింది. ఈ మధ్యలో ఎంతో మంది. గాయపడ్డమూ, చనిపోవడమూ, మరెంతో మందితప్పి పోవడం జరిగింది.

ఆ రోజు తెల్లవారి పది గంటల ప్రాంతంలో సిరాజుద్దీన్ స్పృహలోకి వచ్చాడు. అతను కటికనేల మీద పడుకుని వున్నాడు. తనచుట్టూ అంతమంది ఎందుకు గుమికూడి వున్నారో అతనికేమీ అర్థం కాలేదు. అక్కడున్న పరిస్థితి అతనికేమీ అర్థంకాలేదు. కొత్తవాళ్లకి అతను ఓ జ్ఞానముద్రలో వున్న మనిషిలా కన్పిస్తుండవచ్చు అప్పుడు. కాని సిరాజుద్దీన్ వున్న పరిస్థితి వేరు. అంతులేని అగాధంలో కూరుకుపోయిన షాక్‌లో వున్నాడు సిరాజుద్దీన్.

కొద్దిసేపటికి అతనికేదో గుర్తుకొచ్చింది. క్రితం రోజు జరిగిన సంఘటనలు ఒకటొకటే అతని స్మృతి పథంలో మెదలసాగాయి. ఆయుధాల్తో ముట్టడి... దహనాలు.. తప్పించుకు పారిపోవడం.. రైల్వే స్టేషన్.. రాత్రి...సకీనా... అతను వెంటనే
లేచి సకీనా కోసం కాందిశీకుల గుంపులో వెతకసాగాడు.

సకీనా... సకీనా అంటూ గంటల తరబడి వెతికాడు. కాని ఆమె జాడ ఎక్కడ కన్పించలేదు.

అక్కడంతా ఏమీ అర్థం కాని గందరగోళ పరిస్థితి. కన్పించకుండా పోయిన కూతుళ్ళకోసం, కొడుకుల కోసం, తల్లుల కోసం, భార్యలకోసం వెతుకులాట కన్పించసాగింది. ఆ గుంపునుంచి దూరంగా వెళ్ళి నేలమీద కూర్చుని వివరంగా ఆలోచించసాగాడు సిరాజుద్దీన్. సకీనాను ఆమె తల్లిని తను ఎక్కడ వదిలిపెట్టి బయల్దేరాడు. మెరుపులాగా ఏదో గుర్తొచ్చింది. చనిపోయిన భార్య, కోసివేయబడ్డ ఆమె కడుపు ఎంత భయానక దృశ్యం.

అతనిభార్యని అతని కళ్ళముందే చంపేశారు. చివరి క్షణాల్లో భార్య చెప్పిన మాటలు ఇంకా అతని చెవుల్లో గింగురుమంటూనే వున్నాయి. 'నన్నికడే వదిలిపెట్టి సకీనాని తీసుకొని మీరు వెళ్ళిపొండి.. వెళ్లిపొండి..'

అప్పుడు సకీనా తను ఇద్దరమూ పారిపోవడమూ, పరిగెత్తుతుండగా సకీనా 'దుపట్టా' పడిపోవడమూ, తను దాన్ని అందుకునే ప్రయత్నం చేస్తుంటే— 'పోతే పోనీ నాన్న' అని సకీనా అనడమూ అన్నీ గుర్తుకొచ్చాయి.

అతని జేబులో ఏదో ఉబ్బుగా కన్పించింది. తీసి చూశాడు. అది సకీనా దుపట్టా. దుపట్టా వుంది కానీ సకీనా ఏదీ..?

ఏమీ గుర్తుకురావడం లేదు అతనికి. ఆమెని తీసుకుని రైల్వే స్టేషన్‌కి వచ్చానా? ఆమె రైలు పెట్టెలోకి ఎక్కిందా? దుండగులు రైలుని ఆపి ఆమెను తీసుకొని వెళ్ళారా?

అతని మనస్సునిండా అన్నీ ప్రశ్నలే, తప్ప సమాధానాలు లేవు. అతనిలో దుఃఖం పొంగి పొర్లుకొస్తుంది. ఏడుద్దామంటే కూడా అతని కళ్ళలో కన్నీళ్ళు లేవు. ఎవరిదన్న సహాయం కావాలనిపించిందతనికి.

కొన్ని రోజుల తరువాత అతనికి సాయుధులైన ఎనిమిది మంది యువకులు కలిశారు. వాళ్ళవెంట ఒక ట్రక్ కూడా వుంది. సరిహద్దు అవతల పక్కవున్న ఆడవాళ్ళని, పిల్లల్నీ తీసుక వస్తున్నామని, తీసుకొస్తామని వాళ్ళు సిరాజుద్దీన్‌కిచెప్పారు.

సకీనా వివరాలు వాళ్ళకి చెప్పాడు. తన లాగా కాక వాళ్ళమ్మలాఅందంగా, ఆరోగ్యంగా వుంటుందనీ, పెద్దకళ్ళూ, పొడవైన నల్లటి వెంట్రుకలు వుంటాయనీ, ఎడమ చెంప మీద అందమైన పుట్టుమచ్చ వుంటుందనీ, పదిహేడు సంవత్సరాలుంటాయనీ, ఎలాగైనా మా అమ్మాయి సకీనాను వెదికి తీసుకరమ్మని వాళ్ళకి చెప్పాడు సిరాజుద్దీన్.

'నిజంగానే, మీ అమ్మాయి బతికి వుంటే తప్పక ఆమెని తీసుక వస్తామని' ఆ యువకులు సిరాజుద్దీన్‌కి వాగ్దానం చేశారు.

ఆ యువకులు సకీనా గురించి చాలా చాలా వెదికారు. వాళ్ళ ప్రాణాలను తెగించి, ట్రక్కులో అమృత్‌సర్ నుంచి ఎందరో

ఆడవాళ్ళనీ, పిల్లల్నీ క్యాంప్‌కి తీసుకువచ్చారు. సకీనా వాళ్ళకి ఎక్కడా కన్పించ లేదు.

ఆ యువకులు మళ్ళీ అమృత్‌సర్ వెళ్ళినపుడు రోడ్డు పక్కన ఓ యువతి కన్పించింది. వీళ్ళని చూసి ఆమె భయంతో పరుగెత్తసాగింది. ట్రక్కు ఆపుకుని, కిందికి దుమికి ఆమె వెంబడి పరుగెత్తి ఎవరికి ఆమెను పట్టుకున్నారు. ఆమె చాలా అందంగా ముద్దుగా వుంది. ఆమె ఎడమ చెంప మీద అందమైన పుట్టుమచ్చ కూడా వుంది.

'భయపడకు, నీ పేరు సకీనా కదూ' అన్నాడు ఆ యువకుల్లో ఒకడు. ఆమె ముఖంలో రంగులు మారాయి. వాళ్ళ గురించి అంతా చెప్పిన తరువాత తను సకీనానే అన్న విషయం ఒప్పుకుంది ఆమె.

ఆ యువకులు ఆమెతో చాలా దయగా వున్నారు. ఆమెకు కావల్సిన ఆహారమూ పాలూ ఇచ్చారు. ఆమెని ట్రక్కులోకి ఎక్కించారు. ఎలాంటి ఆచ్ఛాదన లేకుండా వున్న ఆమె రొమ్ముల్ని కాపాడుకోవడంలోని అవస్థని గమనించి ఆ యువకుల్లో ఒకడు అతని 'జాకెట్' ఆమె కిచ్చాడు కప్పుకోవడానికి.

చాలా రోజులు గడిచిపోయాయి. కూతుర్ని గురించిన సమాచారం ఏమీ తెలియలేదు సిరాజుద్దీన్‌కి. ప్రతిరోజూ ఒక క్యాంపు నుంచి మరో క్యాంపుకి తిరుగుతూ సకీనా కోసం వెతకడం, ఆ సాయుధ యువకులకి తన కూతురు దొరకాలని ప్రార్థించడం అతని నిత్యకృత్యమైపోయింది.

'అనువాద' రచయిత(త్రి)లకో ఆహ్వానం

మీ 'జ్యోతి' ప్రతినెలా అనువాద కథల్ని తప్పనిసరిగా ప్రచురించడానికి నిర్ణయించింది. మీ నుంచి మంచి అనువాద కథల్ని ఆహ్వానిస్తోంది. కథతో మూల రచయిత(త్రి) ఆమోదం కూడా మీరు పొందితే బాగుంటుంది. లేని పక్షంలో కథ నచ్చితే ఆ రచయిత(త్రి) అనుమతి మేమే పొందుతాం.

ఎడిటర్

మా చిరునామా:
'అనువాద'
ఎడిటర్ 'జ్యోతి' (మాసపత్రిక)
[illegible], హైదరాబాద్–20

ఆ యువకులు చెప్పిన మాటలు ఎప్పుడూ అతని చెవుల్లో గింగురుమంటూనే వున్నాయి. 'నీ కూతురు నిజంగా బతికి వుంటే తప్పక తీసుకువస్తాము.'

ఒకరోజు ఆ యువకులు అక్కడ క్యాంపులో అగుపించారు. వాళ్ళు అక్కడి నుంచి వెళ్ళిపోవడానికి సిద్ధంగా వున్నారు. 'బాబూ' అని వాళ్లలో ఒకర్ని పిలుస్తూ 'నా కూతురు సకీనా జాడేమైనా తెల్సిందా' అనడిగాడు.

'ప్రయత్నిస్తున్నాం.. ప్రయత్నిస్తున్నాం..' అని చెప్పారు ఆ యువకులందరూ.

వాళ్ళకి జయం కలుగాలని మరోసారి అల్లాని ప్రార్థించాడు సిరాజుద్దీన్.

ఆ రోజు సాయంకాలం క్యాంపులో హడావుడి కలకలం కన్పించింది. ఓ యువతి శరీరాన్ని మోసుకుంటూ వెళుతున్న నలుగురు యువకులు కన్పించారు సిరాజుద్దీన్‌కి. అక్కడికి దగ్గర్లో వున్న రైలు పట్టాల దగ్గర ఆమె స్పృహ తప్పిపడిపోయి వుందిట. ఆమెని వాళ్ళు క్యాంప్ హాస్పిటల్‌కి తీసుకువెళుతున్నారు. సిరాజుద్దీన్ వాళ్ళని అనుసరించాడు.

అతను కొద్దిసేపు హాస్పిటల్ బయటే నిలబడి లోపలికి వెళ్ళాడు. ఆమె ఓ రూంలో స్ట్రెచర్‌పైన పడుకొని వుండటం గమనించాడు.

దీపం వెలిగించారు. అక్కడ పడుకున్న ఆమె ఎడమ చెంపమీద పుట్టుమచ్చ వుంది.

'సకీనా' అన్నాడు సిరాజుద్దీన్ భయాందోళనంతో కూడిన గొంతుతో.

దీపం వెలిగించిన డాక్టర్ సిరాజుద్దీన్ కేసి కన్నార్పకుండా చూశాడు.

'ఆమె తండ్రిని నేను' తొట్రుపడుతూ చెప్పాడు.

అచేతనంగా పడివున్న ఆమె శరీరాని కేసి చూస్తూ ఆమె నాడిని పరీక్షించాడు డాక్టర్.

సిరాజుద్దీన్‌కి కిటికీ చూపిస్తూ 'ఖోలో' అన్నాడు డాక్టర్.

ఆ మాట వినగానే అచేతనంగావున్న ఆ యువతిలో కొంచెం కదలిక కన్పించింది. యాంత్రికంగా ఆమె తన నడుము దగ్గర వున్న శల్వార్ ముడి విప్పడానికి వెతుకులాడ్డం కన్పించింది. కదలలేని స్థితిలో వున్న చేతుల్తో అతిమెల్లిగా ఆమె నాడాని వదులు చేసి, దాన్ని కిందికి లాగి తొడల్ని బహిరంగం చేసింది.

'ఆమె బతికే వుంది. నా కూతురు బతికే వుంది' సిరాజుద్దీన్ ఆనందంగా కేకవేశాడు.

డాక్టర్‌కి చల్ల చెమటలు పట్టాయి.

కథకులకో విజ్ఞప్తి–ప్రచురించిన కథకు–150 రూపాయలు

ఇంటింటి మాసపత్రిక
మీ కథలను ఆహ్వానిస్తోంది
కథ పదిపేజీలకు మించకుండా ఉండాలి
మీ కథ వచ్చిన 15 రోజుల్లోపలమీకు జవాబు అందుతుంది
కథ 'జ్యోతి' సంపాదకవర్గానికినచ్చితే ఆమోదంతోపాటు వెంటనే
మీకు 150 రూపాయల చెక్కు పంపిస్తాం.

—ఎడిటర్



కుక్కని కుక్క, గాడిద నని గాడిదే చేయాం
పెద్దలు పూరికే అనలేదు.

నరసరావు పేటలో చక్కని ప్రాక్టీసుతో, అన్ని వర్గాల అభిమానం మారగొన్న వైద్యునిగా ఉంటున్న డాక్టర్ కోడెం శివప్రసాద్ రావు తనకు అభ్యాసం లేని రాజకీయాలలోకి వచ్చి, హోంమంత్రి పదవి స్వీకరించారు. ఇప్పుడు అన్ని వర్గాల ఆగ్రహావేశాలకు, అభిశంసనలకు గురై తమ పదవికి రాజీనామా చేశారు. హోంమంత్రిగా 'డాక్టర్' గారి హయాంలో పోలీస్ స్టేషన్లలోను, బయట జరిగినన్ని 'డెత్ ఆపరేషన్లు' మరే హోంమంత్రి హయాంలో జరగలేదు. రాష్ట్రం నలుమూలలా అమాయకుల రక్తంతో తడిసిపోయింది. పందలాది మంగళసూత్రాలు గాలిలోకి ఎగిరిపోయాయి. శతాబ్దాలు తరబడి అన్నా-తమ్ముడూ అనుకుంటూ సుహృద్భావంలో జీవనం సాగించిన కొన్ని వర్గాలు ఇకముందు ఒకరిని ఒకరు నరుక్కునే స్థితి కల్పించారు. ఇంత 'సేవ' చేసి తన పదవికి రాజీనామా చేశారు.

డాక్టర్ కోడెల వారసుడు ఆయనే మంచివాడనిపిస్తాడేమో చూడాలి మరి...








అత్యుత్తమ

తెలుగు సాహితీవనంలో గత ఇరవై ఏరేళ్ళుగా ప్రకాశిస్తున్న 'జ్యోతి' ఇంటింటి మాసపత్రిక ఇరవైఏడో ఏట ప్రవేశిస్తున్న శుభసందర్భంగా—

తెలుగు సాహితీచరిత్రలోనే తొలిసారిగా 'జ్యోతి అవార్డ్'ను ప్రవేశపెడుతున్నామని తెలియజేయడానికి ఆనందిస్తున్నాం


ప్రతినెలా తెలుగులో వెలువడుతున్న దిన, వార, మాస పత్రికలలో ప్రచురితమైన కథల నుంచి లబ్ధప్రతిష్ఠులైన రచయితలు, సంపాదకులు, ఆ నెలలో వచ్చిన ఉత్తమకథను ఎంపికచేస్తారు. ఆ కథ తమకెందుకు నచ్చిందో ఆ న్యాయనిర్ణేత విశ్లేషిస్తారు. ఈ విశ్లేషణతో పాటు ఆ కథారచయిత సమగ్ర వివరాలతో ఆ కథను 'జ్యోతి' మాస పత్రికలో ప్రచురిస్తాం. ఆ విధంగా పన్నెండు నెలలూ పన్నెండుమంది న్యాయనిర్ణేతలు ఎంపిక చేసిన పన్నెండు

5000















కథకు అవార్డు

ఉత్తమకథలు 'జ్యోతి'లో పునర్ముద్రిస్తాం.

ఆ పన్నెండు కథలను [illegible] మరోసారి వడపోసి ఆ ఏడాది వెలువడిన అత్యుత్తమ కథను ఎంపికచేస్తారు.

'జ్యోతి' ఇంటింటి మాసపత్రిక వ్యవస్థాపకులు, కీర్తిశేషులు వి.వి రాఘవయ్య గారి అడుగుజాడలో ఏర్పాటుచేస్తున్న ఈ 'జ్యోతి' అవార్డు ఆ కథకు లభిస్తుంది.

ప్రతి ఏటా ప్రదానంచేసే ఈ అవార్డును 1989 సంవత్సరానికి 5000 రూ. నగదుతో ప్రారంభిస్తున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం.

ఉత్తమ సాహిత్యాన్ని ప్రోత్సహించాలనే తపనతో ఏర్పాటుచేస్తున్న ఈ అవార్డు విషయమై సంపాదకులు, రచయితలు సహకరిస్తారని ఆశిస్తున్నాం.

—ఎడిటర్

రూపాయలు








చాంపేయమాల

కె. ఉషారాణి





''సుధా! నీకు మతి ప
యిందా?'' వాహిని ఎవ్వరూ
లేనప్పుడు అతడ్ని అలాగే పిలు
స్తుంది. వాహిని ఫీల్డులోకి రాక
ముందే ఎదురింటి అమ్మాయి
గా పరిచయం అతడికి. ఇద్దరే
ఉన్నప్పుడు మునుపటిలా ఫ్రీగా
మాట్లాడుకుంటారు.

అదే ఏ సెట్స్‌పైనో, ఎవరి మధ్యనో ఉంటే అతడు
సెట్ డైరెక్టర్ సుధాంశ..
ఆమె గ్లామర్ క్వీన్ వాహిని.
వాహిని ప్రశ్నకి నవ్వాడు సుధాంశ
''ఏం, అలా కనిపిస్తున్నానా?''

ఒకసారి వీరిలా అన్నారు!

ఒక్క విత్తనం నాటి, వెనువెంటనే ఫలాలు పోగుచేసుకుందామనే లాభదృష్టి, ఏ మాత్రమూ వుండేందుకు వీలులేదు. ఎందుకంటే ఈనాటి సాహిత్యక్షేత్రం (సినిమాలు, పత్రికలు, ప్రచురణ అన్నీ) హైబ్రీడ్ వంకర, పోషక పదార్థాలు లుప్తమైన మందులు కొట్టబడిన, కేవలం వ్యాపార పంటలతో కలుషితమై ఉంది. అర్జెంటు సాహిత్యానికి చలామణీ జాస్తి. మనవాళ్లు పనికిమాలిన విషయాల్లో, బొత్తిగా పనికి మాలిన రికార్డులు స్థాపించడంలో ఘటికులు. అన్ని భాషల్లో కంటే తెలుగులో సినిమాలు ఎక్కువ సంఖ్యలో తయారౌతున్నాయట(ఆహా) ప్రపంచంలో అన్ని భాషల్లో కంటె తెలుగులోనే సాహిత్యసృష్టి ఎక్కువగా జరుగుతోందట (ఓహో) రేపు ఎవడైనా, కేవలం రెండు రోజుల్లో సినిమా తీసి రికార్డు స్థాపించినా లేక ఒకే ఒక్క రోజులో వెయ్యి కేజీల (పేజీల) బృహన్నవల రాసి రికార్డు స్థాపించినా వాడు ఖచ్చితంగా తెలుగువాడు అయి ఉంటాడని చెప్పవచ్చు.

—పెద్దిభొట్ల
సుబ్బరామయ్య

"మనిషివైతే అలా లేవు కానీ మాటలు మాత్రం డౌట్‌ఫుల్‌గానే ఉంది."

"లేదు వాణీ! ఇన్నాళ్లూ మతివెడి ప్రవర్తించాను. ఇప్పుడిప్పుడే కళ్ళు తెరచుకున్నాయి. నీకు తెలుసు. నాకు ఎన్ని ఆశయాలుండేవో, ఎన్నెన్ని అభ్యుదయ భావాలుండేవో! అవన్నీ ఎలా ఆవిరైపోయాయో... ఈ మార్పు నాలో ఎందుకొచ్చిందో ఒక్కసారి ఆలోచిస్తే... తెలుస్తుంది ఇందుకు కారణం ఎవ్వరూ కాదు, ఏదీ కాదు. మనమే!"

"వాళ్లే సుధా! నిలబడనీయక తరిమి కొట్టే పరిశ్రమలో ప్రథమస్థానం అందుకోవాలంటే కొన్ని కొన్ని త్యాగం చెయ్యాలి తప్పదు." వాహిని సుధాంశ మాటల్ని కొట్టి పారేసింది.. "మనం అలా మనసుల్ని చంపుకోబట్టే అనుకున్న గమ్యం ఇంత త్వరగా చేరుకోగలిగాం"

"గమ్యం. అసలెక్కడుంది గమ్యం? ఇప్పుడు మనం చేరుకున్నది గమ్యమేనా? పోనీ.. కనుచూపు మేరలో ఉందా ఆశించిన గమ్యం?" ఎగతాళిగా నవ్వాడు. "లేదు వాణీ! మన జీవితాలకు గమ్యం అన్నది ఎండమావి మాత్రమే! ఇంకాస్త దూరం, మరి కాస్త దూరమే... అనుకుంటూ మనం పరుగుతీసి చేరుకున్న చోటు మనకు తృప్తినివ్వదు. ఇంకా ముందుంది చక్కటి మజిలీ.. అది చేరుకుందాం అనిపిస్తుంది. ఆగిన చోటు విడిచిపెట్టి మళ్లీ పరుగు... ఇంతేగా మన బతుకులు? ఒద్దు వాణీ! ఇంకా ఈ మిథ్యా విలువల్లో పడి విలువైన కాలం వ్యర్థం చేసుకోవద్దు."

"అదే నేనూ అంటున్నాను. విలువైన కాలం అర్థంపర్థం లేని ఆలోచనలకూ, ఆశయాలకూ బలి పెట్టొద్దు. ఈ ప్రయోగాలూ, ప్రణాళికలూ మరొకరెవరో చేస్తారు. పరిశ్రమ మంచీ చెడూ వాళ్లే చూసుకుంటారు. మనం ఫీల్డులో ఉన్నంతకాలం మన బాగు చూసుకుందాం. సుధా! నీకు తెలుసు, నాకూ తెలుసు, ట్రెండ్ ఉన్నంతకాలం మనకు బ్రహ్మరథం పడతారు. ఈ స్థానం మనిద్దరికీ శాశ్వతం కాదు. ఎవరో రానేవస్తారు. మనలను ప్రక్కకి నెట్టేసి ఈ స్థానం అందుకుంటారు. ఉన్న సమయంలో మన భద్రత మనం చూసుకోకుండా ఈ వెర్రివెర్రి ఆలోచనలేమిటి?"

"ఎవరికి వాళ్లు అలాగనుకుంటే... ఇక మార్పు ఎలా సాధ్యం?"

"మార్పు రావలసిన ఘడియవస్తే అదే వస్తుంది. నీ ప్రయత్నం వల్ల నువ్వు సాధించగలిగేదేమీ ఉండదు. నీ పిక్చర్ అంటే జనాలకు ఓ ఐడియా ఉంటుంది. గ్లామర్ క్వీన్‌గా నాకూ...ఓ స్థానం ఉంది. ఆ రెంటికీ భిన్నంగా మనం పెర్‌ఫార్మెన్స్ ఇచ్చామంటే... ఎవ్వరూ మెచ్చి మనల్ని అందలం ఎక్కించరు సుధా! అర్థం చేసుకో!"

"ప్లీజ్! అలాగనకు. నువ్వు నన్ను ప్రోత్సహిస్తావన్న నమ్మకంతో ఉన్న నాకు పిరికిమందు పొయ్యకు. మంచికో, చెడుకో... ఒక్కసారి నన్ను ప్రయత్నం చెయ్యనివ్వు. ఈ అటెంప్ట్‌లో నేను ఫెయిల్ అయితే... నువ్వన్నట్టుగా మళ్లీ ఎక్స్‌పరమెంటల్ ఫిల్మ్ మానెత్తను. సరేనా?"

"......." వాహిని మాట్లాడలేదు. ఆమె అయిష్టత స్పష్టంగా మౌనంలో తెలుస్తోంది.

"ప్లీజ్ వాణీ! నాకోసం ఒక్క ఛాన్సు తీసుకోలేవా?" సుధాంశ అభ్యర్థనను కాదనలేక పోయింది.

"నీ ఇష్టం" పొడిగా అంది.

"థాంక్యూ!" సుధాంశ సాధించినట్టుగా నవ్వాడు.

"రేపట్నుంచే సబ్జెక్టు వేట మొదలుపెడతాను."

* * *

12

"నీకు బుద్ధి లేదురా? ఏపని చెయ్యాలో, ఏది కూడదో ఇంకా తెలుసుకోక పోతే ఎలా?" రత్నం చివాట్లు తలదించుకుని భరిస్తున్నాడు తిలక్. అలాగని అతడు తనవల్ల పొరపాటు జరిగిందేమోనని బాధపడుతున్నాడు అంటే అదేమీ లేదు. తిలక్‌కు మనసులో ఓ మూల సంతోషంగానే ఉంది. సుధాంశ లాంటి క్రియేటివ్ డైరెక్టర్‌ని కమర్షియల్ వేవ్‌లోంచి తప్పించేందుకు తను చేసిన చిన్న పొరపాటు కారణం అనుకుంటే అతడికి గర్వంగా కూడా ఉంది.

"గంగిగోవు పాలు గరిటెడైనను చాలు, కడివెడైననేమి ఖరముపాలు?"

లోలోపల అనుకోబోయింది అప్రయత్నంగా పైకే అనేశాడు.

"అంటే..." రత్నం ఉరిమి చూశాడు తిలక్‌ని.

"అదే రత్నం బాబాయ్! మాస్ మసాలా పిక్చర్లు పది తీసి తెచ్చుకునే పేరు కంటే శంకరాభరణం లాంటి గొప్ప చిత్రం తెచ్చిపెట్టే పేరు చాలదూ?"

"ఏడ్చినట్టే ఉంది, ఆయనకు నాలుగు ఆఫర్లు ఉంటేనే అసిస్టెంటుగా నాకు పొట్టనిండుతుంది. ఆయనే ఏడాదికో, రెండేళ్లకో ఓ సినిమా తీసుకుంటే ఇక నా అవసరమేముంది? అయినా అన్నీ శంకరాభరణాలే అవుతే శంకరాభరణం విలువేముంటుంది? ఒరేయ్ తిలక్! నువ్వు చేసిన తప్పు నీ నోట్లోనే మట్టి కొట్టింది తెల్సా?"

రత్నం మాటలు అర్థంకాని వాడిలా చూశాడు తిలక్.

"శ్రావా! ఊరెళ్ళేముందే నీ మాట చెప్పాను ఆయన్తో, మంచి ఫిగరుందనీ, టాలెంటుందనీ.. నీకో ఛాన్సు ఇప్పించమనీ బతిమలాడితే సరేనన్నాడు పాపం. నువ్వేమో ఆయన ధోరణే మొత్తం మరోదారి మళ్లిస్తివి. ఈ కొత్తగా పుట్టుకొచ్చిన పిచ్చికి ఫలితం ఏమిటో, ఆయన కెరీర్ ఏమవుతుందో! ఈ గొడవలో ఇక నీకేం ఛాన్సు దొరుకుతుందీ.... నీ ఖర్మ, ఫో!"

రత్నం మాటలకి తేలిగ్గా నవ్వాడు తిలక్.

"ఓస్, ఇంతేగా బాబాయ్! నేను పెద్ద హీరోని కాకపోయినా ఫర్వాలేదు. మనకో మంచి పిక్చరొస్తేచాలు. అయినా.. ఇన్ని హిట్ పిక్చర్స్‌ని అందించిన దర్శకుడు ఒక్క ఫెయిల్యూర్ కారణంగా డౌన్ అవుతాడేమిటి నీ అర్థంలేని భయం కాకపోతే..."

"నీ కంతే అర్థమైందిరా పిచ్చి నాన్నా! ఈయన గారు ఎప్పుడు ఒక్క మెట్టు కిందకు దిగుతారా, ఎప్పుడు ఆ అవకాశం ఉపయోగించుకుందామా అన్న ఆశతో గద్దల్లా కాచుక్కూర్చునే మిగతా వాళ్లు ఈ ఛాన్సును బ్రహ్మాండంగా ఉపయోగించుకుంటారు. ఈ ఆర్ట్ ఫిల్మ్‌కు పోటీగా మరో నాలుగు భారీ చిత్రాలు వస్తాయి. అందులో ఒకటో, రెండో హిట్ కాక ఎలాగూ తప్పదు. అంటే అదృష్టం ఉన్న మరో డైరెక్టర్‌కి సూపర్ డైరెక్టర్ స్థానం దక్కుతుంది. ఇది సినీ మాయా ప్రపంచంరా తిలక్! ఇక్కడ ఏదీ శాశ్వతం కాదు, ఎవ్వరూ శాశ్వతంకాదు. ఉన్నప్పుడే కాస్త లాభాలు చూసుకోవాలి. తెలిసిందా?"

రత్నం మాటలు రుచించ లేదు తిలక్‌కి. సినీ వినీలాకాశంలో ధ్రువతారలుగా నిలిచిపోయిన నటులు నటనా పటిమ ఉన్న వాళ్లేగానీ... ఎక్కువ హిట్ ఫిల్మ్స్ ఉన్న వాళ్లు కారుగా, అలాగే... ఈనాటికీ మనం పేర్లు చెప్పకుని మురిసిపోయే సినిమాలూ గొప్ప విలువలతో కూడినవే తప్ప కలక్షన్లు వసూలుచేసినవి కావుగా!

తిలక్ ఇవన్నీ రత్నంతో అనలేదు. ఎందుకంటే అలాగన్నా.. మళ్లీ ఏదో ఒకటి చెప్పి తన వాదనే రైటంటాడు రత్నం. కాసులకోసం కాముక్కూర్చున్న వాళ్లకు కళల విలువ తెలియదు. అందుకే అలాంటి మూర్ఖుంతో వాదనలు సైతం అనవసరం.

తిలక్ మౌనం మరోలా అర్థం చేసుకున్న రత్నం తన మాటల్లోని సత్యం అతను గ్రహించాడనుకుని గర్వంగా నవ్వుకున్నాడు.

"ఒరేయ్! తిలక్! ఈ ఫీల్డులో తలపండిపోతున్న వాడ్ని, పెద్దవాడ్ని చెప్తున్నాను. నువ్వయినా రేపు ఏ అదృష్టమో తన్ను కొచ్చి... కాస్త దారిలో పడితే ఈ మాటలు మరిచిపోకేం."

"సరేలే," తిలక్ వెటకారంగా నవ్వి లేచి నిలబడ్డాడు. 'రేపు అదృష్టం తన్నుకురావడం ఏమోగానీ.. ఇవ్వాళ షూటింగ్ షెడ్యూల్ తరుముకొస్తోంది. ఈరోజు నీ డ్యూటీకి వెళ్తావుగా, నేనూ నా రొటీన్‌లోకి దిగిపోతాను."

"అంటే మళ్ళీ అదే యూనిట్‌లో చేరుతున్నావా?"

"తప్పదు మరి. కూలికి పనిచేసే నాలాంటి వాడికి పౌరుషమేమిటి బాబాయ్? పైగా... నిన్న ప్రొడక్షన్ మానేజర్ కబురంపాడు కూడా."

తిలక్ పైకి నవ్వుతున్నాడేగానీ... జరిగిన అవమానం అతడు మరిచే పోలేదు. అలాగని గుర్తుపెట్టుకుని సాధించ గలిగిందేమి లేదు. అందుకే మరిచిపోయినట్టుగా నటిస్తున్నాడు. అంతే!

* * *

"మీరు చెప్పిన కథ చాలా బావుంది మిశ్రా! నిజం చెప్పాలంటే ఇంత చక్కటి కథ కోసమే నేను వెదుకుతున్నాను."

సుధాంశకు నిజంగా సంతృప్తి కలిగించింది మిశ్రా వ్రాసిన కథ. సహజత్వానికి దగ్గరగా, మనస్సు తాకేంత సున్నితంగా, చక్కటి సందేశం అందించగలదిగా ఉంది.

"కానీ ఒక్క రిక్వెస్టు డైరెక్టరు గారూ?" మిశ్రా ఏమాత్రమూ సంకోచించకుండా అడిగాడు. "ఎంత చక్కటి కథనైనా మీ పద్ధతిలో మీరు తీసి దానికి కమర్షియల్ కవరింగుచేసి మామూలుగా మార్చేస్తారు. అలాంటి గతి నా కథకు పట్టదుగా?"

మిశ్రా ఫీల్డులోకి మొదటిసారిగా అడుగు పెడుతున్నాడు. అందుకే అంత అమాయకంగా అడిగెయ్యగలిగాడు.

మిశ్రా ప్రశ్నకి తేలిగ్గా నవ్వాడు సుధాంశ.

"కథను వింటున్న శ్రోతకీ, చదువుతున్న పఠితకీ, చూస్తున్న ప్రేక్షకుడికీ మధ్య చాలా సున్నితమైన తేడాలుంటాయి మిశ్రా! వారివారి అభిరుచి కనుగుణంగా మనం కథను మార్చుచెయ్యాలి, తప్పదు. మీరు చెప్పింది చెప్పినట్టుగా సినిమా రావడం కష్టమైన పనే!"

"అంటే మార్చక తప్పదా?" మిశ్రా అసంతృప్తిగానూ, అయిష్టంగానూ అన్నాడు. "మీరు అంత ఖచ్చితంగా మార్చి తీరాలి అంటే... నేనేం చెప్పగలను? ఏదో ఒకటే, అరా ఛేంజెస్ అంటే, ఇంకాస్త పొడిగించడం అంటే.. మరేం ఫర్వాలేదు. కానియ్యండి. కానీ.. కేవలం పాత్రలు మాత్రమే మిగిల్చి కథను సమూలంగా నాశనం చేస్తానంటే మాత్రం నేను ఒప్పుకోను సార్!"

మిశ్రా ఖండితంగానే చెప్పాడు. అతడు అలాంటి సంఘటనలు చాలా చూస్తూనే ఉన్నాడు. తన కథ కూడా అలా తెగలబడి పోతుందేమో, పేరు మాత్రమే మిగుల్చుకుని రూపం కోల్పోతుందేమోనని భయం.

సుధాంశకు మిశ్రా పట్టుదల, సాహసం చూస్తే ముచ్చటగా ఉంది.

"ఇదిగో నాదగ్గర కథ ఉంది. ఇది చాలా పాపులర్ అయింది. దీన్ని సినిమా తీసుకుందుకు నాకేమీ అభ్యంతరం లేదు. ఎంతిస్తారు మీరు?" అంటూ డబ్బు గురించి మాత్రమే మాట్లాడే ఈ రోజుల్లో.. డబ్బు ఊసే ఎత్తకుండా
కేవలం కథను బతికించుకోవాలని అతడు పడే ఆరాటం నిజంగా గొప్పదే!

"నేను చేసే ప్రతి మార్పూ మీ అనుమతితో, మీ అంగీకారంతోటే జరుగుతుంది. సరేనా?"

సుధాంశ అంత భరోసా ఇవ్వడంతో ధైర్యంగా తల ఊపాడు మిశ్రా.

అగ్రిమెంట్ ఫారాల మీద సంతకాలు పెడ్తుండగా ఫోన్ మ్రోగింది.

"హలో! సుధాంశా హియర్! ఓ వాహినీ! నీకే నేను ఫోన్ చెయ్యాలనుకుంటున్నాను. మంచి కథ దొరికింది. హీరోయిన్ గారికి వినిపించద్దూ? ఏమిటీ, మళ్ళీ ఆలోచించుకోవడమా! ఆ అవసరం ఇక లేదు! అంతా సెటిల్ అయినట్టే.. వాహినీ! ఈ పిక్చర్‌లో నీ క్యారెక్టర్‌కు ఆస్కార్ అవార్డు రావడం ఖాయం.."

అటువైపు వాహిని ఏమందో నవ్వుతున్న అతడి ముఖం చిన్నబోయింది. అవును మరి ఆస్కారు అవార్డుల కన్నా ఆఫర్లు ముఖ్యం. వాహిని అలాగనడంలో తప్పేమీ లేదు. క్షణం ఆలోచించాక అతడే తమాయించుకున్నాడు.

"సరే, స్టోరీ తీసుకుని నేను రానా, నువ్వే వస్తావా? నీ ఇష్టం.." సుధాంశ ఫోన్ పెట్టేశాడు.

మిశ్రా, అప్పటిదాకా కళ్లు వెడల్పు చేసి ఆ సంభాషణ వింటున్నాడు.

"సార్! ఈ పిక్చర్‌లో హీరోయిన్ వాహిని గారా!

"ప్రస్తుతానికైతే తనే అనుకుంటున్నాము. ఇంతలో ఏ మార్పు వస్తుందో చెప్పలేం."

మొదలియార్ పిక్చర్‌కి బుక్ అయ్యానంటూ వాహిని చెప్పినప్పటి నుంచీ అతడికి అనుమానం మొదలైంది. వాహిని ఈ పిక్చర్ చేస్తుందో, చెయ్యదో!

ఏమో! తన మీదున్న అభిమానం కొద్దీ చేసినా చెయ్యవచ్చు."

"నేను మళ్లీ కలుస్తాను సార్!" మిశ్రా వెళ్ళడానికి సిద్ధమయ్యాడు.

"అలాగే! మరో వారంలో మీకు కబురు పంపిస్తాను.

సుధాంశ అతడ్ని పంపించి చేసి ఆలోచనలో పడ్డాడు.

ఒకసారి వారిలా అన్నారు



ప్రతీ రచయితా ప్రపంచాన్నీ సమాజాన్ని వ్యక్తుల్నీ ఏ విధంగా చూస్తాడో, అర్థం చేసుకుంటాడో, ఏ సానుభూతితో పరిశీలిస్తాడో ఆదేవిధంగా ఆయా రచనల్ని తన ఊహల్తో, అభిప్రాయాలతో, సానుభూతితో కల్పించి మలుస్తాడు. రచయితకు పేదవాళ్ల మీద విపరీత మైన జాలీ, సానుభూతీ ఉంటే ధనవంతులందర్నీ దుర్మార్గులుగా రాక్షసులుగా చిత్రిస్తాడు. డబ్బు వుండటం ఆ మనిషి పాపం కాదని భావిస్తే ధనవంతులను అపరదేవ స్వరూపులుగా మలుస్తాడు ఏవర్గానికీ, ఏ వ్యక్తికీ చెందకుండా ప్రతీ కోణం నుంచీ ప్రతివ్యక్తినీ ప్రతి సంఘటననీ చిత్రించడం ప్రస్తుత సమాజంలో, రచయిత చేయలేని పనేమో! ఒకవేళ చేసినా అన్నివర్గాల దూషణ భూషణలను ఎదుర్కోవలసివస్తుంది.

ఎస్.ఆర్.నంది

(మరో మొహెంజొదారో ముందు మాటలో)

ఒకసారి వీరిలా అన్నారు

సాహిత్యం వాస్తవ జీవితానికి ఎంత దూరంగా ఉంటే, అంత బాగా తెలుగు అభిరుచులకు, నచ్చుతున్నది. వాస్తవ జీవితాన్ని ప్రతిబింబించడమూ, ఉన్నత జీవిత విధానాలకు మార్గం చూపించడమూ, ఉత్తమ హృదయ సంస్కారానికి ప్రేరణ ఇవ్వడమూ, సాహిత్య లక్ష్యాలుగా చలామణి కావడం లేదు. నిస్సారమూ, తరచూ బాధాకరమూ అయిన జీవిత వాస్తవాన్ని విస్మరించడానికి మద్యంలాగే ఒక సాధనమైంది సాహిత్యం.

—రాచమల్లు రామచంద్రారెడ్డి

చరిత్ర అంటే ఎందుకో మనలో దేశచరిత్ర అన్న భావమే తడుతుంది. దేశాల భూతార్థాల వివరణ, మనిషి చరిత్ర అంటే అతని సంపూర్ణ జీవితాన్ని వెల్లడిస్తుంది. అతని జీవితంలో ఏయే ఘట్టాలు ఏ రూపంలో అతడిని ప్రభావితం చేశాయో తెలుస్తాయి. అతడి జీవితం తానున్న దేశ, రాజకీయ, సాంఘిక, సారస్వత రంగాల చరిత్రతో పెనవేసుకుని ఉంటుంది. కనుక వ్యక్తిజీవిత చరిత్ర స్థూలంగా నాటి దేశ సామాజిక చరిత్రగా రూపు కడ్తుంది.

—ఏటుకూరి ప్రసాద్

ప్రస్తుతం తమ అంగీకరించిన ఆఫర్లు అరడజను పైగా ఉన్నాయి. వాళ్ళలో ఎవరికి ఈ కథ నచ్చినా ఫర్వాలేదు. వర్క్ మొదలు పెట్టవచ్చు. ఈ లోగా హీరో ఎంపిక చూడాలి.

విష్ణు— అతడు ఇలాంటి పాత్రలు అస్సలు ఒప్పుకోడు.

లలిత— అతడ్ని కామెడీ టైప్ హీరోగా చూడ్డం అలవాటు పడ్డ ఆడియన్స్.. ఈ క్యారెక్టర్‌లో రిసీవ్ చేసుకుంటారో, లేదో!

మదన్— ప్చ్! లాభంలేదు.

సుధాంశ ఒక్కొక్కర్నీ గుర్తు చేసుకుని లిస్టులోంచి తొలగిస్తున్నాడు.

"నమస్కారమండీ!" సుధాంశ కళ్ళు తెరిచాడు. ఎదురుగా ముగ్గురు వ్యక్తులు. ఆకారాల వరకూ ఫర్వాలేదు.. బాగానే ఉన్నారు. కానీ ఒట్టి విగ్రహపుష్టి చాలదుగా, కాస్తోకూస్తో నటనానుభవం ఉండాలి. అనుభవం కంటే ముఖ్యంగా ఆసక్తి, పట్టుదలా ఉండాలి.

"నా పేరు కేశవరావు! నేను చాలా పరిషత్తులలో ఉత్తమ నటుడు అవార్డు పొందాను. మీ దయ ఉంటే.."

"దయ అన్నమాట అనవసరం కేశవరావు గారూ! నిజంగా మీలో టాలెంట్ ఉంటే దాని దయపై ఆధారపడి బతుకుతుంది ఈ రంగం." సుధాంశ అతను ఏయే నాటకాల్లో వేషాలు వేసిందీ, ఎన్నెన్ని బహుమతులు తెచ్చుకున్నదీ చాలా వివరంగా అడిగాడు. అన్నీ బాగానే ఉన్నాయి కానీ.. సినిమా తెరకు అనుకూలమైన నటన అతడికెంత మాత్రం చేతవునో చూడాలిగా...

అందుకే అతడికి బాగా నచ్చిన సన్నివేశం అభినయించమంటూ అడిగాడు.

కేశవరావు దాదాపు నలభై దాకా వయసున్న వాడు. పైగా బోలెడన్ని సార్లు స్టేజీపై నటించిన వాడు. బిడియం, భయం లేకుండా సుధాంశ ముందు నటించసాగాడు.

ఒక పౌరాణికం సీను, ఒక చారిత్రాత్మక ఘట్టం, ఒక సాంఘిక సన్నివేశం..

కేశవరావు తన విలువైన కాలాన్ని నలభై నిముషాల దాకా వాడుకున్నాడన్న ధ్యాసైనా సుధాంశకు రానంత చక్కగా ఉంది అతని అభినయం. పోతే అతని నటనలో సహజత్వం కన్నా నాటకీయత ఎక్కువగా ఉంది. ఫర్వాలేదు, మేనేజ్ చెయ్యవచ్చు.

తర్వాత 24 సంవత్సరాల యువకుడు రామచంద్ర. సినిమాల పట్ల మోజు, సినిమా నటీనటుల అనుకరణా తప్ప నటుడు కాదగ్గ అర్హత లేవీ లేవు. ధైర్యం, ఉత్సాహం పుష్కలంగా ఉన్నాయ్. ఆ ఊపులోనే 'మయసభ'లో భంగపడ్డ సుయోధనుని ఆవేదనను అభినయించడం మొదలు పెట్టాడు.

కసీ, పౌరుషం, ఆవేశం, ఆవేదనా... కలబోసుకుని ఓ ప్రఖ్యాత నటుడి కంఠం నుంచి అత్యద్భుతంగా జాలువారిన డైలాగులు.. ప్రస్తుతం రామచంద్ర గొంతుకనుంచి అరువుగా, పెడబొబ్బలుగా బయటపడుతున్నాయి.

గబ్బర్‌సింగ్ కంఠధ్వనితో సుయోధనుడు ఆక్రోశిస్తున్నట్టుగా ఉంది.

పదిహేను నిముషాలు విసిగించిందే చాలక, అల్లూరి సీతారామరాజు, తాండ్ర పాపారాయుడు, కృష్ణ రాయబారం డైలాగులు కూడా నాకు వచ్చునండీ! చెప్పమంటారా?" అనడిగాడు.

సుధాంశ బలవంతంగా నవ్వాడు.

"ఒద్దులెండి. ఇది చూశానుగా!"

ఆఖరుగా మిగిలినది యాకూబ్ ముప్ఫయ్యేళ్ళుంటుంది వయసు ఒడ్డూ పొడుగూ చక్కగా ఉన్నాడు. ముస్లిం అయినా తెలుగు ఉచ్చారణ చక్కగా, స్పష్టంగా ఉంది.

"నాకు ఏ డైలాగులూ కంఠతారావు డైరెక్టరు గారూ! అదేం చిత్రమో రంగు కదుక్కున్న వెంటనే అభినయం, సంభాషణలూ అంతా మరిచిపోతాను. మీరు శ్రమగా భావించకపోతే.. ఇప్పటి కిప్పుడు ఓ సన్నివేశం చెప్పండి. యాక్ట్ చేసి చూపుతాను.'

సుధాంశకతడు వింతగానే తోచాడు. అయినా చూద్దాం అనుకుని కాగితం అందుకుని త్వరత్వరగా నాలుగు వాక్యాలు రాసి అందించాడు.

'జీవిత నౌక ప్రబద్ధలైపోయింది. ఆశల ముక్కాని ముక్కలై విరిగింది. కోర్కెల తెరచాపలు పీలికలై చిరిగాయి. ఇంకా ఏ ధైర్యంతో సంతోషాల తీరం అందుకోమంటావు నన్ను?'

సగంలో ఆరిన దీపంలా మిగిలిన బతుకును తలుచుకుని బాధపడే ఓ అభాగ్యుడి ఆవేదన.

సుధాంశ వ్రాసింది నాలుగైదు సార్లు చదువుకుని తలాడించాడు యాకూబ్.

"ఓ.కె. సార్! చేస్తాను." యాకూబ్ కంఠంలో ఆవేదన చక్కగా పలుకుతోంది. కానీ ముఖంలో భావాలు మాత్రం స్పష్టంగా లేవు. యాకూబ్ లాంటి వాళ్ళ డబ్బింగ్ ఆర్టిస్టులుగా బాగా పనికొస్తారు.

సుధాంశ విసుగూ, చిరాకూ బయట పడనివ్వకుండా ఓ కాగితంపైన ముగ్గురి అడ్రసులూ వ్రాసిమ్మన్నాడు.

"మీకు తర్వాత కబురుచేస్తాను. వెళ్ళిరండి" వాళ్ళు వెళ్ళిపోయాక అతడికి చాలా అలసటగా అనిపించింది.

"రత్నం! ఇంకెప్పుడూ ఇలాంటి వాళ్ళను డైరెక్టుగా నా వరకూ రానివ్వకు" విసుగ్గా చెప్పాడు.

వ్యర్థంగా గడిచిపోయిన రెండు గంటల కాలం మళ్ళీ ఎంత ప్రయత్నించేస్తే వస్తుంది?

సుధాంశ ముఖంలో విసుగు గమనించి కూడా ధైర్యం చేశాడు రత్నం.

"సార్! ఒక్కసారి మా వాడ్ని కాస్త చూస్తే.."

"ఇప్పుడా, ఇప్పుడు కాదు తర్వాత చూద్దాం." సుధాంశ కళ్ళు మూసుకుని వెనక్కి వాలాడు. "ఇంకా ప్రొడ్యూసర్స్‌ని మీటవ్వాలి. ఎలా ఉంటుందో ఫలితం! వాళ్ళకి కథ విని ఏమంటుందో!"

సుధాంశ ఎందుకో కళ్ళు తెరిచాడు. ఎదురుగా చిన్నబోయిన ముఖంతో కూర్చుని ఏవో లెక్కలు చూసుకుంటున్నాడు రత్నం.

అదంతా సుధాంశకు సంబంధించిందే! రత్నం అలా ముఖం వేళ్ళాడేసుకుని కూర్చోడం చూడగానే సుధాంశ మనసు మెత్తబడసాగింది. పాపం! ఎంత ఆశగా అడిగాడో, ఆ మాత్రం అతడి ఆశను తీర్చలేడూ తను?

ఒక్క పది నిమిషాలేగా... చూస్తే ఏమీ నష్టంలేదు.

"రత్నం!"

(మిగతా వచ్చే సంచికలో)













దూరదర్శన్ సీరియల్స్‌లో మొట్టమొదటి భాగాన్ని 79 శాతం మంది భారతీయులు చూసిన కార్యక్రమం ఏది? 'రామాయణ్' కంటే సాంకేతికంగా గొప్ప విలువలున్న కార్యక్రమం ఏది? విస్తృత నేపథ్యంగల తరతరాల చరిత్రను బుల్లి తెరపై ఆవిష్కరిస్తున్న కార్యక్రమం ఏది? అసంఖ్యాక ప్రేక్షకుల కోరికపైన ప్రసారవేళను మార్చుతున్న కార్యక్రమం ఏది? ఏమాత్రం పేరూ లేని నటులెందరినో తారాపథంలోకి పంపుతున్న కార్యక్రమమేది?

ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానం ఒకటేనని పాఠకులకు తెలుసు. అది 'మహాభారత్'. ప్రతి ఆదివారం కోట్లాది మంది ఆదరిస్తున్న ఈ దృశ్యకావ్యం కొందరికి పుణ్యప్రాప్తికి సాధనంగా అనిపిస్తే మరికొందరికి అద్భుత కథాకథనంలా తోస్తుంది. అన్ని వయసుల వారికీ ఆహ్లాదం కలిగిస్తోంది.

'మరి ఈ 'మహాభారతం' మీకు నచ్చిందా? నచ్చలేదా? నచ్చితే ఎందుకు నచ్చింది. నచ్చకపోతే ఎందువల్ల నచ్చలేదో ఒక పరాగ్రాఫుకు మించకుండా, ఒక్క ప్రక్కనే రాసి పంపండి. ఉత్తమ అభిప్రాయంగా మేం ఎంపిక చేసిన వాటిని ప్రచురిస్తాం. పారితోషికంతో పాటు 'మహాభారతం' మొదటి భాగం వీడియో కేసెట్టు బహుమతిగా పంపుతాం.

మీరు చేయాల్సింది ఈ కింద ఇచ్చిన కూపన్‌ను కత్తిరించి మీ అభిప్రాయంతోపాటు జత చేయండి.

'జ్యోతి' మహాభారతం పోటీ;

పేరు: ____________________

వయసు: ____________________

విద్యార్హతలు: ____________________

ఉద్యోగం: ____________________

చిరునామా: ____________________

సంతకం: ____________________

మా చిరునామా:

ఎడిటర్ 'ఎందుకు నచ్చింది శీర్షికకు జ్యోతి (ఇంటింటి మాసపత్రిక) చిక్కడపల్లి హైదరాబాద్.











ఒకసారి ఇలా! అన్నారు

ఒక మనిషి బాల్యప్రాయంలోనే మహాబలవంతుడైనందువల్లా, దరిమిలా ఒడ్డూ పొడుగూ వాక్చక్యం ఒదుపూ పెంచుకోవడం వల్లా, ప్రదర్శించడం వల్లా అవి ఆయనకు కీర్తి కారణాలైతే కావచ్చు. లేదా అందువల్ల ఒరిగేదేమైనా ఉంటే ఆయనకు ఒరగవచ్చు. అంతేకాని లోకానికేమీ ఒరగదు.

అంచేత లోకం దృష్టితో చూస్తే మాసి ఒక మనిషి గురించి చెప్పుకోవాలంటే చెప్పుకోవలసేవి ఆ వ్యక్తి శక్తిసామర్థ్యాలు కావు. ఆ శక్తిసామర్థ్యాలు దేనికోసం వినియోగమయ్యాయన్నది చూడాలి. దేని కోసం వినియోగమయ్యాయో చూసేక, అవి ఏమి సాధించాయో చూడాలి.

—రాచకొండ విశ్వనాథ శాస్త్రి

సిద్ధాంతాలతో రాజీపడని వారన్నా, జీవితంతో నిరంతరం పోరాడే వారన్నా, నాకెంతో ఇష్టం,గౌరవం. అందరూ అరివీర భయంకరులే అవుతారని కాదు పిల్లగాలి, ఈదురుగాలి, సుడిగాలి అని వున్నట్టే మన భావతీవ్రతల్లోనూ, ఆచరణలోనూ తేడాలుంటాయి, చలనం గాలి స్వభావం. దాని మౌలిక లక్షణానికి లోటు లేనంత వరకు అది స్వీకార యోగ్యమేనని నేననుకుంటూ ఉంటాను.

—దేవిప్రియ

షాక్ మగవారికా? మ్యాన్ షాక్ ఆడవారికా? మ్యాన్

"మూడు తరాలు"

అలెగ్జాండ్రా కొల్లంటాయ్

"ఫెమినిస్టు స్టడీ సర్కిల్"

ఇటీవల హైదరాబాద్‌లోని 'ఫెమినిస్టు స్టడీ సర్కిల్' ప్రఖ్యాత సోవియట్ రచయిత్రి అలెగ్జాండ్రా కొల్లంటాయ్ రాసిన 'మూడుతరాలు' తెలుగు అనువాదం ప్రచురించింది. దీనిని ప్రముఖ తెలుగు రచయిత్రి 'ఓల్గా' అనువాదం చేశారు.

మీరు మగవాడిని



ఒక స్త్రీ అవినీతిపరురాలని మనం ఏ ఆధారంతో విమర్శిస్తాం? ఇద్దరు మగాళ్ళతో ఆమెకు సంబంధమున్నా, లేదా పెళ్ళి కాకుండా ఎవరితోనైనా సెక్స్‌సంబంధాలు పెట్టుకున్నా లేదా భర్తను విడిచిపెట్టి మరొకడితో కలిసి జీవించినా ఎవరికి ఆమె పదిమంది మగాళ్ళతో స్నేహం చేసినా ఆమెను సమాజం మలినచేస్తుంది. అవినీతి పరురాలని విమర్శిస్తుంది. ఆ స్త్రీ మంచిదా కాదా, పదిమందికీ సహాయం చేస్తుందా సమాజానికి ఉపయోగపడే పనేమైనా చేస్తుందా అన్నది సైతం సమాజం విస్మరిస్తుంది. స్త్రీ విషయంలో వచ్చేసరికే కేవలం సెక్సే ఆమె 'శీలా'నికి ప్రాతిపదిక ఎందుకవుతుంది? ఒక మనిషికీ, మరో మనిషికీ, ఒక మనిషికీ సమాజానికి సెక్స్ సంబంధాలే సర్వస్వమా? సామాజిక సంబంధాలు ఇంత సంకుచితంగా ఉన్నాయా?

ఇట్లా ఆలోచించినప్పుడల్లా మనకు స్త్రీ అంటే జాలి కలుగుతుంది. ఆమె విషయంలో అన్ని మానవ సంబంధాలు అప్రధానమై ఒక్క కామమే ప్రాథమికంగా అయినందుకు బాధ కలుగుతుంది. ఈ ప్రశ్నలు వేసిన హైదరాబాద్‌లోని ఫెమినిస్టు స్టడీ సర్కిల్‌లో చేరిపోవాలనిపిస్తుంది.

స్త్రీ లైంగికత్వం విషయంలో సమాజం పట్టు ఎంత గట్టిదో అని అర్థమైన కొద్దీ బద్దలు కొట్టాలనే కోరిక ప్రబలవుతున్నదని ఫెమినిస్ట్ స్టడీసర్కిల్ ప్రచురించిన 'మూడు తరాలు' పుస్తకం ముందుమాటలో చెప్పారు. ఈ మూడు తరాలు పుస్తకం సోవియట్‌కు చెందిన కొల్లంటాయ్ రాసిన ఒక కథకు అనువాదం. ఇందులో ఒక స్త్రీ తన తల్లి గురించీ, కూతురు గురించీ చెబుతుంది. తల్లేమో ఒకసైనికుడి భార్యగా ఉండి అతడ్ని వదిలిపెట్టి మరొకరితో ఉండి ఆ మరొకరు ఇంకో స్త్రీతో ఉండేసరికి కోపంవల్ల విడిచిపెడుతుంది. ఈ కథ చెబుతున్న స్త్రీ పెళ్ళిచేసుకున్న వ్యక్తితో ప్రేమలో పడుతుంది. మరోవ్యక్తితో ఆకర్షణలో పడుతుంది. రెండింటినీ వదులుకోలేని స్థితిలో ఉంటుంది. ఇక ఆమె కూతురయితే సెక్స్‌సంబంధం ఫలానా వారితో ఉండాలని ఏముంది. ఇష్టం ఉన్నపుడు కలిసుంటాం లేకపోతే విడిపోతాం. పిల్లల్ని కనడం ఇబ్బందయితే అబార్షన్ చేయించుకుంటాను. ఇవన్నీ సమాజానికి ఏం ఇబ్బంది కలిగించవుకదా అని ప్రశ్నిస్తుంది. సమాజంలో మనకు ఇష్టమైన వ్యక్తులతో ప్రేమగా ఉండవచ్చుగాని ప్రేమకు సెక్స్‌తో సంబంధం ఏమిటి అని అడుగుతుంది.

ఇది క్లుప్తంగా 'మూడుతరాలు' కథ. ఈ మూడుతరాల్లో ఒక తరంవారినిమరొక తరం అర్థం చేసుకోకపోవడమనే విషయం కూడా చిత్రించారు. ఒక తరమేమో స్త్రీ ఒకరితోనే ఉండాలనుకుంటుంది. రెండో తరం సెక్స్ అనేది ప్రేమ, ఆకర్షణలకు పరిమితమనుకుంటుంది. మూడోతరం సెక్స్ అసలు చర్చించవద్దగ్గ విషయమేకాదు. వివరిష్ట ప్రకారం వాళ్ళుండొచ్చు సామాజిక సంబంధాలకూ, సెక్స్‌కూ సంబంధమేమి టని ప్రశ్నిస్తుంది.

ఈ పుస్తకం చాలా నచ్చి అనువదిం

వారు ఓల్గా గారు. మన సమాజంలో ఎప్పుడైనా పై మూడుతరాల్లో ఏదో ఒక తరంలా ప్రవర్తించినా సమాజం వాళ్ళను అసహ్యించుకోని ఆత్మహత్యకు పురికొల్పేలా చేస్తుందని ముందుమాటలో ఆవేదన చెందారు. ఈ ఆవేదన నిజమే. ఎవరో ఒకరిద్దరు స్త్రీలు మానసికంగా చాలా ఎదిగి తమ పద్ధతి ప్రకారం తను జీవిస్తుంటే సమాజానికి ఏం సంబంధం?

సమాజం ఇప్పుడున్న స్థితిలో కంటే ఒకే పదిమెట్లు ముందున్న వాళ్ళు ఒకరిద్దరుంటారు. వాళ్ళ పద్ధతుల్లో జీవిస్తారు. అప్పుడు ఇష్ట ప్రకారం జీవించడమనేది వ్యక్తిగత సమస్యనే అవుతుందికాని సామాజిక సమస్యకాదు. ఇప్పుడు వ్యక్తిగత సమస్యల్ని సామాజిక సమస్యలుగా ముందుకు తేవడం అనవసరం. సమాజాన్ని వేలెత్తిచూపుతున్న ఈ స్త్రీలకు వాళ్ళ వ్యక్తిగత హోదాలే సామాజిక హోదాలు. ఆ స్థాయికి ఎంత మంది స్త్రీల ఆలోచనా పరిధి విస్తరించింది? స్వేచ్ఛ అనే సూత్రంవల్ల ఏమాత్రం చైతన్యంలేని స్త్రీలు సెక్స్ స్వేచ్ఛను పాటించినట్లయితే నష్టం ఎవరికి?

ఈ క్రమంలో పురుషుడి గురించి విస్మరిస్తున్నారు ఫెమినిస్టు సర్కిల్ వాళ్ళు. సమాజం వాడి చేతుల్లోఉంది. భార్య ఇంట్లో పడుంటే నీచంగా చూసి బానిసగా చేసుకుంటాడు. చదువుకుంటే గౌరవిస్తున్నట్లు నటించి ఆ చదువు తనకోసం క్యాష్ చేసుకుంటాడు. తనతోపాటు ఇంకొక స్త్రీ లేచివస్తే ఆమెను అనుభవిస్తూ సమాజం ఆమెను పెట్టే హింసలు మాత్రం తనవి కానట్లు నిర్లిప్తంగా ఉంటాడు. స్త్రీకి ఏ పరమైన స్వేచ్ఛవచ్చినా మగవాడికి నచ్చి అనుమతించిన పరిమితిలోనే ఈ సమాజంలో జరుగుతున్నదని ఫెమినిస్టులు గ్రహిం




వ్యక్తిగత సమస్యల్ని సామాజిక సమస్యలుగా ముందుకు తేవడం అనవసరం. సమాజాన్ని వేలెత్తి చూపుతున్న ఈ స్త్రీలకు వాళ్ల వ్యక్తిగత హోదాలే సామాజిక హోదాలు. ఆ స్థాయికి ఎంత మంది స్త్రీల ఆలోచనా పరిధి విస్తరించింది. 'స్వేచ్ఛ' అనే సూత్రం పట్ల ఏ మాత్రం చైతన్యం లేని స్త్రీలు సెక్సు స్వేచ్ఛను పాటించినట్లయితేఎవరికినష్టం?

విస్మరిస్తున్నారు

● కృష్ణుడు

చాలి. ఇది నా స్వేచ్ఛ, ఇది నా ఇష్టం అని స్త్రీతో వాదించుకునేటప్పుడు ఆ స్వేచ్ఛకు కారకుడైన పురుషుడ్ని విస్మరించి వాదులాడుకుంటే ఎట్లా? వాడి నీచత్వాన్ని, వాడి

దౌర్జన్యాన్ని, స్త్రీలవల్ల వాడికున్న విన్న మాపుమా ఆధిక్యతాభావాన్ని ఎదిరించాల్సిన పనిలేదా? పురుషుడి స్వేచ్ఛతో, చైతన్యంతో నిమిత్తం లేకుండా స్త్రీస్వేచ్ఛ ఏ



రకంగా లభిస్తుంది?

పెట్టుబడిదారీ సంస్కృతి తనకవసరమైన పరిధిలో స్త్రీస్వేచ్ఛను అనుమతించి తన విధానానికే అనువుగావాడుకుంటుంది. స్త్రీలను నగ్నంగా, అర్ధనగ్నంగా ప్రదర్శించి సొమ్ముచేసుకుంటుంది. ఈ విలువలవల్ల వచ్చే స్వేచ్ఛ నిజమైన స్వేచ్ఛ అవుతుందా? సెక్స్ స్వేచ్ఛ అంటే సెక్స్‌ను కూడా వ్యాపారం చేయడం లేదా పెట్టుబడిదారీ సంస్కృతిలో భాగం కావడం అని ఫెమినిస్టులు అనుకుంటున్నారా?

పురుషాధిక్యత అనే భూస్వామ్య సంస్కృతినీ, స్వేచ్ఛనుకూడా వ్యాపారాత్మకం చేసిన



పెట్టుబడిదారీ సంస్కృతినీ, స్త్రీశరీరాన్ని ఒకరికే పరిమితం చేసే భూస్వామ్య సంస్కృతినీ, పదిమందికి అమ్ముకునే పెట్టుబడిదారీ సంస్కృతినీ విస్మరించి లైంగిక స్వేచ్ఛ అవసరం అని వాదించడం ఎంతవరకు సబబు? వ్యక్తిగత స్వేచ్ఛవరకే సమాజం అనుమతిస్తున్న ఈ లైంగిక స్వేచ్ఛ ప్రస్తుత పరిస్థితుల్లో సామాజిక స్వేచ్ఛగా మారగలుగుతుందా?

స్త్రీసమస్య అనేసరికి లైంగిక స్వేచ్ఛను ప్రస్తావిస్తారని ఫెమినిస్టులు కోప్పడవచ్చు. అట్లా అయితే క్షమాపణలు. కాని స్త్రీసమస్యపై వచ్చినంతా లైంగిక స్వేచ్ఛపైపు వారే మళ్ళిస్తున్నారా?

ఇదంతా పక్కనపెడితే ఒక్కోసారి అతిగా వాదించడం కూడా అవసరమే. సమాజంలో సంకుచితంగా, ధర్మశాస్త్రా పరంగా ఆలోచించే వాళ్ళకు కనీసం షాక్ తగిలించడం కూడా అవసరం.

కంప్యూటర్ టీజింగ్

...సి రాము (గుంటూరు)
ప్ర: మన ముఖ్యమంత్రి రష్యాలో ఉంటే ఎలా ఉండేది?
జ: పిచ్చివాడా! అమాంతం ...గా మాస్కోలో సగభాగం ...క్షేత్రంగా మారుతుంది.

...జె రమేష్‌బాబు (ప్రత్తిపాడు)
ప్ర: రోజుకు రేపటి రోజుకి ...?
జ: మన రైటింగ్.


ఎస్.ఎస్.రావు (ద్రాక్షారామ)
ప్ర: ప్రతిపక్షాల మధ్య ఐక్యత, సుగంగపు పరిష్కారం ...ల్స్ నుండి రాజీవ్‌కు విముక్తి ...డో తెలుసా కంప్యూటర్?
జ: అయ్యో! అమాయకరావ్! ...కు ముక్తి కలిగి కొత్త ప్రశ్న ...దికాని, అవన్నీ శాశ్వత ...ల్యు.

4. సాగర్ ఘోష (...స్థానం)
ప్ర: నిరుద్యోగులకు ఆనందం ...వే వార్త ఒకటి చెప్పండి ...స్తాం?
జ: త్వరలో ఎన్నికలొచ్చేస్తున్నాయ్ బోలెడు క్యాష్!

...పత్తుల సుభాష్ (ద్రాక్షారామ)
ప్ర: ఎన్టీఆర్‌కి రాజీవ్ అంటే ...కు పడదు?
జ: ...గండిపేటకి బోఫోర్స్‌కి ఉన్న వల్ల.

...మడగం గోవిందరావు (...కావల్లి)
ప్ర: అడుక్కోవడానికి ముష్టి... వస్తే ముందు వంట కాలే... వారు. తర్వాత వస్తే ఇప్పుడే ...ంది అంటారు, భోజనా...వ్యాక వస్తే అలా వెళ్ళు అని చెప్పి పంపేస్తారు ఏమిటిది?
జ: అది కాబోయే రాజకీయ తత్వం అనాలి.

7. మనదేశంలో 'ఇంపోర్టెడ్' వాటి వల్ల మోజు చూపిస్తారు. అలాగే ఏవో నవలల్ని తెలుగులోకి కాపీ చేసి రాస్తే తిడతారు. ఎందుకట?
జ: రచయిత పేరులో కర్తే జరిగి నందుకు.



8. జె సత్యజిత్ నాయుడు (ఖమ్మం)
ప్ర: ''సెక్స్‌బాంబ్'' అంటే...!?
జ: అదే...మీరు రోజా ఓసారైనా చూడకుండా ఉండలేకపోతున్నారే...

9. పి వెంకటాచారి (బోడుప్పల్)
ప్ర: ముందు భారతీయుడిని తర్వాత ఆంధ్రుడిని అంటున్నాడు మన అన్న! ఇదెంతవరకు కరెక్ట్!?
జ: వచ్చే ఎలక్షన్లలోగానీ, ఆయన ఆంధ్రుడో భారతీయుడో లేక అసలీ రెండూ కాదో తేలేదు.

10. యర్రా నాగేశ్వరరావు (పెదరాజుపేట)
ప్ర: స్త్రీలు తమని ప్రేమించాలంటే మగవాళ్ళు ఏ విధమైన ప్రవర్తనా వళిని ఏర్పరచుకోవాలి?
జ: తను ఆ ఒక్క స్త్రీనే ప్రేమిస్తున్నట్లు నటనావళిని అలవర్చుకోవాలి.

11. కాజ హనిత (వెలూరు)
ప్ర: 'సియోల్'లో మనం కామెంట్ ప్లీజ్...
జ: సినిమాలో ప్రేక్షకులు

12. జె రమేష్‌బాబు (ప్రత్తిపాడు)
ప్ర: 'అనుభవం'తో వచ్చేది?
జ: మరో అనుభవం

13. వై ఎస్ ఎస్ మూర్తి (తాళ్ళపూడి)
ప్ర: ఆడదాని జీవితం ఒక సినిమా లాంటిదంటారు. ఎందుకు?
జ: మరో సినిమా సెకండ్‌షో కెళ్ళొచ్చని.

14. జె రమేష్‌బాబు (ప్రత్తిపాడు)
ప్ర: సామర్థ్యం బయటపడేదెప్పుడు?
జ: కొంత వయసు గడిచాక

15. జె ఉమామహేశ్వరరావు (పాలకొల్లు)
ప్ర: కంప్యూటర్‌జీ! మన దేశ స్వాతంత్ర్యం రాకమునుపు ఇప్పటికీ తేడా ఏమిటి?
జ: అప్పుడు మన సంపద అంతా బ్రిటన్ వెళ్ళేది? ఇప్పుడు స్విట్జర్లాండ్ కెళ్తోంది.

16. యర్రా నాగేశ్వరరావు (పెదరాజుపేట)
ప్ర: పురుషులకన్నా స్త్రీల సంఖ్య ఎక్కువగా ఉంటేనన్నా పరిస్థితుల్లో మార్పు వస్తుందేమో!? అది ఎటువంటి మార్పు అంటారు?
జ: మేల్ ప్రాస్టిట్యూట్ అభివృద్ధి చెందుతారు.

ఒకనాటి విరిసిన అనారు

సాహిత్యం ఒక బూర్జువా ఆర్ట్, దీని వల్ల ఏమి ఉపయోగం అని ప్రశ్నించే మేధావులకు జవాబు చెప్పడం కొరకైనా తెలిసిన వారు కథలు రాయాలి. కథలు రాయడంలో వేదన ఎంత ఉందో ఆనందం అంతే వుంది. పసిపాప చిరునవ్వులా మబ్బుల్ని చీల్చు




కు వచ్చిన సూర్యకిరణంలా, నవ యువతీ మనోజ్ఞ దరహాసంలా, ఫ్యాక్టరీ లోని కొలిమిలోని నిప్పుకణంలా నైట్ డ్యూటీ చేసిన కార్మికుని కంటిలోని ఎర్రజీరలా, శ్రామికుని గుప్పిటిలోని నిశ్చయంలా వుండటంలో రచయితకు ఆనందం ఉంది.

పురాణం
సుబ్రహ్మణ్యశర్మ

'ప్రజలు' అనడానికి చిన్నమాటే కాని— ఆ పదాన్ని అర్థం చేసుకోవడం వాళ్ళకోసం పనిచేయడం, అంత చిన్నవిషయం మాత్రం కాదు ప్రజల జీవితాలు చాలా అద్భుత మైనవి. విచిత్రమైనవీనూ. వాళ్ల బాధలు గాథలు ఆలోచనలు అర్థం చేసుకోవాలంటే వాళ్లతో కలిసి పోవడం, వాళ్ళతో కలిసి పనిచేయడం తప్ప వేరే మార్గం లేదు

—వర్రేస్

పూర్తినవల



[illegible]



పవని నిర్మల ప్రభావతి

నారిగా! ఒరేయ్! నారిగా!

అది పిలుపుకాదు. గర్జన! అలా గర్జిస్తున్నది మృగరాజుకాదు. ఆ ప్రాంతానికి మకుటంలేని మహారాజు. అని కొందరు పొగిడే రావుగారు.

కొందరు చైన్‌స్మోకర్స్‌కి పెదవుల మధ్య సిగరెట్ వుంటుంది ఎప్పుడూ. కాకుంటే, కాస్సేపటి చేతి వ్రేళ్లమధ్యకి మారుతుంటుందంతే! కొందరి పెదవుల మధ్య 'పైప్'! వాటిలోనూ బంగారు, వెండి, దంతం, మట్టి, ఇలా వారివారి అంతస్తులను బట్టి వుంటాయి. కొందరి నోళ్లలో నిరంతరం పొగాకు తమ్మె, మరి కొందరి నోళ్లలో కిమాం పొడులు, వక్కలు, లేదా కారా కిళ్లీ, ఇలా ఎవరికీ వారి వ్యసనాల తాలూకు పదార్థాలుంటాయి. కొందరికి కాఫీ కప్పు, హోటికీ చేతికీ ఆభరణంలా దాపిస్తుంటుంది.

కానీ రావుగారి నోట్లో మాత్రం ఏమీ వుండదు కానీ, ఆయన గారి నాలుక మీద తెలుగుభాషకు సంబంధించిన అతి అసాధారణ, నాగరీకమైన బండ తిట్లన్నీ వుంటాయి. ఆయన జోక్ వేస్తే బూతుమాట. పెదవి కదిపితే బండతిట్టు, కోపంవస్తే ఇక వరదే నది. తిట్ల వరద. ఎదుటివాడిని కాకా పట్టదల్చుకున్నా, వెటకారం చేయదలచినా, అందులోనూ ఏదో ఓ పెద్ద తిట్టు అప్రయత్నంగా వెలువడుతుంది. ఆయనగారి సన్నిహితులంతా ఈ తిట్లకి అలవాటు పడినవారే. బహుశా ఆయన పుట్టినక్షణంలో ఏ తిట్టుదేవతో ఆయనగారి నాలుక మీద తిట్టు బీజాక్షరాలేవో రాసివుంటుంది లెమ్మని ఆయనగారి ఆప్తమిత్రులు సరదాగా అంటుంటారు.

అలాగని రావుగారు చదువురానివాడేం కాదు. నెల్లూరు జిల్లాలోని ఓ మారుమూల పల్లెలో పుట్టిన ఆయన... జన్మించిన సందర్భంలో దేవదుందుభులు మ్రోగటం, పూలవానలు కురవటం లాంటి విచిత్రాలేవీ జరగలేదు కానీ, ఉమ్మడి కుటుంబంలోని ఓ ముగ్గురు అన్నదమ్ములు తమలో ఎవరికీ సంతాన ప్రాప్తి లేకపోగా ఇద్దరు ముగ్గురు భార్యల్ని పెళ్లాడి, నిరాశపడి, ఇక తమదైన ఆస్తి అంతా ఏ దత్తుడికో దౌర్భాగ్యుడికో చెందాల్సి కాబోలు అని తెగబాధపడిపోతున్న సమయంలో ఆ అన్నదమ్ములలో మధ్యవాడైన రఘుపతి రెండో భార్య రత్తమ్మకు పుట్టాడు రావు. అందుచేత ఆ కుటుంబం వారే బారసాలనాడు భాగ్యాలంచా ర్పించి, అన్నదానం చేసి, తమతో తమ వంశోద్ధారకుడికీ కూడా ఓ ప్రత్యేకతని ఆపాదించుకున్నారు. తమ ఇలవేల్పు అయిన లక్ష్మీనరసింహస్వామి పేరు వచ్చేలా "లక్ష్మీనరసింహారావు" అని పెట్టారు పుత్రాడి పేరు, రానురాను పేరు పొడుగనిపించి 'రావుగారి'గా స్థిరపడిపోయాడు. ఆట్టే చదువులు సంధ్యలు ఎక్కువగా ఎవరికీ అంటని ఆ గ్రామ ప్రాంతంలో రావుగారే మొదటిసారిగా ప్లీడరు పరీక్ష వ్రాసి, పాసైన ఘనుడు. అలా కూడా రావుగారు అనే గౌరవాన్ని పొందగలిగాడు. అయితే లాయరుగా ఎక్కడైనా ప్రాక్టీసు పెడదామన్న ఆలోచన సంగతేదతనికి. కారణం పల్లెలో మూడు వాటాల ఆస్తి, తెల్లకొండల్లాటి ఆరుగాండ్ల (ఆరు జతల) ఎద్దులూ, పాడీ, పంటా వుండగా పల్లెవిడిచి పట్నం పోవాలనిపించలేదు. పల్లెలో స్థిరనివాసం ఏర్పరచుకొని తనదైన ఓ ప్రత్యేక హోదా మెయిన్‌టెయిన్ చేస్తున్నాడు రావుగారు. కార్డు ముక్క వ్రాయించుకోవాలన్నా, కవరుమీద అడ్రసు ఇంగ్లీషులో రాయించుకోవాలన్నా, టెలిగ్రాం చదివించుకోవాలన్నా ఇలా ఏ చిన్న అక్కర వచ్చినా, రావుగారి దగ్గరకు పరుగెత్తుకు వస్తారు జనం. వారిలో కొందరు చదువుకున్నవారున్నా 'లా' చదివినవాడూ, అపరిమితమైన ఆస్తికి ఏకైక వారసుడూ, నవ్వినా, కోప్పడినా తిట్లతోనే చేసేవాడూ అయిన రావుగారిమీద ఆ ప్రాంతం ప్రజలకు ప్రత్యేక అభిమానం. గ్రామానికి ఏదో కొంత మేలుచేశాడన్న కృతజ్ఞత కూడా వుంది. అందుకే అక్కడతగాడు మకుటంలేని మహారాజు. అక్కరవున్న వారికి పది రూపాయలు అప్పుపెట్టినా, దానం ఇచ్చినా ఆయనదే మొదటి చెయ్యి. ఆ కారణం

గా కూడా ఆయనగారి తిట్లు దీవెనలా భరించే సహనం అలవర్చుకున్నారు జనం.

అసలే 'రావు'ది భారీవిగ్రహం. గాంబం, చెన్నమీసడం బలంతో పాతకాలపు పురాణకాలపు 'భీముడి' లా వుంటాడతగాడు. అతగాడి ప్రక్కన నిలబడితే, అతగాడి భార్య సీతమ్మ, సన్నగా, పొట్టిగా మహావృక్షం నీడలో కూర్చున్న సన్న పిట్టలా వుంటుంది!

ఈ రోజు ఉదయాన్నే రావుగారికి నారిగాడి మీద పీకల వరకూ కోపం వచ్చింది. కోపంలేని సమయాల్లోనే ఆయనగారి నోరు ఉప్పెన నాటి వరదలా తిట్లుసాగిస్తుంటుంది. ఇక కోపం వచ్చినపుడు చెప్పాలా? అది గోదావరి వరదలా గట్లు పుట్టలు తెంచుక మరీ ప్రవహిస్తుంది. 'నారిగా! ఒరేయ్ నారిగా'! మళ్లీ గర్జించారాయనగారు. ఈ మారు గర్జనతో ఆగలేదు. తిట్ల ప్రవాహం గట్టుతెంచుక సాగుతోంది. నారిగాడు అనబడే నారయ్య, పశువుల కొట్టాం వెనకగా, మామిడి కింద నట్టి వున్న కొయ్యదుంగ మీద కూర్చుని చుట్టతాగుతున్నాడు. యజమాని అయిన 'రావుగారి'కి తిట్ల వ్యసనంలాగే, నౌకరు అయిన నారయ్యకు 'చుట్ట' వ్యసనం. రావుగారు కూర్చునివున్న వరండాకూ, నారయ్య చాటుగా కూర్చునివున్న పశువుల కొట్టానికీ ఆట్టే దూరం లేదు. రావుగారి నోటి నుండి గంటకి వంద కిలోమీటర్ల వేగంతో వెలువడుతున్న తిట్ల తుఫానుహోరు నారయ్యకు వినిపిస్తూనేవుంది. అయినా నారయ్య తాను కోరినప్పుడు చెవుడు రప్పించుకోగల మహాజ్ఞాని! ప్రపంచంలో అతగాడి కిష్టమైనవి రెండే రెండు! మొదటివి చుట్టలు. రెండోవి పశువులు! తాను, చుట్ట, పశువులు మాత్రమే నిత్యమూ, సత్యమూ అయినవనీ, మిగతా ప్రపంచమంతా రజ్జుసర్ప భ్రాంతిలాంటిదనీ అతగాడి ప్రగాఢ విశ్వాసం. చుట్టపొగ నోట్లోకి పీల్చటం, ఆ దివ్యానుభూతిలో ఒకానొక సమాధి స్థితిని పొందినట్లు, అవాఙ్మానస గోచరమైనహోయిలో నిలిచిపోవటం, ఆ తర్వాత కాస్సేపటికి తాపీగా పొగ వదలటం, అన్న ఈ ప్రక్రియలు మూడూ 'కుంభక, పూరక, రేచక' పద్ధతిలో జరుగుతుంటాయి. పశువు మూపుమీద చెయ్యి వేశాడంటే చాలు. చెవులు నిమిరితే చాలు, గంగడోలు నవరిస్తే చాలు. అవి అతగాడికేం చెబుతాయో ఎవరికీ తెలీదుగానీ, అతగాడు మాత్రం అవి హుషారుగా వున్నాయో లేదో ఈ రోజు అరక దున్నేందుకు ఇష్టపడుతున్నాయోలేదో, అలిగివున్నయో లేదో, ఆ స్పర్శ ద్వారానే కనుక్కుని, ఇతరులకు చెప్తుంటాడు. వాటి కోపం, ప్రేమ, ప్రణయం, ఆకలి, రోగం, ఒకటేమిటి? అన్నీ తెలుసతగాడికి. పశువుని 'పశువు' 'గొడ్డు' అనడెప్పుడూ. 'పసరం' అంటాడు ముద్దుగా.

పది నిముషాలు గడిచిపోయాయి. అక్కడ రావుగారు తిట్టి తిట్టి అలసిపోయారో, తెలుగు భాషలోని తిట్లు అయిపోయాయో తెలీదుగానీ.

'ఒరేయ్ శాయిలూ! ఆ నారిగాడసలు బ్రతికున్నాడో, చచ్చాడో చూసిరారా! అంటూ ఆపేసి, ఈజీ చైర్‌లో రిలాక్స్ అయ్యారు. ఆ అవకాశం కోసమే చూస్తున్న శాయిలు సంధించి విడిచిన బాణంలా కొట్టం వెనకాలకు పరుగెత్తాడు. ఆ సరికి నారయ్య 'చుట్ట-పీల్చే దివ్యానుభూతి' కూడా పూర్తయింది. ఈడ కూకునుండావా? అయ్యగోరు కేకలెయ్యటం ఇనిపించలే? రా! తొరగా! అందాకా అయ్యగారికి 'అగ్గి' అంటించి ఆయన్ని తిట్లవరదలోకి నెట్టిన శాయిలు, లోలోపల సంతోషాన్ని అణుచుకుంటూ అన్నాడు నారయ్యకేసి చూస్తూ.

"ఎందుకురా శాయిలూ? పొద్దున్నే అయ్యగారట్టా కేకలేతున్నారు?" శాయిలువేపు అనుమానంగా చూస్తూ అడిగాడు నారయ్య.

"ఏమిటికో! నాకేటెరుక?"

"నీకు తెలీకుండానే, పరగడుపున అయ్యగారట్టా తిడుతుండారా నన్ను? సాడీకోరు నిదవా? ఏటి చెప్పినావో నామీద!" నోటినిండా పూరిన నీటిని వుమ్మేస్తూ లేచాడు నారయ్య.

"ఇదీ మరీ బాగుందోయ్ నారయ్యా! నా మీద పడి ఏడుత్తావేటి? సాడీలు సెప్పే ఉద్దేగవా నాకు? అయ్యగోరెందుకు కేకలేత్తుండారో, కారణం నాకేటి తెలుసుద్ది? ఫో! ఫో! నీలాగ పరపర్తి తోకలూ, మూపులూ నిమరుతా కూకుంటే తెల్లారుద్దా నాకు? బోలెడంత పనుంది! రుసరుసలాడుతూ కొట్టం శుభ్రంచేసే పనిలో మునిగిపోయాడు శాయిలు. నారయ్యకిక తప్పలేదు. మెల్లిగా రావుగారి ముందు కొచ్చి నిలబడ్డాడు. నారయ్యను చూడగానే మళ్లీ రావుగారిలో కోపం తారస్థాయికి చేరుకుంది.

"నిన్న మన ఎద్దుల్ని ఆ కృష్ణమూర్తిగారి చేలో మేపావుకదూ?" కోపంగా అరిచాడు రావుగారు.

"ఎవురు సెప్పారండీ?" అన్నాడు నారయ్య తాపీగా.

"ఎవరు చెబితే నీకెందుకు? మేపావా? లేదా"? రావుగారు కటువుగా అరిచారు.

"లేదండీ!"

"లేదూ? నిజం చెప్పు! ఈ రోజు నీ సంగతేదో అటో ఇటో తేలిపోవాలి"! రావుగారు పట్టుదలగా అరిచారు. శాయిలు కొట్టం శుభ్రం చేస్తున్నట్లే ఓరగా చూస్తున్నాడు ఇటువేపు. వాడి పంచేంద్రియాలూ, అయ్యగారు తమవున్న వరండాలోనే ఉన్నాయని పసికట్టాడు నారయ్య. లోలోపల శాయిలుగాడిమీద పళ్లు నూరుకున్నాడు. అయినా దృఢంగా అన్నాడు.

"లేనే లేదండీ బాబుగారూ! నేనసలు మేపలేదు. కాకుంటే మన ఎద్దుల్ని ఆ టేపు బీటి వేపు తోలుకెళ్తున్నానండీ మేతకి! మద్దెలో కిష్టమూర్తిగారి చేనుంది కదండీ! అదేం పట్టాపొలం కాదు. శివాయిభూమి! అనాదీనం! అదీ! అయ్యా.... నిసి? ఎద్దులే మేసాయండీ! నే మేపలేదుగాక మేపలేదు! పచ్చగా గడ్డి యాడ కనిపిత్తే, ఆడికి పసరాలు ఎగూదియ్యవేటి? అవేం మడుసులా! వద్దంటే ఇనుకోవటానికి! కొన్ని పన్లు సెయ్యొద్దంటే మడుసులే ఇనుకోరే ఒక్కోసారి, మరి పసరాలు ఇంటాయటండీ పచ్చ గడ్డి కనిపిత్తే?

రావుగారు అవాక్కయ్యి కూర్చుండిపోయారు ఓ నిముషం పాటు! మరొకప్పుడయితే నారయ్య తర్కానికి నవ్వు ముంచుకొచ్చేదే గానీ, ఈ రోజు పరిస్థితి అది కాదు. ఇందులో రాజకీయం వుంది. తన భవిష్యత్తు ప్రణాళిక ఉంది. కృష్ణమూర్తి చేను తన ఎద్దులు మేసాయి! అది వూరందరికీ తెలిసింది! కృష్ణమూర్తి "పోనిలే" అని "దయగా" వదిలాడట బందిలదొడ్డికి తోలకుండా! అదీ వూరంతటికీ తెలిసింది! ఇందులో ఎంతటి అవమానం. రాజకీయపుటెత్తున్నదీ ఈ "పసరం" గాడికెలాతెలుస్తుంది? "పోనీలే"! అని కృష్ణమూర్తి ఎందుకూరుకున్నాడు? నిజానికి తన ఎద్దులు మేసిన భాగం బర్సెంటు అయితే, మిగతా చేనూ, చేలోని కంది, రాత్రికి రాత్రి మనుషుల చేత కోయించి, పశువుల చేత నంగ దొక్కించి, అదంతా తన ఎద్దులు మేసాయనీ, పైగా నష్టపరిహారాలు "యాగీ" చేసి పది మందిలో పరువుతీసేవాడు కృష్ణమూర్తి.

"దావా" అంటూ బెదిరించేవాడు. "పోనీలే" అంటూ గొప్పగా క్షమించేసిన పోజుపెట్టాడంటే... ఏదో పెద్ద ఎత్తే ఇది! శాయిలు రహస్యంగా ఈ వివరమంతా ఉదయాన్నే చెప్పాడు కాబట్టి తన పశులు, నారయ్య లలా మేపిన వైనం అయినా తెలిసింది! లేకుంటే బ్రహ్మరుద్రాదులకు తెలియనివ్వడు నారయ్య! అతగాడికి కావలసింది పశువులు కడుపునిండా మెయ్యటం మాత్రమే! అది ఎవరి చేనుగానీ, ఎవరి పైరుగానీ నాక!

"అవి పశరాలు సరే! నువ్వు మనిషివి కావా? వాటి వెనకాల నువ్వెళ్లిందెందుకు? వాటిని కాపలా కాయటానికా? లేక ఎవరి చేనో మెయ్యనివ్వటానికా?" గొంతు చించుకుంటున్నట్లు అరిచాడు రావుగారు.

నారయ్యక్కూడా కోపం ముంచుకొచ్చింది. పశరాలు కాస్తంత పచ్చగడ్డి మేస్తే ఇంతలా కేకలెయ్యాలా? అదుగో, గుడ్లగూబలా చూస్తున్న ఆ శాయిలు గాడి పనే అయ్యుంటుందిదంతా! సాడీకోరు వెధవ! ఏదో అగ్గి అంటించేసాడు అయ్యగారికీ పొద్దునే! "నేను పుడిపిసే బాబూ! మరి నా పశువుల తరఫున ఎవరైనా ఇవిస్తున్నారా? భూమంతా పొగాకు పెట్టకండి బాబూ, పశరాలు పచ్చిమేత ఓనాలుగెకరాలేసుకుందాం అని సెప్పినోరూ బాబు గుంటే ఇనిపించుకున్నారా? ఈ పేడు వాటికి 'దానా' లేకపోయె! అవి పచ్చిమేత కోసం మొగం వాచిపోయె!

ఈ సాడీకోరెదవ. శాయిలుగాడి మాటంటే తమరికీ మద్దె గురిపదిరింది బాబూ! ఆడికి పశరాలు ఎట్టాపోతే ఏం? 'పొగాకు' 'పొగాకు' అంటూ అడుగంటుతేట్తుంటే తమరేట్టియ్యత్తిరి! వూళ్లో అందరి పశరాలూ పచ్చిగడ్డి మేసి పిచ్చగంతులేట్తుంటే మనయి ఈడుసోతుంటూ ఎండు గడ్డిమేయటాలొచ్చె! మొన్నగాక ఆ మొన్న కొనుక్కొచ్చారంట. క్రిష్టమూర్తిగారు బక్కకోడెలొచ్చి! ఆదే రోజు ఆల్లా చేలో కొత్తగడ్డి మేసి ఎలిపె బందోలెట్టుగా వుంది! రంకెలెట్టుందారి. నారయ్య చెప్పుకుపోతున్నాడు.

కామధేనువులాంటి ఆస్తి, కల్పవృక్షంలాంటి పలుకుబడి, గంగిగోవులాంటి సీతమ్మలాంటి భార్య వుండగా రావుగారికెవరేనా సరే అతి త్వరలో 'రావణాసురుడుగానో' హిరణ్య కశిపుడుగానో మారే ప్రమాదం ఎంతైనా వుంటుంది పల్లెటూళ్లలో. కాని రావుగారికి రాజకీయాల పిచ్చి మొదలై అదీ మధ్యనే ముదురుతోంది. అంచేత రాజకీయాల్లో పైకి రావాలనే దీక్షలో, ఇతర వ్యవసాయాల్నిగానీ ఇతరుల సంపదల్నిగానీ పైకి రానివ్వటం లేదాయనగారు.

అయితే ఆ గ్రామంలోనే కృష్ణమూర్తి అనే రావుగారి సమవయస్కుడు కూడా రావుగారికి అన్నిటిల్లోనూ పోటీగా పైకి వస్తున్నాడు. ఆస్తిలో రావుగారితో పోటీ వేయలేకున్నా, అతగాడూ ఎం.ఏ పాసయ్యాడు. అతగాడి తల్లీ తండ్రీ చిన్నప్పుడు చనిపోవటంతో పెంచిన మేనమామ ఎం.ఏ వరకూ చదువు చెప్పించాడు. ఈ గ్రామంలోనే వంటయ్య గారి ఏకైక కూతురు రాజ్యలక్ష్మిని పెళ్లాడి, వంటయ్యగారి వ్యవసాయం చూసుకుంటూ ఈ గ్రామంలోనే వుండిపోయేట్లు ఇల్లరికపుటల్లుడిగా వచ్చాడు కృష్ణమూర్తి. పేరుకు ఇల్లరికపుటల్లుడే గాని, కృష్ణమూర్తి చాలా ఆత్మాభిమానం కలవాడిగా పేరుతెచ్చుకున్నాడు. భార్య రాజ్యలక్ష్మి ద్వారా కుంతోబాటు, అత్తగార్ని, మామగార్ని కూడా తన మంచితనంతో గెల్చుకున్నాడు. గ్రామంలో పెద్దలని మెప్పించాడు. అంట్లో అతగాడు అల్లుడు కాదు, కొడుకు! స్వంతదారు. గ్రామంలో ఒతగాడు మర్యాదా, మన్ననా తెలిసిన యువకుడు. రావుగారితో అన్నిటా సమానహోదా కలిగిన వ్యక్తిగా గుర్తింపబడ్డాడు. చదివింది ఎం.ఏ అయినా, పుట్టింది రైతు కుటుంబంలో కావటం వల్ల కృష్ణమూర్తికి వ్యవసాయమన్నా, ఎద్దులన్నా, కోడెలన్నా, పశువులన్నా అపరిమితమైన ఉత్సాహం. తన కోడెల్ని సంతలో బహుమతి గెల్చుకొనేలా చేయాలని ఈ మధ్య వాటికోసం ప్రత్యేక 'దానా'లు ఏర్పాటుచేస్తున్నాడు కృష్ణమూర్తి. ఇవన్నీ శాయిలు ద్వారా విన్నప్పుడు వింటున్నాడు రావుగారు.

పల్లెటూళ్లలో 'పగ'లు అంటుకోవు. అంటించబడతాయి. 'పార్టీలు' లేవవు. లేపబడతాయి. ఇప్పుడిప్పుడే ఇందాకా ప్రశాంతంగావున్న ఆ గ్రామంలో రాజకీయ దుర్గంధం లేసుకువస్తోంది. తనకి పోటీగా కృష్ణమూర్తి పేరుపైకి వస్తోందన్న 'జలసీ' రావుగారిలో ప్రారంభమౌతోంది. ఆ ఈర్ష్యకు చమురుపోసి, అగ్గి అంటించి ఎప్పటికప్పుడు పైకి ఎగదోసే ప్రబుద్ధులుకూడా తయారౌతున్నారు. రావుగారి దృష్టి గ్రామ రాజకీయాల మీదుగా తాలూకా, జిల్లా, రాష్ట్రం వేపు సారించేందుకు దోహదం చేస్తూ కొందరు భజనపరులు బయల్దేరారు.

ఆ రోజు రావుగారికి అగ్గి అంటుకున్నట్లుంది ఒళ్లంతా. రెండేళ్ల క్రితం పేద్యపువసుల్లోకి రోజు కూలీగా ప్రవేశించిన శాయిలు. తనదైన ఓ ప్రత్యేక తెలివి తేటలతో రావుగారిని 'ఫ్లాట్' చేశాడు అస్తమానూ. దిక్కూమొక్కూ లేక, దక్షిణాది నుంచి వలస వచ్చేశానని చెప్పుకొని గ్రామంలో రావుగారి అండచేరిన శాయిలు. రెండేళ్లలో కండబట్టి, వన్నెతేలాడు. వాడి మెదడు కూడా ఆ మేరకు పెరిగింది. రావుగారికి అవసరమనిపించే కబుర్లేవో గ్రహించాడు. ఆ మేరకు ఏవి చిక్కినప్పుడల్లా రావుగారికి కబుర్లు చెప్పి ఆరికాళ్ల మర్దనా చేసి, రావుగారిదగ్గర మనువూ, మెప్పూ సంపాయించేశాడు. వాడు ఉదయాన్నే ఏదో 'రవ్వ' అంటించేశాడు రావుగారికి. నిద్రలేచి, మేడదిగి వచ్చి, సీతమ్మ కడిగిన ముత్యంలా ఎదురొచ్చి, అందించిన కాఫీ గ్లాసందుకొని సిప్ చేస్తూ కొట్టంలో గాటిగుంజలకు కట్టేసివున్న నందుల్లాటి, పెద్ద పెద్ద తెల్ల కొండల్లాటి ఎనిమిది ఎద్దుల్ని గర్వంగా చూసుకుంటున్న రావుగారికి, శాయిలుగాడందించిన 'విస్ఫురవ్వ' తాగుతున్న కాఫీ కంటే వేడిగా, మెదడు, శరీరమూ మరుక్కునేలా అనిపించింది. ఫలితంగా, "నారిగాడు అనబడే నారయ్య మీద తిట్ల యుద్ధం ప్రకటించేశారాయన గారు. ఇప్పుడు నారయ్య సుదీర్ఘంగా చెప్పుకుపోతున్న జవాబులో లయనకింకా మరిగిపోతోంది రక్తం. అయినా నారయ్య 'అయ్యగారి' మూడ్ గమనించే స్థితిలో లేడు. తన ధోరణి తాను సాగించుకుపోతున్నాడు.

"పనసం ఉమరు సామాన్యమైనదేటి బాబూ? మనకు నోరుండాది. తిడతాం, తినటానికొచ్చాలనిసిం దేదో అడుగుతాం! ఆటికేంవుండాది? మనమే ఆటి కడుపు కనిపెట్టి మేపాం! చిన్న ఏటిచాయంతుంగైనా మేపుకొద్దారని మన పశరాల్ని తోలుకెళ్లాను. దోవలో కిష్టమూర్తిగారి చేనుండాది నిజమే! కిష్టమూర్తిగారు చేలో ఏదో కొత్తరకం గడ్డి నాటిపించాడు! దాని పేరేటో వుందండీ బాసలో! కోత్తావుంటే పెరుగుతావుంటాదిట. పవపవలాడుతూ పెరుగుతుంటాది. మాంచి ఎండాకాలమైనా మిషన్‌తో నీళ్ళెత్తే మోకాళ్లెత్తున పెరిగొత్తాదిట! ఆ గడ్డి వాసన తగిలిందో ఏటో... పశరాలు మరి నిలవలేదండీ! అగెత్తాయి. ఈ లోగా నేనదిలించాను అట్నే. కిష్టమూర్తి పేద్యగాడు పిచ్చిగాడు మీకెరికే కదా? ఆడూ సొడీలు చెప్పటంలో ఈ శాయిలుగాడికి తాతో, ముత్తాతో. కిష్టమూర్తిగార్ని కేకేసుకొచ్చాడు. కిష్టమూర్తి గారు కూడా వచ్చి పశరాల్ని చూచి ఏం అనలేదు. నవ్వాడు.

పోన్లేనారయ్యా! పశువులుకదా? పచ్చిగడ్డి వాసనకి పరిగెత్తుకువచ్చాయి. నువ్వు మాత్రం కావాలని తోలావా ఏమిటి? మరోమారు రానివ్వకు చేలోకి ఎద్దుల్ని, మీ బాబుగారు రావుగారికి చెప్పి, మీరూ ఇలాంటి గడ్డి... వారు దొరుకుతుంది పశువుల ఫారమ్‌లో. అది తెచ్చి నాలుగెకరాలు నాటేశారంటే, ఎప్పుడూ తరగకుండా పచ్చిగడ్డి వుంటుంది. అసలే రావుగారి గిత్తలు సందేవు గిత్తలైపోయె! జిల్లాలో పేరుపొందిన పశువులైపోయె! వాటికి 'దానా' మంచిదుండాలి! నీ చేతిలో మంచి మేపువుంటే అసలే కొండల్లా వున్న ఎద్దులు నిజంగా వెండి కొండల్లా కనిపించి, రాష్ట్రంలో జరిగే ఎద్దుల పోటీలన్నిటిల్లోనూ ఫస్టు ప్రైజు తెచ్చుకుంటాయి. అని మెచ్చుకున్నాడండీ! మనెద్దుల గంగడోళ్లు ఎంత పేమగానో నిమిరాడండీ! "రావుగారి లక్ష్మి అంతా ఈ కోడెల్లో వుండి నారయ్య" అని మూపులు తట్టాడండీ! నారయ్య ఓ విధమైన తన్మయత్వంతో అన్నాడు.

ఇంత సుదీర్ఘమైన జవాబు, వోర్పునా వింటుంటే రావుగారి 'ఊహ' మరికాస్త దెబ్బతిన్నది. కృష్ణమూర్తి అంత సౌమ్యంగా చెప్పాడు. అంత గొప్పగా తన ఎద్దుల్ని పొగిడాడా? మరి శాయిలు గాడేమిటి అలా చెప్పాడు. కృష్ణమూర్తి తనని, తన ఎద్దుల్ని బండబూతులు తిట్టాడని చెప్పాడే! "ఎద్దులకోసమా తం పచ్చిగడ్డి మేపుకోలేని మీ బాబుగారు ఎద్దుల్నెందుకుంచుకున్నట్లు? అమ్మిపారెయ్యక?" అన్నాడనికూడా చెప్పాడేమిటి

ఇదంతా ఓ చెవితో వింటున్న శాయిలు కొట్టం లోనుంచి పరిగెత్తుక వచ్చాడు. కొంపలంటుకుపోతున్నట్లు వాడిచేతుల నిండా పేడ, మన్ను అంటి ఉంది. అవి కడుక్కు వస్తానని కూడా అనిపించలేదు వాడికి. కొరకొర నారయ్య వేపు చూస్తూ అరిచాడు అట్టాగంటే, మరిసాడీకోరెదవను నేనేగా మవ్వు చెప్పేది! జనపనార కొట్టించేందుకు నేనూ కూలీలను వెంట బెట్టుక నీ వెనకాలేగదా వాగు దాయల కొచ్చాను? కిష్టమూర్తి తిట్టిన తిట్లన్నీ నే వినలేదేటి? కూలీలు కూడా ఉన్నారుగదా సాచ్చం.

ఎట్టా తిట్టిండు! ఎట్టా తిట్టిండు! మన బాబుగారి నోటికి ఒక్కవాడు రావు అట్టాంటి తిట్లు! ఎద్దుల్ని తిడితే పోన్లెమ్మనుకున్నాను. నన్ను తిడితే ఫరవాలేదు. ఏక్కావలసిందే ఆ శాస్తను మన్నాను..కానీ..కానీ ..పుట్టిన కాడ్నుంచీ గామమనీ, గామ పెజలనీ! మంచనీ..పట్టుకు పాకుతాడే, మన బాబుగార్ని.. ఎంతలేసి మాటలన్నాడు.. ఆవేశంగా చేతులూపుతూ శాయిలుగాడలా అంటుంటే విస్తాంతపోయాడు నారయ్య.

తన చెవులకు కిష్టమూర్తి తిట్టాడని చెబుతున్న ఆ తిట్లన్నీ వినిపించలేదేమిటి నిన్న. ఈ శాయిలుగాడి కొక్కడికే కృష్ణమూర్తి నవ్వుతూ తనతో మాట్లాడిన మాటలన్నీ తిట్లుగా వినిపించాయా? ఏమిటీ మాయ నాటకం!

శాయిలు మళ్లీ గింజుకున్నాడు. "ఏమన్నాడా కృష్ణమూర్తి? తెనాలి రామలింగడు గుర్రాల్ని పెంచినట్లు పెంచుతున్నాడట్టా నారయ్యా మీ బాబుగారు ఎద్దుల్ని? పచ్చిగడ్డి పరక చూస్తే మొహంవాచి పీక్కు తింటున్నాయి. 'అనలేదూ?' మీ బాబుగారికి డబ్బు రంది! రాజకీయాల రంది పట్టిందిగానీ, సేద్యమూ! ఎద్దులూ పట్టాయూ! అనలేదూ? "ఉన్న భూమంతా పొగాకు వేసి లక్షల లాభాలు ఇక్కడా! కోటలో పొగావేసి రాజకీయంగా అక్కడా ఒక్కసారే మునుగుతుంది మహారాజై సోదా మనుకుంటున్నాడేమిటి రావుగారు?" అనలేదూ?

"గాలీ, భూమీ, నీరూ, నిప్పూ, పైరుమా మనుషులొక్కరూ అనుభవించటానికి గామరా

'జ్యోతి' ఏజెంట్లకో పోటీ (వివరాలు లోపలి పేజీల్లో)

నారయ్యా! పసరాలేవాయ్'' పశువుకి మన ఇంటి మందపుట్టిన జీవాలున్నాయంటే ప్రపంచంలో భాగ్యమా, హాయిగా ఉంటుందిరా!'' అనలేదూ? ఇంకా 'అప్పుడాయిలు...తయారైంటే... నా కడుపు నిండి పోతుంది..

"కావలిస్తే ఓ రోజు మీ పెద్దనాళ్ల అదు నుదూ పట్టి" పాయిం తంపరగా కొయ్య గరిగింత కోసి మొఖాల పెట్టుకొని మీ ఎద్దులు మేసుకోండి భాగ్యమా? బంగారమా! కోస్తుంటే పెరుగుతుందా నట్టే! ఓ రోజు మీ పశువులు తిన్నగా ఉన్నట్లుండింది.'' అన్నాడా? లేదా? అప్పటికి అంతలోనే గొప్ప...వోట్ల గడ్డి తినకేస్తున్నట్లు మన బాబుగారి ఎద్దులు లేవట్లు.. మనబాబుగారి ఎద్దుల మీద తనకు 'ప్రేమ' బలిసిపోతున్నట్లు.. శాయిలు ఎర్రంగా తలా, కాళ్లూ, వేళ్లూ, తన్నుతూ అంత భాగా చెబుతుంటే నారయ్య నిర్ఘాంత పోయాడు! శాయిగాడి మాటికి రాముడు దక్కినాడిని వీధి భాగవతాలాడే వాళ్ల యాపుల్లో వుంటే పొట్ట పోసుకుంటుండే వాడని, వాడికి ఏ పాత్ర అయినా ఎక్కువగా నటిస్తూ పాడటం, ఆడటం, మాట్లాడటం తెలుసని నారయ్యకు తెలుసు. వీధి భాగవతంలో వేషాలు వేస్తాడని, మెప్పిస్తాడని తెలుసుగాని! ఇలా అబద్ధాలతో గోడలే కట్టేస్తాడని తెలీదు. అప్పటి కప్పుడు అప్పులా అబద్ధాలాడి- అవి అంతేరా మంచి 'బాస'లో చెప్పి ఎదుటి వారిని నమ్మించే నేర్పు శాయిగాడికుందని ఈ క్షణంలోనే తెలుసుకున్న నారయ్య నిర్ఘాంతపోయి క్షణకాలం పాటు మాటరాక నిలబడిపోయాడు శాయిలేష్పు, తనను ఈ రెండేళ్లుగా తెలిసిన శాయిగాడు గాక, మరేదో కొత్త భూతం వున్నట్లు చూస్తూ.

రావుగారికి కొడుకు పొగడ్తలో వరమ్ముకు వచ్చింది మళ్లీ కోపం కృష్ణమూర్తి అన్ని మాటలం అంటాడా! ఇల్లరికపుటల్లుడుగా వచ్చిన దిక్కులేని కృష్ణమూర్తి.. నాయన తరాలుగా ఈ గ్రామంలో పుట్టి పెరిగి, వేళ్లూనుకుపోయిన తన వంశం లాంటి... వంశోద్ధారకుణ్ణి... తనని... వి గేడ్ రావుగార్ని...'అద్దరాల్'గా భావించి, అనే స్థాయికి ఎదిగిపోయాడు. అంటే అతగాడికి తలబిరుసు వెనకాల పెద్దలంత పేరుపడి ఉంటుంది రాజకీయంగా. తనని ఎద్దుల పోటీలో ఎద్దేవా చేస్తాడా! వెధవ గడ్డి విషయంలో పరోక్షంగా సలహా ఇస్తాడు! నలుగురి ముందూ "మీరు కోసుకున్నంత కోసుకుని ఓ రోజు మేపుకోండి! అంటూ ముష్టి గడ్డి 'దానం' ఇస్తానంటాడు దానకర్ణుడి పోజులో! పశువుల్ని అందునా ప్రతి ఏటా ఏదో ఓ కోడెను జిల్లా స్థాయి పోటీలో బహుమతి గెల్చుకొనే తన కోడెను కూడా మామూలుపశువని సంబోధిస్తాడా! ఇదెంత అవమానం? ఎంత అసహ్యం? తనమీద పరోక్షంగా తీసిన ఎంతదెబ్బ!

దీనంతటికీ కారణం ఎవరు? ఈ నారిగాడు? ఈ ఎద్దులు! ఎద్దులంటే పశువులు ఏడు..ఏడు.. మనిషికాదా? పెళ్లి తను జారి తండి పశువు కాపరాను, మేపుకు ఉంచుకున్నాడు! మరో పని చేతకాదు. చేయలేడు. చేయకున్నాడా! ఏడిచేది అన్ని పళ్లు వేయించాలని పందేలు కాసి మరీ ఓడిపోయారు మొగతా పెద్దనాళ్ళు. ఏడొక్కడే పశువు ల మేపే మొనగాడా? ఎక్కడా వెళ్లని వెధవ అనీ దిక్కులేని వాడనీ తన తండ్రి హయాంలో, ఏడి తండ్రి నమ్మకంగా పెద్దపు పనులు చేశాడని, కేవలం జాలితో.. జాలితో మాత్రమే తనూ ఉండనిచ్చినమే తప్ప వీడు చేసే నిర్వాకం ఏమిటి? వాములు వాములు గడ్డి! బస్తాలు బస్తాలు తవుడూ! తెలక పిండి! ఎద్దుల కోసం కేటాయిస్తే ఎవడైనా మేపుతాడు ఎద్దుల్ని, కోడెల్ని కొండల్లా. పందెపు గిత్తల్లా! పోటీలో పాల్గొని ప్రైజులు గెల్చుకుంటు న్నాయంటే తను కొని ఇస్తున్న 'దాణా' గానీ, ఏడి చేతిలోని 'మేపురేఖ' కాదు. ఏడి నిర్వాకంతోటి తన ఎద్దులు పోటీల్లో బహుమతులు గెల్చుకుంటున్నా యనుకుంటున్నాడు కాబోలు. అసలు కోడెలు బలిష్ఠమైన 'బ్రీడ్' "ఐతే ఎవరు మేపినా ఒకటే! రావుగారి ఆలోచనల్ని చెదరగొడుతూ నారయ్య అరిచాడు." ఒరేయ్! 'శాయిలూ! ఎందుకొరే? అన్ని అబద్ధాలు చెబుతున్నావు బాబుగారితో "అంటూ. నావి...నావి అబద్ధాలు?" శాయిలు గుండెలు అరచేత్తో చరుచుకుంటూ ఆవేశంగా అరిచాడు. అంతలోనే కిష్టమూర్తి తిట్టిన తిట్లన్నీ బుజాసేత్తాను! అని కూడా అరిచాడు.

'అప్పుడే! నానెదో, ముందేదో గింజలిచ్చి అబ ద్దాలు బుజాచేయమని చెబితే, సొమ్ము చెప్పి మడుసుల మనస్సుల్లో ఈ మద్దెన ఎక్కువయ్యా రు ఇలానే అన్నాడు నారయ్య కోపంగా.

చాలాను! అప్పుడప్పుడూ కిష్టమూర్తి నిన్ను పి ల్చి ఇత్తుండాడు కాబోలు అట్టా! అందుకే బాబుగోరి పుప్పు తింటా, బాబుగోరికి 'దోహం' తలపెట్టావు కిష్టమూర్తి గారితో మంతనాలు సేత్తుంటావు చేలో. కిష్టమూర్తికి కొత్త గిత్తల్ని కొని బాగామేపి సంతలో పోటీకి తెస్తావని మాటిపోత్తుంటావు.. అందరూ నీలానే 'దోహం' సేసేవారనుకుంటావు!' అన్నాడు శాయిలు గొంతుచించుకుంటూ.

వింటున్న రావుగారికి ఎక్కువదేదో ఎటిపోయి నట్టైంది. రాజకీయాల్లో ఇలాంటి నెన్ను పేట్లాడు డాయని ఈ మధ్యనే అనుమానం వస్తోంది. నారయ్యమాటా అందుకు తయారయ్యాడేమో! ఆ ఆలోచన రాగానే రావుగారికి నారయ్య భయంగా తన శత్రువర్గంలోని వాడేమోనన్న అనుమానం కొండంత పెరిగింది. మూడు, నాలుగు తరాలుగా నారయ్య పెద్దలంతా, తన కుటుంబ పెద్దలకు నమ్మకంగా చేశారనే విషయం మరపుకు వచ్చిందా క్షణంలో! "ఒరేయ్ శాయిలూ! ఏమ్మాట లురా అవి? కిష్టమూర్తి గారేదో పసరాలకు సంబం ధించిన 'బొక్కు' తెచ్చారట. అందులో పెద్ద పెద్ద కోడెల బొమ్మలున్నాయి. అవి అన్ని దేశాల పసరాల బొమ్మలట! అట్టా పసరాలు బలంగా పెరగాలంటే ఏయే కాలాల్లో ఏయే దాణాలు పెట్టాలో, ఏం మందులు వాడాలో, చిన్న చిన్న జబ్బులొస్తే ఎట్టా నయం చేసుకోవాలో 'బాస'లో రాసుంటుందట! మొన్న నా రోజు మన పసరాల్ని తోలుకుపోతుంటే పిల్చి మరీ 'బొక్కు' చూపించి సెప్పాడాయన. మీ బాబుగారికోసారి ఈ 'బొక్కు' చదవమని చెప్పు నారయ్యా. నే చదివాక ఇస్తాను. 'మీ బాబుగారి ఎద్దులు మీ బాబుగారికే కాదు, నాకూ! మన వూరికీ, మన జిల్లాకే గర్వకారణంగా వుంటాయి!' అని తెగ మెచ్చుకున్నాడు. అది మంతనాలా? 'దోహమా?'

నారయ్య మాటలు పూర్తికాకుండానే రావుగారు గర్జించారు.

"చాల్లేవోయ్ నారయ్యా! అద్దమైన సంపోలా నాకెవరూ ఇవ్వక్కర్లా! కావలిస్తే ఆ కృష్ణమూర్తినే కొత్త కోడెల్ని కొని ఆ 'బొక్కు'లో రాసున్నట్లు మేపి పోటీల్లో బహుమతులు గెల్చుకోమను. కావలిస్తే నువ్వు నా దగ్గర పని మానేసుకుని.. ఆ కృష్ణమూర్తి దగ్గరే చేరు! ఆయన గిత్తల్నే మేపు.

శాయిగాడు బాబుగారి మెప్పుకోసం పక పక నవ్వాడు. 'ఇక్కడ శ్రీ శ్రీ నారయ్యగోరి పని కాస్తా పోతే ఇక నారయ్య గోరేం తింటారో!' నాటకాల్లో లాగా అభినయం చేస్తూ అన్నాడు శాయిలు.

'నా పనేమిటికి పోద్దిరా శాయిలూ! మా తాత నాయన హయాం నుంచీ మేం మీ ఇంటికాడ్నే తిన్నాం వున్నాం! మద్దెన పురుగు పట్టింది. మన్నేరా! పోతే మన్నే పోతావు! నే లేపోతే అంచాయినపిన ఎద్దులు చిక్కి నశిపోతాయి. అటువంటి నేమా వుండలేను.. వెదవన్నర ఎదవా! పొడికోలెదవా..

'నారయ్య మాటలు పూర్తి కాకుండానే రావుగారు కోపంతో గర్జిస్తూ... నారయ్య మీది మీదికి వస్తూ నారిగా! ఒరేయ్! శాయిగాడ్ని ఏదేనా అంటే చంపేస్తాను.. ఫో! నీ కిక్కడ పని లేదు.. నువ్వు నాకవసరం లేదు. ఆ కృష్ణమూర్తి ఎద్దుల్నే మేపు కో ఫో అంటూ చెయ్యెత్తి.. దెబ్బవేయకుండా ఎలాగో తనని తాను అదుపులో పెట్టుకున్నాడు రావుగారు..

నారయ్య కంపిస్తున్నాడు.. శాయిగాడి మాటల్నీ నమ్మేస్తున్నాడా బాబుగారు? తన మీద.. బిడ్డలాటి తన మీద.. ఎన్ని తిట్లు తిడుతు న్నా పడివుండే తనమీద చెయ్యెత్తికొట్ట వచ్చేంతగా మారిపోయాడా? ప...పసరాలు.. తడబడుతూ ఏదో చెప్పబోయాడు నారయ్య.. ప...ప్పు...ప్పు పసరాల్ని మేపటానికి మేం మందరం వున్నాం లేవోయ్! అంద రం పశువుల్లో పుట్టి పెరిగి నోళ్లమే! నువ్వు పసరానివో మనిషివో! తేల్చుకుంటే కాదోయ్.. నీ పెళ్ళాం పుల్లమ్మ పాపం! గుట్టుగా లేచిపోయింది. కదూ? శాయిలు వెక్కిరిస్తూ పకపకా నవ్వాడు.

'పదహారేళ్ల పడుచు! పెళ్ళాన్ని ఏలుకోటం చేతకానివాడు'

పసరాల్ని పందెపు గిత్తల్ని చేసే మొనగాడు తనొక్కడే అనుకుంటాడు! ఫో.. ఇకరాకు! ఇదే చెప్తు న్నా... ఇంతకు ముందిలా నీవల్ల కృష్ణమూర్తి నన్ను అవమానించటం రెండు మూడు మార్లు జరిగిం దని నా చెవిదాకా వచ్చింది.. క్షమించాను! కానీ ఇక ఈసారి క్షమించను! ఫో! నా కళ్లముందు నుంచి ఫో! నా రోడ్లో అడుగెట్టావో.. చంపేస్తాను జాగ్రత్త! ఈ నాటితో నీకూ నా ఇంటికి ఋణం తీరిపోయింది! రావుగారు ఉచితానుచిత జ్ఞానం మరిచిపోయిన మనిషిలా గర్జించారు.

పశువుకు ఎదుటి పశువుమీద కోపం వస్తే కాలుదువ్వి పొడుస్తుంది. అయితే ఆ ద్వేషం

తాత్కాలికమే! మళ్లీ ఆ పశువులన్నీ ఒకే కొట్టంలో, ఒకే మందలో కలిసి మెలిసి వుంటాయి. కానీ మనిషి అలాకాదు. ఎదుటి మనిషి మనసు పొరాళ్లోని అతి సున్నితపు పొరలమీద 'దొంగ దెబ్బ' వేసి కసి తీర్చుకుంటాడు.

పుల్లమ్మ లేచిపోయిందన్న గతం-నగ్నసత్యం నారయ్య హృదయాన్ని ఎంత గాయపరుస్తుందో రావుగారికీ, శాయిలుకే గాక..ఈ తతంగమంతా బిక్కుబిక్కుమని ఇంట్లోనుంచి చూస్తూ, వింటున్న సీతమ్మ క్కూడా తెలుసు. ఎదురుచెప్పే ధైర్యం లేక..గిలగిల లాడిపోతోందామె ఇందాకట్నుంచీ. ఆ తిట్ల వరదలో భార్య అయ్యేది.. దేవుడయ్యేది కొట్టుకు పోతారేగానీ! గట్టుకు తేలలేరన్నది ఆమెకు అనుభవం నేర్పిన పాఠం. అంచేత నారయ్యను శాయిలుగాడి ప్రోత్సాహంతో భర్త తిడ్తున్న ప్రతి తిట్టూ, తనవిలా భావించి తలొంచుకుంది. కానీ, చివరగా శాయిలు! భర్తా కలిసి పుల్లమ్మ ప్రస్తావన తెచ్చి నారయ్యను కొట్టిన దెబ్బ.. ఆమె శరీరం ఒక్కసారిగా రోమాంచితమై పోయింది. ఆ క్షణంలో నారయ్య కళ్ళలో.. కసాయి వాడి కత్తి కనిపించి కంపించిపోయే పసరం కళ్ళు కనిపించాయామెకు!

నిజంగానే భర్త నారయ్యను పని మానిపించి పంపేస్తున్నారా? రావుగారింటినుంచి వచ్చాక! నారయ్యకు ఊరి చివరగా ఉన్న తన ఇల్లు అనబడే చుట్టు గుడిసెలోకి వచ్చాడేగానీ, ఆ ఇంట్లో కూర్చోబుద్ధి కాలేదు. రోజూ అయితే ఇంకాస్సేపటికి సీతమ్మ కట్టి ఇచ్చే వేడి అన్నం మూట చిక్కంలో పెట్టుకొని, చిక్కం కర్రకు తగిలించుకొని ఎద్దుల్ని తోలుకొని ఊరికేసి ఏటి ఒడ్డుకేసి మేపటానికి వెళ్ళి, మధ్యాహ్నం ఎద్దులు నెమరువేస్తూ పడుకొని వున్నప్పుడు ఏటి ఒడ్డున కూర్చుని అన్నం తిని ఏట్లో నీళ్ళు తాగి గుబురుగా వుండే ఏ చెట్టు కిందో పడుకుని ఓ కునుకు తీసి తిరిగి సాయంత్రం ఎద్దుల్ని తోలుకుని ఇంటికి వచ్చేవాడు. ఈ రోజు రావుగారు మెడబట్టి గెంటినంత పని చేయటంతో, ముఖ్యంగా పుల్లమ్మ ప్రస్తావన ఆ శాయిలుగాడు తెస్తే, రావుగారు మందలించకపోగా తనూ, "చవట వెధవ! పెళ్ళాన్ని ఏలుకోవటం చేతగాని వాడివి.." అంటూ బరిసెపోటు లాంటి మాట అనటంతో అతగాడి నవనాడులూ నీరసించి పోయాయి.. ఇటు ఎద్దుల్ని తోలుకు వచ్చాక అవి హాయిగా మేస్తుంటే ఒక్కోసారి ఏటి కవతలవున్న కొండ ఎక్కి, పెద్ద బండమీద కూర్చునేవాడు. చిన్నప్పట్నుంచీ అలాగే కూర్చునేవాడు. రోజురోజుకూ ఏటి చుట్టు పక్కల 'బీడు' తరిగి పోవటమేగాక, అక్కడ ఎవరికి వాళ్ళు "అనాథీనం భూమి.." 'శివాయి భూమి' అంటూ ఆక్రమించుకుని సాగు చేసుకుంటుంటే.. నారయ్యకనిపించేది- మనిషిలో ఎంతాశో! వున్నోళ్లకీ ఆశే! పందెకరాలున్న దొరగారికి! పసరాలు మేసే బీటిలో, అనాధీనం భూమెందుకో? అదీ ఆక్రమించుకుని కందిపైరు వల్లకుంటే కరువొచ్చిందా? అటు పసరాలు అడుగెట్ట కూడదు! వస్తే బందెల దొడ్డికి తోలించేస్తాడు. అబ్బా! మనిషి ఆశకంతు లేదేమో! పసరం పచ్చిగడ్డి చూస్తే ఆశపడతాది. అది దాని ఆహారం! మరీ మనిషికి ప్రపంచకంలో అంతా తనే ఆక్రమించుకోవాలని ఆశ... ఇంతగా ఎందుకొస్తుందో? అని ఆలోచించుకునే వాడు.

తర్వాత ఏటి కేడు జరిగే కొద్దీ పొలాల్లో పైర్లలో మార్పులువస్తూ- పశువులు తినని పైరుగా.. 'పొగాకు' వేస్తూ, అది ఒక్కసారిగా లక్షలు తెస్తుందనే ఆశ బలిసి పోవటం చూశాక- 'ఇక ఈ భూమ్మీద మనిషి తనొక్కడే తప్ప మరో జీవం బతకటం సహించలేడా!' అనిపించేది. అయితే మనిషిలోనే మరో కొత్త పశువుపుట్టి, పెరిగి విజృంభిస్తోందనీ, ఆ మృగం ఆ మనిషిని చకరకాలుగా ఆడించి చివరకు చంపేస్తుందనీ నారయ్యకు తెలీదు. అంతటి ఆలోచన వచ్చే తెలివీ లేదు. నారయ్య పసరాల్లో పసరం!

ఈ రోజు నారయ్య పుట్టినే కాళ్లీడ్చుకుంటూ వచ్చి, ఏరుదాటి కొండ ఎక్కాడు. అలవాటుగా తను కూర్చునే పెద్ద చదరపు బండమీద కూర్చున్నాడు. ఏటి చుట్టూరా కనిపించినంత మేర పొలాలు, పొగాకు పైరువుంది. ఏటి చుట్టూరా ఏపుగా అడవిలా పెరిగివుండిన చెట్లన్నీ ఆ పొగాకు బ్యారన్ల కోసం కొట్టివేయబడి.. అక్కడక్కడా పచ్చిగడ్డితో రాయి రప్పలోవున్న నేల బయట పడివుంది.

ఎందుకో నారయ్యకు తన బాల్యం మొదలు.. ఈ రోజువరకూ జరిగిపోయిన గత జీవితం అంతా గుర్తుకు వస్తోంది వద్దన్నా. ఆ బండమీద అలా పడుకుని ఏవేవో దృశ్యాల్ని నెమరు వేసుకుంటున్న నారయ్య మగత నిద్రకాని విచిత్రస్థితిలో వున్నాడు.

●●●●

తల్లిని పురిట్లోనే స్వర్గానికి పంపించాడనే నింద వేసుకున్న నారయ్యను నారయ్య తండ్రి లక్ష్మయ్య ప్రాణంగా పెంచుకున్నాడు. లక్ష్మయ్య చేసేది పాలేరు పనేయైనా, నిజాయితీగా బతికేవాడు. నారయ్యకు పదో ఏడు వచ్చేసరికి లక్ష్మయ్య కొడుకుని ఓ మోతుబరి రైతుదగ్గర గొర్రె పిల్లల్ని కాసే పనిమీద పెట్టాడు. ఊరి చివరగా వుంటుంది నారయ్య వాళ్ళిల్లు. చదరంగా చెక్కించిన రాళ్లతో గుండ్రంగా వలయాకారంలో కట్టించి, పైన పూరి కప్పు వేయించాడు లక్ష్మయ్య. ఎంతటి హోరు గాలికైనా, చలికైనా ఎండగాలికైనా చలించదా ఇల్లు. పొలానికి వెళ్ళే ఎద్దులు, ఆవులు, గేదెలు, గొర్రెలు ఇలా ఏవైనా సరే మేతకు వెళ్ళాలంటే లక్ష్మయ్య వాళ్ళింటి ముందు నుంచే వెళ్ళాలి.

గొర్రెల్ని మేపటానికి, గొర్రెల వెనకాలే వెళ్లేవాడు నారయ్య. చేతిలో పెద్ద బాణాకర్ర చివర చిక్కంలో రైతు భార్య కట్టించిన సంకటి మూట, చేతిలో వెదురు పిల్లంగ్రోవి వాడి అలంకారాలు. గొర్రెలు కాచే కుర్రాళ్ల గుర్తుపట్టినంత తేలిగ్గా గొర్రెల్ని స్వంతదారులైన రైతులు కూడా గుర్తుపట్టి తీరు చప్పున తమవేవో, పరాయివేవో, ఆ మందా, ఈ మందా కలిసిపోయి పొరబాటుగా నాలుగు గొర్రెలు ఆ మందలోని, నాలుగు గొర్రెలు ఈ మందలోకి వచ్చాయరేటే రైతులు గుర్తుపట్టలేక, గుర్తుపట్టలేమని చెప్పుకోలేక గంభీరంగా, కాసే కుర్రాళ్లే పిలిచి, 'నువ్వే తోలిపెట్టరా' అనేస్తారు. నారయ్య అలాటప్పుడు అద్భుతంగా గుర్తుపట్టి, విడదీసే వాడు. ఏ మందను ఆ మంద

"మాకంత ఖచ్చితంగా తెలీదురా! నువ్వెలా గుర్తుపట్టగలవురా నారయ్యా? అనే వాళ్ళు రైతులు ఆశ్చర్యంగా.

"పది మందర్ని కలగాపులగంగా కలిపెయ్యండి, పాలుతాగే గొర్రె పిల్లల్ని వదలండి పాలకు. "బే!బే" అంటూ ఏ మందలో ఉన్నా సరే దాని తల్లి దగ్గరకు అది పరుగెడుతుంది. తన పిల్ల కాదని వాసన చూచి తెలుసుకుని, ఆ తల్లి గొర్రె ఒక్క తాపు తంతుంది ఆ పిల్లని! తన పిల్లే అయితే చక్కగా చేపుకుని పాలిచ్చేత్తాది. ముక్కూ, మొహమూ ఒక్కలా వుంటే మాత్రం? పసరాల్లో ఏటి కది 'ప్రత్యేకం' కదా అనే వాడు నారయ్య నవ్వుతూ.

లక్ష్మయ్య తండ్రి రావుగారి తాతగారి దగ్గర పాలేరుగా పనిచేశాడు. లక్ష్మయ్య రావుగారి తండ్రి దగ్గర స్థిరపడ్డాడు. నారయ్యకు బాగా ఊహతెలిసే కొద్దీ వాడికి పశువులతోటే లోకం అయిపోయింది.

గొర్రెలకోసం కట్టిన 'కొర్లదొడ్లో' గొర్రె పిల్లల్ని రాత్రివేళా 'పిల్లగూడు' కిందకప్పెట్టి ఎత్తుగా కట్టిన 'మంచె' మీద పడుకుని నిద్రొచ్చేవరకూ, వెదురు పిల్లంగ్రోవితో పిచ్చిరాగాలు పలికించటమే ఆ వయసులో వాడి ప్రపంచం! నిద్రలో కూడా దొడ్డి చుట్టూరా తడికెలు గట్టిగా కట్టివున్నాయి కదా అవో, 'తోడేలు' దొడ్లో దొంగచాటుగా జొరబడలేదుగదా? అనీ వులికి వులికి పడి లేచి కూర్చుని చుట్టూరా పరకాయించి చూచేవాడు. గొర్రెలన్నీ నిశ్చింతగా నిద్రపోతుంటే, రోజూ తను తినగా మిగిలిన సంకటి వేస్తుంటే, తిని బలిసిన కుక్క, తన ఉనికిని తెలియజేసుకుంటూ విశ్వాసపాత్రంగా అప్పుడప్పుడూ మొరుగుతుంటే హాయిగా పడుకునేవాడు. తెల్లారేలోగా ఐదారు సార్లైనా మంచెదిగి గొర్ల చుట్టూరా గస్తీ తిరిగితేగానీ వాడి ప్రాణం హాయిగా ఉండదు.

ఆ గొర్రెల రొచ్చూ! ఓ విధమైన బొచ్చువాసనా, వాడికేనాడూ "రోత" అనిపించలేదు.

ఒక్కోసారి గొర్ల దొడ్లలో దొంగలు జొరబడతారు. గొర్లకాపలా మనుషులు మంచెమీద మంచి నిద్రలోవుండగా దొడ్లో జొరబడ్డ దొంగలు, ముందస్తుగా తాము పట్టుకు పోదల్చుకున్న గొర్రెల కంఠాలు వూపిరాడకుండా గట్టిగా పట్టుకుంటారు.. అవి అరవకుండా! శ్వాసతప్పిపోయే స్థితిలో వున్న వాటిని దొడ్డిలోంచి చుట్టూరా దడికట్టివున్న తడికెల మీదుగా విసిరివేస్తారు. అవతలవున్న తోడు దొంగలు వాటిని ఒడుపుగా పట్టుకుంటారు. వెంటనే అన్నిటికీ అడవి తీగలతోనో, నారపీచులతోనో నోళ్ళు కట్టేస్తారు. చెట్టుకు తల్లక్రిందులుగా వేళ్ళాడదీస్తారు. తోలు వలుస్తారు. ఆ తోళ్ళు పట్టుకుపోతారు. అవి బస్తీల్లో అమ్ముకుంటే మంచిధర వస్తుంది!

తెల్లగా తెల్లారాక ఏ దొడ్లో దొంగతనం జరిగిందో తెలుసుకుంటారు గొర్రెల కాపర్లు. దూరంగా, పైతోలు కిరాతకంగా వలవబడి ప్రాణం పూర్తిగా పోక, నెత్తురు ముద్దలా వికృతంగా కాళ్ళు గిలాగిలా కొట్టుకుంటూ గొర్రెలు లేక మేకలు కనిపిస్తాయి.

ఆ స్థితిలో ఆ మూగజీవాల్ని చూచినప్పుడు నారయ్య ప్రాణం గిలగిల్లాడిపోతుంది. "ఛా! వీళ్ళు మనుషులా? నోరులేని పసరాల ప్రాణాలు నిలువునా ఇట్టా తీస్తారేమిటీ? ఈళ్ళకంటే అడవిలోవుండే పులులూ! సింహాలు, అడవి దున్నలూ, తోడేళ్ళూ, నక్కలూ మేలుకదూ! తోడేలైనా మందలో జొరబడితే, కసిక్కిన మెడ కొరికి వనంలో చంపుద్దిగానీ ఇట్టా తోలుతీసి! ఎంత హింస పెట్టిచంపదే! ఛీ! ఈళ్ళు మనుషులు కారు. మృగాలు కారు.. పసరాలుకారు ఏటో మరి! అలా ఆరోజు రోజంతా బాధపడిపోయి అన్నం, నీళ్ళు ముట్టుకొనేవాడు కాదు.

బాల్యందాటి యవ్వనంలోకి అడుగెట్టాక తోటి కుర్రాళ్ళంతా చాటుమాటు సరసాలలో గడ్డివాముల చాటు ప్రణయాలు సాగిస్తున్న రోజులలో నారయ్య ఆవుల కాపరిగా, గిత్తలు మేపేవాడిగా స్థిరపడ్డాడు రావుగారింట్లో. అంతకితం ఒక్క సంవత్సరం ముందుగా లక్ష్మయ్య హఠాత్తుగా పాము కరిచి చనిపోయాడు. చనిపోయేముందు లక్ష్మయ్య, నారయ్యకు తన ఆస్తిగా ఆ ఇంటినీ, ఇరవై తులాల వెండి బిళ్ళ, వెండి మొలతాడునీ, పదితులాల వెండి మెడకంటినీ, పదితులాల వెండి కాలి కడియాన్నీ నారయ్య మొలకీ, మెడకీ, కాలికీ తగిలించాడు. ఆరడుగులపైగా పొడుగు పెరిగి! అంతకు తగ్గ లావుతో గిరజాల జుట్టుతో నల్లగా అంభీరులా వుండే నారయ్య ఏరుకావి పంచెమీద, తెల్లగా తళతళ మెరిసే వెండి బిళ్ళల మొలతాడుతో, నల్లని మెడలో తెల్లగా నెలవంకలా మెరిసిపోయే మెడకంటెలో ఎగకట్టిన పంచె కిందుగా! నల్లగా దూలాల్లావున్న కాలికి బిగు

సుకుపోయి ఉండే కాలి కడియంతో, బాగాకర్ర చేత బుచ్చుక అవుల్ని, గిత్తల్ని అదిలిస్తూ కదులుతుంటే నల్లనికొండ అలా అలంకారాలు వేసుక కదులుతున్నట్లుండేది. కాలభైరవుడో, వీరభద్రుడో పసరాలను కాపలా కాస్తున్నాడనిపించేది. అమాయకపు పిల్లాడు! తవరే కాపాడాల!" అని తరచూ అంటుండేవాడు లక్ష్మయ్య, రావుగారి తండ్రితో. ఆయన నవ్వేసి .."నువ్వూ నేనూ వెళ్ళిపోతాం. మన హయాం అయిపోతోందిరా లక్ష్మయ్యా! మా రావూ మీ నారయ్యా తోడుగా వుంటార్లే ! పసరాలు వాడికి ప్రాణం! అవేవాడికి తిండీ, పోషణా ఇస్తాయి." అనేవాడు.

సరిగ్గా అలాగే జరిగింది. రావుగారికీ నారయ్యకూ వయస్సులోఎక్కువ తేడాలేదు. నారయ్య రావుగారికంటే ఐదారేళ్ళు చిన్న అంతే! తోటి కుర్రాళ్ళంతా యువ్వనపు పొంగులో దుడుకుగా ప్రవర్తిస్తుంటే నారయ్య మాత్రం గ్రామంలోనే అనాదిగా పశువైద్యంలో పేరుమోసిన తాతయ్యదగ్గర, కోళ్ళకీ, గొర్రెలకీ, మేకలకీ, ఆవులకీ, ఎద్దులకీ! ఎడాపెడాగా వచ్చే జబ్బులూ, వాటికి విరుగుడుగా ఇవ్వవలసిన ఆకు పసర్లూ, ఆకులూ, తీగెలూ, తెలుసుకున్నాడు. వాటిలో వేటికి ప్రమాదవశాత్తూ కాళ్ళు విరిగినా తుంటి ఎముక దెబ్బతిన్నా, ముల్లు విరిగినా, పుళ్ళుపడి పురుగులు పట్టినా అద్భుతంగా నయం చేయటం, కట్లు కట్టడం, పట్టువేయడం, పురుగులు తొలగించి శుభ్రపరిచి గాయంమాపే మందు అడవి ఆకులతోనే తయారు చేయటంలాటివి చేసేవాడు.

"వెధవ కోడికాలు విరిగితే అంత హావు కట్టుకట్టి, కాలు నయం చెయ్యాల్రా నారయ్యా! ఓ పూట కూరొండుకుంటే పోలా?" అని ఎవరైనా అంటే చాలు, నారయ్యకు తగని కోపం "నీ కొడుక్కైతే... అట్టాగే కూరొండుతావా?" అనేవాడు గబుక్కున. "నా కొడుకూ! ఆ కోడీ ఒకటేనట్రా"? అనేవాడు ఎదుటివాడూ కోపంగా "కాకేం? దానిదీ పానమే! నీ కొడుకుదీ పానమే! వొప్పి అందరికీ ఒకటేనా మావా! ఎండలో, వానలో బురద దుక్కి దున్నించి, పండించుకు తిని తీరా అవి ఎత్తుబడే రోజు రాగానే! "మాదిగింటి"కిత్తావు పసరాల్ని నువ్వు! రేపు నువ్వూ పనిచెయ్యలేని రోజు నీకొడుకుంట్లాగే చేస్తే రోగం కుదురుతాది!" అని దులిపి పారేసేవాడు.

ఏ ఎముక విరిగిందో, ఏ కీలు తొలిగిందో కనిపెట్టి! జాగ్రత్తగా కూడదోసి! కోడిగుడ్డు సొన్తో! ఆవాలు, ఆకుపసరూ, సున్నం, బెల్లం కలిపినూరిన పట్లోవేసి, చాలా పశువులకు "కొత్త జీవితం" ఇచ్చే నారయ్య వైద్యం మీద చాలామందికి గురి కూడా ఏర్పడుతోంది.

కొన్ని పశువులకు సుస్త్యం ఏదా! కీళ్ళ సందుల్లో ముద్రలు(వాతలు) వేయాల్సి వచ్చేది జబ్బుని బట్టి. ఎర్రగా కాల్చిన కర్రతో వాటికి ముద్ర వేసే ముందు.. "ముద్దెయ్యాలని నాకేం మువ్వు లేదే! నోరులేని పసరానికి వాతెయ్యటం నాకేం ఆటగాదే తల్లీ! రేపీపాటికి నువ్వు లేచి నడవాలి. పచ్చిక బీటిలో పిల్లగంతులెయ్యాలి. మరి రోగం వస్తే, మందు తాసుతాం గదా మడుసులం"! అంటూ పశువులతో మాట్లాడుతుంటే ఇతరులు నవ్వుకుంటున్నది వాడికి తెలీదు గానీ, వాడికి మాత్రం ఆ సమయంలో తనూ ఆ పసరాల్లో ఓ పసరం అనే భావన. అవీ, తానూ ఈ నేలతల్లి ఒక్కలాంటి కన్న బిడ్డలనే భావన బలంగా వుంటుంది.

నారయ్యకు పెళ్ళి చెయ్యాలని, నారయ్య మామ వరసయ్యే దూరపు చుట్టం వరసయ్య పిల్లల్ని విచారించటం మొదలెట్టాడు.

"వాడికి పెళ్ళెందుకు! పసరాలుంటే చాలు!" అన్నారెందరో వెక్కిరింతగా.

అదీ నిజమే! నారయ్య కదేలోకం. అడవిలో ఏ ప్రాంతంలో ఎక్కువ గడ్డిమొలుస్తుందీ! ఏ రకం గడ్డి పసరానికి ఇష్టంగా వుంటుంది తినటానికి! ఏయే ఋతువులలో కొండవాలులోని ఏయే "కుంటలలో" నీళ్ళుంటాయి పసరాలు తాగడానికి? అడవిలోని ఏ ప్రాంతంలో చిరుతలు- పెద్ద పులులు లాటివి పొంచి ఉంటాయి? అదే వాడి నిరంతరం ఆలోచనా పరిధిలోని ముఖ్యాంశాలు. అడవిలోకి పశువులు వెళ్ళాలంటే ముందస్తుగా గొడ్డలీ, బరిసె లాటి "కత్తుల పారా" పట్టుక నారయ్య వెళతాడు. వాడి కళ్ళూ, మెదడూ సర్వం... మేస్తున్న పశువుల మీదే కేంద్రీకృతమై వుంటాయి. ఆవులు గేదెలు అడవిలో ఈనబడతాయి. అవి ఈనే వరకూ దగ్గరే కూర్చుని దూడకళ్ళు తెరచి, శరీరంతడి ఆరి పాలుకుడిచాక, దూడను భుజంమీద వేసుక, ఈనిన ఆవునో, గేదెనో తోలుకు రావటం వాడికి హాబీ!

నారయ్యకు మొలనున్న వెండికాసుల మొలతాడూ, మెడలో వున్న వెండి కంటె, కాలి కడియంగాక, కుడిచేతికి బంగారు "తిరుచెప్పు పోగు" కూడా వుంది. నెలనెలా కాపుకూలీగా వచ్చే బోలెడంత ధాన్యం వుంది. ఊరి చివరగా రాతికట్టుబడి ఇల్లూ, అమ్మ, నాన్న ఎవరూ లేని ఒంటరి తనం కూడా నారయ్య పెళ్ళికి వాడికి అదనపు అర్హతలిచ్చాయి.

'అత్తపోరు! ఆడబిడ్డపోరు లేదు. పిల్ల సుఖపడుతుంది." అని పుల్లమ్మనిచ్చారు. తలో చేయూ వేసి పెళ్ళి జరిపించారు దూరపు బంధువులు. పుల్లమ్మ కాపురాని కొచ్చింది.

"నల్లగా దుక్కలా వున్న నారయ్య పక్కన, పచ్చగా దబ్బపండు ఛాయలో కుదిమట్టంగా అందంగా వుండే పుల్లమ్మ కాకిముక్కుకు దొండపండులా లేదూ!" అన్నాడు రావు. ఆ సంవత్సరమే అతగాడు బి.ఎ పరీక్ష వ్రాసి వచ్చాడు.

"ఏం ఫర్వాలేదు. లక్ష్మీనారాయణుల్లా ఈడూ, జోడూ చక్కగా వున్నారు" అన్నాడు తండ్రి రఘుపతి దంపతుల్ని ఆశీర్వదించి, కొత్తపంచల జతా! కొత్తచీరె, రవికెలగుడ్డా తాంబూలం ఇప్పించి.

పెళ్ళాం చేతి వంటలూ! పిండి వంటలూ, స్థిమితమైన జీవితం అమరటంతో నారయ్య ఏడాది తిరిగేసరికి మరింత బలిష్ఠంగా తేలాడు. నారయ్యకు పుల్లమ్మ మీద వల్లమాలిన ప్రేమ "పసి పసరంలా వుంది!" అనుకునేవాడు తరచూ. మనసులో అయితే రానురాను పుల్లమ్మకు నారయ్య వ్యవహారం నచ్చలేదు. ఆరుబయట వెన్నెట్లో నులక మంచం మీద పడుకుని సరదాగా కబుర్లు చెప్పుకునే వేళ...

"ఒరేయ్ నారయ్యా! సాయంత్రం అడవి నుంచి ఆవు ఇంటికి రాలేదు రా నాయనా! ఈనబోయి వున్నది కూడాను. అడవిలో ఈనబడిందేమో! చిరుత తిరుగుతోంది కూడాను. ఒక్కణ్ణీ వెళ్ళటానికి ధైర్యం చాలటంలేదు కాస్త సాయం రావూ?" అని ఎవరేనా కేకవేస్తే..

నారయ్యగాక, మరెవరైనా అయితే "నాకీ పూట సలపరంగా వుంది మామా! ఒళ్ళంతా నలీ, కుమ్మినట్లు పోట్లు..." అంటూ రాని రోగాన్ని లేని వణికీ నటించి దుప్పటి కప్పుక వచ్చినవాళ్ళని, వచ్చినదారినే సాగనంపునేమో? కానీ నారయ్యలాకాదే! అయ్యయ్యో! అట్టాగా మామా! పసరమా? మరోటా? ఏ దెబ్బ తీగకో కొమ్ములు ఇరుక బెట్టుకున్నదంటే చిరుతొచ్చి మీదపడితే దిక్కేమిటి పాపం? పదపద! ఏరకేంటే! రేపు పోవచ్చు" అంటూ వచ్చిన వాడికంటే వేగంగా తనే పరుగు తియ్యటం వెనకాల సణుగుతున్న పుల్లమ్మని పట్టించుకోకుండా పరుగెత్తటం.. బొత్తిగా నచ్చలేదు పుల్లమ్మకి.

ఏ తెల్లారుఝామునో పొంగిపొర్లే ఉత్సాహంతో అడవిలో చిక్కుకుపోయిన ఆవు-జాడ తనెలా తెలుసుకున్నదీ! ఈనిన తరువాత ఆ పుట్టిన దూడ ఎంతచక్కగా వున్నదీ, తానెలా దాన్ని భుజంమీద వేసుక, ఆవుని తోలుకు వచ్చిందీ వర్ణించి వర్ణించి చెబుతూ వచ్చే మొగుడి వాలకం, ఆ విజయగర్వం, పుల్లమ్మలో పులకరింతలు కలిగించకపోగా ఒళ్ళంతా కారంరాసినట్లుంటోంది. చికాకనిపించేది.

"పుల్లీ! అట్టా మూతి బిగించుకోకే, నేజేసిన నేరమేమిటంటావు? ఓపేళ నువ్వే అట్టా అడవిలో చిక్కడి పోతావనుకో! బేజారైపోతావా? పోవా? నా బోటిగాడెవరో ఒకరొచ్చి రచ్చించాలా? వద్దా? మాటొక్కటే రాదనేగాని! పసరాలు మడుసుల కంటే ఎక్కువే!

బతికున్నా! చచ్చినా అవి మడుసులకే ఉపయోగపడుతున్నాయి కాదుటే! మనం చూడు కాల్లో నలుసంత ముల్లిరిగితే వూరెగిరిపోయేలా అమ్మో, అయ్యో అని గోలచేసి పారేత్తాం. కసాయోడు పీకలు కోసేస్తున్నా, కన్నీళ్ళు తప్ప, కాదని అరుత్తున్నాయేమో చూడు!" అని నచ్చ చెప్పేవాడు, అయితే, వాడికి బస్తీలో డాక్టర్లు కూడా ఏవేళప్పుడు కేసొచ్చినా నాలాగే పరుగెత్తుతారు. ఇతర ఉద్యోగులూ అంతే పని వత్తిడిని బట్టి! మరి నీలాగే వాళ్ళపెళ్ళాలూ నీలానే ఏడవాలంటే బతుకులో రోజులు చాలుతాయా? కన్నీళ్ళు మిగులుతాయా?" అని చెప్పటం చేతరాదు. చెప్పగల తెలివి లేదు.

గ్రామంలో అప్పుడప్పుడే నాగరికత తాలూకు కొత్త పరిమళాలు వెదజల్లబడుతున్నాయి. బి.ఎల్ పాసైన రావుగారితోబాటు అవి గ్రామంలో స్థిర పడుతున్నాయి. కుర్రకారు రావుగారి అనుచరులుగా, అనుయాయులుగా మారుతూ, వారు తెస్తున్న నాగరికతల్ని! నవతల్ని ఆకళింపు చేసుకుంటున్నారు. బస్తీకి బస్సు సౌకర్యం కలగటంతో సినిమాలు చూసేందుక్కూడా వెళ్ళటం రావడంతో పల్లె, పట్నవాసపు "షోకులు" నేర్చుకుంటున్న పడుచులా మారుతోంది.

పుల్లమ్మలోనూ మెల్లిగా మార్పువస్తోంది. ఇంట్లో మంచి, చెడూ చెప్పే పెద్ద దిక్కుగానీ! "అది తప్పు, ఇది ఒప్పు" అని మందలించే ఆడదిక్కుగానీ లేకపోవడంతో, ఆమె తన గురించి తాను ఆత్మవిమర్శ చేసుకునే అవకాశంగానీ, కొద్దిపాటి భయం గానీ లేకుండాపోయాయి. పగలంతా పసరాల వెంట తిరిగి రాత్రికిగానీ ఇల్లు చేరుకోడు నారయ్య. నారయ్య ఆదాయం ఇద్దరికీ ఎలా తిన్నా మిగిలి పోయేంతగా వుండటంతో ఆమె కూలికీ, నాటికీ వెళ్ళాల్సిన అవసరమూ రాలేదు. ఇంటిపట్టున వుండి కోరిన తిండి తినే పుల్లమ్మ పసిమి రంగు మరింత వన్నెతేలింది. ఆమెలో కొవ్వెక్కిన పసరం ఒకటి అప్పుడప్పుడే తలెత్తటం ప్రారంభించింది. విశాలంగా గాలీ, వెలుతురికి లోటు లేకుండా వుండాలనే ఉద్దేశ్యంతో ఆ కాలంలో లక్ష్మయ్య ఊరికి కాస్త ఎడంగా కట్టించిన ఆ ఇల్లు ఆమెకిప్పుడు జైలులా అనిపిస్తోంది. అయితే, పుల్లమ్మలానే తిని తీరిక కూర్చునే అమ్మలక్కలూ, పుల్లమ్మ అందం చూస్తూ, ఆమెతో కబుర్లు చెబుతూ పొద్దుపుచ్చుకుందామని చూసే కుర్రకారు కుర్రాళ్ళు, ఆ ఇంటికి రాకపోకలు సాగిస్తున్నారిప్పుడు.

"వాడో పసరం! ఓ శుద్ధ? మూర్ఖుడా?" అని నారయ్యని ఎద్దేవా చేస్తూ! ఆమెలోని వయస్సు పొంగుల్ని పరోక్షంగా ఎగదోస్తున్నారు కుర్రాళ్ళు కొందరు.

పుల్లమ్మకూ వాళ్ళమాటలలో నిజం ఉందని

పిస్తోంది. ఏదో మైకం ఆవహిస్తోంది. ఆ మత్తులో నారయ్యలోని పల్లెని హృదయంగానీ.. పశువుల్ని మనుషుల్ని సమంగా ప్రేమించగల విశాల దృక్పథం గానీ సర్దుకు రావటంలేదు.

"మూడేళ్ళు తిరిగినా నీ కడుపు పండలేదేమిటే పుల్లీ! మేమప్పుడే ఇద్దరు పిల్లల్ని కనేశాం" అని కనటం ఒక్కటే తమ ఆడతనానికి అసలు అర్హతగా గొప్పగా చెప్పుకునే పని ఇల్లాళ్ళు...

"మీ ఆయన కంపెనీలోంచి కూడా "గొర్రెయా, గిత్తయా, ఆవుయా, గేదెలేవుగదా పుల్లమ్మా! కర్మం చాలకపోతే వాడి ఆలోచనంతా సాగేటప్పుడు పశు గర్భధారణ జరిగేనా,. ఇక పుట్టబోయేది మీ ఆయన భాష ప్రకారం ఖాయంగా "పసరమే!". అప్పుడు నీ పేరూ, మీ ఆయన పేరూ, మీకు పుట్టిన పసరం పేరూ, ఫోటోలు కూడా పేపర్లో వేస్తారు. అలా మన ఊరిని పేపరుకు ఎక్కిస్తారు! ఇప్పుడిప్పుడే బస్తీ చదువులకు వెళ్ళి అక్కడ చదివినా! మానవ సృష్టి రహస్యాల్ని మాత్రం బాగా స్పష్టంగా తెలుసుకున్నామన్న ధీమాతో నీ విషయం మైనా పసుపుగా మాట్లాడటం.' "గొప్ప"గా భావించే చదువు "కొంటున్న" గొప్పింటి పట్నాన్ని పుల్లమ్మలోని కొత్త పశువును రకరకాలుగా వెటకారం వాళ్ళా చెప్పుకొంటున్నారు.

రఘుపతిగారిప్పుడు చాలా పెద్దవారై పోయారు. బొత్తిగా తిరగలేకుండా మంచంలోనే వున్నారు. ఆయనగారికి మాటాడుగా పుల్లమ్మ ఆలోచన ఏదు తెలిసిందేలాగో... నారయ్యను దగ్గరకు పిలిచి లోకరీతి ఏదో చెబుతున్న ధోరణిలో చెప్పాడు ఆయన.

"చూడు నారయ్యా! ఆడ మనిషైనా మగ వాడైనా చాలా బలిసిన గిత్తైనా... కడుపునిండా తిండి, చేతినిండా పని వుండాలి. పనిలేని ఆడ పడి చెడ్డావిడి. పనిలేని మగాడిది ఆలోచన చెడు. పనిలేని గిత్త దూడ, పొల్లగిత్తగామారి ఊరికే పనికి మాలదౌతుంది. జరుగుబాటు వున్నంత మాత్రాన పని చేయకూడదన్న నియమం వుండకూడదు మనకి! అలా పనిలేని స్త్రీకి పర్తనం ఎక్కువవుతుంది. అనవసరమైన ఆలోచనలు వస్తాయి. ఆ ఆలోచనలు ఆరోగ్యకరమైనవైనాకా, ఇతరుల జీవితాలలో కల్పించుకోవటం, అతి పెత్తనం వహించటం తనను తాను గొప్పగా ఊహించుకోవటం చెందు వంటి దాను దాను ఆ మగాడికే ఓ గుదిబండగా కొరకరాని కొయ్యగామారి తర్వాత తన కోడళ్ళని దారి రంపాన పెట్టే అత్తగారిగా మారటమో.. అఘాయిత్యపు పిశాచంలా మిగిలిపోవటమో జరుగుతోంది. మగాడికైనా అంతే! బద్ధకస్తుడైన మగాడు ఆ భార్య పాలిటి శాపం! విద్యార్థ్యుడైన వాడిని పోషించే బాధ్యత భార్యదే అవుతోంది. ఓ రెండు గేదెల్ని కాని నీ భార్య పుల్లమ్మకి అప్పగించు. వాటిని మేపటం, పాడి వెయ్యటంవల్ల చేతినిండా పని వుంటుంది. ఒంటినిండా నగలు అమరుతాయి నెయ్యి అమ్మటం వల్ల. తాను శ్రమపడి, సంసారానికి తనవంతు కృషి చేస్తున్నానన్న తృప్తి కలుగుతుంది.

లేదా, ఆమెను మనింట్లోనే చిన్న, పెద్ద పనులకు ఉపయోగించుకుంటాము. మా కోడలు సీత చదువుల్లో చిన్నది. శారీరకంగానూ చిన్నగా, పొట్టిగా అర్భకంగా వుంటుంది. మా ఇంటినిండా మా అన్నలు నలుగురు ఇలా మునలివాళ్ళం దేరి వంతమందిమి ఉన్నాము. అమెకే వాటికి జాస్తిగా వుంది. నీ భార్య పుల్లమ్మ సీతకు తోడుగా వుంటుంది" అన్నారు.

పెద్దబాబుగారెందుకలా చెబుతున్నారో నారయ్యకు అర్థంకాలేదు. కానున్నా పుల్లమ్మ అడవి పదా? తను చేసుకోవలసిన పనులేవో తను కల్పించుకోలేదా? అనుకున్నాడు. పెద్దబాబుగారు కోరారు గనుక, పుల్లమ్మను చినబాబుగారి భార్య సీతమ్మ తల్లికి తోడుగా వుండటానికి పంపించింది. ఆ మాటే పుల్లమ్మతో చెప్పాడు నారయ్య. పుల్లమ్మ కూడా సంతోషంగానే అంగీకరించింది.

రావుగారికి 'రా' వచ్చే రోజుల్లోనే కొంత మునిసిపల్లు పెళ్ళిచేసేశారు పెద్దమ్మాయి, పెద్ద నాన్నయిపుట్టినట్టి. "రా"లో ఆయనగారు చేరగానే పెద్దనాన్నను జబ్బు చేసింది చాలా. ఆయన జార్జిపోయి "నే పనిపోతానో ఏమోరా రఘుపతి! మనందరికీ ఒక్కగానొక్క కొడుకు లక్ష్మీనరసింహం.. వాడి పెళ్ళి చూడాలనేను. వాడూ, కోడలు ఇంట్లో తిరుగుతుంటే చూడాలి. అని పట్టుబట్టాడు. రఘుపతి గారికేక ఏమీ పాలుపోలేదు. లా పూర్తయ్యాక అయితే గొప్పింటి సంబంధాలు లక్షల కట్నాలతో వస్తాయి తన కొడుక్కని ఆయన గారి మనసులో వుంది. కానీ అన్న "మనం కట్నాలు తీసుకునే కర్మం ఏమొచ్చిందిరా రఘుపతి! మనవాడికి ఏడు తరాలకు సరిపడా ఆస్తి వుంది. చక్కగా ఇంటిపనులు చూసుకుంటూ అణకువగా వుండే సంబంధం చూడు అన్నాడు. రఘుపతికీ ఆ మాట మంచిగానే తోచింది. వెంటనే హడావుడిగా సంబంధాలు చూడసాగారు.

సీతకలిగినింటి పిల్లకాదు. పసితనంలోనే "కలరా" సోకి తల్లిదండ్రుల్ని పోగొట్టుకున్న సీత, మేనమామ తన అఘాయిత్యపు భార్యని ఎదిరించి మరీ పెంచగా పెరిగింది. సీత మేనమామ రామానుజం హైస్కూల్లో తెలుగు మాస్టారు. ఆయన భార్య రాధమ్మకి పిల్లని త్వరగా పీడ వదిలించుకోవాలనివుంది. తన ముగ్గురు పిల్లల్ని చక్కగా పెంచుకోవాలని, తన పిల్లలకే పెండింటయు ఖర్చైనా పెట్టుకోవాలని ఆరాటం. అయితే రామానుజం "తల్లి, తండ్రి లేని ఆ పిల్ల ఉసురు మనకి తగిలితే... మన పిల్లలు పైకిరారు. ఎలాగోలా నాలుగో బిడ్డ మనకనుకొని పెంచు. పెళ్ళిచేసి పంపేద్దాం. వాళ్ళమ్మా నాన్నల ఆస్తి, నగలు ఆ పిల్ల పెంపకానికీ, పెళ్ళికీ సరిపడావున్నాయి కదా! అని బతిమాలగా రాధమ్మ అంగీకరించింది పిల్లను పెంచేందుకు. సీతను మంచి చదువులు చదివిస్తాననీ, ఆమె కాళ్ళమీద ఆమె నిలబడే ఏర్పాటు చేద్దామనీ వుండేది రామానుజానికి కానీ, సీత ఐదోక్లాసు పాసైందోలేదో రాధమ్మకి ఎక్కడలేని పౌరుషం పట్టుకుంది. సీత అత్తకి సాయంగా అన్ని పనులూ చేస్తూ చదువు మానేసింది. రామానుజానికి తెలుసు. రాధమ్మని నొప్పిస్తే తన సంసారం బజారున పడ్తుంది. తన పిల్లల భవిష్యత్తులు పాడైపోతాయి. చాలామంది వయసు ముదిరి రెండో పెళ్ళి చేసుకున్న మగవాళ్ళు, ఎందుకు, ఎలా ఏ పరిస్థితి కారణంగా భార్యల మాటకి తల ఒగ్గుతారో రామానుజానికి అర్థమయ్యింది. అదే తన స్వంత బిడ్డల చదువుల విషయంలో రాధమ్మ కెలాంటి నిర్ణయం రాదని రామానుజానికి తెలుసు. కానీ చేయగలిగిందేమీ లేదు. ఆ దురదృష్టవంతురాలైన మేనకోడలికాయనగారు స్కూలు చదువుని మించిన విజ్ఞానం అందిస్తుండేవాడు. ఓపికగా రాత్రివేళ లాంతరుముందు కూర్చుని సీతకు స్కూలు ఫైనల్ వరకు చెప్పే లెక్కలు, వాటి-తోపాటు సిద్ధాంతాలు చెప్పాడు. ఇంగ్లీషులో చదవటం, రాయటం, అర్థం చేసుకోవటం నేర్పాడు.

తెలుగులో మాత్రం క్లాసు పుస్తకాల జోలికే పోలేదాయనగారు. వాల్మీకి రామాయణం, సంస్కృతాంధ్రాలలో స్పష్టంగా బోధించారు. వ్యాస ప్రోక్తమయిన భారతాన్ని, కవిత్రయం అనువదించిన తీరు, వారి వారి పద్యగద్య రచనాశైలి చక్కగా వివరించారు. పోతన భాగవతంలోని పద్యంపద్యంలోనూ తొణికిసలాడిన శబ్దాలంకారాల, భక్త్యావేశం, ప్రాస, కవిత్వరీతిలో బోధించి, ఛందస్సు స్పష్టంగా ఆమె గ్రహించేలా చేసి, ఆమే చేతే, స్వంతంగా తేటగీతి, ఆట వెలది, శార్దూలం, మత్తేభం, చంపకమాల, ఉత్పలమాల, సీసపద్యం, మత్తకోకిలం, మాత్రాఛందస్సులో ద్విపదలనూ, ఆటువిక గేయాలనూ సాగే సన్నివేశాన్నీ, కొన్ని పద్యాలు వ్రాయించారు. ఉపనిషత్తుల సారం బోధించారు.

"ఇవి అర్థం చేసుకుని, ఆచరించగలిగితే చాలు తల్లీ! జీవితంలో నిశ్చలంగా, నిర్భయంగా ధర్మ మార్గాన సాగిపోగలవు. పెద్దలు తెలుసుకుని పూర్వగా ఆ హేళన చేస్తే ఎవరం చేయగలిగిందేమీ లేదు. తపస్సంపన్నులైన మహర్షులు మానవజాతి శ్రేయస్సుకు, తమ మనోవాక్కాయ కర్మలా ధారపోసి రచించిన మహాకావ్యాలవి. అప్పట్లో అవి శ్రుతులు. శిష్యులు విని-ధారణ చేసి, ఇతరులకు బోధించేవారు. ఆ వేళ కొంతకాలానికి ఆ కావ్యంలో కొన్ని ఘట్టాలు "ప్రక్షిప్తాలు" (చేర్చబడినవి) అయ్యాయేమోకాని, ఆ మహర్షులు "నిక్షిప్తాలు"(దాచబడినవి)గా చేయలేదే ధర్మాధర్మాలని, వాటి సంఘర్షణలని!

తన స్వానుభవాలు, సమకాలీన కథాలాపాలవి! ఆ మహర్షుల వాక్కులో అసత్యం లేదు. అతిశయోక్తి లేదు. ఒక్క రామాయణమే తీసుకో తల్లీ! ప్రకృతి అణువణువునూ పరిశీలించాడు యోగిగానూ, కవిగానూ కూడా వాల్మీకి మహర్షి! జంతువులను, మనుషులను, దానవులను వారి వారి గుణాలలో, దాంపత్యాలలో, వివేకాలలో ధర్మాధర్మా

కాలుష్య యంత్రం

అసలు ఈ సృష్టికే మూలం ఓంకార నాదం అని మన ప్రాచీన గ్రంథాలు తెలుపుతున్నాయి. మానవ జీవితానికి ధ్వని, శబ్దాలు చాలా ముఖ్యమైనవి.

ధ్వని సంగీతంగా మారినప్పుడు మానవుడూ, ప్రకృతి పులకించిపోతుంది. అదే ఈ ధ్వని అల్లరి ఎల్లలుగా మారి



పోతే దానిని మనం వినలేకపోతాం, భరించలేకపోతాం. చెవులు మూసుకుంటాం. అంతేకాదు ఇలాంటి ధ్వని మన ఆరోగ్యం మీద కూడా ఎంతో చెడు ప్రభావాన్ని కలిగింపజేస్తుంది. అంతెందుకు మన కాలు ధ్వనినే మనం ఒక్కొక్కసారి భరించలేకపోతాం—

ఇక ఈ ధ్వని కూడా ఇప్పుడు వాతావరణ కాలుష్యానికి కారణమవుతూన్నది.

...ంలో వేదాలను క్షుణ్ణంగా అధ్యయనం చేశాడు. ఒకనాటి కిరాత బోయ, దారిదోపిడిదారుడు- అయిన ఆ బోయ- ఆది కవిగా, మహర్షిగా పరిణతి చెందింది! అలాగే వ్యాసుడూను. తనకి పుట్టిన బిడ్డలు ధృతరాష్ట్రుడు, పాండురాజు. వారికి పుట్టిన బిడ్డలు కౌరవులు, పాండవులు, వారి కథే ఆయన వ్రాశాడు ఆ నాటి ధర్మాధర్మాల సంఘర్షణలో ఓ తాత తన మనవళ్ళ చరిత్ర రాస్తే.. అది అద్భుతమా? ఇక పోతన దగ్గరకు వస్తే, వ్యాస ప్రోక్త సంస్కృత భాగవతాన్ని తెనిగించటంలో ఆయన ప్రయత్నించిన ఆ మహనీయుని భక్తి, భావావేశమే ఎక్కువగా కనిపిస్తాయి. భాగవతంలోని ప్రతి పద్యమూ కంఠస్థం చేయాలనిపించేంతటి కమ్మదనం ఆ మహనీయుని హృదయంలోనుంచి జాలువారింది పద్యాలరూపంలో ఆయా ఘట్టాల రూపంలో!

నీవు ఆడపిల్లవు. నీకెలాటి భర్త వస్తాడో.. ఎన్నాళ్ళా మాటకొంటాడో, వివాహమన్నది కేవలం లాటరీ! అందులో నీకు అదృష్టమో, దురదృష్టమో ..ఎవరూ చెప్పలేరు. ఏలాంటి భర్త వచ్చినా, ఏలాంటి పరిస్థితులెదురైనా.. నీకు నేను బోధించిన ఈ విద్య విజ్ఞానాన్ని గుర్తుచేసుకుంటూ, నీ మనసును నిష్కల్మషంగా అద్దంలా ఉంచుకో.

మనిషికి కావలసిన ఆత్మ విశ్వాసాన్ని, నైతిక విశ్వాసాన్ని నా ఈ చదువు నీకిస్తుందని, ఇవ్వాలని ఆశిస్తున్నాను. ఆశీర్వదిస్తున్నాను." అన్నారాయన.

సీతకా మేనమామ మాటలు గురుబోధలాగనిపించాయి. ఆయన ప్రసాదించిన "అక్షరజ్ఞానాన్ని" ఆమె తన చిరిచెడు హృదయంలో నిక్షిప్తపరచుకుంది భావబీజరూపంలో! పంచకావ్యాలూ ఆమెకు కంఠస్థం, హృదయగతం, ఆత్మగతం అయ్యాయి. ఆయా కావ్యాలలోని ప్రతి పాత్రా, ప్రతి ఘట్టం ఆమెకో గురువు. సుస్థిర మంత్రోపదేశం జరిగిన హృదయపీఠంలా ఆమె మౌనతపస్విలా మారిపోయిందా పిల్ల పదహారేళ్ళకే!

రావుగారి తండ్రి రఘుపతిగారికి సీత అణకువ పనితీరు చాలా నచ్చాయి. పదహారేళ్ళ సీత పసిడి బొమ్మలా, వినయం, సౌందర్యం కలగలిసినట్లుంది. అయితే చాలా పీలగా వున్న ఈ రావు గారు నచ్చుతారా? అన్న అనుమానం కలిగింది. తన కుటుంబంలో పొంగిపొరలే సంపద పాడిపంటలు పశువులు, ఇవన్నీ జీతగాళ్ళసాయంతో సమర్థవంతంగా నిర్వహించుకోవాలంటే ఇలాంటి ఓర్పు, శారీరకంగా మదిమట్టంగా ఉండే అమ్మాయే రావాలి. కోడలు భాగ్యశాలిగా! కలిమిలేములు పట్టించుకోలేదాయన గారు. తన కొడుకు ఆడింది ఆటగా పాడింది పాటగా పెరిగాడు. దుందుడుకు స్వభావంతో, ఇంకా దుర్వ్యసనాలు అంటని కొడెగిత్తలా మారాడు. ఆ పిల్లాడికి ఈ గంగిగోవులాటి భార్య.. ముక్కుతాడు వేయాలి. మమతతో అక్కున చేర్చుకోవాలి. ఆస్తి, అంతస్తు కాపాడుకు రావాలి.

రావుగారిని పిలిపించి పిల్లని చూపించారు మళ్ళీ రఘుపతిగారు. సీతను చూడగానే తమాషాగా అనిపించింది రావుగారికి. అంధిరులా, అందోతులా వున్న తనకే.. నవ్వగా పింగా, గువ్వలా, అబోతు మెడలోని మువ్వలా.. ఒదిగి కూర్చుని వున్న సీతకి పెళ్ళా? నవ్వొచ్చింది. అయినా ముచ్చటేసింది. కుతూహలం కలిగింది. పెళ్ళికి తన అంగీకారం తెలిపేశాడు. పెళ్ళయ్యాక ఏకాంతం దొరికాక రావుగారామెను పూలబంతిలా చేతుల్లోకి తీసుకుని, గిరగిర తిప్పారు. ఆమెకు కళ్ళు తిరిగినట్లై భయంతో భర్త హృదయంలో ఒదిగిపోయింది గువ్వలా.. మువ్వలా. "భయపడ్డావా సీతా! నేనో రాక్షసుడిలా కనిపిస్తున్నానా?" అన్నాడు మృదువుగా నవ్వుతూ.

లేదు. లేదు. మీరు నాకు దేవుడిలా కనిపిస్తున్నారు అనే ఆమె హృదయంలో మాటలు ఆమె పెద్ద పెద్ద కళ్ళు పలికాయి. పెదవులు విడీవిడకుండా చిరునవ్వు విరిసింది. వెన్నెలలా, మల్లెలా, మంచుకడిగిన పారిజాతంలా వున్నట్లు తోచిందామె ఆ సమయంలో అతగాడి కళ్ళకు. ముగ్ధుడై పోయాడు.

సీత కాపురానికి వచ్చేసింది. రావుగారికి 'లా' మీద ఆసక్తి తగ్గి, చదువు మానేస్తానని మొరాయించాడు. కానీ సీతే బతిమాలి ఒప్పించింది. "లా" పూర్తిచేయండి.. మమకారాలు, కర్తవ్యాలని మరచిపోకూడదు. అదే దశరథుడికీ, శ్రీరాముడికీగల తేడా!" అంది మెల్లిగా.

ఏమిటీ! పురాణాలూ వల్లిస్తుందా ఈ పిల్ల? ఏదో క్లాసు గ్రాడ్యుయేట్ని.. చదు కావ్యాల గ్రాడ్యుయేట్వి అవుతావా ఏమిటి?" అన్నాడతగాడు నవ్వుతూ.

"జీవితానికి పనికివచ్చే "లా" నాకు తెల్సు. చదివాను." అందామె మృదువుగా నవ్వి.

"నేను 'లా' సాయంతో ఎక్కడే మరో అమ్మాయితో ప్రణయాలు సాగిస్తే నువ్వేం చేయగలవు సీతా!" అన్నాడతగాడు ఓసారి! సీత నొదిలి పోలేకా, సీత చదువు మానెయ్యటానికి ఇష్టపడక పోయేసరికి తిక్క కోపం వచ్చి.

"ఏం చేస్తాను? దశరథుడికి మూడు వందల యాభైమంది భార్యలు కాక, ముగ్గురు పట్టపు రాణులున్నారు. అందులో మధ్య భార్య "సుమిత్ర". ఆమె ఏం చేసింది, మౌనంగా భరించింది. సహించింది! దశరథుడు ఆమెకు పట్టపు రాణీ హోదా ఇవ్వలేదు! ముద్దుల భార్య హోదా ఇవ్వలేదు! దశరథుడు నాటికీ నేటికీ ఓ రాజుగా మాత్రమే చరిత్రలో నిలిచిపోయాడు. భార్యాభర్తల అన్యోన్యతకు అర్థం చెప్పి, ఏకపత్నీవ్రతాన్ని ఆదర్శంగా నెలకొల్పిన, ఆ తండ్రి కొడుకు అయిన శ్రీరాముడు రాజుగా చరిత్రలో ప్రసిద్ధి పొందలేదు. దేవుడిగామారి రామదాసు, త్యాగరాజు, పోతన, వాల్మీకి, మొల్ల, రంగనాథుడు, కంబన్.. కబీర్, తులసీదాస్లాంటి ఎందరో మహాకవులంటూ, కవిత్వాలంటూ, భక్తులంటూ, భద్రాద్రిలాంటి పుణ్యక్షేత్రాలంటూ, ఆసేతు హిమాచలం అంతటా విస్తరించి, విస్తరిల్లి పోయాడు దైవంగా! మానవ జీవితధ్యేయం, మానవజీవితపు విలువ, ఎక్కడ నిక్షిప్తమై వున్నాయో అర్థం చేసుకుంటే చాలు.. ఎవరూ.. దశరథుల్లా మారాలని ఉబలాట పడరు. రాముడినే ఆదర్శంగా ఎంచుకుంటారు. సీతనూ, శూర్పణఖనూ తేడా తెలుసుకోగలిగిన ఏ స్త్రీయైనా తనని తాను సన్మార్గంలో నడిపించుకోగలదు. అనాటి సీతలా!" అంది ఏదో ఆలోచిస్తూ మరోలోకంలో నుంచి మాట్లాడుతున్నట్లు.

రావుగారికి ఆనందం, ఆశ్చర్యం కలిగాయి.

"బాబోయ్! నాకెంతలేసి ఉపన్యాసాలిస్తున్నావు. "లా" పూర్తి చేస్తాను నీకోసం. నీ రామాయణం భాగవతం కథల్ని మన "నారిగాడు"న్నాడు వాడో పిచ్చి పసరం. కథంటేచాలు చెవికోసుకుం..... వాడు. వారికి చెప్పు నీతోబాటుగా వాడు పని చేస్తున్నపుడు. పాపం! పిలాడే తల్లిలేని పిల్లాడు వాడు. పశువులు తప్ప మరో లోకం తెలియని వాడు" అన్నాడతగాడు.

భర్త "లా" చదువుకోసం మద్రాస్లో వున్నాడు. పదిహేను రోజులకోసారి వచ్చి రెండు రోజులుండి వెళ్ళేలోగా ఆరోపం భర్త వియోగానికి బాధ పడేది. అయితే, ఆ వియోగానికి ఓ లక్ష్యం వుందని తనకి తాను సర్ది చెప్పుకొనేది. ఆమె హృదయం ఆకాశమంత ఎత్తుగా ఎదిగిపోయిందీ రెండేళ్ళలో! జీతగాళ్ళకి అన్నాలు వండి పెట్టడం, జబ్బు పడుతున్న మామ గారికీ, అత్తగారికీ సేవ మామగారికీ, పెద్దత్తగారికీ అన్నీ వస్తు శ్రద్ధగా చేయటం, పశువుల్ని ప్రేమగా స్వయంగా మాలీసుతో పటంలో తనని తాను మరిచిపోయేది. రాత్రిళ్ళా, వ్యాసపీఠం మీద వాల్మీకి రామాయణమో, భాగవతమో పెట్టుకుని, అటు చదువుతూ, ఇటు చెప్పవింత చేసుకుని వింటుండే నారయ్యకూ తనదైన మృదుస్వరంతో వినిపిస్తూ వ్యాఖ్యలు చెప్పేది. రావుగారు వచ్చినపుడు మాత్రం రామాయణ పురాణపఠనం, శ్రవణం ఉండేవి కావు. సీత సీతమ్మగా మారింది ఆ ఇంటికి రాగానే. ఒక్క రావుగారే ఆమెను "సీతా!" అని పిలుస్తారు. మిగతా వాళ్ళంతా "సీతమ్మ" అంటారు ప్రేమగా. లక్ష్మయ్య సీతమ్మ రావుగార్ల కాళ్ళకి మొక్కించాడు నారయ్య చేత. "పేద తల్లి లేనిబిడ్డ తల్లీ! నేనే తల్లి తండ్రి అయి పెంచాను. నేను పోతే వీడికి నువ్వే తల్లివి. తండ్రివి, గురువ్వి.. దైవానివి.. నువ్వే రక్షించుకుని, వెనకా ముందూ చెప్పుకో తల్లీ! ఇది బాగవతం కథలు చెప్పుకోలేను. వీరా చెప్పలేను. పిచ్చి పసరం గాళ్ళే ఎలా పాడుతావో! నీ పాదాల దగ్గరే వాడి బతుకు సాగిపోవాలి సజావుగా!" అన్నాడు కళ్ళు నిండుగా నీళ్ళు కమ్ముకుంటుండగా.

"నీ బిడ్డ నా బిడ్డే అనుకో లక్ష్మయ్యా!" అంది సీతమ్మ కొండంత మనసుతో. ఆనతికి రావుగారు, సీతమ్మలకో పిల్లాడు పుట్టాడు. వాడికి "ప్రహ్లాద్" అని పెట్టారు పేరు సీత కోర్కె మేరకు. పెద్దలంతా ఇష్టపడ్డారా పేరుకు. ప్రహ్లాద, నారయ్య తనకిద్దరు బిడ్డలనుకోగలిగిన సీతమ్మ మాతృహృదయ వైశాల్యం వాళ్ళందరికీ ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగించింది.

తెల్లారుజామున పశువుల్ని పాలుతీస్తూ, చేనలో బాటే కొట్టాలు వూడుస్తూ, పేడ.. తీస్తూ! పాలు పితుకుతూ, ఎద్దుల్ని గంగిడోళ్ళ నిమురుతూ వుండే నారయ్యకామె.. రామాయణంలోవి, భాగవతంలోవి, తనకి వచ్చిన ఘట్టాలని, పాత్రలని చెబుతుండేది. ప్రధాన శ్రోతవాడు. నారయ్యకాయాపాత్రలు, ఆ దృశ్యాలూ, ఆ ఘట్టాలు కంఠస్థమై రాత్రివేళ కలలో ఆయా పాత్రలు, మహర్షులు తరచూ కనిపిస్తుండేవాళ్ళు.

రావుగారు "లా" పూర్తి చేసి గ్రామంలో స్థిరపడి పోయారు. ఆ తర్వాత ఓ ఏడాదిలోగానే ఇంట్లోని పెద్దలంతా వంతులు వారిగా మరణించారు. అయితే ఆ పెద్దలలో మగవారందరికీ, ఏమిటి శృంగారం తాయారు మూర్ఖాతులున్నారని వారామందికి తెలియదు.

రావుగారు "లా" డిగ్రీ పుచ్చుకుని గ్రామంలోనే వుండిపోయారు. ఆ సరికి ప్రహ్లాదుకు రెండో ఏడు వచ్చింది. అత్తగార్లు, మామగార్లు మరణించటం, పసిబిడ్డ తల్లి అయిన సీతమ్మకి ఇల్లు దిద్దుకోవటంలోనే సరిపోయేది.

ఆ సమయంలోనే కృష్ణమూర్తి కూడా ఎం.ఏ పాసై, ఇల్లరికపుటల్లుడుగా ఆ గ్రామంలో అడుగుపెట్టాడు. రావుగారితో స్నేహంగా వుండే వాడు. రావుగారి ఎద్దుల్ని వారావారా మెచ్చుకొనే వాడు. ఆయన గారి ఎద్దులు ఒంగోలు 'సంత'లో పోటీలో బహుమతి గెల్చుకున్నప్పుడల్లా అభినందించేవాడు. చదువు, సంస్కారం వున్న కృష్ణమూర్తి, అతగాడి భార్య రాజ్యలక్ష్మి, రావుగారినీ సీతమ్మనూ మంచి స్నేహితులుగా, అభిమానులుగాను. రెండు కుటుంబాల వారూ దక్కరి స్నేహంతో మెలిగేవారు చాలా కాలం... కానీ తర్వాత వచ్చాయి రాజకీయాలు ఆ గ్రామంలోకి పెద్దలో రాజకీయ కాలుష్యంలా..! నేటి కాలుష్యంలా. నాగరికతా కాలుష్యంలా! మానవ జీవిత ధ్యేయాలలోనే వచ్చిన కాలుష్యం వెల్లువలా..

నారయ్య తండ్రి లక్ష్మయ్య చనిపోయాడు హఠాత్తుగా. చిన్నగానే నారయ్య ఒంటరిగా మిగిలిపోయాడు. సీతమ్మ ఎంతో ఓదార్చింది. పుల్లమ్మ అనన్త

త్వం చాలా ప్రత్యేకమైంది. ఆ పిల్ల పెరిగిన వాతావరణం కాస్తంత ఆస్తిపున్న కుటుంబం. ఏ పనీ చేయకుండా "నా పిల్లకేం అవసరం పనిచేయటం? నా పిల్లకేం తక్కువ పని చేయాలి?" అనే తల్లి మాటలలో పని చేయటమన్నది అవమానకరంగా భావించే మనస్తత్వం అలవడిందామెలో. పూరికే అమ్మలక్కలతో కబుర్లు, ఇంటింటికీ వెళ్ళి ఎవరింటి దగ్గర అన్ని ఆరాలు తీయటం, అందరితోనూ గిల్లికజ్జాలు పెట్టుకోవటం, నిర్బాధ్యంగా వుండటం లాంటివామెకు వయసుతోబాటు పెరిగాయి. పెళ్ళయ్యాక, నారయ్య ఇచ్చిన పరిమితమైన జీవితం, పని లేకపోవటం అన్నదామెకు ఎంతో ఎంతో నచ్చింది. కానీ పెదబాబుగారి సంసారంలో సీతమ్మకి సాయంగా వుండినప్పుడు ఆమెతోబాటు పన్లు చెయ్యాలంటే తలనొప్పిగా వుండేది. ఒకరోజు పనికి వస్తే మరొకరోజు వెయ్యవచ్చేది కాదు. దానికితోడు ఇరుగుపొరుగు అమ్మలక్కలు "నీకేం ఖర్మ పెళ్ళివాళ్ళకి చేయటం! నీ మొగుడో లక్షాధికారి! నాడు రాత్రింబవళ్ళు చేసే చాకిరీ చాలదా ఆ ఇంట్లో? నిన్నూ దాసిని చెయ్యాలనుకుంటున్నాడు. ఆ సీతమ్మేం పెద్ద చదువులు చదివిందా? నువ్వు మూడోక్లాసులు చదివావు గదా? అక్షరాలొచ్చిన దానివి, ఇంట్లో హాయిగా కూర్చుని ఏ పుస్తకమో చదువుకో!" అని ఆమెలోని అహంకారపు మొగ్గని తట్టిలేపారు. పుల్లమ్మకి పనికి అసలు రాటం మానుకుంది. సీతమ్మ, రావుగారూ నచ్చచెప్పలేకపోయారు. నారయ్యా నచ్చచెప్పుకోలేడు.

సరిగ్గా ఆ సమయంలోనే, ఆ వూళ్ళోనే వున్న ఎలిమెంటరీ స్కూలుకి "రాజా" అనే కొత్త మాస్టారు వచ్చాడు. రాజా చాలా అందంగా వుంటాడు. ఛాయ ఛాయలో చాలా ఎర్రని. నొక్కుల నొక్కుల క్రాపు అలాగా వెనక్కి దువ్వి, మరింత మెరుపుగా అమరుస్తుంటాడు వాడు. కాపు. తెల్లని లాల్చీ, పైజమా, మెడలో బంగారు గొలుసులో లాకెట్లా "రాజా" పెద్దినట్లు వుంటాడు. వరసం, ఏదో వేటకి వెళ్ళదామనో రాజా నిజంగానే ఏ మహారాజకుమారుడో, సరదాగా ఈ సాధారణ వేషం వేసుకుని, అనామక యువరాజు పరదేశాల్లో ప్రస్తుతంగా ఇతర రాజ్యం కొచ్చినట్లో "భయం" నౌకరీ చేసినట్టుగా, ఈ ఎలిమెంటరీ స్కూలు టీచరుగా నటిస్తున్నాడేమోననిపిస్తుంది చాలామందికి. దానికితోడు చాలా సరదాగా మాట్లాడుతాడు. ముఖ్యంగా ఆడపిల్లల్ని ఆకర్షించే వాక్చాతుర్యం. కొంటె నవ్వు, అతగాడికి ప్రత్యేకాకర్షణలు! మోతుబరుల పెళ్ళికాని అమ్మాయిలెందరో ఇళ్ళలోనుంచి, కిటికీ సందుల్లోనుంచి రాజాను ఆశ్చర్యంగా చూస్తున్నారు! గిట్టికి, పొలం పనులకు వెళ్ళే మధ్య తరగతి రైతు కుటుంబాల కన్యలు ఆసక్తిగా వింటుంటారు రాజా కబుర్లు.. పుల్లమ్మ సరేసరి..రాజా చదువు చెప్పే స్కూలుకి కాస్తంత దూరంలో వుండేది, తనలాంటి కనకమ్మ అనే తన వయసు యువతితోబాటు, కనకమ్మ వాళ్ళ పూరింటి వసారాలో కూర్చుని, ఆడపిల్ల కమలనాథు మేరధో కనిపించగానే మైమరచిపోయి చూసేసే రాజాను ఎంతగా మెచ్చుకుంటుంది!

రాజా బి.ఏ. ఆరుమార్లు ఫెయిలయ్యాడు. ఇక పరీక్షకు కూర్చోవడానికి యూనివర్సిటీ అనుమతించదు గనుక, మానేశాడు. వాళ్ళమ్మ నాన్నలకి వరుసగా మగపిల్లలు, ముగ్గురాడపిల్లలు పుట్టి చనిపోయాక, ఈ పుణ్యపురుషుడొక్కడూ బతికాడు! అందుకే కొన్ని వందలయాత్రల, ఉపవాసాలు అనుసరించి, పుట్టిన బిడ్డని తల్లికి చూపకుండా, బొడ్డుకోసి, చేటలో పడుకోబెట్టి, ఏడుకొండలవాడికి మొక్కుకుని ముత్తయిదువలు. ఆ తర్వాత ఓ కొత్తచేట నిండుగా ధాన్యమూ, కొత్త చీర, రవికె, దక్షిణ, తాంబూలం పసుపు, కుంకుమ, ఏడుకొండలవాడికి "తిరిపెం" బిడ్డగా "తిరిపాలయ్య" అని పేరుపెట్టారు. అప్పుడు తల్లికి చూపారు బిడ్డని. అపురూపంగా పెంచారు తల్లిదండ్రి. ఇద్దరూ తిరిగి యాచించి ఓ బంగారు చెవిపోగు వేయించి చెవికి, ముక్కుకి ముక్కుపోగు పెట్టించి పరిమితమైపోయారు. తిరిపాలయ్యకు తల్లిదండ్రులుంటూ ముద్దు, మురిపాలు చూపగా, వాడికి వయసు పెరిగే కొద్దీ తానొక అవతార పురుషుణ్ణని, ఈ ప్రపంచమంతా, వివిధ సుఖాలని పిలుస్తున్నట్టుని, తనకోసం ఎదురు చూస్తోందని, అయినా సుఖాలని అనుభవించడానికే తాను పుట్టానని ఓ అపోహ "నిజంగా" ఏర్పడిపోయింది హృదయంలో. పేరు ఏదైనా తిరిపాలు, తల్లిదండ్రి గారాబంలో, పేద వుట్టుక్లో, సౌమరితనంలో మాంసి పోషకాహారం సమకూరటంతో, వయసుకు మించి ఎదిగి "అందగాడిలా" మారాడు. అతగాడి నొక్కుల క్రాపు అతగాడి అందానికో "ఎస్సెట్" అనే వాళ్ళు స్నేహితులంతా! చదువులో ఒక్కో క్లాసు రెండేళ్ళు చదువుతూ, పద్ధాలుగేళ్ళకే ఓడించే స్థాయి దాటి సిగరెట్ల స్థాయికి పెరిగి, బి.ఏ. లో చేరేనాటికి, శ్రీ కృష్ణపరమాత్ముని రాసలీలల్లా అమ్మాయిలతో ప్రేమకలాపాలు అద్భుతంగా సాగించే అభినవ మన్మథుడిలా పేరు తెచ్చుకున్నాడు. పేరు మోటుగా వుందని స్కూలు నుంచి కాలేజీకి మారే తరుణంలో "రాజారావ్" అని పేరు మార్పించాడు రిజిస్టరులో, యూనివర్సిటీలో డబ్బు కట్టి పేపరు ప్రకటన ఇచ్చాడు. "రాజా!" అని పిలిస్తేనే పలుకుతానని చెప్పాడు అందరికీ.

రాజా స్పోర్ట్స్‌లో చాలా బహుమతులు గెల్చుకున్నాడు. కాలేజీ నాటకాల్లో హీరోవేషాలు వేశాడు. చెరసి చదువుకొంటున్న ఆడపిల్లల మనసులు దోచే "హీరో" అనిపించుకున్నాడు. ఇద్దరు ముగ్గురమ్మాయిలు, ఈ రాజా తనొక్కర్తెనే ప్రేమిస్తున్నాడనే భ్రమతో, కాబోయే పెద్దలకి విషయాలు తెలిపి, పెళ్ళి పూనేత్తలే పారిపోయే రాజాతో ప్రణయం సాగించినందుకు సిగ్గుపడి, పెద్దల సమయస్ఫూర్తితో, వాళ్ళు కుదిర్చిన సంబంధాలు చేసుకుని, జీవితాల్లో స్థిరపడ్డారు. పుష్పక విమానం లాటి రాజా ప్రేమ హృదయంలో ఎక్కుబడిపోయిన కొందరాడపిల్లలు మౌనంగా రోదించి, ఆత్మవిశ్వాసం కోల్పోయి జీవచ్ఛవాల్లా మారారు. వాళ్ళలో ఇద్దరి అన్నదమ్ములు రాజాకి దేహశుద్ధి చేసి వదిలేశారు.

రాజా తరిదండ్రులకి వృద్ధత్వం నిర్వీర్యం తెలిసిపోయింది! వాళ్ళూ వృద్ధులైపోయారు. "వున్న మనసులో" తపింపటం మాటలేవున్నా ఈ కుమారుడు పున్నామనరకాన్ని తప్పించేడు ఇక్కడ న్నాడని తేలిపోయింది. తమకి తెలిసిన పెద్దల కాళ్ళు పట్టుకుని టీచర్స్ ట్రైనింగ్‌లో సీటు తెప్పించి, అది పాసైనట్టు సర్టిఫికేటు రావడానికి తమ ఆస్తిని అమ్ముకొని ఈ "మాస్టారి"గా మార్చేసరికి వాళ్ళిద్దరి తల ప్రాణం తోకకి వచ్చింది.

రాజా చాలా సెక్స్ నవలలు బట్టీపట్టాడు. వంశం ఆనాటి భూందవ సమాజంమీద తిరగబడ్డా నవే భావంతోగాక- వంశం స్త్రీలని విచ్చలవిడిగా తిరగమన్నాడనే అర్థాన్ని తీసి, తనకి తెలిసిన కాస్తంత అక్షరాలొచ్చిన అమాయకపు కన్యలకు చక్కని కంఠస్వరంతో ఉపన్యాసాలలా చెప్పటం, "ఫ్రీ సెక్స్" నవలలు కొన్ని బట్వాడా చేయటం ప్రారంభించాడు.

తమకు అక్షరాలు కూడబలుక్కుని చదవటం రావటమే ఓ గొప్ప నాగరికతగా భావిస్తున్న ఆ పడుచుపిల్లలు రాజారావు ప్రోత్సాహంతో ఆ "బొమ్మలు" చదువుకుంటుంటే, ఇంట్లో అవేమిటో తెలియని పెద్దలు పాపం! తమ కూతుళ్ళు గొప్ప సాహిత్యమేదో "ఉపాసనా" పట్టేస్తున్నారని మురిసిపోవటం ప్రారంభించారు. ఎందరో అమాయక ఆడపిల్లల్లో రాజారావుద్వారా, ఆ పిచ్చి సెక్సు పుస్తకాలు చేతులు మారసాగాయి. అక్షర జ్ఞానం వున్న ఆడ, మగపిల్లలకవి వేదాలు! "కామం" అన్నదే మనిషి జీవితానికి ధ్యేయం. కామం తీర్చుకోవటమే మనిషికి లక్ష్యం. దానికో వావి, వరసా, వయసూ, మనసూ అవసరం లేదు. జంతువులెంత స్వేచ్ఛా ప్రణయం సాగిస్తున్నాయో ... పక్షులెంత స్వేచ్ఛగా ఎగిరిపోతాయో, అలాగే మనిషీ కామం విషయంలో హద్దుల్ని చెరిపెయ్యాలి. "అనే ఒకానొక సిద్ధాంతం బలంగా, సుఖవ్యాధిలా, రోగంలా వ్యాపించిపోవటం ప్రారంభించింది.

అయితే నారయ్య లాటివాడికి చదువు లేదు. వినమంటే చెప్పి తెలిపే రేడర్లవు. ఒకసారి వాడూ రాజారావు ఉపన్యాసం విన్నాడు. ఇంటికొచ్చి పడుకున్నాక, ఆ రాత్రంతా ఆలోచిస్తూండిపోయాడు.

ఈ బస్తీ పంతుళ్ళు బడిపంతులు. ఆ పల్లెటూరు బడిపంతులు పిల్లలకి చదువు చెప్పాలి. "చదువంటే మనిషికి 'మూడోకన్ను'రా నారిగా! అది అందరికీ అబ్బుతుందా! ఎవరో అదృష్టవంతులకి సరస్వతి తల్లి దయతలచిన వారికి మాత్రమే వస్తుంది!" అని వీధి భాగవతాలు ఆడే మాందాసరి (హరిదాసు) ఓసారి అన్నాడు. అలాటి చదువు పిల్లలకి బోధించాల్సిన ఈ పంతులు, ఇట్లా చెబుతున్నాడేమిటి పెద్దలకి?

పల్లెటూళ్ళలో వుండి, ప్రకృతి తల్లిని సన్నిహితంగా పరిశీలిస్తే, ఈ మాస్టారులాటి వాళ్ళకి కొన్ని నిజాలు అర్థమౌతాయేమో! ఆ ప్రకృతి తల్లి ఒడిలోని ప్రతి ప్రాణికీ ఓ నియమం వుంది. నీతి వుంది. ధ్యేయం వుంది. ధ్యానం వుంది. భాష వుంది. భావముంది.

ప్రతి చీమ, దోమ, ఈగ, పురుగు, పాము, పక్షి అన్నీ ఒకానొక ఋతువులో మాత్రమే జత కడతాయి. గర్భం ధరించాక మరో పురుష ప్రాణి (సజాతి)ని చేరనివ్వదా స్త్రీ ప్రాణి. గుడ్లుపెట్టి, పొదిగి, ఆ పిల్లలయ్యా మరలా ఋతువు వచ్చేవరకూ ఏ ప్రాణి కామం జోలికి పోవు! అంతటి నిగ్రహం, నియమం వున్నాయి.

రెండు చీమలు, రెండు ఎలుకలు, రెండు పావురాళ్ళు ఇలా వస్తుంటే జంటలుగా గూళ్ళు నిర్మించుకుంటాయి. తమ పిల్లలకి రెక్కలు వచ్చే వరకూ ఆహారం సమకూర్చుతాయి. ప్రమాదవశాత్తు జంటలో ఓ పక్షి మరణించినప్పుడు, దాని జంట పక్షి ఆవేదన, ఆర్తనాదం మనసున్న ఏ మనిషికైనా బోధపడుతుంది. వాటికి భాష వుంది. భావ వ్యక్తీకరణ వుంది, మనిషికే ఆ భాషని, భావాన్ని, అందుకోగల తెలివి, జ్ఞానం లేదు.

పశువులూ ఋతుక్రమంలోనే జతకడతాయి.

ఇదో సృష్టి నియమం. మూగపక్షులు, మూగ పశువులు, మూగప్రాణులు తమదైన నియమాలని తు.చ తప్పకుండా అనుసరిస్తుండగా, మనిషికేమైంది.

ఏమైంది నాగరికత? నాగరికత అన్న భ్రమా?

జీవం ఫలితార్థం నుంచి పరిణామం చెందిన మానవుడు ఆహారాన్ని, పచ్చిమాంసం స్థాయినుండి రకరకాల రుచికర పదార్థాలు, పానీయాలు నిత్యమవ్వాలంటూ "వండుకోవటం.. తినటం.. తాగటం.." అనే ధ్యేయంలోకి పోగా, ఆ మితిమీరిన ఆహారంతో కొవ్వెక్కిన శరీరం, మెదడు, మేధ అణచివేసే "అహం"లో తనకి కాంక్షించగా ధర్మార్థ కామ మోక్షాలనే చతుర్విధ పురుషార్థాలలో మూడవదైన కామాన్నే ప్రధానంగా ఎంచుకుని, అందుకు కావాల్సిన రాలు, ఉపితాలువిరాలు, వావి వరుసలూ, హద్దుల్ని చెరిపేసి, మానసికంగా దావపువా, ఆహారపరంగా

యువ పాఠకులకో పోటీ (వివరాలు లోపలి పేజీల్లో)

మృగ ప్రాయుడుగా మారిపోడూ?

ఇది సమర్థించుకొనేందుకు ఓ సిద్ధాంతమూ, పుస్తకాలా! ఈ సమస్త ప్రకృతికీ ప్రతిసృష్టి ఏ పుస్తకాంద్వారా, ఏ సెక్స్ పాఠంద్వారా, బొమ్మం ద్వారా, ఉపన్యాసం ద్వారా జరుగుతోంది?

ఇంత హేతుబద్ధకంగా తనభాషలో, తనదైన మనసుతో ఆలోచనలు సాగిపోతుంటాయి నారద్యులో(?). పుష్పమ్మలో మాత్రం రాజారావు మాటలు గొప్పగా.. ఎవరో గంధర్వుడు అద్భుతంగా పాడుతున్న గానంలా వినిపిస్తున్నాయి. ఆమెకో మోతుబరి రైతు కూతురు "సరోజ" అనే అమ్మాయితో బాగా స్నేహం వుంది. సరోజకూ మేనమామతో పెళ్ళయింది. ఆ మేనమామంటే సరోజకిష్టం లేదు. ఆమె పుట్టింటనే వుంటుంది. రాజారావు పుస్తకాలు సరోజ చదివి, పుష్పమ్మకు కథ చెప్పి, వచ్చీరాని అక్షరాలతో, తప్పుల తడకతో పుష్పమ్మ అవి చదువుతున్నట్లు నటిస్తుంటే నవ్వింది...

"పుష్పమ్మా! ఈ పెద్దవాళ్ళకి బుద్ధిలేదే! ఏవి ఏమనాలంటూ కొట్టుక చస్తుంటారు! రాజారావు మాస్టారు ఎంత బాగా చెప్తారు!" అంటూ వచ్చిస్తుంటుంది తరచూ.

రాజారావు తనదైన ఆ లెవెల్లో ఇటు రావుగారి కుటుంబంతోనూ, అటు కృష్ణమూర్తి కుటుంబంతోనూ "స్నేహం" మొదలెట్టాడు వచ్చి వచ్చిరాగానే... మాస్టారుగా. సాధారణంగా ఇటువంటి పల్లెల్లో బడి మాస్టారు, డాక్టర్లు, పూజారి పై వూరి వాళ్ళకి పల్లె ప్రజలు చాలా సాయాలు చెయ్యటం గౌరవంకొద్దీ. వచ్చిన్నట్లు ఊరుగాడు(?), భోజనం, గృహవసతి, వర్తకమూ, ఇలా ఏదో విధంగా వాళ్ళని ఆత్మీయంగా చూస్తుంటారు. అది పల్లె ప్రేమం, పల్లెల్లో విశ్వసించే మార్గ సేవకు(?) ప్రకృతం(?). అలాగే ఆయ రాజ్యలక్ష్మి, ఇటు సీత కూడా రాజారావుని తమ లోయుజ్బుల్లా(?) ఆదరించేవారు. పండగలకీ పబ్బాలకీ భోజనానికి పిలిచేవారు. కానీ రాజారావు రాజ్యలక్ష్మినీ, సీతమ్మనీ, తన మామా జీతంలోకి రాగానే తన 'పుస్తకాల' సాహిత్యాన్ని ఆ ప్రాంతంలో ప్రచురించటం మొదలెట్టి, తద్వారా గ్రామానికే పెద్ద కుటుంబాలా కొలంటే ఉన్న ఆ రెండు కుటుంబాల స్త్రీలనీ తన వలలోకి లాగి, కోటలో పాగా వేద్దామనుకున్నాడు.

రాజ్యలక్ష్మి పల్లెలో పుట్టి పెరిగి, పదోక్లాసు వరకూ చదువుకున్నది. తల్లిదండ్రులకి ఒక్కతే కూతురు. అన్నీ ఉంటున్నా, ఏది ఏయడానికి(?) లోటులేని కుటుంబం. కృష్ణమూర్తి ఇల్లరికపుటల్లుడుగా వచ్చి, స్థిరపడ్డాడు. ఆతగాడి సంస్కారం, సేవా భావంతో, ముందు భార్యకి ఏపాటి దుఃఖం అందని తీరులో మసలుకున్నాడు(?).

"రాజ్యం! మనిషి ఎలా పుట్టాడు? ఎలా ఎదిగాడు? అనే పుస్తకాలు చదువు కంటే!" మనిషి మనిషిగా ఏం చేశాడు? తనకే కాదు, ఇతరులకి? సాంఘిక పరంగా, సమాజపరంగా, సేవాపరంగా, కళాపరంగా, ఆధ్యాత్మికపరంగా, రాజకీయపరంగా తన చుట్టూ రా ఉన్న వాతావరణంలోని చీకటి, అజ్ఞానాన్ని పార ద్రోలేందుకు ఓ చిరుదివ్వె వెలిగించగలిగాడా? లేదా అనేది ముఖ్యమైన అంశం!

ఈ ఉన్నత ధ్యేయం మనంపాటిస్తే, మన ఆలోచనలకి మన బిడ్డలకి వచ్చే ఆదాయముంది! రాయన్నా, వాళ్ళ సమాజానికి మేలు చేయలేకున్నా కీడుచేసే మృగాలు, రాక్షసులుగా మాత్రం మారరు. నాకు నీ సహకారం ప్రోత్సాహం కావాలి!" అన్నాడు. రాజ్యలక్ష్మికి కృష్ణమూర్తిమాట వేదం! తనదైన గారాబం, కొంత మొండితనం ఉన్నా, కృష్ణమూర్తి అనురాగంతో నడుస్తోందామె. పక్కా మాటకు... తర్కించని చోట ఆత్మార్పణం ఉంది. తర్కించలేనిచోట అత్యంత విశ్వాసం ఉంది. తర్కం లేనిచోట అత్యంత ఆత్మ సంతృప్తి, ఆత్మానందం ఉన్నాయి. అవే ఉన్నాయి రాజ్యలక్ష్మిలో. వాళ్లకి ఒక పాప. పేరు 'స్నేహలత' అని పెట్టాడు కృష్ణమూర్తి. 'లత' అంటారు ముద్దుగా అందరూ. ప్రహ్లాదకంటే రెండేళ్ళు చిన్నది లత. ఆ రెండు కుటుంబాల మధ్యా అరమరలేని స్నేహం, ఈ పిల్లల ముద్దుమురిపాలు ఓ కారణం అయ్యాయి. రాజ్యలక్ష్మి రాజారావు ఆలోచనల్ని పసిగట్టింది. ఆ దాడి ఎలా ఎదుర్కోవాలో తోచలేదు మొదటామెకు. గట్టిగా కేకలు వేస్తే, పల్లెల్లో, పెద్ద కుటుంబాల మీద, ముఖ్యంగా ఆ కుటుంబాల ఆడవారి మీద, బురద చల్లడానికి సిద్ధంగా కొందరు సిద్ధంగా ఉంటారు. "ఆ! ఏముంది, ఏదో పిచ్చి, ఈవిడే ఆతగాడితో ఏదో ఉంటుంది. కృష్ణమూర్తి ఇల్లరికపుటల్లుడాయె! ఆయ పెళ్ళాన్ని, పెళ్ళాం ఆయన్ని సమర్థించే ఆర్థిక మాపుల్ని(?) ఎదిరించలేడాయె!" అంటూ ఆ అస్త్రం ఉద్దేశించి పరోక్షంగా రాజ్యలక్ష్మినే అల్లరిపాలు చేస్తారు. ఎటూ తోచక, భర్త కృష్ణమూర్తితో చెప్పిం దామె పరిష్కారం కూడించుకుని(?).

కృష్ణమూర్తి నవ్వి "నే మాట్లాడతాలే" అన్నాడు. మర్నాడు రాజారావుని భోజనానికి పిలిచాడు. భోజనాలయ్యాక కృష్ణమూర్తి సాహిత్య చర్చ మొదలెట్టాడు.

'మీరు చాలా పుస్తకాలు చదివారనుకుంటాను!' అన్నాడు. రాజారావు నవ్వుతున్నా "అవును" అన్నాడు వినయంగా. కొంపదీసి రాజ్యలక్ష్మి తానిచ్చిన పుస్తకాలని భర్తకు చూపించలేదు కదా? అనే అనుమానం కలిగిందాతనికి.

"మేమూ ఇంటర్! బి.ఏ చదివేరోజుల్లో తెగ చదివేవాళ్లం అలాంటి పుస్తకాలని. ఆ వయసులో ఏ యువకుడైనా ఆ పనే చేస్తాడనుకోండి. సెక్స్ పట్ల ఏదో కుతూహలం, వయసు గాలి అలా చదివిస్తుంది. కానీ అదే పనిగా ఎప్పుడూ అలాంటి నవలలు చదివాక విసుగొచ్చింది. ప్రపంచంలో సెక్స్ ఒక్కటే ప్రధాన ఆకర్షణ, అంశం అయి ఉంటే, మిగతా సృష్టి, పక్షులు, పశువులులానే మనిషికీ ముక్కు, చెవులు కళ్ళు, కాళ్ళు, జననాంగాలే కాక, అదనంగా మెదడు, మేధ అనేవి ఎందుకిచ్చాడో దేవుడు?" అనే ఆలోచన కలిగింది... ఆ రెండే మనిషిని పక్షులనుంచి, పశువులనుంచి వేరుచేస్తున్నాయని. ఆకలి, నిద్ర, మైథునం లాంటి కోరికలన్నీ ప్రతివానికీ ఉన్నాయి. మనిషికీ ఉన్నాయి. వాటికతీతమైన మెదడుతో మనిషి తనలోకి తాను చూసుకుని విశ్వాంతరాళం లోనికి చూడగల దివ్య దూరదృష్టిని సాధించుకోగలడని గ్రహించాను. ఆ తర్వాత ఎన్ని చక్కటి నవలలు, కావ్యాలు, సాహిత్యం ప్రపంచంలో సృష్టించిన మహోన్నతులు, రచయితలు, రచయిత్రులు అంతా, మనిషిలో అంతర్దృష్టినీ, దివ్యదృష్టినీ, దూరదృష్టినీ తమ రచనల ద్వారా అందించే మహోన్నత కృషి చేశారని, వారు ఋషితుల్యులని గ్రహించాను. ఆయా పుస్తకాల మహాసాగరంలో కొన్ని నీటి బిందువులుగా కొన్ని పుస్తకాలని నా అభిరుచి మేరకు మా హోం లైబ్రరీలో అమర్చుకున్నాను.

మా రాజ్యానికీ నా అభిరుచులు వంటబట్టాయి. ఆమె ఆలోచనా ధోరణి అదే. అందుకే మంచి పుస్తకాలు ఆమె చదివినా, నేను చదివినా, మాకొకటే ఆలోచనవస్తుంది.

ఓ గేదె ఓ దున్నపోతు, గేదె ముట్టు సమయం లో అవి చేసే హంగామా, ముట్టుక్కున్న(?) ఎవరో చూస్తున్నారని, ఏయన్నారని తెలియని వాటి స్థలం(?), ఓ ఆవు, ఓ ఆంబోతు, ఓ కోడిపెట్ట, కోడిపుంజు, పిల్లుల సంగమం మరీ ఘోరం, గాడిదల సరసం. [illegible] పాముల అంటు అవి తరతరాలుగా మారింది [illegible]. అలా ఉంటాయా పుస్తకాలు... చదువుతుంటే జుగుప్సకలుగుతుంది. మనిషిలో [illegible] మనం ఒక మాటద్వారా, ఒక చిరునవ్వుద్వారా, ఒక్క శారీరక కదలిక ద్వారా పరస్పరం తెలుసుకోగల ఆలోచనా జ్ఞానం భగవంతుడు మానవుడికి కల్పించాడు మెదడుద్వారా! ఈ పుస్తకాలు మనసు ని తినేసి, మళ్ళీ జంతు స్థాయికి మనిషిని దించి, మన పిల్లలకి [illegible] భావాలను, సృష్టిలు మాసిన(?) ప్రక్రియను తెలియచెప్పుకుంటా చేస్తాయి...

రోజా ఓ పుస్తకం ఓ సారి చదువుతూ నా దగ్గరున్నాడు(?). మీరూ గ్రాడ్యుయేట్ కదా? [illegible] చూడగానే సామాన్యం కాదు కదా? ఈ పుస్తకాల్లో [illegible] విత్తుతుంది. అర్థంచేసుకోండి... మీ [illegible] ఎంత పెరుగుతుందో చూడండి. రాజ్యం! మీ మాస్టారుగారిచ్చిన పుస్తకాలు... వారికి ఇచ్చెయ్. మన పుస్తకాలు చేస్తాను!" అన్నాడు.

రాజారావు కుర్చీలో నిలుచ్చుపోయాడు. మరు నిముషం పాటు. ఆ తర్వాత తనని తాను సంబాళించుకుని, కృష్ణమూర్తిగారిచ్చిన పుస్తకాలు తీసుక వెళ్ళిపోయాడు. మళ్లీ [illegible] రాలేదు. ఆ పుస్తకాలు [illegible] తన మెదడునందని గ్రహించి.

ఇక సీతమ్మ పద్ధతి వేరుగా ఉంది.

రావుగారికి విషయం చెప్పగానే "విధవను [illegible] ఇంత ఆలోచనేమిటో? సీతా? ఈ ప్రాంతంలో నా [illegible] మంచిపేరుకీ, [illegible] రాదు. రాజారావుని సింపుల్ గా ఇటు పంపించి, బుద్ధి చెప్పి, ఈ ఊరి నుంచి ట్రాన్స్‌ఫర్ వేయించేస్తాను. మొదట [illegible] ఎవరికి చెప్పినా నిముషంలోనే మన పేరు బయటకి రాకుండా రాజారావు [illegible] ట్రైంలో వేసేస్తాడు రెండోసారి నే చేస్తాను!" అన్నాడు నవ్వుతూ.

సీత అంగీకరించలేదా మరి.

మనిషిలో మార్పు తన్నుతో రాదు. మరింత ద్వేషం పెరిగేందుకే ఉపయోగపడతాయా దెబ్బలు.

పశువు, మనిషి చేతిలోని కర్రపుల్ల (అది ఎంత సన్నదైనా చిన్నదైనా) చూసి భయపడుతుంది. కట్టుబడుతుంది. 'హెయ్' అన్న అదిలింపుకు లొంగి ఉంటుంది. దాని మెదడు పొరలు తక్కువ దూరం.

మనిషి అలాకాదు. విశ్వాని పొరలు, స్మృతి పేటిక. గ్రహణ, ధారణ, ఆలోచనల పొరల లక్షణాలు. అవి మార్చటం దెబ్బలతో, క్రూరంతో, అదిలింపులతో కాదు. మానసికమైన మార్పుతేవాలి. రావాలి.

రాజారావుని పండగవేళ భోజనానికి పిలిచింది. భోజనాలు పూర్తయ్యాక... పురాణ శ్రవణంలా రామాయణ కావ్యం మీద చర్చమొదలెట్టింది. నారయ్య ప్రధాన శ్రోతగా ఉన్నాడు. "నా తమ్ముడితో ఈరోజు రామాయణం చర్చించాలని ఉంది!" అంది రావుగారితో.

"ఆల్‌రైట్! రామాయణ చర్చిస్తావో, రావణ సంహారం చర్చిస్తావో నాకెందుకు? కృష్ణమూర్తీ! నేను, ఈరోజు, ఈ గ్రామానికి పాఠశాల భవనానికి స్థలం ఇచ్చువేస్తున్న కేటాయించాలో ఓ పథకం వేసుకోవాలనుకున్నాం. ఉత్సాహవంతులైన గ్రామ యువకుల్ని పిలిపించి చర్చిస్తాం. శ్రమదానం, గవర్నమెంటు గ్రాంటు అంతా చర్చించి, ఓ సంవత్సరంలోగా, మాంచి భవనం మన గ్రామంలో వెలిసే ఏర్పాటుచేస్తాం. నా విరాళంగా నేను వెయ్యి రూపాయలిస్తున్నాను. కృష్ణమూర్తి ఐదువందలు... డబ్బివ్వలేని యువకులు శ్రమదానం చేస్తారు.... నీ తమ్ముడా...ఎవరూ? ఓహ్హో! రాజారావా? భేష్! ఈ ఒక్కటి చోటెడంత వాడికి అవకాశం! నాయనా! పాపమరీ! రాజారావ్!

మీ అక్క రామాయణం గురించి మాట్లాడటం మొదలెట్టిందీ అంటే, ఇక ఆపటం అంటూ ఉండదు. శ్రోతలంతా వెళ్లిపోయినా గమనించదు. ఆమె పిచ్చలా సాగే ఈ నారిగాడు మాత్రం, హనుమంతుడిలా కూర్చుని వింటుంటాడు.

ఈ రోజిక నీ పుణ్యం పరిపక్వమయింది. నే వెళ్తాను. రచ్చబండ దగ్గర నాకోసం గ్రామ పెద్దలూ, యువకులూ వేచి ఉంటారు!" అంటూ, ఓ జీతగాణ్ణి వెంటపెట్టుక వెళ్లిపోయాడు.

సీత మొదలెట్టింది. నారయ్య శ్రోతగా అక్కడే ఉన్నాడు.

"తమ్ముడూ!" అంది.

షాక్ తిన్నాడు రాజారావు. ఈ చర్చ కాతడు సిద్ధంగా లేడు. ఈ పిలుపుకాతడు సిద్ధమై లేడు. ఒకటే క్షణకాలం కంపించిపోయాడు.

"ఈ దేశం గాలిలో, నీటిలో, మట్టిలో, ధూళిలో, ఆకాశంలో, నీతి, నియమం నిక్షిప్తమై ఉన్నాయి యుగయుగాలుగా. ఈ దేశపు స్త్రీలో ఎక్కువ పాళ్లలో, పురుషులలో అవసరమైన పాళ్లలో సంస్కార రూపంలో కలిసి కరిగిపోయాయి. నాస్తికుడైనా, సామాన్యుడైనా పురుషుడు బయటి ప్రపంచంలో మెలగాలి. బయటి ప్రపంచపు శక్తులు, సంపదలు, వృత్తి, ప్రవృత్తి పరమైన పొత్తులు, అతనికి తప్పవని. అందేత నీతి నియమాలని అతగాడు తనదైన పురుషత్వపు గాంభీర్యంతో, తనదైన జీవితపు విధానంతో, ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిస్థితులతో కలిపి పండిస్తుంటాడు. అనుసరిస్తాడు. ఆచరిస్తాడు. అందేత ఒక్కోసారి మగవాడు తప్పనిసరిగా నీతిబాహ్యుడూ, నియమోల్లంఘన చేసినవాడూ అవుతాడు. లేదా నీతి, నియమం పేరుతో అయినవారికి, పరాయివారికి, కొన్ని అవకాశాలు వేయవలసి వస్తుంది.

ఈ దేశపు స్త్రీ అలాకాదు. భర్త సాన్నిధ్యం కోసం రాజ్యాన్ని, రాజ్యభోగాల్ని తృణప్రాయంగా ఎంచిన సీత పాతివ్రత్యం, యమలోకమని పిలిచే మారుతిరాం పిలిచినయ ప్రమాదకర ప్రదేశానికి భర్త ప్రాణంకోసం మూఢ ఆత్మ విశ్వాసంతో నడిచిన సావిత్రి ధైర్యం, ఒక స్త్రీ వ్యామోహపడుడు తన ప్రతిబింబాన్ని అద్దంలో చూసి, తనని సీతంగా వాంఛిస్తున్నాడని తెలిసి, తన శరీరపు జాడిద చెప్పు, ఆ నీచుడికి మరేమీ దక్కరాదనుకుని, వేలాది స్త్రీలతో సహా దహనం చేసుకున్న ఓ పద్మిని వజ్ర సంకల్పం... ఇవన్నీ ఈ దేశపు స్త్రీలో అణువణువులో జీర్ణించుకుపోయిన సంస్కార బీజాలు...

ఒక చిన్న ప్రలోభం. ఒక మహారాజా కోట, ఒక మహారాజా హాయుదు, ఒక మహారాజా భార్య అయిన సీత... ఒక బంగారు మచ్చల జింకను చూసి, భర్తమోహాన్ని తాత్కాలికంగా తనంత తానుగా కోరింది. ప్రలోభంతో ఆ ప్రలోభం ఆమెను రావణుడి బలాత్కారపు స్పర్శకు, కామ వాంఛ నిండిన చూపులకూ, ఆ తాలూకు బాధాల్లాటి మాటలకూ గురిచేసింది.. ఆ తర్వాత, ఆమె రావణుడి ఐశ్వర్యాన్ని, ప్రగల్భాలను తృణప్రాయంగా ఎంచింది. దృఢ సంకల్పంతో ప్రలోభ రహిత హృదయంతో రామసాన్నిధ్యం కోరి సాధించింది....

సగటు స్త్రీ... కేవలం సెక్సు పుస్తకాలకు ఆకర్షితురాలు కాదీ దేశంలో... తన చదువు, తన కుటుంబ చదువు, తనని కన్నవారి, కట్టుకున్నవారి చదువు... తన భద్రత, తన రక్షణ... ఇవన్నీ ఆలోచించుకుంటుంది స్థిమితంగా. ఆ స్థిమితంలేని ఒకానొక స్త్రీ మాత్రమే, ఇలాటి పిచ్చి అక్షరాలను లొంగుతుంది. కాలుజారుతుంది. ఇది మొల్ల రామాయణం. లేదన్న సద్భావంతో తేలుస్తెంగా చెప్పిందా నమ్మతి. ఈరోజు ఇది చదువు. ఇది పూర్తయ్యాక, వాల్మీకి రామాయణం తెలుగు అనువాదం ఇస్తాను... యుగయుగాలుగా చెదరని స్త్రీత్వ అది. ఓ జాతి జాతికే సంస్కారాన్ని బోధించిన కావ్యం అది. మానవజాతికి మార్గనిర్దేశం చేసిన విలక్షణమైన కథ అది... మళ్ళీ తెలుగు మెయిన్‌గా ఓసారి తీసుకున్నావట కదా బి.ఎ.లో? పద్యాలు బాగా అర్థమవుతాయి. మొల్ల రామాయణం, రంగనాథ రామాయణం, భాస్కర రామాయణం... ఇలా ఎన్నో ఉన్నాయి... అందరు కవుల్ని అంతలా ప్రభావితుల్ని చేసిన ఆ రామాయణం చదివి ఆలోచించు. నువ్వు నీ ఈ సెక్సు పుస్తకాలు ఎంత హేయమైనవో... ఎంత మకిలిమైనవో బోధపడుతుంది. తేనెను తాగటానికి ఇష్టపడతాడు మనిషి. మురికి రసం తాగుతాడా? అలాగే ఇదీనూ.

నువ్విచ్చిన పుస్తకాలు నేనసలు చూడలేదు. చదవలేదు. కారణం అనవసరంగా కాలాన్ని ఆనాటి పిచ్చి పుస్తకాలు చదవటంలో నేను వృథా చెయ్యటానికి ఇష్టపడను. ఆ బదులుగా, ఆ 'నేడు' భాషలింటాను. ఆ పద్యం భాష గురించి ఆలోచిస్తాను. ఈ చెట్ల రంగురంగుల పువ్వులలో తాదాత్మ్యం చెందటంలో నాకెంతో హాయి ఉంది. మిగతా వేళల్లో మీ బావగారి పనుల్లో, ఇంటి పనుల్లో, పిల్లాడి పని ఉండనే ఉంది!" అంది అంగాడి పుస్తకాలు తిరిగి ఇస్తూ.

రాజారావు అవాక్కయిపోయాడు. ఒకానొక అగ్నిశిఖను ఆదాయిగా ముట్టుకోబోయి, ఆ సెగకు చేతులు కమిలిన అనుభూతి కలిగింది. ఒకానొక మంచుశిఖరం మీద హఠాత్తుగా పడి, ఆ శీతలతకు శరీరం గడ్డగట్టుకు పోయినట్లయ్యింది. ఒకానొక దివ్య ఝరీ ప్రవాహవేగంలో, ఉక్కిరిబిక్కిరై కొట్టుకుపోతున్నట్లనిపించింది. పిచ్చిలా... ఏదో మేడిపోయి మెదడు గుదికొయ్య తగిలించుకున్న దొంగమనసులా... అతగాడు బయటకు జారుకున్నాడు.

ఇక ఇక్కడ తన ఆటలు సాగవని తెలిసిన రాజారావు ఆ పరికే సహజలాటి అమ్మాయిల్ని తన వలలో వేసుకుని ఉన్నాడు. వాటిమాటలు ప్రణయాలు తప్పకావనే పరిస్థితికి వాళ్లని తెచ్చాడు.

ఆ కుటుంబాల వారిది గమనించి లోలోపల నెత్తినోరూ బాదుకున్నారు. ఆడ పిల్లల్ని అత్తారిళ్లకు పంపకంపెట్టారు. కొందరాడ పిల్లల కాపురాలు ఒడ్డుతై పోయాయి. మరి కొందరు పిచ్చెక్కులగారు. రాజారావుకి అసమయాయుడుగా మారారు కొందరు బస్తీలో "చదువు కొంటున్న' పల్లెటూరి యువకులు. వాళ్లకు రాజారావు సిద్ధాంతం గొప్పగా నచ్చింది. పుల్లమ్మలోని నమ్రతల్ని తట్టి లేపింది రాజారావు అయితే, ఓ మోతుబరి రైతు కొడుకు, ఆమెను ఆమె జీవన పరిధి నుండి, దాంపత్య పరిధి నుండి, నైతిక పరిధి నుండి అవతలికి లాగించి, తనవెంట ఓ దూరపు బస్తీకి లేవదీసుకుపోయాడు.

"పుల్లమ్మ లేచిపోయింది ఫలానా మోతుబరి రైతు కొడుకు రామేశంతో" అనే వార్త ఊరూ విన్న పూర్వకిలగాంటోబాటు ఆ ప్రాంతమంతా వ్యాపించింది. ఓ రోజు ఊరూ తెంతెల వాడుతున్న నమయంలో!

వారం పదిరోజులు ఆ పన్రాడి కోసం వాళ్ల బంధువులంతా రహస్యంగా వెదకటానికి వెళ్తారు.

నారయ్య గుండెల్లో, విశ్వాసఘాతుకమైన మనసమేదో, తనని పెంచిపోషించిన నమ్మకండి లాటి కాపరిని వాడియైన కొమ్ముతో పొడిచి, గుండెను చీల్చి వేసినట్లు అనుభూతి కలిగింది.

సీతమ్మ, రావుగారు, రాజ్యలక్ష్మి, కృష్ణమూర్తి అంతా ఈ పరిణామాన్ని ఊహిస్తున్న వారేగాని, బొత్తిగా ఇలా జరిగి తీరుతుందనుకోలేదు. అందరికందరూ దిగ్భ్రాంతి పొంది, నారయ్యనెలా ఓదార్చాలో, ఎలా ఓదార్చాలో బోధపడక, మౌనంగా ఉండిపోయారు. సుమారు నెలతర్వాత రామేశం తిరిగి వచ్చాడు. బంధువులతగాడికి నేర్పిన మేరకు "పుల్లమ్మా? ఆమె సంగతి నాకేం తెలుసు?" అన్నాడు అమాయకత్వం నటిస్తూ. ఆ వెంటనే రామేశానికి వాళ్ల బంధువులమ్మాయితో లక్ష రూపాయల విలువచేసే పొలం కట్నంగా ఇచ్చి వైభవంగా పెళ్లి చేశారు వాళ్ళ పెద్దలు తమ పుత్రరాడి అమాయకత్వాన్ని, తమ అంతస్తునూ బుజాపు చేస్తూ.

ఏమ్మా మొహమ్మా తెలియని ఒకానొక బ్రహ్మాండమైన సిటీలో ఓ మూల చిన్న లాడ్జిలో రామేశం చేత వదిలివేయబడి, అంటిపెట్టిన పది తులాల బంగారం రామేశమే ఖర్చు పెట్టుకోగా తను దగా పడిందని తెలిసిన పుల్లమ్మ ఏమైందో, ఎటు పోయిందో ఎవరికీ తెలియదు. ఊబిలో కూరుకుపోయిన ఆశపోతు పసరంలా ఆమె... ఎక్కడ ఎలా ఏమయ్యిందో ఎవరూ పట్టించుకోలేదు!

• • •

నారయ్యకు ఏడోఏడు జరుగుతుండగా, ఓ రోజు ఓ విచిత్రమైన సంఘటన జరిగింది. అది అప్పట్లో నారయ్యకూ, నారయ్య తండ్రి లక్ష్మయ్యకూ తప్ప మరొక్కరికి తెలియదు.

నారయ్య ఏటి కవతలగా ఉన్న దేవుడి కొండ తప్పుల దగ్గరగా గొర్రెల్ని మేపుకు తోలి, వాటి పిల్లన గ్రోవితో పిచ్చిరాగాలు పలికిస్తున్నాడు వాడిష్ట ప్రకారం. అలా పలికిస్తూ పలికిస్తూనే ఎప్పుడో, బాగా కొండపైకి వెళ్ళి, ఓ చదరపు బండమీద పడుకుని నిద్రపోయాడు.

నారయ్య తండ్రి లక్ష్మయ్య ఏటి ఒడ్డున కూర్చుని, రఘుపతిగారి కోడెలను అద్దం బిళ్లం తరిపట్టెదయ పడుతున్నాడు. మట్టూరా ఏటి

ఒక్కొక తుంగ నిలువుగా పెరిగిన పచ్చగడ్డి, రకరకాల ఆకులూ మేస్తూ రంకెలేస్తున్నాయి. కోడెం కొమ్ములూ, మెడుటికీ, మెడగజ్జెలు, అద్దం బిళ్లలు అందంగా పొదుగుతూ, జనపనార, ఎర్ర, ఆకుపచ్చ పూలు దారాలు పేనుతూ అమర్చి, అందాలు పుట్టడంలో ఆ ప్రాంతంలో లక్ష్మయ్యను మించినవారూ లేరు. దూర ప్రాంతాల నుంచి ఎందరో మోతుబరి రైతులు తమతమ వెంట కోడెగిత్తలెన్నుంటూ, సంపుల్లాటి కోడెలను, లేగ దూడలనూ నడుము లెక్కని చిక్కం కట్టేయ, కొమ్ముల సందుల, మెడ పట్టేలు అల్లించుకోవడానికి ప్రత్యేకం లక్ష్మయ్య దగ్గరికి తమ మనుషుల్ని పంపుతారు. కావలసిన జనపనార, పూలు, గజ్జెలు, అద్దాలు తెచ్చి ఇచ్చి చెబుతారు లక్ష్మయ్య. అవి కొనిచ్చి వెళతారు. షుమారు వారంరోజులలో తిరిగి సమయంలో అవి అల్లి సిద్ధంచేస్తాడు లక్ష్మయ్య. వాళ్ల ఇచ్చినదానితో 'మారే'గా తీసుకోడు. అదో గొప్ప కళ. అదో గొప్ప వరం. అందరికీ వస్తుందా? దేవుడిచ్చిన వరం. దాన్ని డబ్బుకు వెలకట్టడమేమిటి? పచ్చని పడుచుకి బంగారు నగలు ఎలాగ అందాన్నిస్తాయో, పచ్చని మేలుజాతి కోడెకు ఈ అద్దాల బిళ్లు గజ్జెలు, పూలదారాలు, జనపనారతో కూర్చిన అలంకారం ఎంతో అందాన్నిస్తాయి. నోరు లేని ఆ పశువుల బహుశా మనసులో మురిసిపోతుంది. అలా అనుకుంటాడు లక్ష్మయ్య. ఆ మాటలే చెబుతాడు తన మోటు భాషలో. అయితే ఆతనాడి ఆ పనితనపు ఉద్ధుల కళకు తమ పంతు బహుమతిగా, ఋణం కొంత తీర్చుకున్నట్లుగా, ఆ మోతుబరులు, ఏటా వచ్చే భోగి, సంక్రాంతి నాడు, కనుమ పండుగ ముఖ్యంగా పశువులకోసం చేసే పండుగ కనుక 'కనుమ'నాడు లక్ష్మయ్యను పిలిచి పండుగ పిండివంటలతో భోజనం పెట్టి, కొత్త పంచల చాపు ఇస్తుంటారు. పనిలో పనిగా తల్లి లేని వారలక్ష్మికూ గౌనూ, పొక్కా పట్టిస్తారు కొత్తగా. లక్ష్మయ్య ఇల్లు కట్టుకోవాలనుకున్నప్పుడు పచ్చగా మిలిచిన కొండరాళ్ళు ఒకరిద్దరు, దేవంత దూరాలు మరికొందరిచ్చారు. వాసాయిగా అమర్చిన 'పేప' కొమ్మలొకరు ఉచితంగా తెచ్చి తోలారు. ఇలా తమలో ఒక్కడిగా లక్ష్మయ్యను చేసుకుని ఋణం తీర్చుకొనేవారు.

(పిల్లలున్నోళ్ళ పడుచుపాపేమనకి వారలక్ష్మికి ఈ 'పెద్ద' పేరుంచారు లక్ష్మయ్య).

అలోచనలో లక్ష్మయ్య మనిలో నిమగ్నమైపోయాడు. పొద్దు వాగా నడినెత్తిమీద కొచ్చింది. నారిగాడు పడుచుని పుట్టుబంత, సీతాకాంతు ఎండే ఎయినా, బంత పరుగు మరుమ్మంపెనేలా కాలింది. నారయ్యకు తప్పని మెలుకువ వచ్చింది. "ఎరే! మధ్యాహ్నం అయ్యిందే! అయ్యి నా కోసం ఎదురుచూస్తున్నాడో గాదాల అన్నాడికి!" అనుకుంటూనే, ఏపరీతమైన దాహం అనిపించడంతో, కొండ మయిపు తిరిగి, దాయిగా, రహస్యంగా వున్న ఓ "దొన" (జలాశయం) దగ్గరకు పెద్దిగా వెళ్లాడు. అలాటి 'దొనలు' ఆ కొండలో చాలా వున్నాయి. అయితే కొండవాళ్లలోని మొలుకువ పచ్చిన పెద్ద పెద్ద చెట్ల కొమ్మలు ఆ బండల తెంచిబంటా వాటి పుంటాయి. ఆ బండల నడుమ ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన జలాశయం, ఆ గుబురు చెట్ల కొమ్మలలో ఎవరికీ కనిపించదు. ఇలాటి వాటినే "దొంగ దొనలు" అంటారు పల్లె ప్రజలు కొండలతో బాగా పరిచయమున్నవారికే, పశువుల కాపరులకూ తెలుస్తాయి ఇలాంటివి. దొంగలు కొందరూ, "దొంగదొన" నాని కొందరు, కొండగుహల్లో దాక్కొని ఇలాంటి దొనల వస్తారు మంచినీటికి.

నారిగాడు చాల్నెళ్లు దొనల్ని గుర్తుంచుకున్నాడిలాంటి వాటిని గొర్రెల్ని, మేకల్ని మేపుతూ ఎలాగో కనిపెట్టేశా.

ఎర్రమట్టి పూర్తిగా నదరని ఆ పిల్లాడి కళ్లకు, దొంగ దొనలో ఏదో వింత జంతువు ఎంగి నీళ్లు తాగుతున్నట్లు తోచింది మొదట. కాని పసరమైతే దొనల్లోకి ఎత్తి తాగుతుందా? అని ఆశ్చర్యపోయాడు. బాగా కళ్లనులుముకుని చూశాడు. మొదుగుపడ్డాడు ఒక్కసారిగా.

మోకాళ్ల కింది వరకూ పెరిగిన జుట్టు జడలు కట్టి వేళ్లాడుతోంది. సూర్యకాంతిలో కనిపిస్తోంది బంగారు రంగు దేహచ్ఛాయతో, మిసాలు గడ్డమూ పెరిగిపోయి, మూరెడు గడ్డంతో, గాలిలో ఎగిరిపోయేలా వున్న మువ్వలాంటి శరీరంతోవున్న ఓ దిగంబరుడు దోసిలితో నీళ్లు తాగి, పైకి లేచాడు. పుంజుకుంటున్న నారిగాడు "బాబోయ్! ఎవరా ఎవ? ఎవడివి?" అన్నాడు బెదిరిపోతూ దడపడుతూ.

పదునైన నారయ్యకేసి చూశాడా వింత పసరం లాంటి మనిషి! మరో లోకాలు చెందినట్టున్న ఆ చూపులు... ఆ తేనె కళ్లలో నుంచి... ఒక్కసారిగా... క్షణమే... ఏకరంగా వారిగాడికేసి చూశాయి... ఆ గుబురు మీసాల గడ్డంలో కలిసిపోయిన నోరు... పెదవులు విచ్చిపోయినట్లు చిరునవ్వు నవ్వాయి...

"మడిసివేనా నువ్వు? పసరానివేమోనని..." దాన్ని చాలాక్షణంతో కాస్తంత ధైర్యం కూడదీసుకున్నాడు. వాళ్ల పుణ్యాలచెప్పలి చేస్తూ, వాడెవడా అనుమాని పొందని పూలం పరిమళం... దిక్కు దిశ మొకం ఆ దిగంబరునివైపు నుంచి వున్నట్లుంది మడి గాలిలా ఆవరించింది ఆ ప్రాంతమంతా! "ఏంటి? ఏలో నుంచే? ఈ వాసనా?" అన్నాడు నారి ఆశ్చర్యం చెక్కి చూశాడు.

ఆ దిగంబరుడు మళ్లీ చిరునవ్వు నవ్వాడు. ఆ దివ్యపరిమళంతోబాటు ఆయన ఎర్ర తామర పూలలాంటి పాదాల గాలికేసి పూసిన్నట్లు అనిపించింది నారిగాడికి... మరోక్షణం మెరుపు మెరిసినట్టి కళ్లు మిరుమిట్లుగొలిపి, భయంతో, కళ్లు రెండూ తన వెళ్లవేళ్లతో గట్టిగా మూసేసుకున్నాడు వాడు. ఓ నిముషం తర్వాత కళ్లు తెరచి చూసేసరికి ఎవరూ లేరు! దొనమీదికి చిక్కగా వాలిన చెట్టుకొమ్మల నీడలో దొనలోని నీళ్ల వల్లనా, అక్కడక్కడా ఆకులమాటు నుంచి పడుతున్న సూర్యకిరణాలు మెరుస్తున్నాయి... మెరుస్తున్నాయి ప్రకృతి అంతా నిశ్శబ్దంగా వుంది.

నారిగాడు దిగ్భ్రమ చెందాడు. తను భ్రమపడ్డాడా? వింత పసరంలాంటి మడిసిని చూశాడా? కంగారుపడడానికి తను ఎర్రలో లేడి ఇక్కడి దాకా నడిచే వచ్చాడే! తనలో లోలోపం ఆ 'కొత్తవాసన' ఇంకా వుంది. ఆ మడిసి నీళ్లుతాగి, తన మాటలను గిరుక్కున వెనుదిరగడంలో, ఆయన నీళ్లలోకి పడిన జడలు... తడిసి దోసిళ్ల విదుల్చుకోవడంలోనూ పడిన నీటి తుంపరలు ఇంకా... ఇంకా ఈ వల్లరాళ్ళమీద మెరుస్తూనే వున్నాయి... ఆమె దూరాన ప్రకృతి నుంచి పొంగిందే పైన పుట్టి తుడిచి లేదంటా? ఏదిపెట్టి

ఆయన పాదాలు తనకళ్లముందు వరుసగా వచ్చాయి.. ఓవాయనో... తనలోటి పసుంకాపరి పిల్లగాళ్ల చెప్పేతర్లోని చెయ్యరా? భూతమా? తన అయ్యచెప్పే దేవుడికథల్లోని దేవుడా? భయంతో ముచ్చెమటలు పోసిన నారిగాడు కొండ దద్దరిల్లేలా "ఓరయ్యో!" అని కేక పెట్టాడు. అది కొండ కేకే అయ్యింది. కేకతోబాటు పరుగు తీశాడు. ఆ సరికే, ఆ కేక, అప్పడే అద్దాల గజ్జెల పట్టెడ పూర్తి చేసి, అటుకు తీర్చుకుంటూ చేరిపోల్చ చెయ్యి చెయ్యుపుని ఎదురుచూస్తున్న లక్ష్మయ్య గుండెల్లో ప్రతిధ్వనించింది. కొడుకు గొంతు అది! తల్లీ, తండ్రీ తనే అయి సాకడంవల్ల, వాడు ఎవరో పక్క తడిపినప్పుడు ఆ గుడ్డ తీసి, మరోగుడ్డ వేసి పడుకోబెట్టినట్టు, వాడి కడుపులో ఆకలి తన కడుపులో వేసుంటే, గుండెల్లో రక్తనాళాలకే తెలిసినట్లు, ఆ కేక... ఆ కేక... పిల్లాడు భయంతో పెట్టిన పెనికేకగా పోల్చుకున్నాడు. ఏది ఆపద ఇట్టుని పూర్వజన్మలలో ఎక్కడి అడవిలోకి వస్తాయి పరులు... దేవుడికొండలో ఎక్కడా, ఎప్పుడా ఎవరను చూపినట్లు ఎవరూ చెప్పలేదిక్కడా! అది దేవుడికొండ ప్రత్యేకతంటారు పెద్దలు. ఏమిగుబంటి వచ్చిందా? ముల్లపంది వచ్చిందా? పెద్దాడు మొహం తిరిగి నోరుపడిపోలేదు గదా? "ధూల్! ధూల్... మెరమెచ్చిందా! దేవొస్తుందా నాయనా!" అంటూ... లక్ష్మయ్య ఎంత వేగంగా పిల్లాడి పిలుపుకు అభిముఖంగా పరుగెత్తాడో, ఆ సమయంలో ఏ 'కాంతివేగం' లెక్కల శాస్త్రజ్ఞులూ లెక్కవాక్కలేరేమో!

కొండ మలుపులో పిల్లవాడూ, తండ్రీ ఒకరొకరు చూసుకున్నారు. "ఏందిరా నాయనా!" అన్నాడు లక్ష్మయ్య, వాడి ఉచ్చ్వాస నిశ్వాసాలు తన గుండెల్లో ప్రతిధ్వనిస్తుంటే, తనచుట్టిన ఆయాసాన్ని ఆణచుకుంటూ పరిగెడు భయపడ్డాడే గాని, ప్రాణభయం వాడికెలాంటి లేదని ఆనందంతో కన్నీళ్లు కమ్ముకురాగా.

మళ్లీ "ఏందిరా నాయనా?" అన్నాడు లక్ష్మయ్య పిల్లాడి ఒళ్లంతా నిమిరుగా, భయం పోయేలా నిమురుతూ.

"నీళ్ల తాగుదామని కొండ మలుపు దొంగ దొన కాడికెళ్లానే అయ్యా! అడ... అడ... "భూత"మంటి, "ఇదం పసరం"లాంటి మడిసి నీళ్లంచి మోయుమయ్యాడయ్యా! ఎంత మంచి వాసనొచ్చిందా మడిసికాడ! నా కళ్లముందే అంతెత్తున ఎగిరినట్టు మాయమయ్యాడయ్యా! మెరుపులాటిందిందయ్యా! భయమేసిల్లా కళ్లు మూసుకున్నానో లేదో అది మాయమైపోయిందయ్యా! ఒంటిమీద గుడ్డ పేంక లేదయ్యా!" నారిగాడు గబగబ చెబుతూ ఆయాసపడ్డాడు.

లక్ష్మయ్య ఆలోచనలో పడ్డాడు క్షణకాలం. భూతంలాంటి... ఇదం పసరం లాంటి... ఎంచి వాసనొచ్చి... ఒంటిమీద గుడ్డ పోసల్లేని... "పిల్లాడి మాటలు విచిత్రంగానూ వున్నాయి... కానీ... కానీ దేవుడికొండ ఈ నాటిది కాదు. దీనిమీద ఋషులూ, దేవతలూ, దేవుళ్లు అదృశ్యంగా తిరుగాడుతుంటారని తరతరాలుగా వాడుక వుంది. అందుకే పూర్వఋషులు ఈ కొండను లేవనీ, దేవుడిలా అంతర్ధానమౌతాడనే ఓ కథ ప్రచారంలో వుంది తరతరాలుగా...

తండ్రి తన మాటలు నమ్మడం లేదేమోననిపించింది నారిగాడికి.

"నిజంగానయ్యా! నీ మీద ఒట్టు... నా మీద ఒట్టు... దేవుడి కొండమీద ఒట్టు... గొర్రె పిల్లల మీదొట్టు... మేక పిల్లల మీదొట్టు, పసరాల మీదొట్టు..." వాడు ఇట్లా వరసలో పడ్డాడు.

లక్ష్మయ్య పిల్లాణ్ణి వారిస్తూ "ఒద్దురా! ఒట్లద్దురా నాయనా! యూడ కనిపించిందో, చూపెట్టావు గానీ రా!" అన్నాడు "పరవాసరం" లాంటి కోలో, అదాయినా ఎయ్యుకుంటో కాపట్టునేమో, అడుగుజాడలు తెలుస్తాయని... నారిగాడు ఉత్సాహంగా దారితీశాడు.

ఇద్దరూ ఆ దొంగ దొన దగ్గరకొచ్చారు. దొనలోకి దిగేదారిలో, పిల్లాడు చెప్పినట్లే అడుగుజాడలున్నాయి కీతాకాలం కావున అక్కడ తడి ఇసుకపున్న... పూర్తిగా ఎండదు గనుక...

"ఇదుగో నా పిల్లంగోలి! భయపడి, జారి పడిందేమో నేజూడలేదు... ఈడే... ఈడే! సరి



రాధా సేత్

మీకు తెలుసో లేదో... ప్రముఖ టీవీ తార మోడల్ రాధాసేథీ ఓ పెద్ద బర్ద కిస్టు!... ఈ సంగతి ఎవరో చెప్పింది కాదు. తనే సేథీ స్వయంగా చెప్పింది. ఒక ఇంట ర్వ్యూలో. తెరపై ఆక్టివ్‌గా, శ్రద్ధగా కన్పడే సేథీ వాస్తవంలో లేజీ అంటే ఎవరికైనా ఆశ్చర్యమే మరి...!!

అంతేగాదు, తనూ అందరిలాంటి దాన్నేనని, విపరీతంగా వాగేయడం, తనొక లోటస్ ఈటర్‌నని సేథీ ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పింది. దీనికితోడు సేథీకి డ్రైవింగ్ అంటే మహా చెడ్డ ప్రీతి! మామూలు సాఫీ డ్రైవింగ్ అయితే ఏ గొడవా ఉండదు. కానీ, యమస్పీడ్‌గా నడపాలన్నది ఆమె ఇచ్ఛ! అమెరికాలో రేసు డ్రైవింగ్‌లోనూ పాల్గొందట! అయినా ఇంకా ఆ తృష్ణ తీరలేదు! ప్రయాణాలన్నా కూడా ఆమెకు చాలా ఇష్టం! ఒకసారి ఏకంగా మోటర్ సైకిల్‌పై లండన్ నుంచి మ్యూనిచ్ వరకూ వెళ్ళొచ్చింది!!

రాధ చూడటానికి కలువపూవులా ఉన్నా గుండె గట్టిదే. ధైర్యానికి కొదువ లేదు. రోడ్డుమీద ఒంటరిగా నడిచి వెళ్తున్నప్పుడు ఓ దొంగ వచ్చి మిమ్మల్ని దోచుకోబోతే ఏంచేస్తారో...!? అన్న ప్రశ్నకుధైర్యంగానే జవాబిచ్చింది.

గ్గా ఈడే ఆ మడిసి కనిపించింది. ఇగో... బండల మీద ఆయన జడల నీల్లింకా ఎండిపోలేదు!'' అన్నాడువాడు. పిల్లనగోవికంటిన దుమ్ము దులుపుకుంటూ. దొనవాలులో మంచి పైకి... ఎగువకు బొట్లుబొట్లుగా జారిన నీటి తుంపరలు వల్ల రాళ్ల మీద ఇంకా మెరుస్తున్నాయి... పెద్దపెద్ద మనిషి పాదాల గుర్తులూ వున్నాయి తడిమన్ను మీద...

లక్ష్మయ్యకు వెన్ను పొడుగుతా పులకరింత లాంటిది కలిగింది. నారిగాడు చెబుతున్న 'మంచి వాస

నేదో'' ఆ పరిసరాల్నింకా మృదువుగా స్పృశిస్తూనే వుంది గాలిలేని ఆ మిట్ట మధ్యాహ్నం వేళా!

ఒక్కసారిగా నారయ్యను వాటేసుకున్నాడు.

"ఒరే నాయనా! ఎంత పున్నెం చేసుకున్నావురా! తండ్రీ ఆయన "నసరం గాదురా నాయనా!" రుషీశ్వరుడు కనిపించాడురా నీకు! రుషులురా నాయనా వాళ్లు! అబ్బో! అంత పొడుగు జడలున్నావు... ఏ వెయ్యేళ్ల నుంచి తపస్సు జేత్తుంటాడో ఈడ...'' మాపులక్కనిపింపరురా వాళ్లు! ఎంతో పున్నెం చేసుకోవాల వాళ్లని సూడాలంటే! నీక్కనిపించాడీ రోజు... "ఆల్లాకాశంలో'' గుహల్లో వుంటారు. ఎప్పుడో వత్తారిట్టా నీల్లకి! మా జేజి. నాయన! జేజి నాయన సూశాడంట ఓసారి ఒరుసిని! ఆ మానుభావుడు దీవిచ్చాడట. మా జేజి నయన జేజి నాయన కందుకే, పండితులు మట్టాడే "బాస" ఒచ్చేసినాదట, తెల్లారే తలికి!

ఇది దేవతా కొండరాబిడ్డా! రుసులూ, "మానుభావులూ," దేవతలూ వుంటారీడ. ఎప్పుడేనా అట్టాటి రుసి కనిపిస్తే... అరవమాక... భయపడమాక... సాగిలపడి మొక్కు... "సామీ! నేన్నీబిడ్డను... దీవించు...'' అహో... అళ్లు దీవిత్తారు. అళ్లు దీవిస్తే 'మోచ్చం' వస్తాది అన్నాడు సంతోషంగా.

నారిగాడికీ సంతోషం కలిగింది తండ్రి మాటలతో, తనకు 'ఋషి' కనిపించాడు. ఈసారి కనిపిస్తే ఆయన చెప్పినట్టే చేయాలి అని నిశ్చయించుకున్నాడు.

లక్ష్మయ్య ఆ అడుగుజాడల మీద సాష్టాంగంగా పడ్డాడు. పిల్లాడి చేత సాష్టాంగపడేలా చేశాడు. ఆ నీళ్ల చుక్కలు రాలిపడిన చోట చేతితో అద్దుకుని, మరో చేత్తో దొనలోని నీళ్లు తీసి ఆ చేతిలో పోసుకుని, పిల్లాడికి తీర్థంలా తాగించి, తానూ తాగాడు. నెత్తిమీద చల్లి, తానూ చల్లుకున్నాడు. "అబ్బో! పున్నెపురుషులు అడుగుపెట్టిన నేలైనా... మహాపున్నెమైందిరా నాయనా! ఎవరికేనా చెప్పేవు! చెప్పమాక!'' అన్నాడు చివరిసారిగా హెచ్చరిస్తూ.

నారిగాడికెంతో విచిత్రంగా వుంది. ఏదో గొప్ప అనుభూతిగా వుంది. ఆ రహస్యం తన గుప్పెటంత ఎదలో పదిలంగా దాచుకున్నారు. లక్ష్మయ్య రోజంతా వాడికి తాను చూచిన, విన్న, వీధి భగవత పురాణ గాథల్నీ చెప్పాడు. 'ఇరణ్య కశిపుడు పహ్లాదుడు'' నారదముని, వాల్మీకి మహారుషి, వ్యాస మహారుషి...నరసింహావతారం, వామనావతారం బలిచక్క

రవర్తి... ఇలా ఎన్నో కథలు చెప్పాడు. రాముల వారు సీతమ్మ తల్లి, హనుమంతుల వారు లంక కాల్చటం లాంటివన్నీ చెప్పాడు. తన జేజినాయన జేజినాయన అందరూ వారసత్వంగా చెప్పకొచ్చిన రుసుల' కథలు చెప్పాడు. "ఏదో మహాద్భుత దీవెన నీ కొస్తుందిరా నాయనా! అన్నట్లు చెప్పాడు కొడుక్కి.

ఆ నాటి నుంచీ నారయ్య వయస్సు పెరుగుతున్నా, ఏ రోజుకారోజు గొర్రెలు, మేకలు, బర్రెలు, ఆవులు, కోడెలు, ఎద్దులు, ఇలా నేటిని మేపటానికి తోలుకెళ్లినా, ఏటిగట్టున వాటిని మేపుకు తోలి, కొండంతా వెర్రివాడిలా తిరిగేవాడు సవ్వడి చేయకుండా, వాడి ఎదసిందుగా, వూహాల నిండుగా, ఋషీశ్వరులు... మహాతపో నిధులు, వాల్మీకి, వ్యాసుడు, శుకుడు, నారదుడు, తుంబురుడు... పెద్దపెద్ద గడ్డాలతో, జటాజూటాలతో, చేతిలో దండక మండలాలతో... రుద్రాక్ష మాలలతో అభయ హస్తంతో తనని ఆశీర్వదిస్తున్నట్లే కలలు... మేలుకున్నా. నిద్రలో అయినా, ఆ ఋషి చిరునవ్వు, ఎర్రని తామర మొగ్గలలాంటి పాదాలు, జడలు... ఆ మెరుపు మెరవడం... కనిపిస్తూనే వుంది... వాడు నిరాశపడలేదేవాడూ... అన్వేషణ ఆపనూ లేదు.

"వెర్రి వెధవ... వెర్రాకుతిన్న పసరంలా కొండంతా తిరుగుతుంటాడు'' అని ఎందరో హేళన చేస్తున్నా వాడు తన ఎదలో ఏదో ఏట దాచుకున్న రహస్యం ఎవరికీ చెప్పలేదు.

పుల్లమ్మ కాపురానికొచ్చాక, లక్ష్మయ్య, కొడుకునీ, కోడలినీ రావుగారి కుటుంబానికి అంకితం చేసి, చిన్న కాపురంలో తను అస్తమానూ జోక్యం చేసుకోకూడదన్న విశాల దృక్పథంతో అక్కడ కూడా తనకిన్నేళ్లుగా తెలిసిన బంధువులు స్నేహితులు, ఆత్మీయులు, ఎందరో ఎన్నోమార్లు తనని రమ్మని కోరినవారూ అయినవారి దగ్గరికి వెళ్లిపోయాడు. ఎందరికో ఎద్దుల మువ్వల అలంకారాలు, పశువుల వైద్యాలు, మరెన్నో సాయాలు చేసిన లక్ష్మయ్యను వాళ్లంతా ఆదరంగా తమ దగ్గర వంతుల వారీగా ఉంచుకుంటూ, తమ గ్రామాల చుట్టు ప్రక్కలగల గుళ్లూ, గోపురాలు చూపిస్తూ కాలక్షేపం చేస్తున్నారు. అట్లా అతడు భద్రాద్రి, యాదగిరి, సింహాచలం, అన్నవరం, కనకదుర్గమ్మ కొండల్లాంటి పుణ్యక్షేత్రాలు చూచి ఆనందిస్తున్నాడు.

పుల్లమ్మ లేచిపోయిందని తెలిసి... పిడుగుపడ్డట్టయి... లక్ష్మయ్య ఇంటికి వచ్చాడు. కొడుకేమై పోయాడోనని హడలిపోతూ నారయ్య. వలి పిడుగు లాంటి ఆ భయంకర సంఘటనని... ఆనాడు ఋషీశ్వరుడి దర్శనాన్ని దాచుకున్నట్లే... నిబ్బరంగా ఎదుర్కొన్నాడు. రామేశం తిరిగి వచ్చాక మాత్రం... చాలా బాధపడ్డాడు. రామేశం, పుల్లమ్మసలు తనకు తెలీదన్నట్లే మాట్లాడుతున్నాడు.

"పెపంచమంతా చాలాంటి పిచ్చి పసరాలే అనుకుందీ పిచ్చిపుల్లి! యె

కాలు, పిషప్పురుగులు, "కూరముగాలు'' వుంటయ్యనీ, తెలుసుకోలేకపోయింది. పిచ్చి పసరంలా పసుగు తీసి, ఏ ఊబిలో దూకిందో, ఏ ముళ్ల తీగెలకి కొమ్ము చిరక బెట్టుకున్నట్టు ఇరుక్కుపోయిందో, ఏమైపోనాదో...

నీడు... ఈ రామేశం... తల్లి, పెల్లి అనే ఆలోచన లేకుండా వయస్సున్నంత కాలం, ఆవుల వెంటబడే ఆబోతులా, దాన్ని లేపుకబోయి, వదిలేసి వచ్చాడు. ఎవరకు ఈగలు తోలుకోడానికి శక్తిలేక మేత లేక ఎత్తుబడి వచ్చే ఆబోతులానే నీడూ పోతాడనుకో... పాపం! పిచ్చి పురి మాత్రం నాశనం చేసేసుకున్నాది తన బతుకు తాను...! అనుకున్నాడు జాలిగా లోలోపల... తన కొచ్చినా అవమానం కంటె, ఆమె సర్వనాశనం అయ్యిందన్న బాధే ఎక్కువగా పడ్డాడు. వారం రోజులకి మామూలు మనిషైపోయాడు.. తన పనిలో తాను మునిగిపోయాడు.

లక్ష్మయ్య మాత్రం కోలుకోలేదిక.

కొడుక్కి ఏంలోటు? ఎందుకిలా జరిగింది. ఆనాటి ఆ ఋషి దర్శనం... ఇట్లా కొడుక్కి అమంగళాన్నెందుకు కలిగించింది? కాదు... కాదు... వీధి భాగవతంలో 'నరసిమ్మావతారం'లో హరిదాసు ఏం చెప్పాడు?

విష్ణు భక్తులకు కష్టాలెక్కువట. విష్ణువు తన భక్తుల్ని పెద్దపెద్ద పరీక్షలకు గురిచేసి, వారిలో తన పట్ల భక్తి స్థిరంగా వుంటుందా? లేదా అని బయపు వేసి చూస్తాడట "మరణం'' అయినా సరే, విష్ణుభక్తి కంటే ఎక్కువ కాదని నిరూపించుకున్న భక్తులకు, కష్టాలు తొలగించి మోక్షమిస్తాడట. ఆ పరీక్షలలో భాగంగా, భక్తుడికి భార్యాబిడ్డల వియోగం కల్పిస్తాడట. బంధువుల, స్నేహితుల నిరాదరణ కల్పిస్తాడట. ఐశ్వర్యం అంతా హరిస్తాడట. తనకి తానుగా జీవి "ఏకాకి'' అనీ భగవంతుని పాదాలవద్ద ఆశ్రయం లభించాలంటే ఆ జీవికిక ఏ ఇహ సంబంధమైన బంధమూ వుండకూడదనే బోధ, ఆ పరీక్షలలోనే ఆ భక్తుని మనసుకు నాటుకునేలా చేస్తాడట!

తన కొడుకూ అంతేనేమో! వాడికి పసరాలు ప్రాణం! వాడికా ఋషీశ్వరుడి దర్శనం తర్వాత ఏకాగ్రత అంతా ఆ ఋషీశ్వరుల మీదే వుందన్నది తన హృదయానికి తెలుసు.

పుల్లమ్మలాటి ఆడదానికి ఆ ఔన్నత్యం అర్థం చేసుకునే తెలివిలేదు. మంచిదైంది! నీడా వదిలిపోయింది. వుంటూ, చాటుమాటు ప్రణయాలు సాగిస్తూ వాడి ప్రాణంమీదకు తెచ్చేకంటే, ఇలా పోవడం ఎంతో మంచి జరిగింది.

ఇట్లా రాత్రింబవళ్ళు తనలో తాను ఆలోచిస్తూ, తనకి తాను నచ్చ చెప్పుకుంటూ ఇకముందు నారయ్య జీవితం ఎలా సాగాలి? అన్న లోలోపలి సహజ పితృ మమకారంతో, లోపల హేళన చేసిన చూపులేవో తననీ, తన బిడ్డనీ వెన్నాడుతున్నాయనే మానసిక క్షోభింపుతో, లక్ష్మయ్య, ఎక్కువ భాగం ఏటి ఒడ్డునా! దేవుడి కొండ గుహల వద్దా

గడిపేవాడు... ఒరు నెలలు తిరక్కుండా లక్ష్మయ్య ... దేవుడి కొండగుహ వద్ద ఓ సంధ్యా వేళ... నిజంగా ఎవరో ఋషీశ్వరుడి దర్శనమై 'సామీ'! నాకు కనిపించావా! మోక్షం ఇవ్వు తండ్రీ! నా బిడ్డను కాపాడు తండ్రీ!" అని సాగిలపడ్డాడు... ఋషీశ్వరుడి చెయ్యి అతడి తల నిమిరినట్లు అనుభూతి చెందాడు. "నీ బిడ్డకు ఈ ప్రకృతే తల్లి! ఈ ప్రకృతే తండ్రి! వాటి వసరాలే వాడికి ప్రాణం! వాడికి మా దీవెనలెప్పుడూ వుంటాయి. మనిషికేది శ్రేయస్కరమో, మనిషికి తెలియదు. వాడి బంధాలు, వాడు పెంచుకున్న మమకారాలు, వాడి ఆత్మాశలు వాడిని 'అవి కావాలి ఇవి కావాలి! అనే కోరికలు కోరడం, అవి అమర్చుకోవడం'లోనే అణగద్రొక్కి వాడికేది శ్రేయస్కరమో అది తెలుసుకోనివ్వకుండా చేస్తాయి... దైవంమీద భారం వేసిన మనిషి "నాకేది శ్రేయస్కరమో నాకు తెలియదు. నువ్వే అది చెయ్యి. అది ఇవ్వు. ఆ మార్గాన్ని నడిపించు" అనుకుంటాడు. అలాటి మనుషులే జ్ఞానులు, ఋషులు... సంసారం వారిని అంటదు. బంధాలు, ఆశలు వారిని పీడించవు. దైవం ఐశ్వర్యం ఇచ్చినా పోగొట్టినా, అది తమ శ్రేయస్సుకే జరిగిందన్న స్థిమితం వుంటుంది...

నారయ్యను గురించి భయపడకు... నిర్మలత్వం వున్న హృదయం దైవానికి ఆలయం... నీ బిడ్డ హృదయం అద్దంలాంటిది. అక్కడ దైవం కొలువున్నాడు..."

ఈ మాటలన్నీ ఆ ఋషీశ్వరుడు తనతో చెబుతున్నట్లు అనుభూతి చెందాడు... మరుక్షణం ఆ వృద్ధ హృదయం... నిశ్చింతగా చివరి శ్వాస వదిలింది.

పశువుల కాపర్లు చూసి, లక్ష్మయ్య శవాన్ని కిందికి తెచ్చి నారయ్యకప్పగించారు.

"కొడుకు బతుకిట్టా కావడంతో, గుండె పగిలి, పిచ్చోడిలా మారి, కొండలో తిరుగుతూ, ఏ పాము కాటేసిందో, చచ్చిపోయాడు లక్ష్మయ్య!" అనుకున్నారు చాలామంది... కానీ పాముకాటు జాడ లేని అతగాడి శరీరంలో లేనిని, దేవుడి కొండమీద లయ్యను, ఏ దేవుడో, దేవతో, ఋషో, మునో... "మోక్షం" ఇచ్చివుంటారని, ప్రగాఢంగా లోలోపల నమ్మి మౌనంగా వుండి పోయినవాడు నారయ్య ఒక్కడే...

అలా మౌనంగా వున్నప్పుడు, చిన్న తనంలో ఉబ్బసం వస్తే "చుట్ట" పొగ పీల్చడం అలవాటు చేసిన తండ్రి, ప్రేమకు చిహ్నంగా చుట్టపొగ పీలుస్తూ, ఒకానొక సమాధి స్థితిలాటిది పొందటం నారయ్యకు అలవాటుగా మారింది.

రావుగారు, సీతమ్మ నారయ్యను ఓదార్చారు.

"ఒరేయ్ నారిగా! ఎక్కడేనా పిల్లను చూట్లాడమంటావా?" అనడిగారు రావుగారు ఓ రోజు నారయ్యను, తోడు కోరుకుంటున్నాడేమోనని ఆలోచనతో!

నారయ్య నవ్వాడు. "ఒద్దు అయ్యగారూ! అమ్మ నాకు అన్నం పెడుతుండే, బట్టలు మీరిత్తుండిరి. జీతం డబ్బులూ మీ కాడే వుంచుతుంటిని... నాకేం కావాలి? పసరాల దగ్గరే కొట్టాంలో పడుకుంటుంటిని... ఇక నాకో పెళ్లి, పెళ్లాం ఎందుకు? అదో బంధం!" అన్నాడు.

రావుగారు, సీతమ్మ సంప్రదించుకుని వాడి ఊహే కరెక్ట్ అనుకొన్నారు. మరో పెళ్లిచేసి వాడి జీవితాన్ని మరో పరీక్షకు గురి చేయడమో, వాడిని బంధాలలో ఇరికించడమో అనవసరం అనుకున్నారు. పుల్లమ్మ లేచిపోయాక... ఊళ్లో రాజారావు పట్ల పెద్దలకూ, కాస్తంత ఆలోచనా శక్తి వున్న యువకులకూ బాగా కోపం పెరిగిపోయింది. మంచి పైరులో "గంజాయి మొక్కల సాగు" గురించి రాజారావు కొందరు యువకులకి చిట్కాలు బోధించాడు. ఆ మేరకు పొగాకు పైరులో ఓ మూలగా గంజాయి మొక్కలు నాటించడం ప్రారంభించేశాడు. అవి పూతకొచ్చినప్పుడు వాసన వెదజల్లుతాయి. అప్పుడటు వైపు అధికారులు రాకుండా చూసుకోవడమొక్కటే కాస్తంత యాతన! ఆ తరువాత దొంగతనంగా గంజాయి కొనుక్కుని వెళ్లే వారిని మెల్లిగా ఊరులోకి ప్రవేశపెట్టాడు... వాళు గంజాయి ఆకు పిక్కకొంటారు. బస్తీ దళారులు వాళ్ని కొంటారు. శుద్ధిచేసి, స్మగ్లర్లు దాన్ని ఎగుమతి చేసి లక్షలార్జిస్తారు.

వాలుమాలు ప్రణయాలలో తప్పు లేదని, అది 'గొప్ప' అని ఒకానొక విషబీజాన్ని పల్లెలో నాటి, పెంచి, పోషించి మానులా మార్చాడు. అందాకా... ఎవరో కొందరు యువతీ యువకుల మధ్య, కొన్ని ఉమ్మడి కుటుంబాలలో అతి రహస్యంగా సాగుతూ వచ్చిన అక్రమ సంబంధాలు, ఇప్పుడవి 'తప్పు' కాదని యువతీ యువకులకు ఆదర్శప్రాయమని, ఓ తప్పుడు విషం వెదజల్లబడింది.

"చదువు సంస్కారం" అన్నది కాక, చదువన్నది సెక్స్ బుక్స్ చదవటానికేనన్న ధ్యేయం ఏర్పరిచాడు.

పల్లె... అంతర్గతంగా... పిచ్చి షోకులు వెర్రి పోకడలు, నేర్చుకుంది.

రాజారావుకో రాత్రి వేళ... కొందరు యువకుల చేత దేహశుద్ధి జరిగింది. ఆ యువకులలో ఒకడి అన్న భార్య(వదిన) అందాకా అమాయకంగా వున్న స్త్రీ... రాజారావు మాయాజాలంలో పడి నాశనమై, అన్న కాపురం ధ్వంసమై, ఆ అన్న ఆమెని పుట్టింటికి తరమగా, నాలుగేళ్ళ తల్లిపాలు బిడ్డ, అన్న దగ్గరే మిగిలి కుటుంబానికే సమస్య అయిపోయాడు. మరో యువకుడి చెల్లాయి, హాయిగా తగిన జంటతో కాపురం చేసుకుంటున్న పిల్ల... వీడి వలలో పడి పుట్టింట్లో చేరుకుంది. మరో నలుగురు యువకుల చెల్లాయిలు, అక్కలూ, వీడి బోధంతో తప్పుదారి తొక్కి, కుటుంబ పరువు బజారు కెక్కించారు... ఆ అక్కసు ఆ యువకులలో రగిలి రగిలి... రాజారావుని చావచితక తన్నేలా చేసింది.

రాజారావుని ఆ యువకులే మూటకట్టుగా కట్టి, పల్లె అవతల ఓ రోడ్డు వారగా పడేసి వెళ్లారు. ఓ బస్సు డ్రైవరు బస్సు ఆపి, ఎక్కించుకుని, వాళ్ల వూరు చేర్చాడు. రావుగారు రాజారావుకు ట్రాన్స్‌ఫర్ తెప్పించి, మరో మంచి మాస్టారు వచ్చేలా చేశాడు. కానీ ఆ పాటికే జరగవల్సిన చెడు ఆ గ్రామానికి జరిగిపోయింది. ఓ కాలు విరిగి, ఓ చెవి సగం తెగి, ఓ చేతి వేళ్లు రెండు విరిగి, ముఖమంతా వికృతమైపోయిన రాజారావు, తన గ్రామం లోనూ తలెత్తుకుని తిరగలేక, ఉద్యోగం చేయలేక, దూర ప్రాంతానికి వెళ్లి ఆ గ్రామ రాజకీయాలలో వేలుపెట్టి, ఆ గ్రామ ప్రెసిడెంటు పుణ్యమా అని వాడికి సంహోదారుగా మారి, ప్రశస్త జీవితం మొదలెట్టాడు తలలు నరికినా, పుట్టుక వచ్చే రావణ శిరస్సుల్లా.

రావుగారు, కృష్ణమూర్తి కలిసి తననిలా చేయించి వుంటారని రాజారావు నమ్మాడు. రాజ్యలక్ష్మి, సీతమ్మల తిరస్కారం అతగాడి హృదయమ్మీద పుండు మీద కారం చల్లినట్లు గుర్తు వస్తుంటుందప్పుడప్పుడూ! అలాంటప్పుడు.

"నేను... నేను... ఈ రాజారావు అనబడే వాణ్ని... జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు... మీ ఇరు కుటుంబాల మీదా కక్ష తీర్చుకోక మానను. నన్ను తన్ని తగలేసిన ఆ గ్రామాన్ని రాజకీయ కక్షలతో ముక్కలు చెక్కలుగా చేయక మానను. నా వలలోకి రాకపోయిన ఆ కుటుంబాల వారిని ఓ ఆట ఆడించక మానను!" అని క్రూరంగా శపథం చేశాడు.

తేలులాటి కీటకాలివి!

తేలు పుట్టినే కుడుతుంది. మనుషుల్ని, పశువుల్ని, ఎవరను ఏదీ దొరకకపోతే బిందెలు, చెంబులు, తప్పాలాలులాటి లోహపు వస్తువులనైనా సరే! కొండిలో చేరిన విషం......

ఎలాగోలా అప్పుడప్పుడూ వదిలించుకోవాలి అది. మృగాల తీరు వేరు. మృగాలలో క్రూర మృగాలు సైతం, తమకి ఆపద ఎదురైనప్పుడు ఎదుటి మృగంమీద విరుచుకుపడతాయి. లేదా ఆకలి అయినప్పుడు తమకు కనిపించిన మృగాన్ని చీల్చి చంపి తింటాయి. పాము అయినా అంతే! కడుపు నిండాక మళ్లీ ఆకలయ్యే వరకూ పాము నిద్రపోతుంది. క్రూరమృగం విశ్రాంతిగా గుహలోనో, మారుమూల ప్రదేశంలోనో గడుపుతుంది. తనకు సాధుజంతువులు కనిపించినా వేటాడదు వృథాగా! కానీ మనిషలాకాదు ...

సాటిమనిషి మీద వేట అతగాడి వినోదం. అది మానసికం, వాచికం, శారీరకం, నైతికం, సామాజికం, ఆర్థికం, రాజకీయం అనే రకరకాల పద్ధతులలో సాగుతుంది.

వేట అతగాడి హాబీ.

ప్రకృతి మీద .. వృక్షంమీద .. పశువుల మీద.. పక్షుల మీదా... జలచరాల మీదా.. ఆకాశం మీదా .. ఈ సృష్టి మీదా .. అది కేవలం శాస్త్రీయ [illegible] కాదు. పరిశోధన కాదు. విజ్ఞాన సముపార్జన కోసం కాదు. ఆధ్యాత్మిక చైతన్యానికి కాదు ..

కేవలం తనలో పరిణామ సిద్ధాంతంగా పేర్కొనబడే జంతు లక్షణాన్ని పునరుజ్జీవింపచేసుకోవడానికి! మృగ లక్షణాన్ని శాశ్వతం చేసుకోవడానికి! కోట్ల సంవత్సరాల ప్రకృతి మహాతపస్సు, మానవతపస్సులో తనని తాను మలచుకుంటూ నాగరికుడై, విశ్వాసఘాతకుడిగామారి ... ఆ ప్రకృతిని చెరబట్టి, హింసించి, హింసాత్మక ఆనందం పొందే అనాగరిక, ఆటవిక, రాక్షస మనస్తత్వానికి తనని తాను పతనం చేసుకోవడానికి!

ప్రకృతిలో ఏ పక్షీ, ఏ పశువూ, ఏ వనచరమూ తన స్వార్థానికే తప్ప దానికంటూ ఓ ప్రత్యేక ప్రయోజనమూ, ఆశయమూ ఉండదని భావించే అతివివేకపు, అతిస్వార్థపు అంచులకు తనని తాను త్రోసుకు వెళ్లేందుకు ...

అందుచేత మనుషులలో ఎందరో రాజారావులు. మరెందరో రావణాసురులు, హిరణ్య కశిపులు, మహిషాసురులు, క్రూర మృగాలు .. ప్రతి పల్లెలో, ప్రతి పట్నంలో, ప్రతి రాష్ట్రంలో, ప్రతి దేశంలో ప్రపంచమంతటా ఉన్నారు ... ఉంటారు. అయితే వారికి తెలియనిదొకటుంది ...

ప్రకృతికీ ప్రతిఘటన తెలుసు! గుణపాఠం నేర్పడం తెలుసు.

అదే రాజారావుకి తెలియదు. సమయం వచ్చినప్పుడు మానవజాతిని అంతమొందించగల శక్తి ప్రతి పురుగుకీ, పక్షికీ, పశువుకీ, ప్రకృతికీ తెలుసు.

•••••••

తండ్రి పోయాక.. సరిగ్గా మూడేళ్లు గడిచాయి. తండ్రి పోయిన రోజుతిథి బాగా గుర్తు నారయ్యకు. ఈ సంవత్సరమూ ఉంది. సీతమ్మ మాతృ హృదయం ... పెద్దపసరం లాటి ఆ బిడ్డను ఆకలి తెలిసి అన్నం పెట్టింది. వీలు చిక్కినప్పుడల్లా రామాయణ, భాగవతాలు నూరిపోసింది. వాటిలోని ప్రతి పాత్ర, ప్రతి సంఘటనా వాడి భాషలో వాడికి కంఠస్థమూ, హృదయగతమూ, ఆత్మగతమూ అయిపోయాయి .. అసరికి ప్రహ్లాదుకు ఏడేళ్లు వచ్చాయి ఆ పిల్లాడికి మంచి చదువు, మంచి ఇంగ్లీషు, మంచి డిగ్రీ రావాలన్నది రావుగారి ధ్యేయం.. అపురూపం

గా. ఎక్కువ ఖర్చుతో కూడుకున్నదే అయినా 'ఋషీవాలీ'లోని కాన్వెంటులో చేర్పించి వచ్చాడు. అసరికే తల్లి దగ్గర తెలుగు పురాణకావ్యాలసారం తెలుసుకున్నాడా పిల్లవాడు. తండ్రి చనిపోయిన తిథి రోజూ, నారయ్య అమ్మగారి దగ్గరా, అయ్యగారి దగ్గరా శలవు తీసుకుని ఆ రోజుకి ఎద్దుల్ని ఎవరేనా సాటి జీతగాళ్లకి వదిలి .. దేవుడి కొండల్లో మౌనంగా, నిరాహారంగా గడిపివస్తాడు. మర్నాటి నుంచి మామూలు పన్లు చేసుకుంటాడు. వాడి సెంటిమెంటు అర్థం చేసుకుని, గౌరవించి ఆమేరకు పంపుతుంది సీతమ్మ. ఆరోజు అలాగే వెళ్లాడు నారయ్య ..

కొండంతా తిరిగి, సరిగ్గా ఆరోజు తను పడుకున్న పెద్ద వదరపు బండమీద చాలా సేపు మౌనంగా కూర్చుని, అమ్మగారు చెప్పిన పురాణాలలోని పాత్రలన్నిటినీ మననం చేసుకుంటూ, నిరాహారంగా ఉండటం మూలాన కాస్తంత నీరసం కమ్ముకు వచ్చినట్లై ఆ బండమీదే నిద్రపోయాడు. పొద్దు వాలుతుండగా మెలకువ వచ్చింది. సూర్యాస్తమయానికింకా ఓ గంట పైనా ఉంది సమయం. కొండంతా సంధ్యారుణకాంతులు పరుచుకుని ఎరుపు, బంగారు రంగు కలిపిన విచిత్రమైన రంగులో కాంతులీనుతోంది. గూళ్లకు చేరుకుంటున్న పక్షుల కలకలాలతో కొండంతా ఓ లయబద్ధమైన సంగీతం ప్రతిధ్వనిస్తున్నట్లుంది. నారయ్యకు మనసంతా ఏదో ప్రశాంతత అలముకుందొక్కసారిగా ... ఏదో ఎంత లోకంలో తానున్నట్లు అనుభూతి కలిగింది. ఈ వెల్ల ఆ కులం గంగం లెన్నో సంవత్సరాలుగా పరిచయమైనవే. ఈ పక్షుల కలకలారావాలు కొత్తవి కావు. కొండ క్రింది ఏటి నీటి నిశ్శబ్ద పారుదలలోని సుస్వర స్వరమూ వింతకాదు. ఈ సంధ్యారుణ కిరణాలు నూతన మైనవికావు.

కానీకానీ ఈ సమయంలో ఆకుల గంగం, పక్షుల కిలకిలా రావాలు, ఏటినీటి నిశ్శబ్ద పారుదల సంధ్యారుణ కిరణాలలో ప్రకృతిలో నిక్షిప్తమై, సగటు మనిషి వస్తున గుర్తించలేని, ఒకానొక దివ్య నాదం, శృతి, లయ, స్వర తాళ, యతి, ప్రాస సమ్మిళితమై, దివ్యలోకాలకు చెందిన మధురగానం వినిపిస్తున్నట్లు తోచింది. ఛందోబద్ధమైన దివ్యకావ్యంలోని మంత్రాక్షర, బీజాక్షర సముదాయం లాంటిదేదో మనసుముందు పరచుకొన్నట్లు తోచింది.

"ఓ మనిషీ, నీకోసం, ఈ ప్రకృతి ఎంత ఐశ్వర్యం ప్రసాదిస్తున్నదో మనసుకు దృష్టి తెప్పించుకుని పరిశీలించు. ఈ ప్రకృతిలోని ప్రతి పురుగూ, ప్రతిపక్షీ, ప్రతి జంతువూ, ప్రతివృక్షమూ, ప్రతి చరాచర జీవరాశీ, కొండా, బండా, పుట్టా, గుట్టా కూడా ఎంతటి నియమ బద్ధమైన, నీతినిండిన జీవనాన్ని పరోక్షబోధ చేస్తున్నాయో మనసుకు చెవులు సృష్టించుకుని విను.

ఈ ప్రకృతి నిస్వార్థంగా- మౌనతపస్విలా పూలు- పళ్ళు, కాయలు, కట్టెలు, నీరు, నిప్పు, రాళ్ళు, మందులు అన్నీ అన్నీ ఏ అభ్యుదయం కోసం ఏ వినోదంకోసం ఏ మానసిక వికాసంకోసం విజ్ఞాన తృష్ణ అభివృద్ధికోసం... ప్రసాదిస్తున్నదో నీమనసులో మనసుని సృష్టించుకుని ఆత్మావలోకనంతో ఆలోచించు. ఆ ఆకాశంలోని సప్తవర్ణాలు గమనించు! మేఘాలలో చిత్ర విచిత్ర చిత్రలేఖన సౌందర్యాన్ని వీక్షించు. ఈ ఉదయ, సంధ్యలలోని విచిత్ర వర్ణ, వర్ణ భేదాల్ని కాలంలోని మహత్తర మార్పుల్ని పరిగణించు, ఆయా సమయాలలో ప్రతిజీవరాశికీ ఏర్పడి వున్న నియమిత కర్తవ్యాలనీ సుర్తించు.

ఈ ప్రకృతిని అర్థం చేసుకో. ఇదంతా సృష్టించిన దివ్యశక్తి ఔన్నత్యాన్ని స్మరించు, కృతజ్ఞత తెలుపు! ప్రకృతి పాటిస్తోవున్న త్యాగం, నిస్వార్థం, నిర్మలత్వం నువ్వూ అలవరుచుకుని ఈ ప్రకృతిలా మహర్షివి, మహాజ్ఞానివి, మహోన్నత దివ్యసృష్టి, దివ్యసృష్టి గలవాడిగా నిన్ను నీవు మలచుకో. అప్పుడు నువ్వే నరుడివి. నువ్వే దేవుడివి. అందుకు నీవు వేయవలసిందేమీ లేదు. నీ హృదయమనే వేదికను పశుత్వ, అసురత్వాలకు అతీతమైన వేదికగా మలచుకో అంతే! ఎక్కడివో అలాంటి మాటలు దివ్యవాణిలా మనస్సుకన వినిపిస్తున్నట్లు తోచింది. అంతే! అంటున్నట్లుందేమిటి? కొత్తగా ఆలోచనలు ముసురుకుంటున్నాయి. ఎదనిండుగా దివ్యపరిమళం వ్యాపించింది. అది పరిసరాల్ని నింపివేస్తోంది. క్షణకాలం కళ్లు మూసుకుని... తెరిచాడు. దివ్యతేజస్సు రూపుదాల్చినట్లు.. తలెత్తిచూస్తేతప్ప ముఖం కనిపించనంతటి ఎత్తుగా పండుటాకులాంటి శరీరంతో, పండిపోయిన జటాజూటం.. జడలు..దిగంబరాకారం.. స్ఫురిస్తూ, దివ్యపరిమళం వెదజల్లుతోంది. మెరుపు కొట్టినట్లు నారయ్య అడుగు వెనక్కివేసి, అంతలోనే తన చిన్నప్పుడు, తండ్రి చెప్పిన ఆనాటి మాటలు గుర్తొచ్చి.

"స్వామీ! మాయమైపోవద్దు, అన్నాడు ఆర్ద్రంగా వస్తున సాగిలబడి, ఆ దివ్యతేజస్వి ఎర్ర తామర మొగ్గలలాటి పాదాల్ని స్పృశించాడు. మరుక్షణం నారయ్యలో ఆపాదమస్తకం, ఓ కరెంట్ ప్రవహించి నట్లై, శరీరమంతా 'షాక్' తగిలినట్లు కంపించి, పోయింది. అతగాడి సిరలు ధమనులు, నరాలు పేగులు, కీళ్ళు, కీళ్లసంధులు, తలా మెదడు, ఆ ప్రకంపనతో కొత్త చైతన్యాన్ని పుంజుకున్నాయి. దివ్యమైన పులకింత వుందా ప్రకంపనలో ఇందాకటి ఆలోచనల చివరి వేదిక అయ్యిందతగాడి హృదయం స్వామి, అన్నాడు నారయ్య. ఈ మారు అతగాడి గొంతుక అతగాడికే కొత్తగా ధ్వనించింది. నాలుక మీద ఏ అదృశ్యశక్తి హస్తమో... బీజాక్షరాలు వ్రాస్తున్నట్లు సన్న పులకింత.

"స్వామీ!" అదే ఉచ్చారణ స్పష్టంగా...

ఆ తేజస్వి చిరునవ్వుతో...తన వందల సంవత్సరాల తపస్సమాధి తాలూకు ఆకారంలోని కుడి చేతిని- ఒంగి, నారయ్య శిరసుమీద ఆన్చాడు. అంతే మళ్లీ మరో మారు అత్యద్భుత ప్రకంపన.

"స్వామీ!" మళ్లీ నారయ్య ఆర్ద్రత నిండిన కంఠం, ఏ కోరికా లేని, కోరటం చేతరాని, తనకై ఏమీ అక్కరలేని నిష్కపటమైన హృదయవేదిక తాలూకు ఆత్మార్పణ!

"అవును నీవు కోరినప్పుడు నీవు స్వచ్ఛంగా మాట్లాడగలవు సర్వభాషలు ఉచ్చారణ మార్పేగానీ, భావం అంతా ఒకటే. సర్వభాషలూ నీ హృదయానికి అవగతం అవుతాయి. నీ మనోనేత్రం తెరుచుకుంది నాయనా! అది స్వరమో, నాదమో, సంగీతమో, సర్వప్రకృతి ఆశీస్సో తెలియని గంభీరవాణి!

"స్వామీ! నీ అపారకరుణకు నా ఆత్మార్పణ వినా.. ఏమివ్వగలను? ఇది భ్రాంతి కాదుకదా! కలకాదు కదా? భ్రాంతినీ, కలనూ చెయ్యకు.. ఇది నిత్యం, ఇది సత్యం. ఈ క్షణాలు సత్యం! ఈ నీ కరుణ సత్యం.. అవును స్వామీ..... నా నిరంతర అన్వేషణ ఫలించిందా! నీవు నిజంగా కన్పిస్తున్నావా? నారయ్య కళ్ళు జలపాతాల్లా వర్షిస్తున్నాయి.

"ఇది సత్యం నాయనా! నీ నిరంతర అన్వేషణకు మించిన తపస్సు లేదు. అదే ఏకాగ్రతగా మారి, నా దర్శనానికి నీకు అర్హతనిచ్చింది. నీకు దివ్య చక్షువులు, దివ్యదృష్టి సమకూరుతాయి కానీ అన్ని సమయాలలో అవి అనవసరం. అసమంజసంకూడా నీలో ఏకాగ్రత, తపన, విషయాన్వేషణ తీవ్రతరం అయినపుడు, నీ దివ్యదృష్టి, దివ్యచక్షువులు,దేశ కాల భాషలకు అతీతంగా నీకు కావలసిన దృశ్యాల్ని, మాటల్ని చూపుతాయి వినిపిస్తాయి. మానసికంగా నీ శరీరం... మరో విధంగా చెప్పాలంటే, నీ ఆత్మ ఆయా సమయాలలో ఆయా దేశ కాల భాషాతీతంగా చరించగలదు. నీవు స్వయంగా వుండగలవు. మాట్లాడగలవు. కానీ అదృశ్యంగా....అది కొన్ని గంటలు... క్షణాలు....అంతే.

ఇది వరం. దీన్ని నీకూ ఇతరులకూ శాపంగా మలచుకోకు, అదే విజ్ఞత. సాధారణంగా నీవు మామూలు మనిషివే! అసాధారణంగా నీవు అసాధారణ అతీత శక్తులను సాధించిన వ్యక్తివి. అయితే ఇది ప్రదర్శన కోసం కాదు. లాభానికి కాదు.... అపకారానికసలు కాదు....

ప్రకృతిలా, మౌనతపస్విలా, అణగి మణగి వుండు! నిష్కారణంగా వెన్నెల ఇచ్చే ప్రకృతిలా వెలుగునిచ్చే ప్రకృతిలా... పరోపకారం తప్ప, మరో ఆలోచనకు అస్కారం ఇవ్వని మహోన్నత తపస్సు అలవర్చుకో...

ఇదో సువర్ణావకాశం.

మానవుంటూ, పశువుంటూ,

మానవుంటూ, మానవుంటూ,

మానవుంటూ, దానవుంటూ

మానవుంటూ, దైవానికీ ... తేడా నీవు చూడగలవు.

మానవుల ఔన్నత్యానికీ, పతనానికీ కారణాలు నీవు చూడగలవు.

ఈ రహస్యం నీలోనే నిక్షిప్తం చేసుకో. నీ శరీరానికి మానవసహజ దైహిక వాంఛలు ఏ క్షణంలో నూ ఉండవు. నీ శరీరమూ, మనసూ నీ అదుపాజ్ఞలో ఉంటుంది.

ఆ దివ్యవాణీ, దివ్యతేజస్సు పలుకులు, హృదయానికి వేరుగా వినిపిస్తున్నాయి. అవి అక్కడ మంత్రాక్షరాలలా నాటుకుంటున్నాయి ...

స్వామీ తమరు వాల్మీకి మహర్షులా? వేదవ్యాసులా ? శుకయోగీంద్రులా ? నారద మహర్షులా? నారయ్య ప్రశ్న గొంతుకలో ఉంది గానీ .. దివ్య పరిమళం ... వెన్నెల విరిసినట్లు దివ్యతేజస్సు... దివ్యవాణీ.

ఈ భూమికీ, ఆకాశానికీ, సకల చరాచరాలకు ఆధారం తపస్సు. అది త్యాగంతో మొదలవుతుంది. సత్యం దానికి వెన్నెముక. తపస్సులో నుంచి ఉద్భవించిన వారే మహర్షులు, వారి మహాకావ్యాలు, మహామంత్రాలు.

అవన్నీ లక్షించిన దొక్కటే ధ్యేయం.

అది మానవాళి ఔన్నత్యం. మానవ శరీరం ఇహలోక పరలోక వారధిగా మారటం...

ఆ తపస్సు, మంత్రాలు, కావ్యాలు అన్నిటిలోనూ మానవాళి శ్రేయఃకామన, దీవెన, నిండి ఉన్నాయి. ప్రకృతీ, మహర్షులూ దైవం ఏమీ ప్రతిఫలం కోరరు. పశువులూ, పక్షులూ కోరవు. ప్రకృతిలో అవి భాగాలు కాబట్టి. దీవెనలిస్తారు ఆయా నితంగా మానవాళికి. ఆ దీవెన అందుకునే అర్హత ఒకానొకరికి కానీ ఉండటం లేదివాడు. కారణం స్వార్థం. హింస, అత్యాశ, అసత్యం, అసూయ, ఆధారంగా తన ఐహిక వాంఛలకే మనిషి ప్రాధాన్యత ఇస్తున్నాడు.

నీకో చిన్న మంత్రం ఉపదేశం ఇస్తాను .. నిరంతరం జపించుకో .. నీకు కలిగే సందేహాలకు .. నీలోనుంచే ఓ దివ్యవాణి సమాధానాలు ఇప్పటి లానే నీలోనే ప్రతిధ్వనిస్తాయి.

'ఇప్పుడు .. ఇప్పుడు మీరు మాట్లాడటం లేదా ? నా హృదయంలో నుంచే ఈ మీ మాటలన్నీ ప్రతిధ్వనిస్తున్నాయా ?' ఆశ్చర్యంగా అడిగాడు నారయ్య రెండుచేతులూ జోడిస్తూ ..

'మౌనాన్ని మించిన మాటలేమున్నాయి నాయనా? ఇందాక నీకా ప్రకృతి మౌనంలో మహోన్నత నాదం వినిపించలేదా ? మహామౌనం నుంచే మహత్తర కావ్యాలు, మహానాదం ఉద్భవిస్తుంటాయి .. మహావాక్యాలన్నీ మౌనంలోనే ప్రతిధ్వనిస్తుంటాయి. అవే

యువ రచయిత(త్రు)లకో పోటీ (వివరాలు లోపలి పేజీల్లో)

శబ్దతరంగాలుగా వెలువడతాయి. నిజానికి సృష్టిలో ఉన్నది మహామౌనమే! జీవరాసులన్నిటి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక సంస్కారాల ననుసరించి మాటలు, ఉచ్చారణ, భాష, ధ్వని ప్రకటితమౌతాయి.

ఏదో అర్థమయింది. మరేదో అర్థం కాలేదు. దివ్యతేజస్సు క్రమంగా వెన్నెలలా కరిగి, సంధ్యారుణ కాంతులలో కలిసి అదృశ్యమైపోయింది.

శరీరమూ, మనసూ, దూదిపింజలా తేలికై గాలిలో తేలుతున్నట్లు అనుభూతి కలిగింది నారయ్యకు. దివ్యపరిమళం గాలిలో అలలు అలలుగా కదిలిపోతోంది. దూరతీరాలకు సాగిపోతోంది. ఏదో దివ్యమంత్రోచ్చారణ సాగిపోతోంది దివ్యనాదంలా!

ఇది కలా ? కాదుగాక కాదు.

భ్రాంతా ? కానే కాదు.

శరీరం మనస్సు తేలికై - దేశకాలాతీతంగా, భాషాతీతంగా ... ఇది సాధ్యమేనా ?

రామాయణంలో ఆంజనేయుడు ఎగిరిపోయిన వాయుమార్గంలా ...

నిజమే ప్రకృతిలో ఆయా ఎత్తులో ఎగరగల ప్రాణులూ, యంత్రాలూ ... మేఘాలూ ...

అలాగే ఆయా గ్రహాల ఉనికీ, నక్షత్ర మండలాల ఉనికీ, ఖగోళ, భూగోళాలకు సంబంధించిన ఎన్నో విచిత్ర వేదికలున్నాయి కదా ?

ఈ జరిగింది ... తనలో ఈ సంస్కార వేదికకు పునాదిగా నిరంతరం రామాయణ, భాగవత కావ్యాలని రంగరించి పోసిన ..... కన్న తల్లి నెరుగని తనలో మాతృమమతను పాలుగా పంచిన సీతమ్మను చెప్పమ్మనా?

బద్దు... నేను చెప్పనవసరంలేదు..ఎవరి సంస్కారాన్ని బట్టివారికి వారే తెలుసుకుంటారు. తెలుసుకోకున్నా ఫర్వాలేదు! "మళ్ళీ జవాబులో వచ్చింది.

మరో మారు సాష్టాంగ పడ్డాడు. కిందపడిన పిల్లన గ్రోవి...సరిగ్గా ఆదివ్యతేజస్సు పాదాలనివున్న చోటు పడింది...చేతికి తీసుకుని, అపూర్వశిల్పమైన దాన్ని, ఆనందంగా పిల్లనగ్రోవితో అలవాటుగా పిచ్చిపడం వాయించబోయాడు.

కానీ..విచిత్రం...దానిలో నుంచి పిచ్చి నదం అమృతమయంతో నవ స్వరంతో, స్వరబద్ధమైన నాదం, భూపాలం, కల్యాణి, మోహన, హిందోళం,...మేఘ హారం, శుద్ధసావేరి

సర్వప్రకృతి స్తంభీభూతమైపోయిందా నాదా... కొండ వింటోంది. నేల వింటోంది. పక్షి, పురుగు, పాము, పుట్టపట్ట పశువులు వింటున్నాయేమో దాన్ని

మాధుర్యమైన వెదురు గొట్టంలోనుంచి, దిగంత పర్యాంతం ప్రతి ధ్వనించే దివ్యనాదం అది.

పశువులు, తీగెలుగా మార్చి తన్మయంగా మార్చి వుంచే దివ్యనాదం అది... ఎవడు ఆ సాదో, ఎక్కడో ఎద పోయాడో, ఎవరికి తెలుసు.

రెండో రోజు సాయంత్రం ఇంటికివచ్చాడు నారయ్య. పశువు లన్నీ కొట్టంలో కట్టేసివున్నాయి రోజూలానే. సీతమ్మ అన్నంపెట్టింది. తింటున్నాడు. ఏదో విచిత్రమైన మార్పు గమనించిందా మహాతల్లి హృదయం.

ఏళ్ల తరబడి రోజూ అన్నానికి గోలచేసి మాట్లాడేవాడు. ఆ అలవాటుగా నేత మెట్టి మెట్టి మార్చింద లేకపోయింది గొప్పుతుంటాడని, ఆక పెట్టడం మానేసింది. అన్నంతినటంలోనూ ఓ మెలుకువ....

ఈరోజలాకాదు. పరిశుభ్రంగా వున్న శరీరంతో, భాసింపబట్టి వేసుకున్నది, మొదటి ముద్ద కలపటంలోనూ ఓ ప్రత్యేకత గోచరిస్తుందగా! అది చేతబుట్టి... ఏది వ్యక్తీకరించలేదు చేస్తూ నివేదిత నే సుద్దై.. ఆ తర్వాత ముద్దముద్దగా మౌనంగా భోజనం చేస్తున్నాడు. మనిషిలోనూ ఏదో తేజస్సు....

"నారయ్యా, ఏమిటో మారిపోయావు బాబు నా!" అంది సీతమ్మ ఆశ్చర్యంగా! ఆలోచిస్తున్నట్లు వాడివైపు పరిశీలనగా చూస్తూ!

"మారానా అమ్మా? మారేముందమ్మా?" నవ్వాడు పసిపాపనవ్వులా స్పష్టంగా సరళంగా! ఈ భాష? ఈ ఉచ్చారణ? ఆమె మరింతగా ఆశ్చర్యపడింది. ఏముందమ్మా? అనే భాషలేదు ఉచ్చారణ కాదిది! ఒక్క వాడితో వచ్చేమార్పు కాదిది! ఏది వ్యక్తిత్వదివినో... క్రమంగా....

"ఏం జరిగిందిరా? ఎప్పుడు చెప్పడి కొండలో ఏంచేశావు? ఎక్కడున్నావు? ఏంజరిగింది?" అంది ఆమె మనస్సుయొక్క, సంశయనివృత్తి మృదువైన కంఠస్వరంతో తటపటాయించాడు. నారయ్య, రహస్యం చెప్పకూడదు.

సీతమ్మ దిగ్భ్రాంతిపొందింది.

నారయ్యను దివ్యశక్తి ఆవహించింది.ఆశీర్వదించింది. దివ్యస్పర్శతో నారయ్య శరీరాన్ని హృదయాన్ని దివ్యసంస్కార పూరితం చేసి వేసింది. కరుణతోడు మహర్షిగా మారినయి.. దివ్య మంత్రోపదేశం ఏదో జరిగింది.

'నారయ్య నువ్వు! నిజమనుకొనేను బద్ధ రహస్యాన్ని తల్లి గ్రహించగలదు. ఆ రహస్యాన్ని తల్లే కాపాడగలదు. ఆమె ముందని పారేయటానికి వెళ్తా' అన్నాడు. నారయ్య ఎన్ని జన్మల అనుబంధమో ఇది.. "మన సీ భాష అందామె "కోరినవుడే ఈ భాష! పుట్టినప్పుడే మన వనాన్ని అమ్మ అన్నాడు నారయ్య.

అలాగే నాయనా... అందామె..

ఆ రాత్రి పిల్లలు ఎయ్యాక మేడమీద పడక గదిలోకి వెళ్లింది సీతమ్మ. ఏదో ఇంగ్లీషునవల చదువుతుంటూ. ఆమె కోసం ఎదురుచూస్తున్నాడు రావుగారు ఆ ఇంగ్లీషు నవలలోని క్రైం, సస్పెన్స్ ఆయన్ని ముగ్ధుల్ని చేశాయి. ఆమె చెప్పింది ఆశ్చర్యంగావుందాయనగారికి.

'నారయ్య ఓ విచిత్రమైన మార్పు గమనించాను నేనీరోజు. వాడు ఎప్పటి వరకూ పిచ్చి పరమే! కానీ ఈ రోజు కాదు! అందామె భర్త పక్కన కూర్చుంటూ. భర్తతో చెప్పకూడని రహస్యమేదనే నిర్మల హృదయంతో రావుగారి కామె అమాయకత్వమంటే ఇష్టం ముగ్ధత్వం అంటే ఇష్టం. పదిగా ఎక్కువ తప్పునా ఆమె నమ్మదనే మాతృమమత అంటే ఇష్టం... ఆమెను అలా పట్టించటం ఆయనగారికి హాబీ! అందుకే ఆయన గారు నవ్వేశారు.

"పశువులగాడిలో మార్పు వచ్చిందేంటి? నువ్వే ఏమి బాగుందానని? వాడో పసరం పిచ్చి వాడికెలా? పేష్, ఇద్దరి కిద్దారే మీపురాణాలకి తెలివాడు వాడిపిచ్చి ఆలోచనకి వ్యాఖ్యాత నువ్వు!

"కాదు..కాదు వాడిలో మార్పు..."

రావుగారికామె అమాయకత్వంమరింతముద్దుగా పెంచి క్షణంలో తన ఇంగ్లీషునవలగురించి చెప్పసాగే దాయనగారు.

"వాడి పూనెత్తకిక. మంచిమూడ్ పాడైపోతుంది. కొంపదీసి పెళ్ళి కావాలంటున్నాడా? ఈ పసరంగాడికి పిల్ల నెవరిస్తారు? ఇప్పుడా అది ఏడిలో కాపురం... రావుగారి నవ్వును అడ్డువస్తూ ఆమె అంది,

"ఛా..ఛా.. అదికాదు..."

ఆమెను మాట్లాడనివ్వలేదు

"సీతా! నిన్ను చూస్తుంటే.., ప్రతిక్షణం నాకు నా పెళ్లినాటి సీతే గుర్తొస్తుంటుంది. ఏదో క్లాస్ గ్రాడ్యుయేట్‌ని పెళ్లాడుతున్నానేమిటని నా ఫీలింగంతా అల్లరి పట్టించారా వాడనన్ను. కొందరు కోపగించుకున్నారు కూడా తొందరపడి పెద్దాం మాటలకు గంగిరెద్దులా తలాడించానని..

కానీ ఏమిటేనేమెరదు.. ఎదిగిన నీ మెదడు ఎదేనాకిష్టం... నువ్విలా వుంటనేనాకిష్టం.. ఇలారా!

టైం వేస్టుచెయ్యకు మాట్లాడుతూ..." అంటూనే వున్నా రాయన..

కానీ... అదేటైంలో ఆయనగారి మత్తు వదలిస్తున్నట్లు.. కింద నుంచి... పశువుల కొట్టాం వెలుపలి అరుగుమీద వెన్నెలలో...కమ్మనైన (కోరింగ్), మీద కూర్చుని..నారయ్య వాయిస్తోన్న పిల్లన గ్రోవి.

మోహనరాగాలాపన స్వరప్రకృతిని పరవశింప జేస్తూ... దిగంతాలను ఏకం చేస్తున్న సుస్వర మాధుర్యం.. అలలు అలలుగా తేలివస్తోంది. సీతమ్మ ఉలిక్కిపడింది. గబగబ మేడగది కిటికీ దగ్గరగా వెళ్లి నిల్చుంది. అక్కడ్నుంచి ఆవరణ అంతా కనిపిస్తుంది. వెన్నెలలో లీలగా నారయ్య కనిపిస్తున్నాడు. వెండి కొండల్లాంటి ఎద్దులు మోరలెత్తి అరమోడ్పు కన్నులతో వింటున్నాయి...కాదు కాదు స్పృహ కోల్పోయినట్లు పరవశించి వున్నాయి.


రావుగారూ వచ్చినిల్చున్నా రామెపక్కగా...

"సీతా! వీడు..వీడు.. నారయ్య... ఈ పసరం గాడు... వాడిగాడేనా ఆ అద్భుతంగా వీడు.. వీడు.. వాయింపటం ఎప్పుడు నేర్చుకున్నాడు"? అన్నాడు ఆశ్చర్యంగా ఆరాగం ప్రఖ్యాత సంగీత విద్యాంసుని రాగాలా సరళ రాగతానము బద్దంగా సాగుతోంది. భర్తకు చెప్పే లాభం లేదు. ఆయనగారు సిద్దరహస్యం కాపాడదు సరిగదా! హేళన చేస్తారు మరెవరికీ ఈ రహస్యం తెలియకూడదు. ఆవిడ్నా వరం నిలవదు. బద్ధమని తల్లి గుండెలోల దాచుకొగలదు.

"రోజూ ఎద్దుల్ని కాచుకుని వస్తూ! ఏటి గట్టున, దేవుడి కొండమీదా కూర్చుని అభ్యాసం చేసి వుంటాడు!" అంది మృదువుగా.

'ఔనౌను! అభ్యాసం కూసువిద్యా అన్నట్లు వీడు ఆ పిచ్చిపద్దాలు....

వాయించి మన బుర్రలు పగలగొట్టకుండా ఈ


రాజేశ్వరి ఫిలింస్
ప్రేమ
డి.రామానాయుడు సురేష్ కృష్ణ
ఇళయరాజా

'జ్యోతి' పాఠకులకు అపురూప కానుక



లీడర్స్



SUN	MON	TUE	WED	THU	FRI	SAT
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31				

యువపాఠకులకో

విజ్ఞప్తి:

మీ ఫోటోను సెంటర్ స్ప్రెడ్‌లో చూసుకోవాలనుకుంటున్నారా? అయితే 'రీడర్స్ క్యాలెండర్'కు మీ 'బ్లాక్ అండ్ వైట్' ఫోటోను పంపండి. ప్రతి వెలా ఒక రీడర్ ఫోటోను ఎంపిక చేసి ప్రచురిస్తాం. కేబినేట్ సైజు ఫోటోలు మంచి 'ఏంగిల్స్' చూసుకుని మూడు ఫోటోలు పంపండి. ఫోటోల్తోపాటు మీ చిరునామా, సంరక్షకుల హామీ పత్రం తప్పనిసరి.

అమ్మాయిల ఫోటోలకు అమ్మాయి పేరు, ఊరు పేరు మాత్రం ప్రచురిస్తాం.

మీ ఫోటోలు పంపాల్సిన చిరునామా:

JYOTHI (FAMILY MONTHLY)
CHIKKADAPALLY,
HYDERABAD-44

మాత్రం, రాగం తీస్తే చాలు- ఇక విరగ్గొడతానసను వీడి పిల్లనగ్రోవి... అన్నారాయన నవ్వుతూ.

ఎంతసేపా ఆలాపన అలాసాగిందో... ఎప్పుడు ఆగిందో ఎవరూ గుర్తించలేదు..

ఒక్క సీతమ్మ మాత్రం, రావుగారు నిద్ర పోయాక, ఆ కిటికీదగ్గర నిల్చుని, చేయెత్తి దీవిస్తూ...

"నాయనా! నీశక్తి నీలోనే నిక్షిప్తంగావుంచుకో!" అంది. ఆమె కన్నీళ్లుకారి ఎద తడిపి, మాతృమమత పొంగులువారిందాక్షణంలో. సర్వ ప్రపంచానికే మూలమై, సర్వకావ్యాలూ, ఉపనిషత్తులూ ఏ దివ్యశక్తి ఉనికిని గురించి యుగాల పర్యంతం చాటి చెబుతున్నాయో... ఆ దివ్యశక్తికి చేతులు జోడిస్తూ ఆమె మనసులో అనుకుంది. "భగవాన్ నువ్వున్నావు! నువ్వున్నావు... అణువణువులో... అడుగడుగులో. .. కానీ నీ ఉనికిని గుర్తించలేని పశుత్వపు మొద్దుతనం ఆవరించి వుంది... మానవజాతిలో ఈనాడు. అది తొలగించి, నీ ఉనికిని గుర్తించే మనో సంస్కారం మాలో ఉద్భవింపజేయి... భగవాన్!"

●●●●●●●●●●●●

రావుగారి అబ్బాయి ప్రహ్లాద, రావుగారిలానే పయసుకు మించి పెరిగిపోయాడు. ఎం.బి.బి.ఎస్‌లో సీటు వచ్చిందతగాడికి. కృష్ణమూర్తి, రాజ్యలక్ష్మిల కుమార్తె స్నేహలత ఆసరికి మెట్రిక్ పాసయింది. ఎయిత్ క్లాసు వరకూ పొరుగున వున్న బస్తీలో పదిహేనారా పిల్లని బంధువుల ఇంట్లో వుంచి. తర్వాత ఆ పిల్ల పెద్దమనిషి కావటంతో రాజ్యలక్ష్మి ఇక బంధువులింట ఆడపిల్లను వుంచటానికి ఇష్టపడలేదు. అంచేత కృష్ణమూర్తి స్నేహలతను ఇంటిపద్దే వుంచుకుని, వారంరోజులలో రెండుమార్లు వచ్చి పాఠాలు చెప్పిపోయేలా, బస్తీనుంచి ఓ రిటైర్డ్ హెడ్ మాస్టరుగారిని ఏర్పాటు చేశాడు. తీరికవేళల్లో తానే కూతురికి లెక్కలు, సైన్సు, ఇంగ్లీషులాటివి చెబుతుండేవాడు. అంచేత పదిహేనేళ్ళు నిండేసరికే, లత మెట్రిక్ ఫస్ట్ క్లాసులో పాసైంది.

"సీతమ్మత్తయ్యకు కావ్యాలు బాగా తెలుసు. ఆమె దగ్గర సంస్కృతం, తెలుగు భారతం, భాగవతం లాటివి తెలుసుకో లతా! జీవితానికి కావల్సిన చదువామె చక్కగా బోధిస్తుంది." అనేవాడు కృష్ణమూర్తి లతతో. ఆ రెండు కుటుంబాల మధ్యా స్నేహం సోదర సోదరీ బంధుత్వాలలా పెనవేసుకుపోయింది.

సైనిక స్కూల్లో చదువుతుండటంవల్ల ప్రహ్లాదకు తరచూ ఇంటికి వచ్చేందుకు వీలయ్యేదికాదు. సెలవులూ తక్కువే. సెలవుల్లో ఇంటికి వచ్చినప్పుడు ప్రహ్లాద, లత, వాళ్ల కుటుంబ పెద్దలు అంతా కలిసి తమతమ తోటల్లోకి, ఏటి గట్టుకూ, దేవుడి కొండకూ సరదాగా పిక్నిక్‌లకు వెళ్లి వస్తుండేవాళ్లు. కృష్ణమూర్తికీ, రాజ్యలక్ష్మికీ లతని ప్రహ్లాదకివ్వాలనివుంది. రావుగారికీ, సీతమ్మకీ ఆ భావనే వుంది. మెట్రిక్ చదువుతూ ఇంటి దగ్గరే వున్న లత, ఎక్కువగా సీతమ్మదగ్గరే వుండేది. "అత్తయ్యా! అత్తయ్యా!" అంటూ వెంటా, వెనకా తిరుగుతూ ఆమె పనుల్లో సాయం చేస్తూ ఆమె చేత రామాయణం, భారతం, భాగవతం చెప్పించుకుంటూ...

ఎం.బి.బి.ఎస్‌లో సీటు వచ్చాక, అక్కడచేరి, ఇంటికి వచ్చిన ప్రహ్లాద, మర్నాడు ఉదయాన్నే నిద్రలేచి అలవాటుగా ఎద్దులకొట్టంకేసి నడుస్తూ పులికి పడ్డాడు. మెరుపు తీగలాంటి అమ్మాయి. పాలచెంబు చేతబట్టుకవస్తోంది. కొట్టంలోనుంచి...

"ఎవరూ?" తడబాటుగా అన్నాడు నిద్ర మత్తు వదలని కళ్లతో!

"మరే! కళ్లకి లావుపాటి కళ్లద్దాలు కావాలి నాబోలిక బావగారికి!" అందా మెరుపు తీగ కిలకిల నవ్వుతూ.

"అరె... అరె... లతా! ఎంత మారిపోయావు! ఎంత ఎదిగిపోయావు? ఎంతాశ్చర్యం?" అన్నాడు ప్రహ్లాద నవ్వుతూ.

"ఆడపిల్లలు ఎంతలో ఎదుగుతార్రా ప్రహ్లాద్!" అంది సీతమ్మ కొట్టంలోనుంచి బయటకు వస్తూ. మరో పాలచెంబు నిండుగా పాలుతెస్తూ.

అక్కడే కొట్టాలు శుభ్రపరుస్తున్న నారయ్య పకపక నవ్వాడు.

"ఎదగటమేటమ్మగోరూ! ఈ ఏడాది లతమ్మని మనబాబుగారికిచ్చి పెళ్ళిచేసేస్తారట కిష్టమూర్తి బాబుగారు. రాజ్యలక్ష్మమ్మ అమ్మగారు చెప్పినారు నాకామాట!" అన్నాడు తనో గొప్ప కబురు చెబుతున్న ఆనందంతో మళ్లీ నవ్వుతూ.

"సర్లే నీకే చెప్పారు కాబోలు మా అమ్మ, నాన్న.. అంటూ వడివడిగా ఇంట్లోకి వెళ్లి, తర్వాత తమ ఇంటికేసి వెళ్లిపోయింది లత... ఆమె కళ్లలో ఆ సమయంలో కనిపించిన సిగ్గు, తెచ్చి పెట్టుకున్న కోపం, ప్రహ్లాద హృదయాన్ని గిలిగింతలు పెట్టింది క్షణకాలం...

"ఈ ఏడాది పెళ్లేమిట్రా నారిగా? అబ్బాయి చదువు పూర్తి కావాలి కదా?" అన్నారు రావుగారు అప్పుడే రంగప్రవేశం చేస్తున్నట్లు వస్తూ.

"భలేవోరే బాబుగోరూ! ఈ ఏడాది పెళ్లి చేసెయ్యాలి. తమరికి పెదబాబుగోరు చదూకుంటున్నప్పుడే కదూ చేసేశారు! అమ్మగారొచ్చిసినాకాగూడా తమరు సదూకోలేదేటి? అట్టాగే చినబాబుగోరూ, ఆనక సదూకుంటారు. లతమ్మ మనమ్మగారి దగ్గర పనిపాటలు నేర్చుకుంటుంది. ఏమూ?" అన్నాడు నారయ్య, తనకన్నీ తెలునన్నట్లు ధీమాగా సీతమ్మవేపు చూస్తూ...

సీతమ్మ కళ్ళు, రావుగారి కళ్లతో క్షణకాలం కలుసుకున్నాయి. ఇరువురి హృదయాలలో తమ పెళ్లి చూపులు... పెళ్లి... పెళ్లి తర్వాత జరిగిన సంఘటనలు, రావుగారు "లా" చదవనని మొరాయించటం... ఎన్నో మరెన్నో దృశ్యాలు సినిమా రీలులా గిర్రున తిరిగాయి. ఇద్దరి పెదవుల మీదికి హృదయంలో దాగలేని చిరునవ్వు క్షణకాలం విరిసింది. సీతమ్మ గబగబా లోపలికెళ్లిపోయింది. రావుగారు తన భావాలు ప్రహ్లాద చదవకుండా జాగ్రత్తపడుతూ నవ్వారు.

"ఆ రోజులు వేరురా నారయ్యా! అప్పుడిక్కడ అందరూ పెద్దవాళ్లూ, జబ్బువాళ్లూను! అందరికీ వండిపెట్టే ఆడదిక్కు లేదాయె! అంచేత నాన్నగారు నా చదువు పూర్తిగాకుండానే పెళ్లి చేసేశారు.

ఈ రోజుల్లో అలా చెయ్యకూడదు. పిల్లల చదువులు పూర్తికావాలి. వాళ్లకు ఉద్యోగాలు రావాలి. వాళ్ల కాళ్లమీద వాళ్ళు నిలబడాలి. తర్వాత, పెళ్లిళ్ళూను..." అన్నారు.

"అయితే మన చినబాబుగోరి చదూ పూర్తయ్యే వరకూ, లతమ్మలాగ వుండాల్సిందేనా వాళ్ళింట్లో? ఇదేం న్యాయం? అన్నాడు నారయ్య ఆశ్చర్యంగా. పెళ్లైపోతే... ఎంత చదువుకుంటుంటేం ఏమిటి లెమ్మని అతగాడి ఆలోచన.

"నీ కెందుకులేరా నారయ్యా! ఆ సంగతులన్నీ మేం మాట్లాడతాంలే! అంతగా లతకి త్వరగా పెళ్లి చేసెయ్యాలని వాళ్లనుకుంటే చేసేసుకోనీ!" అన్నారాయనగారు ఓరగా ప్రహ్లాదకేసి చూస్తూ. ప్రహ్లాద చిరునవ్వు నవ్వుతూ. "అంతే!" అన్నాడు నారయ్య నుడికిస్తూ.

"ఏటీ? ఏరే సంబంధమే! నా గొంతుకలో పానంవుండగా... జరుగుద్దా అది? లతమ్మ పుట్టిన్నాడే నేననుకున్నాను. మన చినబాబుగారికి ఈడు, జోడు సరిపోద్దని! మనకంటే కిష్టమూర్తిగారు ఎందులో తక్కువండీ! వాళ్ళూ లతమ్మను చిన్నప్పట్నుంచీ మన చినబాబుగారికిద్దామనే అనుకుంటున్నారు... మీకూ తెలుసామాట. మీరూ సరేనన్నారు.. ఇప్పుడు వేరే సంబంధమా? ఇదుగో... అయ్యగారూ! ఇప్పుడే చెబుతున్నా! లతమ్మ ఈ ఇంటికోడలుగావాల్సిందే! ఇరవై ఏళ్ల తరవాత చినబాబుగోరు పెళ్లాడినా... లతమ్మను చేసుకోవాల్సిందే తప్ప.... మరో పిల్ల మెళ్లో తాళికడితే... నేనొప్పుకుంటానేటి? పెళ్లి పందిరిలోనే వురేసుకు సస్తానండీ! వరసవావీ మరిచి, సంవత్సరానికో కొత్త పసరంతో జతకట్టే పసరాల్లా, మడుసులు మాట తప్పొచ్చుటండీ"? అన్నాడు. నారయ్యకు నిజంగానే కోపం వచ్చింది. బాధకలిగింది. రావుగారు పకపక నవ్వాడు. నారయ్య, తనకులేని పిల్లల్ని ప్రహ్లాదలో, లతలో చూసుకుంటున్నాడని వాళ్లందరికీ తెలుసు.

ప్రహ్లాదనీ, లతనీ, జంటగాతప్ప వేరువేరుగా వూహించుకోవటం కూడా అతగాడికి ఇష్టం లేదు. "నారయ్యా! నువ్వు వురేసుకోవద్దుగానీ నా చదువు పూర్తి కానీ!" అన్నాడు ప్రహ్లాద నవ్వుతూ..

"అట్టా చెప్పండి బావుంది." అన్నాడు నారయ్య తృప్తిగా...

"జానాను చదివేది డాకటరీ ఆయె! పెళ్లి అయితే చదూరాదని తమరిబాధ కదా? అన్నాడు మళ్లీ.

"కాను!" అన్నాడు ప్రహ్లాద

రావుగారు, సీతమ్మ కూడా నర్దిచెప్పారు. "చదువు పూర్తయ్యాక, మన వూళ్లోనే మన అబ్బాయి మంచి ఆస్పత్రి పెట్టి, ఈ ప్రాంతంలో ఆస్పత్రి లేదుకదా నారయ్యా! పేదవాళ్లకి ఉచిత వైద్యసాయం చేస్తాడు. అప్పుడు పెళ్లిచేస్తే, లతమ్మ ఇల్లు సర్దుకుంటుంటుంది. మేం యాత్రలు చేస్తాం.. నువ్వు పసరాల్ని చూస్తూ, చినబాబునీ, లతమ్మనీ కనిపెట్టుక వుందువుగాని. నువ్వు ముసలివాడివైతే, నీకు మనబాబే పోషణ, వైద్యం చేస్తాడు. ఏమంటావ్?" అన్నారు ఇద్దరూ వంతుల వారీగా అతగాడిని సంతోష పెడుతూ. "బేషుగ్గా వుందమ్మగోరూ ఈ ఆలోచన. ఈరోజే నేను రాజ్యలక్ష్మమ్మ అమ్మగారికీ, కిష్టమూర్తి బాబుగారికీ చెప్పేస్తాను ఇట్టాగని.." అన్నాడు నారయ్య. అందుకప్పుడే సిద్ధపడిపోతే... ఒద్దొద్దులే... మేం చెబుతాంలే! అని అతగాడిని ఆపేసరికి రావుగారికి దేవుడు దిగివచ్చినంత పనైంది...

నారయ్య ఎద్దుల్ని మేపుకి తోలుకుపోతుండగా ప్రహ్లాద రహస్యంగా చెప్పాడు. "నారయ్యా! లతమ్మతో రహస్యంగా చెప్పు... ఏటిగట్టునవున్న వాళ్ల నిమ్మతోటలోకి రమ్మను. ఇద్దరంకలిసి దేవుడి కొండ దగ్గరకాసేపు కూర్చుని కబుర్లు చెప్పకుంటాం. నా చదువు పూర్తయ్యే వరకూ, లతని బాధపడవద్దనీ, ఆనక తప్పక పెళ్లాడతాననీ, నన్ను చెబుతాను. అమ్మ, నాన్నగార్ల ముందు అలా చెప్పటానికి నాకు సిగ్గుగా, భయంగావుంటుంది." అలా ఆమెతో ఏవేవో మాట్లాడాలని కొత్తగా ఊహ కలిగిందతగాడికి. నారయ్య సంతోషంగా అన్నాడు "నే చెబుతాగా చినబాబూ! రహస్యాలు దాచుకోవటంలో ఈ గుండెను మించిన పెట్టి మీరెక్కడా చూడరండీ!" అంటూ... ఎద్దులని తోలుకుంటూ వెళ్లిపోయాడు.

ఆ సాయంత్రం ఏటిఒడ్డున, దేవుడి కొండ చెప్పంలో తిరుగుతూ, ప్రహ్లాద, లత చెట్టాపట్టాలేసుక తిరుగుతూ కబుర్లు చెప్పుకోవటం నారయ్య కన్నుల పండగగా చూశాడు. రావుగారికీ, కృష్ణమూర్తికీ, సీతమ్మకూ, రాజ్యలక్ష్మికీ తెలుసది. కానీ పిల్లలిద్దరికీ హద్దులు దాటని సంస్కారం వుందనీ, అపహాస్యంగా ప్రవర్తించరనీ, కాబోయే భార్యాభర్తలేకాబట్టి, వాళ్లనంతమాత్రం చనువూ, సరదా వుండటంలో తప్పులేదనీ భావించారు పెద్దలం

తా! అంతగా పెళ్ళిళ్ళు తొందరపడి "అడ్వాన్స్" అయితే, వెంటనే ముహూర్తాలు పెట్టించి పెళ్ళిళ్ళు చేసెయ్యాలని నిశ్చయించుకునే వున్నారు వాళ్ళంతా..

ఇలా పచ్చగా, చల్లగా హాయిగా సాగిపోతున్న ఆ గ్రామీణ వాతావరణంలోకి మెల్లిగా... రావుగారి, కృష్ణమూర్తిల కృషితో విరామంతో, గవర్నమెంటు గ్రాంటుతో ఆ గ్రామంలో ఓ హైస్కూలు, ఓ పశువుల ఆస్పత్రి, ఓ ప్రైమరీ హెల్త్ సెంటరూ వచ్చాయి. పనిచేసుకునే మాస్టర్లు, పశువుల డాక్టరూ, కాంపౌండరూ, ఎల్.ఎం.పి డాక్టరూ, ఓ నర్సు, ఓ మిడ్‌వైఫ్ ఇలా చదువుకున్న వారితో ఆ గ్రామం కొత్త సంస్కారం సంతరించుకుంది.

ఆ నదికి ఆ జిల్లాకంతటికీ 'సాగరు' [illegible] ప్రాప్తి వచ్చింది. ధాన్యపు పంటలకంటే త్వరగా డబ్బురాబడి తెచ్చే పొగాకు పైరుమీదనే రైతుల దృష్టి మరలింది... ఫలితంగా పది ట్రాక్టర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు, పొగాకు బ్యారన్‌లు, బ్యారన్ డ్రైవర్లు, పొగాకు నాటి, కొట్టి అల్లే పంట కూలీలు వగైరా వచ్చేశారు. నేతవస్త్రం బదులుగా నైలాన్, పాలిస్టర్, గార్డెన్ వరెల్లి మోజులు... ఇంటింటికీ... ప్రతి కూలీ చేతికీ ఓ ట్రాన్సిస్టర్, టేప్ రికార్డర్, సినిమాల్లోని బాలుపాటల కాసెట్లు, చేతులకు వాచీలు అలంకారాలుగా, స్టేటస్ సింబల్‌గా వచ్చేశాయి. రాత్రివేళ పొగాకు కొట్టడం, అల్లటం, గ్రేడింగు చెయ్యటం... స్త్రీ పురుషుల సాన్నిహిత్యం... పది రాత్రులు, చీకటి తప్పులు... తప్పుకాదని, వాయిదాలు చిందా దనకదో కొత్తవారి అని... "బయట్టు" వాళ్లకు తేడా తెలియని కొత్త నాగరికత 'ప్రైవేటు'గా వెల్లువగా వచ్చేసింది పల్లెపల్లెకీ! సుఖవ్యాధులు, కంటి జబ్బులు, టి.బి.లు.. అంతర్వాహినిలా అలుముకుంటున్నాయి లోలోపల! మాస్టర్లలో కొందరు 'రాడికల్' సిద్ధాంతాలు, కొందరు యువతీయువకులు "సెక్స్"కు "పెళ్లి"లాటి అడ్డుండకూడదనీ, కమ్యూనిజం అంటే అదేనని సిద్ధాంతాలు, మరి కొందరు ఆధునిక సాహిత్యం తప్ప, పురాణాలు, కావ్యాలు, వాటిలో పాత్రలూ అన్నీ పిచ్చివనీ, తుచ్ఛమైనవనీ పురాణవైరం నూరిపోసే సిద్ధాంతం... ఇలా విద్యార్థినీ విద్యార్థుల 'లేత' మనసుల్లోకి తమదైన బాణీలో "విషాన్ని" ఇంజక్ట్ చేసే 'చదువు' ప్రారంభమైంది. ట్రాక్టర్లలో రాత్రివేళ ఆడ, మగా పక్కపల్లెల్లో వేసిన సినిమాలకు వెళ్ళటం, రావటం నాగరికతకు పరాకాష్ఠగా భావించబడుతోంది. రాజకీయంగా పూర్వరోజూ రెండు మూడు పార్టీలూ, వర్గాలూ... మనుషులూ, దళారులూ తయారైపోయారు. శాయిలుగాడు రావుగారింట్లో జీతగాడుగా చేరేనాటికి... రావుగారి మధ్యా, కృష్ణమూర్తి మధ్యా పగలు ప్రారంభమైవున్నాయి......!

●●●●●●●●●●●●●●●

మనిషి.... పశువులోనుంచి పరిణతి చెందిన ప్రాణి అంటోంది సైన్సు... అది ఋజువు చేస్తుంది మానవ మనస్తత్వం తరచూ. వెంకట్రావు బోధలోని ఏ ప్రలోభమో, లేక రావుగారికి అంతర్గతంగా దాగివుండిపోయిన కోర్కో ఏమో.. రావుగారికి రాజకీయాలమీద ఆసక్తి వ్యసనంలా పెరిగిపోయింది. దాంతో అతగాడు ఇల్లు, పొలాలు, పశువులు నిర్లక్ష్యం చేయటం మొదలెట్టాడు. అష్టమానూ ఇతర గ్రామాల నుంచీ, తాలూకా సెంటర్ నుంచీ "రాజకీయ పక్షులు" వచ్చి ఆయనగారితో 'బాతాఖానీ' అనే మాటలు మాటలుగా "వర్తులు" అనే నాగరిక పదంతో గంటలు, రోజులు, వారాలు, నెలలు గడుపుతున్నారు. అందరికందరికీ సీత చేతుల కాఫీలు, టిఫిన్లు, భోజనాలు అమరుస్తోంది. నారయ్య కాకుండా, శాయిలుగాడి పెత్తనం ఎక్కువయింది పశువులకు. పశువుల భాష, పశువుల హృదయం తెలిసిన నారయ్య చేతి మీదుగా పసరాల ఆకలి, దాహం తెలియని, పట్టించుకోని శాయిలుగాడిని చూస్తేనే పశువులకు కంపరంగా వుంది. ఆ కంపరాన్ని అవి మాటలో వ్యక్తపరచలేవుగనుక, కొత్తగా బుసకొట్టడం, మనుషుల్ని తరమటం! కుమ్ముటానికి ప్రయత్నించటంలాటి నిరసనతో కూడిన ప్రవర్తన మొదలెట్టాయి. ఫలితంగా శాయిలు చేతిలో 'చెర్నాకోల' ఛెళ్ళు ఛెళ్ళుమంటూ గాలిలో తిరిగి, కొండల్లాటి తెల్లని ఎద్దుల శరీరాలమీద వాతలు తేలేలా చేసింది.

సీతమ్మ హృదయం గింగిరాలాడిపోతోంది పశు గ్రాసానికి.

"ఒరేయ్! శాయిలూ! ఎద్దుల్ని ఎందుకలా కొడతావురా? అవేం మనం తిడితే తిడతాయా? కొడితే కొడతాయా? ఎన్ని ఎకరాలేం దున్నినా ఎంత బరువు బండ్లు లాగినా ఒక్క దెబ్బ తినలేదు నారయ్య చేతిలో అవి!" అందామె శాయిలుని మందలిస్తూ. "నేనూ కావాలని కొట్టటం లేదండమ్మగారూ! నన్ను పొడవబోతున్నాయి." అన్నాడు శాయిలు నసుగుతూ.

రాజకీయాలు సప్త వ్యసనాలలో ఒకటైతే, ఆ వ్యసనం ఇప్పుడు రావుగారి శరీరాన్ని, మెదడునీ, మేధనీ ఆక్రమించింది. కృష్ణమూర్తి బాధపడ్డాడీ మార్పుకి. స్నేహంగా రావుగారిని మందలించాడు.

"మానండి రావుగారూ! మీకిప్పుడు రాజకీయ విషం తలకెక్కుతోంది.

వౌంది. మన గ్రామంలో మన ఐకమత్యం కాపాడుకోవటానికి, గ్రామాభివృద్ధి సాధించటానికి గ్రామంలో ఎక్కువమంది నిరక్షరాస్యులూ, అజ్ఞానులూ, మూర్ఖులు గనుక, వారి మేలేదో, వారి కీడేదో వారికి తెలీదు గనుక, అలాటివారిని ఒక మంచి మార్గంలో నడపటానికి మనలాటివారి నాయకత్వం అవసరం గనుక, ఆ మేరకు మనం అధికారం, రాజకీయం కలిగి వుండాలి. ఆ అధికారమైనా, అమాయకులను బాధించేదీ, సాధించేదీ కాకుండానూ, మనకు భగవంతుడిచ్చిన ఈ ఐశ్వర్యం, సంస్కారం మానవ సేవకు ఓ సువర్ణావకాశంగా భావించుకొని, గ్రామాభివృద్ధి, పశుగణాభివృద్ధి, మానవతా అభివృద్ధికి అధికారం ఓ వరంగా మనం మలచుకొనేది గానూ వుండాలి.

ఇప్పటికి, పైపైకి అంటూ, రాజకీయ పరమపద సోపాన పటంలోని పాములకు మల్లే అత్యాశ పట్టామంటే, అది శాంతి, సుఖము, సంతృప్తి లేని 'దినదిన గండం, నూరేళ్లాయుష్షు' అనే దీవెనలా సాగుతుంది జీవితం. ఎండాకాలంలో రైతులు పశువుల్ని స్వేచ్ఛగా బీళ్లమీదికి తోలేస్తారు. ఎక్కడా పైర్లు వుండవుకాబట్టి. కాని ఆ పసరాలు పచ్చికమీద ఆశతో, దూరతీరాలలో కనిపించే ఎండమావుల్ని పచ్చిక బయళ్లుగా, నీటి గుంటలుగా భ్రమపడి, మందలుమందలుగా ఎటువేపంటే అటువేపుసాగి ఎవరూ మరీ ఆశపోతు పసరాలు, మిగిలినవాటకంటే ఎక్కువగా త్వరగా తినెయ్యాలని, మందవిడిపడి ఒంటరిగా వెల్లావెదురుగా వెళ్లిపోతాయి. అంతే, అవి తమ గ్రామం పొలిమేరలు దాటటంగానీ, దారీ తెన్నూలేని ఇతర గ్రామాల, తాలూకాల, జిల్లాల పొలిమేరలు దాటడంగానీ గ్రహించుకోలేవు.

అలా తప్పిపోయిన పశువులను, దొంగలు,కసాయి వాళ్ల చంపుకు తింటారు. కొన్ని పశువులను కొందరు దొంగబుద్ధిగల రైతులు తమ దొడ్లల్లో చాలుమాలుగా కట్టేసి, తమ సేద్యపు పనులకు ఉపయోగించుకుంటారు. అసలు యజమానులు వెతుక్కుంటూ వస్తే, తమకు మాట వస్తుందని దూర ప్రాంతాల కసాయిలకు, కబేళాలకూ అమ్మి సొమ్ము చేసుకుంటారు. మరికొన్ని పసరాలు దారులు తెలియని డొంకలో ఇరుక్కుని, పైకి రాలేక మరణిస్తాయి. సరిగ్గా నువ్వు ఆశపడుతున్న రాజకీయం ఆ పసరాల ఆశలాటిదే!

రావ్! మనకున్న ఈ ఆస్తి, ఈ అంతస్తు, ఈ సంస్కారం! ఈ అవకాశం! మరోసారి మరోసారి... అంటే నా ఉద్దేశ్యం మరోజన్మకు వస్తాయో రావో మనకు తెలీదు. మనకున్న ఈ సదవకాశంలో సగం జీవితం ఎలాగూ గడిచిపోయింది. ఒక సన్మార్గపు బాట, వేదిక తయారుచేశాం మనకీ, మన పిల్లలకీ. ఇక శేషజీవితం ఈ వేదికనే మరింత పటిష్టంగా పెంచగలిగామంటే, మన ఆశయాలలో అసంపూర్తిగా మిగిలినవాటిని మన పిల్లలు పూర్తిచేస్తారు."

అలా చెబుతున్న కృష్ణమూర్తి మాటలకు రావుగారి తల తలూపిందేగాని, మనసు సమాధానపడలేదు. కారణం ఆ సాయంత్రమే వెంకట్రావు రావుగారు దోలాందోళనగా వుండటం గమనించి, అందుకు కారణమూ అన్వేషించి, తనదైన వాక్చాతుర్యంతో మొదలెట్టాడు.

"రావుగారూ! పసరానికి మెదడుపొరలు మందం. దూరం. అందువేతే అది మనం పెట్టే పిడికెడు మేతకీ, కడివెడు కుడితికీ, కట్టుకొయ్యకూ కట్టుబడివుంటోంది. "ఈ జన్మ ఎందుకు? ఏమిటి?" అనే ఆలోచనకు దానికి అవకాశమూ, ఆస్కారమూ లేవు. మనిషికలా కాదే! మన తాతముత్తాతలు ఎడ్లబండ్లలో ప్రయాణాలు చేశారు. మనం ఈనాడు అలాగే చేద్దామా? కాలం మనకోసం ఆగుతుందా! మీ తాతముత్తాతలంతా వ్యవసాయం జీవనాధారంగా రాత్రింబవళ్ళ శ్రమించారు. మరి మీరీనాడు మీ అబ్బాయి స్పెషలిస్టు డాక్టర్‌గా చేస్తున్నారు!

కాలినడక స్థాయినుంచి, రాకెట్‌లో రోదసి ప్రయాణాలవరకూ మనిషి సాధించిన ప్రగతిలో "మనకెందుకు? మనం స్థిమితంగా ఈ జీవితమే గడుపుకుందాం!" అనే బద్ధకంతోనే ఎవరికి వారు గడిపివేస్తే ఈనాటి పారిశ్రామిక, ఆర్థిక, వైజ్ఞానిక, సాంస్కృతిక ప్రగతి సాధించేవాడా మానవుడు? చెప్పండి? ఆలోచించండి.

రాజకీయాలనగానే, అవేవో ఊబిలాంటివని ఎందుకు ఊహించుకోవాలి? స్వాతంత్ర్య సమరంలో దూకిన మహాత్ములు, మహనీయులు, మహిళామతల్లులు అందరూ రాజకీయాలు మనకెందుకులెమ్మనుకునివుంటే... ఏదేశానికాదేశం ఎలా మారుతుంది? కుక్కలు చింపిన విస్తరిలా మారిపోదూ? ఏదేది మంచి? ఏది చెడు, ఆలోచించుకో!" అని ప్రజలలో నిద్రాణమైవున్న చైతన్యాన్ని జాగృతం చేసేదే రాజకీయం. అలా జాగృతం చేయటంలో నాయకుడిగా ముందుకు రాగలిగినవాడే రాజకీయ నాయకుడు. అతగాడి మార్గదర్శకత్వంలో అప్రయత్నంగా పారే ఏరు, ఆనకట్టలో ఓ క్రమ మార్గంలో సాగినట్లు ఓ గ్రామానికి గ్రామం, ఓ జిల్లాకి జిల్లా, ఓ రాష్ట్రానికి రాష్ట్రం, ఓ దేశానికి దేశం ముందుకు సాగుతుంది.

ఈ గ్రామంలో మీ వంతు కృషి మీరు చేశారు. ఇక ఈ అభివృద్ధి చాలు ఈ గ్రామానికి. కొరవ ఏదేనా వుంటే... డాక్టరుగావచ్చి మీ అబ్బాయి చేస్తాడెలాగూ, మీరు జిల్లాస్థాయిదాటి, రాష్ట్రస్థాయికి ఎదగాలి. ప్రస్తుతం మీ కర్తవ్యం అదే!" అన్నాడు.

ఇక రావుగారు కృష్ణమూర్తి సలహా వినదల్చుకోలేదు. కృష్ణమూర్తిలో పిరికితనం పాలు ఎక్కువగా వున్నట్లు తోచిందాయనగారి మనసుకి.

ఈ సమయంలోనే వెంకట్రావు మరో దూరాలోచనలాంటి దురాలోచనను రావుగారి మస్తిష్కంలోకి 'ఇంజక్ట్" చేశాడు. తెలివిగా మీ రోజుల్లో

ముగ్గురికీ కల్సి 'జ్యోతి' ఓ పోటీ నిర్వహిస్తోంది!

(వివరాలకు లోపలి పేజీల్లో చూడొద్దు. వచ్చే నెలాఖరి పేజీల్లో చూడండి!)

పేరు కట్నం, కానుకలు పుచ్చుకోకుండా పెళ్లాడారు సీతమ్మక్కని. అది ఆనాటి ఆదర్శం. ఈనాడూ కట్నాలు పుచ్చుకోకూడదు, ఇవ్వకూడదు అనే నినాదం "ఆదర్శం"గా మారింది. అలాగని ఇవ్వనివారూ, పుచ్చుకోనివారూ అంటూ లేరు.

పల్లెటూరి అమాయక, నిరక్షరాస్యుడి నుంచి అమెరికాలో డిగ్రీలు తెచ్చుకుంటున్న సిటీ, టౌన్ కుర్రాళ్లవరకూ వారివారి అంతస్తు, సంస్కారాలని బట్టి కట్నం రూపంలోనో, కానుకల రూపంలోనో, కార్లు బంగ్లాల రూపంలోనో, కరెన్సీరూపంలోనో, ఇచ్చి, పుచ్చుకోవటాలు జరుగుతూనే వున్నాయి. అవి వస్తు ప్రకారమే జరుగుతున్నాయి.

పేరు రాకేయుండగా ఎదగండి ముందు, తర్వాత మీ అబ్బాయి ప్రహ్లాద పెళ్లి విషయం ఆలోచించవచ్చు. కనీసం పదిలక్షల డబ్బు, ఓ ఫారిన్ కారూ, అన్ని హంగులతో బంగ్లా ఇచ్చే కోటీశ్వరులెందరో వున్నారు మీ అబ్బాయికి, తమ పిల్లతో సహా. ఇక ఈ పెళ్లిలోనే, పాతకాలపు వాసనలతో, ఈ ఇంటి వాళ్ల ఆ ఇంటి పిల్లనీ, ఆ ఇంటి పిల్లాడికి ఈ ఇంటి పిల్లనీ కట్టబెట్టే పద్ధతులకు స్వస్తి పలకటం అన్ని విధాలా మంచిది కాదా? ఆలోచించండి అన్నాడు పరోక్షంగా ప్రహ్లాద, అతని వివాహం పద్ధతి సూచిస్తూ. రావుగారు ఆలోచించారు. తానొక్కడే రాత్రంబవళ్లు ఆలోచించాడు. సీతమ్మలోని అంతర్వాహిని లాటి విజ్ఞానాన్ని తను హర్షించాడు. విజ్ఞానికా విజ్ఞానమైనా ఆమెలోవుందని తనకు తెలీదు పెళ్లి నాటివరకూ. కేవలం ఐదుక్లాసులు చదువుకున్న తల్లిదండ్రిని కోల్పోయిన, ఓ అమాయకపు అందమైన ముగ్ధలా మాత్రమే ఇష్టపడ్డాడు ఆమెను తనా రోజు! ఈనాటికీ ఆమెలోని ఆ ముగ్ధత్వాన్ని తాను ఆరాధిస్తున్నాడు.

ఈనాటి ఈ తరానిక్కావలసింది భారతం, రామాయణం, భాగవతంలోని సారంకాదు. జీవితం పరుగుల పోటీ, ఎవరు ముందుకు దూసుకు వెళితే వాళ్లకే కీర్తి, డబ్బు, గుర్తింపు, గౌరవం. ఆ పరుగులో ఆడ, మగ తేడా లేదు.

అంచేత ప్రహ్లాదకు వెంకటావు సూచించిన విధంగా కొన్ని లక్షల కాష్, అతగాడి జీవితాంతం "దీనజనసేవ" చేస్తూవున్నా, ఇంట్లో ఏ విలాసానికీ, వస్తువుకీ, డబ్బుకీ లోటులేని జీవితం అమర్చాలి. అత-వాళ్లకి అంతశక్తి లేదు. పైగా కృష్ణమూర్తి "మా అమ్మాయికి పైసా కట్నం ఇవ్వను. నా బిడ్డే కోట్ల విలువచేసే వజ్రం, ఆమెకు నేనిచ్చిన నా వారసత్వపు సంస్కారమే కోట్ల విలువచేసే కట్నం" అంటుంటాడు తరచూ అంటే, కట్నాలిచ్చే తరిదండ్రుల ఆడపిల్లలంతా నయా పైసంత విలువ లేని వాళ్లన్నట్లు! ఆ కృష్ణమూర్తే "కట్నం తీసుకొనే తలిదండ్రులు, మగ పిల్లలు సంతలోని పశువులే గానీ మనుషులు కారు!" అంటుంటాడు. వెధవ సెంటిమెంట్లు!

ఇష్టంగా ఇచ్చేది కాదుకదా! బలవంతంగా గుంజుకొనేది కట్నం! కాబట్టి, కృష్ణమూర్తి లతకి తన ఆదర్శాల కనుగుణమైన ఏ ఏబ్రాసి కుర్రాణ్నో తెచ్చుకోని అల్లుడిగా! తానుమాత్రం ప్రహ్లాదకు లతని కి పెళ్లి చేసేందుకు అయిష్టతచూపాలి. ఆ నిర్ణయానికి రావువచ్చాక, లత తమ ఇంటికి వచ్చినా, ఎప్పటిలా ఏమ్మా కోడలా! ఈ రోజింత ఆలస్యమైందేం? మీ అత్తయ్యవంటరిగా అన్నిపన్లు చేసుకోంటోంది. త్వరగా లోపలికెళ్లి సాయం చెయ్యి! అనిగానీ, ఆగంతకుంలో ఈ అమ్మాయి మాకాబోయే కోడలు! అనిగానీ ఆప్యాయంగా పలకరించటం మానేశాడు. లత మొదట్లో ఈ మార్పు గమనించలేదు. మామయ్య కొత్తగా రాజకీయ రొంపిలోకి దిగాడని, ఆ కొత్తరకం వ్యసనంలో మునిగి తేలుతూ ఇల్లీసరిగా పట్టించుకోవటంలేదని, ఇక తనని అలాగే పలకరించటం లేదని భావించుకుంది.

కానీ, రాను రాను, లత వివేలా రావుగారు సీతమ్మతో "సీతా!పరాయి ఆడ పిల్ల, అందునా పెళ్లికావలసిన ఆడపిల్ల, అస్తమానం మనింట్లో ఎందుకు వుండటం? నీకన్ని సాయం కావలిస్తే, మరో నౌకరును ఏర్పాటు చేసుకో. అంతేగానీ ఇలా, పరాయి ఆడపిల్ల చేత మన పనులు చేయించుకోవటమేమిటి? అంటున్నారు తరచూ. లత మనస్సు ఆ 'పరాయి' 'పరాయి' అన్న మాటకి విలవిల్లాడుతోంది. తన ఇంటికి పరాయిదా? ఆ భావం ఇందాకా, తమలోనూ, ఇటు సీతమ్మ, రావుగారు, ప్రహ్లాద నారయ్య, మరెవరిలోనూ కలగలేదు. ఇలా ఎందుకంటున్నట్లు మామయ్య!

ఆ మాటే, తల్లినీ, తండ్రినీ అడిగిందా అమ్మాయి. రాజ్యలక్ష్మి విస్తుపోయింది. కృష్ణమూర్తి ఓ ఘడియ తీవ్రంగా ఆలోచిస్తూ వుండిపోయాడు. తర్వాత మెల్లగా రాజ్యలక్ష్మితో 'లతని ఎక్కువగా వాళ్లింటికి వెళ్లనీయకు' అని చెప్పాడు మాతురితో. చూడమ్మా! మీ మామయ్యలో ఓ కొత్త మృగం తలెత్తింది. అది అయిన వారిని పరాయి వారిగా, పరాయివారిని అయిన వారిగా చూపుతోంది. అంచేత మామయ్యగారింటికి తరచూ వెళ్లక! ఇంట్లో మన హోం లైబ్రరీలో నీకు తెలియనివి, నువ్వింకా చదవనివీ, చదివి తెలుసుకోదగినవీ చాలా మంచి పుస్తకాలున్నాయి. నీకు తోచనప్పుడల్లా, ఒక్కొటిగా ఆ పుస్తకాలు చదువుకో. అర్థంగానివి నేను చెబుతాను. మంచి పుస్తకాలని మించిన మిత్రుడు ప్రపంచంలో లేరుడు. నువ్వు చదువుతానంటే, ఇంటర్ మీడియట్‌కు ప్రైవేటుగా చదివిస్తాను అన్నాడు. అతగాడి హృదయంలో రావుగారి ఆలోచనా సరళి లీలగా గోచరించింది.

ఆ తెలవుండు ప్రహ్లాద వచ్చాడు. అతగాడి కళ్లు ఆతురతగా లతకోసం చూశాయి. తల్లి వెంటా, వెనకా వుంటూ ఆ పనీ, ఈ పనీ చేస్తూ, తనతో సమవుగా కబుర్లు చెప్పేలత, తమ ఇంటికి, ఎప్పుడో తన తల్లి మరీ మరీ పది మార్లు చెప్పి పంపితే గానీ రావడం లేదని తెలిసి ఆశ్చర్యపోయాడు. సీతమ్మ నడిగాడు. సీతమ్మ బాధగా అంది. చూడు నాయనా! మీ నాన్నగారి మాటకి 'అవును' సరే, అలాగే అనటం తప్ప 'కాదు' ఒద్దు, అలా ఇష్టం లేదు అనటం నాకు తెలీదు. ఇక అలా అనలేను కూడానేమో! అదే నాకు నిశ్చింత అయిన జీవితం కూడా! మీ నాన్నగారి మనసులో ఏ ఆలోచన వచ్చిందో... లతని మన ఇంటికి ఎక్కువగా రానివ్వద్దన్నారు. నేను తర్కించినా ప్రయోజనం శూన్యం. నీలానే, లతనీ, చూడాలని అపరిమితమైన కోరిక కలిగినప్పుడు మన నారయ్య చేత కబురంపుతాను రాజ్యలక్ష్మి, కృష్ణమూర్తులకు. వాళ్లు నా మాట మీద గౌరవం కొద్దీ పంపుతారు. అదీ కథ!

నారయ్య ద్వారా రహస్యంగా లతకి మాత్రం, దేవుడి కొండ దగ్గర కలుసుకోమని కబురంపాడు ప్రహ్లాద.

ఆ సాయంత్రం ఇద్దరూ కలుసుకున్నారక్కడ. మట్టూరా ఎన్ని వందల సంవత్సరాల నాటివో అనిపించేంతగా పెరిగిపోయి, విస్తరించిన మహా వృక్షాలు, వాటి మీద గెంతుతూ, కిచకిచమనే కోతులు, పక్షులు, దట్టమైన నీడ, చల్లని పరిసరాలు వాళ్లకిష్టం. అక్కడికే వచ్చే వారు చిన్నప్పట్నుంచీ, ఒకరి కొకరు తోడుగా, నీడగా ఈ రోజూ అలాగే కూర్చున్నారిద్దరూ. వూడలుదిగిన మర్రి, మర్రి మాను మధ్యలో విత్తనం పడగా, అదీ మహా వృక్షమై, సైన్స్ ప్రకారం అయితే పారసైట్‌గా ప్రకృతి భాషలో అయితే జంట వృక్షాలుగా మారిన రావి మర్రి వృక్షాలవలో.

ఎందుకొచ్చిందీ మార్పు లతా? అన్నాడు ప్రహ్లాద ఆశ్చర్యంగా. నాకూ అర్థం కావటం లేదు. మామయ్య చాలా మారిపోయాడు. అంది లత ఆవేదనగా. ప్రహ్లాద ఓనిముషం మౌనంగా వుండిపోయాడు. కృష్ణమూర్తే మారిపోయాడంటున్నాడు తన తండ్రి. నీ కోసం నువ్వు రావద్దూగా? అన్నాడు నవ్వుతూ.

'రావమ్మ. కానీ రావొద్దంటూ పరోక్షంగా మామయ్య పదేపదే హెచ్చరిస్తుంటే, అత్తయ్యతో నా ముందే పరాయి ఆడ పిల్లని మనింట్లో తిప్పుకోవటమెందుకు? అని తరచూ అంటుంటే ఎలా రావటం? మా అమ్మ, నాన్నగారూ బాధపడి, ఒద్దన్నారు అంది లత బాధగా.

పెద్దవాళ్లు ఎలా అయినా మారనీ. మనిద్దరం మారవద్దు. మన మధ్య ప్రేమ ఇలాగే వుంచుకుందాం. మనిద్దరం పెళ్లాడదాం. అందాకా, ఇలా కల్సుకుందాం! అన్నాడు ప్రహ్లాద, ఆమె చేయి తన చేతిలోకి తీసుకుంటూ.

"అలాగే"! అంది లత.

తర్వాత ఇద్దరూ ప్రహ్లాద కాలేజి చదువు, అక్కడి వాతావరణం, కాలేజిలో జరిగిన తమాషా సంఘటనలు, కాలేజి ప్రైజు, ప్రహ్లాద మెడిసిన్ పాఠంలోని కొన్ని విషయాలు, చర్చించుకుంటూ కూర్చుండిపోయారు. సంధ్యారాగం అలముకుంటున్న వేళ, ఎవరిళ్లకు వాళ్లు వచ్చారు.

అయితే రావుగారికీ విషయం, చేరవేయబడింది వెంకటావు ద్వారా.

"పిల్లల మధ్య అతి చనువు అపాయకరం!" అనే హెచ్చరికతో రావుగారి మతిపోయింది.

అలా రెండు మూడు మార్లు లత, ప్రహ్లాద కలుసుకున్నారు. గాలిక వూడుకోలేక పోయారు. ఇది అతి సున్నిత సమస్యే అయినా, కొడుకుతో చర్చకు సిద్ధమయ్యారాయన.

"లతని తరచూ అలా కొండల్లో, కోనల్లో, హోటల్లో కలుసుకోవడం మంచిది కాదు ప్రహ్లాద్! పెళ్లికావలసిన పరాయి ఆడపిల్లకి ఆశలు పెట్టడం,

కాలుజారటం, తప్పు!" అన్నారాయన, ఆకాశంలోకి చూస్తున్నట్లు ఎటో చూస్తూ. ప్రహ్లాదకి తండ్రి పట్ల మొదటిసారిగా కోపం, ఆయనగారి ఆందోళన, ఆలోచనం తీరుపట్ల నవ్వూ ఒకేసారి వచ్చాయి.

'నేను మెడికల్ విద్యార్థిని. నేను చదివే చదువులో ఆడ, మగ శరీరాల గురించిన క్షుణ్ణమైన జ్ఞానమే తప్ప, దానికింకా అంటూ ఏమీ వుండదని మీకు తెలుసు నాన్నగారూ! ఏ రకం ప్రవర్తన, ఏ పరిణామాలకు దారి తీస్తుందో అర్థంగాని అమాయకుడినే నేనైతే, నా ఈ డిగ్రీ చదువు వ్యర్థం. లత చిన్నప్పట్నుంచీ నా స్నేహితురాలు. స్నేహితురాలి జీవితాన్ని నాశనం చేసి, ఆమెను అపకీర్తి పాలు చేసేంతటి నీచత్వం.... అమ్మ రక్తంలో నుంచి, నా కొచ్చిందంటారా వారసత్వంగా? మీలో ఆ రక్త కణాలున్నాయంటారా?" అన్నాడు నవ్వుతూ.

చాలామంది తల్లిదండ్రులు, తమ కళ్లెదురుగా కనిపిస్తున్న-తమ బిడ్డలు, ఇంకా చిన్న వాళ్లనీ, వాళ్లకి తాము చాలా తెలియచెప్పాలనీ ఆందోళన పడ్తుంటారు. కానీ, ప్రకృతిలోని ప్రతి ప్రాణీ తన సహజమైన పద్ధతిలో తాను జీవన విధానాన్ని మలుచుకొన్నట్లే, తమ పిల్లలూ, వయసు, బయటి ప్రపంచం, తమ స్వంత ఆలోచనంతో తమ పరిధిలో, తమ సంస్కారంతో, తమదైన వ్యక్తిత్వాన్ని ఏర్పరచుకొనే వుంటారని గ్రహించలేరీ తల్లిదండ్రులు.

అందుకే రావుగారు ఖంగుతిన్నారు.

"సర్లే"! అంటూ మాట తప్పించి మరో మార్గం అన్వేషించారు లోలోపల.

వెంకట్రావు రావుగారి సమవయస్కుడు. చిన్నప్పుడు హైస్కూలులో స్నేహితుడు. ఆ తర్వాత విడిపోయినా, ఆనాడూ, ఈనాడూ వెంకట్రావులో పెద్ద ఎట్రాక్షన్ అతగాడి వాక్చాతుర్యం! ఎదుటి వారిని తనవాదన కనుగుణంగా కన్విన్స్ చేయగల "ఆర్ట్" వెంకట్రావుకి 'బర్త్ గిఫ్ట్'! కృష్ణమూర్తి లాటి శిలాసదృశ మెదడు, మేధగల వాళ్ల దగ్గర వెంకట్రావు పాచికలు పారవు గానీ, రావుగారి లాటి సుస్మిత హృదయుడూ, పుట్టింది మొదలు, తనమాట కెదురులేని రీతిలో పెరిగిన సహజ దర్పం, అహం గలిగి, లోకజ్ఞానం కాస్తంత తక్కువగా వుండే వ్యక్తిదగ్గర వెంకట్రావు విజృంభిస్తాడు.

మనిషిలో పగ, ద్వేషం, కోపం, సాధింపు లాంటి సర్వదుర్గుణాలు, లోలోపల దాగి వుంటాయి. వాటి మూలంగా, ఆ మనిషి విజ్ఞానం, వివేకం, చదువు, సంస్కారం, సహజ మానవత్వం లాటివన్నీ ఆచ్ఛాదనలుగా, ఆవరణలుగా వుంటాయి. కానీ, ఆ ఆవరణలు ఛేదించుకుని, మనిషిలోని పరిణామ దశ లాటి మృగత్వం ప్రేరేపించినప్పుడు మాత్రం ఆ మనిషికి యుక్తాయుక్త విచక్షణా జ్ఞానం నశిస్తుంది. పశుత్వం ప్రకోపిస్తుంది. అప్పుడతగాడు మనో నిగ్రహం లేని కోతి అవుతాడు. కోపం జయించలేని క్రూరమృగమూ అవుతాడు.

రావుగారి చిన్ననాటి స్నేహితుడూ, రాజారావుకు దూరపుబంధువూ అయిన వెంకట్రావు, చదువులో డిగ్రీ తెచ్చుకోలేక పోయినా, రాజకీయాల్లో పండిపోయాడు. ఐదారు మార్లు పోటీ చేసి ఓడిపోయి, వున్న ఆస్తి అంతా హరించుకుపోగా, చివరగా, ఈ గ్రామానికి వచ్చి, కొందరు రైతుల దగ్గర వృథాగా పడివున్న మెట్ట పొలాల్ని, బీడు పొలాల్ని తక్కువ ధరలో కొన్నాడు. రావుగారి సాయంతో, మరికొంత "అనాధీనం శివాయ" భూమిని కలుపుకున్నాడు తన పొలంలో. కొంత పొగాకు పైరు, మరి కొంత "పట్టుపురుగుల పెంపకం" మరి కొంత మల్బరీ తోటల సాగు అంటూ తన నిత్య జీవిత వైఖరిని వ్యవసాయంలోనూ ప్రయోగాల రూపంలో చూపుతూ, ఆదాయం మాట ఎలా వున్నా, కాలక్షేపం జరిగిపోయేలా చూసుకొన్నాడు. అతగాడి భార్య, ఒకే ఒక కొడుకు కలరాతో చనిపోగా బంధం తెగిపోయిందన్నట్లు భావించుకుని, రాజకీయ రంగంలోకి తెగిన గాలిపటంలా దూసుకువచ్చాడు.

ఎన్నో ప్రేమ వ్యవహారాలతో శరీరం పుచ్చిపోయిన రాజారావు, ట్యూషన్లతో పొట్టగడవక, ఇక తనకు పెళ్లి, పెళ్లాం, పిల్లలు అనవసరమని తేల్చుకుని, వెంకట్రావు లాటి రాజకీయపు కేటుగాళ్ల ఆశ్రయించుకుని బతకటం నేర్చుకున్నాడు. వెంకట్రావు పొలాన్ని, పట్టుపరిశ్రమనీ, మల్బరీ తోటనీ, అజమాయిషీ చేసే తలమునకైనా రాజారావు వెంకట్రావు దగ్గర వున్నాడు. ఇద్దరికీ వండి పెట్టేందుకు ఓ నౌకరు వస్తాడూ, వుండేందుకు గ్రామంలో ఓ చిన్న ఇల్లూ అమర్చుకున్నారు. వెంకట్రావు నేర్పుగా, రావుగారిలోని రాజకీయ మృగాన్ని నిద్ర లేపాడు.

రావుగారికి ప్రహ్లాద మళ్లీ కాలేజీకి వెళ్లిపోయాక, ఇక మరో మారు, లత, ప్రహ్లాద సన్నిహితులుగా మెలగ కూడదన్న ఆలోచన దృఢమైంది. ప్రహ్లాదను తర్కంతోగాక, కృష్ణమూర్తి వైపునుండే, లతని ఇంటి కోడలు కాకుండా అరికట్టాలనే ఆలోచన మొదలై, పదిరోజులయ్యే సరికి అది మరింత మొండి పట్టుగా మారింది. వెంకట్రావు కృష్ణమూర్తికీ, రావుగారు లతను తన కొడుక్కి వివాహం చేయటానికి అంగీకరించటం లేదనీ, "లత" బరి తెగించిన పిల్లనిపిస్తోందనీ, తన ద్వారా కృష్ణమూర్తి పేరు ప్రఖ్యాతులూ, పలుకుబడీ, రాజకీయ [illegible] పొందాలని చూస్తున్నాడనీ... నమ్మకస్తుడ్వారా చెప్పించాడు. కృష్ణమూర్తి అంత త్వరగా ఏదీ నమ్మడు. ఎదుటి వారిని మన్నన చేయడు. కానీ 'లత' విషయంలో రావుగారు తనని కేవలం "ఆడ పిల్ల తండ్రిగా"నే చూడటం, అవసరమైతే అతగాడే నా కాళ్లు పట్టుకోవాలి! అన్నట్లు ప్రవర్తించటం, ముఖ్యంగా అతని గురించి చెడుగా వ్యాఖ్యానించటం లాంటివి "హిజ్ మాస్టర్స్ వాయిస్"లా వెంకట్రావు ప్లేబ్యాక్‌తో రావుగారి ద్వారా జరగటంతో, కృష్ణమూర్తి అభిమానపడ్డాడు. లతని ప్రైవేటుగా ఇంటర్ పాస్ చేయించి, మెడికల్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్‌కు కట్టించి, మెరిట్‌లో సీటు సాధించి, ఆమెను తిరుపతిలో మెడికల్ కాలేజీలో చేర్పించాడు.

"నా కూతురు డాక్టరై, ఇక్కడే ప్రాక్టీసు పెట్టుకుంటుంది! ప్రజా సేవ చేస్తుంది. తన కిష్టమైన మరో డాక్టర్ని పెళ్లాడుతుంది. ప్రపంచంలో ప్రహ్లాద ఒక్కడే డాక్టరూ, వరుడూ కాడు"! అని నిర్ణయించుకున్నాడు. రాజ్యలక్ష్మిని అలాటి మనస్థితికి తెచ్చాడు. సీతమ్మ ఒక్కర్తే బాధపడ్తుంటుంది పరిణామాలకి. వారద్దరి లోలోపల బాధపడ్తుంటాడే మార్పులకి. ఎవరి బాధంతో ఎవరి ఆలోచనంతో ప్రమేయం లేకుండానే కాలం పరుగులు తీస్తూనే వుంది.

•••

వెంకట్రావు అతగాడి అనుచరులు గ్రామంలో పాదుకొన్నాక... గొర్రెల తోళ్లకూ, మేకల తోళ్లకూ గిరాకీ పెరిగిపోయిందొక్కసారిగా! గొర్రెల మేకల దొంగలూ ఎక్కువై పోయారదేమిటో! వాటిని దొంగిలించి, చెట్టుకి కట్టి, సజీవంగా తోళ్లు వలిచి పారిపోతారా కిరాతకులు. పాము తోళ్లకి గిరాకీ పెరిగి, యానాదులు పుట్ట పుట్టగా గాలించి పాముల్ని పట్టి, కోరలు తీసి, సజీవంగా తోళ్లు వలిచే విద్యా నేర్చారు.

'చంపితే వడుం విరిగితే, తోలు పాడుగ్గా, సాఫీగా వక్కగా రాదు. మంచి ధర పలకదు. విదేశీయులు కొనరు. అందుకే ప్రాణంతోనే తీయాలి! అంటాడు వెంకట్రావు గుసగుసగా. అడవిలో దుండేళ్లని పట్టడానికి, చంపేసి పట్టే పద్ధతిగాక, కరెంటు తీగెల పద్ధతి కరెంటు బోను పద్ధతి ప్రవేశ పెట్టిందతగాడే! అమాయకమైన దుండేళ్లు గుంపులుగా సంచరించే ప్రదేశంలో, చెట్ల గుబురు మాటున.... ముందుగా కరెంటు [illegible] వేసి వుంచుకున్న పెట్టెపెట్టి, దాని తీగెల్ని నేల మీద గడ్డి కింద పరిచి, చాటుగా కూర్చుంటారు వేటగాళ్లు. మేతమేసి కళ్లతో సరదాగా పరుగెత్తుకు వచ్చిన దుండేళ్లు.... తమకేమౌతుందో తెలియకుండానే, గింగిరం తిరుక్కొని మరణిస్తాయి. వాటిలోని కరెంటు షాక్ పూర్తిగా పోయాక, సంతోషంగా గోతాంలో వేసుకు వస్తారు. ఇక పక్షుల్ని, కొంగల్ని అంతే! కప్పల్ని, చేపల్ని అంతే! వీటన్నిటినీ గాక జింక తోళ్ల గిరాకీ, పెరుగుతుంటే, పులి తోళ్లకి మరింత గిరాకీ అని వెంకట్రావు బోధించాడు. వాటిని మేకలని 'ఎండ్రిన్' లాటి విషపదార్థంతో చంపి ఆ విషపు ఎరంచి పెట్టి పులుల్ని చంపే 'కళ' పెరిగింది. సాధు జంతువుల మాంసం అంతా జాగ్రత్తగా పాక్ చేయించటం, రాష్ట్ర స్థాయిలోని మాంసాహార హోటల్స్‌కి తరలించటం, పాము తోళ్లు, జింక చర్మాలు, లాటివి విదేశీ ఆశ్రమాలకు, విదేశీయులకూ తరలించటం లాటి అద్భుత వ్యాపారాన్ని వెంకట్రావు రాజారావు దేవుడి కొండ గుహల్లోనే కొందరు దొంగలకి భోజన వసతి కల్పించి 'చాటు' కల్పించి, అత్యద్భుతంగా, తమ మీద అనుమానం కలగని రీతిలో చేస్తున్నారు. సాధారణంగా స్మగ్లింగ్ వ్యవహారంలో వాళ్లు, సిటీల మీద వుండే నిఘా ఇలాటి పల్లె ప్రాంతాలలో వుండదు. 'ఎవరో ఏదో చేసుక బతుకుతుంటే మనకెందుకు 'వాళ్ల వూసు?'' అనే పల్లె ప్రజల నిరాసక్తత కావొచ్చు. వాళ్ల సమాచారం అందించినా, రాజకీయ, ఆర్థిక వత్తిళ్లకు లొంగి దోషులని శిక్షించలేని కొందరు ఉద్యోగుల మనస్తత్వం కావొచ్చు.

"ఈ కాలం ఎవరి కుటుంబ పోషణ వాళ్లకి తలకు మించిన భారంగా వుండగా, ఈ కేసులు, సాక్ష్యాలూ అంటూ కోర్టుల చుట్టూరా ఎవరు తిరుగుతారు?" అన్న నిర్లక్ష్య వైఖరి కావచ్చు?

అడవిలోతుమ్మ జిగురు మొదలు రక్త చందనం వరకూ కొందరు అటవీ శాఖాధికారులు, రాజకీయ నాయకులెందరి అండదండలతోనూ స్మగ్లింగ్ సాగిపోతుండగా, అడవిలోని పక్షులూ, పశువులూ, వన్య మృగాలూ, చెరువుల్లోని కుంటల్లోని, వాగుల్లోని కప్పలూ, చేపలూ, తాబేళ్లూ [illegible] దగా చిత్రహింసలు పెట్టి మానవ ఆహారానికే, అత్యాశకూ, తిండిపోతుతనానికీ బలిపెడుతుండగా, పట్టించుకొనే నాథుడెవడు?

గ్రామానికి గ్రామం, జిల్లాకి జిల్లా, రాష్ట్రానికి రాష్ట్రం, దేశానికి దేశం, తమ స్వార్థానికి తాకట్టు పెట్టే రాజకీయ వినాయకులకు ప్రకృతి వనరులు పట్టాయా? పట్టించుకొనే తీరికా! ఓపికా ఏ పార్టీకి, ఏ ప్రజానాయకుడికి, ఏ రాజకీయ చదరంగపు ఆటగానికి, ఏ కింగ్ మేకర్‌కి వున్నాయి? అందుకే వెంకట్రావు వ్యాపారం మూడు పూవులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. మాటు వేసి, చంపి తెచ్చిన వాడికి చెందేది సగటున పది పైసలే! వెంకట్రావుకి లాభంగా వచ్చేది మాత్రం వందల వేల సంఖ్యలో వుంటోంది. ఆ గ్రామానికి నంభై మైళ్ల దూరంలో వున్న సముద్ర తీరం నుంచి చిన్న చిన్న పడవలలో దొంగ రవాణా అవుతాయివన్నీ! ఆ గ్రామం మీదుగా వెళ్లే కట్టెల లారీలలో రవాణా అవుతాయి కొన్ని. ఇప్పుడిలాటి అన్యాయాలెన్నిటినో మౌనంగా తనకడుపులో దాచుకొనే స్థాయికి వచ్చింది చేయగలిగింది లేకే.

•••

"ఒరేయ్ నారయ్యా! ఒరేయ్ నారయ్యా!"

ఎవరిదో దూర తీరం నుండి పిలుపు. నారయ్య ఉలిక్కిపడ్డాడు. ఏదో మత్తులా ఆవరించిన గతం చెదిరిపోయింది. వర్తమానం కళ్లెదుట నిలిచిం ది. సంధ్య చీకట్లు ముసురుకుంటున్నాయి. ఉదయమనగా రావుగారింటి నుంచి బయల్దేరి వచ్చిన తను గత జీవితపు దృశ్యాలు చూస్తూ చూస్తూ, మగతలోకి జారి దేవుడి కొండ పెద్ద వదలపు బండ మీదే పడి వున్నాడన్న సత్యం బోధపడింది. లక్ష్మయ్య స్నేహితుడైన కంసాలి బ్రహ్మయ్య, పండు వృద్ధుడు, కొండ ప్రతి ధ్వనించేలా పిలుస్తున్నాడు. నారయ్యను రావుగారు పనిలోనుంచి తీసేయటమూ, తరిమి వేయటమూ, ఊరు ఊరంతా తెలిసిపోయింది సరికి. ఊహ తెలిసింది మొదలు, పెరిగిన, ఇల్లెరిగిన మనిషి ఏమైపోతాడో అనే ఆందోళనతో నారయ్యను వెతుక్కుంటూ వచ్చాడు బ్రహ్మయ్య.

"వస్తున్నా! పెద్దయ్యా!" అంటూ వచ్చాడు నారయ్య.

"రావుగారు చాలా అన్యాయంగా ప్రవర్తించారురా నారయ్యా! ఆ రాయుడుగాడి మాటలు తలకెక్కి వున్నాయి ఆయనగారికి. ఛీఛీ! మన్నొక్కడివి ఇతర లేపోవు. కృష్ణమూర్తిగారి పట్టుదల మారుతుం దనుకోనేరే! అన్నాడు బ్రహ్మయ్య ఓదార్పుగా నారయ్యతో.

"మాట్లాడకే పెద్దయ్యా"! అన్నాడు నారయ్య. ఆ తర్వాత నెల రోజులు సీతమ్మ ఎంత నచ్చ చెప్పినా రావుగారు నారయ్యను పనిలోకి తీసుకోవటానికి ససేమిరా ఇష్టపడలేదు. ప్రహ్లాద కెంపురం కొచ్చి చెప్పి చూశాడు. తండ్రి పట్టుదల వదల్లేదు. నారయ్యకూడా వాళ్ళనైనా మార్చి తనంత తానుగా పనిలోకి వెళదామని... ముఖ్యంగా పసరాంతో తనకున్న అనుబంధం వదులుకోలేక, లోగిలిలోకి రావాలని ప్రయత్నం చేశాడు. అది గమనించే వున్న రాయుడుగాడు, అయ్యగారిని మళ్లీ మళ్లీ పురిగొలిపి, నారయ్యను లోగిలిలో అడుగెట్టనీయకుండా చూశాడు.

●●●

మరో నాలుగేళ్లు గడిచిపోయాయి. రావుగారు మంత్రిగారుగా మారి రాష్ట్ర రాజధానిలో తరచూ వుంటున్నారు. ప్రహ్లాద మెడిసిన్ పూర్తయి, గ్రామంలోనే చిన్న డిస్పెన్సరీ ఓపెన్ చేశాడు తన స్వంత ఖర్చుతో. లతకూ ఈ సంవత్సరంతో పూర్తవుతుంది మెడిసిన్. ఇప్పుడూ ఆ ఇంటి మీది కాకి ఈ ఇంటి మీద వాలటం లేదు కానీ ప్రహ్లాద్, తను చదువుతున్న బెంగుళూరు నుంచి, తిరుపతికి వెళ్లి లతతో మాట్లాడి వస్తుండేవాడని, లత కూడా, గ్రామంలో ఇరు కుటుంబాల మధ్యలు కక్షలు సమసిపోగానే తామిద్దరూ వివాహం చేసుకుంటామని చెప్పిందని, ఎవరికీ తెలియదు.

సీతమ్మ చాలా క్రుంగి పోయింది. శారీరకంగా మానసికంగా ఆమె ఒంటరి అయిపోయింది. హైదరాబాదులో భర్త వెంట వుంటానంటూ బయల్దేరి వెళ్లింది. కానీ ఆమెకి గ్రామ పరిసరాలు, పసరాలూ వదలి వెళ్లాలని లేదు. అంత పెద్ద లోగిలో ప్రహ్లాద ఒక్కడూ, ఓ వంట వాడి సాయంతో వుండటం ఆమెకిష్టంలేదు.

ఆమె ఇష్టా ఇష్టాలతో ప్రమేయం లేనిదయిం ది. అదే కర్తవ్యం. కఠోర వ్రత దీక్షలో తనని తాను దీప శిలా మార్చుకున్న, మండుతున్న ఆమె, తన మనసుని తన ఇష్టా ఇష్టాల కతీతమైన స్థితిలో నిర్వికారంగా వుంచుకోగల మానసిక స్థితికి ఎదిగి పోయింది. అందేవేళ భర్త వూరి గుడిశలో వున్నా, ఆకాశ హర్మ్యంలో వున్నా తనాయనని అనుసరించి తీరాలని, అదే తన జీవిత ధ్యేయమని ఆమెకి తెలుసు. అందేవేళ హైదరాబాదు బయల్దేరి వెళ్లింది భర్త వెంట. అక్కడ, రావుగారికి కేటాయించిన బంగళా పక్కగా వుంది. కింద ఎనిమిది విశాలమైన గదులు, మేడ మీద నాలుగు విశాలమైన గదులు, ఖాళీ జాగా, బంగళా చుట్టూరా రంగురంగుల గులాబీలు, క్రోటన్స్, ఆ మొక్కలు పోషణ మానేందుకు మాలీ, కారు నౌకర్లు అన్నీ హంగులూ వున్నాయి. ఆమె చేసేందుకు ఒక్క పనేమీ లేదు. మొదట్లో వాడు తోడటం లేదు. వంట పని నేనే చేస్తాను అంటూ ఆ పని మానుకోనేది. కానీ రాను రాను రావుగారి కోసం వచ్చే రాజకీయ స్నేహితులూ, ఉద్యోగాలు, ప్రమోషన్ల పైరవీకారులు, వగైరాలందరికీ, వాళ్ల అవసరానికి తగినట్లు టీలు, కాఫీలు, మసాలా హారాలు, హాట్ డ్రింక్సులాటివి అందజేయటం ఆమెకి చేతకావటం లేదు. అదీగాక మంత్రిగారి శ్రీమతిగా ఆమె అలాటి పనులు స్వయంగా చేయుటమూ నవనాగరిక ప్రపంచంలో.

అస్తమానూ ఇంట్లో హాలోపటం, టి.వి. చూడటం విసుగ్గా వుంది. రావుగారు ఉదయం పది గంటలకు వెళ్తే ఇక రాత్రి పన్నెండు దాటితే వస్తున్నారు ఇంటికి. అదేమంటే రాష్ట్ర సమస్యలు, ప్రజా సమస్యలు అంటారు. ఆ సమస్యలేమిటో ఆ సమస్యల పరిష్కారం ఏ రకంగా చేస్తున్నారో ఆమెకు అర్థంగావటం లేదు.

ఇక మరో రకం వత్తిడి ఎదుర్కొంటోందామె! రావుగారితో తమ స్వంత పనులు చేయించుకోవా లనుకున్నవారి భార్యలు.... ఓ మహిళా మండలి పేరుతోనో, ఓ స్త్రీ సంక్షేమ సంఘ సభ్యురాళ్లగానో వెళ్తుంటూ వస్తారు సీతమ్మ దగ్గరకు.

"మీరు మా సభకు అధ్యక్షత వహించండి. పట్టుచీరె ఘనంగా పెట్టి సన్మానిస్తాం. మీ వారితో చెప్పి, మా వారి పనులు సానుకూలం చేయించండి." అంటారు.

సీతమ్మగారి మనసులో ఆశ్చర్యం, అసహ్యం కలుగుతాయి.

భర్త పదవి అడ్డుపెట్టుకుని.. తాను మరో 'మినీ రాజకీయం' లేదా తెర వెనుక రాజకీయం నడపాలని వీరి భావన. అందుకు పారితోషికంగా పట్టుచీరె, ముత్యాలహారం, రత్నం ముద్దులు, ఏడువారాల బంగారుగాజులు లాటి ఎరలు. ఆ పని ప్రాముఖ్యతను, విలువను బట్టి ఈ "ఎర", ఈ "సన్మానం" "బహుమతి" వుంటుందన్న మాట!

సీతమ్మకిది మింగుడు పడలేదు.

"నాకే సన్మానాలు, సభలు అవీ లేదు. ఇష్టం లేదు." అంది మృదువుగా.

వాళ్ళలో చాలామందికి సీతమ్మ "నూతిలో కప్పలా" కనిపించింది. మరికొందరికి ఇలాంటి స్త్రీలే స్త్రీ జాతి మగాడి బానిసత్వం కింద మగ్గిపోవటానికి కారణభూతాలనిపించింది. ఇంకా కొందరికి రావుగారిలాటి అత్యద్భుత పర్సనాలిటీ, పవరూ వున్న వ్యక్తికి, ఈ సీతమ్మ, భార్య రూపంలో దాపురించిన "శని"లా గోచరించింది. కొందరు స్త్రీలు "నేనే ఈ స్థానంలో వుండివుంటే, రామాయణకాలం నాటి "తార"లా, రోమన్ సామ్రాజ్యాధినేతల్ని ఓ వూపు వూపిన "క్లియోపాత్రా"లా, రాష్ట్ర రాజకీయ పరిస్థితుల్నే తలక్రిందులు చేసి, ఎన్నెన్ని బంగళాలు, ఆరడుగుల కార్లు, ఎన్ని సినిమా థియేటర్లు సంపాదించుకోగలిగేదాన్ని! ప్చ్! రావుగారి దురదృష్టమది! అనిపించింది. ఇలా ఎవరికెన్ని విధాలుగా అనిపించినా, ఆమెకి ఏమీ బాధ అనిపించలేదు. రావుగారికి ఆమె ఏ క్షణంలోనూ "శని" అనిపించలేదు. కానీ, వచ్చిన వచ్చిన బయట్లో, సిటీ ఒడ్డున పల్లెనిగారికి మైమరచిపోతూ, ఎంతగా తిరిగే అమాయక పసర్ని, సిటీ మధ్య ట్రాఫిక్ లోని కార్లు, ఆటోలు, బస్సులు, మోటారు సైకిళ్ళ మధ్యన ఎక్కడైనా రహితంగా తరిమినప్పుడు ఆ అమాయక ప్రాణి కళ్లలో తొణికిసలాడే ఆందోళన, భయం.. లాటి భావాలు ఆమె కళ్లలో కనిపించేవి క్షణక్షణమూ.

"సీతా! నువ్వీ జనారణ్యంలో ఇమడ లేవు. ఇక్కడ నవ్వు, నడక, మాట, చూపు అన్నీ కృత్రిమం! నాగరికపు ముసుగువేసుకుని, మనిషి ఆడే నాటకాలకు పక్కాని రంగస్థలం.

ఈ సంవత్సరంలో నువ్వెంతగా విసిగిపోయావో నీకు తెలీదు. కానీ నాకు తెలుసు. ఐనా నే వుంటే, నిన్ను నేను దక్కించుకోలేదు. నువ్విక్కడ మన గ్రామంలో, మన ఇంట్లో వుండు!" అన్నారు రావుగారో రోజు..

సీతమ్మ బాధ పడింది. భర్తనొదిలి వుండటం ఆమెకిష్టం లేదు. కానీ "నా మాట విను. నీ హృదయంలో నేనెప్పుడూ వుంటానని నాకూ, నీకూ తెలుసు. ప్రహ్లాద ఒంటరిగా వున్నాడక్కడ. నాకా క్షణం తీరటం లేదు. రోజూ ఏవో సమస్యలు. రాష్ట్ర ప్రజల సమస్యలకంటే, మా పదవుల్ని మేం కాపాడుకోవటమన్నదే గొప్ప సమస్యగా వుంది మాకు. ఓసారి సాధించుకున్న పదవి జారిపోతే ఇక మా పని ఎత్తుబడిన పసరంలా మారుతుంది! ఎంతో సారి నేను వచ్చి వెళతాను. సరా!" అన్నారాయన గారు ఆమెను అనునయిస్తూ.

ప్రహ్లాద ఎలా వున్నాడో! లతతో అటగాడి పెళ్ళి జరుగుతుందో.. జరగదో? నారయ్య ఎలా వున్నాడో! రాయుడుగాడి చేతిలో ఆవరణ, జత ఎద్దులు, మిగతా పశువులు ఎలా వున్నాయో! అవే ఆందోళన అహరహం ఆమెని వేధించేవి. కానీ ఇప్పుడు భర్తను వదిలి గ్రామంలో తనొక్కర్తే వుండాలన్నా బాధగా వుంది.

ఆయనగారి హృదయంలో గువ్వలా ఒదిగిపోయి, తనని తాను ఆత్మార్పణ చేసుకుని ఆయన కోసే జీవితాన్ని మలచుకున్న ఆమె.. ఆయన లేకుండా గ్రామంలో వుండగలదా! అనే ఆలోచనకే ఒణికి పోయింది..

రామాయణంలోని భరతుడు, లక్ష్మణుడు గుర్తొచ్చారు ఆమెకి. రాముని ఛాయ లక్ష్మణుడు. రాముని క్షణకాలమైనా కళ్ళెదురుగా చూడకుండా వుండలేని సగుణ భక్తుడు లక్ష్మణుడు. అందుకే, అడవికి రామునివెంట వెళ్ళాడు. అన్నగారి సేవయే అతనాడి ధ్యేయం.. సాకార, సారూప్య, సామీప్య, సాయుజ్య, విదేహముక్తులనబడే పంచముక్తి సాధనంలో సామీప్యము, సాయుజ్యము కోరిన సగుణ భక్తుడతడు.

భరతుడు నిర్గుణభక్తుడు. అన్నగారి ఆజ్ఞ, ఆజ్ఞాపాలనలో నిరంతరం రామనామస్మరణతో, తనకి దూరమైన శ్రీరాముని తనలోనే ప్రతిష్ఠించుకుని, ఆంజనేయుడు, భరతుని చూచి శ్రీరాముడా? అని భ్రమ పడేంతగా సారూప్యం పొందిపోయిన నిర్గుణ భక్తుడతడు.

మరి తనో? ఇన్నాటివరకూ లక్ష్మణుడిలా సగుణ భక్తిలో పండిపోయింది! ఇక భర్త ఆజ్ఞ ప్రకారం నిర్గుణ భక్తితో పండిపోవాలేమో!

"నా మాట విను సీతా!" అన్నారు రావుగారు అదే ఆజ్ఞలా జారీ చేస్తూ. సీతమ్మ మౌనంగా వుండిపోయింది.

ఆపాటి మౌనం, ఆయనగారికి అంగీకారమే!

తనే వప్పజెబుతూ, కారులో గ్రామం వచ్చి, ఆమెను దిగబెట్టి, మళ్ళీ హైదరాబాదు వెళ్ళిపోయా

రాయసినారు. గ్రామంలో ఆమె ఆ రోజులో మాసపత్రికంగా పేరొకే.

ప్రహ్లాద డాక్టరుగా పంపేరు, ప్రజాసేవ చేస్తున్న తృప్తి, సాధించుకుంటున్నాడు. నారయ్య కృష్ణమూర్తి దగ్గరే వున్నాడు.

అత చదువు పూర్తయ్యింది. ఇంటి పొప్పి వుంది.

సీతమ్మ మళ్ళీ, తనకిష్టమైన రామాయణ కావ్యాలన్నిటినీ, దుమ్ము దులిపింది. పోతన భాగవతం పైకి తీసింది.

కాస్తైతే ఇప్పుడామెకు శ్రోతలుగా ఎవరూ లేరు.

ఆమె ఒక్కర్తే తనలో తాను అవి చదువుకుంటూ, మననం చేసుకుంటూ కూర్చుంటుంది. చదువుతున్నకొద్దీ, మననం చేసుకుంటున్న కొద్దీ సముద్రపు లోతుల్లా, కొత్త కొత్త అర్థాలు, కొత్త కోణాల్లో ఆయా పాత్రల స్వభావాలూ గోచరిస్తున్నాయామెకు. ఒకప్పటి గ్రంథావలోకనం సాధన. ఈ నాటి ఈ గ్రంథ మథనం ఓ దివ్యానుభూతి.

ఓ రోజు నారయ్య వచ్చాడు.

నారయ్య వేపు పరికించగా మారిందాడు! చాలా ఏళ్ళతర్వాత కన్నబిడ్డను చూసుకున్న వాత్సల్యం, ఆమె కళ్ళలో, హృదయంలో పొంగులు వారాయి. నారయ్యలో ఒకానొక దివ్యతేజస్సు ప్రజ్వరిల్లుతుందామెకు. నారయ్య మౌనతపస్విలా వున్నాడనిపించింది.

"తల్లీ!" అన్నాడు నారయ్య.

"ఏం నాయనా!" అంది.

"నా మనసు దేశ కాలాతీతాలుగా సంచరిస్తోంది. నాకు తెలియని కొత్త దృశ్యాలు అనేకం కనిపిస్తున్నాయి. అవి నా భ్రాంతి కాదు. భ్రమ కాదు.." అన్నాడు సందేహిస్తూ.

సీతమ్మ నారయ్య వేపు చూసింది. "నీలో ఆ దివ్యశక్తి నిలిపిన దూరదృష్టి, దివ్యదృష్టి నాయనా అది!" అందామనుకుంది. అనలేదు. అంటే ఆ శక్తి ఆ బిడ్డలో అదృశ్యమై పోతుందేమోనని భయం!

"పెద బాబుగారు పెద్ద హాల్లో కూర్చున్నారు మొన్నటిరోజు. చుట్టూరా ఎందరో స్నేహితులు.. గొప్ప గొప్ప వాళ్ళున్నారు. తాగుడు సీసాలు తెగ తాగుతున్నారంతా! బాబుగారిని తాగమని బలవంత పెడుతున్నారు.. బాబుగారు కొస్తంత మొహమాటపడుతున్నారు.. ఇలా కనిపించిందా దృశ్యం.

వాటి భ్రమా! భ్రాంతా! అసలా ప్రదేశాలు న్నాయా?" నారయ్య అమాయకంగా అడుగుతూ కూర్చున్నాడు.

సీతమ్మ ద్రుష్టిపడింది.

భర్త ప్రస్తుత పరిసరాలు ఆమెకు తెలుసు. భర్తలో మరో కోపం పెరుగుతోందని ఆమెకి తెలుసు. నారయ్య చెప్పిన రకం దృశ్యాలు పెటీ పిండుగా, పగలు గొప్పవారి జీవితాల నిండుగా నిండి వున్న వైనం ఆమెకి తెలుసు. మరి నారయ్యది భ్రాంతి ఎందుకౌతుంది? భ్రమ ఎలా అవుతుంది. కాని తన భర్తని గురించి, తన బిడ్డలోనయినా సరే కొస్తంతయినా చెడుగా చెప్పలేదు.

"పట్టణాల్లో అలాటివెన్నో జరుగుతున్నాయి నాయనా! అవి ఎవరెవరో అనుకోంటుండగా నువ్వు విని వుంటావు. బాబుగారంటేనే నీకిష్టం గనుక, నీ కంలో బాబుగారికి సంబంధించినదిగా ఆ దృశ్యం కనిపించిందంతే! ఇక దాన్ని గురించి ఆలోచించకు.

భగవన్నామం జపించుకో. ఇంకోసారి నే రమ్మన్నానని చెప్పు!" అని పంపేసింది.

నారయ్య వెళ్ళిపోయాడు. ఆమె ఆలోచిస్తూ కూర్చుండిపోయింది.

అత వచ్చింది. పరిపూర్ణ యువతిగా మారి వుంది. డాక్టరుగా డిగ్రీ ఇచ్చిన హుందాతనమూ వుంది.

ఆ కబురూ ఈ కబురూ అయ్యాకే అతే అంది.

"ప్రహ్లాదకోసం హైదరాబాదులో చాలా సంబంధాలు వచ్చాయిట గదా అత్తయ్యా!" అని.

సీతమ్మ నవ్వింది. "వచ్చాయి. మీ మామయ్యకు నచ్చినవేవీ నాకు నచ్చలేదనుకో. ఇక్కణ్ణుంచి ప్రహ్లాద ఉత్తరం రాశాడు తనకిప్పుడప్పుడే పెళ్ళి చేసుకొనే ఆలోచన లేదని" అంది. "ఆ ఆలోచన వచ్చేసరికి అబ్బాయిగారికి పళ్ళూడి పోయి, కళ్ళు మసక లొస్తాయి కాబోలు!" అంది విరగబడి నవ్వుతూ.

"ఎప్పుడొచ్చాడో, ప్రహ్లాద అన్నాడు నవ్వుతూ" వెనాను. నాక్కాబోయే పెళ్ళి కూతురికిప్పుడా అవే క్వాలిఫికేషన్స్ వున్నాయో లేదో చూసుకొనే వెళ్ళాడతాలే!" అని.

ఇద్దరూ హాసపరిహాసాలలో మునిగిపోయారు. "పెళ్ళిలు మారలేదు." అనుకుంది సీతమ్మ హాయిగా. మరో ఆరునెలలు గడిచాయి.

రావుగారు ఇప్పుడు చాలా ఎత్తుగా ఎదిగి పోయారు. రాజకీయపదవీ భోగాలలో! సీతమ్మ అవసరంగానీ, సీతమ్మ నా బస్తీ జీవితానికి మంచటం గానీ అనవసరమని భావించారాయన. ఇక్కడి జీవన విధానాలను ఆమె జీర్ణించుకోలేదు.

"నువ్విక్కడే వుండు సీతా! నీకూ, నాకూ కూడా హాయి!" అని ఆజ్ఞాపించారు మళ్ళీ ఓ మారు గ్రామం వచ్చి ఓ రోజువుండి వెళ్తూ. ఆయనగారిప్పుడు కొద్దికొద్దిగా వైన్‌కీ, వుమెన్‌కీ అలవాటు పడుతున్నారు. శాయిబుగాడి పర్యవేక్షణలో వైద్యం కాస్తా మూలపడింది. ఎద్దులు బక్క చిక్కి పోయాయి. వాటిని అమ్మక తప్పలేదు ప్రహ్లాద్‌కి. కొండల్లాంటి ఎద్దులకి పచ్చి గడ్డిది సమస్య అయింది. అవి కోసుకవచ్చే కూలిది సమస్య అయింది. పసరాలని ప్రాణంగా చూసుకొనే నారయ్య ఇక్కడ లేడు. కృష్ణమూర్తి అతగాణ్ణి, బతిమాలి, బామాలి తన ఎద్దుల దగ్గర వుంచుకున్నాడు. మూడేళ్ళుగా నిజంగానే, కృష్ణమూర్తి ఎద్దులు, కోడెలు బహుమతులు గెల్చుకుంటున్నాయి. అత కూడా హాస్పిటల్ ఓ పెన్ చేసింది. ప్రహ్లాద, అత ఇద్దరికిద్దరూ బయట పడే సమయంకోసం చూస్తున్నారు. వెంకటావు ఏకంగా హైదరాబాదుకు మకాం మార్చాడు. అంతంత బంగళా, కారు మెయిన్‌టెయిన్ చేస్తూ, రావుగారి "తోక"లా మారి, రావుగారికీ, తనకీ సరిపడా "పనూళ్ళు" మొదలెట్టాడు. పల్లెటూరి తోళ్ళ వ్యాపారం రాజారావుకి అప్పగించాడు. రాజారావు మరే పనీ చేయలేదు గనుక, రూపాయికి పదిపైసల కమీషన్ మీద ఆ వ్యాపారం గుట్టుగా, వెంకటావుకి లాభసాటిగా సాగిస్తున్నాడు.

•

కృష్ణమూర్తిగారి - ఎద్దుల కొట్టాంలో నిద్రపోతున్న నారయ్య ఉలికిపాటుగా కెవ్వున కేక వేశాడు. ఆ కేక అతగాడిలోనే ప్రతిధ్వనించింది. అతగాడి ఆత్మ దేశాల, భాషాతీతంగా తిరగసాగిందా సమయంలో..

ఓ శాస్త్రజ్ఞుల బృందం. ఓ సంపన్న దేశం..!

ఆ శాస్త్రజ్ఞుడి కళ్ళలో విజ్ఞాన సముపార్జన కాంక్షా ఆ ఎరుపు! జీరయి? ఇగోల.. భూగోళ పరిశోధనా తపనా ఆ ఎరుపు జీరయి?

కాదు కాదు. రాక్షస హింసాత్మక పరిశోధన అది.

మానవశరీరం ఎంత ఉష్ణోగతను సహించగలదు? ఆయా ఉష్ణోగతలలో మానవశరీరంలో, మాంసంలో రక్తంలో మెదడులో.. జరిగే మార్పు లేమిటి?

వరసగా గొలుసులతో కట్టివేసి వున్న వంద కోతులు ఆ ప్రయోగానికి ఎన్నుకోబడి వున్నాయా సమయంలో. ఆ శాస్త్రజ్ఞుడి........

ప్రయోగాలకోసం కొన్నివేల కోతులు... తోలుకు రాబడుతున్నాయి దేశదేశాలనుండి.. వాటిని పంజు వేసి పట్టి తెచ్చేవరకూ లారీలలో తోలుకు వచ్చేవారూ.. అంతా డబ్బు ...డబ్బు

ఆ శాస్త్రజ్ఞుడి ఆజ్ఞ ప్రకారం ఆ సరికే నిర్ణీత ఉష్ణోగతం ఎలక్ట్రిక్ షాక్స్‌తో శరీరమంతా నిమిరి వున్న ఆ కోతుల్ని. ఆ మూగజీవాల్ని... "బాయిల్డ్ వాటర్‌లో" పెద్దపెద్ద గంగాళాలలో సలసల కాగు తున్న నీళ్ళలో... కాస్తకాస్తగా ముంచుతూ, థెర్మామీటర్‌లాంటి ఓ సాధనంతో వాటి శారీరక, మానసిక, మార్పుల్ని గమనిస్తూ పంపుతున్నారు ఆ శాస్త్రజ్ఞుడి అసిస్టెంట్స్...!

"ఇది దారుణం.. అపేదారుణాన్ని, ఆ మూగ జీవాల ఆర్తనాదం నీకు వినిపించటం లేదా? నువ్వు మనిషివి కావా? నీలో మనసు లేదా?" నారయ్య గొంతుక గర్జిస్తూ.

ఆ శాస్త్రజ్ఞుడు క్షణకాలం ఉలిక్కిపడ్డాడు. ఎవరిదా గొంతుక? తన దేశ భాషలో అరుస్తోంది? అదృశ్యంగా! ఇది భ్రమా? భ్రాంతా! "ఆ కోతులు నీకు చేసిన అపకారం ఏమిటి? వాటి ప్రాణుల్ని చంపే హక్కు నీకెవరిచ్చారు?" మళ్ళీ అదే గొంతుక గర్జన.

శాస్త్రజ్ఞుడీసారి ఉలిక్కిపడలేదు. అది తన భ్రాంతిగా తేల్చుకున్నాడు. అయినా ఆ ప్రశ్నలకి తనే జవాబిచ్చాలిగా రేపు నాగరిక ప్రపంచంలో!

"నేను శాస్త్ర పరిశోధన చేసి మానవాళికి ఓ కొత్త విషయం కనిపెట్టి ధ్రువీకరిస్తాను. నా చదువు, నా తెలివితేటలు అంకితం చేశాను. నా ప్రభుత్వం నాకు అన్ని సౌకర్యాలు కలిగిస్తోంది.. ఆ కోతులు... మూగవైతే నాకెందుకు! వాటి బాధలో నాకెందుకు! కోతులు, కుక్కలు, పిల్లులు, పందేళ్ళు, ఒకటే మిటి! ప్రకృతిలోని సమస్త జంతుజాలంమీదా నా ప్రయోగాలు జరిపేందుకు హక్కుంది..

"కురల్ జాతి గొర్రెలు." అవిగో! వాటి చర్మపు కోట్లు ఈ నాగరిక ప్రపంచం గొప్పగా ధరిస్తోంది.

ఆ కోట్లు ఎలా తయారౌతాయో చూడు!

నిండు గర్భిణిగా వున్న గొర్రెల్ని ఇనుప ముద్గరంతో బాదుతారు మనుషులు... అవి బలవంతంగా ప్రసవిస్తాయి బాధతో అరుస్తూ!" ఆ పుట్టిన పిల్లల చర్మాలు వలిచి.. చేస్తారా కోట్లు! అవి పట్టే దర్జీలు ప్రత్యేకం వున్నారు. ఎందుకంటే ఏవో దొరికే, గొప్ప అతిథులకే ఈ కోట్లు ఓ ప్రత్యేక అలంకారం. బహుమానం. వాటి విలువా వేలల్లో వుంటుంది!

ప్రకృతిని మనిషి జయించాడు. ప్రకృతిలోని ప్రతి ప్రాణీ మనిషి సుఖానికీ, భోగానికీ శాస్త్ర పరిశోధనకీ ఉపయోగపడి తీరాలి. పాము చర్మపు కోట్లు, పాము చర్మపు పర్సులు.. కష్టంతో పూరగాయలు, పందేళ్ళని పెంచి, చంపి.. మాంసం వండి చక్కటి మసాలా కూరలు... "షాంపూలు" తయారీలో కుందేళ్ళ కళ్ళను క్లిప్స్ వేసి వుంచి.. గంటల తరబడి- ఆ తెరవబడి వున్న కళ్ళలో షాంపూ చుక్కలు వేసి, ఆ కళ్ళకు ప్రమాదం జరగదని తేలాకే షాంపూలని మార్కెట్లో విడుదల చేస్తారు.

ఇవన్నీ శాస్త్రజ్ఞుల పరిశోధన ఫలితాలు. శాస్త్రజ్ఞుల మానవాళికిస్తున్న మహావరాలు.. మరి ఇవన్నీ

హింసలనుకుంటే ఎలా?

ఇంకా ఇంకా ప్రయోగాలు సాగుతున్నాయి.. అయితే అవి రహస్యంగా వుంచబడుతున్నాయి..

మరణశిక్ష విధించబడిన నేరస్థుల కళ్ళు పీకి.. "కళ్ళ" దానం.. ఎగుమతి జరుగుతోంది కొన్ని కారాగారాలలో! "కిడ్నీ" వెల ఇంత అని ధ్వనులతో విక్రయిస్తున్నారు. పేదలు కొందరు తమ కిడ్నీలనూ అమ్ముకుంటున్నారు. సాటి మనుషుల పుర్రెలు కళేబరాలు, సమాధులని త్రవ్వి, శవాల మాంసం వేసి, ప్రయోగశాలలకు తరలించటం లేదా? అందుకవసరమైతే హత్యలు చేయటం లేదా?

మనిషుల శరీరంలోని ప్రధాన అవయవాన్ని కట్ చేసి, ఆ వ్యక్తులపై ప్రయోగాలు జరుపుతున్నారు కొందరు శాస్త్రజ్ఞులు, అయితే ఇవి రహస్యంగా సాగే శాస్త్ర పరిశోధనలు. ఆయా శాస్త్రజ్ఞులకు ఆయా ప్రయోగాల నిర్వహించే సంస్థలకూ మాత్రమే తెలుసు.

మనుష్యులని రోదసిలోకి పంపటం ఒకనాటి గొప్ప!

ఈనాడు సజీవ వ్యక్తుల కళ్ళు పీకినా, కాళ్ళు పీకినా, మెదడు పీకినా అది శాస్త్ర పరిశోధన.

ఇక పశువులు, పక్షులు, క్రిమి కీటకాలు.. ఒక లెక్కా! మనిషి మనిషి.. మనిషి.. భూ నభోంతరాళాలు తనవి కావాలనే మనిషి ధ్యేయానికే శాస్త్ర పరిశోధనలే ఆయువు పట్టు, మాలాటి శాస్త్రజ్ఞులే మేధావులు!

అణుశాస్త్రమూ అంతే. సర్వ ప్రపంచాన్నీ ఒకరెప్పపాటు నిముషంలో ముప్పయిమార్లు భస్మీపటలం చేయగలిగిన క్షిపణులు తయారై సిద్ధమై వున్నాయి.. అవి పేల్చబడినా! అహ పాటలని వింటున్నాడు..

"బాబుగారూ! ఇది నిజమేనా?" అని పరుగెత్తాడు కృష్ణమూర్తి దగ్గరకు ఆ రాత్రివేళ!

వరండాలో వచ్చి కూర్చుని నారయ్య ఎందుకో భయపడ్డాడు కాబోలనుకుని "ఏమిటి?" అన్నాడు కృష్ణమూర్తి నిద్ర మత్తులోనే!

నారయ్య శాస్త్రజ్ఞుల వికటాట్టహాసం వివరిస్తూ చెప్పాడు. "ఎక్కడబడితే అక్కడ ఫ్యాక్టరీలు, వాటి కాలుష్య వాతావరణ నీటి కాలుష్యం పెరుగు పోతోంటే చేప. మనిషి ఆశను మించి పెరుగుతున్న ఆకాశహర్మ్యాల కోసం అడవులు నరికి ప్రకృతి సంపద మాయమై.. కొండలు రాళ్ళు తొలిచి... భూమి బ్యాలెన్స్ కోల్పోతూ, భూగర్భజలాలు దొరకక.. మానవ వనరులు సర్వం నాశనమైపోతుండగా ప్రకృతి బీభత్సాలు వరదలు, తుఫాన్లు అకాలంలో రాక ఏం చేస్తాయి? ఇవన్నీ చాలక ఈ హింసాత్మక ప్రయోగాలు? ఏ రాక్షసత్వపు అంచుకు చేరుస్తోంది మనిషిని! అన్నీ తన తిండికీ, తన సౌఖ్యానికి, తన ఉనికి కోసమే సృష్టించబడ్డాయన్న ఈ భ్రమనుంచి ఎప్పుడు బయటపడతాడు!

ప్రకృతిలోని ప్రతి పుట్టా చెట్టూ, ప్రతి పురుగూ, పక్షీ, పాము, పసరం అన్నీ ఒకదాన్నొకటి బ్యాలెన్స్ చేస్తూ! మనిషి ఉనికిని మనుగడని రక్షిస్తున్నాయనే సత్యం ఎప్పుడు గుర్తిస్తాడీ మానవుడు? అందుకే.. అందుకే ఆ మూగజీవుల వేదన "క్యాన్సర్"గా రూపాంతరం చెంది.. మానవ మేధస్సుకు అందని రోగంగా పరిణమించిందేమో.

ఇంకా ఇంకా ఈ హింస ఏ జబ్బులకు దారి తీస్తుందో..." అన్నాడు నారయ్య ఆవేదనగా.

కృష్ణమూర్తి నిద్ర మత్తు వదిలి పోయింది.

"పరల్ కోట్లు తయారీ!

షాంపూల తయారీ!

మర్క్యుయూం విచిత్రహింస ప్రయోగాలు

బీహార్‌లో.. కొన్ని జైళ్ళలో ఖైదీల కళ్ళు పీకటం.. పిచ్చి వాళ్ళని పేరెట్టి కొందరి కళ్ళు, కొన్ని అవయవాలు తీసివేసి, ఎగుమతి చేయటంలాటి అమానుష కృత్యాలను

"ఇలస్ట్రేటెడ్ వీక్లీ" మరికొన్ని ఇంగ్లీషు పేపర్లు ఎన్నో వ్యాసాలు వ్రాయగా.. ఆ కటింగ్స్ తను దాచాడు. దేశదేశాల ప్రాణరక్షణ సంస్థలు తమ ఆందోళన వ్యక్తం చేస్తున్నా యీ అమానుషాల వల్ల... నారయ్యకివన్నీ ఎవరూ చెప్పేవాళ్ళు లేరు. అతగాడికి చదువూ రాదు.. ఇంత వివరంగా ఇంత హేతుబద్ధంగా కళ్ళతో చూసినట్లు చెబుతున్నాడేమిటి?

"క్యాన్సర్" గురించి ఆలోచింపజేస్తూ చెప్పాడేమిటి? క్షిపణుల వివరాలూ చెబుతున్నాడు. ఏమిటీ తమాషా?

రావుగారు వైన్, ఫ్రమేజ్ పిక్సస్ లోనవుతున్న ఆ టైంలో.. అర్ధరాత్రి వేళ.. ఆ చల్లాంగదిలో రావుగారికి దగ్గరగా ప్రతిధ్వనించింది నారయ్య గొంతుక.

"ఒద్దు బాబుగారూ! పచ్చిమేత కోసం ఎవరినైనా తొక్కి వేసే పసరంలా, మనిషి సుఖాలనతో తాగుడికీ స్త్రీ వ్యసనానికి బానిస కాకూడదు. అప్పుడిక మనిషికీ పసరానికీ తేడా ఏముంటుందో ఆలోచించండి.

గంగి గోవులాటి భార్య వుండగా.. పర స్త్రీని వాంఛించటంలో అర్థమూ పరమార్థమూ వుందా?

ఈ తాగుడు.. ఆ వెంకట్రావు లాటి వాళ్ళకే వదలండి. మీరు మనిషిగా మిగిలిపొండి!"

ఉలిక్కిపడ్డాడు రావుగారు..

నారయ్య గొంతుకా! ఈ అర్ధరాత్రి! ఈ గెస్ట్ హౌస్‌లో.. చాటుమాటు సరదాలకు నాంది పలుకు దామని ముహూర్తం నిర్ణయించుకున్నవేళ...

"ఇవి సుఖరోగాలకి దారితీస్తాయి.." మరో మాట హెచ్చరిక...

తన భ్రాంతా! ఏమో...

ఇకామాడ్ కాస్తా పోయింది.. కానీ తనంతగా ఎలా భ్రమ పడ్డాడో బోధ పడలేదాయన గారికి మర్నాడు కూడా.. తప్పు చేయటానికి ఏదో జంకు..

"మీ వయసు అంచనా వేసుకోండి.. ధర్మార్థ కామ మోక్షాలనబడే చతుర్విధ పురుషార్థాలలో, ధర్మానికి ప్రాధాన్యత ఇచ్చిన నరుడు శ్రీరాముడు.. దేవుడయ్యాడు. అర్థానికీ- ఐశ్వర్యానికీ ప్రాధాన్యత ఇచ్చిన వాలి సుగ్రీవులు.. ఒకర్నొకరు హింసించుకొని, వానరులుగానే మిగిలిపోయారు. మానవులుగానైనా ఎదగలేకపోయారు. కేవలం కామానికీ ప్రాధాన్యత ఇచ్చిన రావణుడి లాటి రాక్షసులు... వంశనాశనాన్ని, తమ వినాశనాన్ని కొనితెచ్చుకున్నారు. మోక్షం అంటే ఏమిటో కాదు- మనిషి జీవిత ధ్యేయం. అది సాధించే దారిలో వున్న మూడు స్టేజీలనూ సక్రమంగా అన్వయించుకోగలిగితే చాలు. ఆ మానవత్వం సార్థకమౌతుంది. లేనప్పుడది- దానవత్వానికీ, పసరత్వానికీ ప్రతీకగా మారుతుంది.. "ఎయిడ్స్" అనే వ్యాధికి మూలకారణం ఈ మానవుని......

వ్యభిచార మనస్తత్వమే... కాదంటారా? ఆలోచించండి... డాక్టరైనా మీ అబ్బాయిగారినడగండి!"

రావుగారికి శరీరమంతా ముచ్చెమటలు పట్టాయి ఒక్కసారిగా.

గాలి చొరబడని అద్దాల గది... శరీరాన్ని చల్ల వేకిలా చల్లగా, హాయిగా వుంచే ఏర్ కండిషన్డ్ గది అది. తన చాటుమాటు సరదాలు ఎవరూ చూసే అవకాశంలేని గది అది.

ఓ ఉద్యోగిని తన ప్రమోషన్‌కోసం, వెంకట్రావునాశ్రయించింది. ఆమెను ఏరేంజ్‌మెంట్‌చేసి మరీ ప్రమోషన్ ఇవ్వదలచాడు తను. ఇదో కొత్త అనుభవం, అనుభూతి, వయసు తెచ్చిన హాజం... అనిపించింది. అందుకు నాందీగా ఆమెనీగదిలోకి రప్పించాడు. ఆమె వచ్చి, ఈ గదిని ఆనుకుని వున్న మరో గదిలో వుంది. ఆమె దుఃఖిస్తోందని తనకు తెలుసు! ఆమె హృదయం తనని శపిస్తోందని తనకు తెలుసు. అయినా, ఆ గిల్టీనెస్ తనలో చోటు చేసుకోకుండా, ఈ "మధువు" అనబడే మైకంలో తాను ఇలాంటి తప్పులకు నాందీ పలుక దలుచుకున్నాడీరోజు...

ఈ నారయ్య గొంతుక ఎక్కడిది? ఇంత స్పష్టంగా! కొంపదీసి వాడీ రూంలోనే ఎక్కడో దాక్కుని లేడు కదా?

వాడికి రామాయణ, భారత, భాగవతాలు ఇంత స్పష్టంగా చెప్పగల సత్తా వుందా? తన సీత ద్వారా ఆయా పాత్రల కథలు వాడికి తెలిసివుంటే వుండవచ్చుగాక, ఇలా... సక్కని భాషలో చెప్పగలడా? పైగా "ఎయిడ్స్" గురించి చెబుతున్నాడేమిటి?

రావుగారు గందరగోళంగా రూమంతా కలయ తిరిగారు...

ఆ తిరగటంలోనే, "ఆమె" వున్న రూం తలుపు తీశారు అప్రయత్నంగా. ఆమె సుడిగాలిలా వచ్చింది. వచ్చి, కాళ్లకు చుట్టుకుపోయింది.

"బాబుగారూ! నన్ను రక్షించండి. నన్ను నాశనం చేయకండి. నా ఈ ఉద్యోగం. నా కుటుంబానికి ఆధారం. శీలం కోల్పోయి... నేను బ్రతకడం ఎందుకు? నేను మీ భార్యలాటి స్త్రీనే! ఆమెకిలాటి అవమానం జరిగితే మీరు సహించగలరా? నేను మీ కూతురులాటి దాన్ని! మీ అమ్మాయిలా వూహించగలరా! నేను మీ కోడలిలాటి స్త్రీని! ఆ బిడ్డనిలా గొంతుక కోయగలరా!

ఒక్కసారి ఆలోచించండి..."

రావుగారి మత్తు వదిలిపోయింది.

ఆమె చేతులు తన కాళ్ల ముట్టగా... సీత చేతులలా, ప్రహ్లాద చేతులలా, లత చేతులలా వున్నట్లు తోచాయి... ఒకనాడు రాజారావు సీతని-మరెందరో స్త్రీలని నీచపు మాటలు మాట్లాడినాడని... తాను లోలోపల పుడిపోయిన దృశ్యాలు కనిపించాయి... తన ఇంట్లో, వెంటవెంటనే దూకుతూ, తన బిడ్డలా పెరిగిన లత సుళ్లొంచింది.. ఆయనగారు మెల్లిగా ఆమెని లేవదీశారు.

"పద... కింద కారుంది. పద వెళదాం... మీ ఇంటి దగ్గర దిగబెడతాను. నువ్వు నాకు ఎప్పుడూ గుర్తుంటావు. నీకు ప్రమోషన్ త్వరలోనే వచ్చేలా చూస్తాను. మరెవ్వరి దగ్గరకూ ఇలా నమ్మి వెళ్లకు. పదపోదాం!"

ఆయనగారు వెంటపట్టిన శ్రద్ధతో, అలా కారు దగ్గరికామెను వెంటబెట్టుకు రావడం, కారులో స్వయంగా పిలుచుకు వెళ్లడం చూస్తున్న వెంకట్రావు... షాక్ తిన్నాడు.

"పిరికి గొడ్డులా... అలా వెళ్లాడేమిటీయన గారు? గోల్డెన్ ఆపర్చ్యునిటీ వదులుకున్నాడు ఖర్మ! ఏదో గిల్టీనెస్ ఫీలయ్యాడు కాబోలు! ఈ వయస్సు ముదిరిన సరుకులతో వచ్చిన గొడవే ఇది.

కాసేపు! ఇదేం శాశ్వత విరక్తి కాదుకదా? స్మశాన వైరాగ్యం, ప్రసూతి వైరాగ్యంలాటివి... అవెంతసేపు నిలుస్తాయి? మరో అవకాశం రాక పోతుందా?" అనుకున్నాడు లోలోపం.

గ్రామంలో కృష్ణమూర్తిగారి కొట్టాంలో జాగ్రత, సుషుప్తావస్థం మధ్యలో కొట్టుమిట్టాడుతూ, ఈ పై దృశ్యానికి ప్రయోక్తగా మారి వుండిన నారయ్య... గుండె నిండుగా గాలి పీల్చుకున్నాడు... "హమ్మయ్య! ఓ అమాయక పసరం పులివాత పడలేదు. ఓ కన్యారత్నం తాత్కాలికంగా పెదబాబుగారి హృదయంలోనుంచి పరుగు తీసింది... అంతేచాలు!" అందతగాడి హృదయం. మరుక్షణం అతగాడికి మంచి నిద్ర పట్టింది... తన

ఉన్నట్టుండి... అదృశ్యమై - మామూలు వచ్చి వసారం రాలే నారయ్య గురక కొడుతూ నిద్రపోతున్నాడు.

•••

"ఎయిడ్స్" వ్యాధి గురించి పరిశోధనలు దేశదేశాలలోనూ ఎక్కువైపోయాయి. ఆ వ్యాధి లక్షణాలను గురించి, ఆ వ్యాధి నిరోధాన్ని గురించి ప్రముఖ సైంటిస్ట్ తమ తమ అనుమానాభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. అన్ని ప్రముఖ ఇంగ్లీషు దిన, వార, పక్ష, మాస పత్రికలన్నిటిల్లోనూ వెలువడుతున్నాయి. డాక్టర్లందరూ ఈ కొత్త జబ్బు పట్ల ఆసక్తి చూపుతున్నారు. సంపన్న దేశాలలో అయితే ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులని అస్పృశ్యులుగా చూసే పరిస్థితి ఏర్పడింది.

ఆరోజు కృష్ణమూర్తిగారింటికి వచ్చాడు ప్రహ్లాద. పెద్దల మధ్య విభేదాలున్నా, రావుగారు ముక్తసరిగా అత విషయంలో మాట్లాడినా, కృష్ణమూర్తి మాత్రం, ప్రహ్లాదను ఎప్పటికీ ఒకేలా చూస్తున్నాడు. ఓసారి ఈ విషయంలోనూ రావుగారు కృష్ణమూర్తిని మందలింపుగా మాట్లాడాడు. "ఎలాగోలా అల్లుడిగా చేసుకోవడానికేదో ఎత్తులే!" అంటూ. అందుకు కృష్ణమూర్తి కోప్పడలేదు సరికదా, నవ్వుతూ ఇలా అన్నాడు. "ఎలాగోలా అల్లుణ్ణి చేసుకోవాల్సిన అవసరం నాకు లేదు. మా సత్యమ్మక్క కొడుకుగా, ప్రహ్లాదనాకు మేనల్లుడి వరసే అనుకుంటాను. ప్రపంచంలో ప్రతివాళ్ళకీ మేనల్లుళ్ళుంటారు. వాళ్ళందరూ తమ కూతుళ్ళకి మొగుళ్ళని భావించరనుకో! వరసలేవైనా మనుషుల మనసులు వికారాలకు అలవాటు కానంతవరకూ, అన్ని వరసల్లోనూ పవిత్రతే నిండివుంటుంది!" అని.

అత డాక్టర్ కోర్సులో చేరాక, ప్రహ్లాద, అత సెలవులకు వచ్చినప్పుడల్లా, ఊరందరికీ, నిందలు వేసే అవకాశం ఇవ్వకుండా, కృష్ణమూర్తిగారింటికే వెళ్ళి వస్తున్నాడు. అతతో డాక్టర్ కోర్సుకు సంబంధించిన విషయాలు మాట్లాడుతూనే వుంటాడు. తన తండ్రిని బాంధవ్యంగా ఒప్పించి, అతని వివాహమాడాలని ప్రహ్లాద ఉద్దేశం.

ఈరోజు అలాగే వచ్చాడు. అత కోసం.

అత, కృష్ణమూర్తి, రాజ్యలక్ష్మి, నారయ్యలు, ప్రశాంతంగా వరండాలో కూర్చుని వున్నారు. ప్రహ్లాదను సాదరంగా ఆహ్వానించాడు కృష్ణమూర్తి.

నారయ్యకీ మధ్య ఆరోగ్యం ఎందుకో అంతగా బాగుండటం లేదు. ఎక్కువగా దగ్గు, ఆయాసం వస్తోంది రాత్రివేళల్లో. అవి అణచుకోవటానికి చుట్టలూ ఎక్కువగానే కాలుస్తున్నాడు. ప్రహ్లాద నారయ్యకు మందులిస్తానంటే, నారయ్య ఒప్పుకోలేదు.

"మరీ ఎక్కువగా వున్నప్పుడు, ఓ మాత్రో, కాస్తంత మందో వేసుకోవచ్చుగాని, బాబూ, అస్తమానూ శరీరాన్ని మందులకు అలవాటు చేస్తే, ఇక మందులు పట్టని పరిస్థితి వస్తుంది" అంటుంటాడు.

కృష్ణమూర్తి, రాజ్యలక్ష్మి, అత, ప్రహ్లాద, రావుగారు, సీతమ్మ, వగైరాలెవ్వరి ముందూ, అతగాడు చుట్ట తాగడు. దూరంగా వెళ్ళి కూర్చుంటాడు. ఈరోజూ అలాగే, గోడవారగా కూర్చుని చుట్ట పీలుస్తూ, ఒకానొక దివ్యానుభూతిలో మునిగిపోయి వున్నాడు. చుట్టతాలూకు పచ్చని పొగా, పొగాకు కాలుతున్న వాసనా అలముకున్నాయి అక్కడంతా. అందరికీ ఇది అలవాటే గనక, ఎవరూ ఒద్దనలేదు.

"అత్తా! ఓ ప్రకటన వచ్చింది పేపర్లో. నేను అప్లై చేద్దామనుకుంటున్నాను" అన్నాడు ప్రహ్లాద నాందిగా.

"ఏమని?" కుతూహలంగా అడిగారు అత, కృష్ణమూర్తి ఒకేసారి.

"ఎయిడ్స్" వ్యాధి నిరోధించటానికి జరుగుతున్న పరిశోధనలో ఒక్కో దేశం నుంచి నలుగురు డాక్టర్లను ఎంపిక చేసి అమెరికా పంపిస్తారట. ప్రపంచ ఆరోగ్య సంస్థ తరపున ఈ డాక్టర్ల బృందం, సైంటిస్టుల బృందం ఎయిడ్స్ వ్యాధికి మందుగా చికిత్స, ఆ తర్వాత నిరోధం పరిశోధించి కనుక్కుంటారట. యువ డాక్టర్లకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. అమెరికాలోనూ, బ్రిటన్లోనూ ఈ పరిశోధనలు జరుగుతాయి. అవసరాన్నిబట్టి మరి కొందరు డాక్టర్లను కూడా ముందుముందు తీసుకుంటారట. నేనూ అప్లై చేద్దామనుకుంటున్నాను. పరిశోధనకు కనీసం ఓ సంవత్సరం పట్టవచ్చునట. అందాకా తప్పని సరిగా వాళ్ళు నిర్ణయించిన ప్రదేశంలో వుండి పరిశోధనకు సహకరిస్తామని బాండ్ రాసివ్వవల్సి వుంటుంది" అన్నాడు.

"అలా అయితే మన పెళ్ళి?" అంటూ నాలుక్కరుచుకుంది అత.

కృష్ణమూర్తి, రాజ్యలక్ష్మి కోపంగా చూశారు కూతురి వేపు.

"రావు అన్నయ్యగారు నిన్ను తన కోడలిగా చేసుకోనని చెప్పారు గదా... నీకింకా ఈ ఆలోచన పోలేదా? ఈ సంవత్సరం ఆఖరుకల్లా నీకు మేం పెళ్ళి చేసేస్తాం!" అంది రాజ్యలక్ష్మి కోపంగా. అత ఏదో చెప్పబోయేలోగా ప్రహ్లాద పకపక నవ్వి "అత్తా! ఎందుకలా కోప్పడతావు. మా నాన్న అంగీకరించడం అంగీకరించకపోవడం... మీరిష్టపడటం...పడకపోవడం, అన్న స్టేజీలు దాటిపోయాం. ఇప్పుడు నేను, అత మేజర్లం, డాక్టర్లం, మానసికంగా మేమెప్పుడో పెళ్ళాడాం. మీ పెద్దల కోసం చేసుకునే పెళ్ళి, అతి త్వరలో జరుగుతుంది. నా ఈ పరిశోధన ముగించుకు వచ్చాక, బహిరంగంగా పెళ్ళి చేసుకుంటాం. లేదూ. మీరలా మరో మనువు అతకు చూస్తామంటే ఈ క్షణంలోనే తాళి కట్టేస్తాను" అన్నాడు.

కృష్ణమూర్తి, రాజ్యలక్ష్మి ఇద్దరూ నిర్ఘాంతపోయారు క్షణకాలం.

"మేమేదో నీ కోసం ఎరవేసి, ఇలా చేశామని... మీ నాన్నగారు..." కృష్ణమూర్తి ముందుగా తేరుకుని అన్నాడు.

"అనుకుంటారా? అంటారా! అననీయండి... అనుకోనీయండి. మీ అమ్మ అనదు. నేననను. సరా? ఏం అత్తా! అప్లై చేయనా?" అన్నాడు ప్రహ్లాద అత అభిప్రాయం కోసం ఆమె వేపు తిరిగి.

"తప్పకుండా" అంది అత. ఈలోగా మీ హాస్పిటల్, మా హాస్పిటల్ నేనే చూసుకుంటాను. విష్ యూ ఆల్ సక్సెస్!" అంది మళ్ళీ.

వాళ్ళ సంభాషణని వింటున్నాడో, లేదో తెలీదు నారయ్య, ఒక్కసారిగా ఇవతలికి దూసుకు వచ్చాడు. అతగాడి కళ్ళు దివ్యతేజస్సుతో మెరుస్తున్నాయి. ఇందాకా తమకు పరిచయమున్న నారయ్యను గాక, మరెవ్వరో కొత్త వ్యక్తిని చూచినట్లు ఆశ్చర్యంగా చూశారా నలుగురూ నారయ్యకేసి.

"తప్పకుండా వినబాబూ! నువ్వా వ్యాధికి చికిత్స, నిరోధము పరిశోధించి మరీ రావాలి. "ఎయిడ్స్" ఈ తరానికి భగవంతుడిచ్చిన శాపం! ఎయిడ్స్ విదేశీ పట్టణాల్లోనే కాదు బాబూ! మన పల్లెల్లోనూ అంతర్గతంగా వ్యాపించివుంది గమనిస్తే" అన్నాడు అక్కడే బాసింపట్టు వేసుక్కూర్చుంటూ. అతగాడి కళ్ళు అర్ధనిమీలితాలయ్యాయి.

రాజ్యలక్ష్మి, అత, ప్రహ్లాద నిర్ఘాంతపోయారు. నారయ్య భాష, మనిషి మార్పు వాళ్ళకసలు అంతుబట్టలేదు. కృష్ణమూర్తి మాత్రం ఏమీ మాట్లాడవద్దన్నట్లు మిగతా ముగ్గురికీ సైగ చేశాడు. చిత్తరువుల్లా కూర్చున్నారంతా. నారయ్య గొంతుక ఖంగుమంటోంది.

"మనిషిలో సుఖలాలసత, కామవాంఛ అపరిమితమై హద్దులు దాటినప్పుడు, పశుత్వం, మృగత్వం, దానవత్వం మానవుడిలో పెద్ద ఎత్తున విజృంభించినప్పుడు, ప్రకృతి, దైవం నిస్సహాయంగా కొంత కాలం చూస్తుండిపోయి, ఆ తర్వాత ఇలాంటి ప్రళయాన్నేదో సృష్టిస్తారు!

పురాణకాలంలో సత్యవతి కొడుకు విచిత్రవీర్యుడనే వాడు, విపరీతమైన కామదాహంతో, స్త్రీలోలత్వంతో వివాహానికి ముందే... "రాజక్షయ" అనే వ్యాధితో బాధపడినట్లు వుంది. అదే ఈనాటి "ఎయిడ్స్" అవవచ్చేమో! వివాహమై సంతానోత్పత్తి కతగాడు అనర్హుడై, మరణించగా, సత్యవతి కోరిక మేరకు "దేవర న్యాయం" ప్రకారం వ్యాసుడు విచిత్రవీర్యుడి భార్యలకు పుత్రభిక్ష పెట్టాడు. ఆ పుత్రులే ధృతరాష్ట్ర, పాండురాజులు... భారత కథంతా వాళ్ళ బిడ్డలకు సంబంధించినదే.

అలాగే చరిత్రలో, పురాణాల్లో అతి కాముకులుగా వర్ణింపబడిన రాజులలో దశరథుడూ ఒకడు. మూడువందల యాభైమంది భార్యలున్నారా రాజుకు! ఆయన కొడుకు శ్రీరాముడు, ఏకపత్నీవ్రతాన్ని ప్రవేశపెట్టి... మానవజాతికో కొత్త సంస్కారాన్ని రూపొందించాడు. బహు భార్యాత్వం, వ్యభిచారంలాంటి అధర్మ వర్తనలను అరికట్టి, దేవుడైనాడు.

నవాబులలో ఎందరో సుఖవ్యాధులతో మరణించిన వారే! ఈనాడు మన ప్రపంచానికి "ఎయిడ్స్" వుందని కనుగొనడంతో, బ్రిటన్, అమెరికాలాంటి సంపన్నదేశాలు తలలు పట్టుకుంటున్నాయి... నిన్న మొన్నటి "రజనీష్ యోగి" శిష్యులలో ఎందరికో ఎయిడ్స్ సోకింది! బాబూ! హద్దులేని పశుకామానికి... ఇది సరైన శిక్ష కాదంటావా?" నారయ్య క్షణకాలం ఆగాడు. అతగాడు ఒకానొక సమాధి స్థితిలో వున్నాడు. శ్రోతలు కొయ్యబొమ్మల్లా మారివున్నారు... కృష్ణమూర్తి సైగను అర్థం చేసుకోలేని రాజ్యలక్ష్మి గబుక్కున అంది "అసలీ ఎయిడ్స్ ఎలా వచ్చింది?"

కృష్ణమూర్తి వురిమి చూశాడామెవైపు. నారయ్యలోని ఒకానొక అద్భుత శక్తిని కళ్ళారా చూస్తూ, చెవులారా వినే మహత్తర అవకాశంలో ఇలా రాజ్యలక్ష్మి అనాలోచితంగా అడ్డుపడటం ఇష్టంలేదతగాడికి. రాజ్యలక్ష్మి మారు గ్రహించుకుంది.

నారయ్య ఏమీ వినే స్థితిలో లేడు. అతగాడీ ప్రపంచానికి సంబంధించిన వాడిగా లేడు.

"హైతీ ఐలండ్"లోని గ్రీన్ మంకీస్... అంటే ఆకుపచ్చరంగు గలిగిన అరుదైన కోతులు... వాటి ద్వారా ఈ ఎయిడ్స్ వచ్చిందని శాస్త్రజ్ఞులనుకుంటున్నారు... ఆ కోతులు గీరటంవల్ల వచ్చిందంటారు! విదేశీ విహార యాత్రికులు, ఆ ద్వీపానికి వెళ్ళినప్పుడు, ఆ కోతులు ప్రమాదవశాత్తూ మీద పడి గీరటమో! సరదాకానికి గీరటమో చేయగా వచ్చిందీ "వైరస్" అంటారు శాస్త్రజ్ఞులు... "నారయ్య పకపక నవ్వాడు" అలాకాదు... అలాకాదు... మానవుడిలో దానవ జంతులక్షణం, కళ్ళ పొరలు కమ్మే కామం నశించిన వివక్షణా జ్ఞానంతో... కొందరు విదించిన స్త్రీ పురుషులు తమ పెంపుడు జంతువులైన కుక్కలు, కోతులు, చిరుతపులులు వగైరాలతో సంపర్కాన్ని, సంభోగాన్ని సాగిస్తారు..."

ప్రహ్లాద మెదడులో విశ్వనాథ సత్యనారాయణ కవి వ్రాసిన "పురాణ వైర గ్రంథమాల"లో 'పురిముగ్గు' అనే నవల మెదిలింది. అందులోని కథానాయకుడైన మహారాజుకు, తను ఒక ఆడపులితో సంభోగించాలని వెర్రికోరిక కలుగుతుంది. అది తీవ్రతరమై, తన మహారాణిని ఆడపులిగా మార్చే

ప్రక్రియకు ఓ సాధువును ఆశ్రయిస్తాడు. ఈ పుస్తకాలన్నీ కృష్ణమూర్తిగారి హోం లైబ్రరీలోనూ, తన తల్లి దాచుకున్న పుస్తకాలలోనూ వున్నాయి.

'ఆ ఐత్యాశే... ఆ జంతు లక్షణమే ప్రకోపించి, కొందరు విదేశీ విలాస యాత్రికులు, ఆ హైతి ఐలండ్‌లోని గ్రీన్ మంకీస్‌తో సంబంధాలు కొనసాగించి వుంటారు. అపరిశుభ్రత, అసంబద్ధ కలయిక, వేరువేరు జాతుల రక్తకణాల కలయిక, మానవ జంతు శరీరాల్లోని జబ్బుల, సుఖవ్యాధుల తాలూకు పరస్పర మార్పిడి... ఆ వ్యత్యాసంలో ఈ భయంకర వ్యాధి "వైరస్"ను ప్రవేశపెట్టింది. ఇది నగ్నసత్యం.

అలాటి మదపిచ్చి యువతీ యువకులలోనే "హోమోసెక్స్" కూడా ఒక విలాస కార్యక్రమంగా మారింది. అక్కడా ఈ "వైరస్" విజృంభించింది.

ఇక బాహ్యానికి తాము జితేంద్రియులుగా చలామణీ అవుతూ, మానసికంగా కామవాంఛతో సతమతమౌతూ, తమని తాము ఆత్మవంచనకు పరవంచనకు గురి చేసుకునే కొందరు మఠాధిపతులు, పీఠాధిపతులు, యోగులు, బాబాలు... "వేదాంతం" ఆధ్యాత్మిక పేర్లతో లోలోపల జరిపే విచ్చలవిడి శృంగారంలో సుఖవ్యాధుల పరమాంకంగా, వారికి భగవంతుడు బహిరంగంగా విధించిన శిక్షకు ప్రతిబింబంగా "ఎయిడ్స్" రూపొందింది.

"వినబాబూ!" నారయ్య కంఠస్వరం ఆర్ద్రంగా పలికింది. ప్రహ్లాద త్రుళ్ళిపడ్డట్లు చూశాడు. అది నారయ్య గొంతు కానేకాదు. ఏదో దివ్యవాణి పిలుపు.

"మీరంతా రోజూ పేపర్లు చదువుతున్నారు... పేపర్లలో కొన్ని భయంకర వార్తలుంటాయి. ఇలా చదివి, అలా మరచిపోతారు... కానీ ఆ వార్తలలాటి సంఘటనలెన్నో వందలు, వేలు, జరిగిపోగా, పేపరులోకి వచ్చేది ఒకానొక వార్త మాత్రమే!

యాభై ఏళ్ల కాలేజీ ప్రిన్సిపాల్ ఒకాయన, తన దగ్గర పనిచేసే పది పన్నెండేళ్ళ కుర్రాడిని, కామపరంగా వేధించే సంఘటనని మానవ జాతి ఏ దృష్టితో చూస్తోంది? మనిషికీ, మృగానికీ తేడా వుందా? పద్నాలుగేళ్ళలోపు వయసు ఆడ, మగ పిల్లల శృంగారాన్ని దృశ్య రూపంగా మలచే సినిమా నిర్మాతలు, బ్లూఫిల్మ్స్ నిర్మాతలు...లో అంతర్గతంగా వున్నదేమిటి? మృగత్వం కాదా? రాక్షసత్వం కాదా? ఓ జాతి జాతినే "కామం" తప్ప మరో ధ్యేయం లేదు. మానవ జన్మ లోనే దుర్మార్గపు బాటలోకి నెట్టి వేస్తున్న ఈ ప్రయత్నాలన్నీ ఏమిటి? వీటికి శిక్ష ఏమిటి? అదే "ఎయిడ్స్".

మూగ జీవాల రోదన, ప్రకృతి రోదన... విన్న హాయిల రోదన. మనిషిలో హద్దుమీరిన కామభోగలాలసత అన్నిటికీ శిక్షగా మానవజాతి మీదకు భగవంతుడు విసిరిన శిక్షా శాపమే ఈ ఎయిడ్స్.

ఆ! ఏం చెప్పాను? గ్రీన్ మంకీస్ ద్వారా వచ్చిందని చెప్పబడుతున్న ఈ ఎయిడ్స్, హైతి ఐలండ్ వాతావరణంలోనయితే నిరపాయకరమైనదనీ, అక్కడి స్త్రీలతో సంబంధాలు పెట్టుకు తిరిగి వచ్చిన పురుషులలో, తమ తమ దేశాలకు రాగానే, ఈ వాతావరణ మార్పుకి అది విజృంభిస్తుందనీ శాస్త్ర పరిశోధన చెబుతోంది.

ఎప్పుడో శ్రీరాముడు చెప్పిన ఏకపత్నీ వ్రతం ఒక్కటే... ఇక ముందు తరాలకి "ఎయిడ్స్" రాకుండా వుండగల "రెమెడీ"! అంటున్నారు విదేశీయులిప్పుడు." నారయ్య పకపక నవ్వాడు. మరు క్షణం మళ్లీ తన వ్యాఖ్యానంతో [illegible]. "మానవ రక్తకణాలలో టి.4 (T 4)" లింఫో సెల్స్ వ్యాధి నిరోధక శక్తి కలిగి వుంటాయి కదా డాక్టరు బాబూ? వ్యాధి నిరోధక శక్తి కోసం యాంటీ బాడీస్ ప్రొడ్యూస్ చేస్తాయి...

ఎయిడ్స్ వైరస్ నేరుగా టి.4 (T 4) లింఫోసైట్స్‌ను "ఎటాక్" చేసి... యాంటీబాడీస్ ప్రొడ్యూస్ చేయకుండా నిరోధిస్తుంది... ఓ టి సెల్‌ను నాశనం చేసి మరో సెల్, ఇలా శరీరమంతా వ్యాపించి, శరీరంలోని వ్యాధి నిరోధక శక్తిని చంపివేసి, శరీరాన్ని నిర్వీర్యం చేసి వేస్తుంది. అలాటి వ్యక్తికి కాస్తంత 'జలుబు' కొద్దిపాటి 'జ్వరం' అయినా చాలు, ప్రాణం తీయడానికి. 'రాక్ హడ్సన్' అనే సినీ నటుడికీవ్యాధి అని తెలిశాకే, దీనికెంత ప్రాముఖ్యం, ప్రాధాన్యత వచ్చేశాయి కదా వినబాబూ! ఇది అంటువ్యాధి అనే భ్రమే కానీ, అంటువ్యాధి కానేకాదు!"

"అమెరికా వగైరా సంపన్న దేశాలకు, క్యాన్సర్ ఆపరేషన్స్ కోసమో, లేక "కిడ్నీ" మార్పిడి కోసమో, గుండె జబ్బుల తాలూకు, గుండె ఆపరేషన్ కోసమో. సంపన్నులెందరో, వివిధ దేశాల నుంచి వెళ్తుంటారు కదా? ఆ ఆపరేషన్స్ సందర్భంగా, ఆయా రోగులకు ఒక్కోసారి రక్తం ఎక్కించవలసి వస్తుంటుంది. అలా రక్తం ఎక్కించేటప్పుడు, ఆ రక్తం, ఆ రోగి రక్తం గ్రూపుది అవునా? కాదా? అని డాక్టర్లు చూసేవారే తప్ప, ఆ రక్తంలో "ఎయిడ్స్" వైరస్ వుందా? లేదా? అని పరిశీలించేవారు కాదు ఇందాకా! అలా రక్త మార్పిడి జరిగిన కొందరు రోగులలో ఆ రక్తంతోబాటు ఎయిడ్స్ వైరస్ కూడా వచ్చి చేరింది శరీరంలో. ఇలా ఈ కారణం వల్ల కూడా ఎయిడ్స్ దేశదేశాలకీ పాకిపోయింది.

రక్తహీనత, బుద్ధి మాంద్యం, మతి మరుపు, శరీరమంతా అంటుకున్న బాధ, వ్యాధి లక్షణాలుగా వచ్చి, మానవ శరీర కేంద్ర నాడీ మండలాన్ని ఆక్రమించుకుంటుందీ వ్యాధి కొన్ని సందర్భాలలో.

ఇప్పుడు బ్లడ్ బ్యాంకులకు బ్లడ్ సేకరించే ముందు, ఆ వ్యక్తుల రక్తంలో "ఎయిడ్స్" వ్యాధి లక్షణాలున్నాయా? లేదా అని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు డాక్టర్లు.

కానీ వినబాబూ! ఈ పరికే జరగవలసిన అపకారం జరిగిపోయింది మానవజాతికీవ్యాధి వల్ల!

ప్రహ్లాద్, లత నివ్వెరపోయి ఉన్నారు. వాళ్లకి దంతా అయోమయంగా వుంది. రాజ్యలక్ష్మికి మతి పోతోంది. భరించలేకపోతోంది. ఏడవాలనిపిస్తోంది ఆమెకి. కృష్ణమూర్తి భయానికే ఆమె అది ఏమీ చేయలేక మౌనంగా కూర్చుని వుంది. కృష్ణమూర్తి ఒక్కడే నారయ్యలోని దివ్యత్వానికి జోహారు అంటున్నాడు. లెక్కలలో కంప్యూటర్ మించిన బుర్రగల ఒక 'శకుంతల' తొమ్మిదేళ్ల వయసులోనే భరతనాట్యం క్షుణ్ణంగా చేయగల కొందరు 'బేబీ' ప్రతిభ, పదేళ్లలోపు అద్భుతగానం, మాండలిక వాద్యం, వీణ వగైరాలలో నిష్ణాతులైపోయే కొందరు బాల కళాకారుల దివ్యత్వం.. గుర్తు కొస్తున్నాయి. అవన్నీ జన్మజన్మల సంస్కారాలు, దివ్యవరాల ప్రభావాలు, నారయ్యకీ.. అలాటిదేదో వచ్చింది.. తామనుకుంటున్నారు. బహుశా సీతమ్మక్కకీ తెలిసివుండవచ్చు. అయితే నారయ్యని కన్నబిడ్డలా కడుపులో పెట్టుకోగల తల్లి ఆమె! తామూ ఆ పనే చెయ్యాలి. నారయ్యలోని ఈ శక్తిని తామే గుప్తంగా వుంచాలి.

'వినబాబూ! విదేశీయులు బాహాటంగా స్త్రీ పురుషులు ముద్దెట్టుకుంటారు. అదో రకమైన జంతు లక్షణం.. గేదెలు,దున్నపోతులు.. పశువులు బాహాటంగాఒకదాన్నొకటి 'మూ' చూసుకుంటుంటాయి గమనించు. ఆ లక్షణాన్ని మనిషి స్వంతం చేసుకున్నాడు నాగరికత పేరుతో! చాలా వ్యాధులు 'ఆముద్దులతో' వస్తున్నాయన్నారు శాస్త్రజ్ఞులు! నిజమే! ఇప్పుడీ 'ఎయిడ్స్' కూడా పరస్పర సన్నిహిత 'శ్వాస' (బ్రీత్), ముద్దుల ద్వారా ఒకరి నుంచి ఒకరికి అలాగే వచ్చే అవకాశముంది. ఫ్రాన్సులోని 'మనీతపాలమన్' అనే ఆయన చాలా పరిశోధన జరిపారు ఎయిడ్స్ మీద. ఒక్కమాటలో చెప్పాలంటే! కంట్రోల్ లేని సెక్స్, దొంగ బాబాలు,దొంగ యోగుల మితిమీరిన కామకలాపాలు, [illegible] విదేశాలలో వ్యభిచారిణులు రోగ భూయిష్ట 'సెక్స్' విశృంఖలత, దానిని ప్రోత్సహిస్తున్న నాగరికత అనే ముసుగులోని అనాగరిక పశుత్వం...మనిషిలోని హింసాత్మక ప్రవృత్తి అన్నీ కారణాలే.

'అబార్షన్స్,' అంటే గర్భస్రావాలు చేస్తూ 'ఫీటల్ టిష్యూ' మరొకరికి మార్చటం వాటి భయంకర ప్రయోగాలు, మనిషిలోని ప్రధానాంగాలను మార్పిడి చేయటం, వాటి హింసాత్మక పైశాచిక ప్రయోగాలు... అణుబాంబుల తయారీ, ప్రయోగాలు.. జాతి, భాషా ప్రాంత, వివిధాల వారణ హోమాలు ఇవన్నీ మానవ జాతి మేధకు పట్టిన గ్రహణాలుబాబూ! ఈ గ్రహణాలకు శిక్ష ఈ ఎయిడ్స్ ! మరో భయంకర వ్యాధి...'నారయ్య వాక్ప్రవాహం ఆగింది క్షణకాలం.. నింపాదిగా అన్నాడు మళ్లీ...

వినబాబు!మువ్వెల్లరా! ఆ ప్రయోగాలలో పా

ఒకసారి వీరిలా అన్నారు!

మేధావులలో చాలామంది సమకాలీన బకాసురులతో రాజీపడతారు. వారు రాజీలోపనులు వారిది 'మేతావి' వర్గం. కంచం మంచం వరకే వారి బతుకుల పరుగులు. వారెప్పుడు గెలిచినోని బాబతుగాళ్ళు. ఓడినవానితో జల సూతకాలు రద్దుచేసుకుంటారు. మజాగా కాలం గడుపుతారు. ప్రజానీకం అగచాట్లనువారు గుర్తించరు. తమ హాయి జీవనమే వారి లక్ష్యం.

—కాళోజీ

ఈనాటి కవిత సామాజికమవుతూ రాజకీయ మౌతుంది. రాజకీయమౌతూ సామాజిక మౌతుంది. ఈనాటి కవిత అనేకానేక సంఘటనల్ని పైపైన స్పృశించటం కాక, వ్యాఖ్యానించటం కాక పీల్చటం కాక, సంఘటనల సారాన్ని సేకరించి సంక్షిప్తీకరించి ఒక విశ్లేషణని ఒకచివేవనని ఒక దృశ్యాన్ని ఉద్వేగభరితం చేసిఒకవాతావరణాన్ని కల్పించి నిమగ్నంచేసి వెళుతుంది. ఒక *Particularity* నుంచి ఒక *Generality* నీ ఒక *Universality* ని ద్యోతకం చేస్తుంది.

—శివారెడ్డి

హౌస్ తిరిగిరా! ఓ డాక్టరుగా నీవంతు కృషి నువ్వు చెయ్యి, ఎయిడ్స్‌కి అతిత్వరలో మందు కనుక్కుంటాడు మానవుడు.. ఆ పేరుతో, ఆ సత్కీర్తిలో నువ్వు నీవాటా సాధించుకో.. మన పల్లె ప్రాంతాల్లో ఈ పొగాకునాగరికత వెదజల్లిన కాలుష్యంలో...'ఎయిడ్స్' అనే పేరుతో తెలియక, సుఖరోగాలకు ఎందరో స్త్రీ పురుషులు బలై పోతున్నారో గమనించు బాబు! వీళ్లు నిరక్షరాస్యులు.. అజ్ఞానులు. దరిద్రులు, ఓ జబ్బుకి మందు తీసుకోవాలనే తత్వంగానీ, దానిని గాలిగానో, దెయ్యంగానో, చేతబడిగానో భావించే అజ్ఞానులు..వీళ్లని ఉద్ధరించు..రాబోయే తరాన్ని రక్షించు.

ఏ విస్ఫోటనమో జరిగి తిరిగీ మానవజాతి, క్రిమి కీటక పశు, వానర పరిణామ దశనుంచీ మానవులుగా ఉద్భవించే సమయం చాలా త్వరలో వుంది బాబూ!

ప్రపంచ నాగరికత గతనందేళ్లలో కోటిరెట్లు పెరిగింది. మనిషి మేధ వైజ్ఞానిక పరంగా పెరిగింది. అతగాడు అందుకోలేని హద్దులంటూ లేవీనాడు.

కానీ, ఆ మేధలోనే అతి కాముకత్వం, హింసాతత్వం, పశుత్వం, దానవత్వం చోటు చేసుకుని, మరల.. అధః పాతాళానికి త్రొక్కి వేస్తున్నాయి అతగాడిని...

నువ్వు లతమ్మ ఈ ప్రాంతానికి మానవ సేవ చెయ్యాలి.. అదే మీ ఇరువురి జీవిత ధ్యేయం కావాలి.. నువ్వెళ్లిరా! తప్పక వెళ్లిరా నారయ్య శోషకొట్టిన వాడిలా పడిపోయాడు.

శ్రోతలు నయిగురూ అతగాడిని కదప లేదు.. అలా ఎంతసేపు పడివున్నాడో.. కృష్ణమూర్తి కొట్టాంలోని ఎద్దు రంకెవేయడంతో జూలు విదిల్చుకున్నట్లు.. త్రుళ్లిపడిలేచి కూర్చున్నాడు నారయ్య ...'ఎద్దుకు మరికాస్త పచ్చిగడ్డి వెయ్యాలి. అది కడుపునిండక పోతే, కోపమొచ్చి, నామీద కేకలేస్తాది. పిచ్చి పసరాలు.. నోరా? వాయా? వాటి ఆకలి, కేకలూ మనమే మాడాలి...' అంటూ ఎద్దుల కొట్టంకేసి పరుగెత్తాడు... ప్రహ్లాద ఇంటికి వచ్చాడు.. మరో నెలలో అతగాడు అమెరికాలోని శాస్త్రజ్ఞుల బృందంతో లాస్‌ఏంజల్స్ ప్రయోగశాలలో 'ఎయిడ్స్' మీద జరుగుతున్న పరిశోధనలో మునిగిపోయాడు. దేశ విదేశాల డాక్టర్లందరితోనో పరిచయాలు ఏర్పడ్డాయతగాడికి.

ప్రహ్లాద అమెరికా వెళ్తున్నట్లు తెలుసుకుని రావుగారు చాలా సంతోషించారు. తను మినిష్టరయ్యాక, తన ఏకైక పుత్రుడికి పాతిక లక్షల పైగా కట్నం, రెండు వందల తులాల బంగారం, కారు, బంగళా వగైరాలన్నీ ఇచ్చి పిల్లనిస్తామంటూ ఎందరో గొప్ప గొప్ప వాళ్లు రావటం మొదలెట్టారు. ఇక ఇప్పుడు ప్రహ్లాద అమెరికా వెళ్తున్నాడు. కోటీశ్వరులైన బిజినెస్ మేగ్నెట్స్. ప్రహ్లాదను అమెరికాలోనే సెటిల్ అయ్యేట్లు చూస్తామనీ, అందుకు అవసరమయ్యే హంగులన్నీ, తమ పిల్లతో బాటు అమరుస్తామనీ ముందుకు వస్తున్నారు. ఆ కోటీశ్వరుల అమ్మాయిలను కూడా చూచివచ్చారురావుగారు.వాళ్లంతా చదువు, అందం సర్సనాలిటీ వున్న అమ్మాయిలే. ప్రహ్లాదను ఒప్పించి, వారిలో ఎవరినో ఒకరిని కోడలిగా చేసుకోవాలని ఉబలాట పడుతున్నారాయనగారు.

మరో వేపు వెంకటావు మెల్లిగా ఓ బుల్లి మినిష్టరు పదవి పొందాడు రావుగారిసాయంతో. ఆ కాస్తంత పదవితో అతగాడు రాష్ట్ర ముఖ్యమంత్రికి అస్తమానూ 'కాకా' పడుతూ, ఆయన గారిని అత్యంత సన్నిహితుడుగా మారిపోయాడు. తన వాక్చాతుర్యంతో! తరుచూ రావుగారికి సలహాం మీద సలహాలు గుప్పిస్తూన్నాడు.

'రావుగారూ! ఏవో పిచ్చి సెంటిమెంట్స్ పెట్టుకుని, ఆ రాత్రి, అనాఘ్రాణిత పుష్పం లాటి ఆ అమ్మాయిని ఏమీ అనుభవించకుండానే, వదిలి పెట్టి, స్వయంగా కారులో వెళ్లి దిగబెట్టి వచ్చావు. మళ్లీ అలాటి అవకాశం ఇప్పట్లో వస్తుందా? ఎవరెవరి శీలాల్లో, ఏడుపుల్లో, బాధలో మనకెందుకయ్యా! దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న రీతిలో ఈ పదవి మనచేతిలో వుండగానే సిటీలో ఓ నాలుగు బంగళాలు,రెండు థియేటర్లు, ఆరు కార్లు, పల్లెలో అధునాతనమైన బంగళా టైప్ ఇల్లు, పొలాలు, బంగారం లాటివన్నీ అమర్చుకోవాలి. మన ఒక్కళ్ల పేరిట ఇవన్నీ తీసుకుంటే, మాట పడాలి. ఎంక్వైరీలు,వెధవ గోల మన బంధువర్గంలోని నమ్మకస్తులందరి పేరా ఒక్కో ఆస్తిగా సమకూర్చుకోవాలి.

ఇక అమ్మాయిలంటావా?

అవకాశాలు ఎప్పుడూ రావు. మన వయసిప్పుడు యవ్వన, కౌమార దశలు దాటేస్తోంది. వృద్ధాప్యానికి ముందున్న దశ ఇది! ఈదశలో అందమైన వయస్సు అమ్మాయిలని అనుభవిస్తే, తిరిగి మనలో యువ్వనం వస్తుంది. ఇదో నమ్మకం! అంచేత మహారాజులు, చక్రవర్తులు, నవాబులు, జమీందారులు, వగైరాలంతా అరడజను నుంచి వందమంది వరకూ భార్యల్ని కలిగివుండే వారు. వారి అంతర్గత భావం యువ్వనం తిరిగి పొందటమే! అందుకుగాను,సామదాన భేద దండోపాయాలు ఉపయోగించి, కన్నె పిల్లలను తమ తమ అంతఃపురాల్లోకి తరలించే వారు భార్యలుగా!

మన ఈ వయస్సు చూసి, తమంతా తాముగా ఏ యువతీ మనతో ప్రణయాన్ని అంగీకరించదు. సహజమైన వయసు, సాటి వయసునే కోరుకుంటుంది.

మనచేతిలో వున్న ఈ పదవి పవర్ తోనే, అలాటి యువతులని మనం ఉపయోగించు కోవాలి.

ఈమంత్రి వర్గం మరో ఆరు నెలలే వుంటుంది. ఆ తర్వాత అర్థాంతర ఎలక్షన్స్ వచ్చినా ఆశ్చర్యం లేదు. రాజకీయ వాతావరణం. అలా కనిపిస్తోంది నాకు. ఈ లోగానే మనం మనక్కావలసిన డబ్బు అనుభవాలు గుంజుకోవాలి.

నీ ఇష్టం. ఆఖరు సారిగా అతి వివరంగా చెప్పాను. ఇందాక 'అక్రమ సంపాదనలకు మీ సీతక్క ఇష్ట పడదు. బాధ పడ్తుంది!' అంటూ అన్నావు..

కానీ ఆడవాళ్ల దేమిటి? ఇంటింటికే! ఇల్లు దిద్దుకోవటానికి చక్కగా సరిపోయే స్త్రీలనుమన ప్రైవేటు వ్యవహారాల్లో తలదూర్చనివ్వకూడదు. ప్రతి విషయం చెప్పకూడదు. మీ ప్రహ్లాదకు, అతగాడి మునిమనవడి తరం వరకూ ఆస్తి, డబ్బు బంగారం సమకూర్చావనుకో సీతమ్మక్క నీ ప్రయోజకత్వానికి మురిసిపోతుందేగానీ బాధపడదు...'

ఇలా వెంకటావు చెప్పటమే గాక, రాష్ట్రాన్ని దోచుకుతినే కార్యక్రమంలో తను మునిగి పోయాడు.

రావుగారిలోనూ 'ఆశ' మొదలైంది.

రాష్ట్ర రాజధానిలోని ఓ కోటీశ్వరుడి కుమారరత్నం తప్పతాగి కారు డ్రైవ్ చేస్తూ,రోడ్డు పక్కగా నడుస్తున్న ఇద్దరు కాన్వెంటు పిల్లల్ని గుద్దేశాడు. ఆ పిల్లలిద్దరూ అక్కడి కక్కడే మరణించారు. ఆ ఇద్దరు పిల్లల తల్లిదండ్రులు మధ్యతరగతి వారే! అయితే వాళ్ల తండ్రులు తమ పిల్లల మరణానికి కారకుడైన ఆ క్రూరుడికి శిక్ష పడి తీరాలనీ, తమ పిల్లల బతుకుల ధర పదివేలో, పతిక వేలో కాదనీ పట్టుబట్టారు.

కోటీశ్వరుడు గారు రావుగారిని ఆశ్రయించాడు.

సిటీలోని ఏర్‌కండిషన్డ్ థియేటర్ నీకు సమర్పించుకుంటాను లోపాయి కారిగా. పకడ్బందీగా సాక్ష్యాలు తయారయ్యాయి ఈ కేసులో! కేసుకు మంచి బలం వుంది. నాకున్నది ఒక్కగా నొక్కకొడుకు. ఓ కూతురు.

నా అమ్మాయిని మీ అబ్బాయి కిచ్చి, నా ఆస్తిలో సగం ఆమెకు రాసిస్తాను కట్నంగా. మీరు ఎలాగోలా నన్ను బయట పడేయ్యాలి' అంటూ మొహమాట పెట్టేశాడు.

ఆ రాత్రి రావుగారు తీవ్రంగా ఆలోచించారు.

ఈ ఒక్క పని చేస్తే చాలు.. తాను కోటీశ్వరుడిగా మారిపోతాడు. తనకు చేతగాని పని కాదది!

'తెల్లవారిరండి. అవసరమైన ఏర్పాట్లుచేస్తాను' అని ఆయన గారికి చెప్పిపంపి, పడుకున్నారు.. రాత్రంతా కలత నిద్ర.. తెల్లారు ఝామున మెలుకువ వచ్చిరానిస్థితిలో , ఆ గదిలో నారయ్య గొంతు ఖంగుమంది. ఆయన హృదయాంతరాళా ల్లో ప్రతి ధ్వనిస్తున్నట్లు.

'బాబుగారూ! ఆత్యాశకు పోయిన దొంగ పసరం పంటచేలో పడి, తన్నులు తింటుంది. 'బండకొయ్య' మెడలో వేయించుకుంటుంది. కేవలం అది దాని 'పొట్ట ఆత్రం'.

కానీ తమరికేమిటి లోటు?

రెండు తరాలకి సరిపడా ఆస్తివుంది. చినబాబుగారు డాక్టరయ్యారు. ఆయన బతుకు తెరువాయన చూసుకోగలరు? ఇక ఎవరి కోసం మీ ఆత్యాశ?

చరిత్రలో ఎందరో రాజులు, రాణులు, చక్రవర్తులు, నవాబులు, మణి ఖచిత ఖడ్గ కిరీటాలు ధరించి వెలుగొందారో గదా? వాళ్లలో ఒక్కరేనా తమ వెంట ఒక్క మణిగానీ, ఆభరణంగానీ ఆస్తిగానీ పట్టుకెళ్లగలిగారా? సమాధుల్లో తమతో బాటు బంగారం, వజ్రాలు పెట్టిస్తే వేయించుకున్న రాజుల ఎముకలే ఆ సమాధుల్లో వున్నాయి ఆ ఐశ్వర్యానికి సాక్ష్యంగా!

ఒద్దుబాబుగారూ!

మనిషికీ, దొంగ పసరానికీ తేడా తెలుసుకోలేకపోతే, ఇక మానవ జీవితం వ్యర్థం. మా అమ్మ సీతమ్మ కలలో కూడా హర్షించదు ఈ ఐశ్వర్యాన్ని అధర్మాన్ని!

ఇద్దరు బిడ్డల మరణం తాలూకు కడుపు కోతలో వున్న ఆ తల్లిదండ్రుల నిట్టూర్పుకు, శాపానాన్ని ఈ కోటీశ్వరుడి డబ్బు ఆర్పలేదు బాబుగారూ!'

త్రుళ్లిపడి లేచారు రావుగారు. మళ్లీ నారయ్య గొంతుక! ఇదేం విచిత్రం! తను తప్పు చేయబోతున్నప్పుడల్లా ఇలా నారిగాడి కంఠస్వరం ఎలా వినిపిస్తోంది. ఇదీ భ్రాంతియేనా? తన భ్రమేనా?

తెల్లారేసరికి ప్రహ్లాద వచ్చాడు. అమెరికా వెళ్లేముందు తండ్రిని కలుసుకుని మాట్లాడాలని వచ్చానన్నాడు.

'నాన్నగారూ! నేను సంవత్సరం కాగానే వచ్చేస్తాను. లతను తప్ప మరెవ్వరినీ పెళ్లాడను. నేను వచ్చేసరికి మీ మనసు సర్దుకుని, మా వివాహానికి అంగీకరించమనీ, మీ పెద్దరికపు గౌరవం నిలుపుకోమని కోరుతున్నాను.

రాష్ట్ర రాజధానిలో జరిగిన ఈ యాక్సిడెంట్ వార్తలు అప్పుడే అన్ని పేపర్లో ప్రముఖ వార్తగా వచ్చేశాయి. మీ పేరు రాయకుండా మీరింటులో కొంత పక్షపాతం చూపుతున్నారనేవార్త కూడా ప్రచురితమైంది.

మీరు పెద్దలు.. నేను మీ కొడుకుని.. మీకు సలహా ఇవ్వకూడదు కానీ..నాన్నగారూ! ఆ కోటీశ్వరుడి కొడుకు కారుకింద నేనే పడి వుంటే, నేనే చనిపోయివుంటే, నా బతుకువిలువ, అమ్మ కన్నీళ్ల విలువ మీరెన్ని లక్షలుగా నిర్ణయిస్తారు? మీరు సంపాదించ బోయే ఆ రక్తపు డబ్బు నాకు ఒద్దు. అమ్మ ముట్టుకోదు. మీ ఒక్కరూ..మీరొక్కరూ మనసున్న

"ఎక్కడో జీవించరేరా?' రావుగారు నిర్ఘాంత పోయారు.

తన వేపు భయం భయంగా చూస్తూ! తల్లి పైటకొంగు వెనకాల తప్పుకు తప్పుకు తిరిగే ప్రహ్లాద కాడితగాడు!

యవ్వనం రోజుల్లో తమన్నట్లే.. తన ప్రతి బింబంలా వున్నాడు. తనంతవాడై తనకి సలహా సహకారిక కూడా చేస్తున్నాడు. ! ఎలిడీపి ప్రశ్నిస్తున్నాడు. ఆత్మ విశ్వాసానికి, తన నీతలోని ఆదర్శానికీ ప్రతి రూపంలో నిల్చుని వున్నాడు. కళ్లెదుట, కళ్లెరజేస్తూ! రావుగారు క్షణ కాలం మౌనంగా వుండి మెల్లిగా అన్నారు.

'నీ ఇష్ట ప్రకారమే కానియ్ ప్రహ్లాద! నీ వివాహం ఇంతలోనే తప్పక జరుగుతుంది. ఈ కేసులో నేనేమీ జోక్యం చేసుకోనని మాట ఇస్తున్నాను. నువ్వు నిశ్చింతగా అమెరికా వెళ్లిరా! నీ పరిశోధనలో విజయం, కీర్తి సాధించుకురా!' ప్రహ్లాద తల, వెంపలు సుతారంగా నిమురుతూ అన్నారాయన. హఠాత్తుగా తను చాలా వయసు మీరినట్లు, ఇక వానప్రస్థం స్వీకరించవలసిన సమయం ఆసన్నమైనట్లు ఫీలయ్యారాయన.

ప్రహ్లాద కళ్లు కూడా చెమ్మగిల్లాయి.

'అమ్మ ఆరోగ్యం కూడా బావుండటం లేదు నాన్నగారు! మీరు దగ్గర లేక, నేను లేకపోతే, ఆమె మరింతగా తనలో తాను కృషించిపోతుందనిపిస్తోంది' అన్నాడు ప్రహ్లాద.

రావుగారు నవ్వారు.

'రాజకీయం అన్నది, ప్రజాసేవకు అనుకుని భావించి, వ్యవహరించేంత వరకూ బావుంటుందనీ, దానిని స్వార్థానికి ఉపయోగించుకుంటే, ఆ వ్యక్తికి శాంతి వుండదనీ, మహత్తర అనుభవ పాఠం తెలుసుకున్నాను ప్రహ్లాద నేను.

అవసరమైతే ఈ పదవికి రాజీనామా ఇస్తాను. మీ అమ్మను కాపాడుకుంటాను.. నువ్వెళ్లిరా!

ప్రహ్లాద సంతోషంతో పొంగిపోయాడు.

ఆరోజు విమానాశ్రయానికి ఓ మంత్రి గారి కొడుక్కి, వీడ్కోలు ఇవ్వటానికి వచ్చిన సుమారు ఏభైమంది కోటీశ్వరులతో కళకళలాడి పోయింది.

•

రావుగారింత హఠాత్తుగా మంత్రి పదవికి రాజీనామా ఎందుకు చేశారో ఎవరికీ అంతు పట్టలేదు. రాష్ట్ర మంతటా ఇదో పెద్ద చర్చనీయాంశమూ, పత్రికలలో వూహాగానాలు అయి కూర్చుంది. ముఖ్యమంత్రి, రావుగారికి నచ్చచెప్పాలని చూశారు. కానీ రావుగారిక ఏమీ వినిపించుకోదల్చుకోలేదు. కానీ రాజీనామా ఇచ్చిన మరుక్షణం, రావుగారి చుట్టూరా వందిమాగధుల్లేరు, నవ్వుకున్నారాయన గారు లోలోపల. వెంకటావు మాత్రం కసిగా , కోపంగా పనికిమాలిన మనిషి! 'సిరిరామోకాలడ్డే రకం!' 'సెంటిమెంటల్ ఫూల్! ఇక ఇంతటితో ఈయన గారి రాజకీయ జీవితానికి సమాధి కట్టబడింది!' వగైరా కామెంట్స్ చేశాడు తన సన్నిహితుల దగ్గర. అలాగే ఆ కోటీశ్వరుడి కొడుకు కేసు తప్పించటానికి తాను కృషిచేస్తానని మాట ఇచ్చాడు. ఆ మేరకు డబ్బు, పదవి పవర్ అన్నీ చేతులు, నోళ్లు మారుతున్నది.

హఠాత్తుగా ఇంటికి వచ్చిన భర్తను చూసి సీతమ్మ దిగ్భ్రాంతి పొందింది.' నిక్కీశర్యం కాన టం' - అనే మాటకు ప్రతిబింబంలా వున్న ఇల్లాలిని చూచి రావుగారు నిర్ఘాంతపోయారు.

చాలా ఏళ్ల తర్వాత, ఇరువురూ అరమరలు విడిచి, ఒకరి కౌగిలిలో మరొకరు ఊరట పొందారు.

సీతా! తోవ తప్పిన పసరంలా పరుగెత్తాను. అలుపు వచ్చింది. ఇక విశ్రాంతిగా వుండిపోతాను. నీ దగ్గరే ప్రహ్లాద రాగానే, అతకీ ప్రహ్లాదకీ వివాహం జరిపించేద్దాం...గతం పీడకలగా మర్చిపోదాం!' అన్నారాయన గారు..

సీత మాట్లాడలేదు. ఆమె కన్నీళ్లతో ఆయన గారి ఎద తడిసిపోయింది.

•

తెల్లవారి ఆవరణంతా కలయ తిరిగిన రావుగారికి మతి పోయినట్లనిపించింది. ఆవరణ నిండుగా ఉమ్మెత్త, జిల్లేడు లాటి పిచ్చిమొక్కలు బలిసిపోయి వున్నాయి. ఎద్దుల కొట్టాలు, ఆవుల కొట్టాలు, గేదెల కొట్టాలు పేడ, కసువు కలిసి ఎండి అట్టలుకట్టి అపరిమితమైన అశుభ్రత, చెడువాసనలతో నిండి వున్నాయి. ఆవుదూడలకూ, గేదెదూడలకూ, ఆ అపరిశుభ్రవాతావరణంలో వుంచినందువల్ల, శరీరమంతా 'గోమర్లు' పట్టివున్నాయి. 'రెక్క పేలు' పట్టి వున్నాయి. ఎద్దులు రెండూ బక్కచిక్కి, నిర్లిప్తమైన చూపులతో గాడిగుంజల దగ్గర కట్టివేసి వున్నాయి.

ఒక్కసారిగా తన వెండి కొండల్లాడి ఎద్దులు, పరిశుభ్రంగా వుంటుండిన కొట్టాలు, ఆరోగ్యానికీ, అందానికీ ప్రతిరూపాలుగా చెంగుచెంగున ఎగిరి దూకుతూ పరిగెత్తే లేగదూడలు కళ్ల ముందు మెదిలాయి. వాటి మధ్య ఈశ్వరాలయం ముందు 'నంది' విగ్రహంలా, వైష్ణవాలయం ముందు జయ విజయుల విగ్రహాల్లా, దేవీ ఆలయం ముందు 'శ్రీ చక్రంలా' వుండే నారయ్య... ఇప్పుడు లేకపోవడం వెలితిగా తోచింది. ఓ ప్రఖ్యాత చిత్రంలో పనికట్టుక ఓ చక్కని రంగు తుడిచి వేసినట్లుంది!

నారయ్య జీవితంలో ఇలా ఉంచేవాడా పసరాలనీ, పరిసరాలనీ?

నారయ్యని తనెలగెంటేవాడు? ఎంత అవమానించాడు? ఎంతటి చావుదెబ్బ కొట్టాడు? దాని ఫలితం ఈ తన గృహప్రాంగణపు వెలితి!

అయ్యగారు రాత్రి వచ్చిన విషయం శాయిలుకు తెలుసు. 'మళ్లీ వెళ్లిపోతారులే హైద్రాబాదు' అనే ఆలోచనలోనే ఉన్నాడు వాడు. ఈమధ్య వాడు వూళ్ళోనే ఓ చిన్న 'నాటక సమాజం' పెట్టి, సాంఘిక నాటకాల పేరుతో పిచ్చి సినిమా డ్యూయెట్లు, బూతుపాటలతో నాటకాలు ఆడిస్తున్నాడు. తనూ వేషాలు వేస్తున్నాడు. అయ్యగారు రాజకీయాలలోకి వెళ్ళటం, హైద్రాబాదులోనే మకాం పెట్టడం వాడి ప్రాణానికి హాయిగా ఉంది! ప్రహ్లాద కూడా చదువు, హాస్పిటల్ ధోరణిలోనే ఉండేవాడు. సీతమ్మ ఏదీ పట్టించుకోవటం లేదు. కొట్టాలలో పేడ తీసినా, మానినా అడిగే వారు లేరు. ఎద్దులను మేపినా, మానినా అడిగే నాథుడు లేడు. గ్రామ రాజకీయాలు, నాటకాలు, వాడికి ముఖ్యవృత్తిగా మారి, ఈ ఇంటి పని బాధ్యతా రహితమైన పనిగా మారింది...

రావుగారు కొట్టంలో ఉన్నారని వాడు గమనించలేదు. కొట్టం గోడ అవతలగా శాయిలు గాడు మరో స్నేహితుడితో మాట్లాడుతున్నాడు.

"ఒరేయ్ అంజీ! ఈ నెల తెలకపిండి, తవుడు, బెల్లం బస్తాలు అట్లాగే మిగిలి ఉన్నాయిరా..." అంటున్నాడు శాయిలు గుసగుసగా.

అంజిగాడు నవ్వి "మిగలకేం చేస్తాయిలేరా శాయిలూ! నువ్వేం ఎద్దులకీ, గేదెలకీ, ఆవులకీ ఆ పిండీ, బెల్లం కుడితిలో కలిపి వేస్తున్నావా? ఏమన్నావా? వాటి ముఖానికి వుట్టి నీళ్లే గతి! సర్లే ఇంతకీ ఏం చేస్తావంటావా బస్తాలు"? అంటున్నాడు.

"చేసేదేముందీ? అలవాటేగా? మనిద్దరం కలిసి, ఈ రాత్రికి కోమటి రాములుకు అమ్మేద్దాం అన్నీ. డబ్బు కావాలినాకు... ఈ బ్రాందీ ఒకటి మనిషిని చూపెంచావా? అది లేకుంటే, నాకు కాళ్ళూ, చేతులూ పీకేస్తున్నాయి... అమ్మగారెటూ పట్టించుకోరు. తవుడు బస్తాలు, పిండి బస్తాలు ఉండే ఈ వరండా గది తాళం నాదగ్గరే ఉంటుందాయె! రాత్రికే అమ్మేద్దాం!" అంటున్నాడు శాయిలు. రావుగారి కళ్ళు, మెదడు విచ్చాయి!

ఆ పగలంతా ఆయనగారెక్కడికీ వెళ్ళలేదు. ఇంట్లోనే సీతమ్మ వెంటా, వెనకా తిరుగుతూ కబుర్లు చెబుతూనే ఉన్నారు...

'నాకర్థం కానిదొకటుంది సీతా! నేనేతప్పు చేయబోయినా... మన నారిగాడి గొంతుక ప్రతిధ్వనించినట్లుండేది." ఒద్దు బాబుగారూ!? అంటూ! ఆ భ్రాంతి ఏమిటో బోధ పడలేదు నాకిప్పటికీ!" అన్నారాయనగారు తన గత అనుభవాలు చెబుతూ.

సీతమ్మ చిరునవ్వు నవ్వి వూరుకుంది.

ఆ చిరునవ్వులో కోటి వెన్నెలలు కనిపించాయి రావుగారి కళ్ళకి. ఈ ఒక్కరోజులోనే ఆమెలోని అనారోగ్యం, నైరాశ్యం, ఆవేదన సగానికి సగం తగ్గినట్లనిపించాయి.

"ఈ రాత్రికి నీకో విచిత్రం చూపిస్తాను" అన్నారాయనగారు నవ్వుతూ.

"ఏమిటి?" అనలేదామె! గుండె నిండుగా గాలి పీల్చుకుంది తృప్తిగా! శాయిలుగాడు, అంజిగాడు, రాములుశెట్టి, తవుడు, తెలకపిండి, ఉప్పు, బెల్లం బస్తాలని...కొట్టాల చాటుగా చేరవేశారు...

రాములు రొంటి నుంచి డబ్బుతీసి శాయిలు గాడి చేతిలో పెడుతున్నాడు. సరిగ్గా ఆ టైంలోనే టార్చిలైటు వెలుగు శాయిలుగాడి కళ్ళు కనిపించకుండా చేసింది...

"దొంగవెధవా! నమ్మి, కమతం నీ చేతి కప్పగించినందుకు, ఇలాగేనా చేయటం?" రావుగారి గర్జనతోబాటు, రావుగారి వెనుకటి పని వాళ్ళు పుల్లయ్య, వెంకటపతీ కూడా ముందుకొచ్చి శాయిలుగాడ్ని, అంజిగాడ్ని వాటేసుకున్నారు. రాములు శెట్టి భయోత్పాతంగా అరిచాడు" బాబుగారూ; నా తప్పులేదండీ! నెలనెలా ఇట్టాగే అమ్ముతున్నాడు శాయిలు... ఒద్దంటే వెళ్ళిపోతానండీ! నన్ను తన్నించకండి బాబూ!" అంటూ.

"తెల్లారేసరికి, ఈ ఛాయలలో కనిపించావంటే, కాల్చిపారేస్తాను. వెళ్ళు.. వెళ్ళు.. నా కళ్ళకు కనిపించకుండా వెళ్ళు!"

రావుగారు మళ్ళీ గర్జించారు. శాయిలు అంజిగాడు, పరుగుతీశారా చీకట్లో.

"ఉలవలు, పత్తిగింజలు కూడా ఇట్టాగే అమ్మేవాడండీ వీడు" అన్నాడు రాములు ప్లేటు ఫిరాయిస్తూ.

"కొనేవాడివినువ్వేగా?" అన్నారు రావుగారు కోపంగా...

'నేనేకాదండి. చాలామంది ఉన్నారు. వెళ్ళొస్తానండీ బాబుగారూ! దణ్ణాలండీ!" రాములు శరవేగంతో వెళ్ళిపోయాడు.

కొట్టాల క్రీనీడలో నిల్చుని ఉంది సీతమ్మ ఇదంతా చూస్తూ, రావుగారి ఆజ్ఞమేరకు.

"చూశావా! ఇల్లెలా మారిపోయిందో!" అన్నారు రావుగారు నిట్టూరుస్తూ.

"రాముడులేని అయోధ్యలా!" అంది సీతమ్మ.

అంతటి బాధలోనూ రావుగారికి చక్కిలిగింత పెట్టినట్లు నవ్వొచ్చింది... ఆమె వేపు ఆరాధనగా, ఆప్యాయంగా చూశారు.

"మరి నువ్వెలా ఉన్నావీ ఇంట్లో ఇంత నిర్లిప్తంగా!" అన్నారు.

"రెండోసారి వనవాసంలో సీత ఎలా బ్రతికి ఉంటుంది? అలా!" అంది సీతమ్మ. ఆమెకు కన్నీళ్ళు కమ్ముకువచ్చాయి...

మేడమీదకు నడిపించుకు వెళ్ళారు రావుగారామెను.

"ఒద్దొద్దు. అలాంటి ఉపమానం చెప్పకు...

నేనొచ్చాను... నీకోసం... నాకోసం... మన కోసం... మరి వెళ్ళనుగాక వెళ్ళను! నీ కన్నీళ్ళు నన్ను నిలువునా కాల్చేస్తున్నాయి సీతా!

వాళ్లో తాత్కాలికంగా ఓ మృగం తలెత్తిన మాట నిజమే! అది పారిపోయింది! ఇప్పుడు నేను నేనుగా, నీ వాడిగా ఉన్నాను. నన్ను నమ్ము. శేష జీవితం నిశ్చింతగా, ప్రశాంతంగా గడిపివేద్దాం. రేపు ఉదయం కృష్ణమూర్తిగారింటికి వెళ్ళొద్దాం ఇద్దరం!" అన్నారాయనగారు.

"నిజమా?" అంది సీతమ్మ ఆశ్చర్యంగా, అనుమానంగా.

"గతానికి పశ్చాత్తాపం చెంది పునీతుణ్ణయ్యాక కూడా, నీతో ఆబద్ధాలు చెబితే, వాక్కుళ్ళుంటాయా? కృష్ణమూర్తితో చాలా విషయాలు మాట్లాడాలి. నారిగాడిని పిల్చుకురావాలి మనింటికి!" అన్నారాయనగారు ఆపులిస్తూ.

• • •

"అరె! ఏం విచిత్రం? ఎంత సంతోషం? రావుగారు, సీతమ్మక్క ఉదయాన్నే వచ్చేశారు! రాజ్యం! త్వరగా రావోయ్! మీ అన్నగారినీ, వదినగారినీ మర్యాద చెయ్యాలి నువ్వు. లతా! త్వరగా రామ్మా! మామయ్యగారికీ, అత్తయ్యకీ కాఫీ పట్రా!" కృష్ణమూర్తి హడావుడి పడిపోయాడు. అతగాడి ఏ అణువులోనూ, అంతక్రితం రావుగారితో తనకు వచ్చిన మనస్పర్థల ఛాయకూడా లేదు!

రాజ్యలక్ష్మి, లత వచ్చారు...

అందరికందరూ గతం గ్రతవ్వుకోదల్చుకోలేదు. సుదీర్ఘ వియోగానంతరం కలుసుకున్న ప్రాణస్నేహితుల మధ్య వెల్లివిరిసే ఆనందోత్సాహాలతో ఆ ఇల్లు కళకళలాడి పోయింది. నారయ్య ఎద్దుల కొట్టంలో ఎద్దులను కట్టివేస్తున్నాడు కుడితి తాగించి. కృష్ణమూర్తి ఎద్దులు కొండల్లా మెరుస్తున్నాయి... కొట్టాలు పరిశుభ్రతకు మారురూపుగా వున్నాయి...నారయ్య వాటన్నిటిమధ్య మహాయోగిలా, తన పని తాను చేసుకుపోతున్నాడు. నారయ్యను తనిప్పుడు ఎలా పిలవాలో, ఎలా రమ్మని అర్థం వాలో అర్థంగాక సతమతమౌతున్నారు రావుగారు. అహం ఓ వేపు, ఆత్మార్పణం ఒకవేపు ఆయనగారి కళ్ళల్లో, మనస్సులో దోబూచులాడుతున్నాయి.

సీతమ్మకు తెలుసాయనగారి మనస్సు.

కొట్టాలదగ్గరగా నడిచింది.

"నాయనా! నారయ్యా! ఇంకా ఇక్కడే ఉండిపోతే ఎలా నువ్వు? ప్రహ్లాద రాగానే, లత, ప్రహ్లాదల పెళ్లి ముహూర్తం పెట్టించాలంటున్నారు మీ బాబుగారు. మన ఇల్లు, కొట్టాలు, శుభ్రం చెయించుకోవాలి. పశువుల ఆలనా, పాలనా చూసుకోవాలి... నువ్వు సాయంలేకుంటే, నేనొక్కర్తెనూ ఆ రుద్రుడూ, వెంకటపతిలతో అన్నీ సవరించలేను. ఈ రోజు మంచిరోజు... పద వెళ్దాం!" అంది నారయ్యతో.

నారయ్య తలెత్తి ఆమె వేపు చూశాడు.

తను పురిటిగుడ్డుగా ఉన్నప్పుడే చనిపోయిన తన తల్లి రూపం తన అయ్య వర్ణించగా విన్నది... ఆమెలో ప్రతిబింబించిందా క్షణంలో అతగాడి కళ్ళకి.

దేవుడికొండలో ఆ రోజు తను మొక్కిన దిగంబర దివ్యమూర్తి కళ్ళలోని కరుణ, తేజస్సు కనిపించాయామె కళ్ళలో. ఆ దివ్యమూర్తి దివ్యవాణి ఖంగుమందామె గొంతుకలో... కన్నతల్లి చేతులు చాచి పిలుస్తున్నట్లు అనుభూతి కలిగింది నారయ్యకు.

"పదండమ్మా! వచ్చేస్తా!" అన్నాడు నారయ్య.

రావుగారు "హమ్మయ్య" అనుకున్నారు లోపల.

"కృష్ణమూర్తీ ఇదే చెప్పటం! నీ ఎద్దులు, నా ఎద్దులు, నీపని, నాపని అనే తేడా లేదు నారయ్యకిక. రుద్రుడూ, వెంకటపతీ కూడా ఉన్నారులే. అందరూ కల్సి రెండిళ్ళనీ చూసుకుంటుంటారు. లతా! మీ అత్తయ్య ఆరోగ్యం బాగాలేదు. నువ్వు రావాలి. ఆమెక్కాస్త వంటసాయం చెయ్యాలి. కాదంటావేమో! ప్రహ్లాద అమెరికావెళ్తూ, నీ కిలా చెప్పమని నాతో చెప్పి మరీ వెళ్లాడు. నీ హాస్పిటల్, ప్రహ్లాద హాస్పిటల్ తాత్కాలికంగా మూసేసి, ప్రహ్లాద వచ్చాక, ఇద్దరూ ఒకే ఆస్పత్రి నడుపుదురుగాని... మీ ఇద్దరూ ఇల్లు చూసుకుంటుంటే నేను, మీ అత్తయ్య యాత్రాస్పెషల్‌లో వెళ్ళి, కొత్తగా "హనీమూన్" చేసుకుంటాం!" అన్నారు రావుగారు నవ్వుతూ.

లత, రాజ్యలక్ష్మి, కృష్ణమూర్తి హృదయాలు ఉప్పొంగాయి ఆనందంతో.

• • •

లాస్‌ఏంజిల్స్‌లోని వైద్య పరిశోధనా సంస్థ నుండి వెలువడిన ప్రకటన, అన్ని దేశాల ప్రముఖ పత్రికలలోనూ ప్రచురింపబడిందారోజు!

సర్వ ప్రపంచాన్ని భయభ్రాంతం చేస్తున్న 'ఎయిడ్స్' వ్యాధికి లాస్ ఏంజిల్స్‌లో ప్రయోగాత్మకంగా చికిత్సా విధానం కనుగొనబడింది.

ఎయిడ్స్ వైరస్‌ను ఎదుర్కోవటంతోబాటు, ఆటు రోగి శరీరంలో వ్యాధి నిరోధకశక్తిని కూడా పెంపొందించగల మిశ్రమ ఔషధాలను కనుగొన్నారు శాస్త్రజ్ఞులు. ఇక వర్ధమాన దేశాలలో కూడా ఈ ఔషధాలను ప్రయోగించి ఫలితాలు సేకరించే కార్యక్రమం రూపుదిద్దుకొంటోంది.

"ఎయిడ్స్" (అక్వయిర్ ఇమ్యూన్ డెఫిషియెన్సీ సిండ్రోమ్స్") ("ACQUIRED IMMUNE DEFICIENCY SYNDROME" ఎదుర్కొనేందుకు ఆ మిశ్రమ ఔషధాలను, రోగులను రెండు వర్గాలుగా రూపొందించి, ప్రయోగం జరుపుతారు. ఎయిడ్స్ వ్యాధికి గురై, ఆ వైరస్ మెదడుకు చేరుకొన్న దశలో, ఆ వ్యక్తికిక జ్ఞాపకశక్తి తగ్గి, మానసిక బలహీనతలన్నీ ఏర్పడతాయి. అలా ఈ సరికే ఎయిడ్స్ వైరస్ శరీరంలో ప్రవేశించిన వ్యక్తులకు "రిబావిరిన్" ఔషధాన్ని ఇస్తారు.

ఇక రెండో ఔషధమైన "థైమో పెంటిన్" కూ, థైమస్ గ్రంధి ఉత్పత్తి చేసే ఒకానొక హార్మోనుకూ రసాయనిక సంబంధం ఉంది. ఈ గ్రంధిపైననే ఎయిడ్స్ వైరస్ దాడిచేస్తుంది. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులలో వ్యాధి నిరోధక శక్తిని పునరుద్ధరించేందుకు 'థైమో పెంటిన్' ఉపయోగపడ్తుంది.

"A.Z.T" (AZIDOTHYMIDINE) అనే ఔషధం ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు-ఇంకా వ్యాధి ఎక్కువకాకుండా కొంతకాలం అరికడుతుంది.

ఎయిడ్స్ వ్యాధి కేంద్రనాడీ మండలాన్ని దెబ్బతీసిన సందర్భాలలో "రిబావరిన్" ఔషధం బాగా పని చేస్తుంది.

"హెచ్.టి.ఎల్.వి-3 (H.T.L.V-3), ఎల్ ఏ పి (L.A.P) వైరస్‌ను అణచివేయటంద్వారా ఎయిడ్స్ వ్యాధిని పెరగకుండా ఆపటం, తగ్గుముఖం పట్టించడం సాధ్యమౌతుంది.

"రిబావిరిన్" మాత్రలుగానూ, "థైమో పెంటిన్" వందరానికి వేసే ఇంజక్షన్‌గానూ రోగులకు ఇస్తారు. ప్రఖ్యాత శాస్త్రవేత్తలు డాక్టర్ "స్కాలరో" డాక్టర్ పీటర్ కెన్నెడీలు పై సమాచారాన్ని ప్రయోగాత్మకంగా విడుదల చేశారు. ఈ ప్రయోగాలలో పాల్గొన్న ఇతర శాస్త్రజ్ఞులు, డాక్టర్లు, అన్ని దేశాలకు సంబంధించిన వారూ ఉన్నారు. వారిలో ప్రహ్లాద ఒకడు!

అమెరికా జరిపిన ఒకానొక సర్వేలో ప్రస్తుతం డెబ్బైఏడు (77) దేశాల్లో, సుమారు ముప్ఫై నాలుగువేల మంది పైగా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఉన్నారు (34000). అయితే, ఈ చికిత్సా విధానం, ప్రయోగ ఫలితాలు పూర్తిగా విజయవంతం కావటానికి మరో ఆరు నెలలుపైగా పడుతుంది. ఆ తర్వాత, దేశ దేశాలలో మారుమూలల్లో సైతం, ఎంత వరకూ ఈ వ్యాధి సోకిన వ్యాధి గ్రస్తులున్నారో అంచనా వేయబడాలి. వారివారి రోగ తీవ్రతనుబట్టి, మందుల వాడకం ఆధారపడి ఉంటుంది. ఒక్కొక్కసారి రోగి ఆరోగ్యపరిస్థితినిబట్టి కొత్త రక్తం ఎక్కించవలసి రావొచ్చు.

• • •

కృష్ణమూర్తి, రావుగారు, లత, ఉప్పొంగిపోయారా వార్త చదివి. ప్రహ్లాద కూడా వివరంగా తనూ ఆ ప్రయోగాలలో భాగం పంచుకోగలిగినందుకు గర్విస్తూ వ్రాశాడు. స్వదేశానికి వచ్చాక ప్రహ్లాదకు సన్మానం జరుగుతుందని దేశ వైద్య ఆరోగ్య శాఖ కేంద్ర మంత్రిత్వశాఖ ప్రకటించింది. కృష్ణమూర్తి

ఒకసారి వీరిలా అన్నారు!

కథ, నవల ఈ రెండు పూర్తి ఆధునిక రాత సాహిత్య రూపాలు. ఇవి మధ్యతరగతి ప్రజలకే పరిమితమవుతాయి పాత సమాజాన్ని ధిక్కరించి కొత్తసమాజం వైపు అడుగువేస్తున్న క్రమంలో ఆయా పరిస్థితుల్ని, ప్రజల చైతన్యాన్ని రాజకీయ మలుపుల్ని కళారూపాలు ప్రతిబింబిస్తాయి. దృశ్య, మౌఖిక రూపాలు మళ్ళీ చరిత్ర నిర్మాతలైన ప్రజలకు దగ్గరగా పోతాయి. కథ, నవలకు ఆ పరిధి స్వభావం లేదు. కాబట్టి అవి శ్రమజీవులైన ప్రజలకు దూరంగా ఉంటాయి. ప్రజల పోరాట క్రియాశీలక స్వభావాన్ని యధాతథంగా సమర్థించాయి. 'మాలపల్లి' లాంటి ఒకటి అరా నవలలు ప్రజల జీవితాన్ని చిత్రించాయి. తెలంగాణా రైతాంగ పోరాటం ప్రభావంతో వెలువడిన ముఖ్యమైన నవలల్లో (ప్రజల మనిషి, గంగు, ఓనమాలు, మృత్యువు నీడల్లో, మృత్యుంజయులు, సింహ గర్జన) రైతాంగ సంబంధాలు పోరాటాలు గాఢంగా హత్తుకునేలా వైవిధ్యపూరితంగా రచింపబడినాయి.

—జయధీర్ తిరుమలరావు

రావుగార్లు ఆ విషయాలు చర్చించుకుంటుంటే, వింటుండిన నారయ్య ఎట్టార్చాడు సంతోషంగా!

• • •

అత, ప్రహ్లాదం వివాహం అయింది. ఆ పెళ్ళి సంబరంలో నారయ్య అన్ని పనుల్లో తానే అయి తిరిగాడు. "నా పనిపూర్తయ్యింది" అనిపించిందేం మకో అతగాడికి చాలాసార్లు ఆ పెళ్ళిలో!

అత, ప్రహ్లాద హోసిమూన్‌కు వెళ్ళారు.

ఆ రోజు సాయంత్రం పశువులని ఇంటికి తోలుకు రాబోతున్న నారయ్యకు, ఎటిగట్టున్న, దేవుడికొండ మీద నుంచి "నాయనా!" అన్న పిలుపు వినిపించింది.

ఆ పిలుపతగాడిని అయస్కాంతంలా ఆకర్షించి, దేవుడి కొండకేసి పడివేలా చేసింది.

తోటి పశువుల కాపర్లు "నారయ్యా! ఎటెక్కుడికి? ఇంటి కెళదాం! ఎద్దులు ఇంటి ముఖం పట్టాయి!" అని కేకలేస్తున్నారు. ఆ కేకలతగాడి చెవులకు వినిపించలేదు. అతగాడి చూపు, మనసు, దేవుడికొండ మీదా! ఆ దివ్యవాణి పిలుపు మీదా కేంద్రీకృతమైపోయాయి. మరో ప్రపంచానికి సంబంధించిన వ్యక్తిలా దేవుడి కొండ ఎక్కసాగాడు. "ఆ పిలుపు మరెవరికీ వినిపించలేదు మరి"

పశువుల కాపర్లు చెప్పగా, రావుగారు, సీతమ్మ విని పూరుకున్నారు. ఏం చెయ్యాలో తోచకుండా ఉంది వాళ్ళిద్దరికీ.

"పిచ్చి వెధవ గాడెందుకలు పరుగెత్తాడో!" అనుకున్నారు రావుగారు. ఆయనగారిలోనూ పితృ వాత్సల్యం కలవరపరిచింది నారయ్యపట్ల. అయితే బైట పడలేదు వ్యాగ్రహంలో. సీతమ్మకు మాత్రం తల్లిపేగు ఒక్క మంటగా తోచింది అపశకునంలా! కాని "మనిషి బతుకెంత నిత్యం సత్యమైందో, మృత్యువూ అంతే! జరామరణ వ్యవస్థలో ఒక్కో టైం ఒక్కొక్కరికి కేటాయించబడి ఉంటుంది. ఆ టైం వస్తోందని ఆందోళన చెందటం కంటే, ఆ సమయానికి నిండుమనసుతో మనల్ని మనం సన్నద్ధం చేసుకోవటం మనిషి కర్తవ్యం!"

-అనే ప్రతిధ్వని పలికిందామె గుండెలోతుల్లో. అది నారయ్య గొంతుకలా, అతగాడి పిల్లన గ్రోవి వాద్యంలా మృదువుగా... కన్నబిడ్డ కంఠస్వరంలా వినిపించిందామెకు.

ఇది భ్రాంతా? భ్రమా? అనుకుందికాసేపు... ఆ రాత్రంతా ఆమె తన పడకమీద అవిశ్రాంతంగా అటూ ఇటూ పొర్లుతూనే ఉంది. కంత ఎద్దురతో ఆమె గుండె లోతుల్లో కన్నీళ్ళు పొంగుతున్నాయెందుకో!

• • •

కొండమలుపు తిరిగాడు నారయ్య... ఆ పిలుపు వినిపిస్తూనే ఉంది. "నాయనా!" అంటూ. అదతగాడి అంతరంగాన్ని శీతల చందన స్పర్శలా స్పృశిస్తోంది. కన్నతల్లి పిలుపులోని మాధుర్యం, సర్వచరాచర సృష్టికే మూలమైన ఒకానొక దివ్య శక్తి దివ్యవాణిలోని మాధుర్యం ఆ పిలుపులో ఉంది. సంధ్య చీకట్లు అలుముకుంటున్నాయి. కొండ లోని మహావృక్షాలమీద సంధ్యారుణకాంతులు ఇంద్రధనస్సు రంగులలో పరచుకుంటున్నాయి. ఎరుపు, తెలుపు, నారింజ రంగులతో వింత అందాలు విరజిమ్ముతోంది 'కొండలోయల్లోని "దాసం" ప్రాంతం"

ఆ పిలుపు అక్కడ ఆగింది!

నారయ్య కళ్ళెత్తి చూశాడు.

ఎదురుగా దిగంబరుడైన దివ్యరూపం... శరీరాన్ని కప్పుతున్న జడలు... సంధ్యారుణ కాంతులలో పోటీపడుతున్న శరీరచ్ఛాయ.

"నాయనా!" అదే దరహాసం... అదే పిలుపు కదలిక. ఎర్రతామర మొగ్గలలాంటి అవే పాదాలు...

"స్వామీ!" నారయ్య గుండె, కళ్ళు ఆర్ద్రమై పోయాయి. "ఎన్నాళ్ళకి? ఎన్నేళ్ళకి నామీద దయ కలిగింది స్వామీ!" అన్నాడో లేదో తెలియదు. మాటలకందని హృదయస్పందన అది. మాటలు నిండిన మౌనం అది. సాష్టాంగపడ్డాడు నారయ్య. "ఇక వదిలి వెళ్ళకు. నా కిక్కడ చేయవలసిందంటూ ఏమీలేదు. నాకు బంధాలు ఏమీలేవు... ఈ అనంత శాంతిని నాకిక దూరం చేయకు..." అంది నారయ్య ఆత్మార్పణ ఆర్తి.

ఆ దివ్యరూపం చెన్నింలా కరిగింది... నారయ్య శిరస్సు మీద ఆ దివ్య హస్తం క్షణకాలం నిమిరింది. నారయ్యలో విద్యుత్ ప్రసారంలాంటి వింత కదలిక...

"బాబు నాయనా! ఇక నీ అద్భుతశక్తిని అనవసరంగా బహిర్గతం చేస్తారు అందరూ! నీకు శాంతి, సుఖం ఉండవు. అందుకే పిలిచాను. ఎన్నాదిని వెళ్ళను. నిన్ను నాలోనే కలుపుకుంటాను!"

అది దివ్యవాక్కో, అనుభూతో నారయ్యకు తెలియదు. అతగాడు లేచి ధ్యానింపట్టు వేసు క్కూర్చున్నాడు. సంధ్యారాగం మాయమై, వెన్నెల వెల్లువలై వస్తోంది. ఆ వెన్నెల వెలుగులో ఆ దివ్య మూర్తిలో కలిగి పోయాడు నారయ్య. అంతటి వెన్నెలలోనూ ఆ గ్రామం అంతా నిద్రపోయేలా, విచి చూసేలా... దేవుడి కొండ మీద నుంచి గ్రామం వడివెత్తిమీదవరకూ సాగి, నీలి, శ్వేత పసుపు, ఎరుపు రంగుల మిశ్రమ మనోహర వర్ణంలో ఓ పెద్ద నక్షత్రం వింత కాంతులు విరజిమ్ముతూ రాలిపోయింది!

సీతమ్మ గుండె కలుక్కుమంది.

రావుగారు నిర్ఘాంతపోయారు.

ఊరు ఊరంతా అదేమిటని చర్చించుకొంటోంది. నారయ్య నిర్జీవ కళేబరం, పెర్లిగా పక్కకు ఒరిగింది. ఆ గ్రామంలో అందరి కొట్టాలలో ఉన్న పసరాలన్నీ హోరెత్తి ఆకాశం కేసి చూశాయి. అన్నిటి హృదయాలలో... తమ అప్పుడెవరో మరణించిన ఆవేదన పొంగిపొరలింది ఆ క్షణంలో.

• • •

(సమాప్తం)

(శ్రీ మాల్యాద్రి లక్ష్మీనృసింహస్వామి దివ్య పాదారవిందములకు భక్తి ప్రపత్తులతో అంకితం).

'ఎన్టీఆర్' చెప్పిన 'యోగ' చిట్కాలు

సినిమారంగంలోనైతేనేమీ, మరే రంగంలో అయినా ఎవరైనా దారుఢ్యంతో, ఉత్సాహంతో చిర కాలం నవనవలాడుతూ ఉండా లంటే యోగవిద్య క్రమపద్ధతిలో అభ్యసించడం మంచిదని ఎన్టీఆర్ సలహా ఇచ్చారు.

1967 మే ఏడో తేదీన మద్రాస్ త్యాగరాయ నగర్లో వాత్తే రు యోగవిద్యాచార్యుడు సచ్చిదా నందస్వామి యోగవిద్యా ప్రదర్శ నలకు అధ్యక్షత వహిస్తూ రామా రావు మాట్లాడుతూ స్వానుభవం తో యోగాసనాల సత్ఫలితాలను చెప్పగలుగుతున్నానన్నారు. వేద కాలం నుంచీ యోగవిద్య ఆచర ణలో ఉందని, మరెన్ని శతాబ్దాల కైనా దాని విలువ ఉండనే ఉం టుందన్నారు. కైలాస పర్వతం ఎత్తిన రావణాసురుడు నుంచీ సినీ నటుడు రామారావు వరకు యోగవిద్య సత్ఫలితాలు పొందిన వారేనన్నారు.

తేనెటీగలు పొగ మేఘాలు

శాస్త్రవేత్తలు ఈ మధ్య తేనెటీగలు, తేనె తుట్టెపై తమ దృష్టిని పోనిచ్చారు. తేనె తుట్టెలో వేలాది తేనెటీగలుంటా యి. ద్వారం ఒకటే ఉంటుంది. అయి నా తేనెటీగలకు తేనె తుట్టెలో మంచి గాలి లభిస్తుంది. లోపలి వెడుగాలి బయటికి వచ్చేస్తుంది.

తేనెటీగలపై ఈ పరిశోధనను న్యూయార్క్ స్టేట్ విశ్వవిద్యాలయా నికి చెందిన ఒక వైజ్ఞానిక బృందం చేపట్టింది—

అయితే తేనెటీగల బృందం తేనె తుట్టెలో సామూహికంగా నిర్వహించే కృత్యం ద్వారా తేనె తుట్టెలోని వెడు గాలి బయటికి వస్తుందనీ, వెలుపలి గాలి లోనికి ప్రవేశిస్తుందనీ కనుగొన్నా రు. అయితే తేనె తుట్టె లోపలి వెడు గాలిని బయటికి పంపించడానికి తేనె టీగలన్నీ కలిసికట్టుగా, ఒక క్రమ పద్ధతిలో తమ రెక్కల్ని ఆడిస్తాయి. అలా క్రమంగా లోపలి వెడుగాలి బయ టికి వస్తూవుంటుంది. కాగా ఆ స్థానా న్ని బయటి మంచి గాలి ఆక్రమించు కుంటుంది.

తేనె తుట్టెలోని వాతావరణ కాలు ష్యాన్ని తేనెటీగలన్నీ ఇలా కలిసికట్టుగా దూరంచేసుకుంటున్నాయి. మంచి వాతావరణాన్ని సృష్టించుకుంటున్నా యి.

అయితే తేనెటీగలు కలిసికట్టుగా 'ఎగ్జాస్ట్ ఫ్యాన్' పద్ధతిలో వెడుగాలిని బయటికి పంపించి మంచిగాలిని లోనికి వచ్చేలా చేసుకుంటున్నాయి.

—ఎ.పి.నాథ్

● కొన్ని ట్వైన్ నిర్వచనాలు:

"కాలేజీ చదువుకు నోచుకున్న కాలేజీనే కాలిప్లవర్ అంటారు!"

'గుర్రపు పందాలు జరగడానికి కారణం అభిప్రాయాలు భేదించడమే!'

హాక్కా నిర్వచనం: రాళ్ళు పగలగొట్టడానికి దోబీలు ఉపయోగించే పనిగాట్టు!

● ఒక ఆదివారం నాడు మార్క్ ట్వైన్ చర్చికి వెళ్ళాడు. ఒక ఫాదరీ సెర్మన్ చెబుతున్నాడు. అంతా విన్న తర్వాత మార్క్ ట్వైన్ ఆయనవద్దకు వెళ్ళి "ఫాదర్! మీ సెర్మన్‌లో ప్రతి మాట నా దగ్గరున్న ఒక పుస్తకంలో వుంది" అన్నాడు.

తాను అంత కష్టపడి తయారు చేసి ఉపన్యసించిన సెర్మన్‌ను కాపీ అంటున్నాడనుకుని ఫాదరీ "అసంభవం!" అన్నాడు.

"కాదు! నిజంగానే!" అన్నాడు మార్క్ ట్వైన్!

"అయితే, ఆ పుస్తకం ఒకసారి నాకు చూపించండి!"

"అలాగే!" అన్నాడు మార్క్ ట్వైన్. అప్పుడు ట్వైన్ ఒక లావుపాటి డిక్షనరీ ఫాదరీకి చూపించాడు.

* 1986 జనవరిలో మార్క్ ట్వైన్ ఇండియా వచ్చి బొంబాయి, కలకత్తా, అలహాబాద్, లాహోర్ మొదలైన నగరాలలో ఉపన్యాసాలిచ్చాడు. ఇండియా గురించి తన స్మృతులు రాస్తూ భారతీయుల పట్ల తన గౌరవాన్ని, అభిమానాన్ని చాలా గొప్పగా వ్యక్తం చేశాడు.

ఆగ్రా వెళ్ళి తాజ్‌మహల్ చూశాడు. తాజ్‌ను వెన్నెలలో చూస్తే బావుంటుందని ఎవరో చెప్పగా రాత్రి పదకొండున్నర గంటలకు వెళ్ళాడు. ఆ వేళ పౌర్ణమి! పుచ్చపువ్వులా వెన్నెల కాస్తోంది. ఇంతలో దురదృష్టవశాత్తు గ్రహణం పట్టింది! అప్పుడు తనకు కలిగిన చికాకును మార్క్ ట్వైన్ ఇలా చమత్కరించాడు.

"తాజ్‌మహల్ కట్టిన తరవాత ఇంత ఘన గౌరవం నాకు తప్ప మరెవరికీ జరగలేదు. 1876లో ప్రిన్స్ ఆఫ్ వేల్సు తాజ్‌మహల్‌ను సందర్శించిన సందర్భంలో చంద్ర గ్రహణం ఏర్పాటు చేద్దామనుకున్నారు. కానీ సాధ్యం కాలేదు. కానీ, నాతో కూడా వచ్చిన కర్జన్ వాక్ (పొలిటికల్ ఏజెంట్) చాలా పలుకుబడి కలవాడు. అందుకే సరిగ్గా నేను తాజ్‌ను వెన్నెలలో చూసి ఆనందించాలని వచ్చినప్పుడే సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పాటు చేశాడు!"

● "ప్యారడైస్ లాస్ట్" వ్రాసి గొప్ప కీర్తిని సంపాదించుకున్న మిల్టన్ చిన్నప్పటినుండి చమత్కారంగా మాట్లాడేవారట. వారు 9–10 ఏళ్ళ వయసులో ఉన్నప్పుడు వారు చదువుకునే పాఠశాలకు ఒక గొప్ప చర్చి డిగ్నిటరీ వచ్చాడు. ఆయన బడిలోని ప్రతి తరగతులను పరీక్షిస్తూ చివరకు మిల్టన్ వున్న తరగతికి వచ్చాడు. పిల్లలను పరీక్షించాలని వారు ప్రశ్నలడిగారు. ఎవరూ సరైన సమాధానాలు చెప్పలేకపోయారు. మిల్టన్ ఒక్కడే సరైన సమాధానాలు చెప్పాడు. అతని జవాబులు విన్న చర్చి డిగ్నిటరీ ఆశ్చర్యపోయాడు. మిల్టన్‌ను ఎలాగైనా చికాకు పరచాలని చివరకు ఒక ప్రశ్న ఇలా అడిగాడు:

"అబ్బాయీ! భగవంతుడెక్కడున్నాడో తెల్పుతావా? దీనికి సరైన సమాధానం చెబితే ఒక యాపిల్ ఇస్తాను."

మిల్టన్ తొట్రుపాటు పడక నిదానంగా ఇలా అన్నాడు.

"సర్! భగవంతుడు లేనిదెక్కడో చూపిస్తే మీకు రెండు యాపిల్స్ ఇస్తాను" అని!

● ఒకసారి మహాకవి జయశంకర్ ప్రసాద్ తాను రాసిన "చంద్రగుప్త" నాటకానికి డైరెక్టరై ప్రదర్శింపజేశాడు. నాటకం పూర్తికాగా తిరిగి వస్తున్న ప్రసాద్‌ను ఒక మిత్రుడు ఇలా అడిగాడు.

"నాటకమెలా జరిగింది?"

దానికి జవాబుగా జయశంకర్ ప్రసాద్ ఇలా అన్నారు.

"నాటకం మహా బాగా జరిగింది. కానీ, ప్రేక్షకులే ఫెయిలయ్యారు".

● ఒక పార్టీలో రాజ్‌కపూర్ దిలీప్ కుమార్ కలిశారు. నువ్ నీ అభిమానులకు తలవెంట్రుకలు పంపుతున్నావట! అన్నాడు రాజ్‌కపూర్.

"అవును. ఏం చేస్తాను. వాళ్ళ కోరికపై పంపుతున్నాను" అన్నాడు దిలీప్.

"ఇలా అయితే కొన్ని రోజులలో నీ తల బోడిదవుతుంది" అన్నాడు రాజ్!

"నాదేం కాదు. ప్రొడ్యూసర్ తెప్పించే టోపీలది"

● చైనా—రష్యాల మధ్య విరోధం పెరిగిపోతోంది. వృద్ధుడైపోతున్న మావోకు ఒక కోరిక కల్గింది.

"తనను రెడ్ స్క్వేర్‌లో సమస్త లాంఛనాలతో సమాధి చేయడానికి ఒప్పుకుంటే ఈ క్షణంలో చైనా—రష్యాల మధ్య ఏర్పడిన విరోధాలను అంతం చేయగలన"ని రష్యా ప్రధాని క్రుశ్చేవ్‌కు జాబు రాశాడు.

దీనికి సమాధానంగా క్రుశ్చేవ్ ఇలా రాశాడు.

"మీరు వెంటనే ఇక్కడికి రండి! మీ కోరిక తీరుస్తాం!"

● "మంచి కథలు అనేవి ఎక్కడ దొరుకుతాయి? ఏం చేయాలి?" అని అడిగాడు ఒక నిర్మాత శ్రీశ్రీని.

"కంచికి వెళ్ళండి!" అన్నారు శ్రీశ్రీ.

"కంచికా!?"

"అవును, మన పూర్వుల కథలన్నీ కంచికే వెళ్ళాయి కదండీ! కథ కంచికి వెడితే మనమింటికి వెడుతూంటిమి కదా! బోల్డు కథలు మీకక్కడ దొరుకుతాయి!" అన్నారు శ్రీశ్రీ.

● గ్రూచో మార్క్స్, హాలీవుడ్ హాస్యనటుడు. అతను ఒకసారి టెలివిజన్‌ను గురించి మంచి చెడ్డలు సమీక్షిస్తూ ఇలా అన్నాడు. "విజ్ఞానాభివృద్ధికి టెలివిజన్ ఎంతో హెల్ప్ చేస్తుంది. మా ఇంట్లో టెలివిజన్ పెట్టుకున్నప్పుడల్లా నేను పక్క గదిలోకి వెళ్ళి ఏదో ఒక పుస్తకం తీసుకుని చదువుకుంటాను."

● స్వర్గీయ మల్లాది రామకృష్ణ శాస్త్రి గారి స్నేహితుడు ఒకాయన చాలా చిన్న వయసువాడు. మల్లాదిగారు, అతనూ ఎంతోసేపు కూర్చుని మాట్లాడుకునేవారు. ఒకనాడు మల్లాది గారిని ఎవరో ఒకాయన ఇలా అడిగారు.

"అంత చిన్నబ్బాయితో మీరంతా ప్రొద్దునే ఏం మాట్లాడ్తారు?" అని.

మల్లాది వారు ముక్తసరిగా ఇలా అన్నారు. "తెలుగు?"

● * గాంధీజీ ఎక్కడికి వెళ్ళినా అక్కడికి పత్రికా విలేఖర్లు వెంటపడేవారు. ఒకసారి ఒక పత్రికా విలేఖరి గాంధీజీని ఇలా అడిగారు. "మీరు చనిపోయాక స్వర్గంలోనే చోటు దొరుకుతుందని మీకు నమ్మకముందా?" అని.

దానికి గాంధీజీ ఇలా అన్నారు. "మరణించిన తర్వాత స్వర్గ, నరకాల మాట ఎలా వున్నా ఇక్కడ భూమ్మీద నేనెక్కడికి వెళ్ళినా పత్రికా విలేఖరులు మాత్రం తప్పక దొరుకుతారని నాకు నమ్మకం వుంది!"

●

* ప్రసిద్ధ ఆంగ్ల రచయిత, నిఘంటుకారుడు డాక్టర్ శామ్యూల్ జాన్సన్ ఒకసారి స్కాట్‌లాండ్‌లో పర్యటిస్తుండగా ఒక భద్ర మహిళ అతన్ని ఎదుర్కొని—

"ఏమి నిఘంటువయ్యా నీది? దాన్నిండా అన్నీ అశ్లీల పదాలే!" అని నిరసించుకుంది.

దానికి జాన్సన్, "అవునండీ! దాంట్లో ఎవరు ఏది వెదికితే ఆ పదాలే

ఆహాస్యాలు



రంగా హత్యతో రగిలిన అనుమానాలు

తన రక్షణ కోరుతూ ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధి నిరాహారదీక్ష బూనటం, ఆ వ్యక్తి దారుణంగా హత్యకు గురికావడం ప్రజాస్వామ్య వ్యవస్థకే గగుర్పాటు కలిగించే అంశాలు. ఐతే ఈ హత్య ఒక పథకం ప్రకారం జరిగిందని అందరూ అంగీకరిస్తున్నప్పటికీ లోకల్ మాఫియా గ్యాంగుల తగాదాల మూలంగా ఆ హత్య జరిగిందని తెలుగుదేశం పార్టీ నేతలు, దేశం ప్రభుత్వాధినేతల ప్రోద్బలంతోనే ఆ హత్య జరిగిందని కాంగ్రెస్ పార్టీ వారు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారు.

ఈ నేపథ్యంలో కొన్ని అనుమానాలు ప్రతివారిలోనూ ఉద్భవిస్తున్నాయి. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధి తన ప్రాణ రక్షణ గురించి అనుమానాలు వ్యక్తం చేస్తుండగా ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటని సామాన్య ప్రజలు సైతం ప్రశ్నిస్తున్నారు. సాయుధులైన ఇద్దరు పోలీసులను ఆయన రక్షణకు ఇచ్చామని ముఖ్యమంత్రి అంటున్నారు. అయితే హత్య జరిగిన సమయంలో ఆయుధాలు ధరించి పోలీసులు ఆ సమయంలో అక్కడ ఉన్నట్లా? లేనట్లా? ఉంటే వారు దుండగుల్ని ఎందుకు అడ్డగించలేదు. వారి దగ్గర ఆయుధాలను ఉపయోగించి కాల్పులు జరిపిన దాఖలాలు కూడా లేవు. మరి అలాంటప్పుడు శ్రీ రంగాకి ఇచ్చిన రక్షణ వలన ఉపయోగమేమిటి?

శ్రీ రంగా ఇటీవల ఒక కార్యక్రమానికి వెళుతుండగా అతని వాహనాలు పోలీసులు సోదా వేయడం జరిగింది. అనుమానమున్న ప్రతివ్యక్తినీ వాహనాన్ని సోదా వేయడం జరుగుతుందని హోంమంత్రి శ్రీ కోడెల అన్నారు. శ్రీ రంగా నిరాహార దీక్ష శిబిరం సమీపంలో పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు. మరి బాంబులు, మారణాయుధాలతో మూడు బస్సులు వెళుతుంటే ఆ పికెట్‌లో పోలీసులకు అనుమానమే రాలేదా? ఒక వ్యక్తి రక్షణ కోరుతూ ప్రజాప్రతినిధి నిరాహారదీక్ష చేస్తుంటే, అనుమానించకుండా బాంబులు, మారణాయుధాలతో కూడిన బస్సులను వదిలివేయటం ఎవరిలో అనుమానం కలిగించదు? తెల్లవారుజాము కదా పోలీసులు ఏమరుపాటుగా ఉన్నారన్న హోంమంత్రి వాదన సమంజసంగా తోచకపోగా మన్న పోలీసు శాఖను అవమానించేటట్లు ఉందని పరిశీలకులు అంటున్నారు. పోలీసులు, పికెట్‌లు ఏమరుపాట్లుగా ఉండటానికి కాదు కదా?

ఇకపోతే కేంద్ర హోంమంత్రిత్వశాఖ కమాండోలను శ్రీ రంగా రక్షణకు ఇస్తామని చెప్పినప్పటికీ, వద్దని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చెప్పవలసి వచ్చింది? తమ ప్రజా ప్రతినిధిని తామే రక్షించుకోగల ఆత్మవిశ్వాసాన్ని కలిగిన రాష్ట్ర ప్రభుత్వం అతని రక్షణకు సమర్థవంతమైన చర్యలను ఎందుకు చేపట్టలేక పోయింది?.

తనను హత్య చేస్తారన్న భయాన్ని శ్రీ రంగా వ్యక్తం చేస్తున్నప్పుడు అతని వాహనాలు శోధించడం అతడిని నిరాయుధుణ్ణి చేయడానికేనని వాదిస్తున్న వారి వాదనలకి బలం చేకూరుతుంది. తన ప్రాణ రక్షణకి అతని వద్దనే ఆయుధాలు ఉంటే కౌంటర్ ఎటాక్‌లో శ్రీ రంగాపై హత్యా ప్రయత్నం విఫలమయ్యే అవకాశాలు ఉండవని పరిశీలకులు భావిస్తున్నారు.

స్థానిక మాఫియా గ్యాంగుల పూర్వ తగాదాల మూలంగా ఈ హత్య జరిగిందని ముఖ్యమంత్రి హోంమంత్రి అంటున్నారు.

మరి ప్రాణరక్షణ గురించి పోరాడుతూ నిరాహారదీక్ష చేస్తున్న మోహనరంగా ప్రత్యర్థులపైకన్ను వేసి ఉంచకుండా కళ్ళు మూసుకుని ఉన్నదా ప్రభుత్వమని పలువురు అనుమానిస్తున్నారు. ఇది ఒక పథకం ప్రకారం జరిగిన హత్య అని అనుమానిస్తున్నప్పుడు ఇది ఫలానా ముఠా తగాదాల మూలంగానే హత్య జరిగిందని మంత్రులు ప్రకటిస్తే ఇప్పుడు రాష్ట్ర ఇంటలిజెన్స్ శాఖ సులభంగా ఈ విషయాన్ని కనుక్కొనే అవకాశాలు ఉన్నాయి కదా! మరి ఇంటలిజెన్స్‌శాఖ ఏం చేస్తున్నట్లు.

ఇకపోతే హత్య జరిగిన ప్రదేశానికి దగ్గర్లోనే పోలీస్‌స్టేషన్, పోలీస్ పికెట్‌లు ఉన్నాయి. బాంబులతో కూడిన బస్సులు వెళుతున్నప్పుడు ఏమరుపాటుగా ఉన్న పోలీసులు బాంబుల శబ్దాలకు కూడా కునికిపాట్లు పడుతున్నారంటే విశ్వసించలేము. పోలీసులు వెంటనే ఆ ప్రదేశానికి రావటంగానీ, దుండగుల్ని వెంబడించడం గానీ చేసినట్లుగా వార్తలు రాలేదు. పూర్వ తగాదాల మూలంగా చంపుకుంటున్నారు మనకెందుకులే అని పోలీసులు ఊరుకున్నారా? లేక ఆ బీభత్స కాండలోకి వెళ్లటానికి భయపడ్డారా? రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర హోంమంత్రి ఇస్తున్న వివరణలు నమ్మదగినవిగా లేకపోగా మన పోలీసు శాఖను అవమానిస్తున్న రీతిలో ఉంటున్నాయి.

నిరాహార దీక్షా శిబిరంలో హత్యాకాండ పోలీసులకు తెలియకుండా జరిగిందంటే నమ్మకుండా ఉండటం అసాధ్యం. ప్రత్యేకించి ఒక కులం పోలీసులను బదిలీ చేస్తున్నారన్న అప్పటి రంగా వాదన ఇప్పుడు ఒకసారి గుర్తుకు వస్తుంది.

ఇవన్నీ పరిశీలిస్తే ఈ హత్య పోలీసుశాఖకు, ఇంటలిజెన్స్ శాఖకు తెలియకుండా జరిగిందంటే అంత నమ్మదగిన విషయం కాదు. అధికారానికి సంబంధించిన వ్యక్తుల ప్రోద్బలం ఇందులో ఉందని అనుమానిస్తున్న వారి అనుమానాలు బలపడటంలో తప్పేమీ లేదు.

కొసమెరుపు

తననెవరో చంపేస్తారంటూ మన రాష్ట్ర హోం శాఖ మంత్రి శ్రీ కోడెల శివప్రసాదరావు ఇటీవల ఆరోపించారు. తనకి భద్రత లేదంటూ ప్రకటించే హోంమంత్రి ఎలా కాగలడని పలువురు హేళనగా చర్చించుకుంటున్నారు. బాంబులతో ఉన్న బస్సులను ఎందుకు వదిలిపెట్టారంటే దానికి హోంమంత్రి సమాధానం తెల్లవారు జాము కదా ఏమరుపాటుగా ఉన్నారేమో! డ్యూటీ సమయంలో ఏమరుపాటుగా కునికిపాట్లు పడే పోలీసులు, చంపేస్తారు బాబోయ్ అనే హోంమంత్రి ఉన్న రాష్ట్రంలో శాంతి భద్రతలు కోసం వెతకటం నేతి బీరకాయలో నెయ్యి కోసం చూడటమే...

ఎస్.పి.

1989 జనవరి 5

సమీక్ష

పట్టాభిరాం జాతిరత్నాలు



విశ్వ పరిధిలో వివిధరంగాల్లో సేవచేసిన ఏభై మంది విశిష్ట వ్యక్తుల జీవిత రేఖా చిత్రాలిందులో ఉన్నాయి. వారి చరిత్రను రాయటంలో, ప్రత్యేకంగా నేటితరం వారి కోసం రచయిత ఒక ప్రత్యేక శైలిని అనుసరించాడు. మానవతా విలువలైన సత్యధర్మ, శాంతి, ప్రేమ, అహింస, సాధన, త్యాగం, భూతదయ, ఏకమత్యం వంటి బాటలను అనుసరించిన మహనీయులగురించి ఒక్కొక్క వ్యాసంలో రాస్తూ, వారు అనుసరించిన బాటవలన వారు ఎంతటి ఉన్నతమైన స్థానానికి చేరుకున్నారో సోదాహరణంగా వివరించడం జరిగింది. ఉదాహరణకు గాంధీజీ అనుసరించిన 'అహింస' అనే బాట ఆయనను మహాత్ముడిగా చేసింది. పరిశోధనే జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గ్రహాంబెల్, టెలిఫోన్‌తోపాటు మరో పదమూడు వందల వస్తువులను కనిపెట్టాడు. 'సహనం' అనే బాటను అనుసరించిన చార్లీ చాప్లిన్ ప్రపంచ ప్రఖ్యాత నటుడయ్యాడు. చాప్లిన్ చిన్నతనంలో అనుభవించిన కష్టాలు, పొందిన అవమానాలు లెక్కకు మించినన్ని ఉన్నాయి, కానీ అతని సహనం వల్ల, అన్నింటినీ అధిగమించి అజరామరుడయ్యాడు. ఈ విధంగా ప్రతివ్యక్తి జీవితంలో జరిగిన సంఘటనలను పూసగుచ్చినట్లు వివరిస్తూ ఆద్యంతం ఆసక్తిదాయకంగా రాయడంలో రచయిత కృతకృత్యుడయ్యాడు.

ఈ పుస్తకానికి డాక్టర్ సి.నారాయణ రెడ్డి ముందుమాట రాస్తూ 'కొండ అద్దమందు కొంచమై ఉండదా అన్నాడు వేమన్న, ఔను, కొండంతటి వ్యక్తిత్వాలను చిన్న చిన్న వ్యాసాల్లో ఇమిడించి, గోరంతలో కొండంత పని చేసిన పట్టాభిరామ్‌ను అభినందిస్తున్నాను' అన్నారు.

ప్రతి పాఠశాల గ్రంథాలయంలో తప్పనిసరిగా ఉండవల్సిన ఈ గ్రంథం, ఈ తరం పిల్లలందరూ చదవవలసిందే.

రచన: బి.వి.పట్టాభిరామ్, వెల: 20 రూపాయలు, పేజీలు: 236, ప్రకాశకులు. శ్రీ మహాలక్ష్మీ బుక్ ఎంటర్‌ప్రైజెస్, గవర్నర్‌పేట,

విజయవాడ—2.

—కొల్లూరి గణేష్

రచయిత(త్రి)లకు పబ్లిషర్లకో గమనిక: మీ పుస్తకాన్ని 'సమీక్ష' కోసం రెండు ప్రతులు పంపండి.

ముత్యాల 'సరదా'రుడు!

ఒక్కొక్కరిదీ ఒక్కొక్క రకమైన ఆలోచన. అవి చాలా చిత్రాతిచిత్రంగా కూడా ఉంటుంటాయి. ఈ అద్భుతాలన్నీ కల్పితాలు కావు. ఒకప్పుడు నిజంగా జరిగినవే.

ఆ చక్రవర్తి మన దేశాన్ని పరిపాలించిన ప్రఖ్యాత వ్యక్తి. అతడికి చేపల వేట అంటే ఎంత ఇష్టమో! స్వయంగా సరస్సుకు వెళ్లి చేపలను పట్టేవాడు. పట్టిన చేపలను ఎంతో ఆప్యాయంగా ముద్దాడి, వాటి మీద పెదవికి ఒక చిన్న ముత్యాల హారాన్ని, బంగారు తీగతో గుచ్చి, తగిలించి, తిరిగి నీట్లో వదిలిపోసేవాడు. ముత్యాల మత్స్యాలు కనిపించగానే ఇవి చక్రవర్తిగారు వేటాడినవి—అని అంతా అనుకోవాలి? ఆయనగారి ఆశ!

ఆ తర్వాత ఏం జరిగేదని అడగరేం? చక్రవర్తిగారు అలా వెళ్లడమేమిటి? ఇలా ఏ పెద్ద మనిషో వచ్చి, గాలం వేసి, ఎంచక్కా ఆ చేపలను పట్టి, ముత్యాల హారాల్ని మెడలో వేసుకుని వాడు!

ఈ చేపల ప్రహసనం ఇలా ఉండగా సదరు చక్రవర్తిగారు ఓసారి కాశ్మీర్ వెళ్లారు. అక్కడ విపరీతమైన చలి. దళసరి ఉన్ని దుప్పట్లు కప్పుకొని వెచ్చగా విశ్రాంతి తీసుకున్నారు. అర్ధరాత్రి వరకు నిద్రపట్టలేదు. తీరా చిన్న కునుకు పట్టే వేళకి నక్కలు ఒకటే అరవడం మొదలు పెట్టేయి. పట్టే కునుకు కాస్తా తేలిపోయి, నిద్రరాక మహా ఇదై పోయారు.

సరే. చక్రవర్తిగారు నిద్ర వచ్చినా రాకపోయినా తెల్లారక మానదు కదా? సూర్యోదయం అయ్యింది. మంత్రిని పిలిచి 'అలా నక్కలు ఎందుకు రాత్రంతా అరిచాయి? చలికేనా? అంటూ ఆన్సర్ కూడా వారే చెప్పారుట. దాంతో మంత్రి గారి పని తేలిక అయి 'చిత్తం' అన్నాడు.

ఇంకేం ఉంది? 'చిన్నా పెద్దా సైజుల్లో దళసరి ఉన్ని చొక్కాలు కుట్టించి, నక్కలకు తొడిగించండి— ఎంత ఖర్చైనా సరే' అన్నారు. అలాగే అమలుచేశారు సిబ్బంది శాఖ వారు.

ఇదేదో వ్యంగ్య కథ అని అనుకునేరు— అలాంటిదేంకాదు! సాక్షాత్తూ తాజమహల్‌ని నిర్మించిన షాజహాన్ చక్రవర్తిగారే సదరు ముత్యాల 'సరదా'రుడు! ఈయన 1569–1627 మధ్య కాలంలో జీవించిన వ్యక్తి!!

—దేవరాజు రవి

భామాకలాపం

యామినీ సరస్వతి కథ

అనగనగా ఓ సరస కృష్ణుడు. ఆ వెనకో 'విరస' శ్రీమతి సత్యాకృష్ణుడు. ఇద్దరి మధ్యా 'అగరు' వత్తులు ప్లస్ చెలికత్తెలు. అంతా భోగ విలాసం దాని వెనక చూస్తే దూరంగా కరివేపాకు.. నిజంగా మన ఉప్మాలో కరివేపాకు.. అందడీ 'కథ'

'మణీ—భామా మణీ—సత్యభామా మణీ' ప్రేమగా పిలుస్తూ వచ్చారు శ్రీ కృష్ణుల వారు. మామూలుగా వారు మందిరంలో అడుగు పెడుతూ వుండగానే శ్రీ సత్యభామాదేవి గారి అనుంగుచెలికత్తె నళిని ఎదురొస్తుంది.

సిద్ధంగా వుంచిన పన్నీటిలో ఆయన పాదాలు కడుగుతుంది. మెల్లగా శుభ్రంగా మెత్తగా వుండే పట్టువస్త్రంతో వారి పాదాలు వొత్తుతుంది. ఆ పైన శ్రీ సత్యభామాదేవి కర్పూరహారం మెళ్లో వేసి నాధుణ్ణి తమ ఏకాంత మందిరంలోకి తీసుకెళ్తుంది.

ఆ పై అయ్యవారి అప్యాయతలు అమ్మగారి అనురాగాలూనూ

కానీ— యీ రోజు—

నళినే వాకిట్లో ఎదుర్రాలేదు.

భామాదేవి గారి జాడేలేదు

అమ్మగారి అంతరంగాన్ని పసికట్టే ఆయనగారికి ఏదో 'అపశ్రుతి' విన్పించింది వాతావరణంలో

ఒక్కసారి —ఒక్కక్షణం ఆయన బుద్ధిలో ఆనాటి దినచర్యఅంతా గుర్తుకు తెచ్చుకున్నాడు. ఎక్కడైనా మరిచో, ఏ మరిచో భామామణి మనస్సు నొచ్చేలా ప్రవర్తించేనా అని!

ఉదయం కాళింది ఇంట్లో నిద్దర్లేచాడు. ముఖం దేవకీదేవి ఇంట్లో కడిగినా గుమ్మపాలు తాగింది యశోదాదేవిగారింట్లో. ఆ పై అన్న బలరామయ్యగారింటికి వెళితే అక్కడ వదినగారు శ్రీ రేవతీదేవిగారు ఆంధ్రదేశం నుంచి వచ్చాయని సున్నుండలు, కాజాలు, పూతరేకులు తినబెట్టింది. తీపు తిన్నాక కారబ్బూందీ పెట్టి ఆపై వేడివేడి పాలలో పక్కెర, ఏలకులు, జాజికాయ, బాదం పలుకులు కలిపి ఇచ్చింది. అవి తాగి అన్నదమ్ములు పూరి మీద పడ్డారు.

రాచకార్యాలు నిర్వర్తించి వస్తూ, వస్తూ నాగ్నజితి ఇంట్లో భోంచేశాడు తను అన్నగారు ఇంటికి వెళ్లి పోయారు. అక్కడ మామూలు భోజనమే—సత్యాదేవి పంపిన ఆవకాయతోనే ఎక్కువగా తిన్నాడు తను. ఆ పై నిద్ర ఓ మూడు నాలుగు గడియలు మిత్ర వంద ఇంట్లో—

నిద్దర్లేవాక రేపల్లెలో ఏదో తగాదా! అక్కడ పంచాయితీకి వెళ్లాడు తను. అది పరిష్కరించి వస్తూ వుంటే వాన తగులుకుంది. తాటాకు గొడుగు పట్టుకున్నా తడిసి పోయాడు తను. వానొస్తోందని పడగళ్ళు కురుస్తాయని అప్పుడైతే గోవర్ధనం ఎత్తాడు కానీ ఇప్పుడా ఉత్సాహం లేదు. ఆ మధ్య రెండు చేతులా పట్టినా సత్యభామని పైకి ఎత్తలేక పోయాడు. ఏ మాటకు ఆమాటే చెప్పుకోవాలి అలాటి ముచ్చట్లు అన్నీ ఆవిడే తీర్చగలదు.

తప్పక తడిసి పోయిన తాను తప్పనిసరై అన్నట్లుగానే లక్షణ యింటికి వెళ్లాడు. ఆమె ఎంతో గాబరా పడింది. తన పైట కొంగుతోతన తల తుడిచింది. పంకీలు తిరిగి వయ్యారాలు పోయే తన జుత్తు తుడిచి ధూపంతో ఆరబెట్టేందుకు ఆవిడకి గడియన్నర పట్టింది. గడియ పడని తమ తలపులకు తలుపులు పడ్డాయి. తడిసిన వస్త్రాలు విడిపించి తమ పుట్టింటి వాళ్ళు ప్రత్యేకంగా తెప్పించి పంపిన పొందూరు జరీ పీతాంబరాలు కట్టబెట్టింది.

అక్కడ్నించి బయటికి వస్తూంటే దార్లోనే చూసింది నళిని. తను నవ్వుతూ మునిమాపు వేళకి వాళ్ల అమ్మగారి మందిరానికే వస్తున్నానని చెప్పి అక్కడ్నించి నేరుగా రాజమందిరానికి వెళ్లి శ్రీ వసుదేవుడు గారిని దర్శించుకుని రాచకీయాలు అన్నీ వివరించాడు. ఆపై అక్కడ అడుగు తీసి—వేసింది యిక్కడే!

ఇంతలో ఏం జరిగింది!

ఈరోజు కార్యక్రమంలో ఎక్కడా ఏ అపశ్రుతీ లేదే! ఎవరింట్లోనూ 'అమ్మగారి' ప్రసక్తే రాలేదే! ప్రస్తావించి పరోక్షంగా నైనా నవ్వలేదా! మరేం జరిగింది?

జంకుతూ ఆలోచనలని తొంగదీసుకుంటూ మరో రెండు గడపలు దాటాడు ఒకటి భోజనశాల! మరొకటి విశ్రాంతి శాల! రెంటిలోనూ ఆమె గారి జాడే లేదు!

మరో నాలుగడుగులు నడిచారు ప్రతి చోటా చెలికత్తెలు తలలొంచి తప్పుకుంటున్నారు— అందరి ముఖాల్లోనూ గాంభీర్యం! పోటుమీదున్న యమునా నదినయినా నమ్మొచ్చు కానీ ముఖం ముడుచుకున్న ముగుదను నమ్మరాదు అనుకున్నాడు.

చివరికి—

శ్రీ సత్యభామాదేవి గారు—

కడపటి గదిలో—

బంగారు పట్టె మంచం మీద—

ఓ పట్టె కర్చుకుని— ముడుచుకుని మూడొంకెలా పడుకుని— అటు తిరిగి — కన్పించారు.

అమ్మయ్య అనుకున్నారు శ్రీ కృష్ణుల వారు.

'ఇదేదో ముసలమే! ఎవరి కొంప ము

ముగుతుందో ఎవరి తోటకు ఎసరు పెట్టిందో!' అనుకుంటూ రెండు అడుగులు వేశారు.

కమ్మని కస్తూరి జవ్వాది అత్తరు గంధం వాసనలు గదినిండాయి. అవి మెల్లగా అమ్మగారి నాసాపుటాల్ని చేరాయి.

'వచ్చారన్నమాట' అనుకుంది!' ఆ ఘుమఘుమలు యింకెవరికుంటాయి? సుగంధ ద్రవ్యాలు మెత్తుకుంటేనే సరా మేనికి ఓ పరిమళం వుండాలి! అదిగో ఆ కమ్మని నెమ్మేని వాసనలు ఆయన సొంతం!' అనుకుంది మళ్ళీ.

తూర్పుగోడ వేపు రాబోయి ఏదో గుర్తొచ్చినట్టుగా చప్పున పడమటి వేపు నడిచారాయన.

'సత్యా!'

బలవంతాన నిగ్రహించుకుంది. పిలుపుకీ పదారువేల కన్నెలు పరిగెత్తుకుని వచ్చే ఆ తీయని పిలుపుకి పలక్కుండా నిగ్రహించుకోవడం ఒక్క శ్రీసత్యభామాదేవికే సాధ్యం! అదెంత కష్టమో ఆమెకి మాత్రమే తెలుసు.

'కోపమా!'

అమ్మగారి పెదాలు మరీ బిగుసుకున్నాయి.

ఆమె కొప్పుపై చేయి వేశాడు.

'హు అన్నీ టక్కులూ తెలుసు! ఆ మన్మథుడికి కన్నతండ్రి కదూ! అనుకుంటూ మెల్లిగా ఆ చేయి తొలగించబోయింది కొప్పు వదిలి చేయిపట్టుకుని ఆ చేతిని నవరిస్తూ ఇటు వచ్చాడు.

ముఖాముఖి—

ఆ అందమైన కళ్లూ —ఆ తీయనైన పెదాలూ— ముద్దొచ్చే మోమూ చూస్తూ బింకాన వుండడం సాధ్యమా? అందుకే కనులు మూసుకుందామె

మూత ముద్రలు పడిన కనులపై ధ్వని ముద్రలు ఆ స్పర్శకి తరతరలాడి పోయింది

'భామాదేవీ! ఎందుకీ అలక! నీ అలక నా కంట్లో కలక కాదా! నాపై కినుకా ఏం చేశానో చెప్పరాదా! నోరు విప్పరాదా! తప్పంటే చప్పున జడతో కొట్టరాదా! ఎందుకీ మౌనం?సత్యా నేను నీ కోపాన్నయినా భరిస్తాకానీ మౌనాన్ని భరించ లేను సుమా!

'నేర్పారు లెండి!'

'ఇదంతా నీవు నేర్పిన విద్యయే నీరజాక్షీ!'

'మాటలతో మిమ్మల్నెప్పుడు గెలిచాను'

'పోనీ చేతలతో గెలవరాదూ!'

'గెలుద్దామనే అనుకుంటా! కానీ మీరోడి పోతే! జాలి చూళ్లేనని నేనే ఓడిపోతా!'



'ఇదో ఎత్తా!'

'ఎత్తులు తాయెత్తులు అన్నీ మీకే చెల్లు'

'అదిగో—ఆకాసంలో చందమామ దగ్గరికి నల్లని మబ్బు వచ్చినట్టు నీ ముఖ చంద్రుడి మీదికి కోపరాహువు వస్తోంది—

పకపక నవ్వింది సత్య

'ఈ ముఖ చంద్రుడ్ని కప్పెయ్యడానికి యీ నల్లనయ్య వుండగా....

'హమ్మయ్య! వెన్నెల్లు విరిశాయి—'

'మీరే విరిశాయి— ప్రతశాయి— శేషశాయి—'

నవ్వేరు శ్రీకృష్ణులు

'ఈ ఇరితకే నా కొప్పెందుకు పట్టుకున్నట్లు—'

'అదీ—అదీ—'

'చెప్పండి!'

'అటొద్దామనుకుని ఇటొచ్చాను—'

'ఎందుకు!' 'అటొస్తే కోమలంపై నవనవారుణ కాంతి వంతమై మెరిసే నీ పాదాలు ముట్టుకోవాలనిపిస్తుంది. అమ్మో ఇంకేమైనా వుందా! చూట్టానికి కోమలమేకానీ నువ్వు అలా తొంగలోచినా నాకు బాధగా వుంటుంది. నీ పాదం సోకగానే నా వొళ్ళు పులకరిస్తుంది. ఆ పులకరింతలో ఇవి గుచ్చుకుంటే నీ కెంత బాధ—'

సత్య నిజంగానే కరిగి పోయింది. 'ఛ! ఛ! అలా కాలు ఇక విదిల్చనే విదల్చను అనాడైనా మీ అంత వారు నా పాదం పట్టడమేమిటని నా పాదం లాక్కున్నానే తప్ప మిమ్మల్ని తొలగ తోయలేదు ఊరకే వూరు వాడా యాగీ చేసి నేనట మిమ్మల్నట —ఎడం కాలితో తన్నానట..' మాట పూర్తిచేయలేక పోయింది అప్పటికే కలువల్లాటి ఆమె రెండు కళ్లూ తడి అయ్యాయి జడి కాబోయాయి.

'అదికాదు భామామణీ! గిట్టని వాళ్ళు ఎన్నకుంటే ఏం లాభం! మనం మనం ఒకటి! లోకం చూసేందుకు మూకుమందా! నా గురించి కథలూ గాథలూ చెప్పకోందే వారికి తృప్తుంటుందా? లాలనగా అన్నాడు ఆయన

భర్త ఎదమీద వాలిపోయింది సత్య

హమ్మయ్య! అలక తీరింది! ఆగ్రహం పోయింది అనుకున్నాడు

'కృష్ణా!'

'సత్యా!'

'నన్ను భామామణీ అని పిలుస్తావు గా!'

'ఆ హా'

'అంటే ఏమిటో తెలుసా?'

'నాకెలా తెలుసు! నేనేం నీలా రాజప్రసాదాల్లో చదువుకున్నానా? గొప్పలు కాసుకుంటూ కాలం గడిపాను. నేను నేర్చిందల్లా పిల్లన గ్రోవిని ఊదడమే!'

'అదొక్కటి చాలు నేననేం ప్రాణాలు తోడెయ్యడానికి. అవునూ! తెలీకుండానే పిలుస్తున్నారా ?'

'ఆ హా '

'అయితే వినండి! మీ భామలందరూ ఉన్నారుగా—పట్టమనిషితోపాటు ఏడుగురు నాతో కలిసి ఎనిమిది. వీళ్లందరిలో మణి అంటే శ్రేష్ఠురాలిని అని అర్థమట—'

'అని ఎవరన్నారో —'

'శ్రీమాన్ వారదులంవారు —'

'పెట్టాడూ —'

'తంపూ కాదు. తప్పూ లేదులెండి!'

'అహా అదికాదు. ఈమాట ఆనోటా ఆనోటా పాకితే—'

'ఎవరేమనుకున్నా నాకు భయం లేదు'

'ఎందుకు?'

'మీరు నా వారు—'

'నిజం!' అంటూ మళ్లీ కౌగిల్లో బంధించారు ఆయన

'నిజమే. అని మీరు రుజువు చేసుకోవాలి —'

'ఎలా ?'

'నాదో కోరిక తీర్చాలి —'

'కోరిక—అంతే కదా—ఊ '

'ఎప్పుడూ మీకు ఆ చింతే! నా మాటలు బాగా వినండి! మీరు రాత్రికి ఇక్కడికే వస్తానని నళినితో కబురు చేశారా! మీకు ఇష్టమైన వంటకాలు ఏమేమిటా అని ఆలోచించాను! రేపల్లెలో మధూలిక వాళ్ల కర్రావు ఈనిందని ఆమె పంపిన జున్నుగడ్డ ఉంది. అది రాగానే ఫలహారం. మరి భోజనానికి! మీరు నా కోసం ప్రత్యేకంగా అన్ని రుతువుల్లో కాసే మామిడి చెట్టు తెప్పించారుగా— అది శ్రావణమయినా పుల్లగానే కాస్తోంది ఆ పప్పు — మీకిష్టమని కంది పచ్చడి! గుత్తి వంకాయ నిండుదుకాయ! గడ్డ పెరుగు! మన గోవుపాలే! అన్నట్లు ఆ పాలలోనే క్షీరాన్నం ... ఇవన్నీ తయారు చేసి తాజా తాజా బెండపేపుడు చేయిద్దామని నేనే స్వయంగా తెంపుకు రావడానికి పెరట్లోకి వెళ్లాను —'

'ఏమైంది?'

'నా ముక్కులు బద్దలయ్యాయి ఆ కమ్మని వాసనతో — వాసనే అంత మధురంగా ఉండి నోరూరించింది —అదేమిటి? ఆ పరిమళం ఏమిటి ?'

'ఏమిటి ?'

'అది మీ పట్టపుదేవి శ్రీ రుక్మిణీదేవి గారి వంటింటి నుంచి వచ్చింది '

'ఏమా తాళింపు ?'

'కొత్తగా వచ్చిందట — విదర్భ దగ్గర ఏదో ఫూర్లో ఏటిఒడ్డున పెరిగిందట ఆ చెట్టు — ఆకులు చూడడానికి వేపాకుల్లా ఉంటాయిట! తిరగమోతలో వేయిస్తే ఆ గుమాళింపు ఆ రుచి .. చాలా ఉంటుందట —'

'ఎవరు చెప్పారు?'

'నళిని శోధన చేసి వచ్చింది '

'పాలు నగల్లో నాణ్యాల్లో నగరులో పోటీ ఇవ్వాళిట్లా — ఇక మహానసంలో కూడానా?'

'చూడండి! అవన్నీ నేను ఒప్పుకోను — నేను నేనే — నాకు సాటి పోటీ నేనే — నేనెవరి సామ్యమూ ఒప్పుకోను— మీరేం చేస్తారో మీ ఇష్టం — ఆ చెట్టు— నా పెరటిలో ఉండాలి. అంతే!'

'తప్పుతుందా! నేను ఈ దేశానికి రాజును నువ్వు నాకు రాణివి. నేనందరికీ దేవుడ్ని — నువ్వు నా దేవతవు — ఇప్పుడే వెళ్లి రానా!' కదలబోయాడు

'ఈ అసుర సంధ్య ముసుకునే వేళలో ఎందుకులెండి! రేపు తెల్లారేసరికి నా పెరటిలో దాన్ని తెప్పించి నాటించండి! చాలు' అంటూ ఆయన ఎదపై వాలిపోయింది సత్య

* * *

మరురోజు ఉదయం !

సూర్యుడు బారెడు పొద్దెక్కాడు!

సత్యభామాదేవి గారి పెరటిలో —

అటు శ్రీకృష్ణులవారు — ఇటు శ్రీ సత్యభామాదేవి

వసంతకుడూ — నళినీ కలిసి గొప్పు తవ్వారు —

రాత్రికి రాత్రే వెళ్లి విదర్భ నుండి తెచ్చిన ఆ మొక్కను చేత్తో పట్టుకుని గరుడూ

'నాటండి!'

భార్యామణి మాట ఆజ్ఞగా భావించి శ్రీకృష్ణులవారే ఆ మొక్కను నాటారు. కొద్దిగా పన్నీరూ పోశారు మట్టినింపాక

'ఎంత ముద్దొస్తోందో! ఎంత మంచి పరిమళమో!' అన్నాడు వసంతకుడు

సత్యభామ గర్వంగా చూసింది

'ఇంతకీ దీని పేరేమిటమ్మగారూ!'

చూస్తే వేపాకులా ఉంది. కానీ చప్పగా లేదు ఆకులు నల్లగా ఉన్నయ్ — ఆ ఈ నల్లనయ్య చేత్తో నాటేరు కదూ! ఇక దీని పేరు కరివేపాకు — కరివేపాకు—' అంది సత్య నవ్వుతూ — అంతా ఆమె నవ్వుల్తో జతకలిపారు:

ఆనాటి నుంచే అది కరివేపాకై ఇంటింటా సువాసనలు వెదజల్లుతోంది మరి!

MISS INDIA

1988

అందం అభినందనీయం. ఈ విషయంలో మనదేశంలో సౌందర్యసీమగా పంజాబ్‌కు ఒక ప్రత్యేకస్థానం ఉంది. ప్రొనీత్ ఢిల్లాన్, సోనువాలియా, కిరణ్‌కుమార్ సింగ్, అనితా కన్వల్ వంటి సౌందర్యభామలు ఇక్కడికి చెందినవారే ఈ పరంపరలోని పంజాబ్‌కు చెందిన మరో పుత్తడి బొమ్మ 'డాలీమిన్ హాస్' 1988 సంవత్సరానికి 'మిస్ ఇండియా'గా ఎన్నికైంది.

ఇరవై మూడేళ్ళ డాలీ చక్కని రూపుతో, హుందాతనైన ప్రవర్తనతో చూపరులను ఇట్టే ఆకట్టుకుంటుంది. సన్నజాజి తీవెలా, నాజూగ్గా ఉండే ఆమె ఎత్తు 5 అడుగుల 7 అంగుళాలు, బరువు 57 కిలోలు, మెజంటా రంగు చీరలో, జనేట్ మనే డైమండ్ నెక్లెస్‌తో, మేచ్ అయ్యే చెవిరింగులతో ప్రేక్షకులను సమ్మోహితులను చేసి, అందాల కిరీటాన్ని కైవసం చేసుకుంది.

డాలీ తండ్రి కె.ఎస్.మిన్హాస్, ఐ.ఎ.ఎస్.ఆఫీసర్. ఈమెకు ఇద్దరు అక్కలు, ఒక అన్నయ్య ఉన్నారు. డాలీ 'మాంట్‌గోమ్రీ'లో జన్మించింది. పంజాబ్‌లోని 'కార్మెల్ కాన్వెంట్'లో చదువుకుంది.. ఆ తరువాత గవర్నమెంట్ కాలేజ్ ఫర్ గర్ల్స్‌లో పట్టభద్రురాలయి ఆపైన పంజాబు యూనివర్సిటీలో ఎమ్.ఎ., హిస్టరీ చదివింది.

'మిస్ ఇండియా' 'డాలీ' భవిష్యత్తులో అంటే 89మే లో అమెరికాలోని 'మియామీ'లో జరిగే 'మిస్ యూనివర్స్' పోటీలో పాల్గొనాలని ఆశిస్తోంది. అంతేకాదు ఐ.ఎ.ఎస్. పరీక్షల్లో విజయం సాధించాలని పట్టుదలగా చదువుతోంది.

డాలీ తన విజయానికి ప్రేరణ తన తల్లే అంటుంది. మిస్ ఇండియాకి ఏ డ్రస్సైనా జీన్స్ అన్నా, టీ షర్ట్స్ అన్నా ఆమెకు మక్కువ ఎక్కువ. బ్యాడ్ మింటన్ టోర్నమెంట్లన్నా, అలాగే సినిమాలన్నా ఆమెకెంతో ఇష్టం. పత్రికలు చదువుతుంటే ఆమెకెక్కువ ఇష్టం. టాప్ మోడల్ కావాలని, టాప్ నటి కావాలని ఆమె కోరుకుంటోంది. నటి రేఖ అంటే డాలీకి ఆరాధన. ఇప్పటికే డాలీ కొన్ని ముస్తులకు మోడల్‌గా పని చేసింది. అందాల అపరంజి డాలీ ఆశలు, ఆశయాలు ఫలించాలని ఆకాంక్షిద్దాం.




పి.సి.సర్కార్ వండర్ లాండ్

ప్రఖ్యాత మేజిషియన్ పి.సి.సర్కార్(జూనియర్) కలకత్తాలోని సాల్ట్ లేక్ దగ్గర 'వండర్‌లాండ్' పేరుతో ఒక మాయా ప్రపంచాన్ని సృష్టిస్తున్నారు. ఇందులో 'దెయ్యాల రెస్టారెంట్' ఒక ప్రత్యేక ఆకర్షణ. రెస్టారెంట్లోకి అతిథులు ప్రవేశించగానే 'నిజంగా' దెయ్యాలు వారికి స్వాగతం పలుకుతాయి. సాఫ్ట్ డ్రింక్స్ అందిస్తాయి. ఈ రెస్టారెంట్ అంతా చీకటి చీకటి మయం. ఇంకో ఆకర్షణ 'వరల్డ్ ఆఫ్ లిల్లీపుట్స్' అంటే పొట్టివాళ్ళ ప్రపంచం అన్నమాట. ఈ భవనంలోకి ప్రవేశించగానే 'ప్రేక్షకుడు' చాలా పొట్టివాడై



పోతాడు. ఎందుకంటే అక్కడున్న వస్తువులన్నీ అతనికంటే చాలా పొడుగ్గా ఉంటాయన్న మాట. ఇంకా ఇక్కడ ఒక పార్కు ఉంది. ఇక్కడ ప్రేక్షకులు గోడలపై 'స్పైడర్‌మ్యాన్'లా పాకుతూ వెళ్ళొచ్చు. నిప్పుల మీద నడిచిపోవచ్చు. నీటిమీద నడిచి రావచ్చు. ఇంకా ఎన్నో, ఎన్నెన్నో వింతలు ఇక్కడ ఉంటాయని సర్కార్ చెప్తున్నారు. ఈ 'వండర్‌లాండ్'కు బెంగాల్ ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తోంది.



నడిచే సినిమా రీలు 'హరి' పురుషోత్తమరావు 'జ్యోతి' పాఠకులకోసం, సమర్పిస్తున్న అరుదైన, విలువైన, అపురూపమైన ప్రత్యేకమైన

మనకున్న భావప్రసార సాధనాల్లో సినిమా అతిముఖ్యమైనదీ, శక్తివంతమైనదీ.. ఈ మాట లెనిన్ అన్నాడు. స్టాఫర్డ్ క్రిప్స్ అన్నాడు. చార్లీచాప్లిన్ రుజువుచేశాడు. అదీ కాక మనదేశంలాంటి అభివృద్ధిచెందుతున్న ప్రాంతాల్లో అతిచౌకగా లభించే వినోదం సినిమానుంచి మాత్రమే లభిస్తుంది. వస్తువులకే, సినిమాలకు కూడా ఒక పద్ధతి, ఒక క్రమం ఉంటాయి. ఉదాహరణకు చారిత్రక చిత్రాలు ఎలాంటి పరిస్థితుల్లో వస్తాయో ఆలోచిస్తే... ఆ క్రమం తాలూకు స్వభావం అర్థమౌతుంది. పాలకవర్గంలో సంక్షోభం సంభవించినప్పుడు మాత్రమే అలాంటి చిత్రాలు రావటం యాదృచ్ఛికం మాత్రం కాదు. అలాగే 'పౌరాణికచిత్రాలు ప్రస్తుతం ఎందుకు తయారుకావడంలేదు?' అన్న ప్రశ్నకు కూడా సమాధానంకోసం వెదుక్కుంటే కూడా ఆ పరిస్థితులు అర్థమౌతాయి. అంటే కేవలం నిర్మాతల ఇష్టాయిష్టాలవల్ల మాత్రమే 'ఒకలాంటి' చిత్రాలు తయారుకావు. దేశ, కాల పరిస్థితులవల్ల మాత్రమే... చిత్రాల స్వభావం నిర్దేశితమవుతాయి. ఇది బండసూత్రంగా కనిపించవచ్చును కాని... వాస్తవం ఇదే.

అసలు మొదటిరోజుల్లో నాటకాలు నాటకాలుగానే సినిమారూపం పొందేవి. ఆ నాటకాల ప్రభావంవల్ల పాటలు, పద్యాలు కూడా సాంఘిక చిత్రాలలోకి ప్రవేశించాయి. ఇంకా అనేకలక్షణాలు కూడా. అలా ఉండగా ఆనాటి సాంఘికచిత్రాలు ఒక ఆదర్శంతో, ఒక రాజకీయ ప్రయోజనంతో తయారయ్యేవి. అలా ప్రతిచిత్రానికీ ఒక సామాజిక ఆదర్శం, ఒక ప్రేరణ ఉండేవి. ముఖ్యమైన చిత్రాలన్నింటికీ వెనుక ఉన్న ప్రేరణ ఏమిటి? ఆ చిత్రం బాగోగులు ఏ కోణంనుంచి చూడాలి? ఏ కోణంలో ఆ చిత్ర ప్రత్యేకత ఇమిడి ఉంది? తర్వాతికాలంలో ఆ చిత్రప్రభావం ఏమిటి? చిత్ర రంగంపైనా, ప్రేక్షకులపైనా ఆ చిత్రం వేసిన ముద్ర ఏమిటి? అసలు ఆ చిత్రం విడుదలైన సమయాన ఉన్న సామాజిక నేపథ్యం ఏమిటి? మొదలైన వివరాలతోపాటు... ఆ చిత్రం వెనుకా ముందూ ఉన్న విచిత్రాలేమిటో కూడా తెల్సుకుందాం. ఉదాహరణకు తొలి తెలుగు జానపద చిత్రమేదో, ఎందుచేతనో పాఠకులెవరైనా తెలియజేయగలరా? ఆ చిత్రం తాలూకు 'వెనుకా—ముందూ' వచ్చే సంచికలో చూడండి.

— హరి

తొలి తెలుగు జానపదచిత్రం ఏమిటో తెలుసా? కనుక్కోండి ఊహించండి ఒక కార్డుమీద జవాబురాసి పంపండి 'కరెక్టు' జవాబుకు బహుమతి ఏమిటో మీ జవాబు కరెక్టు అయిన తరువాత చూడండి.

మీ జవాబులు మాకు అందడానికి చివరితేదీ జనవరి 20

చిత్రాల'హరి' శీర్షికకు
ఎడిటర్
జ్యోతి, చిక్కడపల్లి,
హైదరాబాద్—20



నేరంగ స్థలం



ఇదొక
నేర
భూమి

నల్లబెల్లిరంగయ్య

15 మార్చి 1987 రాత్రి 10గంటల ప్రాంతంలో ఫ్లాట్ నంబరు 16 దగ్గర ఒక యువకుని శవం పడి ఉన్నట్లుగా అదే మిల్టరీ ఫారం ఫ్లాట్ నంబర్ 2లో నివశించే రాజేశ్ కుమార్ పోలీసు ఇన్‌స్పెక్టర్ అత్రీకి తెలిపాడు. అత్రీ మరో ఇన్‌స్పెక్టరు జగవీర్ సింహతో కలిసి అక్కడికెళ్ళి టార్చి లైటు సాయంతో కత్తిపోట్లకు గురై ఒక ప్రక్కన పడియున్న యువకుడ్ని, కొంత దూరంలో నెత్తురుతో నిండిన చెప్పులు పడియుండడం చూశారు.

తెల్లవారితే హోలీ పండుగ. జనమంతా పండుగ సందడిలో ఉన్నారు. ఆ దారినే పోతున్న కమలాకర్ తివారీ అనే వ్యక్తి ఆ

తత్వం, అదే లోటుతనం అదేఏకాకితనం. ఈ యాత్ర ఇలాగే కొంతకాలం కొనసాగుతూ, జీవితాంతం ఇలాగే ఉంటూ నేను కంటున్న కలలు వాస్తవిక రూపం దాలిస్తే ఎంత బాగుంటుందో. ఆత్మిక స్పర్శ. నీకు కూడా అలాగే... ఎందుకులే'' ఇది ఆ ఉత్తరం పూర్తి పాఠం.

ప్రదేశ్ రసిక మనస్సు ఏదో ఒక రైలు

నీ అరచేతులు దేదీప్యంగా విరాజిల్లుతుండగా
నీ కాళ్ళ అందియలు
ఘల్లుఘల్లున మ్రోగుతుండగా
చందమామ మరుగున
ప్రేమతో నిండిన
ఒక ముద్దు— కేవలం ఒక ముద్దు
నీ ఎర్రగులాబీ పెదవులపై
పెట్టే అవకాశం చిక్కితే

చౌహాన్ చెల్లెలు. కన్యక, రూపవతి. తండ్రి కేరళలో ఇండియన్ నావీలో పనిచేస్తున్నందున 'నిశా' తన చిన్నాయన శశిపాల్ ఇంట్లో ఉంటున్నది. శశిపాల్ మిత్రుడు ప్రదేశ్. అతడు తరుచుగా నిషా ఇంటికి వస్తూ పోతుండేవాడు. ప్రదేశ్ విద్యావంతుడు, మృదుభాషి. నిషా అందంపై ముగ్ధుడైపోయాడు. ప్రేమలో పడ్డాడు. తీయని మాటలతో నిశాను కైవశం చేసుకోవాలని యత్నించసాగాడు. నిషా ప్రదేశ్ యొక్క కుటిల మనస్తత్వాన్ని తెలుసుకుని ఎంతో బాధపడింది. అతణ్ణి అసహ్యించుకొంది. అతని కోరిక నిరాకరించింది. తన వారితో అతని దురాలోచన చెప్పాలనుకుంది. కాని లజ్జ అడ్డు పడింది. కేరళ నుండి వచ్చిన సంజయ్ ప్రదేశ్ వ్యవహారాన్ని కనిపెట్టి ఆగ్రహం చెందాడు. హెచ్చరించాడుకూడా. అయినా ప్రదేశ్ తన కుచేష్టలు మానలేదు. పై పెచ్చు నిషాను ప్రేమించా నీవు మధ్యలో కల్గచేసుకోవద్దని సంజయ్‌కు వార్నింగ్ ఇచ్చాడు. నిషా భయంతో బయటికి రావడం మానింది.

తన కుటుంబ గౌరవాన్ని కాపాడేందుకు సంజయ్ సింహ ప్రదేశ్‌ను హత్యచేయడమే ఉచితమని నిర్ణయించుకొన్నాడు. చిన్నాయన శిశుపాల్ మరియు అతని మిత్రుడు హబీబ్ కూడా ఈ పథకంలో పాలుపంచుకున్నారు.

15 మార్చి 1987న సంజయ్, హబీబ్‌తోసహా ప్రదేశ్ వద్దకి వచ్చి ప్రదేశ్ ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందిని తొలగించేందుకు అతనికో తరుణోపాయం చెప్పాడు. ఊరికి అల్లంత దూరాన ఉంటున్న అబ్దుల్లా

శవాన్ని చూచి అతడు రోషన్‌లాల్ కొడుకు ప్రదేశ్ అని, అతడు మా పొరుగునే నివశి స్తున్నాడని ఇన్‌స్పెక్టర్‌కు చెప్పాడు. శవాన్ని పంచనామాచేసి పోస్టుమార్టంకు పంపాడు ఇన్ స్పెక్టర్.

మార్చి 17న జగవీర్ సింహా ప్రదేశ్ భార్య నీలంను ప్రశ్నించగా "నా భర్త ఉత్త ముడు, కలుపుగోలు మనిషి. మొన్ననే వాడ ప్రజల చేత కామదహనం చేయించి జనానికి ప్రసాదం కూడా పంచారు. ఇప్పుడే వస్తానని చెప్పి బయటికివెళ్ళారు. రాత్రంతా దిగులుగా

గడిపాను' అని ఏడ్వసాగింది నీలం.

అశ్వినితో కలసి ప్రదేశ్ ఉమ్మడిగా ఔష ధాల వ్యాపారం చేసేవాడని అతని మిత్రులు చెప్పగానే పోలీసులకు అతనిపై అనుమానం కల్గింది. ప్రదేశ్, అశ్వినుల మధ్య వ్యాపార గొడవలేమీ లేనట్లుగా మెడికల్ స్టోర్సు స్టాకి స్టుల ద్వారా పోలీసులకు తెలిసింది.

జగవీర్ సింహాకు ప్రదేశ్ ఇంటిని సోదా చేసేపుడు ఒక డైరీ దొరికింది. హత్యకు సం బంధించి ఎలాంటి ఆధారం దొరకనందునల డైరీని పరిశీలించి ఆశ్చర్యచకితుడయ్యాడు ఇన్‌స్పెక్టర్ జగవీర్‌సింహా. మధుర కవితల్తో నిండియున్న ఆ డైరీ కమ్మల్ని తిరగేస్తుండగా అందులో నుంచి ఓ ఉత్తరం జారి క్రింద పడింది. అది నిషా పేర వ్రాయబడింది.

"నిషా అంటే రాత్రి. అంటే ఏకాకితనం అంటే తనలో అపారమైన అగాధాల్ని గంభీ రంగా ఇమిడ్చుకొని యున్నరాత్రి అన్నమాట. రాత్రి ఒకప్పుడు ఉత్సాహం ఉల్లాసాలతో మెరుపు తీగలా తళ తళలాడుతుంటే మరొ కప్పుడు విరహాగ్నిజ్వాలల్లో దహిస్తుంటుంది.

కళ్ళకి అర్ధ వికసిత పద్మం యొక్క ఉప మానం ఎంతో రమణీయంగా ఉంటుంది. అలాగే దహిస్తున్న తామర యొక్క రెండు రెక్కలు పెదవుల్లా ఉండడం, రెప్పలుప్రతీక్షా భారాన్ని మోయలేక నిద్రలోకి జారుకున్నాయి అయినా అనేక మైళ్ళదూరందాకా అదే నిశ్శబ్ద యాత్రలో నిశా అను అమ్మాయిని చూచి ప్రేమించి పరితపిస్తూ నిశాకాల్పనిక చిత్రాన్ని తన మనస్సులో అంకితం చేసుకున్నట్లుగా ఉత్తరం ద్వారా తెలుస్తున్నది. ఆ డైరీపుటల్లో



ప్రదేశ్ తన మనోభావాల్ని ఇలా కావ్యరూపం లో ప్రకటించాడు.

ప్రభాతకుంకుమ సూర్యాలంకృతంలో
నీ ముత్తయిదువతనం వెలుగొందుతుండ గా,
సముద్ర నీలి అపార అగాధం
నీ కళ్ళల్లో నిండారుగా ఒప్పుచుండగా
నల్లని మేఘాంలా
నీ కళ్ళు ప్రతిబింబిస్తుండగా
ఇంద్రధనుస్సు ఇంపైన రంగుల్లో
నీ నుదుట కుంకుమ తిలకం ధగధగా
మెరుస్తుండగా
గోరింటాకు వింతవింత అలంకరణతో
ఎంత బాగుంటుందో

జగ్‌వీర్‌సింహా నిశాను గురించి అడుగగా నీలం ఆశ్చర్య చకితురాలై మా వారికి నాట కాలంటే మహాప్రీతి. కలలోకూడా కలవరి స్తుంటారు. బహుశా 'నిశా' ఆయన నాటకా లలోని ఒక హీరోయిన్ కావచ్చు అని చెప్పిం ది. ఇన్‌స్పెక్టర్ ఆ డైరీలో ఆ ప్రేమ పత్రం లో ఏదో రహస్యం దాగి ఉందని తలంచి, ప్రదేశ్ మిత్రుల్ని విచారించగా హత్యజరిగిన రోజున ప్రదేశ్, సంజయ్ మరియు హబీబ్ తోబాటు విక్కీపై వెళ్ళినట్లుగా ఓ కొత్త విషయం తెల్సింది. ఇన్‌స్పెక్టర్ వారిద్దర్ని కస్టడీలోకి తీసుకొని విచారించగా నిశా పట్ల ప్రదేశ్‌కు గల ప్రేమాసక్తి బయట పడింది.

కవిత అరియాస్ నిశా సంజయ్‌కుమార్ అను వ్యక్తి తన ఒక పొలాన్ని అమ్మి వచ్చిన 50 వేల రూపాయలు ఇంట్లోనే భద్ర పరచుకున్నాడని, ఈ రాత్రి సమయం ఆ డబ్బును ఈజీగా కొట్టేయవచ్చని అతనికి నమ్మకం కల్గించి అతని విక్కీపైననే బయలు దేరి, ప్లాటు నంబరు 16 దగ్గరికి రాగానే విక్కీ ఆపమని ఇద్దరూ కలిసి అతణ్ణి గునపం తో కొట్టి, చాకుతో పొడిచి చంపారని విచా రణలో తేలింది.

సంజయ్‌కుమార్, హబీబులు తమ నేరా న్ని ఒప్పుకున్నాక వారుపయోగించిన గునపం, చాకులను స్వాధీనం చేసుకుని శశిపాల్‌ను కూడా అరెస్టు చేసి కోర్టులో కేసు పెట్టారు. సంజయ్, హబీబ్, శశిపాల్‌లను జైలుకు పంపించారు. ●

అనుభూతిలేని కవిత్వం 'విప్లవభ్రమే'!

'జ్యోతి' రూపం మార్చుకుంటోందని తెలియగానే మాకీ వ్యాసం పోస్టులో వచ్చింది. చిరునామా లేదు. ఒక ఉత్తరం మాత్రం ఉంది. ఆ ఉత్తరంలో 'నిజమైన కవిత్వం, నిజమైన విమర్శ, నిజమైన సాహిత్యంపట్ల మీకున్న గౌరవం నాకు తెలుసు. ఈ వ్యాసాన్ని పూర్తిగా చదివి నచ్చితే ప్రచురించండి. విచ్చలవిడిగా కవిత్వం రాస్తున్న నేటి తరానికి అసలు కవిత్వం అంటే ఏమిటో, విమర్శకులకు అసలు విమర్శంటే ఏమిటో తెలియజెప్పండి. అసలైన విమర్శకు మీరు మార్గాన్ని నిర్మిస్తారని ఆశిస్తూ' అని ఉంది. అందుకే ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాం. అభిప్రాయాల్ని ఆహ్వానిస్తున్నాం.

—ఎడిటర్

ఏ మధ్య ఏమీ రాస్తున్నట్లు లేదు, ఏం చేస్తున్నారు అని అడిగితే మాపు సరిగా అనడం లేదు. ఏదీ చదవలేకపోతున్నా అందుకే విమర్శ చేస్తున్నాను అని అన్నాట్ట ఓ మహానుభావుడు. ప్రస్తుత తెలుగు కవిత్వ విమర్శకులంతా ఇలాంటి వారే. కొంతమంది విమర్శకులకు 1970 తర్వాత కవిత్వం తెలియనే తెలియదు. కొంతమంది దృష్టిలో విప్లవ కవిత్వం తప్ప మరేదీ కవిత్వం కానే కాదు. రాజకీయాలతో పరిచయం ఉన్నవాడే నిజమైన కవిట. కొంత మందికి కవిత్వమూ తెలియదు విమర్శా తెలియదు. పత్రికలలో వస్తున్న సమీక్షలలో ఎక్కువ శాతం ఎందుకు బాగుంది, ఎందుకు బాగా లేదు అని తేల్చిచెప్పకుండా ఓ రెండు ముక్కలు పొగిడి ఓ అరముక్క తిట్టి ఇంకా కొంచెం కృషిచేస్తే పైకివస్తాడు అని భుజంతట్టి ముగించేస్తున్నవే, ఐతే ఇందులోనూ మరికొన్ని రకాలున్నాయి. ఆత్మాశ్రయ విమర్శ అని ఓ రకం. ఈ రకమైన విమర్శలో విషయం ఏమి ఉండదు సర్వసామాన్యంగా ఆ పుస్తకాన్ని ఆకాశానికెత్తేయడమే ఉంటుంది. అదీ పూర్తి కవిత్వంలో, ఆ కవికి కానీ మామూలు పాఠకుడికి గానీ విషయమేమీ అర్థంకాకుండా వాక్యాలను ఎంత సంక్లిష్టంగా చేసి పొగిడితే అంత గొప్ప విమర్శన్నమాట. ఇహ మరోరకం విమర్శకు పూనుకునే ముందు వీడు మనవాడవునా కాదా, మనవాడవుతే వాడికి బ్రహ్మరథం పట్టి వాడ్ని అందలం ఎక్కించి చంకలు కొట్టుకోవడం, లేదా మనవాడు కాదని తెలిస్తే వాడి పుస్తకాన్ని చీల్చి చెండాడి వాడి శవంమీద కాలుపెట్టి పోజులిచ్చి భుజకీర్తులు తగిలించుకొని వాడిని సర్వనాశనం చేయడం. ఈ మన, పర అనే తేడా కేవలం విప్లవ కవిత్వం రాస్తున్నాడా లేదా వీడు విప్లవ సంఘానికు వత్తాసు పలుకుతున్నాడా లేదా అనే అంశం మీద మాత్రమే ఆధారపడి ఉంటుంది. వత్తాసు పలకని వాళ్ళందరినీ అకవులుగా గుర్తించి వాళ్ళను నాశనం చేయడమే కొందరి లక్ష్యం. అసలు కవిత్వం అభ్యుదయమైనా విప్లవమైనా దిగంబరమైనా అనుభూతి లేకుండా ఎలా పుడుతుంది. ముందు అనుభూతి ఆ తర్వాత కవిత్వం అదైనా విప్లవమైనా ఇంకేదైనా. అనుభూతి లేకుండా కవిత్వం ఉందనుకోవడం ఉత్తి విప్లవ భ్రమ తప్ప, మరేమీ కాదు. మంచి కవిత్వం రావడం లేదు అనేది ఈ ప్రముఖ విమర్శకుల ఊతపదం. మంచివిమర్శ లేకుండా మంచికవిత్వం ఎలా వస్తుంది. విమర్శలో వ్యక్తిపూజ ఎక్కువై పోవడంలో కవిత్వవిమర్శ నిజాయితీనెప్పుడో కోల్పో

● శివారెడ్డిని విమర్శించాలంటే ఎందుకంత భయం!

● 'మో' మీద విరుచుకుపడడం ఎందుకు?

యింది. శివారెడ్డిని అందరూ గొప్పకవి అంటున్నారు కనుక అందరూ మెచ్చుకుంటూ శివారెడ్డిని గొప్పకవిగా అంగీకరించాల్సిందే. ఆయన్ని విమర్శించాలంటే విమర్శకులందరికీ సెరభయం. వేగుంట మోహన్ ప్రసాద్‌లో కవిత్వం ఉందా లేదా అనే విషయాన్ని అధ్యయనం చేయకుండా ఆయన మనవాడుకాదు కనుక, అందరూ ఆయనను తిడుతున్నారు కనుకా మనమూ ఓ రాయివేద్దాం మన సొమ్మేంపోయింది అనే ధోరణిలో ప్రతి విమర్శకుడూ 'మో'ను మీద విరుచుకు తినేయడమే పనిగా పెట్టుకున్నారు. ఏ కళారూపాన్నయినా ముందుగా దానిలోని కళాత్మకతను తట్టి చూసేంతరువాతే మిగతా విషయాలు ఆలోచించాలి. కళారూపం పేరు సిద్ధాంత పరిజ్ఞానం పేరు. రాజకీయాలకు దూరంగా ఉంటే కావి కవి కానేకాడు అనడం నిజంగా అసమంజసం. ప్రస్తుత కవిత్వంలోకి రాజకీయం ఎంత ప్రవేశించిందో తెలియదు కాని, కవుల్లో మాత్రం రాజకీయం అవసరానికి మించినంతగా ప్రవేశించింది. సమాజానికీ సాహిత్యానికీ ఎప్పుడూ విడదీయరాని సంబంధమే. అనుభూతి కవిత్వంకూడా సమాజం లోంచి పుట్టేదే. అనుభూతి రాహిత్యమే కవిత్వమైతే పత్రికల్లో ప్రకటనకన్నా కంగాళీగా కవిత్వం తయారయ్యే ప్రమాదంవుంది. నినాదమే కవిత్వమైతే తంబాక్కి పారిడప్ వాడుము అనే వాక్యం కూడా కవిత్వమే అవుతుంది. అసలు ఏది కవిత్వం అనే ప్రశ్నకు ఎవరూ సరైన నిర్వచనం ఇంతవరకూ చెప్పలేక పోయారు. ఎన్నో కవితా ఉద్యమాలు వచ్చాయి. ఎన్నో తరహాల కవిత్వాలు వచ్చాయి. వీటన్నింటికీ నిర్వచనాలు నిర్మించారు. కానీ ఏదీ చిరస్థాయిగా నిలిచిపోలేదు. ఏ నిర్వచనమూ లేని కవిత్వం అనే అంశం ఒక్కటే నిలిచిపోయింది. విమర్శకుడు ఈ అసలైన కవిత్వ రహస్యాన్ని పట్టుకోగలిగిన వాడై ఉండాలి. వాడిలో ఎటువంటి నెపోటిజం, ఫేవరటిజం బలహీనతలుండకూడదు. అన్నింటికంటే ముఖ్యంగా సమకాలీన కవిత్వంపై అవగాహన ఉండాలి. నాకు 1970 తర్వాత కవిత్వం తెలియదు. అంతకు ముందు వచ్చిన కవిత్వాన్ని విమర్శను మాత్రమే గీటురాయిగా తీసుకుని నేను కవిత్వాన్ని విమర్శిస్తాను అని అంటే అది అధ్యయనం లేని అజ్ఞాన విమర్శ అవుతుంది. కవిత్వాన్ని అంచనా వేయడానికి బావిలో కప్పల్లా మన కవిత్వాన్ని, మన విమర్శనేకాక విదేశీ కవిత్వాన్ని ఇతర భాషల విమర్శని కూడా అధ్యయనం చేయాలి. ఒక పుస్తకాన్ని విమర్శిస్తున్నపుడు ఆ కవి ఫిలాసఫీని సిద్ధాంతాలను పరిగణించకుండా కేవలం పుస్తకాన్ని మాత్రమే పరిధిగా తీసుకుని విమర్శించాలి. ఒక పుస్తకాన్ని ఒక కవి ఒక మూడ్‌లో తన అంతశ్చేతనతో రాసి ఉండే అవకాశాలు కూడా ఉన్నాయి. చాలాసార్లు పైపైన పులుముకున్న సిద్ధాంతాలు, రాజకీయాలు అంతశ్చేతన మీద పనిచేయకపోయే అవకాశమూ ఉంది. ఏది ఏమైనా విమర్శకు నిజాయితీ ముఖ్యం. నిజాయితీ లోపించిన విమర్శ విమర్శకాదు. మంచి విమర్శ మంచి కవిత్వాన్ని సృష్టిస్తుంది. విమర్శ లేకుండా కవిత్వం లేదు. విమర్శకులే గొప్పకవిత్వాన్ని పుట్టించగల నిజమైన స్రష్టలు. కవిత్వ విమర్శ రాజుగారి గుడ్డల సామెత కాకపోవడం శ్రేయస్కరం.

- ఇందుడు

క్షయ రోగంతో పోరాడండి

1. రెండు వారాలకు మించి ఎడతెరిపి లేకుండా మీకు దగ్గు ఉన్నప్పుడు లేక ఉమ్మిలో రక్తాన్ని గమనించినప్పుడు. ఊపిరి తిత్తులకు సంబంధించిన క్షయ రోగంతో మీరు బాధపడుతూ ఉండవచ్చు.

2. మీ సమీప మందలి ప్రాదమిక ఆరోగ్య కేంద్రం. డిస్పెన్సరీ లేక టి. బి. సెంటరులో ముఖ్యంగా మీ ఉమ్మితో సహా మిమ్మల్ని పరీక్ష చేయించుకోండి.



2 3 4

3. నిర్ధారిత సమయం వరకు. క్రమంగా. డాక్టరు ఇచ్చిన సలహా ప్రకారం మందులను తీసుకున్నట్లయితే. క్షయ రోగాన్ని నయం చేయవచ్చు.

4. చికిత్స కంటె ముందు జాగ్రత్తలు తీసుకోవటం ఎప్పుడూ మంచిదే. అందుచేత మీ బిడ్డకు బి.సి.జి. టీకాలు వేయించండి.

సెంట్రల్ హెల్త్ బ్యూరో (డి.జి.హెచ్.ఎస్)
మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్
కోట్లా రోడ్డు. న్యూ డిల్లీ 110002

davp 88/412 TEL

మీరు ఫోటోగ్రాఫరా? అయితే మీ కోసమే ఈ 'ఫోటో పోటీ'

'జ్యోతి' ఇంటింటి మాసపత్రిక, అట్టమీద చిత్రాలు సాధారణంగా సినిమా నటీనటుల చిత్రాలనే కాకుండా వెరైటీ ముఖచిత్రాలను ప్రచురించడానికి నిర్ణయించింది. అందుకోసమే ఈ 'ఫోటో పోటీ'

250 రూపాయల బహుమతి:



నిబంధనలు:

* మీరు తీసే ఫోటోలు కలర్‌ఫోటోలు మాత్రమే అయి ఉండాలి

* 'క్యాబినెట్' సైజు తప్పనిసరి

* ఫలానా 'సబ్జెక్టు' మీద ఫోటో తీసి పంపాలనే నిబంధన లేదు. మీకు నచ్చినదృశ్యం తీసి పంపండి

1. అదొక విషాద దృశ్యమైతే ఫోటో చూడగానే కన్నీళ్ళు రావాలి.

2 అదొక 'ఫ్యాషన్స్'కి సంబంధించిన దృశ్యమైతే ముచ్చట వేయాలి.

3. అదొక ప్రకృతి దృశ్యమైతే మనల్ని ఆశ్చర్యపరచాలి

4. అదొక అందమైన అమ్మాయి ఫోటో అయితే అందానికి ఆ ఫోటో నిర్వచనం చెప్పగలగాలి.

5. అదొక రాజకీయనాయకుని ఫోటో అయితే ఆ ప్రజాప్రతినిధి అరుదైన 'ఎక్స్‌ప్రెషన్'కు గుర్తుగా ఉండాలి.

6. అదొక సినిమా నటుడు/లేదా నటి ఫోటో అయితే అతడు/ఆమె అందం కాకుండా, వారి విలక్షణమైన ప్రవృత్తికి, నటవావృతికి నిదర్శనంగా ఉండాలి.

7. అదొక రచయిత/ రచయిత్రి ఫోటో అయితే వారి సాహిత్య వ్యక్తిత్వం అందులో ప్రస్ఫుటంగా కన్పించాలి.

8. ఒక చిన్నారి పాప/ బాబు ఫోటోతీసి అందులో బాల్యం మాత్రమే ఉండాలి.

9. ఒక యువతి/యువకుడు ప్రేమ ప్రకంపనల్ని తీస్తే అందులో ప్రేమకున్న ఒక విలువ కన్పించాలి.

10. ఒక వృద్ధుడు/వృద్ధురాలు ఫోటోతీస్తే వృద్ధాప్యం వ్యధ 'రికార్డు' చేయగలగాలి.

*ఇలాంటి వన్నీ మేమనుకున్నవి. ప్రతిభ మీ సొత్తు. ఆంధ్రదేశంలో అద్భుతమైన సృజనాత్మకమైన ఫోటోగ్రాఫర్లున్నారు. ఆ ఫోటోగ్రాఫర్ల 'క్రియేటివిటీ'ని 'జ్యోతి' పూర్తిగా ఉపయోగించుకోవాలనుకుంటోంది. ఫోటోయే కాదు ట్రాన్స్‌పరెన్సీ పంపినా పరవాలేదు

* మీ ఫోటో/ట్రాన్స్‌పరెన్సీతోపాటు మీ బయోడేటా మీ బ్లాక్ అండ్ వైట్ పాస్‌పోర్టు సైజు ఫోటో పంపండి

* ఫోటో/ట్రాన్స్‌పరెన్సీ పంపిన పదిహేనురోజుల లోపల మీకు మానుంచి సమాధానం అందుతుంది. మేమిచ్చే రెమ్యునరేషన్ కూడా 'చెక్' రూపంలో అందుతుంది.

* మీరు పంపే ప్రతి ఫోటో/ట్రాన్స్‌పరెన్సీతో పాటు ఈ కింద ఇచ్చిన 'కూపన్'ని నింపి పంపాలి.

పేరు————————
వయస్సు————————
ఫోటోగ్రాఫర్‌గా అనుభవం————————
ఇంతకుపూర్వం మీరు సాధించిన అవార్డులు/లేదా ప్రశంసలు————————
పూర్తి చిరునామా————————
హాబీ:————
సంతకం:————

ఫోటోలు పంపాల్సిన చిరునామా: ఫోటో ఎడిటర్

జ్యోతి (ఇంటింటి మాసపత్రిక) చిక్కడపల్లి, హైదరాబాద్—20.

మిడ్-వెస్ట్ వారి ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలు
మీ ప్రగతికి సోపానాలు



పూర్తి వివరాలకు సంప్రదించండి :

Mid-West Leasing Ltd.

రిజిస్టర్డు ఆఫీసు: 105-C, మిట్టల్ టవర్, నారిమన్ పాయింట్, బొంబాయి - 400 021.

- ఆకర్షణీయమైన వడ్డీ
- రూ|| 22 కోట్లకు పైగా వ్యాపారం
- 44 వేలకు పైగా ఇన్వెస్టర్లు

హైదరాబాదు ఆఫీసు: మిడ్‌వెస్ట్ హౌస్, పంజగుట్ట సర్కిల్, హైదరాబాదు - 500 482 ఫోను: 220447, 228253, 222714, 222715 ● విజయవాడ ఆఫీసు: మామిడి మాన్షన్, 26-29-77, పి సెంట్ రోడ్డు, గాంధీనగర్, విజయవాడ - 520 002 ఫోను: 65429 ● విశాఖపట్నం ఆఫీసు: 47-11-14, ఫస్ట్ ఫ్లోర్, ద్వారకా నగర్ విశాఖపట్నం-530 016. ఫోను: 62491, 61680 గుంటూరు ఆఫీసు: సెకండ్ ఫ్లోర్, శివ శక్తి కాంప్లెక్స్, 8వ లైను, అరుండల్ పేట గుంటూరు-522 101 ఫోను: 32140 ● రాజమండ్రి ఆఫీసు: నెం. 36-11-10 కోటిపల్లి బస్‌స్టాండ్, రాజమండ్రి-533 101 ఫోను: 5767 ● కాకినాడ ఆఫీసు: ఇంటి నెం. 20-1-7, మెయిన్ రోడ్డు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర కాకినాడ-533 001 ● నెల్లూరు ఆఫీసు: ఇంటి నెం. 16-1086, బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర, ట్రంకు రోడ్డు, నెల్లూరు-1 ● యానం ఆఫీసు: 4-68, పిల్లరాయ స్ట్రీట్ యానం - 533 464

Particulars specified as per Non-Banking Financial Companies and Miscellaneous Non-Banking Companies (Advertisement) Rules 1977

a) Name of the Company: MID WEST LEASING LIMITED
b) Date of incorporation of the Company: 30th July, 1983
c) Business carried on by the company and its subsidiaries with details of Branches. The Company has no subsidiaries. Business is Hire-Purchase and Leasing of Vehicles and Machinery. Branches are at Madras, Madurai, Guntur, Rajahmundry, Vijayawada, Visakhapatnam, Yanam, Cuttack, Coimbatore, Kakinada and Nellore & Principal Office at Hyderabad
d) Brief particulars of the management of the Company. The Company is managed by the Vice-Chairman & Managing Director subject to the superintendence, direction and control of the Board of Directors
e) Names, Address and Occupation of Directors

Name of the Director	Address	Occupation
Shri M.P. [illegible] M.S. (Case Western Reserve USA) Chairman	Tripura Nilayam 6-3-848/1/7/90 Nagarjuna Hills Panjagutta HYDERABAD 500 482	Managing Director (Retd.) Union Carbide (CEYLON) Ltd
Shri [illegible] MERCHANT Chartered Accountant	Gautam Dhan Apartments A-Wing, Ground Floor Flat No. 1, Dhanbarwadi [illegible] Vile Parle (W) BOMBAY 400 056	Merchant Banker
Shri D.M. [illegible] CE, AMIE (Tech.) London	Executive Chairman [illegible] Karkana (P) Ltd., Liberty Bldg Sir Vithaldas Thackersey Marg BOMBAY 400 020	Businessman
Shri B.A. SATYANARAYANA B.E. (Civil)	43/1, V Main Road Malleswaram BANGALORE 560 003	Chief Civil Engineer (Rtd.)
Shri M.P. [illegible] B.Com. (Hon.) LL.B., F.C.A.	'Common Wealth' Flat No. 24, 6th Floor 181, Backbay Reclamation BOMBAY 400 021	Advocate Supreme Court of India
Shri K [illegible] RAO M.Tech.	8-2-598/A/5 Road No. 10 Banjara Hills HYDERABAD 500 034	Industrialist
Dr. [illegible] M.Tech., M.B.A. D. Engg. (Los Angeles) Vice-Chairman and Managing Director	8, Aurora Colony Road No. 3 Banjara Hills HYDERABAD 500 034	Company Director

(f) & (g) PROFITS & DIVIDENDS:

Year ended	Profit before interest, depreciation etc.	Profit Before tax	Profit After tax	Dividend Rs. in lacs	Dividend Percent
30.9.1987	195.78	86.53	75.88	58.80	15%
30.9.1986	144.57	73.60	73.60	47.00	15%
30.9.1985	99.65	59.47	59.47	45.60	15%

h) A summarised financial position of the Company as in the two audited balance sheets immediately preceding the date of the advertisement.

LIABILITIES	As on 30.9.1987 Rs. in lakhs	As on 30.9.1986 Rs. in lakhs	ASSETS	As on 30.9.1987 Rs. in lakhs	As on 30.9.1986 Rs. in lakhs
Share Capital	391.85	391.06	Fixed Assets	359.07	353.03
Reserves & Surplus	46.83	39.75	Investments	0.10	0.10
Secured Loans	513.58	194.41	Current Assets	977.88	570.43
Unsecured Loans	119.69	71.96	Loans & Advances	51.46	13.40
Current Liabilities & Provisions	387.46	180.58	Misc. Expenditure	30.90	35.54
TOTAL	1419.35	978.70		1419.35	978.70
			Contingent Liabilities	865.70	155.95

i) The Company can raise deposits under the directions of Reserve Bank of India upto Rs. 4077 lakhs. The aggregate of deposits held on 30.9.1987 Rs. 199.69 lakhs.
Specified borrowing (Bank Loan) as on 30.9.1987 Rs. 513.58 lakhs including interest accrued and due.
j) There were no overdue deposits other than unclaimed deposits as on the date of approval of the advertisement
k) The Company hereby declares that:
i) It has complied with the applicable provisions of the directions.
ii) The compliance with the Directions does not imply that repayment of deposits is guaranteed by the Reserve Bank of India.
iii) The deposits accepted by the Company are unsecured and ranking pari passu with other unsecured liabilities

The Text of this advertisement was approved by the Board of Directors of the Company at their meeting held on 6-1-1988. A copy signed by the majority of the Directors has been delivered to the Regional Office, Department of Non-Banking Companies, Reserve Bank of India, Bombay. This advertisement is issued in the name and on the authority of the Board of Directors of the Company.

BY ORDER OF THE BOARD
for MID-WEST LEASING LIMITED
DR. [illegible]
Vice-Chairman & Managing Director

Place: Hyderabad
Date: 6-1-1988

GAME/MWL/53/88

అబద్ధాల పోటీ




* మొదటి బహుమతి *

"రాష్ట్ర సమస్యలపై ఢిల్లీలో ప్రధానమంత్రితో చర్చించాను"

— పి.సి.సి.(ఐ) అధ్యక్షుడు శ్రీ ఎన్.జనార్ధనరెడ్డి (ఈనాడు 16.12.88)

ఆర్.శ్రీధర్, గుడివాడ





* రెండవ బహుమతి *

"అర్థం పర్థం లేని చిత్రనిర్మాణ వ్యయాన్ని నేనెప్పుడూ సమర్థించను"

— చిరంజీవి (సితార, డిసెంబర్ 15–21)

* గొల్లపూడి శ్యామల, హైదరాబాద్

* శ్రీపాద నాగరాజు, ప్రియ అగ్రహారం

* యర్రా నూకేశ్వరరావు, అనకాపల్లి

* కె.వి.మధుసూదనరావు, కాకినాడ





* మూడవ బహుమతి *

"ప్రజలకూ పోలీసులకు మధ్య మైత్రీ భావాన్ని పెంపొందింప చేస్తాం"

— శ్రీ కోడెల శివప్రసాద్, హోంశాఖమంత్రి (16.12.88)

* సోమయాజుల సోదరులు, హైదరాబాద్.



ఇతర ఉత్తమ అబద్ధాలు

"మా పిల్లల ట్యూషన్ ఖర్చు భరించ లేకుండా వున్నాం"

— శ్రీ రాజీవ్ గాంధీ (16.12.88 'స్వాతి' వారపత్రిక)

* ఎస్.సాయిప్రసాద్, హైదరాబాద్.
* కె.సన్నీ, అనకాపల్లి.

"దేశాన్ని ప్రగతిపథంలో నడిపించేది ఒక్క కాంగ్రెస్ మాత్రమే"

రక్షణమంత్రి శ్రీ కె.సి.పంత్ (ఉదయం 16.12.1988)

* మరడాని శ్యామల, ఏలూరు.

"ఆస్కార్ అవార్డ్ వచ్చినా పొంగిపోను"

— జయసుధ (జ్యోతిచిత్ర, డిసెంబర్ 16)

బి.లక్ష్మి, కొత్తగూడెం

"నిజమైన గాంధీ మన ముఖ్యమంత్రి శ్రీ రామారావే"

అల్లాడి రాజ్‌కుమార్ (మంత్రి), ఈనాడు 5.12.88

* బి.మధుసూదనరావు, సత్తుపల్లి
* యు.ఎల్.ఎన్. శర్మ, భీమవరం

* గెద్దం రమేష్‌బాబు, పత్తిపాడు.
* బొమ్మ గంగాధరరావు, వేగాయమ్మపేట.
* ఐ.ఆహ్లాదరావు, నల్లగొండ
* శ్రీమతి యు.వి.ఎస్. భాస్కరం, రాజమండ్రి.

"నేను అమాయకుడిని పేద ప్రజలఅభ్యున్నతి గురించే ఆలోచిస్తుంటాను"

— ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.ఆర్ (ఆంధ్రప్రభ 13.12.88)

* బి.వి.రవిశంకర్, శ్రీకాకుళం
* జి.రమేష్, ఏలూరు –2
* తోకల నారాయణ రావు, మచిలీపట్నం
* దొడ్డా శ్యామసుందరరావు, ఒంగోలు
* ఎం.ఎస్.నాయుడు, మచిలీపట్నం
* పబ్బా రమణ, దూది వెంకటాపురం.

"(నక్సలైట్ల ఆచూకీయత్నంలో) అమాయకులను వేధించడం లేదు"

శ్రీ కోడెల శివప్రసాదరావు, హోంశాఖమంత్రి (ఈనాడు 5.12.88)

* యు.ప్రకాశరావు, భీమవరం
* పలపాక ప్రకాశ్, విజయవాడ.

* పాఠకులకు ఓ చిన్న రహస్యం: అబద్ధాలు ఆడేది ఒక్క రాజకీయ నాయకులు మాత్రమే కాదు... గమనించగలరు.



ఆయుష్షే, పీకటి పీకటి గున్నావే ఆ యిల్లు. బుడ్డి దీపం ఉన్నాది సూడూ దాని పక్క యిల్లు అని సుద్దు ను చెప్పి, పేల్తే పూసి 'తెలిసిందా?' అని అడిగి కొండడు తెలిసిందని చెప్పేంతర్వాత తన దారిని వెళ్లి పోయాడు ఆ పెద్దమనిషి. కొండడుతో పాటు బస్సు దిగాడు. పూరును వాని తెలీదు అని వెరుప్పుంటుంటే ఈ పూరి మనిషే కంపడం, దాంతో ఆ చెప్పు విడిపోయింది కొండడికి. ఆ మనిషిమీద గౌరవం కలిగింది.

గొడుగు ఉన్నా తడిసి పోతున్నాడు. గాలికి గొడుగు చేతిలో పూగిపోతున్నది.

కొండడు ఆ చెప్పిన ఇంటి ముందు కొచ్చి ఆగా డు. ఇంట్లో మనుషులెవ్వరూ కనిపించలేదు. లోపలి దీపం మసక వెలుతురు కనిపిస్తున్నది.

'సాయిత్రీ' అని పిలిచాడు బయట వీధి లోంచి.

'పోరు'అని బయట లరుగు పీకటి లోంచి ఎవరో అడగడం వినిపించింది. ఎంత పరిశీలించినా సూసినా మనిషి ఆ చీకట్లో కనిపించలేదు.

'నేను సాయిత్రి అన్నని' గన్నాడు.

వాని పేవడుకి వినిపించినట్టులేదు.

'పోరు' అని గట్టిగా మళ్లీ.

మునమ్మ సాయిత్రి అత్త అయుంటుందను కున్నాడు కొండడు.

'సాయిత్రి అన్నని'.

'గగ్గన్నవా నాయనా, మాట గురుతు పట్టలేక పోయినాను. రా నాయనా రారా సాయిత్రి పొరి గింటికెల్లింది. వస్తాది సూకో. వాన నాపటే వాన తడిసిపోయి నావా?'

గొడుగున్నాది కానీ గొడుగాగుతాదా యీ వానకి' అన్నాడు కొండడు. ఒరదకి పొడవుతానుని పట్టుకున్న చెప్పలు విడుంచాడు. గొడుగు ముడి ని మూలను పేలాడదీశాడు. చే సంచి గోడ వగ్గర పెట్టాడు.

'సూకో నాయనా! ని అమ్మ అయ్యా అంతా కమ్ముగున్నారా?'

'ఆ, ఆ కమ్ముగున్నారత్తా'

'పి పిల్లయా- పి పెళ్లామూ.'

'గగ్గన్నవి కాదత్తా, పిన్నోడిని'.

'పిన్నోడువా జగ్గన్నవనుకున్నానాయినా. మీ అన్నా, వొదినా, పిల్లయా కమ్ముగున్నారా నాయనా?'

'అంతా కమ్ముగున్నారత్తా'

కొండడు వెళ్లడికోసం వెతుకుతున్నాడు. చీక టి. ఎవరూ వీధుల్లో కనిపించడంలేదు. ఇళ్లల్లో ఎప్పటిలాగా మసక దీపం వెలుతురు. యిరుకు యిరుకుగా ఉన్న దాలాడం యిళ్లు.

'దేశం ఎంపి వెన్నటొచ్చినావు నాయనా?

ఈ కథకు వందన్న ఖర్చైనవన్నా

అని కొండడు పిలిస్తే 'పిన్నన్నా' అని ఎంబడే పోయింది. 'మా పిన్నొచ్చి వాడత్తా' అని చెప్పి లోపలికెళ్లి ముంతతో నీళ్లు పట్టుకొచ్చింది. 'కాళ్లు కడుక్కోరా' అని ముంత అందించి 'మా పిన్నన్నత్తా దేశం ఎంపొచ్చినాడు' అని అత్తకి మరోసారి చెప్పింది.

సాయిత్రి వొళ్లంతా తడిసిపోయింది. ఆ యిం ట్లో ఒకూరం పొయ్యి ఉంది, ఆ పొయ్యికి దగ్గర లోనే పెరటి ద్వారం. ఆ వెనక అమ్మ చీకటి. సాయి త్రి ఆ ద్వారం దగ్గర మంచిని పీర పెంచుకుని వచ్చి గోడకి ఆనుకుని పీరటిని మార్చుకుంది.

కొండడు కాళ్లు కడుక్కొని లోపలికొచ్చా డు. తూరుపు గోడకాడ పాప కనిపిస్తే వెళ్లి పాప దగ్గ ర కూసున్నాడు.

'ఏ పూరుడు లొంగొని ఎంతసేపయింది. వేస్తారా?'అని 'ఒక సుత్తినా కట్టినావు కాదు వచ్చేదా?' అని తన తువ్వాలు కప్పుకోయాడు. తడిసిందని ఆ పక్కనే పడున్న గుడ్డకప్పాడు పాప మీద కొండడు.

సాయిత్రి అమ్మా అయ్యా సంగతుండిగిన తర్వాత 'పెద్దన్న ఎలాగున్నాడా ఆ మద్దిన పోలీ సోళ్లు కొట్టినారట' అంది.

'బాగున్నాది. అప్పుడప్పుడు ముక్కు ఎంపి నెత్తురు పడుతున్నాది. గుండిమీద కోడిగుడ్లు పట్టేసినారు. యీకుంతా నొప్పులు. ఇంకా తగ్గలేదు'.

సాయిత్రి పొయ్యి వెలిగించింది. మంట అంటు కోలేదు. ఇంటి నిండా పొగ. కళ్లు మండుతున్నా యి. కొండడు పొగ భరించలేక బయటికొచ్చాడు. బీడీ అయిపోయింది. పారేశాడు.

అడుగుల వప్పుడు, బీడీ పొగవాసన మునలి మ్మకి తెలిసింది.

'నాయినా పీకాడ సుట్ట ఉంటెయ్యి'. ఆ వరికి. సుట్ట అట్టి పొగ పెట్టుకోవాలనిపించింది మునలి మ్మకి.

'సుట్ట లేదత్తా, పూర్లో దొరుకుతాయా? కొని తెస్తా' అన్నాడు.

పొయ్యి వెలిగింది. లోపల పొగ తగ్గింది.

'చెల్లీ పొయ్యి ఎత్తిరించినావు కదా! నాకు ముందు చాపేసు కావాల ఒకపక్క పెట్టు' అన్నాడు.

సాయిత్రి వెరుప్పుంటున్నది. ఏ పాడుం

శ్రీపతి కథ

కొండడు సంచి చెంగు పిండుకున్నాడు. చే సంచిలోని తువ్వాలు తీసి వొళ్లు తుడుచుకున్నా డు. జేబులో బీడీకట్ట, అగ్గిపెట్టె తీసి బీడీ వెలి గించాడు. పొటనిండా పొగపీల్చి వొదిలాడు.

'నా రోజాయిందత్తా. ఫలహారం నాకో చ్చినా' అన్నాడు.

వానలో తడుస్తూ సాయిత్రి నీళ్ల కడవతో వచ్చింది. గడపలో చీకటిలో బీడీ తాగుతున్న మనిషి కనిపిస్తే పోల్చుకోలేక పోయింది. 'సాయిత్రీ'



లేదు. పాలులేవు. బెల్లముయితే కొంచెం ఉంది. మేస్త్రి గారింటికి వెళ్తే దొరుకుతాయి. కానీ వాన. ఈ చీర కూడా తడిసిపోతే యింక మార్చుకోవడానికి ఏం లేదు. పగలంతా కూలికెళ్లి పొలంలో తడిసింది. ఇంటికొచ్చి వంట చేయబోతే నీళ్లు లేవు. పక్కింటికి వెళ్లి నీళ్లు తెచ్చి మళ్లీ తడిసింది.

'చాపత్తి ఉన్నదా' అడిగాడు కొండడు.

సాయిత్రికి అర్థం కాలేదు. కొండడు అస్సాం వెళ్లిపోయాడు రెండేళ్ల కిందట. అక్కడికెళ్లిన తర్వాత వాడి మాట మారిపోయింది. సాయిత్రి మారు పలక్క పోయేసరికి తెలిసి కొండడు 'టీ పొడుం ఉన్నదా' అన్నాడు.

సాయిత్రి పొయ్యి రాజుకోవడానికి చేటలో గాలి విసురుతున్నది. కొండడు తన చేతి సంచి పట్టుకొని వచ్చి పొయ్యి దగ్గర కూర్చున్నాడు. 'నేను నేను చూస్తాను' అని చేట చెల్లెలి చేతిలోంచి తీసుకున్నాడు.

మంట రాజుకుంది.

'ఈ పెన్సుంద చూకో' అని చెప్పి గ్లాసెక్కు అందించింది సాయిత్రి.

'సిన్నా చూకో' అని చెల్లెల్ని కూచో బెట్టాడు కొండడు. సంచిలోంచి బిస్కెట్ పొట్లాం, మిఠాయి పొట్లమూ, తేయాకు మూట ఒక్కొక్కటి తీసి బయట పెడుతున్నాడు. సాయిత్రి టీ కోసం నీళ్లు పొయ్యిమీద ఓ పక్క పెట్టింది. అన్నం కోసం ఎసరు ఇంకొక పక్క పెట్టింది. మాడునే అప్పే చేస్తున్నది.

కొండడు తేయాకు మూటు విప్పాడు. పెద్ద పెద్ద ఆకులు, నల్లగా 'ఇది సానా మంచాకు, దొరలు తాగుతారు' అని తను అస్సాం నించి చెల్లెలు కోసం తెచ్చిన తేయాకుని చూపాడు. అంత మంచాకు సాయిత్రి చూడలేదు. అంత ఏమ్మక.

సాయిత్రి ఆకు వాసన చూసింది. 'కమ్మగున్నాది' అంది.

'చీని ఉన్నదా?'

'పంతులమ్మగారి కెళ్లి తెస్తాను'

'పోనీ బెల్లమున్నదా?'

బెల్లమున్నాదని తెలిసి ఇంకేం వొద్దనాడు. మరొక బీడీ తీసి కట్టెపుల్లతో వెలిగించుకున్నాడు.

'బావ ఎప్పుడన్నా వొస్తున్నాడా?' చెల్లెలు ముఖం లోకి చూసి అడిగాడు.

> ఊరిలోన రాక్షసులెప్పుడు
> ఛస్తారో,
> ఆళ్ళకి కాలం ఎపుడు
> నిండుతాదో,
> ఆళ్ళ తలలెపుడు
> తెగుతాయో,
> వాళ్ళ కుదురు ఎపుడు
> నూర్తాదో,
> ఆళ్ళ తమ్ముళ్ళను ఎపుడు..

సాయిత్రి మొగుడు పిరేకు నక్సలైట్లలో కలిసిపోయాడు. సంవత్సరం పైబడింది వెళ్లిపోయి. మరి ప్రజలేమో వచ్చిపోతున్నాడు మేం చూశాం అంటే, మేం చూశాం అనుకుంటున్నారు. అడిగితే నిజమెంతో అబద్ధమెంతో సాయిత్రి చెబుతుందని అడిగాడు.

'రాలేదు'

'కూతురు పుట్టిన తర్వాత కూడా!'

'ఊహూ!'

'మరి దొరికిన నక్సలైట్లనల్లా పోలీసోళ్లు కాల్చేస్తున్నారట కదా?'

'ఆ'

'బావ బతికే ఉన్నాడా సాయిత్రి'

'బతికున్నాడు' అని చెప్పింది.

బీడీ పొగ వాసనకి మొగుడు గుర్తొచ్చాడు సాయిత్రికి.

పొయ్యి మండుతున్నది. ఆ మంటలా ఎర్ర రంగుపడి వాళ్లిద్దరి ముఖాలు మెరుస్తున్నాయి. ఓ పక్క వానగాలి చల్లగా. పొయ్యి దగ్గర మంట వెచ్చదనం మరొక పక్క. చూరునించి జారుతున్న వాన నీళ్ల చప్పుడు. పెరటినించి వరదనీరు పారుతున్న గలగల. పొయ్యి మీద సంసం నీళ్లు కాగుతున్నాయి. టీ వాసన బెల్లం తీసి మరుగుతున్న టీ నీళ్లలో వేసింది సాయిత్రి. ఆ టీ వాసనకి మళ్లీ మొగుడు మతి కొచ్చాడు. తెల్లారక ముందే డికాషన్ చేయించి తాగి పనిలోకి వెళ్లిపోయాడు.

కొండడు డికాషన్ వడబోశాడు, నల్లగా బెల్లం వాసనతో టీ. అత్తకిచ్చి వస్తానని ఒక గ్లాసుతో తీసుకెళ్లింది సాయిత్రి. బీడీ పెరట్లో పారేసి మిగిలిన టీ తనకీ చెల్లెలికీ గ్లాసుల్లో పట్టాడు.

చెల్లెలు చాలా పెద్దమనిషి అయిపోయినట్లు అనిపించింది కొండడికి. సాయిత్రికి పెళ్లయ్యాక పూర్వం అస్సాం వెళ్లిపోయాడు. మళ్ళీ ఇప్పుడే రావడం. ఈ రెండేళ్లలో సాయిత్రి తల్లి అయింది. ఒక యింటికి పెద్ద మనిషి అయింది. ముఖంలో ముద్దుతనం ఇప్పుడేం లేదు. తేలు తేరింది.

టీ చప్పరిస్తూ చెల్లెల్ని చూస్తున్నాడు. వానకి జుట్టు తడిసిపోయి చెరిగిపోయింది. చీర తడిసిపోయింది. నుదుటిమీద చిన్నప్పుడు తగిలిన దెబ్బల మచ్చలున్నాయి.

అలా చెల్లెల్ని చూస్తుంటే దుఃఖమొచ్చింది.

వేరే చట్టిలో నీళ్లుపోసి పొయ్యి ఖాళీ అయిన పక్క పెట్టింది. బియ్యం కడిగి రెండోపక్క కాగిన ఎసరులో పోసింది. ఎంతపందు తెచ్చి వాన పెట్టింది. తరువాత సత్తుగ్లాసు నోటి దగ్గ పెట్టుకుని 'పిన్నానా, అన్నం ఎప్పుడమకుంటున్నావా' అని టీ ఒక్క గుక్క మింగింది.

'నీ ఎప్పుడొచ్చినాను వినికని? అయ్యో నీకు తీసుకొమ్మని తోల్నాడు.'


'ఎప్పుడుంగ్గాం'

'బుదారం రాతిరి' కొండడు టీ చప్పరిస్తూ మింగుతున్నాడు

'బుదోరమా' అని ఆశ్చర్యపోయింది సాయిత్రి.


పెళ్ళికి ఇంకా వాయిగుదినాలే మధ్యన ఉంటే ఇంటిదగ్గర అత్తదానికి కన్ను కనిపించదు. మొగుడు వెళ్లిపోయిన తరువాత రెండుసార్లు మాత్రమే

ఒకసారి వీరిలా అన్నారు



స్త్రీ ప్రేమను గురించి రకరకాల సిద్ధాంతాలు ఈ నాడు మనం వింటున్నాం. అవన్నీ పాశ్చాత్య దేశాల నుంచి దిగుమతి అయిన అభిప్రాయాలు, మన హైందవసంప్రదాయంలో స్పష్టమైన నిర్వచనం దీనికిచ్చారు. దాని ఔత్కృష్ట్యాన్ని గమనించడానికి చిత్త సంస్కారం కొంత అవసరం. స్త్రీ ఎవరో ఉంటేతప్ప స్త్రీప్రేమ అసంభవమని ఆధునికుల అభిప్రాయం. నా ప్రేయసికి ఈ లోకం వాసయోగ్యం కాదు. ఈ కామలోభాలతో కలిసిఉన్న వాస్తవిక స్త్రీని నేను ప్రేమించలేను వాంఛించలేను. నా ప్రేయసి ఈ లోకంలోని ఉదాత్తమైన స్త్రీత్వానికి ప్రమాణం.

—పాలగుమ్మి పద్మరాజు




వైద్యుడు నాఛీ, నల్లమందు వాడొమ్మ వైద్యుడు వాడాడు కదాని వైద్యం తెలియని వాడు వాడితే మరణిస్తాడు. అంచేత ద్రష్ట అయిన వాడే దాన్ని గ్రహించ గలుగుతాడు. నేటి యువ కవులందరికీ బహుపరాక్

శ్రీరంగం నారాయణబాబు

వర్తమాన సాహిత్యచరిత్ర రచించడం కష్టమైనపనే. రాగద్వేషాలకు అతీతంగా సాహిత్య చరిత్రను రికార్డ్ చేయడం బాధ్యతతో కూడినపని. సౌకర్యాలెన్ని పెరిగినా, ఏ గ్రంథాలయంలోను పరిశోధకులకు కావలసిన పుస్తకాలు దొరకటంలేదు. ఈ శతాబ్దిలో అచ్చయిన పుస్తకాలు, ప్రసిద్ధ సభలలో ప్రముఖులు చేసిన సాహిత్య ప్రసంగాలు, కరపత్రాలు, డాక్యుమెంట్స్, కొద్దికాలం తర్వాత ప్రయత్నించినా దొరకడం లేదు.

కడియాల-రామ్‌మోహన్ రాయ్



చ్చింది. తండ్రి జబ్బుపడ్డాడని తెలిసినప్పుడొకసారి వచ్చిన శేషాద్రి ఇప్పుడు వెండేసరి.

అయితే పెద్దన్నా మళ్లా దేశం విడిపోవా పెళ్ళయిన తరువాత ఇక్కడే వుండి పోతావా!' అడిగింది సాయిత్రి. టీ తాగుతున్నది.

'ఇక్కడుండి ఏమిటి తింటాను. అక్కడికే వెళిపోతాను. ఎప్పుడో ఏడాదికో రెండేళ్లకో వచ్చి వెళ్తాను.

'సాయిని తీసికెళ్ళి పోతావా సీతో?' 'పెళ్ళయిన్తరాత అదిక్కడ వనికి మళ్ళా వెళ్లిరావా అంటే పొందబాపోయుంటుతాయి కేస్తుకే.'

సాయి సంబంధం కొండడుకి ఇష్టముండని అనుకోలేదు. సాయి తండ్రికి గొర్రెల మంద ఒకటి ఉంది. నాయుడు గేదెలున్నాయి. వాడికి అప్పుల్లేవు. వాడి కొడుకులెవ్వరూ చంచాల్లు కారు. ఒకడు గేదెలు చూసుకుంటాడు. ఒకడు పొలం పనులు అవీ చూసుకుంటాడు. సాయి తండ్రి గొర్రెల మంద చూసుకుంటాడు.

సాయిత్రి తండ్రికి ఒక చిన్న ఇల్లు రెండు మేకలు తప్ప ఆస్తిలేదు. రెండేళ్ళ కిందటివరకా జగన్నపేట ఒక రైతు దగ్గర పాలేరుతనం చేసాడు. సాయిత్రి తండ్రి ఇప్పటికి పాలేరోడే ఉద్యోగ కొట్టాడని కొట్టికొట్టి చంపేస్తాడని భయం వదే కొండడు అప్పుడు వెళ్ళిపోయాడు. అంత లేదా వుండి కూడా ఈ సంబంధం కుదిరిందంటే దానికి కారణం కొండడికి ఉద్యోగం ఉండడమే. ప్రభుత్వం కోసే మిషన్‌లో పనిచేస్తున్నాడు. నెలకి వందో పాతికో ఇంటికి పంపిస్తున్నాడు. పైగా సాయికి వచ్చిన రెండు మూడు సంబంధాలు కూడా రెండోపెళ్ళి సంబంధాలు వచ్చాయి. వాటికంటే కొండని సంబంధం చాలా మేలు. ఇప్పుడు ఆ మాటే సాయిని ఇష్టపడానికి ఒప్పుకున్నారు.

'సాయి కావా పెంకేదిలా ఎప్పున్నా. అప్పుడు ఒదిన పిళ్ళాడిందని కబురుతెలిస్తే వెళ్ళాను. ఇంకా ఈ సమ్మందరం ఉన్నలేదు. ఏమంది నాన్నా, పెద్దరెడ్లు పెద్దతమ్ముడు యిసాకపట్నంలో చదువుతున్నాడట. ఆడొకసారి పెరుమాళ్ల కాడ ఎదురయి పెయ్యి పట్టేనాడు అని సాయిబుర్రల్లు వెళ్లెలు చెబుతుంటే కొండడుకి చాలా ఇష్టంగా వుంది. ఆ వూర్లో పెద్దరైతులు రాబందుల్లాంటి వాళ్ళు. ఆ సంగతి కొండడుకి బాగా తెలుసు. వాళ్ళచేతుల్నించి ఆడవాళ్ళు తప్పించుకోవడం అంటే అది సాహసమే. పద్మనాభంకి పెళ్ళయిన వారం దినాంకే వాడిపెళ్ళాం మాతిలోపడి చచ్చిపోయింది అప్పుడు అంతా కరణం పేరు చెప్పుకున్నారు.

పోయిముందు కూచుని సాయిత్రి పోయిలో తొక్కపిడకలు పెడుతున్నది. అన్నం పోయిమీద వుడుకుతున్నది. ఓపక్క వుయ్యి మరుగుతున్నది.

కొండడు టీ తాగి మళ్ళీ బీడీ వెలిగించాడు. వరిపోయి పోయిపేడికి చిరుచెమట పట్టింది మనిషి. గొళ్ళా తీశాడు. వెంకట్రావులోపా వాళ్ళు వానా

గట్టిపడింది. సమాయి నల్లబడ్డాయి. చిన్నజుట్టులో కాప్ అందంగా వుంది.

అమధ్య సాయిత్రితో ఎవరో అన్నారు. 'నీ మొగుణ్ణి ఫలానా వూర్లో చూశాను. ముందువాగా వున్నాడనుకున్నావా మనిషి గట్టిపడ్డాడు. దాని మూ వడుస్తుంది. అప్పుడి మాటనప్పుడు ఆ మాటలు గుర్తొచ్చాయి. మొగుణ్ణి చూడాలని ఎప్పుడూ అనుకుంటుంది. మేస్త్రిగారితో చెపుతుంది. అక్కడ పెళ్ళాన్ని తెలిస్తే చెప్పండి మేస్త్రిగా అని. మరి మేస్త్రి మరు వాళ్ళు కలిసారో లేదో. మేస్త్రి చెప్పాడో లేదో ఏమీ తెలీదు.

వాన తగ్గలేదు. గొడుగు వేసుకుని మేస్త్రి గారి భార్య వచ్చింది. 'సాయిత్రీ నీ కూతురు నిద్ర పోతున్నదా' అని అన్నగా ఆ పాప దగ్గరికే పోయి ఎత్తుకొచ్చింది. పాపతో 'మీ అమ్మొచ్చిందే లే' అని కొత్త మనిషి పోయి దగ్గర కూచుని ఉండటం చూసి ఆగిపోయింది.

'మా పెద్దన్న' అంది సాయిత్రి

కొండడు లేచి బయటికొచ్చాడు. మునలమ్మ మట్ట సంగతి గుర్తొచ్చింది. వెళ్ళి తేవాలంటే ఎక్కడ దొరుకుతాయో ఏమీ తెలీదు. వాన ఆగకుండా కురుస్తున్నది. ఎరిగిన మనిషి ఎవరూ లేరు.

మేస్త్రిగారి భార్య పాపకి రొమ్ము కుడిపిందీ. తల్లిపాలు పాపకి చాలవు. మేస్త్రిగారి భార్య ఎక్కువ రోజులు ఇచ్చిపోతుంది. ఉదయం ఓసారి మధ్యాహ్నం ఓసారి ఆ పాలే లేకపోతే పాప బతుకు కష్టమయ్యేది. మేస్త్రికూడా వారానికి పదికి ఓసారి వచ్చిచూసి పోతాడు. ఇంట్లోకష్టంగావుంటే సాయం చేస్తాడు. ఊళ్ళో పెద్దమనుషులకి ఇది కంటకింపుగానే ఉంది. కాని ఏంచేయలేదు. ఏంచేస్తే నక్సలైట్లు వచ్చి తంతాయకోసి వేలాడగట్టాలో అని భయం. పైగా ఆ మేస్త్రికి ఆ తాలూకా ఎమ్మెల్యే తో బంధుత్వం ఉన్నది. ఈ సందర్భంగా ఒకసారి ఆ మేస్త్రిని పోలీసులచేత అరెస్టు చేయించారు. భూస్వాములు. ఎమ్మెల్యే మరికొందరు పెద్దలు కలిసి మరుసటిరోజువారి ఇంటరాగేషన్ వదిలేసారు. మరొక సందర్భంలో మళ్ళీ మేస్త్రిని పట్టించాలని ఆ వూళ్ళో కొందరు భూస్వాములు పోలీసులకి పెద్ద మొత్తంలో లంచమిచ్చి ప్రయత్నించారు. అంతలో పోలీసులకే భూస్వాములకే చెడిపింది. భూస్వామి కోడలిని పోలీసులు మానభంగం చేసారని అందరూ చెప్పుకున్నారు. వెంటనే సూపరింటెండెంటు రూపాయులవరకు ఖర్చుపెట్టి క్యాంప్ తీసేయించాడు ఆ వూరు మునసబు.

మేస్త్రి భార్యకి మొదటి కాన్పు నాయుడు మాసాల కొడుకు. ఆమె చూస్తే పెద్ద వయస్సు మనిషిలాగా కనిపిస్తుంది. కనీసం 30 ఏళ్ళయినా ఉండొచ్చు. చాయనచాయ, మనిషి సన్నగా, పొడుగ్గా పెద్దకళ్ళు, జుత్తు జడేసి ముడి చుట్టుకుంది. ఫట్నం మనిషిలా ఏరకట్టు.

'మా పెద్దన్నకి పెళ్ళి మేస్త్రమ్మా' అంది

'ఎప్పుడు? ఏసెక్తున్నావ్'

కొండడు కరిగించుకుని దాన్ని తీసికెళ్లావేతే నీ వొచ్చినానండి' అన్నాడు. అన్నం ఉడికేంది గంజి వార్చటానికి వెళ్ళింది సాయిత్రి.

బీడీ పొగ వాసనకి ముసలమ్మకి మట్ట గుర్తొకొచ్చింది.

నాయినా నీ పేరేమిటన్నావ్ ముసలమ్మ అడిగింది.

'కొండడు'

'కొండడా' నోరంత పేదుపేదు గున్నాది నాయినా, మట్ట అడిగినానని ఏమనుకోకు. మిల్లు దై వేరు అప్పుడప్పుడొచ్చి మట్టలిస్తాడు. ఈ మద్దిన రాలేదు' అని చెప్తున్నది.

మట్ట కావాలి అని అడిగినట్టు ఉన్నాయి ఆ మాటలో. కొని తెస్తానని చెప్పాడు. ఆ మాట గుర్తు చేస్తున్నట్టుంది ముసలమ్మ.

'అత్తా ఈ వూళ్ళో ఎక్కడ మట్టలు దొరుకు తాయో తెలుసునా' అడిగాడు. గొడుగేసుకుని వెళ్ళి తీసుకురావొచ్చని.

'ఎదురువాసలో నాలుగిళ్ళు దాటితే ఆ పెంకుటింట్లో దొరుకుతాయి నాయినా అని చెప్పింది

గొడుగు తీసి వీధిలోకి వెళ్ళాడు కొండడు. దగ్గరే పెంకుటిల్లు.

కొండడు వీధిలో ముందుకు వెళ్తుండగా తాటి గొడుగు తలమీద పెట్టుకున్న ఓ కుర్రాడు పరు గు నడకతో వచ్చాడు. తాటిగొడుగు గోడకానించి పెట్టి లోపల కెళ్ళాడు. మేస్త్రరు భార్య ఇంకా పాపకి పాలుపెట్టున్నది. సాయిత్రి పాయిదగ్గర కూచుంటే మీ ఇంటికెవరేనా వొచ్చినారా సాయిత్రక్కొ అన్నాడు చిన్నగొంతుతో అడిగాడు.

వాడు వూరికు తూర్పుగా ఉన్న రైస్‌మిల్లు లో కూలీ. ఆ మిల్లుపక్కనించి రోడ్డుకు పోయే దారి. రోడ్డుకు అరమైలు దూరం. రోడ్డు మీద ఒక మైలు దూరంలో పోలీస్ క్యాంపు. మిల్లు దగ్గర ఆ సంగతి డ్రైవర్ చెప్తే వచ్చాడు. సాయిత్రి ఇంటికి నక్సలైట్ వచ్చాడని. అది తెలిసి పోలీసుల్ని పిలుచుకు రావటానికి ముగ్గుర్ని పంపారు. పెద్ద మనుషులు. వాడు మిల్లు

దగ్గర్నించి దొంగతనంగా పట్టుదారిని వచ్చాడు. మళ్ళీ తొందరగా వెళ్ళిపోవాలి. మిల్లుకి తీరిక లేదు. వెంటినాలుగా పని రాత్రి పగలూ ఉంటున్నది. డ్రైవర్ చెప్తేనే వచ్చాడుగాని తొందరగా వెళ్లిపోవాలనే మళ్ళీ తిట్టాడు.

'ఎవరూ మా చిన్నన్న తమ్ముడూ, అన్నంలో ఉన్నాడన్నాను సూడూ అదు. గడపలోన వెండకు తున్నాడు సూడూ అదు. అడికి వెళ్ళి, తీసుకెం దానికి కొచ్చినాడు అయ్యోరొస్తే.

వకాసే నున్నగా గుండ్రంగా నల్లగా గుండు రాయిలా ఉన్నాడు.

తల గుండు కొట్టించాడు. భుజానికి లాము తగిలించాడు. చిన్న కాకినెక్కరు తగిలించి వొంటిమీద వేరే గుడ్డలేదు.

'అది కాదు సాయిత్రక్కా, పోలీసుల్ని పిలిచి రావడానికి ఎళ్లారు. మీ యింటికొచ్చారా ఎవరేనా'

వాడికి గడపలో ఎవరూ కనిపించలేదు. మరేమో గడపలో పిన్నన్న ఉన్నాడంటుంది సాయిత్రి. తన దగ్గర దాచుతున్నదేమోనని మళ్ళీ చెప్పాడు

'ఏటం తమ్ముడూ. మా పిన్నన్న దేశం ఎంచి వొచ్చినాడు పెళ్ళికి'

'మరేం బయంలేదా'

సాయిత్రి మాట్లాడలేకపోయింది,

'మరెక్కడన్నా వున్నారా'

సాయిత్రి ఏం చెప్పలేక పోయింది. కాలుతున్న ఉప్పుడేప మాడిపోతున్న వాసనకి ఎప్పట్లోంచి పేపని తీసింది.

'పోలీసులయితే ఎటివొస్తారు. నే వెలిపోతా' మేస్త్రరుగారిని కలిసి ఎల్లిపోతాను' అని ఇంట్లో మనుషులెవర్నీ చూడకుండా తాటిగొడుగు అం దుకొని వానలోకి వెళ్ళిపోయాడు.

సాయిత్రి మేస్త్రరమ్మకి చెప్పింది ఇంకా పాలు పూర్తి కాలేదు. పిల్ల యింకా చీకుతూనే వుంది. పిల్లని సాయిత్రికిచ్చి మేస్త్రరమ్మ వెళ్ళిపోయింది.

కొండడు వచ్చి ముసలమ్మకి మట్ట ఇచ్చాడు. అగ్గిపెట్టె తీసి ముసలమ్మ మట్ట ముట్టించాడు. ముసలమ్మ మట్టపొగ నోటి నిండా పీల్చి పొగతో పీల్చి 'కమ్మగా సుకంగా బతుకు నాయినా' అని దీవించింది. ఆ అగ్గిపుల్ల వెలుతురులో ముసలమ్మ ముడతల ముఖం కనిపించింది.

సాయిత్రి బయటికొచ్చి చూసింది. కొండడు ముసలమ్మకి మట్టలు యిస్తున్నాడు.

'రాతిరికి ఒక మట్టయితే సరిపోతాది నాయినా. ఒకటైతే సరి. ఇవి నాకు వారం పది రోజులొస్తాయి.

అత్త చెప్తున్న మాటలు విన్నది.

అన్నతో ఆ సంగతి చెప్పాలో మానాలో తెలీ లేదు. ఎవరికి సాయిత్రి తనలో దాచుకోలేక పోయింది చెప్పింది. సాయిత్రికి ఒక్కసారి చాలా ఆలోచనలు ముసురుకొచ్చాయి. నిజంగానే మొగుడు వచ్చి ఎక్కడన్నా ఎవరింట్లోనన్నా ఉన్నాడేమో. రమ్మని చాలా సార్లు కబురు చేయమని మేస్త్రరుతో చెప్పింది. చూసి పోవాలని వచ్చాడేమో. లేక ఇంకెవర్నన్నా పంపించాడో ఇంకెవరన్నా వచ్చారో, మేస్త్రరుగారి దగ్గరి కెళ్ళి చెప్తే ఏం చేయాలో తెలుస్తుంది. వెళ్లాలంటే ఈ లోపలే వస్తారేమో.

ఆ సమయాన సాయిత్రికి పిన్నన్న కూడా నక్సలైట్‌లాగా కన్పించాడు. వాడినే నక్సలైట్ అని తీసుకుపోతేనో. అట్లా ఎందర్నో తీసుకెళ్లారు. పెద్దన్నని తీసుకెళ్ళి కొట్టారు. ఇప్పుడు ఏడిని మాత్రం ఏడుస్తారని ఏముంది. తండ్రి మీద కోప మొచ్చింది సాయిత్రికి. ఎవర్తోనో కబురు చేస్తే సరి పోక పోయేదా, వాడినే ఎందుకు పంపించాలి.

పాపని కొండడు చేతికిచ్చి సాయిత్రి వానలో

(Dear Young Readers!




సరదాగా సినిమా కథ రాయండి

ముఖపత్రం చూశారు గదా!
డాక్టర్ దాసరి, మరో ఏడుగురు హీరోలు,
మొట్టమొదటి సారిగా దాసరి దర్శకత్వంలో
వస్తున్న సుప్రీమ్ చిరంజీవి, మొత్తం ఎనిమిది
మంది హీరోలు ఒకేసారి దర్శకరత్న, డాక్టర్
దాసరి సినిమాలో వివిధ పాత్రల్లో నటిస్తే, ఆ సిని
మాకు కథ ఎలాగుండాలి! ఆ సినిమాకు మీరే
కథా రచయిత అయితే ఎలా కథ రాస్తారు.
ఆలోచించండి. మీ సినిమా కథను సంక్షిప్తంగా
రెండు పేజీలకు మించకుండా రాసి పంపండి.
వచ్చిన కథల్ని ప్రచురిస్తాం.
ప్రచురించిన ప్రతి కథకు బహుమతి: డాక్టర్
దాసరి సంతకంతో వారి ఫోటోతో పాటు,
మిగతా నటుల ఫోటోల సెట్ బహుమతి.
మీ కథలు ఈ నెల 20 లోపున మాకు అందాలి.
ముఖ 'చిత్రకథ' పోటీకి

ఎడిటర్
'జ్యోతి' (ఇంటింటి మాస పత్రిక) చిక్కడపల్లి,
హైదరాబాద్—20

మామగారు కాబోయే అల్లుడితో:
పెళ్ళయిన తర్వాత కాపురం
ఎక్కడ పెట్టాలనుకుంటున్నావ్
అల్లుడు: ఆ విషయం మీ అమ్మాయికే
వదిలేస్తాను.
మామగారు: ఎలాంటి పెళ్ళంటే ఇష్టం.
అల్లుడు: ఆ విషయం అత్తగారికే
వదిలేస్తాను.
మామగారు: పెళ్ళయిన తర్వాత
అమ్మాయినెలా పోషిస్తావ్.
అల్లుడు: ఆ విషయం మీ కొదిలేస్తాను:
అలాగే ఈ తరహాలో పాఠకుల

'జ్యోతి' ఎడిటర్ తో: మమ్మల్ని
నవ్వించాలంటే మీరేం చేస్తారు.
జ్యోతి ఎడిటర్: ఆ విషయం
జొన్నలగడ్డ రాధాకృష్ణకు వదిలేస్తాను.
[illegible] వచ్చే సంచికలో ప్రారంభం




ప్రముఖ జర్నలిస్టు రచయిత


జొన్నలగడ్డ
రాధాకృష్ణ


ప్రత్యేకంగా రాస్తున్న
'నవ్వు' రసమంజరి ప్రారంభం


[illegible]









కార్టూన్ స్పెషల్












DAYAKAR



DAYAKAR


MANTE
KRISIA



WELCOME


MBBS






ఇంతకీ డాక్టర్ గారు ఎక్కడికి వెళ్ళారమ్మా?
కడుపులో నొప్పిగా ఉంటేనూ.. చూయించుకోవటానికి ప్రక్క హాస్పిటల్ కెళ్ళారు!
హాస్పిటల్


నా దేహం బాగా శుష్కించిపోయింది! రంభ వచ్చినా ఫలితముండదు! నేనింక తపస్సు మానుకుంటా గురూ!!
ఎమ్మెస్రాజ్



చూస్తున్నారు! మందు గాని పుచ్చుకున్నారా ఏం ?..



ఆఁ..!! మా ఇంట్లో పోయిన వస్తువుల్లో ఈ వాచీ కూడా వుంది సార్...!



రేగిన జుట్టు... మాసిన గడ్డం... ఆకలి చూపులు... శుష్కించిన శరీరం... రూపు దాల్చిన దారిద్ర్యంలా వున్నావు బాబూ! ఇంకా వంట కాలేదు... అలా పైకెళ్ళు!!
సువర్ణాదేవి రచయిత్రి
కొలపల్లి



నీ కోసం ఏం చెయ్యమన్నా చేస్తాను వసంతా! చెప్పేం చెయ్యమంటావ్?
కొలపల్లి



ఇంతకీ అన్నయ్యగారు ఎప్పుడొస్తారు క్యాంపునుంచి?



'కలంస్నేహం' శీర్షికకి నా అడ్రస్ పంపకుండా వుండాల్సింది. అప్పులకోసం ఎన్ని లెటర్స్ వచ్చాయో చూడరా...!
















కార్టూనిస్టులకో ఖబర్

ప్రముఖ కార్టూనిస్టు మోహన ప్రత్యేకంగా నిర్వహిస్తున్న వెరైటీ ఫీచర్ వివరాలు వచ్చే నెల....


పట్టుచీరల ప్రపంచంలో పేరెన్నికగన్న షోరూం
గద్వాల్
కోయంబత్తూర్
సేలం
వెంకటగిరి
పోచంపల్లి
మధురైఓరియర్
కాటన్-చీరలు
ఇంకాఅన్నిరకాల
మిల్లువస్త్రాలు
బనారస్
కంచీపురం
ధర్మవరం
ఆరణి
పోచంపల్లి
మైసూర్
క్రేప్
స్వచ్ఛమైన
పట్టు-చీరలు
దర్శించండి
వెంకటరమణ బనారస్ సిల్క్ హౌస్
గద్వాల్ షాపు
3-2-100 జనరల్ బజార్, సికింద్రాబాద్-3

హీరోలకు



వంద చలనచిత్రాలకు దర్శకత్వం వహించి, మరో వంద చిత్రాలను సృష్టించడానికి ఉద్యుక్తులవుతున్న అపర 'విశ్వామిత్ర' డాక్టర్ దాసరి నారాయణరావును చూసిన వారికి సర్కస్‌లో రింగ్ మాస్టర్ గుర్తుకు రాక మానదు. సర్కస్‌లో గాండ్రు, గాండ్రుమంటూ గర్జించే సింహాలు, పులులు రింగ్ మాస్టర్ కనపడగానే తోకలు ముడిచి, చెప్పినట్టు బుద్ధిగా నడుచుకుంటాయి. తీగమీద నడవమంటే తీగ మీద నడుస్తాయి. తోక ముడిచి బల్లెక్కి కూర్చోమంటే కూర్చుంటాయి. వాటిని ఆడించడంతోనే 'రింగ్ మాస్టర్' పని పూర్తి కాదు. సర్కస్‌లో ఇతర విభాగాలనుకూడా ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పోవాలి.

అదే రీతిలో తెలుగు చలన చిత్రరంగాన్ని శాసిస్తూ వస్తున్న హీరోలను డాక్టర్ దాసరి తనకు కావలసిన రీతిలో ప్రజలకు నచ్చే రీతిలో ఆడించారు. పాడించారు. హీరో, హీరోయిన్ల సామ్రాజ్యమనుకొనే తెలుగు చిత్రసీమను ఆయన ఒక దశాబ్దం పాటు చక్రవర్తి వలె పాలించారు. హీరోలే ఆయనను 'హీరోలకు హీరో శ్రీ దాసరి' అంటూ వినమ్రతతో, అభిమానంతో, కృతజ్ఞతా భావంతో అభినందించారు.

మద్రాసులో డాక్టర్ దాసరి, శ్రీ ఎన్.టి.ఆర్ నివాసగృహాలు రోడ్డుకు అటు, ఇటూ ఎదురెదురుగా ఉంటాయి. 'మనుషులంతా ఒక్కటే' సినిమా తీయడానికి ముందు దాసరి ఇంటి ముందు ఆయనను చూడడానికి వచ్చిన అభిమానుల సందడి చూసి శ్రీ ఎన్.టి.ఆర్ ముక్కు మీద వేలేసుకొని, "ఏమిదీ?! మా గృహం ముందు కంటే, వారి ముంగిటనే అభిమానుల సందడి ఎక్కువగా ఉన్నదే!" అంటూ ఆశ్చర్యపోయారట. "మనుషులంతా ఒక్కటే" చిత్రం విడుదల అయ్యాక దాసరి

అంటే ఏమిటో శ్రీ ఎన్.టి.ఆర్‌కు బాగా అర్థమైవుంటుంది.

శ్రీ ఎన్.టి.ఆర్‌ను పేద ప్రజల బాంధవుడిగా శ్రీ దాసరి సృష్టించిన 'బొబ్బిలి పులి' ఆంధ్రదేశాన్ని ఒక ఊపు ఊపేసింది.

శ్రీ అక్కినేనితో దాసరి సృష్టించిన ప్రేమాభిషేకం చిత్రం తెలుగు చలనచరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. అగ్రస్థాయి నటులు శ్రీ కృష్ణ, శ్రీ శోభన్‌బాబు, శ్రీ కృష్ణంరాజులతో డాక్టర్ దాసరి నిర్మించిన చిత్రాలు నిర్మాతలపై కనకవర్షం కురిపించాయి. శ్రీ అక్కినేని వయస్సు పాతిక సంవత్సరాలు తగ్గించిన డాక్టర్ దాసరి, ఆయన కుమారుడు అక్కినేని నాగార్జునను 'మజ్నూ'గామార్చి, ఆ యువకుడికి ఉజ్జ్వలమైన సినీనట జీవితాన్ని ప్రసాదించారు. అది చూసిన శ్రీ రామానాయుడు తన కొడుకును తీసుకొచ్చి దాసరి కప్పగిస్తే తెల్లవారేసరికల్లా వెంకటేష్‌ను బ్రహ్మపుత్రుడుగా మార్చివేశారు. ఇప్పుడు కృష్ణ తన కుమారుడు రమేష్‌ను తీసుకొచ్చి, దాసరి చేతులలో పెట్టారు. ఈ కుర్రవాడు ఏక్షణంలో అయినా 'బ్లాక్ టైగర్' గా మారిపోయి ఆంధ్రదేశాన్ని ఉర్రూతలూగించవచ్చు.

ఇవన్నీ ఒక ఎత్తు కాగా 'లంకేశుడు' ఒక ఎత్తు. ఇది దాసరి వందవ చిత్రం. నంబర్ వన్ డైరెక్టర్, నంబర్ వన్ హీరో తొలిసారిగా కలిసి పనిచేస్తున్న తొలి చిత్రం. లక్షల సంఖ్యలో ఉన్న ఈ ఇద్దరి హీరోల అభిమానులు వెయ్యికళ్ళతో ఎదురు చూస్తున్న చిత్రం.

చలనచిత్ర రంగంలో రెండు చేతులా లక్షలూ, కోట్లు సంపాదించిన వారు, సంపాదించడానికి అవకాశం ఉన్నవారు వాటివేత మరిన్ని పిల్లలు పెట్టించడానికి పరిశ్రమలలో మదుపు పెట్టడానికి ప్రయత్నిస్తారనేది మనందరం చూస్తూనే ఉన్నాం.

కానీ అధికార మదాంధకారం నుంచి దిక్కూమొక్కూలేని పేద, పీడిత, తాడిత జనావళిని రక్షించే లక్ష్యంతో, వారికి ఉపశమనం కలిగితే చాలుననే భావంతో 'ఉదయం' దినపత్రికను స్థాపించి శ్రీ దాసరి లక్షలాది ప్రజల హృదయాంతరంగానికి మరింత చేరువ అయ్యారు.

పత్రికలు అనేకం ఉన్నా 'ఉదయం' మాత్రమే ప్రజల పత్రికగా, ప్రజల తరఫున "ఎవరితోనైనా" పోరాడగలిగిన 'యోధుడు'గా నిలబడింది.

ఆర్థికంగా కొంత నలిగిపోతున్నప్పటికీ 'ఉదయం' విజయ పథం వైపు చూస్తూ తృప్తితో, పూర్తిగా అర్హమైన విజయగర్వంతో శ్రీ దాసరి పొంగి పోతుంటారు.

"ఎన్నికోట్ల ఆస్తివుంటే ఏమి లాభం? నాకు ఈ తృప్తి ఎక్కడి నుంచి వస్తుంది?" అని ప్రశ్నించే శ్రీ దాసరిపై తెలుగుజాతి ఎన్నో ఆశలు పెట్టుకుంది.

హీరో



అతడు + ఆమె

ఆ వాతావరణాన్ని మార్చడానికన్నట్లు "సార్ రాలేదు ఎందు కని"? అన్నాడు.

"ఎవరో వస్తే మాట్లాడుతున్నారు. పిల్లలు గొడవ చేస్తూ వుంటే యిటు తీసుకొచ్చా"

"ఈ స్టాచ్యూ పాతది"

"కాదు కొత్తదే"

"కాదు పాతదే అంటూ కృష్ణమోహన్ గారి పిల్లల్లో ఆఖరి వాళ్ళు వాదులాడుకొంటున్నారు.

"ఎక్కడికొచ్చినా గొడవేనం(టూ?" అని మందలించారు లాయర్‌గారి భార్య.

"హరీష్ గారిని అడుగుదాం పదా" ఆ యిద్దరు హరీష్ దగ్గరకు వచ్చారు.

"మీరు చెప్పండి సార్! కృష్ణవేణి విగ్రహం పుష్కరాలకు కదూ ఇక్కడ పెట్టింది?" అంది తేజా కంటే పెద్దదయిన గీత.

"అవును నువ్వు చెప్పిందే కరెక్టు"

"అయిందా తిక్క, ఇందాకట్నుంచి దబాయించావు"

"పెద్ద గొప్ప చెప్పావులే గొగ్గిపళ్ళు నువ్వునూ" అని వెక్కిరించాడు తేజా.

"నన్ను గొగ్గిపళ్ళంటావా? నిన్నేం చేస్తానో చూడు"

తేజా వెంట పడింది గీతా. తేజా వేగంగా వెళ్ళి కార్తీక చాటున నించున్నాడు. గీతను దగ్గరకు రానిచ్చి "వ్వే వ్వే వ్వే" అంటూ వెక్కిరిస్తూ అక్కడ్నుంచి హరీష్ దగ్గరకు వచ్చి గీతను అటూ ఇటూ తిప్పసాగాడు. తేజా వెనకాల పరిగెత్తి అలిసిపోయి వగరుస్తూ ముందుకు పడిన జడల్ని వెనక్కు వేసుకొంటూ "ఒరేయి యింటికి వెళ్ళిం తర్వాత డాడీకి చెప్పి నిన్ను తన్నించకపోతే నా పేరు గీతే కాదు చూస్కో" తల ఎగిరేసి కార్తీక దగ్గరకెళ్ళి కూర్చుంది.

తేజా స్కూటర్ స్టార్ట్ చెయ్యడానికి (ప్రయత్నిస్తున్నాడు.

దూరంగా కూర్చున్న కార్తీకను పిల్చి "చీకటి పడుతోంది. ఇక వెళదామా అంది లాయర్ గారి భార్య.

"అలాగే పిన్ని. ఇటేవెళ్ళాలిగా, మీరు ఇక్కడే వుండండికారు తీసుకొస్తా ఒరే తేజా? నువ్వు రా వెళదాం" అని పిలిచింది.

వస్తున్నానంటూ స్కూటర్ దిగి కార్తీక వైపు పరిగెత్తేడు.

మరో పది నిమిషాల్లో హారన్ (మోగుతూ హరీష్ వాళ్ళ వైపు రాసాగిందికారు. (డైవింగ్ సీట్లో కార్తీక్ (పక్కన తేజా వీళ్ళను దాటుకొని కొద్దిగా ముందుకు వెళ్ళి ఆగింది కారు. పిల్లలందరూ వెళ్తున్నామని చెప్పి బిలబిలా కారులో జొరబడ్డారు.



"హరీష్ నేను చెప్పిన విషయం గుర్తించుకుంటావుగా నిన్ను అడగమని ఈయన గారికి చెప్పాను. కోర్టులో అడగటం వీలుపడదు. హరీష్ తాతగారు కొద్ది రోజుల్లో వస్తారట ఆయనతో అడిగిద్దామని అన్నారాయన. అదేమో ఎంత చెప్పినా వినిపించుకోదు.

ఒకసారి నీవుకూడా ఆలోచించు!

హరీష్ సమాధానం కోసం ఎదురుచూస్తూ నిల్చుంది.

"త్వరగా రా మమ్మీ" అని చెయ్యూపాడు తేజా.

ఆమె చెప్పింది విన్న హరీష్‌కి నొసలు ముడిపడ్డాయి.. "చూడండమ్మా? పెండ్లి గురించి అస్సలు... నేను ఆలోచించడం లేదు. నాకా ధ్యాస కూడా లేదు. కార్తీకకి మీరే నచ్చజెప్పి వేరే పెండ్లి (ప్రయత్నం చెయ్యండి".

"ఆ సహాయం నువ్వు చెయ్యకూడదు"

ఆమె మాటలకు నివ్వెరపోయిన హరీష్ "నేను! ... నేను! మాటల కోసం వెతుక్కుంటూ.... నన్ను!! నచ్చ చెప్పమంటున్నారా? నేనేం చెప్పగలను" అన్నాడు ఎట్టకేలకు.

"చెప్పగలవు! ఏం చెపుతావో ఏమో? దాన్ని పెండ్లి కన్నా ఒప్పించు, లేదా నువ్వన్నా చేసుకో"

మొదటి (ప్రయత్నం మా(త్రం చేస్తాను.

"దాని ఉద్దేశ్యంకూడా నీకు కొంత తెలుస్తుంది. నువ్వు రేపటి వారం ఇంటికి రా! మిగిలిన విషయాలు నేను చూస్తాను"

హరీష్ బదులిచ్చే లోపు ఆమె రోడ్డు దాటికారు దగ్గరకు వెళ్ళింది. కూర్చున్న మరు నిమిషంలో కారు ముందుకు దూసుకెళ్ళింది.

'ఇదెక్కడి గొడవ? ఇలా వచ్చి పడిందేమిటి' అనుకోలేక పోలేదతను పైకి 'చూద్దాం' అనుకున్నాడు స్వగతంగా.

చిరంజీవి హరీష్‌ని దీవించి (వాయునది, నేను క్షేమము నీవు నూ క్షేమమని తలంచుతాను. ఈ నెలాఖరుకు నా ఉత్తర దేశ యా(త్ర పూర్తవుతుంది. వచ్చే నెల మొదటి నాటికి నేను విజయవాడ వస్తాను.

నేను నీకు ఇక్కడో సంబంధం చూశాను. ఆ అమ్మాయి (ప్రస్తుతం గుంటూరులో వాళ్ళన్నగారి దగ్గర చదువుతోంది.

నేను వచ్చేటప్పటికి నువ్వు పెళ్ళి విషయంలో ఒకనిర్ణయానికి రా. మిగతా విషయాలు నేను వచ్చాక మాట్లాడుతాను. నీకీ సంవత్సరం పెండ్లిచేసి తీరుతాను. మబ్బుల్ని అడిగినట్లు చెప్పు లాయర్ కృష్ణమోహన్ గార్కి నా వందనాలు తెలియజెయ్యి.

ఇంతే సంగతులు,

ఆశీస్సులతో,

నీ తాతయ్య

రఘుపతిరావు నాయుడు.

ఉత్తరం చదివి దీర్ఘంగా నిట్టూర్చాడు హరీష్.

'ఈ ముసలాయనకు వేరే పనేమి లేదు. పెళ్ళి విషయం నన్ను నిర్ణయించుకోమని పెళ్ళి మా(త్రం ఆయనిష్ట (ప్రకారం చేస్తానంటున్నారు"

మనిషి సీరియల్

ఆ ఉత్తరానికి ఏ మాత్రం ప్రాధాన్యత లేదన్నట్టు ప్రక్కన పడేసి మరో కవర్ అందుకొన్నాడు. "ఇదేదో వెడ్డింగ్ కార్డులా వుందే" అనుకొంటూ కవర్ చింపి కార్డును బయటకు తీశాడు. కార్డుతో పాటు ఓ కాగితం బయటకు వచ్చింది. దాన్ని ప్రక్కకు పెట్టి కార్డు మీదకు దృష్టి సారించాడు.

వరుడు జాన్సన్ బి.ఎ.బి.ఎల్., వధువు మేరీ బి.ఎ.ల వివాహం మద్రాసు సైంట్ మేరీస్ చర్చిలో అని తెలియజేస్తుంది ఆ కార్డు.

కార్డును ఆ పక్కన పడేసి లెటరు మడతతీస్తూ 'వీడూ పెళ్ళి చేసుకుంటున్నాడు.' పెళ్ళి మనిషి జీవితంలో ఒక భాగమై పోయింది. అనుకుంటూ లెటరు చదవటం ప్రారంభించాడు. దానిలోని దస్తూరి లెటరు వ్రాసినట్లు కాక ఎదట నిలబడి మాట్లాడినట్లుంది. లెటర్ అంతా ఇంగ్లీషులో వ్రాసి వుంది. అది తెలుగులో అయితే ఇలా వుంటుంది.

మద్రాసు.

ఒరే ఫూల్? క్రిమినల్ లాయర్ దీనికి ముందు కార్డు చూసే వుంటావు. ఈ పెళ్ళికి నువ్వు హాజరు కాకపోయినట్లయితే నిన్ను ఫలానా సెక్షన్ క్రింద అరెస్టు చేసి ఓ అమ్మాయికీ, నీకు బేడీలు వేయిస్తాను. కనుక చెప్పేదేమంటే నువ్వు నాల్గు రోజుల ముందే రావాలి.

షరా: నీకు అంత తీరిక వుండదు. నాకు తెలుసు. అందుకని ఒక రోజు ముందుగా అయినా వచ్చే ప్రయత్నం చెయ్యి, మనిద్దరి మధ్య వున్న స్నేహం నీకూ తెల్సు కనక నీవు విధిగా పెళ్ళికి హాజరుకాగలవని విశ్వసిస్తున్నాను.

ఇట్లు
నీ ప్రియమిత్రుడు,
జాన్సన్.

జాన్సన్ హరీష్ కంటే ఒక సంవత్సరం సీనియర్. హరీష్ యూనివర్శిటీలో చేరిన కొత్తలో రూంమేట్స్. హరీష్‌ని రాగింగ్ చేస్తున్న తరుణంలో జాన్సన్ రక్షించాడు.


యూనివర్శిటీ కాంపస్‌లో కొట్లాట దగ్గర జాన్సన్ని కాపాడబోయి తాను బాగా గాయపడ్డాడు హరీష్. ఈ సంఘటనలే వారిని మంచి స్నేహితులుగా వుండటానికి దోహదం చేశాయి.

జాన్సన్ లా అయిపోయిన తర్వాత అతని పూర్వీకులంతా మద్రాసులోనే వుండటం వలన అక్కడే ప్రాక్టీస్ పెట్టి మంచి పేరు సంపాదించాడు.

** ** ** *

బార్‌రూంలో కేసు తాలూకు పేపర్ చూస్తున్న హరీష్ నమస్తే సార్ అని వినపడటంతో తలెత్తి చూశాడు.

లాయర్ కృష్ణమోహన్ గారి డ్రైవర్ చేతులు కట్టుకొని నిలబడివున్నాడు. పలకరింపుగా 'ఏమిటి విశేషం' అన్నాడు చిరునవ్వు నవ్వుతూ,



"అయ్యగారు కారు దగ్గరున్నారు. మిమ్మల్ని పిల్చుకు రమ్మన్నాడు. చేతిలో కాగితాలు బార్‌రూంలో వరండాలో టైపిస్ట్‌కిచ్చి డ్రైవర్ వెంట కారు దగ్గరకి వెళ్ళి కృష్ణమోహన్ గార్ని ఉద్దేశించి 'గుడ్‌మార్నింగ్' చెప్పాడు.

అప్పటి వరకూ ఎవరితోనో మాట్లాడుతున్న లాయర్ కృష్ణమోహన్ 'యితనే నేను చెప్పిన హరీష్' అని 'హరీష్ వీరు రావు అండ్ రావు" కాంట్రాక్ట్స్ కంపెనీ మేనేజింగ్ పార్టనర్ మిస్టర్ గంగాధరరావు. వీరు వారి కంపెనీ ఇంజనీరు మిస్టర్ కైలాష్! అని వారిరువురినీ పరిచయం చేశాడు హరీష్‌కి.

ఉభయుల పరిచయాలయ్యాక—

"హరీష్ వీరి కంపెనీకి నన్ను లీగల్ ఎడ్వయిజర్‌గా వుండమని అడిగారు. నాకు అంత తీరిక ఎక్కడిది? నీకు తెల్సుకదా! నేను నీ పేరు సూచించాను. వారికేమీ అభ్యంతరం లేదు. నీ విషయం చెప్పు"

"సార్! ఇప్పటికి నాల్గు కంపెనీలు అప్పగించారు. మరో కంపెనీ అంటే వర్కు వత్తిడి ఎక్కువ అవుతుంది. అందుకని మరెవరికయినా అప్పగించండి"

హరీష్ సంభాషణలో గల వినయానికి సీనియర్ లాయర్ కృష్ణమోహన్ ముగ్ధుడవుతూ అంతగా అవసరమయితే మరెవరినైనా నీకు అసిస్టెంట్‌గా అప్పాయింట్ చేసుకోవచ్చు. ముందు ఈ కంపెనీ కూడా ఒప్పుకో, ఈ కంపెనీకి స్టేట్‌లో మంచి పేరు వుంది"

'మీ యిష్టం సార్'

"వెరీగుడ్" అంటూ ఆయన తన సంతోషాన్ని ప్రకటించారు. "వెల్! మిస్టర్ గంగాధర్‌రావు మీరు పేపర్సులో పేరు ప్రకటించుకోవచ్చు"..

రేపు ఆఫీసుకు వచ్చి మిగతా విషయాలు చూస్తాడు.

"అలాగేనండి! ఆఫీసు అడ్రసు ఇది" అని విజిటింగ్ కార్డు హరీష్‌కిచ్చి వాళ్ళు వెళ్ళిపోయారు".

"మీ తాతగారు ఎప్పుడు వచ్చేదీ తెలిసిందా?"

"నెక్స్ట్ మంత్‌లో వస్తున్నట్టు లెటర్ వచ్చిందండి"

లాయర్ కృష్ణమోహన్‌గారి దగ్గర జూనియర్‌గా పని చేస్తున్న లాయర్ వచ్చి హరీష్‌ని విష్ చేశాడు.

కోర్టంతా సందడిగా వుంది. లాయర్ వెనుక పరిగెత్తే క్లయింట్సుతో కోర్టు వరండాలో ప్లీడర్ గుమాస్తాలతో వాళ్ళ కేసుల గురించి చర్చించే ఫిర్యాదీదార్లు మనమే గెలుస్తామంటూ వాళ్ళు చెప్పే తీరులు, వరండాలో గొడవలు ఎక్కువైనపుడు 'సైలెన్స్' అంటూ పెద్దగా కేకలు వేసే కోర్టు బంట్రోతులు, సంఘంలో వ్యక్తుల మధ్య జరిగే కక్షలు, కావేశాలు, కక్షలకు బలైపోయిన అమాయకులు కక్షదారులు అందరూ కలుసుకొని విడిపోయే న్యాయాన్యాయాలు సమన్వయకూటంలే ఈకోర్టులు.

చేతులో సిగిరెట్ అవతల పారేస్తూ "హరీష్ ఇంట్లో వాళ్ళు ఆదివారంనాడు నిన్ను రమ్మన్నారు" అన్నారు కృష్ణమోహన్.

"ఆదివారం మీరుండరా?"

"పొలాల మీద పనులు ఎంత వరకూ వచ్చాయో తెలియదు. ఒక సారి ఊరు వెళ్ళిరావాలి"

కృష్ణమోహన్ గారి గుమాస్తా వచ్చి "అయ్యా మెజిస్ట్రేట్ గారు మిమ్మల్ని రమ్మంటున్నారు" అన్నాడు.

"నే వస్తా హరీష్, నవ్‌దే రావడం మర్చి పోవద్దు" చేతిలో సిగరెట్ ప్రక్కన పడేసి వడివడిగా వెళ్ళిపోయారు.

ఆదివారం ఉదయం నుంచి వర్షం జల్లులు జల్లులుగా కురుస్తూనే వుంది. సాయంత్రానికి తగ్గు మొహం పట్టడంతో ఆఫీసుకు వెళ్ళి మరునటి రోజుకు ఫైల్సు తీసుకొని లాయర్ కృష్ణమోహన్ గారి ఇంటికి వెళ్ళాడు హరీష్.

స్కూటర్‌ని గుమ్మంలో స్టాండు వేసి, చేతిగుడ్డతో మొహం, చేతులు తుడుచుకొని కళ్ళజోడు తుడుచు కొంటూ హాల్లోకి వెళ్ళాడు.

ఎవరూ లేనట్లు నిశ్శబ్దంగా వుంది ఇల్లంతా. హాల్లోవున్న మెట్ల మీదుగా పైకి వెళ్ళాడు. పక్క గదిలో క్యారమ్స్ ఆడుతున్నట్లు



నిందిస్తున్నారు. అది బాధపడితే మేం చూడలేం. నువ్వు చేసుకుంటానంటే మాకు చాలా సంతోషం, కాని పక్షంలో దాని ఉద్దేశ్యమైనా మార్చడానికి ప్రయత్నించు, టౌన్ మహిళా మండలి హాలులో శారీస్ ఎగ్జిబిషన్ పెట్టారు. కార్తీక చీరలు కొనుక్కుంటానంటోంది. నువ్వు తోడువెళ్ళు. అవకాశం చూసుకొని ఈ విషయం ప్రస్తావించు. నువ్వు ఏది చేసినా దాని భవిష్యత్ సుఖాంతం కావాలనే మా కోరిక" ఆమె చెప్పడం ఆపి హరీష్ వంక చూసింది.

హరీష్ ఇబ్బందిగా ఫీలవుతూ కాయిన్స్ పేర్చసాగాడు.

"అమ్మా కాఫీ చేతిలో వున్న బిస్కట్లు తింటూ గదిలో ప్రవేశించాడు తేజా.

"కాఫీ హరీష్ కివ్వు?"

"తేజా బజారు వెళదాం వస్తావా?"

"ఓ వస్తా!"



శబ్దం, వుండి వుండి ఎవ్వరివో మాటలు వినిపిస్తున్నాయి. అందులో ఒకరు తేజా అని గుర్తుపట్టి 'తేజా' పిల్చాడు.

బయటకు వస్తున్నట్లు అడుగుల శబ్దం వినిపించింది.

కానీ వచ్చింది తేజా కాదు కార్తీక!

"మీరా!" అని ఆశ్చర్యపోయి "తేజా! హరీష్ గారు వచ్చారు లోపలికి తీసుకు వెళ్ళు" అని చెప్పి మరో గుమ్మంలోంచి లోపలకు వెళ్ళిపోయింది.

తేజాతో పాటు బోర్డు ముందు కూర్చుని కాయిన్స్ పేర్చనాగాడు.

"పొద్దుట నుంచీ వర్షం నువ్వు రావేమో అనుకొన్నాను హరీష్?" అంది లాయర్ గారి భార్య ఆ గదిలోకి వస్తూ.

"వర్షం తగ్గాకనే బయలుదేరేనండీ" స్ట్రయిగర్‌ని కాయిన్స్‌కి గురిచేసి స్ట్రోక్ చేశాడు. మూడు వైపుల నుండి మూడు కాయిన్స్ హోల్స్‌లోకి వెళ్ళిపోయాయి.

ఆమె సోఫాలో కూర్చుంటూ "అక్కా కాఫీ కలిపి వుంటుంది తీసుకురా తేజా!" అన్నారామె.

"మీరు ఆడుతూ వుండండి. నేనిపుడే వస్తా" తేజా లోపలికి వెళ్ళాడు. స్ట్రయిగర్‌ని బోర్డు అంచుమీద పెడ్తూ "ఇంట్లో పిల్లలెవరూ కన్పించటం లేదు ఎక్కడికి వెళ్ళారు?"

"పెదబాబు ఆర్టు ఎగ్జిబిషన్‌కి వెళుతుంటే అందరూ వాడి వెనకాలే వెళ్ళారు. హరీష్ బ్యారేజి దగ్గర నుంచి వచ్చిన రాత్రి ఆ విషయం గూర్చి కార్తీక్‌ని అడిగాను. దాని నిర్ణయం మార్చు కొన్నట్లు కన్పించలేదు సరికదా ఇంకా మొండిగా వుంది. మా బావగారు దానికంతటికీ కారణం నువ్వేనని ఈయన గారిని



హరీష్ ఉద్దేశ్యం గ్రహించిన ఆమె "వాడెందుకు ఇంట్లో ఎవరూ లేకున్నారేం ఫరవాలేదు మీరు వెళ్ళిరండి" అంది.

సోఫాలో కాళ్ళు పెట్టి బిస్కట్లు నములుతూ "మమ్మీ నేనూ వెళతాను" అని మారాం చేశాడు.

"వద్దు ఇంట్లో ఎవరూ లేరు"

"నువ్వెపుడూ ఇంతే ఎక్కడికీ పంప"వని చేతిలోని బిస్కెట్లు తినసాగాడు.

పది నిమిషాల్లో కార్తీకను రడీ చేస్తాను. నువ్వు కాఫీ తాగుతుండు.

"అక్క డ్రెస్ అయ్యేలోపు ఒక ఆట ఆడదామా హరీష్ గారూ?"

"ఊ..."

హరీష్ తన ముందున్న స్ట్రయిగర్‌ని తేజాకి అందించాడు.

ఫట్‌మన్న శబ్దంతో కాయిన్స్ చెల్లా చెదురయినాయి. కానీ పాయింట్స్ రాలేదు.

స్ట్రయిగర్ చెయ్యి మారింది.

కార్తీక పిన్ని ఆమెకు నచ్చిన బట్టల్ని తన కార్తీకను డ్రస్ వెయ్యడంలో నిమగ్నమైంది.

అలంకరణ పూర్తి అయింది. ఆమె కార్తీకను చిన్నప్పటి నుండీ పెంచినా ఈ రోజు కార్తీక రూపలావణ్యం ఆమెనే తన్మయత్వం వేసింది.

కార్తీక చీరకుచ్చెళ్ళు క్రింది భాగం వరకూ సరిచేసుకొని యథాలాపంగా ఆమె వైపు చూసింది. ఆమె చూపుల్ని తప్పించు కోవడానికన్నట్లు "పిన్నీ తల్లో పూలు పెట్టుమని సన్నజాజుల

మాల ఆమె చేతికందించింది' తల్లో పూలు పెట్టించుకొని వెనక్కు తిరిగిన కార్తీక తన పిన్ని కళ్ళలో నీళ్ళుచూసి ఏమయింది పిన్నీ అంది కంగారుగా..

"ఏమీ లేదు, నీ కోరిక తీరుతుందో తీరదో అన్నట్లు ఆలోచిస్తూ కలవరపడ్డాను. త్వరగా బయల్దేరు.

"అంతా శుభమే జరిగితే అశుభానికి చోటే వుండదు. పిన్నీ నువ్వు మరీ సెంటిమెంటల్‌గా ఫీలవకు.

కార్తీక చెప్పులు వేసుకుంటుంది.

"డబ్బు ఇదిగో హారీష్‌లో డబ్బు ఖర్చు పెట్టించకు. కారు తాళాలు డ్రాయర్‌లో వున్నాయి. తీసుకో రెండు నిమిషాలు ఆగి నా.

'ఆమె హారీష్ వున్న గది వైపు వెళ్ళారు'

"హారీష్ త్వరగా వచ్చేయండి. వర్షం కూడా వచ్చే సూచనలు న్నాయి.

"ఒరే తేజా అక్కను రమ్మను"

ముందు హారీష్, వెనుక తేజా, ఆ వెనుక కార్తీక తర్వాత పిన్నిగారు పైనుండి క్రిందకు దిగారు.

"హారీష్ నీ స్కూటర్ ఇక్కడే వుండనియ్యి వెళ్ళేటప్పుడు తీసుకెళ్ళవచ్చు. కార్తీకా! కారు తాళాలు హారీష్ కివ్వు.

కార్తీక తాళాలు తీసుకోమన్నట్లు చెయ్యి ముందుకు చాపింది.

నాకు కారు డ్రైవింగ్ సరిగా తెలియదు. మీరే డ్రైవ్ చెయ్యండి. కార్తీక హారీష్ వంక సూటిగా చూడలేకపోతుంది.

కార్తీక కారు తీసుకురావడానికి వెళ్ళింది.

లైట్‌రోజ్ కలర్ శారీ, అదే రంగు బ్లౌజు, బ్లౌజు వెనుక భాగం నుండి తెల్లని బ్రాసరీ బెల్టు లీలగా బయటికి కన్పిస్తున్నాయి.

జడ చివరికొసలు రబ్బర్‌బ్యాండుతో ముడిచింది. ఆమె నడుస్తుంటే గులాబీమాల నడుస్తున్న భ్రమ కల్గుతుంది.

హారీష్ ఇవేమీ గమనించలేదు.

కారు షెడ్‌లోంచి బయటికి రావడం, రాంగానే ముందుకు కదలటం జరిగింది.

కార్తీక వెళ్తున్నట్లు చెయ్యి ఊపింది.

కారు గేటు దాటి రోడ్డు మీదకు వచ్చేసింది.

రోడ్లన్నీ వర్షపునీటితో అస్తవ్యస్తంగా వున్నాయి. కారు నిదానంగా పోతుంది. పాదచారులు నిదానంగా నడుస్తున్నారు. సైకిళ్ళు రిక్షాలు వీళ్ళగోతుల్లో పడి లేస్తున్నాయి.

ఫ్రంటు సీటులో ఇద్దరే వున్నా కార్తీక డ్రైవింగ్ డోరు వైపు ఒదిగి కూర్చుని రోడ్డువైపు దృష్టిని సారించి కారు నడపసాగింది. ఇద్దరూ ఎవరికి వారు మౌనంగా వున్నారు. హారీష్ సీట్లో ఆనుకొని కూర్చుని అద్దాల మీద పడుతున్న వర్షపు తుంపర్లకి తుడిచివేస్తున్న వైపర్స్‌ని చూస్తున్నాడు. ఇద్దరిలోనూ బ్లడ్ టెంపరేచర్ నార్మల్ కంటే ఎక్కువైంది. ఇద్దరి గుండెలు ఘామూలు స్థాయి కంటే వేగం పెరిగాయి.

ఇద్దరూ ప్రక్క ప్రక్కనే వున్నా ఎంతో దూరంలో వున్న అనుభూతిని పొందుతున్నారు. ఒకర్ని మరొకరు పలకరించుకోవడానికి ఎవరూ ధైర్యం చేయలేకపోతున్నారు. హారీష్ ఆ వాతావరణానికి తట్టుకోలేక తన ప్రక్కవున్న డోర్ అద్దాన్ని క్రిందకు దింపాడు. రెండు చల్లటి నీటి బిందువులు మొహం మీద పడ్డాయి.

ఇద్దరూ విధిగా మాట్లాడుకొని తీరాలి. అందుకు ఎవరూ చొరవ చేయలేకపోతున్నారు.

సిగరెట్ వెలిగించబోతూ ఆగి కార్తీక వంక చూశాడు.

సనాతన నాగరికత!

ఎక్కడైతే పుష్కలంగా పంటలు పండుతాయో! ఏ ప్రాంతమైతే ధాన్యాగారంగా విలసిల్లుతుందో అక్కడ దాన ధర్మాలు కూడా దండిగానే వుంటాయన్నది నిర్వివాదాంశం. కర్ణాటకలోని రాయచూరు, గుల్బర్గా జిల్లాల్లో సారవంతమైన నల్లరేగడి భూములుండటం వల్ల అక్కడ కేవలం వర్షాధారానికి తెల్ల జొన్నలు సమృద్ధిగా పండుతాయి. అందువల్ల స్థితిపరులైన రైతాంగం ధర్మాలు ఎక్కువ చేస్తారు అది వేరే విషయం. కాని ఇక్కడి రైతులు జొన్నపంట కోతకై వచ్చిన కూలీలలో ఎవరైనా గర్భవతులుంటే వారికి రెట్టింపు కూలి ఇస్తారు. అనగా గర్భంలోని పిండానికి కూడా పారితోషికమట.

ఈ రెండు జిల్లాల్లో జొన్న చేను కోతకు వస్తే కూలిగా డబ్బులు ఇవ్వరు. బోరు అంటే డబ్బులకు మారుగా దోసిళ్ళతో పట్టుపట్టి జొన్నకంకియే కూలీగా ఇస్తారు. నిండు మాసాలు కోతకు వస్తే ఆమె సంతోషపడేలా కూలి ఇస్తే ధర్మం పంటైన జొన్నలు ఇంకా అధికంగా పండుతాయని వీరి నమ్మిక. చేయించుకొన్న పనికే ప్రతిఫలం ఇవ్వకుండా ఎగ్గొట్టే వాళ్ళెందరో వున్న ఈ రోజుల్లో గర్భంలోని మాంసపుముద్దకు సైతం కూలి ఇచ్చే ఈ రైతన్నలు ఎంతైనా అభినందనీయులే.

ఈ ప్రాంతంలో జొన్నలు వర్షాకాల అంతంలో విత్తుతారు. విత్తే వేళలో వర్షంపడి ఆ తర్వాత చిన్న చినుకైనా నేలపై రాలకపోయినా చలిగాలులకు మంచులోని తేమకే పుట్లకొద్ది ధాన్యం గుమ్మరిస్తాయి. అందుకే ఇక్కడి ప్రధాన పంటైన జొన్నలను ధర్మం పంట అని అంటారు. ధర్మంపంట అయినందువల్ల పంట చేతికివచ్చే కల్లాలసమయంలోకూడా రైతులు అనాథలకు, భిక్షులకు విరివిగా దానం చేస్తారు. తాము చేసే దానధర్మాల ఫలితంగానే జొన్నలు వర్షపు చినుకైనా లేకుండానే ఒట్టి పుణ్యానికే పండుతాయని రైతులు చెప్పతుంటారు.

సంగంబండ జగన్నాథరెడ్డి

అదే సమయంలో కార్తీక హారీష్ వంక చూసి వెంటనే రోడ్డు వైపు చూసింది.

"నేను సిగరెట్ కాల్చడం మీకేమీ అభ్యంతరం లేదుగా ఆమె వైపు చూస్తూ అన్నాడు.

"ఊ...హూ.. అంటూ తల ఊపుతూ తన నిరభ్యంతరాన్ని తెలిపింది.

అతిదగ్గరగా అంత పరీక్షగా కార్తీకను హారీష్ చూడ్డం అదే మొదటిసారి కావచ్చు. ఆ క్షణంలో, వర్షపు వాతావరణంలో ఆమె వదనంపై సన్నటి స్వేద బిందువులు ముచ్చటగా కన్పిస్తున్నాయి. అప్పుడామె రూపం అంబరచుంబనంలో పులకించిన పుడమిలా వుంది.

అతను యోచిస్తున్నాడు. 'ఎందుకీమె ఇంత మొండిగా వ్యవహరిస్తుంది. నన్ను ప్రేమించానంటుంది. ఈమెతో నేను ఒకటి రెండు సార్లకంటే ఎక్కువగా మాట్లాడింది లేదు. మా

ఆమె మాట్లాడుతున్నపుడు తలకదిలికకు, చెవులకున్న జూకాలు నృత్య భంగిమల్ని సూచిస్తున్నాయి

ఇద్దరి మధ్య పరిచయం కూడా అంత మాత్రం. నన్ను ప్రేమించానని, నన్ను తప్ప మరెవర్ని పెండ్లి చేసుకోనంటుంది. నా ఉన్నతికి కారణం అయిన ఈమె తండ్రిదేడల కృతజ్ఞత భావంతో అయినా ఈమెని వేరే వాళ్ళతో పెండ్లికి ఒప్పించాలి. తప్పదు.... ఒప్పించి తీరుతాను. అనుకొన్నాడు స్వగతంగా.. కారు మెయిన్ రోడ్డులోకి మళ్ళడం గమనించి అన్నాడు. లెఫ్ట్‌సైడ్‌కి పోనివ్వండి" అని...

కారుని అటువైపు తిప్పింది కార్తీక...

"కొంచెం ప్రక్కకు తీసి ఆపండి"

అతనికేదయినా పనుందేమోనని కారుని ప్రక్కకి తీసి ఆపింది. "మిస్ కార్తీక! మీరు మరోలా భావించనంటే చిన్న కోరిక..." అని చెప్పడానికి సందేహిస్తున్నాడు.

వీణ తీగలు కదిలినట్లు... "ఏ...మి...టి.." అంది.

Just Refresh have Some సాఫ్ట్ డ్రింక్. ప్లీజ్ కమ్ ఆహ్వానించాడు.

"నాకు అంతగా అవసరం లేదు మీరు వెళ్ళండి".

కార్తీక హారీష్ మాట్లాడుతున్నంత సేపూ చూపుడు వేలితో స్టీరింగ్ వీల్‌మీద రాస్తూ కూర్చుంది.

ఆమె మాట్లాడేటపుడు తల కదలికకు, చెవులకు వున్న జూకాలు నృత్య భంగిమలను సూచిస్తున్నాయి. ఈ కదలికను హారీష్ తిలకించాడు.

"..... పోనీ కంపెనీ-కోసం అయినా రండి"

* * * *

కార్తీక సంశయాన్ని గ్రహించిన హారీష్ మీ మర్యాదకేమీ భంగం కలగదు. దయచేసి రండి"

తలూపి యిష్టాన్ని ప్రకటించి కారు దిగింది కార్తీక.

నవ్వులు

* ఒకసారి "డగ్లస్" అనే ఆయన అసాధారణమైన శరీర అవయవాల గురించి మాట్లాడుతూ అబ్రహాం లింకన్ మిత్రులు "అసలు మనిషి కాళ్ళు ఎంత పొడుగు వుండాలి?" అనే విషయం గురించి చర్చించడం మొదలు పెట్టారట. లింకన్ రాగానే ఈ విషయంలో ఆయన ఉద్దేశం అడిగారట. "మనిషి కాళ్ళు అతని శరీరం నుంచి భూమి అందేంత పొడుగు వుండాలను కుంటాను" అన్నాడు లింకన్!

* అమెరికా ఎక్స్ సెక్రటరీ ఆఫ్ స్టేట్స్ కార్డెల్ హల్ అనే ఆయన ప్రెస్‌కి స్టేట్‌మెంట్స్ ఇవ్వడంలోను, అపరిచిత వ్యక్తులతో మాట్లాడే టప్పుడు కూడా అమిత జాగ్రత్తతో ఆలోచించి మాట్లాడతాడని పేరు. ఒకసారి ఆయనతో పాటు రైలు ప్రయాణం చేస్తున్న పెద్ద మనిషి ప్రక్కనున్న గొర్రెల గుంపును చూసి "ఆ మందలో గొర్రెలకు అప్పుడే ఉన్ని కత్తిరించి వేసినట్లే వుంది!" అన్నాడట!

హల్ జాగ్రత్తగా చూ(స్తూ)చి "నాకు తెలిసినంత వరకూ, నేను చూసిన మేరకు, మన వైపు మాత్రమే కత్తిరించినట్లే వుంది" అన్నాడట!

* ఒకసారి జర్మన్ కైజర్ స్విట్జర్లాండ్ పర్యటన సందర్భంగా ఆయన గౌరవార్థం గన్ షూటింగ్ పోటీలు జరిపారు. ఆ పోటీలో చాలా చాకచక్యం చూపిన సార్జెంట్‌ని పరిచయం చేసినప్పుడు కైజర్ ఇలా అడిగాడు.

"మీ స్విట్జర్లాండ్ ఏపాటి సైనికు లను ఎంత మందిని రణరంగం మీదికి పంపగలదు?"

"రెండున్నర లక్షల మందిని!"

"మా వరసకి నేను ఐదు లక్షల మందివున్న సైన్యాన్ని పంపాననుకో.."

"ఏముందండీ. మాకు తలా రెండు గుళ్లెట్టు ఇస్తే చాలు!"

* "ఇండియాలో మీరెన్ని సమస్యలతో సతమతమవుతున్నారని? ఓ లండన్ జర్నలిస్టు నెహ్రూగారినడిగాట్ట. అందు కాయన సమాధానం, "నాలుగువందల [illegible]!"

హరీష్ వెనుక కార్తీక హోటల్ రెస్టారెంట్‌లోకి ప్రవేశించారు.

ఎయిర్ కండిషన్ మెషన్లు చల్లటి గాలిని సరఫరా చేస్తున్నాయి. శ్రావ్యమైన సంగీతం విన్పిస్తున్నాయి స్టీరియోలో ఒక మూలగా వున్న టేబుల్ దగ్గర.

ఒకరొకరు ఎదురుగా కుర్చున్నారు.

ఆర్డరు కోసం వచ్చిన బేరర్‌ని "మీ మేనేజర్ ఎక్కడ వున్నారు?" అని ప్రశ్నించాడు హరీష్.

"కేబిన్‌లో వున్నారు సార్"

"లాయర్ హరీష్ వచ్చారని చెప్పు"

"అలాగే సార్, టిఫిన్ ఏం తెమ్మంటారు"

చేతిలో వున్న మెనూ కార్డుని ప్రక్కన పెడుతూ 'మీరేం తీసుకుంటారు' అనడిగాడు హరీష్.

"ఏదైనా ఫర్వాలేదు' జవాబుగా అంది.

చెప్పాడతను.

బేరర్ వెళ్ళిపోయాడు.

కార్తీక టేబుల్ మీద వేళ్ళతో రాస్తూంది.

"హలో మిస్టర్ హరీష్" అంటూ ఒక వ్యక్తి వచ్చి హరీష్‌ని విష్ చేశాడు.

అతను హరీష్ ప్రక్కసీట్లో కూర్చుని కార్తీక వైపు చూస్తూ "వీరు మిసెస్ హరీషా?" అన్నాడు హరీష్‌తో.

అతని ప్రశ్నకు హరీష్ యిబ్బందిగా కదిలాడు.

"మిస్ కార్తీకా! వీరు మిస్టర్ కిషోర్. ఈ హోటల్ భాగస్థుల్లో వీరి తండ్రిగారు ఒకరు, వీరు దీనికి మేనేజర్ 'మిస్' అనే పదాన్ని ఒత్తిపలుకుతూ అతన్ని పరిచయం చేశాడు హరీష్.

'నమస్తే' అంది కార్తీక.

'మిస్' అనే పదాన్ని ఒత్తి పలకడం గ్రహించిన అతను 'నమస్తే!' మీరు నన్ను క్షమించాలి హరీష్‌గారి శ్రీమతిగారు అనుకొని అలా సంబోధించాను. సమాధానంగా కార్తీక చిరునవ్వు నవ్వింది. ఆమె నవ్వినపుడు చెక్కిళ్ళు వక్కని భంగిమల్ని సూచించాయి.

"ఈమె నా సీనియర్ కృష్ణమోహన్ గారి అన్నగారమ్మాయి"

"అలాగా"

బేరర్ ప్లేట్స్ టేబుల్ మీద పెట్టాడు. కిషోర్‌ని కూడా తమతో టిఫిన్ తీసుకోమని కోరాడు హరీష్.

"నేను ఇంతకు ముందు తీసుకొన్నాను" అని, ప్రక్క టేబుల్ దగ్గర వున్న బేరర్‌ని పిలిచి వీరు ఇంకా ఏం ఆర్డరిచ్చారు" అన్నాడు.

"వేరే ఏమి వద్దు కాఫీ చాలు" అన్నాడు హరీష్.

"కాఫీ వద్దు రెండు ఐస్‌క్రీం తీసుకురా"

నాకు ఐస్‌క్రీం అంత యిష్టముండదు. మీరు కాఫీ తీసుకోండి, కార్తీకగారు మాత్రం ఐస్‌క్రీం తీసుకుంటారు.

(మిగతా వచ్చే సంచికలో)

డియర్ రీడర్స్
డియర్ రీడర్స్
డియర్ రీడర్స్

మారిన 'జ్యోతి'ని చూశారు గదా!
మార్పులు గమనించారు గదా!
పాత శీర్షికలు మారిపోయాయి.
కొత్తవెన్నో వచ్చాయి. వస్తాయి. మీకేం
కావాలో అన్నీ ఉంటాయి. మిమ్మల్ని కాసేపు
కాలక్షేపపు ఊహాలోకాల్లో విహరింప
చేయడానికి మాత్రమే కాకుండా, మిమ్మల్ని
ఆలోచింపజేసేవి, మీకుపయోగపడేవి, మంచి
శీర్షికలు ఎన్నో త్వరలో మీకు దర్శనమిస్తాయి.
ఉత్తరాల విషయం:
మీ స్పందన మాకు తప్పనిసరిగా అవసరం.
కాని సంచిక మొత్తమ్మీద మీ అభిప్రాయం
కాకుండా, ఏ ఒక్క ఆర్టికల్ మీదో, కథ
మీదో, సీరియల్ భాగమ్మీదో, కవిత్వమ్మీదో,
విమర్శమీదో ఒక విషయమ్మీద అవగాహనతో
కూడిన 'ఉత్తరాల్ని' ప్రచురించండి. ఆ
ఉత్తరాలు అటు సదరు రచయితలకు, మీకు
వారధిగా ఉండాలి.
మీకు నచ్చని విషయాన్ని ఎందుకు నచ్చలేదో
రాయండి.
నచ్చింది ఎందుకు నచ్చిందో రాయండి.
ఈ రకంగా వచ్చిన ఉత్తరాల్లో అర్థమైన
ఉత్తరాల్నే ప్రచురిస్తాం. ప్రచురించిన ప్రతి
ఉత్తరానికి 'జ్యోతి' బహుమతి ఇస్తుంది.

మీ
ఎడిటర్.

మా చిరునామా:
ఎడిటర్
జ్యోతి (ఇంటింటి మాస పత్రిక)
చిక్కడపల్లి, హైదరాబాద్—20

మార్కెట్లో విడుదలయ్యే సరికొత్త వీడియో ఫిల్ముల వివరాలు ప్రతినెలా... మీకోసం

ఇంటింటా వీడియో







చిత్రం పేరు: సస్పెక్ట్ (అనుమానితుడు)
నటీనటులు: చెర్, డెన్నిస్ క్వేడ్

'మూన్‌స్ట్రక్' సినిమాలో అద్భుతంగా నటించి ఆస్కార్ అవార్డు తెచ్చుకున్న చెర్ దానికి ఏ మాత్రం తీసిపోకుండా నటించిన చిత్రమిది. ఇందులో చెర్ ఒక న్యాయవాది. రోజుల తరబడి కోర్టులో వాదించి, వాదించి అలసిపోయిన ఆమె ఎంతో కాలానికి సెలవు పెట్టుకుని, హాయిగా ఉందామనుకుంటుంది. అయితే, అనుకోకుండా ఒక హత్యాస్థలంలో పట్టుబడిన ఒక సంఘ విద్రోహకుడిని (లియం నాసన్) ఆమె డిఫెండ్ చేయాల్సివస్తుంది. ఆ ముద్దాయి తన లాయర్‌తో మాట్లాడకపోవడమే కాదు, ఆమెపై దౌర్జన్యం చేయడానికి కూడా ప్రయత్నిస్తాడు. అయినప్పటికీ చెర్ అతన్ని శిక్షనుంచి తప్పించడానికే ప్రయత్నిస్తుంది. ఈ దశలో జ్యూరర్ (శిక్ష నిర్ణయించే న్యాయ నిపుణులలో ఒకరు)గా డెన్నిస్ క్వేడ్ అనే రాజకీయ చతురుడు రంగంలో ప్రవేశిస్తాడు. క్వేడ్, చెర్‌లు ఈ కేసును పరిశోధిస్తారు. వీరిద్దరి పాత్రపోషణ, కథలోని ఒకటి రెండు లోపాలను కూడా కప్పేసింది. ముద్దాయిగా లియాం నాసాన్, అతి తక్కువ డైలాగులతో అతిచక్కగా నటించాడు. పెద్దలందరూ తప్పక చూడదగిన మంచి థ్రిల్లర్.

ఫ్రాంటిక్: (భయవిహ్వలత)
నటీనటులు: బెట్టీ బక్లీ, ఎమాన్యుయెల్ సిగ్నర్, హారిసన్‌ఫోర్డ్

ఒక అమెరికన్ డాక్టర్, (హారిసన్ ఫోర్డ్) ఆయన భార్య (బెట్టీ బక్లీ) మెడికల్ కాన్ఫరెన్సు కోసం పారిస్‌కు వెళ్ళారు. అక్కడ డాక్టర్ స్నానం చేసి బయటకు వచ్చి చూస్తే భార్య కనిపించదు. అంతకుముందు విమానాశ్రయంలో తన బ్యాగ్‌కు బదులు మరోబ్యాగ్ తీసుకోవడం వల్ల ఆ బ్యాగ్ వెనుకవున్న మిస్టరీ

ఆమె అపహరణకు దారితీస్తుంది.


భార్య ఆచూకీ కోసం డబ్బులు వెదజల్లుతూ తిరుగుతున్న డాక్టర్‌కు, రెండో సూట్‌కేసు తీసుకువెళ్ళిన ఒక పారిస్ వనిత తటస్థపడుతుంది.

ఈ చిత్రంలో ప్రధానమైన ప్లస్‌పాయింట్, ఫోటోగ్రఫీ రెండోపాయింట్ పారిస్ యువతిగా, ఎమాన్యుయెల్ సిగ్నర్ నటన. రోమన్ పొలాన్స్కీ దర్శకత్వం కింద చాలా అందంగా, ఆసక్తికరంగా రూపుదిద్దుకున్న చిత్రం.

చిత్రం: గ్రేట్ మొమెంట్స్ ఆఫ్ క్రికెట్

క్రికెట్ అభిమానులకు, అందులో దేశాభిమానం మెండుగా ఉన్న వారికి ఈ కేసెట్ ఒక అపురూప కానుక. ఆ ఇంగ్లండ్‌లోని లార్డ్స్ గ్రౌండ్స్ భారత జట్టు ఆడిన తొలిటెస్టు నుంచి, 1986 లో ఇంగ్లండు టూరు వరకూ అనేక మ్యాచ్‌లు ఇందులో చూపించారు. 1983, 1986 వన్‌డే వరల్డ్ కప్ మ్యాచ్‌లతో సహా, వన్‌డే క్రికెట్ విశేషాలు చాలను ఇందులో ఉన్నాయి. సందర్భోచితంగా ప్రఖ్యాత క్రికెటర్లతో ఇంటర్వ్యూలు ఉన్నాయి. ఇంగ్లండులో నివసిస్తున్న ఆశీష్‌రే ఈ చిత్రాన్ని నిర్మించారు. గ్రిండ్లేస్ బ్యాంక్ దీన్ని స్పాన్సర్ చేసింది.

—తేజ



చుక్క తెగి
రాలుతున్నప్పుడు
అమాయకంగా దోసిలి పట్టేది రెండు చేతులే
కనుగుడ్ల లోంచి
సముద్రాలొలికినప్పుడు
అద్దుతూ ఆప్యాయంగా సముదాయించేదీ రెండు చేతులే
వెన్ను పూరి
తీగలు తెగినప్పుడు
పూలేరి కాయలేరి
తోటనాటేదీ రెండు చేతులే
మీ ఇళ్ళు నింపేందుకు మాకీ రెండు చేతులే
మీ మంచం పరచి ఒళ్ళు పట్టేందుకు మాకీ రెండు
చేతులే
పశువులకు కుడితిపెట్టి
మీకు నీళ్ళ చేది

రెండు

పాలుపిండి
మీరు భోంచేస్తున్నప్పుడు మీపాప నాడించి
పరుపులేసి పడుకోబెట్టి మల్లెపూలల్లి వెన్నెల వెదజల్లే
టందుకు మాకున్నవి రెండుచేతులే
గంజి తాదుకునేందుకు మాకున్నవి రెండు చేతులే
గుడిసె కప్పేందుకు మా కున్నవి రెండు చేతులే
గుడిసె తగలబెడితే
చూస్తూ
గుండెల మీద గుద్దుకోవటానికే మాకున్నవీ రెండు
చేతులే
ఎందుకూ పనికిరాని రాళ్ల భూమిని
అమ్ముగట్టి
పంటభూమి బంగారం చేసేదీ మారెండు చేతులే
మొగులు మీద మబ్బులు
వరద గుడి కట్టినప్పుడు
పరవశించి భజన చేస్తూ చప్పట్లుకొట్టేదీ మా రెండు

మా చిరునామా:
పోయిట్రీ ఎడిటర్
'జ్యోతి' (ఇంటింటి మాసపత్రిక)
చిక్కడపల్లి, హైదరాబాద్ – 20

చేతులే
మీ చెప్పులు కుట్టేదీ
మీ మూడం(తాల మేడ కట్టేదీ రెండుచేతులే
మీరు సవారీ చేస్తే
వెనక పరిగెత్తుతూ
బండి పడకుండా పట్టుకునేదీ రెండు చేతులే
తెల్లటి బుగ్గల్లా మీ బట్టలుతికి ఇస్త్రీచేసి నలుగుట్లో
మీ దర్జా నిలబట్టేదీ మా రెండు చేతులే
పరుగుల్లో మీ పరువు పెంచేందుకు
చెప్పులు విడిచి చేత్తో పట్టుకుని
వంగి వంగి సలాములు చేసేదీ మా రెండు చేతులే
నోటు కాగితాల మీద
వస్త్రుతువొత్తేందుకు మాకున్నవి రెండు చేతులే
వాగిరి కూలితే
మా పిల్లలనోట్లో దుమ్ము కొట్టేందుకు మాకున్నవీ
రెండు చేతులే

చేతులే!

అవును దొరా
మాకునన్నవీ రెండు చేతులే
మేం నమ్ముకున్నదీ మారెండు చేతుల్నే
నోరుకొట్టినా కడుపు కొట్టినా ఊరుకున్నాం
మా రెండు చేతులూ కట్టేసి కొడితే ఎట్లా
ఊరుకుంటాం??
కళ్లల్లో సముద్రాలొలికినపుడు
అన్నలు కన్నీళ్లు తుడిస్తే
ఆలింగనం చేసుకొనేటందుకు మాకున్నవీ రెండు
చేతులే
అన్నలు అర్థాలు చెబితే
రెండు లోకాలు గిరగిరా తిప్పేందుకు మాకీ రెండు
చేతులే
అన్నలు ఆజ్ఞాపిస్తే
కత్తుల్తో కాలాన్ని కడిగేందుకు
మాకున్నవి ఆ రెండు చేతులే


వంగల ఎల్లారెడ్డి



వంగల ఎల్లారెడ్డి ప్రచురించిన కావ్యం 'భూమి స్వప్నం' ముఖ చిత్రం

కవులకో గమనిక:

'జ్యోతి' ఇంటింటి మాసపత్రిక మీ కవితలను ఆహ్వానిస్తోంది. మీ కవితతో పాటు, మీ ఫోటో సంక్షిప్తంగా మీపరిచయం, మీ ముద్రిత రచనల్లో ఏదైనా ఒక కావ్యం ముఖచిత్రం ఫోటో పంపండి. ప్రచురిస్తాం. మీ చిరునామా తప్పనిసరి.



ఫోటో క్విజ్

పాఠకులకో పోటీ: 'ఫోటో ఆల్బమ్' పోటీ కూప

ఈ కిందనిచ్చిన 'ఫోటో ఆల్బమ్' లోని ఫోటోల్లో అన్ని రంగాలకూ చెందిన వ్యక్తులున్నారు. వీరిని గుర్తించండి. పక్కన అంకెలు వేసి ఉన్న ఖాళీ తలకాయల్లోపల ఆ వ్యక్తిపేరు రాసి ఈ నెల 20 లోపు మాకు పంపండి. అన్నీ కరెక్ట్‌గా రాస్తే అరుదైన బహుమతి.




జ్యోతి (ఇంటింటి మా

TV

హైదరాబాద్

వివరాలు వచ్చే సంచికలో




ఒకసారి వీరిలా అన్నారు



మంచి సాహిత్యం రావాలనుకునే వాళ్లు దేశంలో తగినంత మంది లేకనో, ఉన్నవారికి కావలసిన శక్తి లేకనో త్యాగం వట్టిది అయిపోయి రావలసివస్తుంది. ఈ నాడు మంచి సాహిత్య ప్రచారం పుస్తక సమీక్షల ద్వారా జరగాలి. ఆ సమీక్షలు ప్రామాణికంగా ఉండాలి. ఆధునిక సాహిత్యపరుల అప్పుడప్పుడు సమీక్షలతో ఆగదు. ఒక్కొక్క రచయిత సాహిత్య ధోరణిని గురించి విపులమైన వ్యాసాలు వెలువడాలి. ఒక్క ముక్కలో చెప్పాలంటే మంచి సాహిత్యం దేశంలో ఎక్కువ రావాలంటే దానికి సంబంధించిన సిద్ధాంతాలూ — గ్రంథ పరిచయాలూ విమర్శలూ, పుస్తక ప్రచురణాలయాలూ రచయితల సంఘాలూ ఉద్యమ ప్రమాణంలో సంకల్పంగా పెరగాలి.

కొడవటిగంటి
కుటుంబరావు



సాహిత్యంలో వ్యాపార ధోరణి ప్రబలిన తర్వాత ఉత్తమ రచనలకు స్థానం లేకుండా పోయిందంటున్నారు కొందరు రచయితలు, మీరేమంటారు? ... పోకెట్ ఐడియలిస్ట్స్ ... అయితే అవి వస్తాయి. వీళ్లు ... పాపులర్ అవుతాయి కానీ ... రాయడం లేదు. ప్రతివాళ్లూ ... ఒకటే వేస్తున్నారు. ... లేదా పాలు? ... కామన్ రీడర్లు ... లైసెన్స్ ఉంది. ... ఏ భావాలు ... చదువుతారు.

— చాగంటి
సోమయాజులు
(ఆంధ్రజ్యోతి సెప్టెంబర్
12 సంచిక)

బాలభారతం



అంతా అద్భుతం

పిల్లల సీరియల్

తలుపు మెల్లగా తెరుచుకుంది! అందరూ అటువైపు చూశారు. అక్కడ... యువ శాస్త్రవేత్త ఒక అసాధారణ స్థితిలో వున్నాడు! మాట్లాడటానికి కూడా సత్తువ లేనివాడిలా చూడ టానికే భయంకరంగా తయారై వున్నాడు!!

"గుడ్ హెవెన్స్ మ్యాన్!" ఫిల్బీ అతణ్ణి పలకరించ బోయాడు. ఊహు! లాభం లేదు!!

ఎందులో కూర్చున్న వాళ్ళంతా వింతగా చూశారు. "ఏం జరిగింది?" అందరి కళ్ళలోనూ ఆత్రుతా!

ఫిల్బీకి గతవారం కిందటి సంఘటన గుర్తొచ్చింది. అప్పుడు కన్పించిన ఈ యంగ్ సైంటిస్టుకి ఇప్పటి అవతారానికి చాలా తేడా! ఇంతలోనే ఏం జరిగి వుంటుంది?

కిందటి వారం... ఆ సాయంత్రం ఎప్పటిలా ఆ రోజు గురువారం కూడా యువ శాస్త్రవేత్త టైమ్ ట్రావెలర్ ఏర్పాటు చేసిన ఎందులో అంతా కూరుని వున్నారు. ఆ సైంటిస్టు పేరేలా వున్నా అతణ్ణి మాత్రం టైమ్ ట్రావెలర్ అంటున్నారు. ఆ ఎందులో పాల్గొన్న వాళ్ళలో మేథమెటిక్స్ ప్రొఫెసర్ జార్జ్ ఫిల్బీ, సైకాలజిస్టు జాన్ మ్యానింగ్, డాక్టర్ ఆర్థర్ పెర్రీ ఉన్నారు. ఫిల్బీ మాత్రం సైంటిస్టు ట్రావెలర్‌కు బెస్టు ఫ్రెండ్!

ఆ సమయంలో టేబుల్ చుట్టూర కూర్చున్నవాళ్ళు ఇంగ్లాండ్‌లోని విద్యా విధానం గురించి చాలా సీరియస్‌గా చర్చించుకుంటున్నారు.

"ఈ రోజుల్లో జామెట్రీని స్కూళ్ళలో కరెక్టుగా బోధించడం లేదు!" అని టైమ్ ట్రావెలర్ అనడంతో చర్చ మలుపు తిరిగింది.

"ఏమిటి నువ్వనేది?..." ఫిల్బీ అడిగాడు. మిగతా వాళ్ళలో ఆసక్తి!

"మొదట కొలతల గురించి తీసుకుందాం..." అంటూ ట్రావెలర్ తన జేబులోంచి కర్చీఫ్‌ను తీసి దానిమీద ఒక స్ట్రేట్ లైన్ గీశాడు.

"ఈ గీతకు ఒకే ఒక్క కొలత! అది పొడవు!! అంతేగదా? ..." అని కాసేపాగి ఆ గీతకు మరో మూడు గీతలు జోడించి ఒక

చతుర్స్రాన్ని గీశాడు. "ఇప్పుడు ఈస్క్వేర్‌కు ఎన్నికొలతలు?" అంటూ అడిగాడు.

"రెండుంటాయి గదా!... పొడువు, వెడల్పు" మ్యానింగ్ జవాబు.

"ఇది అందరికీ తెలుసు!... ఇందులో ఏం ప్రత్యేకతుందని ఆ అడగటం?!" ఫిల్బీ సందేహం.

"అదే అసలు పాయింట్!... ఇదీ చూడండి. ఈ క్యూబ్‌కు ఎన్ని డైమెన్షన్లుంటాయి?" ట్రావెలర్ ఒక పెట్టెలాంటి దాన్ని చూపిస్తూ అడిగాడు.

"నువ్ మాకు క్లాస్ తీసుకుంటున్నట్టున్నావ్!... పొడవు, వెడల్పు, మందం (ఎత్తు) మూడుంటాయి!!" పెర్రీ సమాధాన మిచ్చాడు.

"నిజం! నేను సీరియస్‌గానే వున్నాను. జోక్ చెయ్యడం లేదు!... లెంత్, విడ్త్, డెప్త్... ఇవన్నీ మనం స్కూళ్ళలో తెలుసుకున్నవి! వీటి ఏవీ కాకుండా మరో కొలత వుంది! అది మనం స్కూళ్ళలో చదువుకోనిది! ఆ నాలుగో డైమెన్షన్ ఏమిటో చెప్పగలరా?"

సైంటిస్టు కేసి అంతా విచిత్రంగా చూడసాగారు. ఎవరికీ విషయం అర్థం కావడంలేదు!

"మీకో చిన్న ఉదాహరణ చెప్తాను. మొదట నేను అయిదేళ్ళు .. ఆ తర్వాత పన్నెండు, ఇప్పుడు చివరకు ఇరవై ఏళ్ళ వాణ్ణయ్యాను. దీనికి ఎన్ని కొలతలున్నట్టు?!"

"మూడే!?" ... ఫిల్బీ చెప్పాడు.

"కరక్ట్... కానీ, అక్కడే నువ్ పొరపడ్తున్నావ్!?... బాగా ఆలోచించండి! మనకు తెలియని, ఇప్పాళ్ళు మనం తెలుసుకోని మరో ఫోర్త్ డైమెన్షన్ వుంది!... అదేమిటి?"

"ఒక్క నిమిషం ఆగు..." అంటూ మ్యానింగ్ ఆలోచనలో పడ్డాడు. ఏం జవాబిస్తాడా అని అందరూ అతనికేసి చూస్తున్నారు. వాళ్ళకేమీ తట్టటంలేదు! సైంటిస్టు ట్రావెలర్ కూడా మ్యానింగ్ కేసి ఆసక్తిగా చూస్తున్నాడు!

"నీ ఉద్దేశ్యంలో... నాలుగో కొలత 'కాలం' కాదు గదా!?" అడిగాడు మ్యానింగ్.

'కరెక్ట్! ...' అరిచినంత పనిచేశాడు ట్రావెలర్!

'అదే నాలుగో డైమెన్షన్! ...' అన్నాడు మళ్ళీ.

'అదెలా అవుతుంది? పొడవు, వెడల్పు, ఎత్తులలా కాలం కనిపించనప్పుడు అది మరో కొలతలా అవుతుంది? మనం వాస్తవంలో ముందుకు, వెనక్కు, కిందకూ, పైకి ఎటుంటే అటు వెళ్ళగలం. కానీ, కాలంలో అలా వెనక్కి ముందుకు వెళ్ళే అవకాశం లేదే!? ...' పెర్రీ వివరించబోయాడు.

"తప్పు! తప్పు!! తప్పు!!! ..' ఆవేశంగా అరిచిన ట్రావెలర్

ను అంతా చిత్రంగా చూడసాగారు.

'అది కూడా సాధ్యపడగలం!....ఏం!!!''

''ఏమిటి నువ్వనేది?!...'' ఫిల్బీకి విషయం అర్థంగాక కొంచెం వినువుగా ముందుకు వచ్చాడు. లేచి ఒయి ఇటూ నడిచి'' నేను ఇలా ముందుకు వెనక్కి నడవగలను! కావాలనుకుంటే బెలూన్ లోనో స్టెయిర్ కేస్‌లోనో పైకి కిందికే వెళ్లగలను!..కానీ, గడచిన వర్తమానంలోకి రాబోయే భవిష్యత్తులోకి ఎలా వెళ్లగలను..? కావాలనుకుంటే నిన్నను, రేపును పొందగలమా?!... అసాధ్యం!''

అన్నాడు వివరణగా!

''కానీ, ఇది....నీ అభిప్రాయం మాత్రమే! కావరిస్తేనీలాంటి వాళ్లందరి అభిప్రాయమూ కావచ్చు!... కానీ, నా అభిప్రాయం మాత్రం కాదు!...

''అంటే... నీ ఉద్దేశ్యం గడిచిన గతంలోంచి.... రాబోయే భవిష్యత్తులోకి మనం వెళ్లగలమంటావా?'' అంతా అమాయకం గానే అడిగారు.

''ఖచ్చితంగా....వెళ్లగలం! గత పదేళ్లుగా నేను చేసిన పరిశోధనం ఫలితాన్ని ఇప్పుడు డిక్లేర్ చేస్తాను....నేనే స్వయంగా కను గొన్న ఒక యంత్రం మనల్ని గతంలోకి భవిష్యత్తులోకి తీసికెళ్లగలదు!'' ట్రావెలర్ చాలా మామూలుగా చెప్పాడు.

అంతా ఘొల్లున నవ్వారు!

''అసంభవం.''

''హాస్యాస్పదం!''

''కలగానీ గాదుగా!?''

తలా ఒకతీరు అన్నారు.

''ఫ్రెండ్స్!... నవ్వకండి!! ఇదేం అసంభవం కాదు, హాస్యాస్పదం గాదు కల అంతకన్నా కాదు!!...''

''నిజమేనా... అయితే మాకు దాన్ని చూపిస్తావా?'' మ్యానింగ్ ఆసక్తిగా అడిగాడు.

''తప్పకుండా!...

''అయితే, ఓ. కె!?.... ఇదంతా ఒక తెలివితక్కువ పనిగా మేం నమ్ముతున్నా ఆ మేజిక్ చూపేదేమిటో చూస్తాం...పద!''

ఫిల్బీ సైంటిస్టు టైమ్ ట్రావెలర్ మాట్లాడకుండా ఒక్కడే బయటకు వెళ్లిపోయాడు. అతను మెల్లి విసురుతున్న అడుగుల చప్పుడునువింటూ అంతా తమలోతాము ఆలోచించుకుంటు న్నారు. ట్రావెలర్ లాబొరేటరీకి వెళ్తున్నాడని అందరికీ తెలుసు!

సైక్రీ అర్థంకానివాడిలా మిగతా వాళ్లవైపు చూశాడు. ఇదేదో పజిల్‌లా వుంటే అన్నట్లుగావుంది. అంచి చూపు!

''ఏదో మ్యాజిక్ చేస్తాడేమో!?'' మ్యానింగ్ మెల్లిగా అన్నాడు.

ఫిల్బీ ఏం మాట్లాడలేదు అతనిలో విషయం తెలుసుకోవాలన్న తాపత్రయం వుంది!


చేతులు ఏదో ఒక కృత్రిమంగా తయారుచేసిన ఒక వస్తువును పట్టుకుని వచ్చాడు ట్రావెలర్. చిన్న గడియారం కన్నా పెద్ద సైజులో మెటల్‌తో సున్నితంగా తయారుచేసిన ఒక మోడల్ అది! కొంత స్ఫటికాన్ని, ఏనుగుదంతంనుకూడా దానికోసం వాడినట్టుంది.

ఒక ఎనిమిది సైడ్‌యున్న టేబిల్ పై వుంచాడు ట్రావెలర్! దానికి ఫైర్‌ప్లేస్ మెకానిజం కూడా జోడించ బడింది. ఒక లాంప్ టేబిల్‌పై వుంచి దాని కాంతి కేవలం మోడల్‌పైనే పడేలా అమర్చాడు.

''ఇదొక చిన్న మోడల్! నేను తయారుచేసిన టైమ్ ట్రావెల్ మెషిన్‌కు ఇది నమూనా అన్నమాట!! ఈ బార్‌పై వున్న మెరిసే భాగాన్ని ఈ రెండు లెవర్ల (మీట)ను చూడండి! ...''చెబుతున్నాడు సైంటిస్టు ట్రావెలర్.

''చాలా అందంగా చేశావే...'' ఫిల్బీ మెచ్చుకోలు.

''ఇది తయారుచేయడానికి నాకు రెండేళ్లు పట్టింది.!'' కొంచెం ఆగి మళ్లీ చెప్పాడు. ''ఇక్కడ టైమ్ ట్రావెలర్ కూచోవాల్సివుంటుంది. ఇవి....అంటూ రెండు బార్‌ల కేసి తన



వేలును చూపుతూ'' ఈ రెండు తెల్ల మీటలు టైమ్‌ను కంట్రోల్ చేస్తాయన్నమాట? మొదటిది యంత్రానికిభవిష్యత్తు కోసం,రెండోది గతం కోసం (అదే రివర్స్‌గా) కేటాయించ బడ్డాయి!...'' అంతా మట్టూ చేరి దాన్ని పరీక్షగా చూడసాగారు.

''మరి! దీన్ని టెస్ట్ చేయొచ్చుగదా!?''

''చేద్దాం!...ముందు అందరూ దీన్ని పరీక్షగా చూడండి! ఈ టేబిల్‌ను కూడి చెక్ చేయండి!...ఎందుకంటే ఒకసారి ఈమిషన్‌ను ఉపయోగిస్తేఇక అదిశాశ్వతంగా మాయమై పోతుంది. కనుక...మీ కర్థమయ్యేలా చూడండి! లేకపోతే అనవసరంగా మోడల్ వృధా అవుతుంది....''

అంతా బాగా చూసి సిద్ధమయ్యారు. మ్యానింగ్‌మువింటూను నొక్కమన్నాడు.

(మిగతా వచ్చే సంచికలో)



అందానికి ఆహారం

అందం విషయంలో ఎవరు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా కొన్ని కొన్ని ఆహార నియమాలు కూడా అందాన్ని ఇనుమడింప చేస్తాయి. ఉదాహరణకు తేనె, పాలు, నిమ్మ, ఉసిరి, బాదం, ఆకుకూరలు, పాలు, పళ్ళు మొదలైన వాటిని ఎక్కువగా వాడటంవల్ల అందాన్ని ద్విగుణీకృతం చేసుకోవచ్చు. పైన చెప్పిన వాటివల్ల అందం ఇనుమడింపచడమే కాక బరువు తగ్గి నాజూకుగా ఉండే అవకాశం కూడా ఉంది. విదేశీ స్త్రీలు, మన దేశంలోని ఉత్తర భారతదేశ స్త్రీలు మంచి రంగుతో నిగనిగ లాడుతూ ఉండటానికి కారణం, అక్కడి వాతావరణ పరిస్థితులతో పాటు వారు తీసుకునేఆహారంలో పళ్ళు, పాలు ఎక్కువభాగం ఉండటం కూడా ఒక ముఖ్య కారణం. ముఖ్యంగా పర్షియన్ దేశ స్త్రీలు అంత పచ్చగా ఉండటానికి వారి ఆహారంలో మూడు వంతులకు పైగా స్థానాన్ని పళ్ళు ఆక్రమించడమేనని చెప్పవచ్చు. సంవత్సరంలో దాదాపు పదినెలల పాటు [illegible] రకాల పళ్ళు, డ్రైఫ్రూట్ [illegible] బాటులో ఉంటాయి. [illegible] ఖర్జూర, చెర్రీ మొదలైన [illegible] పళ్ళన్నింటిలోనూ ఆహార [illegible] వలు అత్యధిక స్థాయిలో ఉం[illegible] యి. మనం తీసుకునే ఆహారంలో, ప్రొటీన్లు, [illegible] కొవ్వు పదార్థాలు సమపాళ్ళలో ఉన్నాయా [illegible] మానుకో[illegible] వడం ముఖ్యం. [illegible] ఎక్కువగా [illegible] తీసుకోకూడదు. అలా చేయడం వల్ల శరీరం అందంగా తయారవ్వడం [illegible] అయింది శరీరం విపరీతం[illegible] య్యే ప్రమాదం ఎంతైనా [illegible]. జంతు సంబంధమైన కొవ్వు [illegible] ర్థాల వల్ల శరీరానికి [illegible] కీడు ఎక్కువగా జరిగే అవకాశం ఎక్కువ. అదే కాయగూరల సంబంధమైన కొవ్వువల్ల [illegible] అంతగా జరగదు కాబట్టి వాటిని తీసుకోవడమే క్షేమకరం.

ఒంటికి బరువును ఎక్కించకుండా [illegible] [illegible] తేనె, నిమ్మ, ఉసిరి మొదలైనవి ముఖ్యమైనవి. [illegible] తేనెను [illegible] [illegible] తేనెను [illegible] ఎటువంటి అనారోగ్యాలు మన చెంతకు రావు. తేనెను నిమ్మరసంతో కలిపి తీసుకుంటే మరీ మంచిది. ఇంకా సత్ఫలితాలు కావాలంటే ఒక చిన్న గ్లాసుడు గోరువెచ్చటి నీటిలో ఒకటి ఒకటిన్నర స్పూన్లు తేనెను, ఒక చెక్క నిమ్మరసాన్ని పిండి కలిపి తాగాలి. ఇలా చేయడం వల్ల అనవసరమైన ఒళ్ళు రాకుండా ఉంటుంది.

పెద్ద ఉసిరి కాయలు మంచివి, తాజావి తీసుకుని శుభ్రంగా [illegible] చిన్న చిన్న గంట్లు పెట్టి ఒక వెడల్పాటి గాజు సీసాలో [illegible] స్టీలు కేస్‌లో గానీ వేసి ఆ [illegible]యలు మునిగేవరకూ తేనెను పోయాలి. రెండు మూడు రోజుల్లో ఉసిరికాయలు తేనెను పీల్చుకోవడం ప్రారంభిస్తాయి. [illegible] [illegible] [illegible] [illegible] ఉసిరి కాయ [illegible] మన శరీరం మన [illegible] ఉండటానికి ఎటువంటి సందేహమూ లేదు. మరి కొంతమంది తేనె అంటే ఇష్టపడని వారు ఉసిరి కాయలను [illegible] ఒక సీసాలో [illegible] [illegible] ఉంటుంది. ఈ ఉసిరి కాయలు కూడా రోజుకొకటి తీసుకుంటే [illegible] ఇంకా కొంతమంది [illegible] కూడా ఉసిరికాయ [illegible] తింటారు.

[illegible] కొన్ని [illegible] కొంతమంది [illegible] [illegible] ఆహార పదార్థాలను గురించి కొంత వరకూ ఊహించవచ్చు.

ఉసిరికాయ జీర్ణ శక్తికి కూడా దక్కగా ఉపయోగపడుతుంది. [illegible] అందానికేకాక ఆరోగ్యానికి [illegible] మేలు చేస్తుందని చెప్పవచ్చు. ప్రతి రోజూ ఉదయాన్నే ఒక ఉసిరి కాయను, సాయంత్రం [illegible] నిమ్మ కాయనూ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది.

మనం గమనించాల్సిన ముఖ్య విషయం మరొకటి, మనం తీసుకునే ఆహారంలో ఆరోగ్యకరమైన పదార్థాలు సమృద్ధిగా తీసుకుని చక్కటి ఆరోగ్యాన్ని మెయిన్‌టేన్ చేస్తేనే ఎవరైనా పైకి [illegible]దంగా, అందంగా కనపడతా[illegible] సరైన ఆరోగ్యం లేని నాడు ముఖంలో అందం కనిపిం[illegible] చాలామంది లావవుతామని [illegible] తమ ఆహారంనుంచి తొ[illegible] [illegible]కుంటారు. కాని నిజానికి [illegible] శరీరానికి చాలా మేలు చేస్[illegible] [illegible] కలిగిస్తుంది.

ప్రతిరోజూ ఒక [illegible] [illegible] తినడం కూడా [illegible]. ముఖ్యంగా కళ్ళకు [illegible] చేస్తుంది. పచ్చి [illegible] [illegible] అలాగే తిన్నా [illegible] [illegible] ఓపిక ఉండే [illegible] [illegible] తయారు చేస[illegible] [illegible]. ఇది [illegible] [illegible] కాకుండా [illegible] [illegible] మం[illegible] [illegible] ఇస్తుంది.

[illegible] వాడే కూరలు [illegible] మసాలాలు, [illegible] తగ్గించి [illegible] మొదలైనవి ఎక్కు[illegible] [illegible] ఫ్రూట్ సలాడ్[illegible] [illegible] భయపడన[illegible] [illegible] అందుబా[illegible] [illegible], బొప్పాయి [illegible] మనకు అనేక [illegible]. ము[illegible] [illegible] ఒక చిన్న ము[illegible] [illegible] పదార్థాలు మ[illegible] [illegible] ఉండవు [illegible] కొండలు [illegible] [illegible] [illegible] ఉండే[illegible] [illegible] మన అందాన్ని [illegible].

పళ్ళు, కాయగూరలలో మరి కొన్ని సుగుణాలను [illegible] వచ్చే సంచికలో చూద్దాం.

అ[illegible]

Edited & Published by V.Leelavathy Raghavaiah at 1-8-519/11 Chikkada palli Hyd-20; Printed by P.Rama Krishna a[illegible]
Raghava Printers 1-8-4/1/1; Chikkadapalli. Hyd-20